శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః

శ్రీమద్రామాయణము

వచనము

అరణ్యకాండము.

దేవరాజసుధీ ప్రణీతము.



మద్రాసు.

ఆనందముద్రాయంత్రాలయమునందు

ముద్రితము.

ఆర్. వేంకటేశ్వర్ అన్డ్ కంపెనీవారిచే ప్రకటితము.

1911.



శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

ఉపోద్ఘాతము

బాలకాండమున రామునియందు లక్ష్మణునికిఁ గలభక్తియు, సీతకుఁ గల ప్రేమయును సామాన్యాకారమున సంగ్రహముగాఁ జెప్పఁబడినవి. అయోధ్యాకాండమున, సమస్త రాజభోగములను దిగవిడిచి రామునిని మహారణ్యములకుఁగూడ వెంబడించుటచే, లక్ష్మణుని భక్తియు సీత ప్రేమయు, అతిశయించినవిగా, విశేషాకారమున విస్తరింపఁబడినవి. ఈకాండమున రామలక్ష్మణులు కబంధుని బాహువులం జిక్కినప్పుడు లక్ష్మణుఁడు 'మాంచ భూత బలిం దత్త్వా పలాయస్వ యథాసుఖమ్' 'ననుభూతమునకు బలిగానిచ్చి నీవు సుఖముగాఁ బాఱిపొమ్ము' అని తనప్రాణములనేని యిచ్చి రాముని రక్షింపఁజూచుటచే, అతని కన్నయందలి భక్త్యతిశయము, అసమానమని తెలుపఁబడినది. సీతతో రావణుఁడు 'అబ్రుశ్యాన సమో రామో మమ యుద్ధే స మానుషః। తవ భాగ్యేన సంప్రాప్తం భజస్వ వరవర్ణిని' అని రాముఁడు యుద్ధమునందు తనవ్రేలికిని సాటిగాఁడని తన్ను వర్ణించి చెప్పఁగా, ఆయమ 'క్రుద్ధా సంరక్తలోచనా। అబ్రవీత్పరుషం వాక్యం రహితే రాక్షసాధిపమ్' అని యెట్టివారికిని మనోవికారమును బుట్టించునట్టియేకాంతమున రావణునట్టివాఁడు వరించియు మనస్సు గలంగక వానిని గడ్డిపరకగా నెంచినది గాన యాయమకు రామునియందుఁ గలప్రేమాతిశయమును అసమానమని తేటపఱుపఁబడినది.

ఇందు, రావణుఁడు సీత నపహరించుట ముఖ్యవిషయము. ఇందులకు రాముఁడు రాక్షసులతోఁ బెట్టుకొన్న విరోధమే మూలము. ఈవిరోధము ప్రసక్తించుటకై రాముఁడు రాక్షసులున్న ప్రదేశమునకుఁ బోక యావశ్యకము. కావుననే మహర్షులు 'ఆనీతస్త్వ మిమం దేశ ముపాయేన మహర్షిభిః। ఏషాం వధార్థం క్రూరాణాం రక్షసాం పాపకర్మణామ్' 30 సర్గ. అని యాయాయాశ్రమములను జూపు నెపమున రామునిని లంకకు ద్వారమువంటి జనస్థానమునకుఁ దెచ్చిరి. అచట శూర్పణఖరాగ్గాదాని ముక్కు సెవులు గోయుటవలన వయి నెత్తివచ్చినఖరాదులకు వధమునుగ్గావించి, దనస్థలమున రావణునికి వైరమును గలిగించి, దానంజేసి సీతాపహారణము నిష్పన్నము సేయఁబడినది. ఇదియే యవతారప్రయోజన మైనదేవతాసంరక్షణమునకు సాధన మగుసమస్తరాక్షసనాశనమునకు సన్నికృష్టకారణము.

మఱియు నిందు, రాముని శిష్టసంగతుణవ్రతము స్ఫుటము. సీతారాముల విప్ర
లంభశృంగారమును సొంపుగా నుండును. జటాయు వృత్తాంతమునలన స్వామికై
కర్యపరాయణత్వమువలనియుత్కృష్టఫలము, శబరివలన గురుశుశ్రూషవలని ప్ర
భావము మొదలగువిశేషములును తెలియఁబడుచున్నవి. టి. దే.

శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః.

విషయసూచిక



పటముల పట్టిక.



అరణ్యకాండము.

శ్రీరామచన్ద్రపరబ్రహ్మణే నమః.

శ్రీమద్రామాయణము

అరణ్యకాండము.



మునుపు *మహాధీరుండును మఱి యెవరికిని మార్కొనరానివాఁడును గావున నితరులకుఁ జేరి చూడ నలవి గానిమహారణ్యమగు దండకారణ్యమును బ్రవేశించి, అందుఁ గల తాపసులయాశ్రమసమూహములను గాంచినవాఁడయ్యె. అందు యాగార్థము తేఁబడిన దర్భలును, అలంకరింపఁబడినవల్కలములును అంతటను గనుపట్టుచుండెను. మఱియు నందు తపోవేదాధ్యయనాదులవలనఁ బుట్టిన తేజోవిశేషముగల మునులు అంతటను సంచారముచేయుచుండుటవలన, అది ఆకాశమునందు మిక్కిలి మిఱుమిట్లు గొని జ్వలించుచున్న సూర్యమండలమువలె నిశాచరాదులకు దేఱిచూడను రానిదై ప్రకాశించుచుండెను. అందు జాతివైరములు గలుగవు గావున సకలప్రాణులకు నది ఆశ్రయింపఁ దగినదిగా నుండెను; రాక్షసభీతులైనవారికిని వాసయోగ్యముగా నుండెను. అందు మునిశిష్యులు ఎల్లప్పుడును చక్కఁగా నలుకఁబడిన నన్నగులుచుండెను. మృగములనేకము లందు నలసి సొగసియుండెను. పక్షిసమూహములును అంతటఁ గనుపట్టుచుండెను. అందు ప్రదేశములు మిగుల నిర్మలములుగా నుండును గావున నప్సరసలు గుంపులు గుంపులుగా వచ్చి నిచ్చలు నచ్చట నర్తనము చేయుచు దానిని బూజించుచుండును. అందు విశాలములగు నగ్నిహోత్రగృహములును, స్రు

* వాల్మీకి, పూర్వకాండమున నల్లరగ్నిగా రక్షకుండును వేదాంతవేద్యుండును నగుపరబ్రహ్మము నిజలీలావిగ్రహమగు శ్రీరాముని, నిత్యనిరవధిక సర్వజ్ఞత్వమును, నిఖిలాంతర్యామిత్వమును, పరతత్త్వయోగ్యతత్వమును, నిరుపమసౌందర్యాది కల్యాణగుణసమూహమును వర్ణించి యుత్తమ సజ్జనసంగము లేక మహిమ గ్రహింప నశక్యమని చెప్పి అరణ్యకాండము నారంభించుచున్నాఁడు. లేక, పూర్వకాండమున పిత్రాజ్ఞాపరిపాలనము మనుష్యధర్మము సర్వాంశముల ననుష్ఠింపఁ దగునని ముఖ్యముగా తెలుపఁబడినది. పిదప సర్వశరణాగతరక్షణరూపధర్మమును దెలుప నీకాండ మారంభింపఁబడెనని యభిప్రాయము,

క్కు మొదలయినయాగోపకరణములును, కృష్ణాజినములును, పలుచకోసుటకు దర్భలును, సమిధలును, జలకలశములును, ఫలమూలములును, మిక్కిలి యొప్పుచుండెను. మంచిఫలములు గలిగి పవిత్రము లగుగొప్పయనవిస్పృక్షము లందు మెఱుగు కొనియుండెను. భూతబలి మొదలైనబలులచేతను వైశ్వదేవము మొదలైన హోమములచేతను అది పూజితమై, పవిత్రమై, వేదపారాయణధ్వనులు బోవుచు కొన, దేవతార్చనకుం జేఁబడినయడవిపువ్వులు అంతటను నిర్వాణ్లై, తామరలు గల కొలఁకులతోఁగూడి వెడఁగారుచుండెను. అందు ఫలమూలాహారులై జితేంద్రియులునై నారచీరలును కృష్ణాజినములను దాల్చుచు, సూర్యునికిని అగ్నికిని సాటి యగుచున్న వృద్ధులగుమునులు అంతటను గాపుండిరి. మఱియు మునులకుఁ బాటుపడియు లై పవిత్రులును నియతాహారులు నగుమహర్షులు నందు శోభిలు చుండిరి. ఇట్లు బ్రహ్మలోకమునకు సాటి యని పొగడ్తకెక్కి, కర్మకాలములందు వేదమంత్రఘోషములు సెలంగుచుండ, బ్రహ్మజ్ఞానులును సుమహాభాగ్యవంతులును నగుబ్రాహ్మణులు సొంపు గూర్ప పెంపారు చున్నయాఋష్యాశ్రమసమూహమును మహాతేజం నగు నాశ్రీమంతుండు రాముఁడు గాంచి వింటిమోపు దించి యాయాశ్రమంబుల కెదురు వ్రాయెను. * ఆమహర్షులు దివ్యజ్ఞానసంపన్నులును అలౌకికవిషయములను సాక్షాత్కరింప సమర్థులును నగుదురు గావున, రామునియునతాగరహస్యజ్ఞానము గలవారు గావునను, రాముఁడు నారాయణావతారం బనియు సీతాలక్ష్మణులు మహాత్ములనియు నెఱుఁగుటంజేసి మిక్కిలి ప్రీతి గలిగి రామునిని లక్ష్మణునిని కీర్తిమతి యగు సీతను జూచి ప్రీతి మీఱ నెదుర్కొనిచనిరి. † ధార్మికులును దృఢవ్రతులు నగున

*ఇందులకు 'దివ్యజ్ఞానోపపన్నాస్తే రామం దృష్ట్వా మహర్షయః। అభ్యగచ్ఛం స్తదా ప్రీతా వైదేహీంచ యశస్వినీమ్' అని మూలము. (దివ్యజ్ఞానోపపన్నాః) అలౌకికవిలక్షణమైన జ్ఞానము గలవారు అనఁగా రాముఁడు రావణవధార్థము అవతరించినవిష్ణుఁడు, సీత లక్ష్మి, లక్ష్మణుఁడు అతనియంశము, అనుజ్ఞానము గలవారు, (మహర్షయః) అలౌకికతత్త్వములను సాక్షాత్కరింప సమర్థులు. కావునసే వారు (ప్రీతాః) ప్రతిరూపమైనభక్తి గలవారై, (అభ్యగచ్ఛన్) రాముని యెదురువచ్చిరి.

† 'తేతం సోమ మివోద్యన్తం దృష్ట్వా వై ధర్మచారిణః। లక్ష్మణం చైవ దృష్ట్వాతు వైదేహీంచ యశస్వినీమ్। మఙ్గళాని ప్రయుఞ్జానాః ప్రత్యగృహ్ణన్ దృఢవ్రతాః।' అని మూలము. విశేషార్థము: (తే) త్రికాలజ్ఞులయిన ఆమునులు, (తం) రాక్షసుల నడఁచుటకై యవతరించినయారాముని, (సోమం ఉద్యన్తం ఇవ స్థితం) చీఁకటిని పోఁగొట్టుటకై పొడుచుచున్న చంద్రునివలె నున్నవానిని–లేక (ఉద్యన్తం సోమం ఇవ) ప్రథమనాఁడు క్రొత్తగా పొడచూపుచున్న చంద్రునివలె అర్చింపఁదగినవానిని–లేక ఎవనిమాయను పుత్రోంపములోపల వర్తించుటచే మేనమామలు గ్రక్కినవారలందరునువలె నున్నవానిని, (ధర్మచారిణః) స్వగముల నాచరించునామునులు, (దృష్ట్వా) చూచి–తా మాచరించుచున్న ధర్మమునకు ఫలంబుగా దైవసాక్షాత్కారము ప్రత్యక్షముగాఁగని–లేకయుండక మునుపు ధర్మబలముచేఁ జూచుచుండిరనియు నప్పుడు కన్నులారఁ గని సంతసింపవారైరనియు నర్థము, (తథాలక్ష్మణంచ వైదేహీంచ దృష్ట్వా) అట్లే లక్ష్మణుని సీతను జూచి, (మఙ్గ

మ్మహర్షులు ఉదయించుచున్న చందురునివలె నున్న రామునిని లక్ష్మణుని యశస్విన్ని యైనసీతాదేవినిని జూచి వారలకు మంగళాశాసనములు గావించుచు రాంబట్టిరొనిరి. ¹వనవాసులు రామునిమేనికట్టుదిట్టమును, మొత్తమునకుం దళుకొత్తుచున్నకాంతిసొంపును మొత్తంబనమును, తగినసింగారంపువెంపును, తమ ముఖభావంబులం బాశ్చర్యమచ్చుపడం జూచిరి. ¹ఇంతే కాక యాసినచారులందఱును సీతను, లక్ష్మణుని, రాముని (ప్రయుజ్య్తానా) తొ మపేక్షించినరక్షణమును ప్రార్థించుటకునుమఱే మంగళాశాసనములు సేయువారై - లేక రాముని సౌందర్యసౌకుమార్యాదులను జూచి రాక్షసులు మిక్కిలి యున్నయావనమున నాని కేమిగ లుగునోయని వ్యాకులతపడి తొలిని విరోధు లెల్లం దొలుపట్లు ఆశీర్వచనములు సెప్పుచు, (దృఢవ్రతాః) అతిందెలియకు రక్షకుండ నినియమును గట్టిగాంబూనినవారై, (ప్రత్యగృహ్ణన్) రాంబట్టుకొనిరి. ఎదురొక్కని పంప్లు కొనక యైనవి యిచ్చి యుపచరించిరనుట-గోవిందరాజులు.

తీ:—(తే)ఆయునులు, (మఙ్గళాని ప్రయుజ్య్తానా) 'మంగళము లగుంగాక' అని ఆశీర్వచనములు సేయుచు, (ఉద్యన్తం సోమమిన) ఉదయించుచున్న చంద్రునివలె వతిలజగిల్లుచునున్న అవంచనిం దైన (లం) లారాముని, (ప్రత్యగృహ్ణన్) అమయిన్నదైవలముగా స్వీకరించిరి. మహేశ్వరతీర్థులు

తీ:- —మహామునులు, (ఉద్యన్తమిన సోమమును) ఉదయించుచున్న చంద్రుని వలె కన్నులపండువైన వాని, ఇనటు సోమశబ్దముపట్టి 'అస్మాకోస్య రాజా నో బ్రాహ్మణాః' 'కాంగ్రి సోముండు బ్రాహ్మణులకు రాజు' అనా బ్రాహ్మణోక్తులు బ్రాహ్మణులు తమకులపతియైన సనుసోముని లె తమకు రక్షకుండును ధర్మచారియునగు రాముని జూచి లక్ష్మణుని జూచి, (యశస్వినీం) పాతివ్రత్యయశస్సుగలదైన — లేక రాక్షసులసంహారమునకు కారణభూతయగుట చే కీర్తిగాంచిన దైన — సీతనుజూచి ఆశీర్వాదములు సేసిరని యర్థము. వారలు సీతిని ఇట్టివారనిగా దంచుంగొనాటలాట్టిరియు విరాధ రావణుని తమ్ము రక్షించునట్లు ప్రార్థించుటకు పోవంగనున్నట. తిలక ము.

²ఇందుల ‘రూపసంహననం లక్ష్మీంసౌకుమార్యం సువేషతాం’ అనిమూలము (రూపం) అంగాన్యభూషితా న్యేన ప్రేక్షణీయత్వ హేతూని యైతి । యేన భూషితాని ప్రత్యేకంగ్ర త్రద్రూపమిత్యాహు: ‘భూషణముల నే నలంకరింపఁబడకున్నను, అలంకరింపఁబడినదానివలె ప్రకాశించునని సూచిమనంబడునవయవములు, (సంహననం) సౌందర్యమును- ‘అంగప్రత్యంగకానాం యః సన్నివేశో యథోచితం। సుశ్లిష్టసన్ధిబన్ధః స్యాత్ తత్సౌన్దర్యమితీర్యతే’ అంగములును ఉపాంగములును ఒకటొకటి తగునట్లుగా ‘అమర్చినట్లు, ఒకటితొకటి సుసక్తముగా యతుకఁబడియుండుట సౌందర్యమనంబడును. (లక్ష్మీః) కాంతియు-లావణ్యమనుట ‘ముక్తాఫలేషు ఛాయాయాస్తరళత్వమివాన్తరా । ప్రతిభాతి యదఙ్గేషు లావణ్యం తదిహోచ్యతే’ ‘ముత్తెములందు తళతళలాడుచున్నకాంతివలె అవయవములందు ప్రకాశించుకాంతి లావణ్యమనంబడును’, (సౌకుమార్యం) పూవు వికసించునట్లు కోమలముగానుండుట. (సువేషతాం) తగినశృంగారము గలిగియుండుట.

³ఇందులకు ‘దదృశుర్విస్మితాకారా రామస్య వనవాసినః। వైదేహీం లక్ష్మణం రామం నేత్రైరనిమిషైరివ’ ‘ఆశ్చర్యభూతాః’ అని మహేశ్వరతీర్థపాఠము. ఎఱుకమంటు వలం గనుకదుపటీమృగాదులన్నయును ఆశ్చర్యముగొని రామాదులను జూచినవనియర్థము. బ్రహ్మాదులను గోచరింపని భగవంతుండు రాముండు సీతాలక్ష్మణసహితుండై వంగెవ్వ (బుర్బోధయము కానివారు) వొండగంగా ప్రవాహమున్నట్లు మాకుండనీ సుందరమగు దాయాని ఎల్లంగన్నారై సును రాముని దివ్యమంగళవిగ్రహమును దక్కించుటవలని గొనంబసును ఎడతెగకుండ నలయునని చెప్పలు వల్లగ్రహ మృగాదులు కూడ ఆశ్చర్యభూతలును తై గాంచినవని భావము. మహేశ్వరతీర్థులు.

ని జూచి యింతవఱ కెన్నఁడును తా మట్టివారిని జూచినదిలేదు గాన మిక్కిలి యా శ్చర్యపడి తెప్పపాటులేనివారివలె కన్నులంతయు నెడతెగకవిచ్చి వారిని జూచిరి. ఆయాశ్రమమండలమున మహాభాగు లైనయామునులు సకలభూతహితపరాయ ణుఁడగురాముఁడు అతిథియై రాఁగా నతనిని శుభమపర్ణశాలలకుఁ గొనిపోయి నిలు పుకొనిరి. అగ్నివలె వెలుంగు చున్న మహాభాగులు ధర్మచారు లగునామునులు రా మునిన్యాయముచొప్పున కుశలప్రశ్నాదు లడిగి యర్ఘ్యాదులకై, జలమును దెచ్చిరి. *ఆధర్మవిదులు మహాత్ముఁడగురామునకు వనమునందుఁ గలిగినపుష్పములను ఫలము లను మూలములను తమయాశ్రమమును 'ఇవన్నియు నీసొంతమే. ఇచ్చవచ్చినట్లు విని యోగించుకొనుము' అని నివేదించి చేతులు మోడ్చి యతనితో ''మహాయశుఁడ వగు నీవు వర్ణాశ్రమధర్మపాలకుండవుగాన ఆర్తులైనయీమునిజనులకందఱికిని శరణ్యు డవు. దేవతగాఁ దలఁచి యర్చింపఁగగినవాఁడవు. రాజుగా నెన్ని గౌరవింపనుండగినవాఁ డవు. ఏలనఁగా †రాజు దుష్టనిగ్రహకర్త. రాజు గురుండు. 'నా విష్ణుఃపృథివీపతిః' అం దురా? రాఘవా! ‡రాజు భూలోకమున దేవేంద్రునినాలవభాగంబునను గిక్కసని క్పాలురయంశంబులను నైనవాఁడై ప్రజలను రక్షించును కాఁబట్టి యుత్తమశ్రేష్ఠము లైనభోగములను అనుభవించుచున్నాఁడు; లోకనమస్కృతుండగుచున్నాఁడు;

---

*ఇందులకు 'మూలం పుష్పం ఫలం వన్యమాశ్రమంచ మహాత్మనః। నివేదయిత్వా ధర్మజ్ఞాస్తతః ప్రాంజలయోஉబ్రువన్' అని మూలము. విశేషార్థము:—(ధర్మజ్ఞాః) ధర్మమును దెలిసినవారు– శేషియుం డు-స్వామియొడల ననుట, శేషుఁడు తియాపమైం-సొమ్మువలె ఇష్టవినియోగపాత్రమైయుండుట యనెడి- ధర్మమును తెలిసినవారనుట – గోవిందరాజులు. (ప్రాంజలయః) ఇతఁడే ఆదిపురుషుఁడని సమనిత్స్వ... వారు భక్తిరసముప్పతిల్లఁగా బద్ధాంజలులైరనిభావము. మహేశ్వరతీర్థులు.

†రాజు, దుష్టనిగ్రహకర్తయగుటచే మాన్యుఁడనియు గురుఁడగుటచే పూజ్యుఁడనియు-గోవింద రాజులు. భగవదవతారరూపుఁడగుటచే గురుండని-మహేశ్వరతీర్థులు

‡దిక్పాలురు నలువురిలో ఒక్కొక్కరినుండియు నాలవపాలు చొప్పునగు బొగిలియుండును నను వ్యా ఖ్యానమిట అనుసంధింపఁబడయును. ఇచట 'ఇంద్రస్యైవ చతుర్భాగః ప్రజారక్షతి రాఘవ!' అని మూలము. యథార్థమునకు ఇంద్రశబ్దము పరమాత్మపరమైనది 'ఇది పరమైశ్వర్యే' అను ధాతువునుబట్టి పరమైశ్వ ర్యవంతునికి వాచకమగు ఇంద్రశబ్దము భగవంతునియందు ముఖ్యవృత్తిః. గావుననే 'ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే' అని శ్రుతియు ఇంద్రశబ్దమును పరమాత్మపరముగా ప్రయోగించుటవలనను పర మాత్మయే యర్థముకాఁదగును. కనుక (ఇంద్రస్య చతుర్భాగః) పరమాత్మయొక్క చతుర్భాగములలో వ్యక్తులు నాలుగింటిలో ఒకవ్యక్తి రైయినీవు, (భోగాన్ భుఙ్క్తే) భోగములను అనుభవించుచున్నావు అని య ర్థము పూర్వోత్తరశ్లోకములకును ఈయర్థమే అనుగుణముగానున్నది. ఎట్లనఁగా రాముఁడు పరమాత్ముని గా తలఁపక మహారాజునిగా గ్రహించియుండిరేని యుప్పుడు అంజలి చేసియుండరు; ఆశ్రమమును అర్ప గింపరు; ఇఁక ముందు చెప్పఁబోవు దీనింబట్టి ఇంద్రశబ్దము కేవలము పరమాత్మపరమే యగుట పూర్వోత్తరములకు ఉపపన్నము గానున్నది. గోవిందరాజులు.

శ్రీట్లు ఆర్తులై నమేముండఅము నీదేశమున నుండువారము గావున నీవు మమ్ము రక్షింప వలసియున్నది. పట్టణమునను న్నను వనమునను న్నను జనాధిపుఁడ వైననీవే మాకురా

తిల:—'ఇంద్రస్యచతుర్భాగః' అనుటకు 'నీవియమునను లోనయిన యింద్రునియొక్క నాల వయంశమైన రాజుగూడ ప్రజలను ధర్మమున రక్షించుచున్నాఁడు- అట్లు రక్షించుటవలన మేలయిన భోగముల ననుభవించుచున్నాఁడు, లోకనమస్కృతుఁడు నగుచున్నాఁడు. ఇట్టిరాజునకే యింత ప్రభావముగలదేని, సకలజగద్రక్షణముగోరుచు వనులందు వినయాశ్వరుండ వగునీవు ధర్మపరిపాలకత్వము శరణ్యత్వము మొదలైనవి గలవని చెప్పవలయునా' యని భావము. మహేశ్వరతీర్థులు.

ఇందులకు 'తే వయం భవతా రక్ష్యా భవద్విషయవాసినః । నగరస్థో వనస్థో వా త్వం నో రాజా జనేశ్వరః' అని మూలము. విశేషార్థము:-మమ్ము నీవురక్షించుటకు నీదేశమున మేముండుట యే యుపాయములేని కారణముమన్నారు. (తేవయం) ఆర్తులైన మేము, (భవతా) ఆర్తులను రక్షింప దీక్షఁబూనిన నీచేత, (రక్ష్యాః) రక్షింపఁబడఁదగినవారము. మాయుపాసనబలమునుబట్టి నీకు రక్ష్యులము గాము. (భవద్విషయవాసినః) నీదేశమునందు నివసించువారమగుటయే నీకు రక్ష్యులమగుటకు హేతువుగాని మఱొకటిగాదు. ఉపాసనాదులందు ప్రమాదము కలిగినప్పుడు నీదేశమున నుండుటయం దు ప్రమాదముకలుగదు. కనుక భవద్దేశవాసిత్వమే నిష్ప్రత్యూహమైన హేతువగుటను బట్టి మమ్ము రక్షింపవలెనని భావము. 'అట్లైనచో మేము రక్షణముచేయు ప్రదేశమున నుండునప్పుడు రక్షింతుము' అని రాముఁడనువనిలలఁది చెప్పుచున్నారు: (నగరస్థో వా) నగరమందు-అనఁగా సింహాసనము నందుండిననుగాని (వనస్థో వా) అడవియందు. అనఁగా వనవాసమందుండిననుగాని, (త్వం) నిఖిలస్థవర్వజంగమరక్షణము నిరుపాధికసర్వశేషియగు నీవు, (నః) మాకు, (రాజా) రక్షకుఁడవు. ఏలనఁగా (జనేశ్వరః) నిరుపాధికముగా నాలుగు పురుషార్థములను ఇచ్చువాడవు. గోవిందరాజులు.

తిల:—(తే) పుణ్యక్షేత్రవాసులును [illegible] అనఁగా క్షమ్ముకలిగినవారును ననాదినుండి సమర్పించినవారును, (వయం) ఉపాయాంతరశూన్యులై అపాయములు [illegible] దిగియుండుట చెందలగు లక్షణములు గలవారమును అగుమేము, (భవతా) నిరుపాధికశరణ్యుఁడ వగు నీచేత, (రక్ష్యాః) రక్షింపఁబడఁదగినవారము. 'నేను నిరుపాధికసర్వశరణ్యుఁడను గావున మిమ్ము [illegible] రక్షించవలసినవాఁడను' అని అభిప్రాయముగలుగఁగా పరిహరించుచున్నారు:—(భవద్విషయవాసినః) నీదేశమునందు నివసించువారము గాఁబట్టి మేము నీకు రక్ష్యులము. [illegible] మనందు ప్రతిష్ఠించినప్పుడు [illegible] ప్రపత్తి నపేక్షింపకయే రక్షణము కలుగవలెను, [illegible] ప్రపత్తి యక్కఱలేక [illegible] రక్షణము కలుగవలయునని భావము. ఇందు 'విషయవాసినః' అనుటవలన ప్రపత్తి నపేక్షింపకయే రక్షణము కలుగవలయునని [illegible]. [illegible] రక్షణము [illegible] నిరపేక్షముగా [illegible]. [illegible] పాపములను [illegible] చెప్పుట వ్యర్థమేకదా యను [illegible]. రక్షింపఁగను [illegible] నదియన్ని [illegible] రక్ష్యులము [illegible] [illegible] రక్ష్యుల [illegible] [illegible] దోషములను [illegible] దప్పఁబడినది గాని స్వార్థము గాదు. మఱియు [illegible] నిర్బంధమున్నను అట కేవల

జవు. రాజా ! 'మీరు మీ తపస్ప్రభావమున రక్షించుకొనరావా' యందువేని మేము జితేంద్రియులము గావున మాకుఁ గోపము గలుగదు. మఱియు తపోనాశము గలుగునను భయమునఁ గోపమును అణఁగం ద్రొక్కియున్నవారము. కనుక కోపమున శాపము నిచ్చి దండము సేయుట దిగవిడిచినవారము. తపము సేయుచుండువారము. నీబిడ్డలవంటివార ము గావున నీవు మమ్మెప్పుడును తప్పక రక్షింపుచుండవలయును" అనిరి. ఆమహర్షు లిట్లు చెప్పి వన్యము లగుపుష్పముల చేతను ఫలముల చేతను మూలముల చేతను మఱి యును సంకల్పసిద్ధము లైనతక్కినవివిధాహారముల చేతను రాముని లక్ష్మణుని బూజించిరి. అట్లే తపస్సిద్ధులును అగ్నిహోత్రసమానులును శాస్త్రాభ్యాసంపన్ను లు నైనయితరమహర్షులును న్యాయము చొప్పున ప్రభుం డగురాముని స్తోత్రాదులం బూజించినవారై రి. ఇది ప్రథమసర్గము.

మోక్షవిషయమునందే నిరపేక్షసాధనముగాని మోక్షవ్యతిరిక్తమైన రక్షణమునందు అగి సోపాయముగుట వలన విరోధ మేమియు లేదు. ఏలన నిపుడు మహర్షులు ఈపాయము ననుష్ఠించుట మోక్షము నపేక్షిం చికాదు; దుష్టరాక్షసనిరసనము నపేక్షించిరేు. కాన మోక్షమునకుఁ గాక యిక్కెరగు ణమున నీ విషయ వాసిత్వమునుగూడ చెప్పుట వ్యర్థముగానేరదు (నగరస్థో వనస్థో వా) అట్లైన మహార్థాసిస్థత్తులు యుక్ష ముయువను స్థానబలమునను, చతురంగ బలమునను, అమాత్యాదుల మాత్రము రక్షింప నశక్యులు అయుదు ఎడ లలోకరక్షణధురంధరుఁడును, అనిపోయక్షూ ... నగరవా ... చే ... నా? ... నముచే అది తగ్గునా? స్వాభావికనిర్వినరతిశయశక్తిసంపన్నుఁడ ... టయూ లె దనియర్థము. సోపాధికుఁడైన శేషి కే ... విశేషాదిసంబంధము కావలయును. ... సోపాధిక ... నీకు యట్టి సంబంధ మక్కఱలేదు. కాన యెన్నటనుండిననుగాని మమ్ము నీవు రక్షింపవలసినయుని ... శబ్దార్థము.

ఇందులకు మూలము 'న్యస్తదణ్డా వయం రాజన్ జితక్రోధా జితేన్ద్రియాః। రక్షితవ్యాస్త్వయా శశ్వద్గర్భభూతా స్తపోధనాః.' (న్యస్తదణ్డాః) త్యజించిన దండము గలవారము ... అనుటచే నిగ్రహానుగ్రహశ యునివారు, దీనికి హేతువు. (జితక్రోధాః) తపస్సునశించునని క్రోధమును గెలిచినవారు, ఇంద్రియములు స్వాధీనములు, (జితేంద్రియాః) ఇంద్రియజయముచే కామాదులందు సంగము లేనందున ... టు మాకు సామర్థ్యముండియు స్వరూపవిరుద్ధము గావున మారక్షణము మే మే చేసికొనఁగలవారము. (త్వ యా రక్షితవ్యాః) నీవు తప్ప మఱియొకరు మాకు శరణముగా నేరరనుట, (గర్భభూతాః) నీబిడ్డలవంటి ... యైనవారము. దీనిచే అనన్యార్హశేషత్వము చెప్పఁబడినది, (శశ్వత్) ఎప్పుడును ... రక్షితవ్యశబ్దములోను గర్భభూతశబ్దములోను అన్వయించుచున్నదిగావున ... అనన్యార్హశేషత్వముసు అనన్యశరణ్యత్వమును ఒకప్పుడు ... గాక, ఎప్పుడును ... అయినను సాధనములేక ఊరకరక్షించుటయెలా ... రక్షింపవలసినదేయని ... గాఁ జెప్పుచున్నారు. (తపోధనాః) 'తస్మాన్న్యాసమేషాం తపసామతిరిక్తమాహుః' ... అనఁగా న్యాసమనుగనుక మేము ప్రపత్తియే ధనముగాఁ గలవారముమటి — మేము చేయుప్రపత్తి ... త్తముగాఁగొని మమ్ము రక్షింపుము ... రక్షణము ... రక్షించుట శరభంగాశ్రమవాసు లగు మును లె చెప్పఁగలరు. ఈ ... గావున మోక్షప్రాపణమే వీరికి రక్షణము.

— { విరాధుని జూచుట; విరాధుఁడు సీతను బట్టికొనుట; విరాధునికిని రామలక్ష్మణులకును సంభాషణము. } —

రాముఁ డంత నామునులవలన నాతిథ్యమును బడసి సూర్యోదయము కాఁగానే కాల్యకరణీయములఁ దీర్చికొని వారియందఱిని వీడ్కొని యడవికే చొచ్చి పోయెను. ఆయరణ్యమునందు నానావిధము లయినమృగములు నెరసియుండెను. పెద్దపులులును తోఁడేళ్లును అందందు కనుపట్టుచుండెను. అందలివృక్షములును లతలును గుల్మములును చెల్లచెదరై కొలఁకులు చూడ సహ్యములై యుండెను. నానావిధములగు పక్షులచటి భయమున కూఁతలిడక నిశ్శబ్దములుగా నుండెను. ఈలపురుగులు కోయని కూయుచుండెను. లక్ష్మణుఁడు వెంటనంటి రా రాముఁడు పోవుచు నిట్టినవనమధ్యమును గాంచెను. రాముఁడట్లు సీతాలక్ష్మణసహితుఁడై పోవుచు, భయంకరమృగములు గల యాయరణ్యమునందు వ్యాఘ్రశిఖరమువలె పొడవుగా నాపట్టుచు పెనుబొబ్బలిడుచున్న యొకరాక్షసునిఁ జూచెను. వాఁడు మిక్కిలి లోఁతులైన కన్నులును పెద్దనోరును, పొడవు లయిన కాయమును పొట్ట పెద్దగులుగా నుండక డుప్పును గలిగియుండెను. వాని యొడలంతయు రక్తమాంసములంటియుండుటచే మిక్కిలి రోఁతఁ బుట్టించుచుండెను. ఎంతో కోటి కోటి మెచ్చుతక్కువలుగా నున్న ముసలియన ములతోఁ గూడి మిక్కిలి భయంకరమైన రూపువికారవేషముతో భయంకరుఁడుగా నగపడు చుండెను. మఱియు నొక్కటను నఱికిన డోఁగిన పులితోలును గాల్చి నగలభూతభయంకరముగా నోరు తెఱచుకొని యమునివలె చూపట్టుచుండెను. మూఁడుసింహములను నాలుగుపెద్దపులులను, రెండుతోఁడేళ్లను, పదిజింకలను, క్రొవ్వు గ్రమ్మి కొమ్ములతోఁ గూడియున్న గొప్ప యేనుఁగుతల యొకటియును, ఇట్టిజంతువులను నగ్రుచ్చి పట్టుకొని మిక్కిలి బిగ్గరగా నఱచుచుండెను. వాఁడు రామునిని లక్ష్మణునిని సీతనుగాంచి మిక్కిలి క్రుద్ధుఁడై సంహారకాలమున యముఁడు ప్రజలపయికి వచ్చునట్లు వారలపయికి నురవడించెను. వాఁడు భూమి నదరఁ జేయుచు గడబడుచుట్ల భయంకరధ్వని గావించి*సీతనెత్తి యంకసీమను నిడికొని యాపలికిఁ బోయి రామలక్ష్మణులను జూచి,

* విరాధుఁడు సీతను పట్టుకొనుట [illegible] భార్యయను బుద్ధిచే [illegible] 'స పునః సీతాం దృష్ట్వా క్షిప్రం సంజాతవిక్రమః [illegible] అని యున్నది.

'మీరు జడలును నారచీరలను దాల్చి యొక స్త్రీని వెంటఁబెట్టుకొని వింటిని బాణములను కత్తులను దాల్చి మీయాయుస్సు తీఱుటవలన నీదండకారణ్యములోనికి వచ్చితిరి. నాచేతఁ జిక్కి మీయాయుసు దక్కదు. మీరు ఋషులే! మఱి స్త్రీతో నెట్లు గాఁపున్నారు? మునివేషము వేసికొని, మునివృత్తికి విరుద్ధముగా విల్లు మొదలైనవి దాల్చి, యధర్మము నాచరించుచున్న పాపులరు మీ రెవ్వరు? నేను విరాధుఁడను పేరు గలరాక్షసుఁడను. నేనాయుధములను బట్టి ఋషులం జంపి వారిమాంసము దినుచు నెప్పుడును ఈ ఘోరారణ్యమునఁ దిరుగుచుందును. సుందరీమణియు గలయీపడఁతి నాకుభార్య కాఁగలదు. యుద్ధమున పాపాత్ములగు మీరక్తమును బట్టి త్రావెదను' అనెను. దురాత్ముఁడగు విరాధుఁడు దుష్టముగా నిట్లు పలికిన యహంకారపుమాటలను విని జనకరాజకుమారి సీత మిక్కిలి తొట్రుపడుచు భయమున పెనుగాలికి అరఁటిచెట్టువలె గడగడ వడంకెను. రాముఁడు విరాధుని చంకం జిక్కియున్న శుభాత్మురాలిని సీతను జూచి, నోరెండ, లక్ష్మణునిం జూచి 'సౌమ్యా! జనకమహారాజకడుపునం బుట్టి మంచియాచారవతియై మిక్కిలియుగోముగాఁ బెరిఁగినయీరాజకుమారి, పాతివ్రత్యమున మిక్కిలికీర్తి గాంచినయీసీత, నన్ను చేపట్టినయిల్లాలు, విరాధునిచంకం జిక్కియున్నది చూడుము. *లక్ష్మణా! కైక మనసిష్టమైయెట్టియభిప్రాయము గలిగియుండినదో, మఱి వరము లనెడి నెపమున దేనిని ప్రియమని యెంచినదో, అదియంతయు నిపుడే శీఘ్రముగానే యాకెకుఁ గూడినది. ఎవ్వతి, దివ్యులమైపుగలదై తనకొడుకునకై రాజ్యము వచ్చుటతో తృప్తినొందదయ్యెనో, యెల్ల దానితో తృప్తినొందక సర్వభూతహితుండగు నన్ను అడవికిని బంపినదో, అట్టినాతల్లి †కైకకోర్కి యీనాఁటికి నిపుడే ఫలించినది. లక్ష్మణా! నాకు సీతను పరపురుషస్పర్శన

* కైక తనకొడుకునకు రాజ్యముమాత్రమే కోరినదేని దానినే యడిగియుండును గాని, నావనవాసమును అడుగదు. అయితే నావనవాసము అడుగుటం బట్టి నాకు కీడు చేయుచున్నదనుట స్పష్టము. దూరదృష్టిగలదై తనకొడుకునకు, రాజ్యముభంగము కాకుండుటకు నన్ను అడవికిఁ బంపునట్లును, నేనడవికిఁ బోఁగా సీత నన్ను విడువక వెంటవచ్చుననియు, సీతను రాక్షసాదులు అడవిలో అపహరించుకొనిపోఁగా నేను మిక్కిలి వ్యసనమును పొంది చెడుదుననియు కైక తనకొడుకునకు రాజ్యము నేను లేనందున నిష్కంటకమగుననియు, యెందుగా నాలోచించుకొని యిట్లు వన్నడవిపాలు చేసినది. ఆమెయభిప్రాయము యిప్పుడు నీ సీతను అపహరింపఁబడినది' అని రాముని తలంపు.

† భరతుఁడును కైకయును అయోధ్యయందున్న రాముఁడు వనవాసమునకు పోవుదురో లేదో యని తెలిసికొనలేక యుండఁగా మరల రామలక్ష్మణులు వారిని రాజ్యము నపహరింపవచ్చునని యెంచి ఇప్పటికి దుఃఖకాలమున రామలక్ష్మణులు వారిని తమరాజ్యము నపహరింపకుండునట్లు తలంచి కైకయభిప్రాయము.

తాఁకుటవలనం గలుగునంత దుఃఖము పితృవియోగమునఁగాని నారాజ్యము పోవుట వలనఁగాని కలుగలేదు' అనెను. ఇట్లు రాముఁడు దుఃఖితుండై కన్నీళ్లుం దొప్పఁదోఁగుచుఁ జెప్పఁగా లక్ష్మణుఁడతనిశోకమును గాంచి క్రుద్ధుఁడై మంత్రమూలమున కట్టువడిన సర్పమువలె నిట్టూర్పులు విడుచుచు రామునితో 'కాకుత్స్థా! నీవు సమస్తలోకములకును నాథుండవు, దేవేంద్రునకు సరివచ్చువాఁడవు; మఱి చెప్పినపని సేయుటకు నేను నీ సన్నిధానముననే యున్నాఁడను. ఇట్లుండఁగా నీవిట్లు అనాథునివలె పరితపించెద వేల? ఇపుడు క్రుద్ధుండ నయిన నేను బాణమున నీరాక్షసుని విరాధునిఁ జంపి వీనిరక్తమును భూమి త్రాగునట్లు సేసెదను. రాజ్యమును గోరినభరతునిపై నాకుఁ గలిగినకోపమంతయు, ఇంద్రుఁడు పర్వతములపై వజ్రాయుధమును ప్రయోగించునట్లు, విరాధునిపయి విడిచెదను. నేను నాభుజముల బలముతో వేగముగా నారి దివిదియేసినమహాబాణము వీని విశాలవక్షస్థలమును చీల్చి యుచ్చికొని దేహమునుండి ప్రాణములను వెడలఁబుచ్చఁగా వీఁడును గిఱ్ఱునఁ దిరిగి నేలఁగూలఁగాక' యనెను. ఇది రెండవసర్గము.

--- ❖ ---

విరాధునితో యుద్ధము. విరాధుఁడు రామలక్ష్మణుల నెత్తుకొనిపోవుట.

శ్రీమంతుఁ డగు లక్ష్మణుఁ డిట్లు చెప్పిన పిదప రాముఁడు ఆ రాక్షసుని జూచి నవ్వుచున్నట్లే 'ఓరీ! ఈయడవిలోఁ బాటుగాఁ దిరుగుచున్నావే! నీ వెవ్వఁడవు' అని యడిగెను. అంత విరాధుఁడు వనమంతయు ప్రతిధ్వని గాంచునట్లు బిగ్గరగా 'మీరెవ్వరు? నేను తిరుగుచున్నానే! చెప్పుఁడు. మీరెవరు? ఎక్కడికి పోవుచున్నారు?' అని యడిగెను. అంత సత్యాంగ తేజుఁడగు రాముఁడు, స్వాభావికముగా మొగమునఁ గాంతి యుండుచుండు నారాక్షసునకు తన్ను గూర్చి తెలిపి తనయిక్ష్వాకువంశమును తెలిపి క్షత్రియులము యనఁగా నతనికి వచ్చినదియు మొగమునందలి చిహ్నము చెప్పవలె. 'మేము క్షత్రియులము, సదాచా

మఱియు 'వ్యసనకాలమున జనులు [illegible] యెట్లు ప్రత్యుత్తరము చెప్పవలె' అని యిట్లు చెప్పుట విరుద్ధము. [illegible] జనించుటంబట్టి రాముఁ డిట్లు చెప్పినందున [illegible] నుండి గోవులను [illegible] ఇట్లు వాఁడు నటించుచున్నాఁడనియు చెప్పవచ్చునుగదా' యని యిట్లన్న అయినను వ్యసనకాలమున [illegible] ఇది చెప్పఁదగినది కాదు అను [illegible] కలుగును. అట్టిచోట నిట్లు చేసినాఁడని యెఱుఁగవలెను.

* ఇందులకు 'అనాథ ఇవ భూతానాం నాథ స్త్వం వాసవోపమః' అని మూలము. దీనికి తాత్పర్య మిట్లుండఁగా:—(భూతానాం) సర్వలోకములకు నాథుఁడవు (వాసవోపమః) వాసవునకు నుపమానమైనవాఁడవు, ఇట్టి నీవు (అనాథ ఇవ) నాథుఁడు లేనివాఁడవువలె [illegible] అని యర్థము. ఈతాత్పర్యమునే వ్యాఖ్యాతలు 'అనాథవత్ [illegible]' అనియు [illegible] 'త్వం [illegible] శోకేన యథాహం విముఖీకృతః' అనియుఁ జెప్పిరి. [illegible] ఇట్లే గ్రాహ్యము

రసంపన్నులము, అడవినినుండువారము. ఇఁక నీసంగతిని దెలియఁగోరెదము నీవెవ్వఁడవు? ఈదండకారణ్యమునఁ దిరుగుచున్నావే' అని యడిగెను. విరాధుండును సత్యపరాక్రముఁ డగురామునిఁ జూచి 'రాజా! రామా! నాసంగతిని చెప్పెదను వినుము నేను జయునికొడుకను. నాతల్లి పేరు శతహ్రద. నన్ను భూమియందు రాక్షసులందఱును *విరాధుం డనిపిలుతురు. మఱియు నేను తపముగావించి బ్రహ్మప్రసాదము వడసితిని. దానివలన నన్ను శస్త్రమునఁ జంప నలవిగాదు; మఱి ఛేదింపను దరముగాదు; భేదింపను శక్యముగాదు మీరు ఈస్త్రీయాశ వదలుకొని దీనిని విడిచి, వచ్చిన దారినే వేగ పాఱి పొండు మంచిపడఁతి దొరకుటంబట్టి మీ ప్రాణములను గొనక విడిచెదను' అనెను. రాముఁడు కోపమున కన్నులు మిక్కిలియు నెఱ్ఱఁబాఱ వికృతాకారుఁడును పాపచిత్తుఁడు నగురాక్షసునిఁ జూచి 'ఓరీ నీచా! ఛీ! అతి నీచమైన పనికిఁ దలపెట్టితివే! నీవు నీమరణమును నిజముగా వెదకుచున్నావు అట్లే యుద్ధమున నీకోర్కి ఫలించును. నిలువు. నాబారిఁ బడి ప్రాణములతోఁ బోలేవు' అనెను అంత రాముఁడు వింట నారిం గూర్చి మిక్కిలి వాఁడిబాణములను అతివేగమున సంధించి రాక్షసునిపైఁ బ్రయోగించెను. అతఁ డట్లు వింటి నెక్కుపెట్టి గరుడునివలెను వాయువువలెను మహావేగమునఁ బఱచునట్టి బంగారుపింజబాణముల నేడు ప్రయోగించెను. నెమిలిఱెక్కలు గట్టంబడి నిప్పువలెఁ దులకించునాబాణములు విరాధుని దేహమును దూసికొని నెత్తురు వెడలకమునుపే యుచ్చి వచ్చుటచే కొంత నెత్తుటఁ దోఁగి నేలంబడినవి. ఆరాక్షసుఁడు ఆబాణము లుచ్చి పోవఁగా నొచ్చి మిక్కిలి కుపితుఁడై సీతను గ్రిందనుంచి శూలము నెత్తుకొని రామలక్ష్మణులపైకి పాఱుతెంచెను వాఁడు మిక్కిలి బిగ్గఱఁగా నార్చుచు నింద్రధ్వజమువలె మిక్కిలి పొడ వయినశూలమును బట్టికొని నోరు దెఱచుకొని యున్నయమునివలె నపుడు చూచువారికి విలసిల్లుచుండెను. అంత నాయన్నదమ్ములిరువుఱును ఆవిరాధుఁడు సీతను విడిచివచ్చుటవలన వానిపయిని యథేష్టముగా బాణములు వేయ వీలుపడుటచే మునుపటివానికంటె మిక్కిలి వెలుఁగు చున్నబాణములను † ప్రళయకాలంబున భూతసంహారము సేయు యమునివలె నున్నయారాక్షసునిపై వర్షముగాఁ గురియించిరి. మహారౌద్రుఁ డయినయారాక్షసుఁడు 'మీరలు నాకెంతమాత్రము' అని నవ్వి నిట్టనిలువున నావులించుచు నొడలు విఱుచుకొనెను. అట్లు విఱుచుకొనునపుడు వాని దేహమునఁ గొంత నాటియున్న బాణ

---

* 'విరాధుఁడు' అనఁగా విగిలి+ఆరాధనుఁడు-దురారాధ్యుఁ డనుట ఈపేరు వానితలిదండ్రులు గాను; వానికి సజాతీయు లైనరాక్షసులు పెట్టిరని తెలియునది.

† దీనికి 'కాలాన్తకయమోపమే' అనిమూలము. 'కాలుఁడు అంతకుఁడు యముఁడు అని మూరణాధికారులు ముగ్గురు అందు కాలుఁడు జీవితవిచ్ఛేదమును, అంతకుఁడు ప్రాణాపహారమును, యముఁడు పుణ్యాపుణ్యవిచారణ సేయు నధికారములు గలవారుగా భేదము తెలియునది' అని మహేశ్వరతీర్థులు.



573 రామలక్ష్మణులు విరాధుని వధించుట.

ములు వేగవంతములయ్యును వాని దేహమునుండి వీడిపడినవి. ఆరాక్షసుఁడు తనవర దానముకలిమివలన ప్రాణవాయువులను హృదయమునం దొక్కటిగా బిగియంగూర్చుకొని బలముగలిగి శూలము నెత్తుకొని రామలక్ష్మణులపైకి నుఱికెను. రాముఁడు శస్త్రధారులకు శిరోమణి కాఁబట్టి యాకాశమునందలి అగ్నివలె వెలుఁగుచు వజ్రాయుధమును బోలి వచ్చునాశూలమును రెండుబాణములచే తుండించెను. రాముని బాణములచే నాశూలము తుండెములై, వజ్రాయుధముచే నఱుకఁబడిన మేరుపర్వతపు శిలాతలమువలె విరాధుని హస్తమునుండి నేలంబడెను. విరాధుఁడు వేగముగా పైకి పాఱు తెంచుచుండుటఁ జూచి యారామలక్ష్మణులు కృష్ణసర్పములవలె నున్నతమమేటికత్తులను బూని వానిని బిట్టుగా ప్రహరించిరి. రౌద్రాకారుఁడైనయా రాక్షసుఁడు అట్లుమిక్కిలి చావఁగొట్టఁబడినను విడువనివాఁడై, పురుషసింహులగుటంబట్టి కదలింపనుగూడ నలవి గానియా రామలక్ష్మణులను బట్టి బాహువులతోఁ గౌఁగిలించుకొని యెత్తుకొని పోనంగోరెను. వాఁడు మఱియొక వనమునకు తమ్ముఁగొనిపోవనున్నయభిప్రాయమును రాముఁడెఱిఁగి లక్ష్మణునిజూచి 'ఇంతకు నూరకుండుము. ఈరాక్షసుఁడు మనకుఁ బోవలసిన యీమార్గమునసే మనలను లెస్సగా మోచికొనిపోవుంగాక లేక లక్ష్మణా! వీఁడు కోరినదారినే మోచికొని పోవుఁగాక. ఏలన మన మడవినడుచు పోవఁగోరుచున్నారము దారియోమనకుఁ దెలియదు. ఈరాక్షసుఁడు పోవుచదే మనకును పోవలసినదారి యగును జుమా' అనెను. అంతనారాక్షసుఁడు తన బలవీర్యమున మహాబలులైనయా యిరువురిని, నారొప్పకొనియుండుటంబట్టి, బిడ్డలంబోలె నెత్తి తనమూఁపులపై నుంచుకొనెను. రాక్షసుండా విరాధుఁడు రామలక్ష్మణుల నిరువురను మూఁపులపై నిడికొని భయంకరముగా నార్చుచు దానుద్దేశించిన యడవినిగూర్చి పోయెను. మహామేఘమువలె దట్టముగాఁ గారుకొనుచు, నానావిధములైనగొప్పవృక్షములతోఁగూడి పలుదెఱఁగులైనవందలకొలఁది పక్షులచే వింతగొలుపుచు, నక్కలు పెద్దపులులు మొదలగు క్రూరమృగములును నెరసి బెరసియున్న మహారణ్యమును విరాధుఁడు ప్రవేశించినవాఁడయ్యెను. ఇది మూఁడవసర్గము.

సీత రోదనమునుజూచి రామలక్ష్మణులు వేగమున విరాధుని
బాహువులను ఖండించుట. విరాధుని పూర్వజన్మవృత్తాం
తము వాఁడు శరభంగాశ్రమమును దెలిపి
స్వర్గమునొందుట.

సీత, యారాక్షసుఁడు రామలక్ష్మణులను గొనిపోవుచుండుటఁ జూచెను. మంచిచెలువంపుబుజములు గలయాచెలువ మిక్కిలి దుఃఖితయై చేతులు పిసికికొనుచు బిగ్గఱగా 'దశరథకుమారుఁడీరాముఁడు సత్యవంతుఁడే! సదాచారసంపన్నుఁడే! మంచిబుద్ధి గలవాఁడే! ఇట్టిమహనీయునిని లక్ష్మణునితోఁగూడ భయంకరాకారుఁడగు రాక్షసుఁ

గు, అయ్యో! దైవమా! పట్టుకొనిపోవుచున్నాఁడే! ఓ రాక్షసోత్తమా! నన్ను తోడేళ్లను పెద్దపులులును జంబుకములును భక్షించును. అవి యేల తినవలయు ను నీ కిదిగో మ్రొక్కెద రామలక్ష్మణులను విడిచి నన్నుఁ బట్టుకొని పొమ్ము' అని విల పించెను వీరు లగు రామలక్ష్మణులు సీత యట్లు పలవించి చెప్పుట విని యాదురాత్ము ని జంపుటకు త్వరపడిరి * వెడిమిండై యావిరాధుని నెడమచేతిని లక్ష్మణుఁడు ఖండించెను. రాముఁ డా రాక్షసుని కుడిచేతిని బలిమితో ద్రుంచివేసెను. మేఘమువ లెఁ గారుకొనుచున్న యా రాక్షసుఁడు చేతులు విఱిగి భయపడి, వజ్రాయుధము చేత ఖండింపఁబడిన కొండవలె గొబ్బున నేలఁబడెను. అంత వారిద్దఱును వానిని నేలం బడవైచి పిడికిళ్లను మోఁకాళ్లను అడుగులను ఎత్తియెత్తి వానిని బలుమాఱు గొట్టుచు పిసికి ముద్ద గావించిరి. ఆ రాక్షసుఁడును పెక్కు బాణములు గ్రుచ్చఁబడి యు, వారిద్దఱి కత్తులవాట్లచే దేహమెల్ల గాయములుపడియు, మఱియు భూమిపయిని పలు విధముల నజ్జుగుజ్జుగాఁ ద్రొక్కఁబడియు, మరణము నొందఁడయ్యె. రాముఁ డిం తటి భయములు వచ్చినను వానిని బోఁగొట్టు యుపాయము మొసఁగునట్టి వాఁడు. కాన యా శ్రీమంతుఁడు పర్వతాకారుఁ డగు విరాధుని శస్త్రాదులచేఁ జంపుటకు అలవిగాదని తెల్ల గాఁ దెలిసికొని లక్ష్మణునిఁ జూచి 'పురుషతిలకా! ఈ రాక్షసుఁడు తపస్సు చేసియున్న వాఁడు. దానిం బట్టి వీనిని యుద్ధమున నాయుధములచేఁ జంప నలవిగాకున్నది. కాఁ బట్టి వీనిని నేలం బాతిపెట్టుదము' అనెను విరాధుఁడు రాముఁడు చెప్పినది విని పురు షోత్తముం డగు నా కాకుత్స్థునిం జూచి సవినయముగా 'పురుషసింహమా? ఇంద్రుని తోడిసాటి యైన మేటిబలము గల నీవు నన్ను వధించితివి. నే నింతకుమును ప్రజ్ఞానము వలన నీవు సాక్షాత్పురుషోత్తముఁడ వని యెఱుంగనైతిని. తండ్రీ! † కౌసల్యాదేవి కడుపున వెలుఁగఁ బుట్టిన రాముఁడ వని నా కిప్పుడు తెలిసినది. మహాభాగ్యవతి యగు సీతాదేవి స్వరూపమును మహాయశుం డైన లక్ష్మణుని తత్త్వమును దెలియవచ్చినవి. నే నింతవఱ కిది తెలియకుండుటకుఁ గారణము వినుము నేను తుంబురుఁ డను గంధర్వుఁ డను. కుబేరుని శాపమున నే నిట్లు భయంకరమైన రాక్షసదేహమును బొందితిని. అన ఘా! నేను తొల్లి రంభం దగిలి, తగు నవసరమున కుబేరునికిఁ గొలువు సేయకుండఁగా మా స్వామి యగు నతఁడు మిక్కిలి కోపించినవాఁడై 'రాక్షసుండవు గమ్మ'ని పలికెను.

---

* విరాధుని పట్టుకొన్నప్పుడు గాని కబంధుం బట్టుకొన్నప్పుడు గాని లక్ష్మణుఁడు ఎడమ వైపుననే యుం డుచు కుడిచేతిని ఖండించుట ఒక్క విధముగా నే వ్రాయబడియున్నది. పౌరాణిక మేమనఁగా లక్ష్మణుఁ డెప్పుడును రాముని కుడిప్రక్కనే యుండును కనుక విరాధాదులు రాముని కుడి చేతను లక్ష్మ ణుని ఎడమ చేతను బట్టుకొనఁగా వారిద్దఱును అవతలి ప్రక్క చేతులను ఖండించవలసి వచ్చెనని తెలియును.

† నీవు సాక్షాత్పురుషోత్తముఁడ వనియు కౌసల్యకడుపున రాముఁ డై యవతరించితివనియు మహా భాగ యగు లక్ష్మియే సీత యనియు సీతయంశమై నన్నుమున్నుంచుటవలన మిక్కిలి వాసిగ డక్కయగువాఁడు లక్ష్మణుఁడనియు తెలిసికొనినటుట.

మఱియు నేను ప్రసన్నునిఁగాఁ జేయఁగా నామహాయశుఁడు నన్నుఁజూచి 'దశరథ కుమారుఁ డగురాముఁడు నిన్నెపుడు యుద్ధమున వధించునో యపుడు నీవు నీ మొదటి రూపునొంది స్వర్గము నొందఁగలవు' అని చెప్పెను. పరంతపా ! నీ యనుగ్రహము వలన నే నతిభయంకర మైనయీశాపమునుండి విడివడితిని. ఇఁక నా లోకమునకుఁ బని వినియెదను. మీకు శుభంబగుఁగాక. తండ్రీ ! ఇచ్చటికి ఒకటిన్నరయామడ దూరమున ధర్మాత్ముఁడును మహాప్రసన్నుఁడును సూర్యసదృశ తేజుఁడు నగు శరభంగుఁ డనుమహాముని నివసించుచున్నాఁడు. నీవు శీఘ్రముగా నాతనియొద్దకిఁ బొమ్ము. * ఆయన నీకు మేలుగావించును. రామా ! నన్ను నల్లముద్రవ్వి పూడ్చి పిమ్మట సేమముగాఁ బొండు. ప్రాణములు విడిచినరాక్షసులకు నిట్లు భూమియందుఁ బూడ్వఁబడుట సనాతనముగా వచ్చుచున్నధర్మము. 'ఏరాక్షసులకు బిలములు భూమియందుఁ బూడ్వఁబడునో వారలకు శాశ్వతలోకములు కలుగును' అని చెప్పెను. మహాబలుఁడైన విరాధుఁడు బాణపీడితుఁడై రామునితోఁ జెప్పి యంతట దేహమును విడిచి స్వర్గము నొందుచుండఁగా నొంటరినాయెను. రాముఁడు విరాధుని మాటవిని లక్ష్మణునిఁ జూచి 'లక్ష్మణా ! వనగజమునుబోలె భయంకరకర్ముఁడైనయీరాక్షసునకు నీవనమునఁ బెద్దగుంటఁ ద్రవ్వుము' అనెను. ఇట్లు వీర్యవంతుఁడు పెద్దగుంటను ద్రవ్వుమని లక్ష్మణునకుఁ జెప్పి విరాధునిఁ గదలనీయక కంఠమునం గాలిచే నదిమిపట్టి నిలుచుండెను. అంత లక్ష్మణుఁడును మిక్కిలిగునపముఁ జిప్పసగొని మహాకాయుఁ డగువిరాధుని పార్శ్వభాగమునందు పెద్ద బిలమును త్రవ్వెను. అంత రాముఁడు వానిఁ ద్రొక్కిపెట్టినకాలు దీసికొనఁగా మిగుల భయంకరశబ్దముఁ జేయుచు శంకువంటి చెవులును, పెడదపుధ్వనియుఁ గలవిరాధుని నాబిలంబునఁ బడవైచిరి. అతివేగపరాక్రమశాలులు యుద్ధమున వెనుదీయకుండు రామలక్ష్మణులు తీక్ష్ణముగను సంతోషంబునొంద భయంకరుం డగునారాక్షసుని, యుద్ధంబున జయించి వాని బిగ్గఱ నఱచుచుండఁగా బిలంబున నెత్తి పడవైచిరి. ఆరామలక్ష్మణులు కార్యకుశలురగుటచే మిక్కిలి నిపుణులగుపురుషశ్రేష్ఠులు గావున నావిరాధుఁడు కేకలువేయుచుండఁగ మహాసురుఁ డగు వానిఁ గొట్టి వారి చేతనాయుధములకు నొగ్గరాని వాఁడగుటఁ జూచి యుక్తిచే వానిం గొయ్యిలోఁ బడవైచి వానిని బిలంబునఁ బూడ్చి ప్రాణంబులఁ గోల్పోవఁ జేసిరి. సనాతనుఁడగు శ్రీరాముఁడు బలాత్కారమునఁ దన్నుఁ జంపఁగోరి బిలమునఁ బూడ్చుటనమరణోపాయమును జేయఁ బూనఁగాఁ జూచి విరాధుఁడు తానే 'నన కాయుధమువలనఁ జావు కలుగదనియు దన్నుఁ బూడ్చిపెట్టవలయుననియు రామునకుఁ దెలిపెను. రాముఁడును అట్లు విరా

* ఇందులకు 'స తే (శ్రేయసా విధాస్యతి' [illegible] (సః) ఆతఁడు (తే = నీకు) శ్రేయసా (శ్రేయస్సుచేత) [illegible] (విధాస్యతి) [illegible] అని యర్థము. [illegible]

ఘుడు చెప్పిన మాటనువిని యే వానిని బలిమిని బూాక్ష్య [illegible] నను. రాఘవుం బలాత్కారమున నారాక్షసుని బిలమునఁ బూడ్చ [illegible] [illegible] మిక్కిలి మా [illegible] మోదమునఁ [illegible] చేసెను. రాముం [illegible] [illegible] కిల్లు [illegible] జూచి [illegible] పులకితశరీరు లగు [illegible] యస్మమహాత్మము [illegible] [illegible] యానంగమునమండి యారాక్షసుని [illegible] గారు చే వింత [illegible] [illegible] [illegible] నీ తం జేకొని మిక్కిలి సంతుష్టులై [illegible] [illegible] ద్యులచందమున, విహరించుచుండిరి [illegible]

శరభంగాశ్రమమునకుఁ బోవుట శరభంగుఁడు [illegible]
బూజించి సుతీక్ష్ణాశ్రమమునకు [illegible] జెప్పి [illegible]
సన్నిధి నగ్ని ప్రవేశము సేసి [illegible]
[illegible]

రాముఁడు పరాక్రమశాలి [illegible] [illegible] జంపి యంత సీతను కౌఁగిలించి మంచిమాటలు [illegible] [illegible] నిని లక్ష్మణుని జూచి 'ఈ యడవి మిక్కిలి [illegible] నిది. మనమడవిలో నుండి [illegible] [illegible] శ్రీఘ్రముగా శరభంగమహామునియొద్దకుఁ బోవుదము' [illegible]. [illegible] గుమహాత్మునకు [illegible] [illegible] శరభంగమహామునియాశ్రమమునకుఁ బూర్వ [illegible] శరభంగుని సమీపమున మిక్కిలి ప్రకాశించుచున్న దేవేంద్రు [illegible] మిక్కిలి యాశ్చర్యమును గొలుపు [illegible] [illegible] ముందు తాను సమీపించి [illegible] [illegible] వెంటరా శరభంగుని సమీపమున నున్న దేవేంద్రుని [illegible] క్కిలియు కాంతి [illegible] [illegible] పు నుముంగుపస్త్రములను గట్టియుండెను [illegible] అతనిని బూజించుచుండిరి. ఆయాశ్రమమునకు సమీపమున [illegible] గుఱ్ఱములుపూన్పఁబడి [illegible] ధగధగ [illegible] రథమును గాంచెను. తెల్లనిమబ్బువలె మిక్కిలి [illegible] మునలె గుండ్రనై యుండుగులుకుచు, [illegible] న్న యింద్రుని శ్వేతచ్ఛత్రమును గాంచెను. [illegible] తోఁగూడినమిక్కిలిమేలగు [illegible] వీచుచునుండిరి. గంధర్వులును సిద్ధులును దేవతలును [illegible] ఆకాశమున



576 సీతారామలక్ష్మణులు శరభంగాశ్రమమునకు వచ్చుట. శరభంగుడు స్వర్గమునకు చనుట.

నున్న దేవేంద్రుని దేవవాక్యములఁ బ్రస్తుతించిరి. అంత నింద్రుఁడు శరభంగ మహా మునితో మాటాడుచుండఁగా రాముఁడు దేవేంద్రునిఁ గాంచి లక్ష్మణున కాయింద్రుని రథమును జేతఁ జూపుచు 'లక్ష్మణా! ఆకాశంబున మిక్కిలి వెలుఁగులు దులఁగలిం చుచు, సిరి నింపునింపుచు, పట్టపగలింట వెలుఁగుచున్న సూర్యునివలె మిఱుమిట్లు గొలుపుచు వింత గొలుపుచున్న రథమును జూచుచున్నావా? మనము పెద్దల వలన వినియున్న యింద్రుని గుఱ్ఱములను బిలువఁగా వానిని వినియున్నాము. ఇవిగో! అదివ్యా శ్వములే ఆకాశమున వచ్చియున్నవి నిజము. [illegible] నిర్వ టిలుచు, మిక్కిలి విశాలము లైన [illegible] బాహు లుడిగాలు, ఎత్తినిలువులుగట్టి, [illegible] క్రే ష్ఠులు రథము నిష్టమున ఒక్కొక్క దిక్కున నూఱ్గురు చేసిగా నిలుచున్నారే! వీరలందఱు దేవతలు. వీరి [illegible] నిత్యమైన [illegible] లక్ష్మణా! [illegible] [illegible] న్నారు. దేవతల [illegible] [illegible] యున్నను. ఈ [illegible] దేవేంద్రుఁడు [illegible] లక్ష్మణా! నీ [illegible] గాఁ [illegible] స్పష్టము గాఁ [illegible] వచ్చెదను.' అని తమ్ముని [illegible] లక్ష్మణునితో నుగల [illegible] శరభంగ [illegible] ను. అంత దేవేంద్రుఁడు [illegible] శరభంగమహాముని [illegible] మునకుఁ [illegible] నాతో మాటలాడుటకు [illegible] [illegible] మును సాధింపవలయును. '[illegible] ప్రతిజ్ఞ తీర్చుకొన్న [illegible] ఫలమును [illegible] [illegible] శీఘ్రముగా [illegible] [illegible] మాత్రము [illegible] నన్ను [illegible] ముని [illegible] ఇంద్రుఁడు ముని [illegible] శరభంగునిఁ [illegible] [illegible] నెక్కి స్వర్గలోకమునకుఁ బోయెను. దేవేంద్రుఁడు [illegible] రాముఁడు [illegible] [illegible] శరభంగమహాముని [illegible] [illegible]

* [illegible] '[illegible]' [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ముని యగ్నిప్రవేశార్థము అగ్నినుపాసించుచుండెను. రాముఁడును సీతాలక్ష్మణులును ఆమహాముని పాదములను బట్టుకొని నమస్కరించి యతండు గూర్చుండ సనుజ్ఞఁ దయొసంగి యాసనమిచ్చి సత్కరింపఁగా తారు గూర్చుండిరి. అంత రాముఁ డమ్మునినిఁ జూచి దేవేంద్రుఁడు వచ్చి పోయినవిషయమునడిగెను. శరభంగుఁ డావిషయమంతయు రామునకుఁ జెప్పవాఁడై 'రామా! వరప్రదుఁడై నయీదేవేంద్రుఁడు నేను గావించిన యుగ్రతపస్సుచే నాకు ప్రాప్తమైయాత్మవిదులకు బొందనలవిగాని బ్రహ్మలోకమునకు నన్నుఁదోడ్కొని పోఁగోరుచున్నాఁడు. పురుషలలామా! నీ విచటి దాపునసే యున్నావని తెలిసి ప్రియాతిథి వగునిన్నుఁ జూడక పోఁగూడదని బ్రహ్మలోకమునకుఁ బోకున్నాను. పురుషసింహా! నీవు ధార్మికుఁడవు, సత్యసంకల్పుఁడవు, ఇట్టి నిన్నుఁ గాంచి యటుపిమ్మట దేవసేవిత మగు బ్రహ్మలోకమునకుఁ బోవుచున్నాను. | పుణ్య

శుభములను. ఇట 'బ్రహ్మలోకం న గచ్ఛామి' 'గమిష్యామి త్రిదివం దేవసేవితమ్' అని నీ దర్శనమువలనఁ బట్టి బ్రహ్మలోకమునొల్లను, (దేవసేవితం) 'యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః' అను వేదశబ్దవాచ్యులై నిత్యసూరులు సేవించుచుండెడు, (త్రిదివమ్) త్రిపాద్విభూతియు నైన పరమపదమును నే, (త్వయా సమాగమ్య) నీతోడి సమాగమముచే-నీకటాక్షమువలను పొందఁదగి పొందెదను, అభిప్రాయము స్ఫురించుచున్నది: గోవిందరాజులు 'సత్యసంకల్పుఁడవు నిర్మలానందస్వరూపుఁడవును, భక్తజనపరిపాలకుఁడవు నగు నిన్ను దర్శనము సేయు నానందమును విడిచి నేనిపుడంతకంటెను భాగ్యమైనవస్తువు బ్రహ్మలోకమందు నాకేదియు లేదు. పూర్వము గేహాంతరములచే బ్రహ్మలోకము ననుభవించియున్నాను. అట్లు అది యనుభవింపఁబడినదే యైనను, అందు నిన్ను దర్శించు నానందమంతటి భాగ్యమైనదేదియు లేకుండినను నాప్రారబ్ధకర్మనశమున నచటికి బోవుచున్నాను. ఏమి సేయుదును' అని మహేశ్వరతీర్థులు

| ముని 'నీకటాక్షమువలన బ్రహ్మలోకమును విడిచి త్రిదివమును అనఁగా పరమపదమును బొందెదను' ననఁగా రాముఁడు 'క్రమముగా పరమపదమును బొందుదువుగాక. ఇప్పుడార్జించిన కర్మఫలములను-అనఁగా వానివలనఁ గలుగు స్వర్గాదిలోకములను-అనుభవింపు' మనఁగా ముని 'నేనార్జించినకర్మములన్నిటిని నీకే యర్పించెద'నని చెప్పినాఁడని తెలియునది. కర్మములను భగవంతునికర్పించుటయనఁగా కర్మముల ఫలమందు సంగమువదలి వానికి తాను కర్తయనుటను వదలి భగవంతునికై కైంకర్యమాత్రముగా వానిని అనుష్ఠించుటయే యగునని తెలియునది. ఇట బ్రహ్మలోక స్వర్గలోక భోగప్రసంగములను ప్రతిగ్రహింపుమనుటచే కర్మఫలములను సర్వేశ్వరుఁ డగుభగవంతుని కర్పించుటయనుచున్నది. ఎట్లన ఆ సర్వేశ్వరుఁడు 'అహమేవ హరిష్యామి' 'నేను అపహరింపఁగలను' అని స్వీకరించుట తెలియునది. ఇది అంతరార్థము. ప్రాతీతికార్థ మెట్లనఁగా:- రాముఁడతిథియై వచ్చుటచే ముని తానార్జించిన లోకములను గొనుమని అతిథి సత్కారము చేసినాఁడని తెలియునది.-గోవిందరాజులు. ముని రామునికి లోకముల నొసఁగుటచే అతిథి సత్కారము గావించినాఁడవియు రాముఁడు 'ఋషులిచ్చునది ప్రతిగ్రహింపఁ గూడదు గావున నీవిచ్చునది నేను పుచ్చుకొనరాదు 'అహమేవ హరిష్యామి' నేనే సంపాదించి గయికొనెదను. నీవు నాకు వసతియైన స్థానమును మాత్రమే చూపఁగోరుచున్నా'నని చెప్పెననియు గ్రంథ్యము. మహేశ్వరతీర్థులు. 'అహమేవాహరిష్యామి' అనుటకు నేనే నీకు సంపాదించుచున్నాను-అనఁగా 'అభక్తేన తత్ కాంనాస్తి మద్భక్తివిహీనతా' అనుగీతవాక్యరీతిని భగవంతుఁడు తానైయిచ్చునంతటి భక్తులొల్లుదురు గావున ఆలోకములను నేనే నీకు ఇచ్చుచున్నానని రాముఁడు చెప్పెను. తిలకము.

తిలకా! నేను బ్రహ్మలోకమునను స్వర్గలోకమునను అక్షయము లయినమంచి భోగ ప్రదేశముల నార్జించియున్నాను. వాని నన్నింటిని నీకర్పించెద. ప్రతిగ్రహింపుము' అనెను. సకలశాస్త్రకోవిదుఁడును పురుషతిలకుఁడు నగురాముఁడు శరభంగమునియట్లు చెప్పినమాటవిని యాతనితో 'మహామునీ! నీవు నాకర్పించినలోకముల నన్నిటిని నేను తప్పక స్వీకరించెదను. నాకీ యడవియందు నీవు చూపుచోటునే వాసస్థానముగాఁ జేసి కొనఁ గోరుచున్నా' ననెను. మహాప్రాజ్ఞుఁడైన శరభంగుఁడు రాముఁ డిట్లు చెప్పుట విని యతనితో 'రామా! ఈ వనమందు సమీపముననే ధర్మబుద్ధియు మహాప్రభావుఁడు నయినసుతీక్ష్ణుం డనుమహర్షి గలఁడు. అతఁడు నీకు మేలుగావించును. నీవు సుతీక్ష్ణ మునియొద్దకుఁ బొమ్ము. ఆయన నీకు ఈ వనస్థలమున రమణీయమును పరిశుద్ధము నయినప్రదేశమును వాసస్థానముగా నేర్పఱచును. ఇదిగో! *మందాకినీ నది. తూర్పుదిక్కుగా ప్రవహించుచున్నదానికి ఎదురుగా నీ పడమటిదిక్కుగాఁ బోవుమార్గమునఁ బొమ్ము. ఆ మార్గమునఁ గొన్నియెడల నదికి సమీపముగాను గొన్నిచోట్ల నదికి దూరముగాను పోవుము. ఈ రేవులో దట్టంపుఁబుష్పరాశులు తెప్పలవలె తేలుచున్నవి. నాయనా! పురుషసింహమా! ఇదిగో †మార్గము. కొంతనిలిచి నన్నుఁ జూచుచుండుము. పాము కుబుసమును విడుచునట్లు నే నీ జీర్ణదేహమును విడిచెదను.' అనెను. మహాతేజుఁ డగునామౌని బ్రహ్మమేధమంత్రవిదుఁడుగావున నగ్నిని పరిస్తరణాదులచే చక్కఁగా నలంకరించి బ్రహ్మమేధ మంత్రములను జపించుచు నాజ్యమువేల్చి యాయగ్నిహోత్రమును బ్రవేశించెను. అంత నాయగ్నిహోత్రమున మహాత్ముఁ డయినయామౌని వెండ్రుకలును, జీర్ణించిన చర్మమును, అస్థులును నెత్తురుతోడ మాంసమును దగ్ధమయ్యెను. దానిఁ జూచి మహాధీరుఁ డగురాముఁడును, సీతయు లక్ష్మణుఁడును, పరమాశ్చర్యమునొందిరి. అంత నాశరభంగుఁడు అగ్నివలె వెలుఁగుచు ముప్పదియేండ్లు గలకుమారుఁడై యాయగ్నిచయమునుండి లేచి మిక్కిలియుఁ బ్రకాశించెను | ఆ మహాముని ఆహితాగ్నులు నడయులోకములను మహాత్ములగుఋషులు పొందులోకములను అతిక్రమించి బ్రహ్మలోకమునకుఁ బోయెను. పుణ్యకర్ముఁడును బ్రాహ్మణశ్రేష్ఠుఁడు నగునామహాముని యా బ్రహ్మలోకమున సపరివారుఁ డగు బ్రహ్మదేవునిఁ జూచెను. బ్రహ్మదేవుఁడును అమ్మునినిఁ జూచి సంతోషించి స్వాగతమడిగెను.

ఇది యైదవసర్గము.

---

* 'మందాకినీనది' యనఁగా మందాకినియను పవిత్రమైనయొకనది. దీనియొడ్డున ఋషులు పుణ్యనదు లన్నిటిని గంగానదియని వ్యవహరించుచుండినట్లు తెలియుచున్నది. కావుననే చిత్రకూటమునకు దగ్గఱనున్న మందాకిని యను పేరు గలిగెనని తెలియనగు.

† ఇది దేవయానమార్గమున బ్రహ్మలోకమును బొందుట తెలియనగు.

> శరభంగాశ్రమమునఁ గలమునిజనులు రాముని శరణుఁ జొచ్చి రాక్షసోపద్రవమును జెప్పుట రాముఁడు వారలకు రాక్షసులను వధించుటకు ప్రతిజ్ఞ సేయుట.

శరభంగుఁడు దివంగతుఁ డయినపిదప నందఱు మునులందఱును ఒక్కటిగాఁ గూడి తేజముచే రాజిలుచున్న రాముని యొద్దకు వచ్చిరి. వారెవ్వరన, బ్రహ్మనఖములవలనఁ బుట్టిన వైఖానసు లనుఋషులును బ్రహ్మరోమముల జనించినట్టి వాలఖిల్యులనువారును, దేహములోపలిభాగమంతయు నీటిచేఁ గడుగుకొను ఋషులును, చంద్రసూర్యకిరణములఁ ద్రాగి యుబుసుపుచ్చువారును, దేహమంతయు రాళ్లచేఁ గొట్టుకొనువారలును, ఆకులు దినియుండువారలును, పళ్లు మొదలగుభక్ష్యములను దంచుటకు మాఱుగా దంతములచేతనే నమిలి పొట్టునువిడిచి గింజలనుమాత్రము దినువారలును, గొంతుబంటి నీళ్లనుండి తపము సేయువారును, దేహమునందే [illegible]మీఁదఁగాని, భుజముమీఁదఁగాని తలయుంచుకొని నిదురించువారును, నిదురింపక యే యుండువారును, శీతకాలమున బయలునుండి తపము సేయువారును, జలమాత్రాహారులును, వాయుమాత్రాహారులును, పట్టులేక యాకాశమున నుండువారును, నేలపైనుం బరుండువారును, వ్రతార్థము నిత్యోపవాసము లుండి సర్వాహారములు వర్జించినవారును, జితేంద్రియులును, ఎల్లప్పుడును తడిబట్టలను గట్టుకొనియుండువారును, వివిధ మంత్రజపములను జేయువారును, స్వాధ్యాయపరాయణులును, గ్రీష్మకాలమునఁ బంచాగ్నిమధ్యమున నుండి తపముగావించువారునై యున్నట్టి యందఱును మంచి బ్రహ్మతేజస్సుగలిగి యోగపరిపాకమునొంది, యేకాగ్రచిత్తులగు మునులందఱును, శరభంగు నాశ్రమమునకు వచ్చి రాముని సందర్శించిరి. *ధర్మజ్ఞులగు నమ్మునిశ్రేష్ఠులు ఎఱిఁగిన ధర్మవిదుండును మహాధనుర్ధరుఁడు నగురాముని కడకుం బోయి [illegible] నతితో "మహారథా! ఇంద్రుఁడు దేవతలకు ప్రధానుఁడగునట్లు నీవు ఇక్ష్వాకు కులీనుల

* మునులు [illegible] పెడితులై [illegible] యొక్క గతిని [illegible] యాదరించుటకై [illegible] ముని సర్గలో [illegible] నిత్యముఁ [illegible] తమ్మురక్షించుటకై [illegible] వేఁడుకొనుచున్నారు'—ఇందులకు మూలము 'త్వమిక్ష్వాకుకుల [illegible] పృథివ్యాశ్చ మహారథ! [illegible] నాథశ్చ [illegible] యథా [illegible] | [illegible] ధర్మశ్చ [illegible]' ఇంకను [illegible] దేవతలకు దేవేంద్రుఁడెట్లో 'నీవు [illegible] కాము' అను [illegible] నీవు [illegible] కీర్తి [illegible] లోకములను [illegible] ప్రసిద్ధుఁడైనవాఁడవు, [illegible]. 'ఇట్టి నీవు [illegible] లోకము [illegible] ధర్మము [illegible] మిక్కిలి [illegible] నీయందుఁ [illegible] పట్టుచున్నది' [illegible] మాహాత్మ్యతిలకము.

కుఁ బ్రధానుండవు. మఱిభూమండలమున కంతయునాథుఁడవు. నీవు శరభంగు నను గ్రహించిన కీర్తిచేతను విరాధుని నిరసించిన పరాక్రమముచేతను ముల్లోకములయం దును ప్రసిద్ధుఁడవు. తండ్రియె నగల రాజ్యము గైకొమ్మని చెప్పినను దానిని బరిత్య జించితివి కావున నీయందు పితృభక్తి మిక్కిలియుఁ బుష్కలమైనది. భరతుఁడే రాజ్య మును గొమ్మని ప్రార్థించినను ప్రతిజ్ఞనుదప్పవైతివి. గావున నీయందలి సత్యమును మిక్కి లియైనది. మఱి గూర్త్రితరితుఁడ మనెడిధర్మమునుదప్పక శరభంగు ననుగ్రహించితివి, కాన నీయందు ధర్మమును బరిపూర్ణమైయున్నది. నాథా! నీవుమహాత్ముఁడవు, శరణా గతరక్షణధర్మమును తెలిసినవాఁడవు, తెలియుటకాక యట్టిధర్మము ననుష్ఠించుట యందు నిరతుఁడవు. ఇట్లు శరణ్యుఁడ వగుటనునిన్నుఁ జేరి యాచనగా నొకింత విన్నవిం చుకొనెదము.*నీకడకు వచ్చి శరణుఁజొచ్చుటయే కార్యసిద్ధికిఁ జాలునుగాన విశేషించి విన్నవించుకొన నక్కఱలేదు. అయినను ఆర్తి మిక్కుటమగుటచే నిలువఁజాలక యొక టి విన్నవించుకొనుచున్నా మంతేకాని దానిని సహింపవలయును తండ్రీ! †ఏరాజు ఆఱవభాగమును పన్నుగికొని ప్రజలను కొడుకులంబోలె రక్షింపకుండునో, యారాజునకు మిక్కిలియు గొప్పయధర్మముగలుగును. ఏరాజు ఆత్మపరిరక్షయొప్పుడును ఎచ్చ రికగలిగి తనదేశమందలిప్రజలనెల్లను దినప్రాణములని లెను ప్రాణములకన్నఁ బ్రియు లగుతనకొడుకులనలెను, ఎల్లప్పుడు నరసి రక్షించుచుండునో యారాజు బహుకాల ముగానెడతెగక సాగుచుండునట్టి కీర్తిని బొందును, అంతేకాక బ్రహ్మలోకమును బొంది యందును బ్రహ్మపతిచేఁ బూజితుఁడగుచు ప్రకాశించును, ‡సన్నిదప్పజలనే రాజు రక్షిం పవలయునుగాని సన్న్యాసులను గుంపులను నిట్లునే అందువలన ఋషి ఫలమూలములు లాహారముగాఁగలిగి యావరిరిమునుహోత్రధర్మంబులోఁగూడ, ధర్మము నంబ్రజల రక్షించునట్టిరాజునకు §నాలవభాగముగలదు. కావున నామునులనుగూడ ర

దీనిచే "చెలినుండు భగవంతుని ఉపాయముగా అధ్యవసింపవలయును నింతేకాని ప్రార్థనముసే యరాదు. అడాటున ఎట్లు చేసినను క్షమించునట్లు వేఁడికొనవలయును" అని తెలియునది.

† ఇందు రాముఁడు ఆత్మ రక్షించుట స్వభావసిద్ధమునని తెలుపుచును లోకమున రాజులు ర క్షించుట అట్లు స్వాభావికము కాక యొకకారణము బట్టి కలుగునదని తెలుపుచున్నారు. గోవింద రాజులు:— 'రాముఁడు జగత్తునెల్ల రక్షించుటకే యవతరించినవాఁడు గావున మునులనుగూడ రక్షించు నని తెలియును ఆర్తిస్వభావముగల వారికిని నమస్కరించి రాజధర్మమును విజ్ఞాపించి యూధర్మమును బట్టి తమ్ముగాపాడుమని వేడుచున్నారు.'— మహేశ్వరతీర్థులు.

‡ సన్నిపట్టి ధర్మమునందాఱవపాలు చెప్పఁబడియున్నది. ఇటువాలవపాలు చెప్పఁబడినది. ఇంకొకచోట గుడఁనపాలు చెప్పఁబడుచున్నది. ఇట యట్లు చెల్లునన్నచో ఉపనసించి భిలుకరుల యొక్క ఆవలా పరిరిను ధర్మముగోఁ ఆఱవపాలును రాజునకు చెలిశ్లు పేరుమురుఁబుట్టిన ఫలములను భు జించువారి ధర్మమునందు నాలవపాలునుగా నన్న పాపములచే కోడలు పెంచినవారిధర్మమునుండి

క్షింపనేవలయు. రామా! *ఈవానప్రస్థులు పెద్దగుంపులుగాని వచ్చియున్నారు చూడుము. వీరిలో నించుమించుగా నందఱును బ్రాహ్మణులే. వీరికినాథుఁడవై నీవుండియు ననాథలుంబోలె చెప్పరముగా రాక్షసులచే వధింపఁబడుచున్నారే! అటురమ్ము, ఆత్మధ్యాననిష్ఠులైన మునులు వనమున రాక్షసులచే నానావిధంబులఁ జంపఁబడ వారి దేహములు పడియున్నవిచూడుము. వారు పంపానదితీరవాసులను మందాకినీ తీరమందలి వారును చిత్రకూటమునఁ గాపున్నవారును నగుఋషుల నందఱిని చెప్పరముగా హింసించుచున్నారు. ఇట్లడవియందు రాక్షసు లతిభయంకర కార్యములవలన తాపసులను ఘోరముగా హింసించి తూలఁ బుచ్చుచుండుట మాకు సహింపరాకున్నది. రామా! †ఆకారణమునుబట్టి మేము రక్షణార్థముగా సర్వశరణ్యుఁడవయిన నిన్ను శర

న్నప్రదాతు స్త స్యార్థం శత్రుశాస్త్రార్థం వనం శయః' అని అరణ్యకాండమున పుష్పాలగు శారిధర్మమువం సగ్గభాగము రాజునకుఁ జెల్లుట తెలియునది.

*ఇందులకు 'సోఽయం బ్రాహ్మణభూయిష్ఠో వానప్రస్థగణో మహాన్। త్వన్నాథో ఽనాథవద్రామ రాక్షసైర్వధ్యతే భృశమ్' అని మూలము. ఇంత వఱకు ధర్మార్థము ప్రజలను రక్షించు రాజులకుఁ గలుగు ఫలములను జెప్పి యిపుడు ధర్మమునకొఱకై యట్లు రాముఁడు రక్షించుటలేదు గనుక శరణాగతిచేసి యతఁడురక్షించుట కుపాయమని చెప్పుచున్నారు:-(సోఽయం) అయిగి- ఈకనుఁగొనుచున్నట్టి, (వానప్రస్థగణోమహాన్) గొప్పవానప్రస్థ సమూహము, (బ్రాహ్మణభూయిష్ఠః) బ్రాహ్మణులు మిక్కిలి గలిగియుండి పడి-క్షత్రియ వైశ్యులకుఁగూడ వానప్రస్థాశ్రమముగలదు గావునందట్టి వారొకకొంద ఱే కాని తక్కినవారెల్ల కేవలబ్రాహ్మణులేయని యర్థము. ఈ 'బ్రాహ్మణ' శబ్దమునకు బ్రహ్మవిదుఁడని యర్థముగలదు గనుక బ్రాహ్మణత్వాదిపరమైకాంతిధర్మనిష్ఠుఁడనియు నర్థము గ్రాహ్యము. కాఁబట్టియు (త్వన్నాథః)నీవే వారికి నాథుఁడవు నిన్నొక్కని నే తమకు నాథునిగాఁగలవారు దీనివలన అనన్యశేషత్వము చెప్పఁబడినది. వాఁడొకఁడే నాథుఁడై యేలుగొనఁదగియుండుటచే అనన్యపారతన్త్ర్యము నన్యశ్రీ 'గ్యర్థ్యము చెప్పఁబడినది. కావున నే వారు నిరతిశయ మహిమఁగలవారనుట స్పష్టము. ఇట్టివారు గాముండియు, (అనాథవదయం వధ్యతే) దిక్కులేనివారువలె చంపఁబడుచున్నారే-మాపంక్తి నయు మాస్వామివైన నీకుఁ జాడఁదగదని భావము.

†ఇందులకు 'తతస్త్వాం శరణార్థం చ శరణ్యం సముపస్థితాః। పరిపాలయ నో రామ వధ్యమానా న్నిశాచరైః' అనిమూలము. ఇందులకు విశేషార్థము:-(తతః) కాఁబట్టి, (శరణ్యం) ఇచట ఈ సువదము లనందున సర్వలోకశరణ్యుఁడని తెలియుచున్నది. దానింబట్టి యట్టిశరణ్యత్వము నిసయోగ్యములైన స్వామిత్వాదిగుణములును పూర్వఖండమైన నారాయణపదము చే ప్రతిపాదితములైనవి యటచెప్పఁబడుచున్నవి. (శరణార్థం) ఉపాయాంతర స్థానమందు నిశేషింపఁజేయుటను, (సముపాగతాః) విశ్వాసము నుదగ్రైన యుంగములలోనెల్ల రక్షాభరసమర్పణము చేసితిమి-విశ్వాసాంగులుగ నీగి మమ్మురక్షించుభారము నీకప్పగించి నైచితిమనుట, (నః పరిపాలయ) నమ్ముఁ గాపాడుము, అని రక్షకుని గావరముట. ఇట ఈ తరార్థముచేత అనిష్టనివృత్తి రూపఫలప్రార్థనము తీర్పఁబడినది

ఇందు 'పరంత్వత్తో గతిర్వీర పృథివ్యాం నోపపద్యతే। పరిపాలయ నస్సర్వాన్ రాక్షసేభ్యో నృపాత్మజ' అనిమూలము. ఇట ఈ త్తరఖండము వివరింపఁబడుచున్నది:-(పరం త్వత్తో గతిః) నీకంటెఁ వేఱుప యుపాయము, (పృథివ్యాం) భూమియందు-ఇది యుపలక్షణార్థము గనుక సర్వలోకములందని యు

ణుఁ జొచ్చితిమి. రాక్షసులచే చంపఁబడు చున్న మమ్ము రక్షింపుము. వీరా! రాజకుమారా! నీకంటెను మాకు వేఱుగతి భూతలంబునం దెచ్చటను గలుగదు. ఈ రాక్షసుల నుండి తొలఁగించి మమ్ముందఱిని రక్షింపుమా" యనిరి. ఆధార్మికుఁడును మహాతపస్సంపన్నులగు నాఋషులు చెప్పినమాటవిని వారి నందఱిని జూచి "మీరు నావిషయమై యిట్లు చెప్పఁదగదు. నన్ను మీర లాజ్ఞాపింపవలయునుగాని ప్రార్థింపరాదు. మిమ్ము రాక్షసులనుండి రక్షించుట నాసొంత ప్రయోజనమే. కాన నాసొంత ప్రయోజనము నుబట్టియే యడవి ప్రవేశింపవలసి వచ్చినది. ప్రవేశింపకాననైతిని 'పితృవాక్యపరిపాలనమునకై వచ్చితి' నందురా నేను గైకొనిముగా పితృవాక్యమును పాలింపవలసిరాఁగా ఆనెపమున మీకార్యము నొనఁగూర్చుటకై నాయిచ్చను వనమునకు వచ్చినవాఁడనైతిని. నేను నాయిచ్చను మీకార్యమునెఱవేర్చుకొనుటకే యిచ్చటికివచ్చినాను. కా

గ్రము. అనఁగా నిటు 'నాన్యథాహి త్వయా ... విన్యసే' అని ప్రత్యర్థము మనసున నుంచుకొని ఎరిమి త ఫలత్వము మొదలైన బహువాసనలచే ఇతరోపాయములు గూడిన యిట్లై యుండుటవలన సిద్ధోపాయమైన నీకంటెను (పంగుతిః) వేఱుపాయము, (... తపస్యనే) దొరకనిమట, (పరిపాలయునః సర్వాన్) మమ్ము నెల్లఁ గాపాడుచుండుటచే తమ్ము నాయడఁ జేరినవారిని అన్నిటిని ఒక్కటిగా సంగ్రహించి రక్షింపుమన్న మాట, (రాక్షసేభ్యః) రాక్షసులవలనుండియుండుటచే నంశ్యానిష్టములవలననుండి యును రక్షింపుమనుట గ్రాహ్యము.

* ఇంచుకలకు 'నైవమర్హథ మాం వక్తుమాజ్ఞాప్యోహం తపస్వినాం । కేవలేనాత్మకార్యేణ ప్రవేష్టవ్యం మయావనం' అనినమాలయు. (తపస్వినాం) ముక్కిని తపస్వులకున్నైన బుషులకు, (ఆజ్ఞాప్యోహం) నేను ఆజ్ఞాపింపఁదగిన వాఁడను-నేను మీయాజ్ఞ చేయుటకుఁ దగిన విధేయుఁడ నేకాన యిట్లు నన్నడుగరాని నేల మనుట నే సౌలభ్యము వ్యంజితమగుచున్నది. (కేవలేన ఆత్మకార్యేణ) కేవలము సొంతప్రయోజనముచేత నేరాక్షసులు మీకు నేయుచున్న యాపద్ప్రకారము నుపసంహరించుటకే యనుట. శేషభూతులను రక్షించుట శేషియొక్క ప్రయోజనమే యగునుగావున ఆనుమల రక్షించుట లనసొంత ప్రయోజనమే యగునని చెప్పఁబడినది. రాక్షసులనుండి మిమ్ము రక్షించుట నాసొంత ప్రయోజనమైయుండఁగా నన్నిట్లుబలికెదరేల మనిభావము (మయా ప్రవేష్టవ్యం) వనమును ప్రవేశింపవలెననుట - పితృవచనపాలనము కేవల వ్యాజమే యని నా స్వతంత్రము మీకార్యమును దీర్చుటకే వచ్చితిని నిజముగ కర్మవశముచే వచ్చినవాఁడనుగానని యూహింపుఁడు గోవిందరాజులు.

| 'పితృవచనపరిపాలనము నేయునాసొంతప్రయోజనమునుబట్టియే యడవికి రావలసియుండిన ది. వచ్చినందులకు దైవికముగా రాక్షసులనుండి మిమ్మురక్షించునట్టి ఫలమును నాకుఁగూడినది. నేను తండ్రియాజ్ఞను పాలించుటకై వనంబునకు వచ్చితిని. మీకార్యములనొనఁగూర్చుటకును నటవచ్చితిని', అది ప్రాసంగికార్థము వాస్తవార్థ మట్లుగాదు:—నేను క్షత్రియుండనుగావున తపస్వులయాజ్ఞను లోనైనవాఁడను, మఱియు కేవలము నాసొంతకార్యమునకై యడవికిని వచ్చితినో! కాదు. రాక్షసులమీఁద నేము విప్రకారముల నిరసించుటకే వచ్చితిని. పితృవాక్యపాలనార్థము వచ్చితినని శంకింపవలదు. అది వ్యాజమాత్రమే యగును. నేను మీకార్యము నొనఁగూర్ప నాయిచ్చను వచ్చితిగాని కర్మవశమున రాలేదు' అని మహేశ్వరతీర్థులు.

వున నే నీవనమందుండుటవలన మహాఫలముగలుగును. ఆఫలము నుతేమిగాదు. నేను తపస్వులకుం బగవారుగా నుండు రాక్షసులనందఱిని యుద్ధమునఁ వధింపఁగోరుచున్నాను. తపోధనులైన ఋషులందఱును నావీర్యమును, నాతమ్మునిపరాక్రమమును జూతురుగాక, యనెను ఇట్లు రామఁడు పరాక్రమవంతుఁడును ధర్మమునందు నిశ్చలమనస్కుఁడునగుటవలనను తపోధనులకుఁ బూజనీయుం డైనయాచార్యుండును గలవాఁడగుటం జేసియు ఋషులకభయ మొసఁగి లక్ష్మణునిగూడి సుతీక్ష్ణమహర్షిం గూర్చిపోయెను. ఇది యాఱవసర్గము.

———

రాముఁడు సుతీక్ష్ణాశ్రమమునకుఁ బోయి యాతనిని సందర్శించుట. సుతీక్ష్ణుఁడు మృగోపద్రవ మును జెప్పుట. రాముఁడు మృగవధమునకై ప్రతిజ్ఞ సేసి యా రాత్రి యాశ్రమమున వసించియుండుట.

పరంతపుఁడగు రాముఁడు సీతను లక్ష్మణునిం గూడి యా వైఖానసాది బ్రాహ్మణులు వెంబడింప సుతీక్ష్ణమహర్షి యాశ్రమమునకుఁ బోయెను రాముఁడట్లు దూరముచని మిక్కిలి *జలపూర్ణము లయినవదులను దాఁటి మహామేఘమువలె మిక్కిలిపొడవైనయొక పర్వతమును దానిం జేరినవై మబ్బులవలెఁ గానఁబడుచున్నయొక యరణ్యమును గాంచెను. అంత నిక్ష్వాకుకులతిలకు లగునా రామలక్ష్మణులు సీతాసహితులై నానావిధవృక్షసమూహములు నెరసి బెరసి యున్నయాయరణ్యమునఁ బ్రవేశింపఁగ. రాముఁడట్లు మిక్కిలియు పువ్వులను బండ్లను గలగాఢవృక్షములతోఁ గూడి భయంకరముగా నున్నయాయడవిం జొచ్చి యచ్చట నొక యేకాంతభాగమునఁ నారచీరలు వరుసగాఁ గట్టఁబడి యున్నట్టి యొకయాశ్రమమును గాంచెను అచట రాముఁడు, మిక్కిలి తపస్సంపన్నుఁడైన సుతీక్ష్ణుఁడను నొక తాపసుండు సుఖాసీనుండై యుండఁ జూచెను. ఆ తపసి సంస్కారము లేనందున దేహమునందు మురికియు పట్టి యుండుటచే దుమ్మునుగలిగి జడలుఁ దాల్చియుండెను. అతఁడు సుతీక్ష్ణుఁడని యెవ్వరు తెలియనందున రాముఁడు న్యాయముతో నాతనిసమీపించి 'మహాత్మా ! నీవు ధర్మజ్ఞుఁడవు, మహర్షివి, అమోఘమగు ప్రభావముగలవాఁడవు నేను రాముఁడనువాఁడను నిన్ను దర్శింపవచ్చితిని. ఇదే మ్రొక్కుచున్నాను మాకు దయచూపుమ' యనెను. అంతనా మహానుభావుఁడును ధార్మికశిరోమణియు నగునా రాముని గాంచి బిగ్గఱఁ గౌగిలించుకొని యిట్లనియెతో 'వీరాగ్రణీ ! ధార్మికరత్నమా ! రామా ! నీకు స్వాగతము నీవు వచ్చుటచేసి

* ఇచట మందాకినినదియే బహుప్రదేశములందు మరిమరి తిరిగి వచ్చుటచే నదులని బహువచనముగా చెప్పఁబడినదని తెలియుచున్నది.

యీయాశ్రమ మిప్పుడు సనాథమయి వెలయుచున్నది. మహాయశా! *నీరుండదగు నీవువత్తువు. నిన్ను దర్శింపవలయు నని నీరాక నే యెదురుచూచుచున్నాఁడనుగాన భూతలమున దేహమునువిడిచి యిచటనుండి స్వర్గలోకమునకుఁ బోవకున్నాను. 'నా రాక యెట్లు తెలియు' నందువా? నీవు చిత్రకూటమునకు వచ్చినదిమొదలుగా నీకు రాజ్యభ్రంశము గలిగినదని వినుచున్నాను. నేను స్వర్గమునకుఁ బోవుటకుఁ బ్రసక్తి వినుము. శరభంగమునికిఁగాను మహాదేవుఁడును దేవతాధీశ్వరుఁడు నగునింద్రుఁడు వచ్చినవాఁడై నన్నుఁజూడ నిచటికి వచ్చి నేను నా పుణ్యకర్మముచేత సమస్త లోకములను జయించితినని చెప్పిపోయెను. దేవర్షి సేవితములై తపమున మదార్జితములైన యాలోకములందు †నీవు నాప్రసాదమున సీతను లక్ష్మణునిగూడి సుఖముగా విహరింపుము' అనియెను. మహాత్ముఁడగురాముఁడు, శాశ్వతుఁడు బ్రహ్మదేవునితోఁ జెప్పినట్లు మహాతపశ్శాలియు సత్యవాదియు నగునామహర్షిం జూచి ‡'మహామునీ! నేనే నాయంతట లోకములను సంపాదించుకొనెదను. ఈయరణ్యమునందు మాకు వసతియగు వాసస్థానమును మాత్రము నీవు చెప్పఁగోరుచున్నాను. మహాత్ముఁడును గౌతమవంశ్యుఁడు నగుశరభంగుఁడు నీవు మహాత్ముఁడవనియు సమస్తభూతహితరతుఁడ వనియును జెప్పినాఁడు' అనెను. లోకమునం బ్రసిద్ధిగాంచినయామహర్షి, రాముఁ డిట్లు చెప్పఁగా విని మిక్కిలియు హర్షమున మునిఁగి మధురవచనముల నతనితో 'రామా! ఈయాశ్రమమున ఋషులు పెక్కండ్రు మెలఁగుచుందురు. మఱి యుండు ఫలమూలములు ఎప్పుడును సమృద్ధముగానున్నవి; కాన యీయాశ్రమము గుణముగలది. ఇచ్చటనే వేడుకగా వసించియుండుము మహాయశా! మృగములు మూఁకలుపెట్టి దేనికిని భయపడక యీయాశ్రమమునకువచ్చి నలుగడల తిరుగాడుచు మిక్కిలి వింతలైన తమ రూపకాంతి గతివ్యాపారముల చేత మాకాసలు గొలిపి మానసమాధిని చెఱిపి పోవుచు

*ఇందులకు 'ప్రతీక్షమాణస్త్వామేవ నారోహేఽహం మహాయశః। దేవలోక మితోవీర దేహం త్యక్త్వా మహీతలే' అనిమూలము, 'స్వర్గము మాకుభాగ్యసిద్ధి గాపుర నచటికిఁ బోవక నీరాక నెదురుచూచుచున్నాను' అని గోవిందరాజులు. స్వర్గము పరిమప్రురుషార్థస్వరూపమగు నీదర్శనమువకు అంతరాయముగాన నచటికిఁబోకున్నాననని భావము. ఇచట నా స్తనార్థ మట్లుంగాక 'రామా! పరాగతిని రఘుకులమున నవతరించితివి. నీకు రాజ్యభ్రంశము గలిగినదని నీవు చిత్రకూటము నకు వచ్చినదాట గాలించితిని. కావున రావణవధార్థము నీవు రణమార్గముగా జేయుచున్నవు అని నిన్నె యెదురుచూచుచు పరమపురుషార్థమైన నీదర్శనమునకు స్వర్గము అంతరాయముగను దేహముఁ విడిచి యిచటికిఁ బోకున్నాను.'' అనిభావము—మహేశ్వరతీర్థులు.

† ఇందులకు 'మత్ప్రసాదాత్సభార్యస్త్వం విహరస్వసలక్ష్మణః' అనిమూలము (మత్ప్రసాదాత్) నా యందలి యనుగ్రహమువలన, నేనార్జించిన లోకములందు, (విహరస్వ) నివసించి హరింపుము—ఆలోకములను స్వీకరింపుమని భగవంతునియందు తనకర్మఫలముల సమర్పించుబుద్ధితో ముని చెప్పెనని నా స్వాభిప్రాయము తెలియుచున్నది.

‡ ఇందులకు 'అహమేవాహరిష్యామి స్వయంలోకాన్ మహామునే' అని మూలము నీవు గడించినలోకములను నేను తప్పక స్వీకరించుచున్నాను 'అని భగవంతుని కర్మఫలస్వీకారము తెలియునది' గోవిందరాజులు.

న్నవి. ఇందు ఈ మృగములవలని బాధ యొకటితప్ప మఱి దోసము వేఱొండియు లేదని తెలియుము' అనెను. ధీరుఁడైన యారాముఁ డామునిచెప్పినమాట విని విల్లెక్కుపెట్టి నారి డివియుచు 'మహాభాగా! నే నిచటనుంటినేని మృగములురాఁగా నేను జూచినపుడు వాని నన్నింటిని పిడుగులవలె మెఱయుచు వాఁడి మొనలుగల నాబాణములచేఁ జంపెదను. అట్లు నీ యాశ్రమమృగములను జంపఁగా* నీకు విషాదముగలుగును. నేనపరాధము నీకుఁ జేసినవాఁడనగుదును. అంతకన్న నాకుఁ గష్టమేమున్నది? కాన యీ యాశ్రమమునందు చాలకాలము, ఆ మృగములు కంటఁబడునంతవఱకు, నుండుట నా కిష్టము లేదు' అనెను. రాముఁ డిట్లామునికిఁ జెప్పి యతఁ డనుజ్ఞ యియ్యఁగా సంధ్యవార్చుటకు సరస్సుతీరమునకుఁ బోయి సంధ్య తీఱునంతకును నా తీరమున జపించుచుండి పిదప రమణీయమైనయా సుతీక్ష్ణాశ్రమమున ఆరాత్రి సీతాలక్ష్మణులతోఁ గూడి వాసము గావించెను. అంత సంధ్యగడచి పోవఁగా రాత్రి యగుటఁ జూచి మహాత్ముఁడగు సుతీక్ష్ణమహాముని † పురుషలలాములగు రామలక్ష్మణులను మిక్కిలియు సత్కరించి తాపసులు భుజించునట్టి మేలైన ఫలమూలాద్యాహారములను ఆరాత్రికిఁ దగినట్టివానిని తానే తెచ్చి వారల కొసంగెను. ఇది యేడవసర్గము.

సుతీక్ష్ణునియనుజ్ఞచే రాముఁడు ఆశ్రమమండలమును జూచుటకై పయనమగుట.

రాముఁడును లక్ష్మణుఁడును సుతీక్ష్ణునిచేతఁ బూజితులై ఆయాశ్రమమున నా రాత్రియంతయుఁ గడపి తెల్లవాఱఁగా మేలుకొనిరి. రాముఁడు యుక్తకాలమున లేచి సీతం గూడి కలువతావులు గుబాళించుచుండు చల్లనినీట స్నానము గావించెను. లక్ష్మణుఁ డంతకుమును పే స్నానము సేసియుండెను. అంత ఋషులకు శరణ్యమైన యాయరణ్యమున పాదచారులైనసీతారామలక్ష్మణులు, ప్రాతఃకాలమునఁ బ్రాప్తించిన యగ్నికార్యమును యథావిధిగఁ గావించి దేవతాపరిష్కృతుఁడైన నారాయణు నుపాసించి, ‡ సూర్యుఁ డుదయమగుచుండుటఁ జూచి సుతీక్ష్ణమహామునియొద్ద

*నీయెదుటనే నీయాశ్రమమృగములను జంపుట నీకు దుఃఖముగా నుండును నీదుఃఖము నేనసహింపను. కాన మఱొకచోట నీవు నెఱుఁగున వానిని జంపెదనని భావము. మఱొక ప్రదేశమునకుఁ బోయి మృగములను జంపెదననుట. రామునితో ఋషీశ్వరుఁడు చెప్పినమాటలవలనఁ దెలియుచున్నది. గోవిందరాజులు.

† సీతకిచ్చుట చెప్పకపోయినను రాముఁడు భుజింపఁగా మిగిలినది సీత యాహారించెనని యూహ్యము.

‡ ఇచట సూర్యుఁ డుదయించుచుండుటను జెప్పుటచే హోమానంతరము సూర్యోపస్థానము చెప్పఁబడుటవలన ఉదయమునకుఁ బూర్వము చేయవలసిన హోమపక్షమును సూచితము గావున కాత్యాయనసూత్రక్రమమున రఘువంశపురాజుల యనుష్ఠానము ఉండెనని తెలియుచున్నది.

కుఁబోయి మధురవచనముల 'మహాత్మా! పూజ్యుండ వగునీచేత చక్కఁగా బూ జలనుబొంది మేము రాత్రియంతయు సుఖముగానుంటిమి. చెప్పి పోవుటకు వచ్చినా రము. మా వెంబడి వచ్చినమునులు మమ్ము తొందర పెట్టుచున్నారు. ఈ దండకారణ్య మున నసించినట్టిపుణ్యశీలు రగుఋషులయాశ్రమముల నన్నియుఁ జూడవలయునని మిక్కిలి తమకపడుచున్నారము. మేమును పరమధార్మికులును మహాతపస్సంపన్ను లునై జితేంద్రియులై, యొనలేని యగ్నిహోత్రమునలె గుప్తమహత్త్వము గలిగి యున్న యీమునీశ్వరులును నీ యనుమతిని గోరియున్నాము. దుష్కులంబునఁ బుట్టి సాధుసహవాసములేని ప్రభువు అన్యాయమున నైశ్వర్యమును సంపాదించి విజ్జ వీఁగు నట్లు సూర్యుండు మిక్కిలియు పొడిచి మిటమిటయెండ వేండ్రముగాఁ గా యగలఁడు అంతకు మును పే పోవఁగోరెదము' అనిచెప్పి రాముఁడును సీతయు లక్ష్మ ణుఁడును యామునిచరణములకు నమస్కరించిరి. ఆమునివరుఁడు తన యడుగుల నుముట్టి ప్రణమిల్లుచున్న యా రామలక్ష్మణులను లేవనెత్తి నెయ్యమొప్ప బిగియఁ గౌఁగిలించికొని 'రామా! లక్ష్మణునిని, తోడనీడవలె వెంబడించుచున్న యీసీతనుం గూడి పొమ్ము. *నీకు మార్గము నిరుపద్రవముగా నుండుఁగాక. వీరాగ్రణీ! తపమున నాత్మధ్యానపరిశాంతులై దండకారణ్యమున వసించు నీమహార్షుల రమణీయములైన యాశ్రమప్రదేశములను గాంచుము. అందలివనములు మిక్కిలియు సమృద్ధముగా ఫ లమూలములు గలిగి పుష్పించియుండును. వానియందు మిక్కిలి పొగరెక్కిన మృగ ములు మందలుగొని యుండును. పక్షిగణములు ఎన్నసర వైరములులేక శాంత ములై యుండును. మఱియుఁ బెక్కు మడుఁగులను కొలఁకులను తామరతంపరలు పూచియుండును. జలములు తేటగానుండును. వానియందు నీరుకోళ్లు నెరసియుం డును. ఘోరతుల్యులకు రమణీయములైన నలదేళ్ళను నెమిళ్ల కేకచే ధ్వనించుచుం డు మనోహరములైన యరణ్యములను గలవు. వీనినెల్ల నీవు చూడఁగలవు. లక్ష్మ ణా! నీవునుగూడఁ బొమ్ము. రామా! నీవును బొమ్ము. నాయనా! మరలి యొకతూ రి నాయాశ్రమమునకుఁ దప్పక రావలయును' అనెను.ముని యిట్లు చెప్పఁగా రా ముఁడు నట్లేయని లక్ష్మణసహితుఁడై యామునికిఁ బ్రదక్షిణముగావించి పయనముగాఁ దొడఁగెను. † అంత సీత వారలకుఁగన్నులు వన్నెగులుకు నాయున్నదమ్ముల కిడిలేకని మి క్కిలి మెలయినయమ్ములపొదులను, విండ్లను తళతళలాడు పిడులుగలకత్తులను జేతి

---

* దీనికి 'అరిష్టం గచ్ఛ పన్థానమ్' అని మూలము. దీనిచే రామునివధమునకు సుతీక్ష్ణుఁ డనుజ్ఞ యి చ్చుట తెలియును.

† దీనివలనఁ బోవునప్పుడు మేమనఁగా—ఆశ్రమములనుబ్రవేశించునప్పుడు వనవాయుధములతో బ నేమి యుని తలఁచి సీత వానిని సుమిత్రాసుతుఁ గొతావారిచేతఁ బెట్టియుండెను. కాని రాముఁ డు 'అన్యాయమార్గము' అని చెప్పినమాటలను సుతీక్ష్ణుఁడు 'మార్గము నిరుపద్రవముగుఁ' గాక అన్నమా టలను బట్టియుఁ వారిలయుద్ధప్రాయమును నెఱిఁగి తానే వానిని దెచ్చియుగల నిచ్చెనని తెలియుచున్నది.

రొకటి యిచ్చెను. రామలక్ష్మణు లిరువురును అమ్ములపొదులను మూఁపులఁ గట్టుకొని మెరయుచున్న విండ్లనుచేతఁ బట్టుకొని యాశ్రమమునుండి పోవఁ బయలు వెడలిరి. శ్రీమంతులై సౌందర్యమున సొంపు పెంపారుచు నిజతేజంబులు ప్రజ్వరిల్ల, ధనుర్ధరులగు యా రామలక్ష్మణులును సతితోఁ గూడి పయనమైపోయిరి. ఇది యెనిమిదవసర్గము.

రాముఁడు మునిజనసమక్షమున సమస్తరాక్షసులను
వధింతు నన్న ప్రతిజ్ఞకు సీత భయపడి యతిప్రేమ
ముతో నిరపరాధులగు రాక్షసులనెల్ల
* వధింపకుండ విన్నవించుకొనుట.

సుతీక్ష్ణమహాముని యనుజ్ఞఁ జెంది బయలుదేఱిన తన పెనిమిటిని రాముని జూచి సీత మనస్సున కింపైన యిట్టి పలుకుపలుకులు[†] 'నీ వనుష్ఠించెడి యీ మహాధర్మము మిక్కిలియు గొప్పది. మిక్కిలి సూక్ష్మమయినమార్గమున విచారము సేసి దీనిని ధర్మకాములైనవారు సంపాదింతురు. ఆమార్గము మహాత్మునకుఁ గాదు. తన యిచ్చచేఁ గలుగునట్టి వ్యసనములను విడువవలెయును. అట్టివ్యసనములను విడిచినఁ (గాని)[‡]

* సీత ఆయుధములను దాల్చి సన్నద్ధుఁడైన భర్తను జూచి యతినితో 'నీవు ఆయుధధరుఁడవై రాక్షసులు మిక్కిలియుఁ గలదేశమును ప్రవేశింతువేని యిప్పుడు వారితోడ నీకు విరోధము గలుగును కనుక వారిని దలపడుటకై నీవు పోఁగా మన కష్టము కలిగి యిరోగము గలుగును. కాన దే నీకు మిక్కిలి క్లేశము గలుగును. కాఁబట్టి యాయుధముల నిచట నిడి పెట్టి మనము వనమునకుఁ బోవలెను' అని యభిప్రాయమునఁ జెప్పుట తెలియునది—గోవిందరాజులు— 'తపము ఋషిప్రతిజ్ఞను పరిపాలింపవలెనని నాకంటె కార్యమును బట్టియే యుడుకను ప్రవేశింపవలెయున్నది. కాన దే యుపకిరిని గారాక్షసులచే మానసిగలుగు విప్రకారము పోఁగొట్టుటయు నా నగూఢవదు' యను మునులకు రాక్షసవధమును ప్రతిజ్ఞ సేయుచున్న భర్తను జూచినీత అహింసయు పరమధర్మమను న్యాయమున పెనిమిటి హింసను విడుచునట్లు చేయుటను లోకదృష్టాంతపూర్వకముగా నీ సర్గమున బోధించుచున్నది - మహేశ్వరతీర్థులు.

† ఇందులకు 'స్వాద్వ్యయా స్నిగ్ధయా వాచా' అను మూలము, (స్నిగ్ధయా) స్నేహప్రవృత్తి మాన, (వాచా) మాటచేతనమట, దనివలన నీత దప్పుఁబోవుదుంతయు రామునియందలి స్నేహమునుబట్టియే యని తెలియునది. రాముఁడు ఋషులకు ప్రతిజ్ఞ చేసియుండుటయు రాముని ప్రతిజ్ఞ నిలుపశక్యము గాని దగుటయు నీత పలుమాఱు దనుంగనియుండవలయునని యెఱుఁగుట ఓ విరోధము గలుగునపుడు భర్తకు తన్నుఁ డించాయుట మూలమున మహాక్లేశము గలుగునని ప్రేమాంధురాలై యిట్లు చెప్పినదని తెలియునది.

‡ ఇట 'అయం ధర్మః సుసూక్ష్మేణ విధినా ప్రాప్యతే మహాన్ । నివృత్తేన తు శక్యోఽయం వ్యసనాత్కామజాదిహ॥' అనిమూలము ఇందులకు 'యన్సుస్థిరోఽయం' లనియు 'అధర్మంతు' అనియు పాఠాంతరములు 'అధర్మంతు' అనుపాఠమున (మహాన్) సిద్ధమహాత్ముఁడయ్యును, (సుసూక్ష్మేణవిధినా) సూక్ష్మమార్గమున విచారింపఁగా, (అధర్మం ప్రాప్యతే) అధర్మము నొందుదురు. ఈయధర్మము కామజవ్యసనములను విడచినట్టివానికి, అనఁగా నీకు, పరిహరించుకొన శక్యమగునని అభిప్రాయము.

నీకే దీనిని సంపాదింప శక్యమగును. చిక్కులియు కామజనితము లైనయీవ్యసనము లీలోకమునందు మూఁడుకలవు. అవి యేవనఁగా అన్నివ్యసనములకంటెను అబద్ధము చెప్పుట గొప్పవ్యసనము. పరదారగమనమును పగలేకయే హింసనేయుట యను నీ రెండును దానికంటె గొప్పవి. రాఘవా! నీ వింతవఱ కెన్నఁడును అబద్ధ మాఁడిన వాఁడవుకావు; ఇంక నాడఁబోవునదియు లేదు. అధర్మకరమైన పరదారాభిలాషము నీ కెక్కడిది? పురుషశ్రేష్ఠా! పరదారాభిలాషమాత్రము నీ కిప్పుడును లేదు; మఱి యింతకుముం దెప్పుడుగాని నీకుఁ గలిగినదిలేదు; ఇఁక మనస్సునందుఁగూడ నీ కదియే సుండరియుండుఁగాని రెపుకిప్పుడును గలుగదు. వారియం దభిలాషయే లేకుండఁగా వారినిఁబొందుట యెక్కడిది? ఇట్లుండుటకుఁ గారణము చెప్పెదను. రాజకుమారా! నీ వెప్పుడు స్వభార్యయందే యాసక్తిఁగలవాఁడవు; పరమధార్మికుఁడవు; సత్యసంధుఁడవు. కావుననే తండ్రియాజ్ఞను జవదాఁటక గావించితివి. సత్యసంధా! మహాధర్మాత్మా! శ్రీమంతా! లక్ష్మణాగ్రజ! నీ వాగ్యమున లక్ష్మణునికన్న నధికుఁడవు. నీయందు ధర్మము నెలకొనియున్నది. సత్యమును నెలకొనియున్నది. వేయేల! ఐశ్వర్యవంతులైన రాజాదు లన్నిగుణములును స్థిరముగా నెలకొనియున్నవి. మహాబాహూ!* అట్టి పరమధార్మికత్వము సత్యసంధత్వము మొదలైనగుణములన్నియును జితేంద్రియులం దుండును గాని మఱియెవ్వరియందు నుండవని నే నెఱుంగుదును. నీవును జితేంద్రియుఁడ వనియు నెఱుంగుదును. ఇందులకు శుభమైననీయాననము ప్రమాణము. పగలేకయే పరులప్రాణములను హింసించుటయే రౌద్రమనెడి మహావ్యసనము. ఇట్టివ్యసనమును వారును లేయజ్ఞానమునఁ జేయుదురు. అది నీకిప్పుడు చేయఁ దటస్థించినది. అది యెట్లో చెప్పెద వినుము. వీరోత్తమా! నీవు దండకారణ్యమున వసించు ఋషులను రక్షించుటకుఁగాను రాక్షసుల నెల్ల యుద్ధమున వధింతునట్లు ప్రతిజ్ఞ గావించితివి. ఋషుల ప్రార్థనము నుబట్టియే కాక నియమితనే నీవిందులకై తమ్మునితోఁగూడ, విల్లును బాణములను దాల్చి దండక మనెడి యీయరణ్యమునకుఁ బయనమైవచ్చితివి. † అంత, నీ వట్లు

* [illegible]

† [illegible]

పయనమై వచ్చుటం జూచి, సత్యప్రతిజ్ఞత యేకపత్నీవ్రతము మొదలైన నీసద్గుణముల
నుం జూచి నీకీసంకటములు వదలి సౌఖ్య మెట్లు గలుగును? అందులకై యు
చిత సాధనము లేమి? అని యాలోచించుచుండఁగా నా మనస్సు మిక్కిలియు చింతా
కులమగుచున్నది. సుభిూ వీరా! దండకారణ్యమునకుఁ బోవువిషయమున నాకిష్టము
లేదు. అందులకుఁ గారణము చెప్పెద, వినుము. విల్లును బాణములను దాల్చి తమ్ముని
తోఁగూడి వనమునకు వచ్చిననీవు, వనమందు తిరుగురాక్షసులను జూచినప్పుడు వారి
పై నెల్ల బాణములు విడుతువేమో గదా. అగ్నికి సమీపమునఁ గట్టె లున్నయెడల దాని
తేజస్సు బలిమి మఱియు నతిశయించును. క్షత్రియులకు సమీపమున ధనువున్న
యెడల వారి తేజోబలమును మిక్కిలియు వర్ధిల్లును. ఇందుల కొకకథ విను
ము. మహాబాహూ! తొల్లి మృగములును పక్షులును మిక్కిలి సంపన్న మెలఁగుచుం
డు నొకపుణ్యవనమున సత్యవాదియు పరిశుద్ధుఁడు నగునొక తపసియుండెను. అం
త నింద్రుఁ డా మునితపస్సును జెఱుపుటకై తానొకభటునివలె రూపుదాల్చి
కత్తి చేతఁ బూని యతనియాశ్రమమునకు వచ్చెను. అట్లు వచ్చి యా యాశ్రమ
మున పవిత్రమగుతపస్సు గావించుచున్న యామహర్షికి వాఁడియైన యాకత్తి ఖడ్గ
మును దాఁచినసొమ్ముగా నిచ్చిపోయెను. ఆమునివరుఁడు తనకొప్పి దాఁపటికముగా
నుంచినదానిని గాపాడుటయందే కన్నుగలవాఁడు గావున తనయందలి నమ్మకముతోఁ
నుంచిన యాకత్తిని పదిలముగాఁ జూచుకొనుచు నేయడవిని దిరుగుచుండెను. అతఁడు
తినయిల్లడను గాచుటయందే కన్నుగలవాఁడై ఫలమూలములను దెచ్చుటకైనను
నెచ్చటికిఁ బోయినను ఆఖడ్గమును విడిచిపోఁడు. ఆమహర్షి యిట్లెప్పుడును
ఆయుధమును ధరించుచుండఁగా నానాఁటికి క్రమముగా నతనికి తపస్సునందలి
బుద్ధిమాని యాయుధధారులకుఁ గలుగు హింసారూప మగు రౌద్రబుద్ధి గలిగెను.
అంత నాముని ఆయాయుధముతోడి సంబంధమువలన హింసాకర్మమునం దగులు
పడి యొడలు దెలియక యధర్మములఁ జేయుచుండి తుదకు నరకము నొందెను.
ఆయుధసాంగత్యమువలన పూర్వ మిట్టివృత్తాంతము జరిగిన దందురు. అగ్నిసంబంధ
మెట్లో యట్లే ఆయుధసంబంధమును వికారహేతువని పెద్దలు చెప్పెదరు. నాకు
నీయందుఁ గలనెయ్యమునను నీకు నాయందుఁ గలగౌరవమునను, నీకుఁ దెలిసిన విష
యమునే తలపించుచున్నానింతేకాని నీకుఁ దెలియదని గఱపుటలేదు. నీవు దండకారణ్య
మందలి రాక్షసులను పగ లేక నిరపరాధముగా విలు దాల్చి చంపుబుద్ధి నెప్పుడుఁగాని
పూన దగదు. వీరోత్తమా! అపరాధము లేక వ్యర్థముగ క్రూరులను జంపుట
నే నొల్లను 'అట్లని క్షత్రియునకు విల్లుపూనవలసిన యగత్యము లేదా?' యందువా?
అడవియందు మెలఁగు మునులు మొదలైనవారు పీడితులయి లేని వారినెల్ల బాధ
పెట్టువారి నదల్చి పాఱఁదోలి వారలను గాపాడుటయే వీరులయిన క్షత్రియులకు వి
టితోఁ జేయవలసినపనిగాని యాబాధకుల నెల్లఁ బట్టి హింసించుటగాదు. 'అట్లు

గాపాడుటకైనను విల్లు వలదా' యందువేని యదిరాజ్యమును పాలించునప్పు డుగదా తగును. ఆయుధ మెక్కడ! అడవియెక్కడ! క్షత్రియధర్మ మెక్కడ! తప మెక్కడ! ఇవన్నియు పరస్పరవిరుద్ధములు. కాబట్టి మనము దేశమునకుం దగినధర్మమునే పాటింపవలయు. ఈ యడవికి తపస్సే తగును; కావున దానినే చేయఁ దగునుగాని యాయుధముగాని క్షత్త్రధర్మముగాని యిట దగదు. 'అప్పటికి స్వధర్మము తలక్రిందగుచున్నదే' యందువా? ఆర్యా! ఆయుధమును బట్టుట వలన బుద్ధికిఁ జెఱుపు గలుగును. కాన దానినివదలి తపసుగావింపుము వలయునేని మరలి యయోధ్యకుం బోయి నపుడు క్షత్రియధర్మము నాచరింపవచ్చును. ఇట తపముమాత్రము చేయుటచే మఱియొక ఫలమునుగలదు. నీవిఁక నెప్పటికిని రాజ్యమే వలదని దిగవిడిచి నిరతము మునివై యుందువేని అత్తకైకయును మామగారు దశరథులును, అతియ సంతోషముగలుగును. నీ బుద్ధియు అకలుషముగానే యుండును ధర్మమే సర్వశ్రేయములకు మూలము. ఎట్లన ధర్మమువలన ధనము గలుగును ధర్మమువలన సుఖముగలుగును. వేయేల ధర్మమువలననే సర్వమును గలుగును. కాన యీప్రపంచమునకంతయు ధర్మమేసారము. ధర్మము నార్జించు విధమిది. నిపుణులైనవారు నానావిధప్రయత్నములు పడి చాంద్రాయణము మొదలైన యుపవాసవ్రతములచేత దేహమును కృశింపఁజేసి, ధర్మమును బడసెదరు. ఎన్నటికిని సుఖము వలన సుఖము దొరకొనదు సౌమ్యా! అట్లుగావున నిత్యమును తపోవనమునందుండి నిర్మలమైన మతిగలిగి ధర్మము నాచరింపుము. ముల్లోకములందుఁ గల సమస్తమును నీకుఁ గలరూపునఁ దెలిసియున్నది. నీకుఁ దెలియని దొకటియు లేదు. అందు దానికిఁ గలచాపలమున నే నది నీకుఁ జెప్పినదానిని కాని అన్నియు తెలిసిన నీకుఁగూడ ధర్మము నుపదేశింప నెవఁడు సమర్థుఁడు? నీవు నీబుద్ధిని కొని లక్ష్మణునితోఁగూడి చక్కఁగా నాలోచించి యేది యుక్తమో దానిని చేయుము. జాగు వలదు" అని చెప్పెను. ఇది తొమ్మిదవసర్గము.

రాముఁడు సీతకు నార్తరక్షణము క్షత్రియధర్మ మగుటచేతను వన్ను శరణుజొచ్చినవారివిరోధులే తనకును విరోధులగుటచేతను బ్రతిజ్ఞచేసిన రాక్షసవధము అవశ్యము చేయవలయునని చెప్పుట.

*సీత భర్తయందలి ప్రేమమువలన నిట్లు చెప్పినమాటనువినియు, రాముఁడుధర్మ

*సీత రాముఁడు రాక్షసులను జంపుదునన్న ప్రతిజ్ఞ చెప్పెను. పగలేక నిరపరాధముగా రాక్షసులను జంపఁదు. నన్నుఁ జొచ్చిరే రాక్షసులను జంపవలెను. నన్నెవఁ బోయుటకును ఓపఁడు. ఇట్లు ప్రతిజ్ఞ తప్పనుగూడదు ప్రతిజ్ఞతీర్పుటకును లేదు. నన్నెడఁబాయనోపఁడు; నన్నెడబాయకుండుటకును నరిపడ

ను నెంతమాత్రము దప్పనివాఁడుగాన యాబిడను జూచి 'దేవీ! నీవుధర్మజ్ఞురాలవు. అం
దును జనకరాజునకుపుత్రిగఁ బుట్టినదానవు. నీవు నాయందుఁగల స్నేహమునకుఁ దగినట్లు
హితమగుమాటఁ జెప్పితివి. అట్టిమాటవలననే నీగొప్పకులమును బయలుపుచ్చితివి.
'నేను జెప్పినది హితమని యొప్పుకొందువేని యట్లుచేయు' మనుచుంటివా? దేవీ! అందు
లకు నేనేమి చెప్పవలయును. ఆర్తులు కాఁబడరాదని క్షత్రియులు విలుదాల్తురని
నీవే చెప్పియున్నావే. సీతా! నాఁడే నియమములు గలిగి శరణ్యులై దండకారణ్య
మందలిమునులు తామే నాయొద్దకువచ్చి నన్ను శరణుఁ జొచ్చినారు. ఆ మునులు
ధర్మపరాయణులై యడవియందు ఫలమూలముల నాహారముగాఁ గొనుచునుండు
వారు. అట్లుండియు క్రూరకర్ము లగు రాక్షసులకు భయపడి సుఖముఁ బడయకున్నా
రు. మాంసాహారులైనభయంకరులగురాక్షసు లడవియందు దల్లకాలులై నానా
విధవ్రతములు గావించుకొనుచుఁ గాలముపుచ్చు మునులను బట్టి భక్షించుచున్నారు.
దండకారణ్యమున వసించునా బ్రాహ్మణోత్తములు ఆమునులు అట్లు రాక్షసులు
భక్షించుచుండఁగా సైఁపలేక నాయొద్దకువచ్చి 'మమ్ము అనుగ్రహింపుము' *అని
వేఁడిరి. నేను వారలు చెప్పినమాటను విని వారలపాదములకు వందనముగావించుచు
'మీరలు నన్ను క్షమింపుఁడు. నేనే మీయొద్దకు వచ్చి సేవచేయవలసినవాఁడను. ఇట్టి
మహనీయు లగుమీరలే నాయొద్దకువచ్చి యిట్లు వేఁడుచున్నారనుట నాకు మిక్కిలి
యు సిగ్గుగానున్నది. నేనేమిచేయవలయును చెప్పుఁడు' అని యాబ్రాహ్మణుల యెదుట
నే యీమాట చెప్పితిని. అంత వారందఱును జేరి నన్నుఁ జూచి, 'రామా! దండకార
ణ్యమున కామరూపు లగురాక్షసు లనేకులువచ్చి మమ్ము మిక్కిలి పఱుపుచున్నారు,
మమ్ము ఆబాధలేకుండ రక్షింపుమా! అనఘా! రాక్షసుల నోరించుట యెంతమాత్ర
ము మాకుఁదరముగాదు. వారు మాంసాహారులు. మఱి హోమసమయములందును
దర్శపౌర్ణమాసాదికాలములందును వారు వచ్చి మమ్ము నిరసించెదరు. రాక్షసులచే నా
నావిధములుగఁ బీడింపఁబడుచు రక్షింపఁ దగియున్న ఋషులందఱును తమ్ముఁ గాచు
దిక్కు వెదకుచున్నారు. అట్టి మాకు నీవే పరమగతివి, కాన, తపము మూలమున ప్ర
భావముననే రాక్షసులను జంప శక్తులమే! అయినను చిరకాలము కష్టపడి సంపా

దు ఇట్లు సంకటముగలిగినదే యని తామున్ను కలఁగి రాక్షసవధమునుండి రాముని మరల్పఁజూచినది. కాని రాముఁడు సీతావిరహమునకోర్చియైనను నీతిని బాయుటచేఁ గలిగిన వైరముచే రాక్షసులనుజంపి ప్రతిజ్ఞ దీర్చుకొనియే తీరుదునని యిందుఁ జెప్పుచున్నాఁడు.

* ఆర్తులవిరోధులను దూరకచోలియే ఆర్తులను రక్షింపవలెనుగాని వారికివిరోధులైనను మనకునిరోపరాధులైనవారిని జంపరాదని సీత చెప్పఁగా నిందు రాముఁడు ఋషులు తన్ను శరణుఁజొచ్చుటచే తనకు ప్రాణభూతులైరి గావున వారికి అపకారము గావించుట నాకుఁ గావించినట్లగును. కావున వారిని నేను జంపకవిడువరాదని చెప్పినాఁడనుట యూహింపనగు.

దించిన తపస్సంతయుఁ దూలుచున్నదే! కాన యట్లు చేయకున్నాము. రాఘవా! తపస్సుచేయుట మిగులఁ గష్టము. దానికి నిత్యమును విఘ్నములు పెక్కు. కాఁబట్టి యింతి కష్టపడి గడించినతపస్సును వెచ్చింపఁ జాలక రాక్షసులు పట్టి భక్షించుచున్నను వారలను శపింపకున్నారము. అట్లు గావున నీవును లక్ష్మణుఁడును దండ కారణ్యవాసు లయినరాక్షసులచేఁ బీడితు లగుచున్న మమ్మురక్షింపుఁడు ఈయడవి యందు మాకు మీరేకదా దిక్కు. మీరు దక్క మఱెవ్వరున్నారు?' అనిరి. జానకీ! నే నాఋషులు చెప్పినది విని దండకారణ్యమున వారినందఱిని అన్నివిధములఁ బూర్ణముగా రక్షించెదనని ప్రతిజ్ఞ చేసితిని. నేను ప్రతిజ్ఞ చేసిన వెనుక నాబొందిని ప్రాణములుండఁగా మునులకుఁ గాఁ జేసినయీప్రతిజ్ఞఁ దప్పఁజాలను. నాకు సత్యము సర్వకాలావస్థలయందును బ్రియమని నీకుఁ దెలియును గదా! * సీతా! నేను నాప్రాణమునైన విడుతును. ఇంతేల! నిన్నైనను లక్ష్మణునిఁగాని దిగవిడుతును. కాని యెవ్వరికేని ప్రతిజ్ఞ సేసితినేని దానిని మాత్రము విడువను. అందును విశేషించి బ్రాహ్మణులకుఁ జేసిన ప్రతిజ్ఞ నన్నన్నో యెంతమాత్రము విడువను. సీతా! అట్లుగావున ఋషులు నాతో చెప్పకపోయినను నే నవశ్యము వారిని పరిపాలింపవలసినదే. అట్లుండఁగా వారు నన్నుఁ బ్రార్థింపఁగా, నేను రక్షించునట్లు ప్రతిజ్ఞ చేసి యుండఁగా, నీకుఁ జెప్పవలయునా? అనఘాత్మురాలా! నాకు నీయందుఁ గలస్నేహమునను నీకు నాయందుఁ గల మంచి మనస్సువలనను, నీ నీమాటను జెప్పితివి. నాకు మిక్కిలియు సంతోషమైనది. ఎవఁడుగాని ప్రియుఁడైన వానికే హిత ముపదేశింపఁడుగాని అప్రియున కుపదేశింపఁడుగదా! నీవన్నమాట నీమనస్సునకును దగినది; నీకులమునకును అనురూపమైనది. నీవు నా ప్రాణములకంటె నెక్కుడైనదానవు అయినను నే నే

---

*ఇందులకు 'అప్యహం జీవితం జహ్యాం త్వాం వా సీతే సలక్ష్మణామ్ । న తు ప్రతిజ్ఞాం సంశ్రుత్య బ్రాహ్మణేభ్యో విశేషతః' అని మూలము. (జీవితం) ప్రాణమును 'ఆత్మానం సర్వదా రక్షేత్ దారైరపి ధనైరపి' అనిధనముకంటెను దారకంటెను కాపాడఁదగినదైనను. (జహ్యాం) విడుతును, (సలక్ష్మణాం త్వాం) లక్ష్మణునితోఁగూడ నిన్నును- అనఁగా 'భ్రాతా స్వామీ [illegible]' 'తోఁబుట్టువు తన మఱి యొకరూపము' అనునట్టి తోఁబుట్టువైన లక్ష్మణుని 'అర్ధో వా ఏష ఆత్మనో యత్పత్నీ' అనునట్లు తనయం దర్ధభాగమైన పత్నియగు నిన్నును విడుతును; కాని ఒకరికి చేసినప్రతిజ్ఞను ఎంతమాత్రము తప్పను. (బ్రాహ్మణేభ్యః) బ్రాహ్మణులైనవారికి విశేషించి ప్రతిజ్ఞ తప్పను గోవిందరాజులు- (అప్యహం జీవితం జహ్యాం) ప్రాణములనైనను విడుతును, (త్వాం వా) 'ఏతీవేయం [illegible]' 'అన్యత్ [illegible]' అనియు 'ప్రాణేభ్యోఽపి గరీయసీ' 'ప్రాణములకంటె నెక్కుడయినది' అనియు చెప్పఁబడిన నిన్నును, (సలక్ష్మణాం) లక్ష్మణునితోఁడ 'అహమ్ [illegible] గమిష్యామి లక్ష్మణేన' లక్ష్మణునితోఁడ నే నిస్సందేహముగ పోయెదను' అని [illegible] రాముఁడు చెప్పెనో అట్టి ప్రతిపాత్రుఁ డయినలక్ష్మణుని విడుతును. కాని ప్రతిజ్ఞమాత్రము విడువను' అనిభావము.

ధర్మమును సంకల్పింతునో దానినే నీవును సంకల్పించుకొనవలయును. వేఱు కీఁ డదు" అనెను. మహాత్ముఁ డగురాముఁడు జనకరాజతనూజ యగుతన గారాబు సీత కిట్లుచెప్పి ధనుర్ధరుఁడై లక్ష్మణునింగూడి రమణీయములగు తపోవనములకుఁ బోయుఁ వాఁడయ్యె. ఇది పదియవసర్గము.

— ✦ —

అడవి నడుమ రాముఁడు దనవెంటవచ్చిన ధర్మభృతుం డనుమునివలన మాండకర్ణి నిర్మించినపంచాప్సర మనుసరస్సు ప్రభావము విని ఋషులందఱి యాశ్రమములందుఁ గొంతకాలముండి మరల సుతీక్ష్ణాశ్రమమునకువచ్చి సుతీక్ష్ణుని నగస్త్యాశ్రమ మున్నచోటు నడుగుట. సుతీక్ష్ణుఁ డగస్త్యాశ్రమమునకు నగస్త్యభ్రాత యాశ్రమము మార్గముగాఁ బోవలయు నని చెప్పి యామార్గపు చిహ్నములు దెలుపుట. రాముఁ డామార్గముననే పోవుచు లక్ష్మణుని కగస్త్యకథలను జెప్పుచు నగస్త్యభ్రాతయాశ్రమమున నొక రాత్రియుండి నేటవనుబయలునై లక్ష్మణునకు నగస్త్యుని వింధ్యస్తంభనాదులను జెప్పుచు నమ్ముని యాశ్రమమును జేరి తొలుతఁ దనరాకఁ దెలుపుటకై యమ్మునికడకు లక్ష్మణుని బంపుట.

* రాముఁడు ముందఱఁ బోయెను. సీత యన్ను పకాఁగిగ నన్నగిలుక నడుమ నడచెను. వారివెనుక లక్ష్మణుఁడు విల్లుఁబట్టి వెంబడించెను. ఆ రాములక్ష్మణులు పలుదెఱఁగులైన కొండచఱియలను, వనములను, నానావిధములైన సొంపు గులుకు

* ఇందులకు మూలము 'అగ్రతః ప్రయయౌ రామస్సీతా మధ్యే సుమధ్యమా! పృష్ఠతస్తు ధనుష్పాణి ర్లక్ష్మణోఽనుజగామ హ' ఇందు ప్రణవార్థము ప్రకాశితమని ఎట్లనగా (అగ్రతః) అనుటచే 'అ'వర్ణము మొదట గలిగియుండుట తెలియును, (అగ్రతః ప్రయయౌ) అనుటచే అర్థపాశ్చాత్యము తెలియును, (రామః) అనుటచే 'సర్వాన్ సంసారబంధ రక్షణాగనా రమతే' ... రక్షించుట మొదలైనవానిచే రక్షించుచున్నాఁడు' అను వ్యుత్పత్తివలన ... తెలియుచున్నవి. మఱియు 'రమానుబంధ రాముఁడు' అనువ్యుత్పత్తివలన ... తెలియుచున్నది. (సుమధ్యమా) అనుటచే (సీత) ప్రణవపు రెండవ ... 'ఉ' వర్ణము ... (మధ్యే) అనుటచే ఉవర్ణము రెండువర్ణములకు మధ్యమునుండుట తెలియునది, (సీతా మధ్యే) అనుటచే ... వ్యంజితము, (లక్ష్మణః) 'మకారమే' ... (ధనుష్పాణిః) అనుటచే ... (అనుజగామ) అనుటచే అహంకార మమకారములు త్యజించి అనుసరించుటయు వ్యంజితములు. 'అనుజగామ' ... మకారమువలన ప్రణవపు తృతీయవర్ణము వ్యంజితమగుచున్నది. ఇత్యాది.

ఇందులకు 'తేపశ్యమానా వివిధాన్ శైలప్రస్థాన్ వనాని చ' ఇత్యాదిగాయిమూలము సీతయందు 'నారాయణ' పదార్థమును మాండకర్ణి వృత్తాంతమున 'నమః' పదార్థమును ప్రకాశితములని సంప్రదాయము.

నదులను, ఆనదుల యిసుకదిన్నియలపై తిరుగాడు సారసములను చక్రవాకములను, జలపక్షులు పెక్కుగలిగి తామరలచే రమణీయమైన కొలఁకులను పిండుగట్టియున్న బొట్లలేళ్లను మదముచే మైమఱచి వాఁడికొమ్ములం గోరాడు నెనుపోతులను, పందులను, మ్రాఁకులను జూచిన విఱిచి గూల్పఁజాలిన యేనుఁగులను,జూచుచు సీతతోఁ గూడఁ బోయిరి వారంతఱునుగూడి బహుదూరముపోయి సూర్యుండస్తమింపఁబోవు సమయమున రమణీయమై నాలుగుప్రక్కలను యోజనప్రమాణము విరివిగల దొకతటాకమును గాంచిరి. అందు తామరలును సర్పములును నిండుకొనియుండెను. ఏనుఁగులును గుంపులుగొని నలుగడల సొంపు గులుకుచుండెను. సీటిదరిగాఁడు బెగ్గురుపిట్టలును రాయంచలును కలహంసములును నెరసి బెరసియుండెను. నిర్మల జలములు గలచెఱువు నందుండి గీతవాద్యముల ధ్వని వినవచ్చెను; కాని యెవరొకఁడును గానఁ బడఁడయ్యె. అంత రాముఁడును మహాబలుఁ డగులక్ష్మణుఁడును కుతూహలపడి యాయాశ్రమమునుగూర్చి తమతోఁగూడ వచ్చిన ధర్మభృతుండనుమునిని యడుగఁదొడంగి 'మహామునీ! మిక్కిలి యాశ్చర్యకరమైన యీధ్వనిని వినఁగా మాకందఱకిని దీనిని తెలిసికొనవలయునని మిక్కిలి కౌతూహలముగలిగినది. ఇదియేమి? దీనిని జక్కఁగా జెప్పుము. బ్రాహ్మణోత్తమా! నీవు చెప్ప సమర్థుఁడవు. ఇది చెప్పఁదగునది, చెప్పరానిది రహస్యము గాకుండునేని, చెప్పుము' అని యడిగిరి. ధర్మాత్ముఁ డగుధర్మభృతుఁడు రాముఁడు చెప్పినమాటవిని ఆ సరస్సు పుట్టిన విధమును గీతధ్వని వినిపించుటయాదిగా నంతయును చెప్పఁదొడఁగి 'రామా! ఈ తటాకమునకు పంచాప్సరమని పేరు. ఇది యెల్లప్పుడును ఇట్లు గీతవాద్యధ్వనులతో నొప్పుచుండును. ఇది మాండకర్ణియను మహాముని చే తపోబలమున నిర్మింపఁబడినది. మహాముని యగుమాండకర్ణి పది వేలసంవత్సరములు వాయుభక్షకుఁడై తాను పన్నిన యొకసరస్సులయందుండి తీవ్రతపము గావించెను. అంత అగ్నిదేవుఁడు మొదలైనసమస్తదేవతలును మిక్కిలియు వ్యథితులై యొండొరులంగూడి తమలో 'ఈముని మనలో నొకనిస్థానమును బొందఁగోరుచున్నాఁడు' అని చెప్పుకొని యందఱును మనస్సున మిక్కిలియుఁ గొందలపడిరి. అప్పుడు దేవతలందఱును మెఱపుఁదీఁగెలవంటి తళతళలాడు దేహకాంతులు దులకరింపుచున్న యప్సరసలలో ముఖ్యలను ఐదుగురిని ఆమునితపస్సును జెఱుపుటకై నియోగించిరి. అంత నాయప్సరసలు దేవకార్యసిద్ధికై, యమ్మునిని జీవన్ముక్తస్వరూపవిదుఁడైనను,అతనిని మరులుకొలిపి వశము గావించుకొనిరి. ఆ యప్సరసలైదుగురును ఆమునికి భార్యలయిరి. ఈ తటాకములోన నాయప్సరసలకు గృహము అంతర్హితముగా నిర్మింపఁబడియున్నది. అప్పిదపమున నాయప్సరలైదుగురును సుందరగృహమున హాయిగా నసించుచు తపోబలమున యౌవనరూపమును బొల్చియున్న యమ్మునికి సొంపుఁపెంపు గొలుపుచున్నారు. ఆయప్సరసలు క్రీడించుచుండఁగా వారిభూషణధ్వనులతోఁ

గలసి వీనుల విందు గా గీతవాద్యధ్వని వినఁబడుచున్నది' అనెను. ఆత్మవిదుఁ డగునాధర్మభృతుఁడు చెప్పినమాటను విని మహాయశుం డగురాముఁడును లక్ష్మణుఁడును 'ఇది మిక్కిలి యాశ్చర్య' మని యొప్పుకొనిరి. ఇట్లు ముని చెప్పుచుండఁగా రాముఁడు దర్భలచేతను నారచీరలచేతను పన్నగులుకుచు బ్రహ్మతేజముల సొంపువెంపు సొంపిరివ్రాపుచున్నయాశ్రమసమూహమును గాంచెను. ఆమహాయశుఁడు రాముఁడు సీతను లక్ష్మణునిం గూడి, ఆయాశ్రమములను బ్రవేశించి సమస్తమునులచేతను అర్ఘ్యాదివిధులఁ బూజితుఁడై సుఖం బుండెను. మహాస్త్రవిదుఁడైన రాముఁడు శ్రీమంత మైనయాశ్రమమండలమున, మహర్షులు పూజించుచుండఁగా, సుఖంబుండి, వారియాశ్రమముల ముంద లోకసారిసంచియుండి మరల రెండవమాఱట్లు వసించియుండిన యాశ్రమములకే రాక్షసబాధానివృత్తికై పోయి వాసము గావించెను. రాముఁ డొకయాశ్రమమునఁ బదుమూఁడుమాసములును, మఱొక యాశ్రమమున నొకసంవత్సరమును, ఒకచోట నాలుగుమాసములును, ఒక్కయెడ నైదుమాసములును, నొకయాశ్రమమున నాఱుమాసములును, ఒకపట్టున నేడుమాసములును, ఒకచోట నొకటియు పాతికమాసమును, మఱియొకయాశ్రమమున ముప్పాతికమాసమును, ఇంకొకయాశ్రమమున మూఁడు మాసములును, వేఱొకయాశ్రమమున నెనిమిదిమాసములును సుఖముగా వసించి యుండెను. అట్లు రాముఁ డామునులయాశ్రమముల రెండుమార్లు వాసముచేయుచు నింపారఁ గ్రీడింపుచు నుండఁగా *బదిసంవత్సరములయ్యెను ధర్మవిదుండైనయాశ్రమంతుఁడు రాముఁడు సీతాసహితముగా నాయాశ్రమము లన్నియు చుట్టు తిరిగి మరల సుతీక్ష్ణమహాముని యాశ్రమమునకు వచ్చెను. అరిందముఁడైన రాముఁడు ఆముని యాశ్రమమునకు వచ్చిచేరి మునులచేఁ బూజలందుచు నచ్చటను గొంతకాలము వసించియుండెను. అంత రాముఁ డయ్యాశ్రమమున నుండి యొకనాఁడొకప్పుడు వినయమున నాసుతీక్ష్ణునింజూచి 'ఈ యరణ్యమునందే భగవంతుఁ డగునగస్త్యమునీంద్రుఁ డున్నాఁడని నిత్యమును వారువారు చెప్పుకొనుమాటలవలన వింటిని. ఈ వనము మిక్కిలియు గొప్పది. కావున ఆముని యుండుప్రదేశ మెరుఁగఁజాలకున్నాఁడను. బుద్ధిమంతుఁడైనయామహర్షి పుణ్యాశ్రమ మెచ్చటనున్నదని మీరు నన్ను గ్రహింపఁజేసి యాచోటు చెప్పితిరేని నేను సీతాలక్ష్మణులంగూడి యాయగస్త్యమహామునికి వందనము గావించుటకై యచటికిఁ బోయెదము. ఆ మునితిలకుని శుశ్రూషసేయుదు నేని బాగు అని నామనంబున బెద్దయుం గోరిక గలదు' అని చెప్పెను. ఇట్లు ధర్మాత్ముం డగు రాముండు చెప్పినమాటవిని సుతీక్ష్ణమహాముని సంతుష్టుండై యాలోచించి "రామా! సీత

* చిత్రకూటంబున నైదుసంవత్సరములు ఈ బహుళాశ్రమములందు పదునాల్గు [illegible] సంవత్సరములు - అనఁగా అయిదుసంవత్సరము లగుచున్నవి గాన [illegible] ముఖ్యమైన యుమ్మత్రయము పదిసంవత్సరము దీనికి పూర్వపటీ వనవాసకాలము మీఁద కొంతకాలమున [illegible].

తోఁగూడ నగస్త్యమునియొద్దకుఁ బొమ్ము' అని నేనును, నీకును లక్ష్మణునకును జెప్ప వలయునని కోరియుంటిని. దైవికముగా నీవే యిప్పుడీవిషయము నన్నడిగితివి నాయనా! అగస్త్యమహాముని యుండుప్రదేశమును నీకుం జెప్పెద వినుము. ఇచ్చటనుండి దక్షిణపుదిక్కుగా నాలుగామడలదూరము పోయినపిదప నచట నగస్త్యుని తమ్ముని (సుదర్శనుని) ఆశ్రమమున్నది. ఆయాశ్రమము, మిక్కిలి మొలకపట్టియు, బహుపుష్ప ఫలయుతమై, వివిధపక్షులు కోలాహలముఁగూయ రమణీయమై, పిప్పలీవనము వన్నెగులుకుచుండునట్టి యొకవనప్రదేశమునం దున్నది. అందు పలువిధములైన తామరపూఁకులు శోభింబు లగునిర్మలజలంబులుగలిగి వెలయుచుండును. అందు హంసలును నీరుకోళ్లు నెరసియుండును. మఱియు చక్రవాకములు చెలువు గులుకుచుండును. రామా! ఆ యాశ్రమమందు ఒకరాత్రియుండి తెల్లవాఱఁగా లేచి పొమ్ము. అచ్చటినుండి దక్షిణదిక్కుంబట్టి వనసమూహమునకుఁ బ్రక్క నోరగా నొక యామడదూరము పోఁగా నచ్చట నగస్త్యాశ్రమమున్నది.అందుఁ బెక్కువృక్షములు నెరసి పెరసి నీటుగులుకుచుండు నన ప్రదేశమునందు నీవును సీతయును లక్ష్మణుడును క్రీడింపుచుండఁగలగు ఆవనప్రదేశము బహువృక్షములు నెరసియుండునుగాన మిగుల రమణీయముగా నుండునుజుమీ. మహాయశా! సీతాయగస్త్యమహామునిని జూడఁ గోర్కిగలదేని యిపుడే యచటికి గమనముసేటి పొమ్ము" అని చెప్పెను. ఇట్లు ముని చెప్పినదివిని రాముఁడు లక్ష్మణునితోఁగూడ నాఋషికి నమస్కరించి యంతట తమ్మునిని సీతనుంగూడి యగస్త్యునిఁగూర్చి పయనమై పోయెను. రాముఁడు మార్గమున నున్నరమణీయములైన వనసములను, మేఘములవంటి పర్వతములను, కొలఁకులను, నదులనుజూచుచు సుతీక్ష్ణముని చెప్పిన మార్గమునసే సుఖముగాఁ బోయి యంతసంతోసము దొంతరగాని లక్ష్మణునింజూచి 'మహాత్ముఁడును బుణ్యకర్ముఁడు నగు నగస్త్యభ్రాత (సుదర్శనుని) యాశ్రమమిదిగో! ఇందుకు సందేహము లేదు. సుతీక్ష్ణముని నాకు గుఱుతు చెప్పినట్లు మార్గమున పుష్పఫలభారముల వేఁగి వ్రాలియున్న పిప్పలిచెట్లు నేలకొలఁదిని గనుపట్టుచున్నవి. మఱియు నీవనమునందుండి పక్కఁగా పండియున్న పిప్పలిపండ్లయొగరు వాసన యిదిగో గాలిచే నిటు పొలయుచున్నది. అచ్చటచ్చట ఋషులు సేకరించి పెట్టినకట్టెలు రాసులుగాఁ బడియున్నవి. మార్గమునందు ఋషులచే కోయఁబడినవై వైడూర్యమణుల వన్నెగల దర్భముక్కలు గనఁబడుచున్నవి. ఈవనమునడుమ నిదిగో! నల్లనిమబ్బుకొనవలె నాశ్రమమునందలి యగ్నిహోత్రమునుండి లేచినధూమపుఁగొన చక్కఁగా నగపడుచున్నది. బ్రాహ్మణులు పవిత్రములైనయాయాతీర్థములందు స్నానము గావించి తమచేతులారఁ బుష్పములను గోసి తెచ్చి పుష్పబలి గావించుచున్నారు. సౌమ్యా! సుతీక్ష్ణుఁడు చెప్పఁగా మనము విన్నమాటలచొప్పుననే అగస్త్యమహాముని తమ్ముని యాశ్రమమిదిగో నిజము. ఆమునివిభునియన్న పుణ్యకర్ముఁడగు నగస్త్యుఁడు లోకహితముగోరి తపోమహిమచే తనకు వాతాపిల్వలులవలనఁ గలిగిన మరణమునుగూడ నిగ్ర

హించి యిల్వలవాతాపులను గూపుమాపి యీదక్షిణదిక్కును వాసయోగ్యముగా వించెను. ఇచ్చట ముందొకప్పుడు ఇల్వలవాతాపు లనునన్నదమ్ము లిద్దఱురాక్షసులు బ్రాహ్మణులను జంపుచుండిరి. ఇల్వలుఁడు దయమాలి బ్రాహ్మణరూపము ధరించి సంస్కృతభాషమాటలాడుచు శ్రాద్ధమని చెప్పి బ్రాహ్మణులం బిలుచును. అంత నాయిల్వలుండు మేకరూపము నొందినతనతమ్ముని వాతాపిని పచనము సేసి శ్రాద్ధము సేయువిధి చొప్పుననే యాబ్రాహ్మణులను భోజనము చేయించును. అంత నాబ్రాహ్మణు లాగఱును భుజించి కాఁగా, నిల్వలుండు 'వాతాపీ వెడలిరమ్ము' అని పేరెలుంగునఁ బిలుచును. అంత వాతాపి యిల్వలుని మాట విన్నంతనే మేకవలె నఱచుచు బ్రాహ్మణులు కడుపు చించుచు వెడలివచ్చును. కామరూపులును మాంసాహారులు నైనయీ యిరువురునిట్లు గూడి నిత్యమును వేవురకొలఁదిని బ్రాహ్మణుల నాశము చేసియున్నారు. అంత దేవతలు అగస్త్యుని ప్రార్థింపఁగా నామహర్షి యిల్వలుని యామంత్రణాదులకులోనయి యప్పుడు శ్రాద్ధమున నుపాసురుఁ డగువాతాపిని భక్షించెను, అంత శ్రాద్ధము ముగియఁగా నిల్వలుఁడు 'తృప్తి యైనదా' యని యగస్త్యునడిగి 'అయినది' అని యామహర్షి చెప్పఁగా నాయనకు త్తరాపోశ మొసఁగి తమ్ముఁ డగువాతాపిని వెడలిరమ్మని క్రమముగాఁ బిలిచెను. అయగస్త్యుఁడు బుద్ధిమంతుఁడుగావున నట్లు తమ్ముని జీఱు చున్న బ్రాహ్మణఘాతుకుని నాయిల్వలునిఁ జూచి పెనవవ్వ నవ్వుచు 'నీతమ్ముఁడు మేకరూపమును ధరించినవాఁడు నాయుదరమున జీర్ణించి యమునిగృహమునకు బోయి చేరినాఁడే! వాఁడింక నెట్లు వెడలివచ్చును?'అనెను. అంత నాయిల్వలుఁడు తమ్ముఁడు చచ్చినాఁడని ముని చెప్పినమాట విని కుపితుఁడై మునిని హింసింపఁదలఁచెను. వాఁడు మునీంద్రునిపైకి నుఱుకఁగా నమ్ముని తేజంబు ప్రజ్వరిల్ల నిప్పుగ[illegible]చుటయు వాఁ డతనినే త్రాగ్ని చే నిర్దగ్ధుఁ డాయెను. [illegible] సిరిగలుకు చున్నయీయాశ్రమము బ్రాహ్మణులయందు జాలిగొని యిట్టి దుష్కరకార్యమును గావించినయగస్త్యమహామునితమ్మునియాశ్రమము' అనెను. ఇట్లు రాముఁడు లక్ష్మణునితో మాటలాడుచుండఁగానే, సూర్యుఁ డస్తమించెను. సంధ్యాసమయము నయ్యెను. రాముఁడు లక్ష్మణునితోఁగూడ మాపటిసంధ్యను యథావిధిగ నెఱవేర్చి యయ్యాశ్రమముఁ బ్రవేశించి యామహర్షికి నమస్కరించెను. రాముఁ డామునిచే చక్కఁగాఁ బూజితుఁ డై యాతఁ డొసంగిన ఫలమూలములను భుజించి యారాత్రియంతయు నచ్చటనుండెను. అంతం దెల్లవాఱఁగా సూర్యుఁడు స్వచ్ఛముగాఁ బ్రకాశించుచుండ రాముఁడు అగస్త్యమునితమ్మునిఁ బోయివచ్చెదనని వీడ్కొనుచు నిట్లనె 'మహాత్మా! నీకు నమస్కారము. రాత్రియంతయు నిందు హాయిగా నుంటిమి. సెలవిమ్ము. నీ అన్నయగు నగస్త్యమహర్షిని జూడఁగోరెదను గాన పోయివచ్చెద' నెను. ప్రసంగము' అనెను. అమ్మునియు పొమ్మని యనుజ్ఞ యియ్యఁగా నారాముఁడు తపోవనమును జూచుచు సుతీక్ష్ణముని చెప్పినమార్గముననే పోయెను. రాముఁడు ఆ యడవియందు పండ

లకొలందిని నివ్వరిలను పనసచెట్లను, తాటిచెట్లను, తినాసపుచెట్లను, పొగడచెట్లను, చంద్రచెట్లను, గానుగుచెట్లను, నిప్పచెట్లను, బిల్వవృక్షములను, తుమ్మికిచెట్లను నిండారం జూచితిమి కొనలయందెల్లం జూచినతీగెలచేం జెనంగొనియు నుండంగాం జూచెను. అందుంగొన్ని మేనుంగుతుండములచే విఱువంబడియుండెను. కొన్నిట కోతులు చెలిలాడుచుండెను. మఱియు నందలకొలందిని మత్తిల్లినపిట్టలు గుంపులుగొని యెక్కలి గొలగొల చప్పుడు గొలుపుచుండెను. అంత తామరలవంటి కన్నులుగల రాముండు తనవెంట నంటివచ్చి వెనుకనున్న వీరుండును లక్ష్మివర్ధనుండు నగు లక్ష్మణునింజూచి "వృక్షములన్నియు ననుసారెడి పచ్చనియాకులు గలిగియుండుటయు, మృగములును పక్షులును శాంతములై యుండుటయుం, జూడంగా భావితాత్ముండై నయుండ్యగస్త్యమహామునియాశ్రమము దాపుననే యున్నదని తోంచుచున్నది. ఎవ్వండు వింధ్యపర్వతమును స్తంభించినట్టి స్వాకారమునం జేసిరెమె యగస్త్యుండని లోకములం బ్రసిద్ధుండయ్యెనో యట్టిమహాముని యాశ్రమ మిదె చూపట్టుచున్నది. ఇది దారిబడలివచ్చినవారి బడలికలనన్నిటిని బోంగొట్టునది. ఇందలివనమున దట్టముగా హోమాగ్ని పొగలే యంతట వ్యాపించియున్నవి. మఱి యిందు నారచీరలు వరుసగాం గట్టంబడియు వస్త్ర గులుకుచున్నవి. మృగసమూహములన్నియు నిక్కాలియు శాంతములై యున్నవి. నానావిధపక్షులు కొలకొల చప్పుడు సేయుచున్నవి. ఏ మహాముని ప్రభావమునవలన రాక్షసులు ఈ దక్షిణపుదిక్కును, భయమునం జూతురుగాని మానుభవలె ననుభోగింపరో యట్టియగస్త్యునియాశ్రమ మిది. ఈపుణ్యకర్ముండు ఈదక్షిణపుదిక్కును గయికొన్నది మొదలుగా రాక్షసులం బ్రమన్నులై వైరములు విడిచి యిక్కాలి శాంతులైరి. ఈదక్షిణపుదిక్కు భగవంతుం డగు నగస్త్యునిపేరిట నగస్త్యదిక్కని పేరువడసి [illegible] క్రూరకర్ములగు రాక్షసులకు మాఱ్ఱొనరానిదై ముల్లోకములను బ్రసిద్ధిగాంచినది. పర్వతరాజ మగువింధ్యశైలము సూర్యమార్గమును నడ్డగింపంబూనినదై యెవ్వని యాజ్ఞకు లోంబడి పెరుగక యింకను వంగియున్నదో, ఎవ్వనికర్మములు లోకవిఖ్యాతములైనవో యా శ్రీమంతుండును దీర్ఘాయుష్మంతుండు నగు నగస్త్యునిది నుమిగా సిరిగులుకుచు వినీతజనసేవితమై యున్నయీయాశ్రమము. ఈ యగస్త్యుండు సకలలోకపూజితుండు, సత్పురుషుండు, ఎల్లప్పుడు సాధుజనులకు హితము సేయుటం దాసక్తుండు. మనమతనిసకడకుం బోయినచో మనకు శ్రేయస్సుగాంచును. సౌమ్యా ! ప్రభూ ! ఆట్లుగావున ఈయాశ్రమమునసే ఈ మగస్త్యమహాముని నారాధించుచు, ఇందే వనవాసమందలి మిగతకాలముండెదను. ఇందు దేవతలును గంధర్వులును సిద్ధులును మహర్షులును నియతాహారులై తపస్సుగావించుచున్న యగస్త్యుని నెప్పుడును నుపాసిం

* నిక్కలితో - పెంపంబడుటచే చెట్లయాకులు పచ్చనివిగా నుండునవియుం, గావున నే బోషకుండైన ముని. కావున నే యుండునని; మృగములు శాంతములై యుండుట ఆశ్రమసామీప్యమునకు నిదియు నూహ్యము.

చుచుందురు. కల్లలాడువాఁడుగాని, క్రూరుఁడుగాని, వంచకుఁడుగాని, ఘాతుకుఁడుగాని, శాస్త్రనియతినిడిచి యిచ్చవచ్చిన వర్తించువాఁడుగాని యీయాశ్రమమున జీవింపఁడు ఈయగస్త్యుని మహిమయిట్టిది. దేవతలును యక్షులును నాగులును పక్షులును నాహారమువర్జించి ధర్మమునారాధించువారై యిందు వాసముచేయుచున్నారు. మహాత్ములనేకు లిందుఁ దపస్సుగావించి సిద్ధింబొంది మానుషదేహమువిడిచి నూతనములైనదివ్యదేహములను దాల్చి సూర్యసమానము లయినవిమానముల నారోహించి స్వర్గమునొందిరి. ఈయాశ్రమమున తమ్ము నారాధించువారలకు దేవతలు యక్షత్వము దేవత్వము నానావిధ రాజ్యాధిపత్యములును నొసఁగెదరు. లక్ష్మణా! అగస్త్యాశ్రమమునకు వచ్చితిమి. ఇచ్చటికి సీతతోఁగూడ నేను వచ్చియున్నాఁడనని యా మహర్షికిం దెలుపుము' అనిచెప్పెను. ఇది పదునొకండవ సర్గము.

అగస్త్యుఁడు శిష్యులనంపి రాముని రప్పించుకొనుట. శ్రీరాముఁడు ప్రవేశించి ఋషిచేతఁ బూజితుం డగుట. వైష్ణవధనువును శరతూణీరములను అగస్త్యుఁడు శ్రీరామునికొసఁగుట.

రామునితమ్ముఁడు లక్ష్మణుఁడు, అగస్త్యాశ్రమమును బ్రవేశించి యమ్ముని శిష్యునియొద్దకుఁబోయి 'దశరథుఁ డనురాజొకఁ డుగలఁడు. అతని జ్యేష్ఠకుమారుఁడు బలవంతుం డగురాముఁడు అగస్త్యమహామునిని జూచుటకై భార్య యగుసీతతోఁగూడ వచ్చినాఁడు. నాపేరు లక్ష్మణుఁడు. నేనతనికిఁ దమ్ముఁడను, హితుఁడను, మఱియు నతనియందు ప్రీతిగలవాఁడను; కానయతనికి ప్రియము సేయుచుందును. *మేము మువ్వురము మాతండ్రియాజ్ఞవలన మిక్కిలి భయంకరమైనవనమునకు వచ్చినారము. మేమందఱమును భగవంతుఁ డగుమహర్షిని జూడఁ గోరుచున్నాము. ఈసంగతి యమ్మునికిఁ దెలుపుము' అనెను. ఆలక్ష్మణుఁడు చెప్పినమాటవిని యాతపస్వివన్నుఁడు "అట్లేకానిమ్ము" అనిచెప్పి అగస్త్యునికి విన్నవించుటకై యగ్నిహోత్ర గృహమునకుఁ బోయెను. అగస్త్యముని మనసునకు మిక్కిలియుఁ గూర్చునాశిష్యుఁడు లోనఁ జొచ్చి తపోమహిమచే నెవ్వారికిని జెనకరాకుండునగస్త్యమహామునిని, శీఘ్రముగాఁ జూచి లక్ష్మణుఁడుచెప్పినచొప్పున రామునిరాకం గూర్చి 'దశరథరాజకుమారులగు రామలక్ష్మణు లిరువురును రాముని భార్య యగుసీతతోఁ గూడ మనయాశ్రమమునకు వచ్చియున్నారు. పగవారి నడంచుదిట్ట లగువారిద్దఱును నిన్ను దర్శించి సేవసేయవలయునని వచ్చియున్నారు. వారువచ్చినందుల కికఁ జేయవలసినదానిని గురుఁడవు నానతిండు' అనెను. అంతనామహర్షి శిష్యునివలన రాముఁడు లక్ష్మణుఁడును మహా

---

* ఇందులకు 'శేషాణం వనముత్స్వగం' అనిమూలము. ఇందు 'యు' అనువర్ణము లేఖకప్రమాదమున విడిచి వనమిదపమునకుఁ దగు గ్రహింపఁబడినదిగాన యీయర్థము చెప్పఁబడెనని మాకుఁ దోఁచుచున్నది.

భాగ్యము సీతయు వచ్చినారని విని యాశిష్యునిఁ జూచి 'నాభాగ్యవశమున బహుకా లమునకు రాముఁడు నన్నుఁ జూడ నిటు వచ్చినాఁడు. నేను రాముఁడిటు రావలయునని బహుకాలముగా మనస్సున నభిలషించుచుంటిని. పొమ్ము, రాముఁడును సీతయు లక్ష్మణుఁడును బూజార్హులు సుమీ! వారి నాయొద్దికి రానిమ్ము. ఇంతకుమున్నె వారిని జొరనీక జాగేల చేసితివి?' అని యడిగెను. మహాత్ముఁడును ధర్మజ్ఞుఁడు నగు నమ్ముని యిట్లు చెప్పఁగా శిష్యుఁడు జాగుచేసినందులకుఁ బరిహారముగా నమస్కరించి చేతులు మొగుడ్చుకొని 'చిత్తము' అని చెప్పి యంత సంభ్రమమున వెడలిపోయి లక్ష్మణుం జూచి 'రాముఁ డెక్కడ! మహర్షిని జూడవచ్చుఁగాక, తానే చొచ్చి పోవచ్చును' అనెను. అంత లక్ష్మణుఁడు శిష్యునితోఁగూడ నాశ్రమద్వారమునకుఁ బోయి కాకుత్స్థకులుని రాముని జనకరాజసుతను సీతను నతనికిఁ జూపెను శిష్యుఁడు వినయముతోఁ, పూజార్హుఁడగు రాముని న్యాయము చొప్పున చాల సత్కరించి యాశ్రమములోనికిఁ గొనిపోయెను. అంత రాముఁడు సీతాలక్ష్మణసమేతముగా, నయ్యాశ్రమమును మిక్కిలి శాంతములైన జింక లిందునందు చెంగలాడుచుండఁగాఁ జూచుచుఁ బ్రవేశించెను. ఆ యగస్త్యాశ్రమమునందు బ్రహ్మదేవుని స్థానమును, అగ్నిస్థానమును, విష్ణుస్థానమును, దేవేంద్రస్థానమును, సూర్యస్థానమును, చంద్రస్థానమును, భగస్థానమును, కుబేరస్థానమును, ధాతృస్థానమును, విధాతృస్థానమును, వాయుస్థానమును, శేషస్థానమును, మహాత్ముఁడగు ననంతునిస్థానమును, గాయత్రీస్థానమును వసుస్థానమును, మహాత్ముఁడును పాశహస్తుఁడు నగు వరుణునిస్థానమును, కుమారస్వామిస్థానమును, ధర్మస్థానమును జూచుచుఁబోయెను. అంత నగస్త్యమహర్షియు శిష్యులతోఁగూడ రాము నెదుర్కొనవచ్చెను. రాముఁడు మహాతేజస్సంపన్నుఁ డగుమునులముందర వచ్చుచున్న యగస్త్యమహామునిని గాంచి యావీరుఁడు లక్ష్మీవర్ధనుఁ డగు లక్ష్మణునిఁ జూచి 'లక్ష్మణా! ఇదిగో భగవంతుఁ డగు నగస్త్యుఁడు వచ్చుచున్నాఁడు. అన్యారిగాఁ దోఁచుచున్న యితని తేజోవిశేషంపుసంపుచే నితఁడు మహాతపముల కెల్ల నిధానమని కనుఁగొనుచున్నా' ననెను. ఇట్లు పరిగతపుఁడగు నామహాబాహుఁడు రాముఁడు సూర్యునివలె వర్చస్సు దొలఁకుచున్న యగస్త్యునిఁగూర్చి పలికి పరమప్రీతుఁడై యెదుర్కొని చేరి యతనిపాదములను బట్టుకొని నమస్కరించెను. అప్పుడు ధర్మాత్ముఁ డగు రాముఁడు సీతాలక్ష్మణులతోఁగూడ నమ్మునికి నమస్కరించి తాను చేతులు మోడ్చుకొని నిలుచుండెను. మునియు రాముని నాతిథ్యమునఁ బ్రతిగ్రహించి, ఆసనమొసఁగి, యర్ఘ్యపాద్యములఁ బూజించి, కుశలమడిగి 'కూర్చుండు' మని చెప్పెను. ఆముని వైశ్వదేవము గావించి యాయతిథుల నర్ఘ్యములఁ బూజించి వారలకు వానప్రస్థధర్మమున ఫలమూలాదు లాహారముల నొసంగెను. అంత నమ్మునిపుంగవుండు ధర్మవిదుఁడుగాన ముందుగాఁ దానుగూర్చుండి పిదప చేతులు మోడ్చుకొని కూర్చుండిన ధర్మకోవిదుని రామునిఁ జూచి 'వైశ్వదేవము చేసి, యర్ఘ్యమునొసంగి, యతిథిని బూజింపవలయును. కాకుత్స్థా! ఋషియగువాఁ

డిట్లు సేయక మఱియొకవిధమున నతిథిపూజ గావించువేని తప్పుసాక్ష్యము పలికిన వానివలె పరలోకమున తనమాంసమును తానే భక్షించును. *నీవు సమస్తలోకము లకును రాజవు, ధార్మికుఁడవు, మహారథుఁడవు, పూజనీయుఁడవు, మాన్యుఁడవు.ఇట్టి ప్రియాతిథి వైన నీవు నాకుఁ బ్రాప్తించితివి కాన నిన్ను విశేషించి పూజింపఁదగునని చెప్పనేల?' యనెను. ఆముని యిట్లుచెప్పి † ఫలమూలములను పుష్పములను నితరము లైనవన్యద్రవ్యములను విధిచొప్పున రామునిఁ బూజించి మరలనతనిం జూచి 'పురు షసింహా! బంగారుమయమై రత్నములచే రంగారుచు దివ్యం బైనయీమహనీయ ధనువు‡విష్ణుదేవునిది. మఱి యిది విశ్వకర్మనిర్మితము. సూర్యునివలె వెలుంగుచున్న యీమేటిబాణము అమోఘమైనది; బ్రహ్మచే దత్తమైనది. మండుచున్న యగ్నివలె జ్వలించు చున్నబాణములు నిండియున్నవై బాణములెన్నఁడును దఱుఁగని యీ తూణీరములు రెండును నాకు దేవేంద్రుఁ డొసంగినవి. బంగారపుటొఱగలిగి బంగా రుచే సింగారింపఁబడియు రంగారు నీఖడ్గము నాకు దేవేంద్రుఁ డిచ్చెను. రామా ! తొల్లివిష్ణుదేవుఁడు ఈధనువుచేత నే యుద్ధమున నసురులను వధించి దేవతలకుఁ దేజరిల్లు రాజ్యలక్ష్మిని మరలఁ బడయనిచ్చెను. మానదా? ఆధనుస్సును ఆయమ్ములపొదులును అదిరే ఖడ్గమును బాణమును, దేవేంద్రుఁడు తనవజ్రాయుధమును ప్రతిగ్రహించినట్లు, నీవు శత్రుజయమునకొఱకు ప్రతిగ్రహింపుమా' అనెను. మహాతేజుం డైనభగవంతుఁ డాయగస్త్యుఁ డిట్లు చెప్పి రామున కాయుత్తమాయుధముల నొసఁగి మరల నతనిం జూచి యిట్లుచెప్పెను. § ఇది పండ్రెండవసర్గము.

→ { ¶ రాముఁడు ఖరాదులను వధించుటకై యగస్త్యునిచే ననుజ్ఞనొంది సీతను లక్ష్మణునిఁగూడి పంచవటికిఁ బయనమగుట. } ←

రామా! లక్ష్మణా! మీరలు సీతతోఁగూడ నాకు మ్రొక్కుటకై యిటువచ్చి తిరి. ఇందులకు నాకు మిక్కిలియు సంతోషమయ్యెను. మార్గాయాసమువలన మీా

---

*ఇందులకు మూలము'రాజా సర్వస్యలోకస్యధర్మచారీ మహారథః।పూజనీయశ్చ మాన్యశ్చ భవాన్ ప్రాప్తః ప్రియాతిథిః' దీనికివిశేషార్థము:—(సర్వలోకస్య) మూఁడులోకములకును, (రాజా) స్వామి వి. ఇందులకు 'పతింవిశ్వస్య' అనిశ్రుతి కాఁబట్టియే లోకులకు, (పూజనీయః)కర్మములచే నారాధింపఁ దగినవాఁడవు. ఇందులకు 'ఇష్టాపూర్తం బహుధాజాతం జాయమానం విశ్వంబిభర్తి భువనస్యనాభిః' అ నిశ్రుతి. (మాన్యః) ముక్తికొఱకై యోగులకు చింతింపఁదగినవాఁడవు ((ప్రియాతిథిః) లౌకికులైన యతి థులకంటె విలక్షణుఁడైనవాఁడవు అనియర్థము. † రెండవతూరి ఫలాదులిచ్చుట సీతకొఱకని తెలి యుచున్నది. ‡ రాముఁడు వైష్ణవధనువును పరశురామునివలననుండి తీసికొని వరుణుచేతికిచ్చెను. ఆ వరు ణుఁడు ఆధనువునే ఖరాదివధము సమీపించుటఁజూచి అగస్త్యునిచేతఁ బెట్టినవాఁడని 'వైష్ణవ' శబ్దము చేత గ్రహింపఁదగియున్నది. § ఇందు ఆయాదేవతలకు స్థానములు చెప్పి రుద్రునకు స్థానముచెప్ప నందున ఆదేవుఁడు పూజ్యుండు గాఁ డనుట సూచితము. గోవిందరాజులు.

ఇచ్చట కథ ముగియకుండుటచే సర్గవిచ్ఛేదము లేదని తోఁచుచున్నది.

కు మిక్కిలి చెమటపోసి చాల నలసట నలఁచుచున్నది. జనకరాజు కడుపునఁబుట్టినసుకు మారి సీత మిక్కిలియు నలఁగి విశ్రాంతిని గోరుచున్నదనుట స్పష్టముగాఁ దెలియు చున్నది. ఈబిడ మిక్కిలియు సుకుమారి, దుఃఖములచే నెప్పుడుఁ గీడ్పడినదిగాదు. పెనిమిటి పగుసీయందలి నెయ్యమునఁ బురికొన్నదై తాను బహుదోషభాజనమైనయడ విలోకి వచ్చినది రామా! అట్టి యీసీత యీయాశ్రమమున నెట్లు సంతోషముగా నుండునో యట్లు గావింపుము. ఈబిడ నీవెంట నడవికివచ్చినదే! ఇది దుష్కరమైన కార్యము చేసినదగును. రామా! స్త్రీలు, పెనిమిటిని మంచిస్థితిలోనున్నపుడు సంతోష పెట్టుదురు; దురదృష్టపాలైనప్పుడు దిగవిడుతురు. ఇది సృష్టిమొదలుగా స్త్రీలకు స్వభా వమైయున్నది సుమీ! స్త్రీలకు మనస్సు మెఱపుఁదీఁగలవలె అతిచంచలముగా నుం డును; చిరకాలపుచెలిమినైనను దెగనఱుకును గావున నాయుధమువలె వాఁడిగలిగి యుండును, ముందువెనుకచూడక తొడిఁబడి దేనికైనఁబూనును గావున గరుడునికం టెను వాయువుకంటెను మిక్కిలి వేగము గలిగియుండును. నీయిల్లాలగుసీతకో యట్టి దోషములేవియుఁ గలుగవు, అవి కలుగనియేకాదు; ఆబిడ మిక్కిలి పొగడ్తకుం దగి నది. మఱి యరుంధతీదేవివలె పతివ్రతలయం దెల్ల మిన్నగా పేరుకొనం దగి నది సుమీ! అరిందమా! రామా! నీవులక్ష్మణునితోను పతివ్రతామణి యగునిట్టిసీతా దేవితోడను వచ్చి వాసముగావించుటచే మా యీ యాశ్రమప్రదేశము అలంకృ తమగుచున్నది' అని చెప్పెను. ముని యిట్లుచెప్పఁగా రాముఁడు చేమోడ్పుగీలించి ప్రజ్వరిల్లుచున్న యగ్నిహోత్రమువలె వెలుఁగుచున్నయమ్మహర్షిని జూచి సవినయ ముగా 'నాతమ్ముని గుణములను నాయిల్లాలి గుణములను నాగుణములను జూచి వర ప్రదుండును మునితిలకుండు నగునీవు మిక్కిలి సంతసించితివి గావున నేను ధన్యుఁడ నైతి; అనుగృహీతుఁడనయితిని. ఇఁక నేమున్నను ఎచ్చట నాశ్రమము గావించుకొని యె డతెగక హాయిగా నుండఁగూడునో యట్టిచోటుం జెప్పుము. అది జలసమృద్ధమై వె క్కువనములతోఁ గూడియుండవలయును' అనెను. అంత ధర్మాత్ముఁడగు నాముని ధీమం తుఁడు గావున రాముఁడు చెప్పినయప్పలుకువిని జరుగవలసిన విషయములనుగుఱించి *కొంచెముసేపు తనలోఁ చింతించి కరము నిశ్చయించి యతనితో 'నాయనా! ఇచ్చటికి రెండు యోజనముల దూరమున మిక్కిలియు ఫలమూలములును జలములును గలి గి పెక్కుమృగములతోఁ గూడి సిరిగులుకు చున్న పంచవటి యనుప్రదేశమొకటిగల దు. నీవు సీతాలక్ష్మణులంగూడి యచ్చటికిఁబోయి యాశ్రమముగావించుకొని తండ్రి యాజ్ఞను చెప్పినట్లు పరిపాలించుచుఁ గ్రీడించుచుండఁగలవు. రాఘవా! నీకు దశరథుఁ

* ఇందులకు 'ధ్యాత్వాముహూర్తం ధర్మాత్మా ధీరో ధీరతరంవచః' అని మూలము. (ధ్యాత్వా) ధ్యానించి-ఆలోచించియనుట-ఇట్లుధ్యానించుటచే రాఁగల సీతాపహరణాది మహాసంకటములకు మనస్సు గలఁగినను రావణాదివధయును మరల సీతాప్రాప్తి యెుదవునైనవానిని గాంచి, (ధీరః) ధీరుఁడై-తెంపు తెచ్చుకొని, చెప్పెననియర్థము.

డు కావించినసమయముచొప్పున వనవాసము చేయవలసినపదునాలుగేండ్ల కాలము ఇంచుమించుగా చాలఁ గడచిపోయినది. కాకుత్స్థా ! నీవు ప్రతిజ్ఞను దీర్చుకొని రాజ్యమునను బొంది సుఖముగానుండఁగలవు. రఘునందనా ! యయాతి తనకుమారునిచేత ప్రతిజ్ఞఁగడచినట్లు దశరథుఁడు జ్యేష్ఠకుమారుఁడైననీచేత తనప్రతిజ్ఞను గర్చికొన్నవాఁడయ్యె. కావున నీతండ్రి యామహారాజు ధన్యాత్ముఁడు; పుత్రవంతుఁడు. అనఘా ! నాకు దశరథునిపైఁ గలస్నేహమునంజేసి తపోమహిమవలన నిపుడు జరిగియున్న నీవృత్తాంతమునంతయుఁ దెలిసికొనియే యున్నానుజుమీ * నేను నాతపఃప్రభావమువలన నీమనస్సులోని యభిప్రాయము తెలిసికొంటిని. కావున మొదట నీయాశ్రమమున నాతోఁగూడ వసించియుండునట్లు నేననుమతించియు నీయభిప్రాయమును జూచుటంబట్టి సిమ్మట నిన్నుఁ బంచవటికిఁ బొమ్మని చెప్పుచున్నాను. రామా! ఆ వనప్రదేశము మిక్కిలియు రమణీయమైనదిసుమీ. సీత యచ్చట వేడుకగాఁ గ్రీడించుచుండఁగలదు. ఆప్రదేశము మిక్కిలి శ్లాఘనీయము మాత్రమేకాక యిచ్చటికి దాపుగానున్నది; మఱియు నది గోదావరీనదికి సమీపమున నున్నదిగావున సీత యం దా నదిదాపున మిక్కిలియు వేడుకగాఁ గ్రీడించుచుండ నచ్చును. మహాబాహూ! ఆ ప్రదేశమున ఫలమూలములు మెండుగాఁగలవు; పలువిధములైన పక్షిసమూహములును గలవు. మఱియు నది విజనముగానుండును; మిక్కిలి పవిత్రమును రమణీయమునగును. ఆపంచవటి యంతరమణీయముగావున నీకు భార్యాసహితముగా వాసముచేయుటకుఁ దగినది. మఱియు నాపన్నులను రక్షించుటయందు సమర్థుండవుగావున నచ్చటఁ గాఁపుండువేని తాపసులను రక్షించుచుండఁగలవు. వీరోత్తమా! ఇదిగో గొప్ప యిప్పచెట్లతోపు అగపడుచున్నది చూడుము. అతోపునుండి యుత్తరపుదిక్కునఁ బోవఁగా నొకమఱ్ఱిచెట్టుకడకుఁ బోదువు. ఆచెట్టునుగడచి యాదారినే పోగా నొక మెఱకపట్టు గనఁబడును. దాని నెక్కిలేని యందొక పర్వతము గనఁబడును. దానికి సమీపమున పంచవటి యనునది యున్నది అందెప్పుడును వనములు పుష్పితములై యుండు'ననెను. అగస్త్యుఁ డిట్లు చెప్పఁగా విని రాముఁడు లక్ష్మణునితోఁగూడ సత్యవాది యగునమ్మహర్షిని బూజించి పోయివచ్చెదమని చెప్పెను. ఆరామలక్ష్మణు లిరువురును అమ్మునిపాదములకు నమస్కరించి యతనియనుజ్ఞ నొంది సీతాసహితముగా నయ్యాశ్రమమునుండి పంచవటికిం బోయిరి. యుద్ధములందు వెనుదీయని యారాజకుమారులు విండ్లం బొల్చియమ్ములపొదుల మూఁపులఁగట్టికొని మిక్కిలి మెచ్చరికమీఱ మహర్షి బోధించినమార్గమున పంచవటికింబోయిరి. ఇది పదుమూడవసర్గము.



* 'మొదటనీవు నాయాశ్రమమున నాతోఁగూడవసించి యుండుటకు నియమించితిని. ఇదవఱకుం దిరాక్షసవధము సేయఁగోరియుండునీయభిప్రాయమును దెలిసి పంచవటికిఁ బొమ్మనుచున్నాను' అని యగస్త్యునియాశయము.

రాముఁడు పంచవటికిఁ బోవుమార్గమున జటాయువునిఁ గలయుట
జటాయువు తనవంశక్రమమును దశరథునికిని దనకునుగల
స్నేహమును జెప్పుట. అందఱును జటాయుసహిత
ముగాఁ బంచవటికిఁ బోవుట.

అంత నట్లు రాముఁడు పంచవటికిఁ బోవుచు దారినడుమ పెద్దకాయమును భయంకర మగుపరాక్రమమునుగల యొకగద్దను గాంచెను. ఆగృధ్రము అగస్త్యుఁడు చెప్పిన మఱ్ఱిచెట్టుమీఁద నుండెను. మహాభాగు లగునారామలక్ష్మణులు దానిని జూచి రాక్షసునిగాఁ దలఁచుచు 'నీవెవ్వఁడవు' అని యడిగిరి. అగృధ్రము తీపారెడు తిన్నని పలుకుల వారికి సంతసముఁ బుట్టించుచునే రామునిఁ జూచి 'నాయనా! నేను మీతండ్రి దశరథమహారాజునకుఁ జెలికాఁడనని యెఱుఁగుము; మఱి కడవాఁడను గాను' అనెను. రాముఁడు దానిని తనతండ్రికి చెలికాఁడని తెలిసి పూజించి యంత ప్రేలుమాలక దాని కులమును పేరును నడిగెను. రాముఁ డడిగినది విని యాపక్షి సమస్త భూతములు తొల్లి పుట్టిన దాదిగాఁ జెప్పుచు తన్నును తనకులమును చెప్పఁబూని 'మహాబాహూ! రామా! పూర్వకాలమం దెవ్వరెవ్వరు ప్రజాపతులుగా నుండిరో వారినెల్ల మొదటినుండి చెప్పెదను వినుము. రాఘవా! ఆప్రజాపతులలో మొదటివాఁడు కర్దముఁడు. అంత విక్రీతుఁడును శేషుఁడును, బహుపుత్రకుఁడై వీర్యశాలి యగుసంశ్రయుఁడును, స్థాణుఁడును, మారీచియు, అత్రియు, మహాబలుఁడైన క్రతువును, పులస్త్యుఁడును, అంగిరసుఁడును, ప్రచేతసుఁడును, పులహుఁడును దక్షుఁడును వివస్వంతుఁడును వరుసగాఁ బ్రజాపతులైరి. అంత నరిష్టనేమి యనునామాంతరము గలమహాతేజుఁ డగుకాశ్యపుఁడు ప్రజాపతియయ్యె. మహాయశా! దక్షప్రజాపతికి కీర్తిమంతు లగునఱువదిమంది కూఁతులు గల్గిరని యందఱును తెలిసినదే కదా. కాశ్యపుఁడు వారలలో నంది సన్నుతములుగలిగి వన్నెగలుకుచున్న యదితి దితి, దనువు, కాళిక, తామ్ర, క్రోధవశ, మనువు, అనల, అను నెనమండ్రను పెండ్లాడెను. అంతఁ గాశ్యపుఁడు ప్రీతుఁడై యాకన్యలం జూచి 'నన్నుం బోలినట్టికొడుకులను ముల్లోకములను పాలించునట్టి దిట్టలను గనుఁడు' అనెను. పురుషతిలకా! మహాబాహూ! అందులకదితియు దితియు కాళికయు సమ్మతించిరి. మిగిలినవారలు మాత్రము సమ్మతింపరైరి. పరంతపా! అదితియందు పన్నిద్దఱాదిత్యులును ఎనమండ్రు వసువులును, పదునొకండుగురు రుద్రులును, అశ్వినీదేవత లిద్దఱును ఇట్లు ముప్పదిముగ్గురు దేవతలు పుట్టిరి. నాయనా! దితి కీర్తిమంతు లగుదైత్యులను గనెను. మున్ను సమస్తమునైన యరణ్యములతోడను సముద్రములతోడను గూడిన యీభూతలమంతయు నాదైత్యులదిగా నుండెను. అరిందమా! దనువు హయగ్రీవుఁ డనుకొడుకును గనెను. కాళికకు నరకుఁడును కాలకుఁడును బుట్టిరి. తామ్రయును కాశ్యపభార్య, క్రౌంచి, భాసి, శ్యేని, ధృతరాష్ట్రి, శుకి యని లోకప్రసిద్ధులగునీయేవురు కన్యలను గనెను. ఆ

యేవురలో క్రౌంచి గుడ్లగూబలనుగనెను. భాసి భాసపక్షులను గనెను. శ్యేనికి మం
చి వీర్యము గలడేగలును గద్దలును బుట్టినవి. ధృతరాష్ట్రికి హంసలును కలహంసము
లును బుట్టినవి. అధృతరాష్ట్రికే చక్రవాకపక్షులుగూడ, రామా! నీకు భద్రమగుఁగా
త, జన్మించినవి. శుకికి నతపుట్టెను. నతకు వినతపుట్టెను. రామా! కాశ్యపునిభార్యయ
గు క్రోధవశకు మృగి, మృగమంద, హరి, భద్రమద, మాతంగి, శార్దూలి, శ్వేత, సు
రభి, సర్వలక్షణసంపన్న యగుసురస, కద్రువ యనుపదుగురు కూమార్తెలు పుట్టిరి.
పురుషచూడామణీ! ఆపదుగురిలో మృగికి సమస్తము లగునజింకలు పుట్టినవి. మృ
గమందకు నెలుఁగుబంట్లును, సమరిపుమెకములును చమరిమృగములును బుట్టినవి.
హరియనుదానికి సింహములును వడిగలవానరములును జన్మించినవి. అంత భద్రమద
కు ఇరావతియను కూఁతురు పుట్టెను. ఆయిరావతికి, లోకములకు మేటియైన యైరా
వతమను మహాగజము పుట్టెను. పురుషలలామా! మాతంగికి ఏనుంగులు కలిగినవి. శా
ర్దూలికి గోలాంగూలములును వ్యాఘ్రములును గలిగినవి. రామా! శ్వేతకు దిగ్గజము
లు పుట్టినవి రామా! అంత సురభియనునది రోహిణియు కీర్తిమంతురాలగు గంధర్వి
యు నను బిడ్డలుకూఁతులం గనెను. నీకుమంగళమగుఁగాక. రోహిణికి గోవులుపుట్టినవి.
గంధర్వికి గుఱ్ఱములు జన్మించినవి. రామా! సురసకు పెక్కుతలలు గలసర్పములు పు
ట్టినవి. కద్రువకు సాధారణములగుసర్పములుగలిగినవి. నరశ్రేష్ఠా! మను వనుకాశ్యపుని
భార్య బ్రాహ్మణులు క్షత్రియులు వైశ్యులు శూద్రులని ప్రశస్తి గన్నమనుష్యుల
నుగనెను. అనల యనుకాశ్యపభార్య మంచి ఫలములు (* పిండాకారములగు ఫలము
లు) గల వృక్షములనుగనెను [ఇఁక చక్కనాకులము వచ్చినవిధము వినుము.] శుకికి
వినతయనునది మనుమరాలు. కద్రువ సురసకు చెల్లెలు. అందు కద్రువ వేయితలలు
దాల్చి భూమిని మోయుచున్నవాఁడగునాదిశేషునిఁ గనెను. వినతకు గరుడుఁడు అ
నూరుఁడు అను బిడ్డలుగొడుకులు గలిగిరి. అరిందమా! నే నాయనూరునకు † శ్యేని
యందుఁ బుట్టినవాఁడను. సంపాతియనువాఁడు నాయగ్రజుఁడు. నాపేరు జటాయువని
తెలియుము. నీవిష్టపడుదువేని, నీకు వనవాసమందు నేను సహాయుఁడనై యుండగలను.
ఈయడవియందు క్రూరమృగములుగలవు; రాక్షసులును మెలఁగుచుందురు. కాన యిది
భయంకరమై ఘోరమైనదిగా నుండును. కాబట్టి నను బోటిసహాయ్యమువలన నీకుఁ
బ్రయోజనముగలదు. నాయనా! నీవును లక్ష్మణుఁడును నచ్చటికేని వేఁటకై యరుగఁగాని
పోయినప్పుడు నేను సీతను రక్షించుచుండెదను అనెను. రాముఁడును పుంది స్వభావము

* 'పిండాకారఫలాన్ వృక్షాన్' అనుపాఠాంతరమున కిట్టి యర్థము.

† శ్యేనియు శుకియు కాశ్యపునిభార్య యగుతామ్రకూఁతుండ్రు కావున శుకశ్యేన అరుణునిభా
ర్యయెట్లు? దీనికొడుకు జటాయువగునా? అన్నచో శ్యేని సంతాన పరంపరలోఁ గలిన యితాను శ్యే
నిగా నిని యుండవచ్చును. లేక విధినిషేధములం దధికారము మనుష్యులకే గాని మృగపక్ష్యాదులకు
లేదు కావున కాశ్యపుని కూఁతురే కావచ్చును.

గలవాఁడుగాన జటాయువునుబూజించి సంతోషమునఁ గౌఁగిలించుకొని యతఁడు మరల మరల దశరథునకును తనకును గలిగిన సఖ్యమును జెప్పుచుండ నత్యాదరమున వినుచు తండ్రివలని గౌరవమున నాజటాయువునకు నమస్కరించుచుండెను. అంత రాముఁడు సీతను రక్షణార్థము జటాయువున కొప్పగించి మహాబలుండైనయాపక్షితోడను సీతాలక్ష్మణులతోడను, నగ్ని శలభములను దహించునట్లు, శత్రువులను దహింపఁగోరుచుఁ బంచవటిని జేరినవాఁడయ్యెను. ఇది పదునాలుగవసర్గము.

పంచవటియందు గోదావరీతీరమున లక్ష్మణుండు నిర్మించినయాశ్రమమున రామఁడు సీతాలక్ష్మణసహితుఁడై కొంతకాలము వాసము చేయుట.

అంత రాముఁడు నానావిధములైన క్రూరసర్పములును మృగములును నెరసియున్న పంచవటింజేరి తేజమున వెలుంగుచున్న తమ్మునిని లక్ష్మణునిఁ జూచి 'సౌమ్యా! మహర్షి చెప్పిన చొప్పున మన మీప్రదేశమును జేరినారము. ఇదిగో! పూచినయడవులు గలయీప్రదేశమే పంచవటి. అడవినంతయు చూపు నిగుడ్పుము. అడవియందు తగినయాశ్రమస్థలమును గనుఁగొనుటయందు నీవు నిపుణుఁడవుగదా! ఏప్రదేశమున మనకందఱికిని సమ్మతమగునట్లు, ఆశ్రమముగుదురునో లక్ష్మణా! నీ వేర్పఱచుచోటు సీతకును నీకును నాకును ఇంపయినదిగా నుండవలయును. అందు సమీపమునఁ గొలఁకుండవలయును; అందు మామిళ్లు పొన్నలు మొదలయిన వృక్షములచే *రమణీయములయిన వనములును మిట్టపల్లములుగాక మంచి మెత్తని యిసుకసాఁతైయింపుగొలుపునేలయు నుండవలయును. మఱి యందు సమిధలును పువ్వులును దర్భలును జలములును సమీపముగానుండవలయును. అట్టిప్రదేశము నారయుము' అనెను. † రాముఁడిట్లు చెప్పఁగా లక్ష్మణుఁడు చేతులు మొగిడ్చి సీతాదేవి సమక్షమున

* రమణీయములైన వనములుండవలయు ననుటచే సీత పువ్వులుగోసికొని వేడుకగానుండుటకు అనువుగానుండవలయుననియు, మిట్టపల్లములేని మంచి నేలగా నుండవలయుననుటచే సుఖశయనాదులకు గోరు తన కనువుగానుండవలయుననియు, సమిధలు పువ్వులు మొదలైనవి సమీపముగా నుండవలయుననుటచే లక్ష్మణునికైంకర్యమునకు అనువుగా నుండవలయుననియు నిట్లు ముగ్గురికిని ఇంపుగా నుండవలయుననుట సూచితము

† ఇందులకు 'ఏవముక్తస్తు రామేణ లక్ష్మణః సంయతాంజలిః । సీతాసమక్షం కాకుత్స్థమిదం వచన మబ్రవీత్ ॥ పరవానస్మి కాకుత్స్థ త్వయి వర్షశతం స్థితే । స్వయంతు రుచిరే దేశే క్రియతామితిమాం వద ॥' అనిశ్లోకములు. విశేషార్థము-రాముఁడు లక్ష్మణునకుఁగూడ సుఖముగా నుండవలయునని చెప్పుటకు లక్ష్మణుఁడు సైఁపక రామునితో "సీతకును సీతాదేవికిని రమణీయమైనప్రదేశము నే యానతియ్యఁదగును. నాకుఁ గూడ సౌకర్యావహముగా నుండవలయునని ఆనతియ్యరా" దనుచున్నాఁడు:—(సీతాసమక్షం) సీతసమక్షమున-ఇటపురుషకారసాన్నిధ్యము చెప్పఁబడినది (పరవానస్మి) పరతంత్రుఁడను. నాయస్మిత నీయస్మితవంటిదిగాదనుట నా అస్మిత పారతంత్ర్యమే రూపముగాఁగలది. (కాకుత్స్థ) నీపరత్వావస్థయందే కాదు-నీ

రామునిఁజూచి 'కాకుత్స్థా! నీ వీసనమున నూఱుసంవత్సరములున్నను నేను నీవు చెప్పినపని చేయుచు నీకు పరతంత్రుఁడనై యుండువాఁడనే కాని స్వతంత్రుఁడనుగాను. నాకింపైనచోట ననక నీకేయింపైనచోట నాశ్రమము రచింపుమని యాజ్ఞాపింపుము' అనెను. రాముఁడు మహాత్ముఁడగులక్ష్మణుఁ డాడినమాటకు సంతసించి చక్కఁగా విమర్శించి సమస్తగుణసమన్వితమగు ప్రదేశమునొకటిని గ్రహించినవాఁడై, యూనను

ఈయువతోబాపస్థయుండుఁగూడ నీకుపరతంత్రుఁడనే యుమీయునుట. ఈపారతంత్ర్య మెంతకాలమువఱకు చెప్పుచున్నాఁడు (త్వయి వర్షశతం స్థితే) ఇట శతశబ్దము అనంత్యవాచకము గనుక సర్వకాలమునను నా పారతంత్ర్యముండునది యని యర్థము. ఇట్లు పారతంత్ర్యమే నాస్వరూపమైయుండుటచే దాని కనుకూలమైనట్టి యాజ్ఞ నే చేయుఁదగును గాన తక్కినయాజ్ఞ చేయవలదని వేఁడుచున్నాఁడు— (స్వయంతు రుచిరేదేశే) నీకు రమణీయమైనచోటనే - నాకును రమణీయమైనచోటు నని చెప్పవలగనట, (క్రియతాం ఇతి మాం వద) ఆశ్రమమును గావింపుమని నాకుఁజెప్పుము. గోవిందరాజులు.

(ఏవముక్తః) ఇట్లు చెప్పఁబడినవాఁడై 'నీకుఁగూడ సౌఖ్యకరముగానుండుచోట పర్ణశాలను గావింపు' మని రాముఁడు లక్ష్మణునియందు స్వాతంత్ర్యము పెట్టి చెప్పఁగానమట, (ఏవముక్తస్తు) ఇట తుకారము వైలక్షణ్యమును జెప్పునది గనుక రాముఁడు పారతంత్ర్యస్వరూపుఁడైన నాయందు స్వాతంత్ర్యమును పెట్టినపుడే నన్నుఁ బరిత్యజింపనివాఁడయ్యెను. అని రామునిచే త్యజింపఁబడియున్నయవస్థను బొందినవాఁడై - అనఁగా 'ఇంతవఱకు నాయజ్ఞానముచేత నా పారతంత్ర్యమును బలియుసందున తద్రూపమైన నాస్వరూపమునకు హాని కలిగినది. అనఁగా పారతంత్ర్యము లేకుంటిని ఇప్పుడు ఇతఁడే నాస్వరూపమునకు - అనఁగా నాపారతంత్ర్యమునకు- హాని సేయుచున్నాఁడు. కనుక ఇఁకమీఁద నాకు స్వరూపమని యొకటి యున్నదా' యని యుట్టి యవస్థాంతరమును బొందినవాఁడనుట (లక్ష్మణః) పారతంత్ర్యమే లక్షణముగాఁగలవాఁడు, (సంయతాంజలిః) అంజలి బంధించినవాఁడు - నీవు నా స్వరూపమును చెఱుపుకొంటి నేని నేనే దానిని రక్షింపుకొనవలయును రాముఁడే నాస్వరూపమును చెఱుపునపుడు, నేను నాయంతట దానిని రక్షింపుకొనఁజాలను. అంజలి సర్వాభీష్టములను సాధించునదిగాపున అంజలియె దానిని రక్షింపవలయునని అంజలి బంధించినాఁడనుట, (సీతాసమక్షం) సీతసన్నిధిని - పురుషకారభూతరాలైయుండగా అన్యపరునిగాఁ బ్రతిపాదింపఁ భగవత్పరునిగా నే దూషించునట్టిలక్ష్మణున్నిధియందనుట, (కాకుత్స్థం) రామునిగూర్చి, (ఇదంవచన మబ్రవీత్) ఇటువంటి గొప్పమాటను చెప్పె వాఁడని వాల్మీకి పొగడుచున్నాఁడు. సీతాసమక్షమనుటచే ద్వయముచం దుత్తరఖండమునం ద్రాపింపఁబడినట్లు శ్రీవిశిష్టుఁడైన నారాయణునకే కైంకర్యము సంబంధించుచున్నది స్వాంతంత్ర్యము. (పరవానస్మి) నీ అస్మిత నాఅస్మిత కాదు. ఆ పారతంత్ర్యమును ఎవఁడుగాని కోరినవాఁడుగాఁడు. రాముఁడట్లెగుమ నీ పెట్టినదాని నిచ్చుటలేదు. లోకులు భిన్నరుచులు. కావున ఒకరు కోరునది మఱియొకరు కోరునదిగావున నా రపేక్షింపకపోయినను నాకది అపేక్షితముగా నేయున్నది (సర్వశాస్తి) అనంత కాలమునుట. దీని చే పారతంత్ర్యము సర్వకాలికమైనదని చెప్పఁబడినది. (త్వయిశతే) దీనిచే సర్వగోళములను నీకు చేయఁదగుట చెప్పఁబడినది (పరవానస్మి) అని సర్వదాపరతంత్రుఁడగుట తెలియుటవలన నాకు నా స్వాస్థ్యమును యందును జేయఁదగుట చెప్పఁబడినది. (క్రియతామితిమాంవద) అని, నమనమైన ప్రశ్నరూపమును గావింపగుటచే సర్వవిధకైంకర్యమున దుపలక్షణము. ఇట్లు ద్వయమునం దుత్తరఖండమున ప్రతిపాదితమైన కైంకర్యరూపమగు ఫలమును బ్రార్థించుట ఇట వ్యంజితము.

ణీయప్రదేశమున నాశ్రమముకొఱకు స్థానముగాఁ గయికొనఁదలఁచి తన హస్తము న లక్ష్మణుని మోడ్పుచేతులను బట్టికొని 'సౌమ్యా! ఈప్రదేశము మిట్ట పల్లములు లేక సమమై సిరిపెంపు దొలఁకుచున్నది. ఇందుఁ బుష్పించిన తరువులు నలుగడలఁ గ్రమ్మియున్నవి. ఇచట యథావిధిని ఆశ్రమము నిర్మింపుము. సూర్యునివలె వెలుంగు చు కమ్మనితావులు గుబులుకొనుచున్న తామరలతోఁగూడి సిరి కాఁపట్టయి సొం పుపెంపారుచున్న తామరకొలను ఇదిగో దాపున చూపట్టుచున్నది భావితాత్ముఁడగు నగస్త్యమహాముని చెప్పినట్లి యిదిగో గోదావరి, పుష్పితములైన వృక్షములు నలు గడల వెలయ హంసలును కారండవములును నెరసి బెరసియుండ, చక్రవాకములు నీటు గులుక రమణీయమై చూపట్టుచున్నది చూడుము. సౌమ్యా! ఇచటికి దాపును దూరమునుగాక మిక్కిలి పొడవులైన పర్వతములు చూపట్టుచున్నవి చూడుము. ఇందు మృగములు మూఁకలుగట్టి చెరలాడుచున్నవి. మయూరములు కొలకొల కేక లిడుచున్నవి. ఇందు రమణీయము లైనగుహ లనేకములు గనుపట్టుచున్నవి. మఱి యు వీనియందు పువ్వులు పూచియున్న వృక్షములు నలుగడల గుములుగొనియున్న వి. ఆయా దేశములందు గనుపట్టు బంగారమువలెను వెండివలెను రాగివలెను గన బడు గైరికధాతువులు రాసులుగా నిందుఁ గనుపట్టుటవలన గవాక్షములవలె మేలయి న రేకలు వ్రాసి యలంకరింపఁబడిన యేనుఁగులవలె నివి ప్రకాశించుచున్నవి. మద్ది చెట్లును, తాటిచెట్లును, చీఁకటిచెట్లును, ఖర్జూరపుచెట్లును, పనసచెట్లును నానావిధము లయిన మామిడిచెట్లును, జలకదంబవృక్షములును, నేమివృక్షములును, పొన్న చెట్లును, అశోకవృక్షములును, బొట్టుగుచెట్లును, సంపెంగచెట్లును, మొగిలిపొదలును, పువ్వులహా దలు గ్రమ్మి తీఁగలు పెనఁచుకొనియున్న పలువిధములైన వృక్షములును, చందనవృక్ష ములును, స్పందనవృక్షములును, కదంబవృక్షములును, పార్ణాసవృక్షములును, నిమ్మ చెట్లును, ఉమ్మెత్తచెట్లును, ఇనుమద్దిచెట్లును చంద్రచెట్లును, జమ్మిచెట్లును, మోదుగు చెట్లును, కలిగొట్టుచెట్లును, ఈపర్వతములయందు నలుగడల వెలయుచుండును. ల క్ష్మణా! ఈప్రదేశము పుణ్యప్రదము; ఇది పావనము. ఇందు మృగములును పక్షులు ను మెండుగాఁగలవు. కాన యిచ్చట మనతోఁగూడ వచ్చిన యీపక్షితోఁగూడ వ సించియుండెదను' అనెను. వీరు లగుపగవారిని పీచమడంచునట్టి మహాబలవంతుఁడగు లక్ష్మణుఁడు రాముఁ డిట్లు చెప్పఁగా విని శీఘ్రముగా నన్నకు ఆశ్రమము నిర్మించెను. లక్ష్మణుఁడు పనియందు మిక్కిలి చుఱుకైనవాఁడు కావున నతఁ డాయాశ్రమమున మట్టి ద్రవ్వి గోడలువెట్టి వెదుళ్లతో కంబములునిలిపి వానిపయి నడ్డముగా పెన్నుఁ 'గాఁడి సాఁగించి దాని రెండుప్రక్కల నడ్డముగా వెదుళ్లను నిగిడించి వానిపయిని జమ్మికొమ్మల నడ్డముగా పఱచి యాకొమ్మలనును నడ్డవెదుళ్లనును ఒండొంటితో నార పేలికలు మొదలైనగట్టితాళ్లను గొని బంధించి వానిపయిని దర్భలు రెల్లుమొద లైన యాకులచే మిక్కిలి సొగసుగా గప్పవేసి నేలను చదరముగావించి రామునికొఱ

కు మిగుల వెడలుపై చాలమురువు గులుకుచు మనస్సును రంజించునొక పర్ణశాలను వసతి గావించెను. అది మిక్కిలియుఁ జూడఁ దగినదై సాటిలేక నీటు గులుకుచుండెను. అప్పుడు శ్రీమంతుఁడు లక్ష్మణుఁడు తోడనే గోదావరికిఁబోయి స్నానము సేసి తామర పువ్వులను పండ్లను దీసికొని మరలివచ్చెను. అంత నతఁడు వాస్తుకల్పముచొప్పున వాస్తుపూజఁ గావించి శాంతికక్రియ నిర్వర్తించి రామునకు తాను నిర్మించినయాశ్రమమును జూపెను. రాముఁడు సీతతోఁగూడి లక్ష్మణుఁ డాశ్రమమును గావించినది చూచి పర్ణశాలనుగాంచి దానికి మిక్కిలియు సంతసిల్లినవాఁడయ్యెను. అట్లు పరమ సంతుష్టుఁడై యతఁడపుడు మిక్కిలి నెయ్యము గడలుకొన కౌఁరసాఁచి లక్ష్మణుని బిగ్గఁ గౌఁగిలించుకొని 'ఓవిన్నాణీ! నీవు మిక్కిలియు గొప్పకార్యముసేసితివి. కనుక నీయెడ నేను మిక్కిలియుఁ బ్రీతుఁడనైతిని. అందులకై నీకియ్యఁదగిన పారితోషికముగఁగా నిన్నుఁ గౌఁగిలించుకొంటిని. లక్ష్మణా! * నాయభిప్రాయములను తెలిసికొని నాచేఁ జేయవలసినకార్యములను గుఱుతెఱిఁగి, ధర్మంబును నెఱిఁగి, పున్నామనరకమునుండి

* ఇందులకు 'భావజ్ఞేన కృతజ్ఞేన ధర్మజ్ఞేన చ లక్ష్మణ। త్వయాపుత్రేణ ధర్మాత్మా న సంవృత్తః పితా మమ' అనిమూలము. విశేషార్థము:- భావజ్ఞేన=భావమును తెలిసినవాఁడవు - ఋషులతో మాటాడుటకు నొకశాలను వంటకు నొకశాలను నిర్మింపుమని రాముఁడు చెప్పెనుగాని సీతతోఁగూడ నేకాంతముగా నుండుటకు నొకశాలను నిర్మింపుమని చెప్పలేదు. అయినను అతఁడు దానిని మనస్సున నుంచుకొనియుండుటను. రాముఁ లక్ష్మణుఁడు కన్నులే చెవిగాఁ జేసికొని దానిఁగూడ యెఱింగి నిర్మించినాఁడు గావున భావజ్ఞుఁడనుట. (కృతజ్ఞేన) చిరకాలము దశరథుఁడు బిడ్డలులేక లేకయుండి రాముని గన్నందువలన నట్టిపుత్రునిఁ గాదరాతిశయమున యౌవరాజ్య చంద్రతారాబలాదు లాలోచించి యెట్లు గృహముకట్టించెనో యాప్రకారము దెలిసియున్నట్టివాఁడును, (ధర్మజ్ఞేన) తాను రాజపుత్రుఁడయ్యును అనుఁజగిన్నలను "సేవ్యఁడుచూచి" నట రాముఁడెట్లు నంతోషించునో యట్లు తాము కైంకర్యమునకు సిద్ధుఁడై యుండవలయు ననుధర్మమును దెలిసినవాఁడు- లేక తాను తమ్ముఁడయ్యును భృత్యునివలె నిట్లు పరిచరించినాఁడని ఉపచారముగ ప్రకటించుకొనుటకుఁ గాదు, అది తన కర్తవ్యధర్మమేయగునని ధర్మమెఱిఁగినవాఁడనుట, (త్వయాపుత్రేణ) పున్నామనరకమునుండి కాపాడువాఁడు పుత్రుఁడు - దశరథుఁడు నాకభిమతము నొడఁగూర్పకుండుటయు నను నరకము తలఁచెను. నీవు నాయభిమతమును జేసి యతనికట్టి నరకములేకుండ సుద్ధరించితివి గావున నతనికి పుత్రుఁడవైనవాఁడవు- లేక 'నేనుండఁగా రామునికి గతమయ్యెనే యుండును, నావంటి రాముని రక్షించునాఁ డెవఁడు' అని దశరథునకు సర్వదా దుఃఖము మనస్సునందుండును నాయొక్కడు అతనికి రక్షకుఁడవై యతనిదుఃఖముఁ బోఁగొట్టినవాఁడవు నీవేయనుట - ఇట్టినీచేత (ధర్మాత్మా) ధర్మాత్ముఁడగు- అనఁగా తానుజీవించియుండువఱకు నాయభీష్టము చేసి తనచరమకాలమున నాయభిమతమును జేసి వన్నాగా చుచుండుటకై చలివందిరి పెట్టిపోయినవానివలె నిన్ను నిలిపి పోయినాఁడుగనుక ధర్మాత్ముఁడేగదా, (గుమరిశా) నాతండ్రి (నసంవృత్తః) మృతుఁడు గాఁడు- నీవే తండ్రివి గావున నాకుఁ దండ్రి లేకపోలేదు- అనఁగా నీమూలమున నాకు తండ్రిచేఁ గలుగవలసినలాభములన్నియును నొడఁగూడుచున్నవి గాన నీవే తండ్రి వనుట - 'అహంసర్వం కరిష్యామి' 'నేనన్నియును చేయుదును' అని వస్రియుండుటవల్లఁ యని భావము. లేక (నసంవృత్తః) భరతునకు తండ్రియెట్లో యట్లే నీవు నాకు గుణముచేత తండ్రి భావము.

కాచు పుత్త్రుఁడవై వసించుటచేత ధర్మాత్ముఁ డగు నాతండ్రి మృతుఁడుగాఁడు; నాకు జీవించియున్నట్లే యున్నది' అనెను. ఇట్లు సంపదలసొంపు పెంపారఁ జేయు రాముఁడు లక్ష్మణునకుఁ జెప్పి యంత బహువిధఫలభరితమైన యాప్రదేశమునందు విషయ చాపలము లేక మిక్కిలియు సుఖముగా వసించియుండెను. ధర్మాత్ముఁడైన రాముఁడు, సీతయు లక్ష్మణుఁడును దన్నుఁ గొలుచుచుండఁగా, కొంతకాల మా యాశ్రమమున, దేవలోకమునందు దేవేంద్రుఁడుంబోలె, సుఖముగా వసించియుండెను. ఇది పదియేనవసర్గము.



ఒకనాఁడు వేకువను గోదావరికి స్నానార్థము రాముఁడు పోయినపుడు వెంటఁజనిన లక్ష్మణుఁడు హేమంతఋతువును వర్ణించుచు భరతునిగుణములను మెచ్చుకొంచి కైకను నిందించుట. రాముఁ డందులకొర్వక మాతృనింద నుడువుచు భరతునిగుణములను గొనియాడుచు వానిని జూడఁ దనకపేక్షయున్నట్లు చెప్పుట. అంత రామాదులు గోదావరియందు స్నానము సేయుట.

మహాత్ముఁ డగు రాముఁ డట్లయాశ్రమమున సుఖముగా వాసము సేయుచుండఁగా శరదృతువు కడచి కామినీకాముకుల కింపయిన హేమంతర్తువు వచ్చెను. ఒకనాఁడు తూర్పు తెలతెల వాఱుచుండఁగా రాముఁడు స్నానము సేయుటకై రమణీయమైన గోదావరీ నదికిఁ బోయెను. వీర్యవంతుఁడై వినయాన్వితుఁడు లక్ష్మణుఁడు, నమ్రుఁడై చేతఁ గలశ మెత్తికొని సీతతోఁగూడ రాముని వెంటఁబోవుచు నతనిం జూచి 'ప్రియంవదా! ఏది నీకు మిక్కిలి ప్రియమో దేనిచేత సంవత్సరమున కంతయు నలంకారము కలిగినట్లు తెలయునో అట్టి హేమంతఋతువు వచ్చినది. ఇపుడు జనుల దేహము మంచుచే బిఱుసువాఱి యుండును. భూమియంతయు పంటలచే నొప్పుచుండును. జలములను ముట్ట నలవిగాకున్నది. అగ్ని మిక్కిలియు నింపుగానున్నది. సత్పురుషులు, నవధాన్యములను భుజించుటకు మునుపు చేయవలసిన యాగ్రయణయజ్ఞములచేఁ బితృదేవతలను బూజించి యట్లు యుక్తకాలమున నాగ్రయణము నిర్వర్తించి విగతకల్మషులై యొప్పెదరు.* ఇప్పుడు జనపదములందున్నవారు మిక్కుటమైన కామోద్రేకము గలిగియు గోక్షీరములను సమృద్ధముగాఁ బడసియు నుందురు. యుద్ధయాత్రయందుఁ దమిగలిగి రాజులు పగవారిఁ జయింపఁగోరి తిరుగుచుందురు. సూర్యుఁడు దక్షిణపుదిక్కున నుండుటవలన నుత్తరపుదిక్కు, మొగమున తిలకములేని స్త్రీవలె, నెంతమాత్రము ప్రకాశింపకున్నది. హిమవంతమున సహజముగా మంచు పేరియుండును. ఇప్పు డది దక్షిణాయనమునందు సూర్యుఁడు దూరగతుఁడగుటచే మఱి

* ఆగ్రయణమనఁగా నూతనధాన్యములను భుజించుటకు మొదలు అనుష్ఠింపఁబడు శ్రౌతహవిర్యజ్ఞము.

యు మంచుహెచ్చి హిమవంతము' 'అధికముగా మంచుగలది. అనుపేరు యథార్థముగాఁ గలదియగును. ఇది సువ్యక్తము. ఇప్పుడు ఈదినములందు మధ్యాహ్నములును, ఇంపుగా వేఁడిమి సోఁకుచుండుటచే, మిక్కిలి సొంపుగానుండును. కావుననే యెండలో తిరుగుటయు మిక్కిలియు సుఖముగానుండును; మఱి సూర్యుఁడును చూపునకు వేంద్రముగామిచే సొంపుగానుండును; నీడయును జలములును జిలుజిలుమని యుండుటవలన నుపయోగించుటకు నింపుగా నుండవు. ఇప్పటిదినములందు సూర్యుఁడు వేంద్రముగాక మెత్తగానున్నాడు. సూర్యునిరశ్మి మంచు మిక్కిలి గురియుచున్నవి. చలి మిక్కుటము. గాలి మిక్కిలి వీచుచున్నది. అడవులలోనివారు చలికిఁ దాళక బయటఁ దిరుగకుందురు గావున నవి సందడి లేకున్నవి.* వానియందు వ్యాపించిన మంచుచే జనులు మేనులు ముడుఁచుకొని సొంపుదూలి యున్నారు. †ఇప్పుడు రాత్రులందు వయికప్పులేని వట్టిబయలఁ బరుండరు. పుష్యమాసమును దాఁకించినది. పుష్యనక్షత్రముతోఁ గూడిన పున్నమయు నీరాత్రులందు ముఖ్యమైనది. మఱి యాపుష్యనక్షత్రమువలననే నిప్పటి రాత్రులకొలఁది తెలియుచున్నది. రాత్రికాలము మంచుచే బూడిద వన్నె పాఱి యుండును. గాలి జిల్లుమని పొలయుచున్నది. రాత్రులందు జాములు మఱింత దీర్ఘములుగా సాఁగుచున్నవి ‡చంద్రునికిఁగలసొంపును సొబగును నిపుడు సూర్యునికిం జిక్కియున్నవి చంద్రుఁ డాసొంపును సొబగును మాలి తనబింబము మంచు రశ్మి యెత్తఁబొఱఁగా, నిట్టూర్పుసోఁకి సిగనిగ మెఱయని యద్దమువలెఁ బ్రకాశింపకున్నాఁడు.§ వెన్నెలుగలరాత్రి, మంచు రశ్మి వన్నె మాసినదై పున్నమనాఁడుగూడ శోభిల్లకున్నది. కాన యిది యెండ సోఁకి నల్లఁబొఱిన మనసీలవలె చూపట్టుచున్నది; కానియాయమవలె చెలువు గులుకకున్నది.¶పడమటివాయువు స్వభావముచేత నేచల్ల

---

* దీనిచే రాక్షసులంతటను జేయు కీడ తెలియుచున్నది.

† ఇందులకు 'నివృత్తాకాశశయనాః పుష్యనీతా హిమారుణాః । శీతావృద్ధతరాయామా స్త్రియామా యాన్తి సాంప్రతమ్' అనిమూలము 'నివృత్తాకాశశయనాః' అనుటచే స్వర్గలోకోపద్రవమును, 'వృద్ధతరాయామాస్త్రియామాః' అనిరాత్రులవృద్ధిని చెప్పుటచే తామసరాక్షసవృద్ధియు, దీనిచే పగళ్లు తఱుఁచలగుట వ్యంజితముకాన సజ్జనక్షయమును, 'పుష్యనీతా' అనుటచే పుష్యశబ్దమునకు కలి యనియర్థముగనుక కలిని అనుసరించుటయు సూచితములు.

‡ దీనిచే రావణుఁడు సర్వస్వమును దోఁచుకొనఁగా మలినాకృతినొందినయింద్రుని యవస్థచెప్పంబడినది.

§ ఇందు 'వెన్నెలరాత్రి పున్నమనాఁడునుశోభింపదనుట'చే సీతకు రావణునిచేఁ గలుగనున్న యభిభవమును- అనఁగా చెఱయును, అట్లు ఆమె చెఱపడుట. దేవతాస్త్రీల చెఱ విడిపించుటకొఱకగును గావున దానిచేతను గలుగువతిశయమును, వ్యంజితములు.

¶ఇచట పడమటివాయువుచే రాముఁడు సూచితుఁడు వాయువుస్వభావమున శీతలమగునట్లు రాముఁడు స్వభావముననే కరుణాశీతలుఁడనియును, అది మంచుతోఁగూడి మఱింతచల్లనయినట్లు రాముని

గానుండునది. అది యిప్పు డీఋతువునందు మంచుతగులుటచేత ప్రాతఃకాలమునందు రెట్టించిన శైత్యము గలదై వీచుచున్నది. *సూర్యుఁ డుదయింపఁగా నడవులు ఆవిరితోఁ గూడినవై యవలును గోధుమలును సమృద్ధముగాఁ గలిగి క్రౌంచపిట్టలును బెగ్గురులును కోలకోలగూయఁగా నెంతయు సొంపుగులుకుచున్నవి. † వరిపైరులు, చక్కఁగా పండుటవలన బంగారువన్నె గులుకుచు గింజలు మెండుకొని పేరీతపుప్పుల వలె పసిమివన్నె గల వెన్నులబరువునఁ గొంత వంగి యెంతయు రంగారుచున్నవి. ‡ జిలుజిలువను మంచుతోఁ గూడి యుండుటవలన కిరణములు చల్లగా ప్రసరింపఁగా సూర్యుఁ డుదయించి యాకాశమునఁ జాలదూరము వచ్చియు చంద్రునివలెఁ జల్లగానే చూపట్టుచున్నాఁడు. § ఎండ పూర్వాహ్ణమున వేండ్రము దోఁపక వెన్నెలవలెనుండి మధ్యాహ్నమున మేనికి హాయిగాసోఁకుచు కొంచెమెఱ్ఱగాను గొంత తెల్లగాను భూమి పయిఁ గాయుచున్నది. ¶ అడవులయందు నేల, మంచుగురిసి తడిసియున్న పచ్చికపట్లుగలిగి పయిని లేతయెండ నిగుడఁగా నెంతయుఁ బ్రకాశించుచున్నది. ‖ అడవియేనుంగు మిక్కిలియు దప్పిగొన్నదై చాల శీతలముగానున్న తేటనీటిని మెలుపుగా తాఁకి, (తాఁకినంతనే) యాచల్లఁదనమునకుఁ దాళలేక తొండము నీడ్చుకొనుచున్నది.

కవతారకాలమున దేవతాప్రార్థనమువలన కృప మతెంత దిటవైనదనియు, తెల్లవాఱఁగా రెండంతలది చలువ యెచ్చెననుటచే మరల మున్యాశ్రమములకు రాఁగా రామున కాకృప రెట్టించెననియు, అది యిట్టిదై పీచునట్లు రాముఁడట్టి కృపతో వ్యాపారము గావించినాఁడనియు సూచితములు

* ఇందు సూర్యుఁ డుదయించె ననుటచే రాముఁడు వచ్చుట తెలియునది. ఆవిరివలన రాముని కృపయు, యవాదుల సమృద్ధివలన తపస్సమృద్ధియు, క్రౌంచపిట్టలనాదములవలన వేదఘోషములును సూచితములు. రాముఁడు రాఁగా ఆశ్రమములు తపస్సమృద్ధములై వేదఘోషములు చెలరేఁగి చెలఁగుచుండెనని భావము.

† ఇందు పండినవరిపైరులచే వృద్ధులును పసుపువన్నె యెన్నులచే జడలు దాల్చిన నారశిరములును గ్రాహ్యము. వృద్ధులుగూడ శిరసులువంచి నీకు మ్రొక్కుదరని సూచితము.

‡ ఇందు సూర్యుఁడనఁగా రాముఁడు. సూర్యుఁడుదయించి చాల పైకివచ్చియు కిరణములు మంచునఁ దోఁగుటవలన చంద్రునివలెనున్నాఁడనుటచే రాముఁడు వచ్చి బహుకాలమయ్యును రాక్షసులప్రభచే తేజస్సుదూలి మెత్తనైనవానివలె రామా! మెలవర్తించుచున్నావనియు అర్థము సూచితము.

§ ఇందు ఎండచేత రాముని పరాక్రమము సూచితము మంచుగప్పఁగా వేండ్రములేక యెండ కాయునట్లు రాక్షసు లాక్రమింపఁగా పరాక్రమింపకుండుట రామా! నీకు దగదని సూచితము.

¶ ఇందు మంచుచేతఁ దడిసిన పచ్చికపట్లనుటచే రాక్షసులచేత పరిభవింపఁబడి రోదనము సేయు ఋషులు గ్రాహ్యులు. లేతయెండ నిగిడెననుటచే రాముని కృప ప్రవర్తించెననియు గ్రాహ్యము.

‖ ఇందు అడవియేనుఁగువలన ఇంద్రుఁడు గ్రాహ్యుఁడు. అడవియేనుఁగు చల్లనై సుఖముగానుండు తేటనీటిని త్రాఁగఁబోయియు తొండము నీడ్చుకొనునట్లు ఇంద్రుఁడు రాజ్యభోగమును గోరియు దాని ననుభోగించుటకు భయపడుట సూచితము.

* దిట్టలుగానివారు యుద్ధమును జొరలేకుండునట్లు జలచరములైనయాపక్షులు జలస మీపమునఁ గూర్చుండియుఁ జలికి వెఱచి నీటఁజొరఁబడకున్నవి † వనసమూహము లు చీఁకటివలె దట్టముగా మంచునీళ్లుపడుటచేఁజిగుళ్లుముడిఁగి కట్టువడి నిశ్చలములై, పయిని పొగమంచు చీఁకటివలె కారుకొని క్రమ్ముకొనఁగా పువ్వులును లేనివై చ లింపక దుప్పటిగప్పుకొని కన్నులుమూసి నిదురించువానివలె చూపట్టుచున్నవి. ‡ఇప్పుడు నదులయందు, నీళ్లు ఆవిరిచే గప్పఁబడియున్నది. మంచుక్రమ్ముకొనుటచే,అం దలిసారసపక్షులు గూసరాక కూఁతనుబట్టియే తెలిసికొనఁదగియున్నవి. వాని తీరము లందలి యిసుక మంచుచేఁదడిసియున్నవి. § మంచుపడుటవలనను సూర్యుఁడు చక్క గా నెండగాయకుండుటవలనను, మిక్కిలి శైత్యముగానుండుటవలనను కొండలపయి ని నిర్మలశిలాతలములం దుండుజలములుగూడఁ దఱచుగా విషమువలె త్రాగ నలవిగాకున్నది. తామరలుపూచి బహుకాలమగుటచే పలుకఁబాఱి, యకరువులును దుద్దులును ప్రిదిలి రాలిపోవఁగా మంచునఁ జెడి కాఁడలుమాత్రమే మిగిలియుండుట వలన తామరకొలఁకులు ప్రకాశింపకున్నవి. ఇట్టికాలమందు ధర్మాత్ముఁడైనపురుషశ్రే ష్ఠుఁడు భరతుఁ డన్నను నిన్నెడఁబాయుటవలన దుఃఖితుఁడై నీయందలిభక్తితోడ

---

* ఇందు పక్షులచే మునులు గ్రాహ్యులు. పక్షులు జలముదాపుననుండియు దానిలోఁ జొరఁబడ లేకుండునట్లు మును లాశ్రమములనుండియు సమాధిబరుపలేక పోయిరని వారిసమాధిభంగము సూచితము.

† ఇందులకు 'అవశ్యాయతమోనద్ధా నీహారతమసావృతాః। ప్రసుప్తా ఇవ లక్ష్యన్తే విపుష్పా వనరా జయః' అనిమూలము. (అవశ్యాయతమోనద్ధాః) చీఁకటివలెఁగ్రమ్మి మంచునీరుగురియుటచే ఆకులుచిగుళ్లును ముడిఁగి నిదురబోవువారివలె నిశ్చలములుగానుండునవి, (నీహారతమసావృతాః) చీఁకటివలె పొగమంచుపయిని గ్రమ్ముకొనఁగా నిదురించువారు దుప్పటిగప్పుకొన్నట్లుండునవి, (విపుష్పాః) పువ్వులులేకుండుటచే నిదురిం చువారు కనులు మూసికొనునట్లుండునవి కావుననే (వనరాజయః) వనసమూహములు, (ప్రసుప్తాఇవల క్ష్యన్తే) నిదురించువారివలెఁ గనబడుచున్నవని తెలియునది-గోవిందరాజులు. నిదురపోవువారికి లోపలను వెలుపలను చీఁకట్లు రెండుగల .లోపల నిద్రయనుచీఁకటిచేత సంకుచితులగునట్లును వెలుపల రాత్రిచీఁకటి చేత గప్పఁబడినట్లును వనసమూహములు తమయందు పడినమంచునీరనుచీఁకటిచే చిగుళ్లుముడిఁగియు పయినిగప్పిన పొగమంచు అనుచీఁకటిచే గప్పఁబడియు నిదురించువానివలెఁ గనుపట్టినవి.-మహేశ్వరతీ ర్థులు. ఇందు వనసమూహముల నిదుర చెప్పుటచే వనవాసుల దైన్యము సూచితమని తెలియునది.

‡ ఇందు నదులనుటచే ఋషులు గ్రాహ్యులు. నదిజలను లావిరిచేఁ గ్రమ్మఁబడుటయు సారస ములు కూఁతలనుబట్టియే తెలియఁగూడుటయు మంచకైనవానిచే దుఃఖాక్రాంతులై నిట్టూర్పులు పుచ్చు చు రాక్షసులభయంబున దాఁగి గానరాక మిరియుచుండు ఋషుల దైన్యము సూచితము.

§ ఇందులకు 'తుషారపతనాచ్చైవ మృదుత్వాద్భాస్కరస్య చ। శైత్యాదగాగ్రస్థమపి ప్రాయేణ రసవజ్జలమ్' అనిమూలము. 'అగాగ్రస్థమపి' అనుటకు 'అగాధస్థమపి' అని పాఠాంతరము. లోఁతుగానున్న నుగూడ జలము (రసవత్) రుచికరము గానుండదని మహేశ్వరతీర్థులు ఇందు తుషారపతనముచే రాక్షసుల బాధయు భాస్కరుని మృదుత్వముచే రాముఁడు ప్రయత్నము లేకుండుటయు దానిచే మునుల మనంబులు దుఃఖితములగుటయు సూచితములు.

అయోధ్యాపురమునఁ దపస్సుగావించుచున్నాఁడు. ఆభరతుఁడు రాజత్వమును తాను రాజనెడి యభిమానమును, విడువరాని నానావిధములైన భోగములను, దిగవిడిచి మునివేషమున జడలను నారచీరలను దాల్చి, ఫలమూలాహారుఁడై, వట్టిబయుల చలిగొనుచు మంచము మొదలైనవి లేనిరిత్తనేలను బరుండుచున్నాఁడు. అతఁడీవేళకు స్నానము సేయుటకై ప్రకృతిజనులెల్లఁ గొలిచిరాఁగా సరయూనదికిఁ బోవును. * అతఁడు మిక్కిలియు గోముగాఁ బెరిఁగినవాఁడు; సుకుమారుఁడు; సుఖములకే తగినవాఁడు, ఇట్టివాఁడు అపరరాత్రులందు లేచి యెట్లు సరయూనదియందు మునుఁగును ? అతఁడు దామరరేకులవంటి కన్నులుగలవాఁడు, పీనుఁడు, చామని చాయఁగలవాఁడు. అతనికి నడుముసన్నము; మిక్కిలి యతఁడుపూజ్యుఁడు, ధర్మములనెఱిఁగినవాఁడు, సత్యసంధుఁడు. అతఁడు, చేయఁదగనికార్యములయెడ సిగ్గుఁ బూనినవాఁడు, జితేంద్రియుఁడై యింపుగామాటలాడుచు నెంతయు సుందరముగా బొడసూపువాఁడు; మఱియు నిడుదచేతులుగలిగి పగవారిని పీఁచమడంచువాఁడు ఇట్లు సమస్తభోగార్హుఁడయ్యును నానావిధములైన భోగములనెల్లఁ బరిత్యజించి పెద్దయగు నిశ్నేయన్నివిధముల త్రికరణములచేతను బొందియున్నాఁడు. † మహాత్ముఁడైన నీతమ్ముఁ

* ఇందులకు 'అత్యంతసుఖసంవృద్ధః సుకుమారః సుఖోచితః । కథన్న్వపరరాత్రేషు సరయూమవగాహతే' అనిమూలము. దీనికి విశేషార్థము- (అత్యంత సుఖసంవృద్ధః) రాజు మిక్కిలి యుపలాలించుటవలన సుఖ సంవృద్ధుఁడు, నీవు నుపలాలించుటచే అత్యంతసుఖసంవృద్ధుఁడు, అని అత్యంత శబ్దము వలని యతిశయము దెలియునది. (సుకుమారః) నీకనుఁబాటునకును దాళనట్టి సౌకుమార్యముగలవాఁడు, (సుఖోచిత) నీతోఁగూడ హాయిగానుండుటకుఁ దగినవాఁడు కాని నిన్నుఁ బాసియుండఁదగనివాఁడు, ఇట్టి భరతుఁడు, (కథంను) ఎట్లు-ఇచట లక్ష్మణుఁడు తనస్థితివలెనే భరతుని స్థితియున్నదని తలఁచి చెప్పుచున్నాఁడు-అనఁగా తనకు రామవిరహము లేనందున ఆబుంతువుయొక్క శైత్యమును దానసుభవించుచున్నాఁడు. భరతునికో రామవిరహముచే నెట్టుదిగలుగదు 'ఉపతప్తోదకానద్యః' 'నదులయందును నీళ్లు గాఁగినవయ్యెను' అన్నట్లు రామవిరహమువలన నదులుగూడ ఉష్ణములగుటచే విరహతప్తుఁడగు భరతునికి విరహతప్తమగు సరయూనదిలో మునుఁగుటవలన శైత్యప్రసక్తియేకలుగదు-ఇది రొఱుఁగక తనవలెనే భరతునిఁదలఁచి యతఁడానదీస్నానమున శైత్యబాధయెట్లు పడుచున్నాఁడో యని కుందుచున్నాఁడు. (కథంను) ఎట్లు, (అపరరాత్రేషు) అపరరాత్రములందు - క్రొత్తఁగా విధవలైన స్త్రీలు మనుష్యులులేచి సంచరించుటకు మునుపే వారిముఖములనుజూడకయే నదికెట్లుపోవుచున్నాఁడో యట్లె తాను కైకకడుపునఁబుట్టుటచే 'వీనినిగుఱించియె యింతయనర్థము పుట్టినది' అనిజనులు చెప్పకొందురని వెఱచి, వేకువనుబోయి వారికంటఁబడక, అపరరాత్రములందే నదికిఁబోవుచున్నాఁడని యర్థము, (సరయూ మవగాహతే) నిర్వేదమువలన సరయువు మిక్కిలి పడిగాఁబాఱుచున్నను భయములేక యందుఁ గ్రుంకు లిడుచున్నాఁడు. (అవగాహతే) మునిఁగి మరల లేచుటకు శక్తి లేక స్నేహితులు లేవ నెత్తువఱకు జలములందే యుండును నని భావము.

† ఇందులకు 'జితస్స్వర్గస్తవ భ్రాత్రా భరతేన మహాత్మనా।వనస్థమపి తాపస్యే యస్త్వామనువిధీ

డు భరతుఁడు నీవడవిలో మునివేషముదాల్చియున్నను దానును నీవలెనే మునివేషమును దాల్చి నిన్ననుసరించుటంజేసి స్వర్గమును గొల్లగొన్నవాఁడేచుమీ, 'మనుష్యులు తల్లిస్వభావము ననుసరింతురుగాని తండ్రిస్వభావము ననుసరింపరు' అనులోకప్రవాదకలదుగదా. భరతుఁడు తల్లిస్వభావము ననుసరింపక తండ్రి స్వభావమునే యనుసరించుటంజేసి యా ప్రవాదను పొల్లుగావించినాఁడు. † ఎవ్వనికి భర్త దశరథమహారాజో, ఎవ్వనికి కొడుకు సత్పురుషుఁడగుభరతుఁడో, యట్టికైకకు నిట్టి క్రూరస్వభావ మెట్లుగలిగెను?" అనను ఇట్లు ధార్మికుఁడగులక్ష్మణుఁడు రామునియందలిస్నేహమువలనఁ జెప్పుచుండఁగా రాముఁడు అట్లు తల్లిని కైకను నిందించుటకు సైఁపఁజాలక లక్ష్మణునింజూచి 'నాయనా! నీవెంతమాత్రము నడిమితల్లిని నిందింపరాదుసుమీ ఇదివఱకుఁజెప్పుచుంటివే! ఆ యిక్ష్వాకునాథుని భరతుని సమాచారమునే చెప్పుము దృఢవ్రతుఁడగునేను వనవాసము సేయవలయునని నిశ్చయించుకొన్నవాఁడనైనను భరతుని మొదలిస్నేహమువశమున వానిని దలఁచుకొనునపుడెల్ల నాబుద్ధి మిక్కిలియుఁ జంచలమగుచున్నది. భరతునిమాటలు ప్రియములై కర్ణకఠోరములు గాక మధురములై నాహృదయమును బాయవు. అవి యమృతమువలెఁ జవులొలుకుచు నిప్పటికిని దలఁచుకొనఁగా నామనస్సు పల్లవింపంజేయుచున్నవి. రఘునందనా! ‡ మహా

యతే' అనిమూలము. ఇందులకు భరతుఁడు, అడవిలోనీవున్నను నీవలెనేతానును మునివేషముదాల్చి నిన్ననుసరించుచున్నాఁడుగావున, (స్వర్గః) రామప్రాప్తికి అంతరాయమైన స్వర్గము,(జితః) అతనిచే తిరస్కరింపఁబడినది- దుఃఖాతిశయమున దేహవియోగము నొందువాఁడై స్వర్గములభించినను అది నీదర్శనమున కంతరాయముగనుక దానినిగూడ తిరస్కరించి, నీకుఁగాను ప్రాణములుపెట్టుకొని యున్నాఁడని యర్థము. ఇట్లు రాక్షసులను జంపుటకై చేసినప్రతిజ్ఞయు తీర్పక యాలస్యముచేసితివి. భరతుఁడు పడుచున్నక్లేశమును జూచి త్వరగా నక్కడికి పోవలసియున్నదిగావున నిక్కడపని యేమి యని సూచించి, సర్వాపదమూలభూతయైన కైకను ముందు నిందించుచున్నాఁడు.

† లక్ష్మణుఁడు, తెల్లవాఱుజామున రాముఁడును సీతయును,సరస్సున జలకమాడుటకు పొందలైనల్లోమలుపడుటం జూచి మిక్కిలి దుఃఖితుఁడై కైకను నిందింపఁదొడఁగి తటాలున నిందించినచో జలక్రోధమునకుఁ గోపముగలుగునని తలఁచి మొదట హేమంతస్వభావమును ప్రస్తావించి ఆప్రసంగమున భరతునిఁదెచ్చి తన్మూలమున కైకను నిందింపఁజొచ్చినాఁడని యిచట సూచింపఁబడియున్నది

‡ ఇందులకు 'శబ్దాన్వయం సమేష్యామి భరతేన మహాత్మనా। శత్రుఘ్నేన చ వీరేణ త్వయా చ రఘునన్దన' అనిమూలము. ఇట భరతుఁడు తనతోఁగూడ నుండకపోవుటచే సీతాలక్ష్మణులు తనతోఁగూడనుండియు భరతునియందలి స్నేహాతిశయమువలన వారు కైతము తనతోఁగూడ లేనట్లు రాముఁడు చెప్పినని తెలియుచున్నది. (హేరఘునందన)లక్ష్మణా, (శత్రుఘ్నేన వీరేణత్వయాచ సహితేన) శత్రుఘ్నునితోను వీరుఁడగు నీతోనుగూడి యున్నట్టి,(భరతేన) భరతునితో,(అహంకదాను సమేష్యామి) నేను ఎప్పుడుగూడియుండునో- ఇట చకారమువలన సీతనుగూడ చేర్చుకొనవలయును. అనురక్తులైన వారందఱితోఁ గూడియున్నను ఒక్కయనురక్తుని బాసినయెడల అనురక్తులనెల్లఁ బాసినట్లే అగుచున్నది. ఆ ఒక్కయనురక్తుఁడే పుడియున్నను, అపూర్వులైన సర్వ మహాప్రజ్ఞులతోనుగూ



617 సీతారాములకడకు శూర్పణఖ వచ్చి, రామునిఁజూచి నన్ను పెండ్లియాడుమనుట.

త్ముఁడగు భరతునిని వానితోఁగూడ శత్రుఘ్నుని వీరందఱ వగునిన్నును సీతను మి మ్మందఱను నొక్కటిగా నెప్పుడు గూడి యుండఁగలను' అనెను. ఇట్లు భరతునివలని స్నేహంబునం బెక్కువాక్యంబులఁ బలవించుచు రాముఁడు గోదావరీనదికిఁ బోయి సీతాలక్ష్మణసహితముగా నచట స్నానము గావించెను. అంత వారు పితృదేవతలకును దేవతలకును జలతర్పణములు గావించి యుదయించినసూర్యుని సంధ్యాదిదేవతలను నెచ్చరికతో మంత్రములనుపస్థానముసేసిరి. రాముఁడు స్నానముగావించి, సీతను లక్ష్మణునిం గూడినవాఁడై, కృతస్నానుండై పార్వతిని నందిని గూడియున్నభగవంతుఁ డగుశివునింబోలె, ప్రకాశించెను. ఇది పదియాఱవ సర్గము.

---

* శ్రీరాముఁ డాశ్రమమునకు వచ్చి సుఖం బుండుట. శూర్పణఖాగమనము. ఒండొరులకులగోత్రము లడిగి తెలిసికొనుట. శూర్పణఖ తన్ను భార్యగాఁ గయికొనునట్లు రాముని వేఁడుట.

స్నానము చేసినపిదప రాముఁడును సీతాలక్ష్మణులును గోదావరీతీరమున నుండి యంత తమతపోవనమునకుఁ బోయిరి. రాముఁడు లక్ష్మణసహితుఁడై యట్లు తపోవనమును జేరి బ్రహ్మయజ్ఞము మొదలైన పూర్వాహ్ణకర్మములను నిర్వర్తించి పర్ణశాలను బ్రవేశించెను. అచ్చట రాముఁడు మహర్షులచే పూజితుండై తమ్ముం డగు లక్ష్మణునితో సుఖముండి పలువిధములైన యాయాముచ్చటలాడుచుండెను. మహాబాహుం డగునారాముఁడు పర్ణశాలయందు సీతాసహితుఁడై గూర్చుండి చిత్రానక్షత్రములోఁగూడిన చంద్రునివలెఁ బ్రకాశించుచుండెను. అట్లు రాముఁడు ఆయాయికథలందు మనస్సుదగిలి పర్ణశాలయందుఁ గూర్చుండియుండఁగా రాక్షసి యొక్కతి యాదృచ్ఛికముగా నాప్రదేశమునకు వచ్చినది. ఆరాక్షసిపేరు శూర్పణఖ. అది రాక్షసుఁ డగురావణునిచెల్లెలు. అది దేవతాప్రతిముఁ డగురామునిఁ జూచి యతనిని జేరవచ్చెను. ఆ విశాలవక్షుఁడును, నిడుదబుజములును, తామరరేకులవంటి కన్నులును, ఆజానుబాహువులును, తళుకొత్తుచుండు నెమ్మొగమును గలిగి కన్నులపండువై చూపట్టుచుండెను. ఏనుంగువలె బిరంపునడలుగలిగి జడలగుంపు దాల్చి సుకుమారుఁడై మహాబలుఁడును రాజలక్షణలక్షితుఁడునై కలువరేకులవంటిచాయనిచాయయు మన్మథునివంటికాంతియు వెలయ దేవేంద్రునివలె వెలుఁగుచున్నరామునిం జూచి యారాక్షసి కామమోహితయయ్యె. రాముండు ముద్దు

యున్నట్లు అత్యంతహర్షము కలుగును, (త్వయాచ)నీతోడను-అని లక్ష్మణునితోఁగూడియున్నను సైతము అట్లు చెప్పుట భరతునివలని ప్రేమాతిశయమువలన నని తెలియుచున్నది.

* ఇట్లు రాముని తపోవిశేషమును దెలుపుటకు ముందట ప్రవర్తించిన హేమంతమును వర్ణించి యంత మూఁడుసంవత్సరములు గడచిపోఁగా ఒకానొకప్పుడు చైత్రమాసమున సకలరాక్షసవధమునకు మూలమైన శూర్పణఖ ప్రసక్తింపఁగా దానివృత్తాంతమును దెల్పుచున్నాఁడు.

మొగమువాఁడు; శూర్పణఖయో వికారపుమూతిగలది. అతని నడుము గుండ్రనై కన్నులు విశాలములై కేశములు ప్రస్నగా నుండును. దానికిఁ బెనుపొట్టయు వికారపుఁగన్నులును ఎఱ్ఱనిపల్ల కెంబ్రుకలును గలిగియుండును. రాముఁడు ప్రీతిగొలుపునట్టి యాకారమును మేఘగంభీరమైనస్వరమును గలవాఁడు. అది యో వికటమైనరూపును, భయంకరమగు కంఠధ్వనియుఁగలది. రాముండు వయసుకాఁడు; మఱి ప్రస్నని వాఁడు. అది ఔడిదుశాలు; మఱి ముసలిది. రాఘవుఁడు చక్కని మాటలాడువాఁడు. అది వికటంపుఁబలుకు పలుకునది. రాముఁడు సదాచారసంపన్నుఁడు. అది చెడునడతలుగలది. రాముఁ డింపుగా చూపట్టును. అది చూడ్కికి నసహ్యముగా నుండునది. ఇట్టి రూపలావణ్యాదిలక్షితుని రామునిఁజూచి సర్వవికారదూషిత యగునారాక్షసి మన్మథావేశయై 'ఓయీ! నీవు తాపసరూపమున జటలుదాల్చియున్నావు కాముకునివలె భార్యతోఁ గూడియున్నావు. మఱి క్షత్రియునివలె వింటిని బాణములను బూనియున్నావు. ఇట్టి నీవు రాక్షసులు మెలఁగెడియీప్రదేశమునకు నెట్లువచ్చితివి? నీవిచటికి వచ్చినందులకేమిపని? ఇదంతయు నాకు ఉన్నది యున్నట్టుగాఁ జెప్పవలయు'ననెను. పరంతపుఁడారాముఁడు శూర్పణఖ యిట్లు చెప్పినది విని బుద్ధికాపట్యము లేనివాఁడగుటచే తనవృత్తాంతమంతయుఁ జెప్పందొడఁగినవాఁడయ్యె. రామున కెప్పుడుగాని యబద్ధమాడుట యిష్టముగాదుగదా. విశేషించి తపోవనమున తాపసధర్మమవలంబించియున్నపుడును, అందును స్త్రీలసమక్షమునను, ఎంతమాత్ర మది యిష్టము గానేరదుగదా. రాముండు దానినిజూచి 'పరాక్రమమున దేవతలకు సాటివచ్చుదశరథుండనునొక రాజుండెను. నే నతనికి పెద్దకుమారుఁడను. నన్ను రాముఁడని జనులు పిలుతురు. ఇతఁడు నా తమ్ముఁడు. ఇతనిపేరు లక్ష్మణుఁడండ్రు. ఇతఁడు నన్నెప్పటికిని నియమమున ననువర్తించుచుండును. నేను, నాతండ్రియగు మహారాజునియోగింపఁగా, తల్లి కైకయు ప్రేరేపఁగా పిత్రాజ్ఞాపరిపాలనధర్మమును నాచరింపఁగోరినవాఁడనై యీ వనమునకు తపోరూప మగుధర్మమును బడయుకొఅకు వచ్చితిని. నిన్ను తెలిసికొనఁ గోరుచున్నాను. నీ వెవ్వతవు? నీతలిదండ్రు లెవరు? *ఇంత మనోహరములైన యవయవములు గల నీవు నాకు రాక్షసి వని తోఁపలేదు. నీ విచ్చటి కేల వచ్చితివి? ఈవిషయమంతయు నాకు యథార్థముగాఁ జెప్పుము' అనియడిగెను ఆరాక్షసి రాముఁడు చెప్పినది విని మరులు ముంచుకొన నతనితో "రామా! నేను ఉన్నరూపున నావిషయమంతయుఁ జెప్పెదను. నా పలుకు వినుము. నేను శూర్పణఖ యనురాక్షసిని; కామరూపిణిని. ఎల్లవారును నా పేరన్న భయపడుదురు. ఒక్కతినే యీయడవియందుఁ దిరుగుచుందును. వీరుఁడును విశ్రవసునికుమారుఁడును బలవంతుఁడును రాక్షసులకెల్ల రాజు నగురావణుఁడు నాకు తోఁబుట్టువు. అతనిని నీవు వినియుండవచ్చును. ఎప్పుడును మి

---

* కామరూపిణిగావున సుందరాకారము రామునికొఱకుఁ దాల్చియుండును. దానిని కవి వికృతరూపగా వర్ణించుట దానివా స్తవరూపమును దెలుపుటకని తెలియునది.



619 రామునిపంపున లక్ష్మణుఁడు శూర్పణఖముక్కుచెవులను కోయుట.

క్కిలియు నిద్రపోవుచుండు మహాబలుఁడు కుంభకర్ణుఁడును నా తోఁబుట్టువు. ధర్మాత్ముఁ డగువిభీషణుఁడును నాకుఁ దోఁబుట్టువు. అయితే అతనికిమాత్రము రాక్షస చేష్టలు లేవు. యుద్ధములందు పరాక్రమమునఁ బొగడ్త కెక్కిన ఖరదూషణులు నా సహోదరులు. వారు నాకుఁ దోఁబుట్టువు లని భయపడవలదు. నేను వ్యాఖ్యనందఱిని మీఱి నాయిచ్చచొప్పున నడచుకొనుచుందును. కాన వారినెల్లవిడిచి యపూర్వదర్శనుండును పురుషోత్తముండు నగునిన్ను నా భావంబున భర్తగాఁ బొందఁ గోరితిని. 'సీత నా కున్నదే'యనకు. నేను మహాప్రభావము గలదానను. నా యిచ్చకొలఁది బలమునొందఁగలదానను. తలఁచినట్లు రాకపోకలు సేయుదానను. కనుక నాకు చిరకాలము భర్తగానుండుము. ఈ సీతతో నీకుఁ బనేమి? ఈసీత వికృతముగాను గురూపగాను నున్నది. ఇది నీకుఁ దగదు. నేనే నీకుఁ దగినదానను. నన్ను భార్యగాఁ జూడుము. విరూపయై దుష్టాచారముగలిగి బెసిదురాలై బొక్క కడుపుగలిగియున్న యీ మనుష్యస్త్రీని నీ తమ్మునితోఁగూడ భక్షించెదను కాంతా! అంత నీవు నన్నుఁ గూడి పర్వతశిఖరములను నానావిధములైనవనములను జూచుచు, దండకారణ్యమున విహరింపఁగలవు" అనెను. మాటలయందు నిపుణుఁడుగాన రాముఁ డది యిట్లు చెప్పినదివిని దానిం జూచి యిట్లు చెప్పినవాఁడయ్యె. ఇది పదియేడవసర్గము.

రాముఁడు శూర్పణఖతో లక్ష్మణుని వరింపఁ బొమ్మనుట. లక్ష్మణుఁడు తాను
రామునకు దాసుఁ డగుటచే దాసభార్యగా నుండరాదనియు రాము
నే వరింపుమనియుఁ జెప్పుట. శూర్పణఖ యింతకును సీతయే
మూలమని యామెను జంపఁ బూనఁగా రామునియాజ్ఞ చే
లక్ష్మణుండు దాని ముక్కు సెవులఁ గోయుట.
అది ఖరునియొద్దకుఁ బోవుట.

అంత రాముఁడు కామపాశంబునం గట్టువడి యున్నశూర్పణఖనుజూచి యర్థము తేటపడునట్లు మెత్తనిమాటల నవ్వుమొగమునం దోఁప దానితో "అమ్మా! నేను ఒక్కతెని పెండ్లిచేసికొనియున్నాను. 'దానిని దిగవిడువరాదా' యందువేని అది నాకు మిక్కిలి మక్కువయైనది. 'అయినను పెక్కుభార్య లుండఁగూడదా'యందువేని నినుబోఁటి గొప్పస్త్రీలకు సవతియుండుట సహించుట గష్టమసుమీ. ఇతఁడు నాతమ్ముఁడు. ఇతనిపేరు లక్ష్మణుఁ డందురు. సదాచారవంతుఁడు, మంచిరూపరి,* శ్రీమంతుఁడు. ఇతఁడు భార్యనుదీసికొని వెంటరాలేదు. మఱియు నితఁడు మిక్కిలియుఁ బరాక్రమశాలి. ఇతఁడు ఇంతవఱకు భార్యాసుఖ మెఱుఁగనివాఁడు. కాఁబట్టి యితనికి భార్య గావలసియున్నది. మఱియు నితఁడు యౌవనవంతుఁడును సుందరాకారుఁడు నగుం

* ఇందులకు 'శ్రీమానకృతదారశ్చ లక్ష్మణో నామవీర్యవాన్ ॥ అపూర్వీ భార్యయా చార్థీతరు

గావున నీరూపమునకనురూపముగా భర్త గాఁగలఁడు.*నీ పిఱుఁదులు సుందరములైనవి. నీకన్నులు వెడలుపులైనవి. కావున శూర్పణఖా! మేరుపర్వతమును సూర్యకాంతిపొందునట్లు నీవు నా తమ్మునిఁ బెనిమిటిగాఁ బొందుము. నీకు సవతులును లేక సుఖముగానుండును' అనెను. ఆశూర్పణఖ కామమోహితగావున రాముఁడు చెప్పినదివిని యంత శీఘ్రముగా నతనిని విడిచి లక్ష్మణునింజూచి 'నాకు ఉష్ణకాలమున శీతలమును శీతకాలమున ఉష్ణమునై నా యంగములుండును. మఱి నేను భర్తయందనురాగము గలయుత్తమకాంతను. నీ చక్కఁదనమునకుఁ దగినదానను, నీవు నన్నుం గూడి సౌఖ్యంబున నీదండకారణ్యమునం దంతటను విహరించుచుండుము' అనెను. రాక్షసి

౹౹ ప్రియదర్శనః । అనురూపశ్చ తే భర్తా రూపస్యాస్య భవిష్యతి' అని మూలము. విశేషార్థమెట్లనఁగా:-రాముఁడు 'నవితథా పరిహాసకథాస్వపి' 'అనృతం నోక్తపూర్వం మే నచ వక్ష్యేకదాచన' అని యెన్నఁడుగాని వ్యర్థపుమాటగాని కల్లమాటగాని పలుకఁడనుటచే నిచట (అకృతదారః) అనుటకు భార్యను బెండ్లాడనివాఁ డనియర్థము దగదు. భార్యను తనతోఁగూడఁ దీసికొనిరానివాఁ డనియర్థము (అపూర్వీ) 'పూర్వీ'యనఁగా పూర్వము భార్యాసుఖము నెఱిఁగినవాఁడు. 'అపూర్వీ' యనఁగా చిరకాలముగా భార్యాసుఖ మెఱుఁగకున్నవాఁడని యర్థము. రాముఁ డేకపత్నీవ్రతుఁడు గనుక తదనుగుణముగా ఇచట స్వభార్యవలని సుఖము నెఱుఁగకున్నాఁడని లోపలిభావము. ఏదో నొకస్త్రీవలని సుఖముగూడ ఎఱుఁగకున్నాఁడని శూర్పణఖకు పైకి తోఁచినయర్థము. కాఁబట్టియే (భార్యయా చార్థీ) భార్య గావలసినవాఁడు-స్వభార్య గావలసియున్నవాఁడని రాముని యంతరాశయము. ఎవతినేని ఒకభార్యను గావలసియున్నాఁడని శూర్పణఖకుఁ దోఁచినయర్థము (తే భర్తా) నీకు పెనిమిటియని యర్థము, (తేఽభర్తా) అని ఛేదముచేసి నీకు పెనిమిటిగాఁడని అంతరాశయము గ్రహించునది. (రూపస్య అన్య) ఈ నీసాగసైన రూపమునకు అని యర్థము. ఈ నీకుత్సితరూపమునకు అని అంతరార్థము. గోవిందరాజులు.

లేక (అకృతదారః) భార్యను పెండ్లాడనివాఁడు. కావుననే (అపూర్వీ) పూర్వము భార్యాసుఖమెఱుఁగనివాఁడు, కాఁబట్టియే (భార్య యాచార్థీ) భార్యగావలసినవాఁడు, (అపూర్వ భార్యయాచార్థీ) అనుపాఠమున అపూర్వయగు-అనఁగా మాలిన్యమైన-భార్యగావలసినవాఁడు-అట్టిభార్య నీవే యగుదువు, (అను రూపశ్చ తే భర్తారూపస్యాస్య భవిష్యతి) నీకుఁ దగినమగఁడు. నీ యీసుందరరూపమునకును దగినవాఁడగును; అని పరిహాసానుకూలమైన ప్రతీతికార్థము తెలియునది. అంతరాశయ మెట్లనఁగా:-(అకృతదారః) పరదార పరిగ్రహము సేయనివాఁడు-లేక భార్యదగ్గఱ లేనివాఁడు. (అపూర్వభార్యయా) ప్రథమభార్యచేతనే, (అర్థీ) చరితార్థుఁడైనవాఁడు, (శీలవాన్) ఏకపత్నీవ్రతశీలుఁడు, (ప్రియదర్శనః) ప్రియులందు-అనఁగా మిత్రులందు, దృష్టిగలవాఁడు (తే అభర్తా) నీకు మగఁడు కాఁడు. (అనురూపః) స్వభార్యకే తగినవాఁడు, (అస్య రూపస్య) ఈ నీరూపమునకు, (యోగ్యః) అనిశేషము-యోగ్యుఁడు, (భవిష్యతి) అగునా అనికాకువు గ్రహించునది. లేక, (అస్య రూపస్య అనురూపో భవిష్యతి) ఈ నీరూపమునకు తగినవాఁడగునా అని కాకువు.-మహేశ్వరతీర్థులు.

*ఇందులకు 'పీనంభజ విశాలాక్షి, భర్తారం భ్రాతరం మమ। అసపత్నా వరారోహే మేరు మర్కప్రభా యథా' అనిమూలము. (విశాలాక్షి) వెడలుపైనకన్నులు గలదియని యర్థము మిక్కిలి గుండ్రనై యుండుటచే పెద్దకన్నులుగలదియని నిందాపరమైనయర్థము. అర్కప్రభ మేరువును భజించునట్లు ఇతనిని భజింపుమనియర్థము, అర్కప్రభ మేరువునుబొంది నివర్తించునట్లు ఇతనికడకుఁబోయి నివర్తిం

యిట్లు చెప్పఁగా విని లక్ష్మణుఁడు మాటలయందు నిపుణుఁడుగావున చిఱునవ్వుదోఁప చేఁటలవంటి గోళ్లుగల యారాక్షసినిజూచి యుక్తముగా "తామరపువ్వువంటి వన్నె గలదానా! నేను దాసుఁడను. దాసుఁ డగునాకు భార్యవై నీవును దాసిగావ లయును. ఇట్లగుట కేల కోరెదవు? 'ఎవరికిఁ దాసుఁడవు' అనెదవా? నా పెద్దన్న నాకు నాథుఁడు. కాన నేనతనిదాసుఁడను †నీవు వెడలుపైన కన్నులుగలదానవు. ఇట్టి నీవు సర్వార్థములు సమృద్ధముగాఁ గలయార్యుని రామునిం జేపట్టి కోర్కెఁయీఁ డేఱి సంతోషముచెలఁగ రెండవభార్యవు గమ్ము. వికారమైనరూపముంగలిగి, అప్రశస్తురాలై భయంకరముగాఁ గనుపట్టుచు నుబ్బుకుబొజ్జ ప్రేలాడు చున్నముసలిదానిని ఈ సీతను విడిచి యితఁడు నిన్నే భార్యగాఁ బొందును. *శూర్పణఖా; నీవు ఉష్ణకాలమున సుఖశీతలమును శీతకాలమున సుఖోష్ణముగాను నున్నయంగములుగలిగి భర్తయం దనురాగము నెఱపునట్టియుత్తమవనితవు. బటువు లయినపిఱుఁదులు గలదానవు. మిక్కిలి మేలయిన యిట్టినీరూపమును విడిచి తెలిసినవాఁ డెవ్వఁడు మనుష్యస్త్రీలయందు మనస్సునుంచును?" అనెను. భయంకరాకారమును నుబ్బుబొజ్జయుఁ గల యారాక్షసి యిట్లు లక్ష్మణుఁ డాడినమాటవిని పరిహాస మెట్టిదో యెఱుఁగనిది గావున, ఆమాటనంతయు యథార్థముగాఁ దలఁచినది. అది మఱుఁగుకొని మైమఱచి

పుమని యర్థాంతరము. ఇట్లు రాముఁడు దయాళువగుటచే తిన్నఁ గామమోహముసఁ జేరవచ్చిన స్త్రీని తోడనే ధిక్కరించి దుఃఖపెట్టనోపక పరిహాసంబునుచ్చట నారసినాఁడని తెలియుచున్నది.-గోవిందరాజులు:-ఇందు (భర్తారం) అనుటను భర్తగా భజింపుమనియర్థము. మనకెల్ల పోషకుండని భజింపుమని యంతరాశయము-మహేశ్వరతీర్థులు.

† ఇందులకు సమృద్ధార్థస్య సిద్ధార్థా ముదితామలవర్ణినీ। ఆర్యస్యత్వం విశాలాక్షి, భార్యాభవ యవీయసీ॥ ఏనాం విరూపామసతీం కరాళాం నిర్ణతోదరీం। భార్యాం వృద్ధాం పరిత్యజ్య త్వామేవైష భజిష్యతి' అనిమూలము. విశేషార్థము:—దీనికి క్రింద ప్రాతీతికార్థము చెప్పఁబడినది. వాస్తవార్థ మెట్లనఁగా:-(సిద్ధార్థా) ఇట అర్థశబ్దమునకు 'అర్థోభిధేయ రైవస్తుప్రయోజననివృత్తిషు' అను నివృత్తియర్థము. సిద్ధమైన నివృత్తిగలది. సమృద్ధార్థుఁడైన రామునినుండి నినుబోఁటిదానికి నివర్తింప వలసినది సిద్ధమనుట, (అముదితామల వర్ణినీ) అనిచ్ఛేదము. నివర్తించుటవలన సంతోషములేనిది; మంచి వర్ణములేనిది యనుట, (యవీయసీ) హీనురాలైన, (భార్యా) భార్యయైనది-భార్యకాఁదగినదనుట. (విరూపాం అసతీం కరాళాం నిర్ణతోదరీం వృద్ధాంత్వాం పరిత్యజ్య ఏనాం భార్యామేవ ఏష భజిష్యతి) అని వాస్తవార్థమున అన్వయము. 'విరూపత్వాదులుగల నిన్నువిడిచి యీభార్యయగు సీతనే యితఁడు గయికొనును' అని యాశయము-గోవిందరాజులు:—టీక: 'విరూపామ్' ఇత్యాదులకు సీతాపరముగా వాస్తవార్థ మెట్లనఁగా:-(విరూపాం)విశేషమైన రూపముగలది-త్రిలోకసుందరియనుట, (అసతీం) తనకు సాటియైన సతిలేనిది-పరమపతివ్రతయనుట, (కరాళాం) పొడవైనది. 'కరాళో దంతురే తుంగేదారుగోపిని కథ్యతే' అని నిఘంటువు. (నిర్ణత-ఉదరీం) లోఁతయిన యుదరముగలది-సన్నని నడుముగలది యనుట, (వృ... జ్ఞానశీల గుణములందు వృద్ధురాలైనది.-మహేశ్వరతీర్థులు

* ఇందు విపరీతలక్షణగాన పరిహాసోక్తిగా వర్ణించుట తెలియుచున్నది-గోవిందరాజు...

యుండుటవలన * పర్ణశాలయందు సీతంగూడి మూర్కొనరాని తేజంపువెంపునం గూర్చుండియున్న పరంతపుని రామునింజూచి 'నీవు, వికారరూపయై వాసికి వన్నెకు లేక, ప్రేలుకాడుకడుపుతో ఘోరముగానున్న యీ ముసలి పెండ్లమును బెట్టుకొని యీబలమున నన్ను గారవింపకున్నావు. ఇప్పుడు నీవు చూచుచుండఁగానే యీ మనుష్యస్త్రీని బట్టి భక్షించెదను. అంత సవతితోడును లేక నిన్నుఁగూడి సుఖముగా విహరించెదను' అనిచెప్పి కన్నులు కొఱవులుంబోలె భయంకరముగాఁ గ్రాల మిక్కిలియుఁ గుపితయై ప్రళయకాలపు మెఱుఁగొఱవి రోహిణిపై నడచునట్లు, లేడికన్నులవంటి కన్నులు నన్నిగులుకుసీతాదేవిపైకి నురవడించి వచ్చెను. మహాబలుఁ డగురాముఁడు మృత్యుపాశమువలె బెడిదముగా పైపడి వచ్చుచున్న యీరాక్షసినిఁ జూచి కుపితుఁడై యడ్డపడి నిలిపి యంత లక్ష్మణునిఁ జూచి 'సౌమ్యా! లక్ష్మణా! క్రూరులై దుర్జను లగువారితో నెట్లును బరిహాసము పెట్టుకొనరాదు. సీత శూర్పణఖ క్రౌర్యమును జూచియు ఎట్లో మనస్సు గలఁగక కుదుటఁబెట్టుకొని యున్నదిచూడుము. పురుషతిలకా! వికృతాకారయై దుష్టురాలునై మిక్కిలియు మత్తిల్లి పెద్దపొట్టనిక్కఁ జూపుచున్న యీరాక్షసిని మఱింత విరూపఁ గావింపుము.' అనెను. మహాబలుఁడగు లక్ష్మణుఁడు రాముఁడు చెప్పినది విని కుపితుఁడై యలనిపార్శ్వమున నున్న ఖడ్గము నెత్తి శూర్పణఖముక్కును జెవులును గోసివైచెను. ముక్కును జెవులును గోయఁగానే భయంకరాకార యగునాశూర్పణఖ వికారస్వరముతోఁ గూయిడి వచ్చినదారినే యడవికిఁ బాఱిపోయెను. మహాఘోరరూపయైనయీరాక్షసి మఱింత విరూపఁగాఁ జేయంబడి నెత్తుటఁదోఁగి వర్షాకాలమునందు మేఘములవలె నానావిధములుగా నఱచెను. అది నెత్తురు మిక్కిలియు గాఱుచుండఁగా బహువిధముల మిక్కిలి భయంకరముగా చూపట్టుచుఁ జేతులు పయి కెత్తుకొని బిగ్గఱ బొబ్బలిడుచుమహారణ్యమును జొచ్చెను. అంత నట్లు విరూపితయై, జనస్థానంబున ననేకరాక్షసజనపరివేష్టితుఁడై చూచువారికి భయంకరముగాఁ బొడగట్టుచున్న తోఁడఁబుట్టువును ఖరునిఁ జేరి యాకాశము నుండి పిడుగుపడ్డట్లు గొబ్బున వానిముందర నేలంబడెను. అంత నది భయమున నెఱుక తప్పి నెత్తుట 'దొప్పదోఁగి తోఁబుట్టువగు ఖరునితో రాముఁడు సీతనుఁగూడి వనమునకు వచ్చుటయు తన్ను విరూపఁగాఁ జేయుటయు మొద లైనవృత్తాంతమంతయుఁ జెప్పెను. ఇది పదునెనిమిదవ సర్గము.

---

* పర్ణశాలయందు రాముఁడుండెననుటచే లక్ష్మణుఁడు బయటనే యుండుట సూచితమగుచున్నది.

— { శూర్పణఖ ఖరునకు రామాదుల వృత్తాంతముచెప్పుట. ఖరుఁడు రాముని జయింప పదునలువురు రాక్షసవరులను బంపుట. వారు శూర్పణఖతోఁడ రామునియొద్దకుఁ బోవుట. } —

ఖరుఁడు, అట్లు విరూపయై నెత్తుటఁదడిసి నేలంబడి యున్నతనతోఁబుట్టువును శూర్పణఖను జూచి కోపంబునఁ గొఱగొఱఁ బొక్కుచు 'చెల్లు ! మొదలు నీసంగతిని జెప్పుము. తెలివితప్పుట మాను మనస్సున తత్తఱపాటు విడువుము. ఇట్టి రూపుగా నిన్ను విరూపను జేసినవాఁడెవఁడు? స్పష్టముగా చెప్పుము. ఎవ్వఁడు, కోఱల యందు విష మురులుచున్నకృష్ణసర్పము, తన్నేమియుఁ జేనకర యెదురువచ్చి కద లక మెదలక యూరకుండఁగా, దానిని వేడుకగా వ్రేలికొనతోఁ గారించుచున్నాఁడు? ఎవ్వఁడు తెలియక కంఠమునందు మృత్యుపాశమును దగుల్చుకొని,యది యిట్టిదని తెలి యకున్నాఁడు? ఎవ్వఁ డిపుడు నిన్నిట్లు చేసికి వేంక్రమైన విషమును త్రావినవాఁడై నాఁ డు ? నీవో బలపరాక్రమములు మిక్కిలియుఁగలదానవు, కామగమనవు, కామరూ పిణివి, మృత్యువుం బోలినదానవు. ఇట్టి నీకు ఎవ్వఁ డీ దురవస్థ గావించినాఁడు? దేవ తలలోఁగాని గంధర్వులలోఁగాని భూతములలోఁగాని మహాత్ము లగుఋషులలోఁ గాని, మహాపరాక్రమశాలి యగువాఁ డెవ్వఁడు నిన్నిట్లు విరూపం గావించినాఁడు? లోకమున పాకాసురుఁ జంపిన వేయుఁగన్నులువాఁ డగుదేవేంద్రుఁ డొకఁడుతప్ప నా కప్రియము సేయువాఁ డెవ్వఁడును నాకుఁ గనుపట్టఁడుసుమీ సారసపక్షి నీటం గలసినపాలను త్రావునట్లు యిదిగో ప్రాణాంతకరము లైనబాణముల వాని ప్రాణములను గొనుచున్నాను. ఎవ్వఁడు, నాబాణములు నాటి మర్మములు త్రెం పఁగా హతుండై పడ, వానినుండి నురుఁగులతోఁగూడి యెఱ్ఱగాఁ దొరఁగుచున్నరక్త మును భూమి త్వరలో త్రావఁగలదు? ఎవ్వంఁడు యుద్ధమున నాచే హతుఁడై కూలఁ గా పక్షులు సంతోషమున గుంపులుగూడి వానిదేహమునుండి మాంసమును జెఱికి తినఁగలవు? నే నిదిగో యీ యుద్ధమున వానిని కయ్యమున కీడ్వఁగా దేవతలుగాని గంధర్వులుగాని పిశాచములుగాని రాక్షసులుగాని యా దీనునిఁ గాపాడ శక్తులుగారు. ఏదుర్జనుఁడు విక్రమించి వనములో నిన్నిట్లు గావించినాఁడో నీవు మెల్లఁగా తెలివి దెచ్చుకొని నాకుఁ జెప్పవలయును' అనెను. మిక్కిలియు కుపితుఁడై తమ్ముఁ డగుఖరుఁ డిట్లాడినమాట విని యంత శూర్పణఖ కన్నులనీళ్లుగాఱ వానితో 'దశరథునికుమా రులు రామలక్ష్మణు లని గలరు, వా రిరువు రన్నదమ్ములు మంచిప్రాయముగలిగి చ క్కఁదనము మిక్కిలియునిక్క, *సుకుమారశరీరులై మహాబలులై తెల్లదామర రేకుల

---

* ఇందులకు 'తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ । పుండరీకవిశాలాక్షౌ చీరకృ ష్ణాజినాంబరౌ' అనియూలము. ఇందులకు విశేషార్థము:–ఖరుఁడు 'నిన్నెవఁ డిట్లు విరూపగాఁజేసెను. స్పష్టముగాఁ జెప్పు' మన్నందులకు శూర్పణఖ 'పుత్రౌ దశరథ స్యాస్తాం భ్రాతరౌ రామలక్ష్మణౌ' 'దశరథుని

వలె విశాలములగు కన్నుల వన్నెగలుగుచుందురు. వారు నారచీరలును కృష్ణాజిన

రామాదులు అన్నదమ్ములగు రామలక్ష్మణులు' అని బదులు చెప్పవలసినదై యుండఁగా నట్లు చెప్పక 'తరుణౌ రూప సంపన్నౌ—' అని రామాదుల సౌందర్యాదులను జెప్పనేల యనఁగా దానికి విరూప త్వముగలిగినను రామాదులయెడ విరక్తి గలుగలేదు గాన కామమోహాతిశయమున తోఁచుచున్నవుల నను త్తమందయినను తనమనస్సులో నున్నదే చెప్పినదయ్యెను. రాముని గన్నారఁ జూచినవారికి, వారను కూలురైనను ప్రతికూలురైనను, రాముని నిట్లు వర్ణించుటయే స్వభావముగానున్నది. కాఁబట్టియే సుందర కాండమున సీత 'యాని రామస్యచిహ్నాని' 'రాముని గురుతులు తెల్పు' యని యడుగఁగా హనుమంతుఁడు '[త్రిస్థిర స్త్రి]ప్రలంబశ్చ' 'త్రిస్థిరుఁడు త్రిప్రలంబుఁడు' అని చెప్పవలసియుండఁగా నట్లు మొదట చెప్పక 'రామః కమలపత్రాక్షః సర్వసత్త్వమనోహరః' 'రాముఁడు తామరరేకులవంటి కన్నులుగలవాఁడు, సకలప్రాణుల మనస్సును హరించునట్టి చక్కనివాఁడు' అని రామసౌందర్యముచే మొదట వర్ణించినవాఁ డయ్యె. లేక నిదురించినవారియు, పరాకుపడియున్నవారియు, కుపితులైనవారియు లోపలికిఁ బోయి తెలి యవచ్చుట గనుకట్టుచున్న దనున్యాయమున ముక్కు చెవులు గోయఁబడుటచే కూర్పణఖ దుఃఖ ప్రవృత్తయై కుపితగానుండుటవలన హృదయమందలి భావమునే చెప్పుచున్నది. (తరుణౌ) యౌవనవంతు లు. స్త్రీలకు మొదటి యాకర్షకము వయస్సే కనుక అటులే యిట చెప్పఁబడుచున్నది. దీనికి మొదట మ నస్సుతగిలినది రామునియందు; విరూపగాఁ జేసినవాఁడు లక్ష్మణుఁడు. రెండుపక్షములందును తాను గా వించినవానికైనను తన్ను విరూపగాఁ జేసినవానికైనను ఒక్కనినే చెప్పవలసియుండఁగా (తరుణౌ) అను ద్వివచనమున ఇద్దఱిని ప్రధానముగాఁ జెప్పనేలయనఁగా 'అన్యోన్యసదృశౌ వీరౌ' అన్నట్లు ఉభ యులకు యౌవనము మొదలగువానియందు సమానులుగానుండుటంబట్టి యిద్దఱిని జెప్పినది. మొ దట రామునే వరింపఁగా నతఁడు లక్ష్మణుని వర్ణించి వరింపుమని పంపఁగా లక్ష్మణునియందు మనస్సుత గిలి యతనికడకుఁ బోయినది. లక్ష్మణుఁడు రాముని వర్ణించి రామునే వరింపుమనఁగా మరల రామునియం దు మనస్సుతగిలి యతనికడకు వచ్చినది. పరస్పరపరిహాసము మూలమున వారిద్దఱియందును సమానం గా దాని మనస్సు దగిలియుండుటవలన ద్వివచనముచే నిద్దఱిని జెప్పెను. మఱియు రాముఁడు 'వి రూపయితుమర్హసి' 'దీనిని విరూపగాఁ జేయఁదగుదువు' అని దానికి విరూపత్వమును సేయించు కర్త గాను, లక్ష్మణుఁడు 'ఉద్ధృత్యఖడ్గం చిచ్ఛేద కర్ణనాసే మహాబలః' 'కత్తి నెత్తి ముక్కు చెవులు గోసెను' అనుటచే చేసినకర్తగాను నుండుటంబట్టి 'తాభ్యాం ముభాభ్యాం' మిమా మువస్సాం సంప్రాప్తౌ' అని యిరువు రివలనే యిట్టియవస్థ తనకుఁ గలిగినదని మీఁద చెప్పుచున్నది గావున నిరువురియందును ద్వేషము స మానముగానుండుటవలనను ఇద్దఱిని జెప్పినదనియు గ్రాహ్యము, (తరుణౌ) వీరిక్కడ యిట్లు వుండుటకు ఏకకాలమున మరణించిరి, పరి? వారిద్దఱు అన్నయు తమ్ముఁడును అగుచున్నను జ్యేష్ఠుఁడును పునర్వ సూపుష్య నక్షత్రములందు వరుసగాఁ బుట్టినవారుగావున సమవయస్కులైనట్లుగా కానిపించుచున్నారు. కనుక వారిద్దఱియందును ఒక్కటిరుగకే దానికి మనస్సు తగులనయ్యెను. అయినను మగువకు ఒక్కనిగా నే యుండినను రూపమునం జెప్పతక్కువలుండనయ్యెను గాన దానిని బట్టియైనను దానికి వారియందొక్క టిరుగనే మనస్సు తగులుపడఁజాలదు అనఁగా (రూపసంపన్నౌ) మన్మథుఁడు మొదలుకొని దీనిగానఁ దగినంతి నిరతిశయరూపసమృద్ధి యిద్దఱికిని గలదనియర్థము. మన్మథుఁడు 'అంగాదంగాత్సంభవసి' అని తండ్రియగు నీతని యంగము నొక్కపాలుఁ బుట్టినవాఁడే కనుక ఇతనియంగప్రత్యంగ సౌష్ఠవముగొక్క లేశమును భజించి పడసియే యంతటిరూపవంతుఁడయినాఁడు సుమీ, (రూపసంపన్నౌ) 'తాపస్సం ప్ర

మును గట్టి ఫలమూలము లాహారములుగా జితేంద్రియులై తాపసవృత్తి ధర్మము

వ్యం క్షణంనిర్గుణం తిష్ఠతి’ ‘పుట్టిన వస్తువు పుట్టినక్షణకాలము గుణములేక యే యుండును’ అను న్యాయముచొప్పున దేనికిఁగాని పుట్టినప్పుడే గుణములు కలుగవు. అయినను ‘రూపదాక్షిణ్య సంపన్నః ప్రసూతః’ ‘రూపముచేతను దాక్షిణ్యముచేతను పరిపూర్ణుఁడై పుట్టెను’ అన్నట్లు పుట్టుకతోడనే రూపాదిగుణసమృద్ధి వీరికిమాత్రము గలిగినవి. కాన వయస్సునుబట్టి వారిరూప మతిశయించినదిగాదని భావము. మఱియు ‘రామేతి రామేతి సదైవ బుద్ధ్యా విచింత్య వాచా బ్రువతీ తమేవ’ ‘రామరామాయని బుద్ధిచేఁజింతించుచు నోటవెంటనే చెప్పుచును’ అన్నట్లు ఆఁడుపుట్టువులైనవారు మోహాక్రాంతులై ఏకధ్యానముగా తెప్పగొనవలసినట్టిది సుమా వారిరూపము. ఇట్టివారి సౌందర్యములో తగులువడితినిగాన వారినాలింగనము చేసికొంటి నేని సౌందర్యముండియు వారిదేహములు కఠినములగునా యనఁగా, (సుకుమారౌ) దాక్షిణ్యముల గు మిగుల తెకరినదేహులు నారుప్పులనుగౌఁగిలించుకొనునట్లు వారిదేహములు మృదువులై యుండును. కావుననే ‘అతసీపుష్పసంకాశం’ ‘నల్లనువిసెపువ్వుతో సాటియైనవాఁడు’ అని పుష్ప మేయతనిదేహమునకుసమానముగాఁ జెప్పదుము, (సుకుమారౌ) దేవిజనము కౌఁగిలించుకొనుట నేకాదు; వారు మాటిమాటికిచూచుటనుగూడ నోర్వఁజాలనుసుమీ వారి మృదుత్వము. (సుకుమారౌ) సహజమైన వ్యాపారముగూడ సుకుమారదేహమునకు ఆయాసకరమని అనుకూలురు మనస్సున నొచ్చుకొనునట్లుండును సుమీ వారిమృదుత్వము. (సుకుమారౌ) ‘సుఽమంచి, కుఽభూమికి, మారాఽమన్మథులు’ అనఁగాదివ్యుఁడైన మన్మథుఁడొక్కఁడే; వీరినిజాడఁగా భూమియందలి యిద్దఱు మన్మథులవలెతోఁచుచున్నారు, (రూపసంపన్నౌ సుకుమారౌ) మన్మథునికి దేహములేదుగదా; ‘కందర్ప ఇవమూర్తిమాన్’ ‘మూర్తిగలమన్మథుఁడు’ అన్నట్లు ఈమన్మథులు రూపవంతులై యున్నారుసుమీ. ఇట్లు తారుణ్యసౌందర్యమాత్రములు గలిగి దూరమునుండి వశీకరించుటయేకాని దాపునకు అనుభవించుటకై పోఁగా స్థిరముగా నిలువలేక దుర్బలులుగా నుందురోయనఁగా, (మహాబలౌ) బలమనఁగా అనుభవించుసామర్థ్యము ‘రామస్తు సీతయా సార్ధం విజహార బహూన్ ఋతూన్’ ‘రాముఁడు సీతతోఁగూడి పెక్కుఋతువులు క్రీడించుచు విహరించుచుండెను’ అన్నట్లు ఎడతెగకనెండ లుఁ కాంతలను అనుభవింపవలసి వచ్చినను వారిబలము కుందదనిభావము. దీనిచే రాక్షసజాతియందు పుట్టుటవలన కఠినప్రకృతి గలతనుబోఁటిదానికిని సమరతి నిచ్చు సామర్థ్యముగలవారనుట సూచితము. స్త్రీలకు తమతోడియనుభవవిశేషములం దానపుట్టించి పురుషుని గెలువవలయునని యభిలాష. అట్లుగాక ఎవఁడు తనబలాధిక్యముచేత స్త్రీనే క్రీడకుఁ గూర్చుచున్నాఁడో వాఁడు మహాబలుఁడు. అట్టివారుసుమీ వీరు, ఇట్టిసముదాయశోభకంటె అవయవశోభ తక్కియుండునా యనఁగా, (పుణ్డరీకవిశాలాక్షౌ) వీరి కన్నులయందము చూచెడివారికన్నులకు ఎంత చూచినను తృప్తి నొసఁగకున్నది- తృప్తినొసఁగిన నేకదా వారికన్నులు తక్కినయవయవములందు ప్రవర్తించిచూడఁగలుగును, (పుణ్డరీకవిశాలాక్షౌ) తక్కిన యవయవముల సౌందర్యము సమీపమునకుఁ బోయిననే చక్కఁగాప్రకాశించును. నేత్రసౌందర్యమో దూరముననే స్ఫుటముగా ప్రకాశించును, (పుణ్డరీకవిశాలాక్షౌ) పుండరీక మనఁగా, తెల్లదామర - తెల్లదామరవలె సత్త్వగుణప్రాచుర్యమున ధవళమై ప్రసన్నమైన దృష్టిగల వారనుట. ‘సంరక్తనయనా ఘోరాః’ మీవలె మిక్కిలి యెఱ్ఱఁబాఱిన కంటిచూపులు గలవారు గారనిభావము. దృష్టిమాత్రముచే తెల్లనిదనుటచే మహాపురుషలక్షణములైన కనుఁగొలఁకుల యెఱుపును కన్నుగ్రుడ్లనలుపును వారికేమియుగావుగ్రాహ్యములేయని తెలియువది, (పుండరీక విశాలాక్షౌ) తమోగుణోద్రేకమువలన నిద్రాకషాయితములుగాక రజోగుణోద్రేకమువలన కోపసంరక్తములుగాక సత్త్వగుణముచే సర్వదా

లాచరించుచు నున్నవారు. వారు గంధర్వరాజునకు సాటియైన రాజలక్షణ సంపత్తి

ప్రసన్నముఖులైనవారట, (పుణ్డరీకవిశాలాక్షౌ) 'అక్ష్ణాం ఫలమిదం మన్యే' అని యిమ్ముమునుష్యునిగా వచ్చి చేరి తమ పరత్వమును మఱచిపోయినను 'యథాకప్యాసం పుణ్డరీకమేవమక్షిణీ' అను శ్రుతిచే జెప్పిన పుండరీకములవంటి యీకన్నులు అంతరంగమున దాగియున్న పరత్వమును కొంతవఱకు వెల్లి ప్రకాశింపజేయుచున్నవి. విశాలశబ్దముచే క్షీరసముద్రమువలె వీరి వైశాల్యమును గంభీరతయును ఎవ్వరికిని నిర్ణయింప నలవిగానని భావము. (పుండరీక విశాలాక్షౌ) కన్నుల తెల్లదనముబట్టి పుండరీకములు సాటిగా చెప్పఁబడినను గాని వైశాల్యమును జూడఁగా వీనికి సాటియొక్కఁడిది, (పుండరీకవిశాలాక్షౌ) బద్ధముక్త నిత్యాత్మకమయి త్రివిధకోటి యగుసమస్తమయినభూతములను ఒక్కమ్మడిని కటాక్షింపఁదగినంత విశాలములగుకుమారు లీకన్నులు, (మహాబలౌ పుండరీకవిశాలాక్షౌ) వీరు తమబలమును జూపి పనిలేకుండ వారి చూపులే కాంతులై స్తుతింపఁగా ప్రసన్ననేత్రులగుటఁ ప్రకాశింపఁజేయుదురు, (సుకుమారౌ పుండరీకవిశాలాక్షౌ) సుకుమారులని మన్మథులుగాఁ జెప్పుటంబట్టి వారికి పుష్పబాణను లెక్కఁడ నవఁగా అవియే వారినేత్రములుగా మాఱినవి. తామరలు మన్మథుని బాణములుగదా. అతామరలే యీనేత్రములైనవి. కిన్నులే మన్మథ బాణములనుటచే శూర్పణఖ హృదయమును అవి భేదించుటసూచితము. నన్ను వశము చేసికొన్నది అవియనఁ గోథచేత నేతాడు, (చీరకృష్ణాజినాంబరౌ) వారు కేవలమైనయీవేషము చేతనుకూడ నన్ను వశపఱచుచు కొన్నవారు. ఆభరణములేమియులేకయే పట్టెనార చీరలు గట్టినవేషమాత్రముననే నన్నుమదులుకొలిపి క్షో డించుచున్నారు, 'ఇయం మధిళమనోజ్ఞా వల్కలేనాపితన్వీ' 'కింతన్వి నార చీర గట్టుకొన్నను అంతమాత్రముననే మఱింతమనోజ్ఞురాలుగానున్నది' యన్నట్లు చీరకృష్ణాజినములను ధరించినను వీరిసౌందర్యము కొంచెపడదు; యతి వారితారుణ్యాదిగుణసముదాయముచే రంజిల మేయుగు. రంనారచీర రామశరీర సన్నికర్షముచేత సర్వస్వాద యాకర్షకమగు 'రూపసంహననంలక్ష్మీం సౌకుమార్యం సువేషతాం।దదృశుర్విస్మితాకారా రామస్య వనవాసినః' అన్నట్లు స్వరూపధ్యాన పకులగుబుద్ధులను మనస్సుహరించిన దయ్యెను.

శ్లో:—ఖరుండు 'నిన్నింతచేసిన మహాపరాక్రమశాలి యెవఁడు?' అనిఖిన్నుండై యడుగఁగా వాని భయము పుటకై శూర్పణఖ రామలక్ష్మణులు దుర్బలత్వముగు చెప్పుచున్నది.(తరుణౌ)'దీనపోడశవర్ష॥ 'నయుద్ధయోగ్యతా మస్య పశ్యామి' అన్నట్లు యుద్ధమునకు యోగ్యులు గానివారు, (తరుణౌ)'తరావవనే విచరియిష్యామ' అన్నట్లు విహరప్రవణులే కాని యుద్ధప్రవణులు గారనుట, (రూపసంపన్నౌ) 'త నాశ్రయమేరూపమ్' 'రూపేణవనితాజనమ్' అన్నట్లు స్త్రీలను వశపఱుచుకొనుటకు వేషము మిటారించుకొని తిరుగుచున్నవారే కాని పురుషులను వశపఱుచుకొనునట్టి మగతనము గలవారుగారు. (రూపసంపన్నౌ) వెదురుఁబొదవలె మేనిపయిపనిమాత్రమే కాని యంతరమున సత్త్వమేమియులేదు. మనిరిఁ గారణమేమనఁగా, (సుకుమారౌ) శ్రీమంతుని పుత్రులగుట చేత హస్తివాహ్యశ్రమమునకు నోర్వరనుట. వీరొట్టని కంటిచూపునకే తాళరు; ఇఁక ఉగ్రమైననీయాయుధములకు తాళుదురనుటు, ఆకారమును మాడఁగానే యశక్తులని తోఁచెను; రాగ్యములంటిన నపుంసకులాయున్నవారు, (మహాబలౌ) మిక్కిలి దుర్బలులు– ఒక స్త్రీకిఁగాను రాజ్యమును విడిచివచ్చుట చేతనే వారిబలము దెలియుచున్నది. లేక (మహాబలౌ) 'మహతీ రక్షణీయా అబలా యయోస్తౌ' కాదసుమువల సంతసమునకు పరతంత్రులగువారైన యొక స్త్రీనిగట్టుకొని తిరిగెడివారు నీతోడియుద్ధమునకు నిల్తురు? (పుండరీక విశాలాక్షౌ) రాఁబోవునంగతి వెలుఁగక వీరి ముక్కు కెవ్వులుగోసితిని; ఇఁక నేను సంభవించునోయనిభయము గ్రింటుటై తెల్లబాఱిన కన్నులతో నలుగడల బెదరి కన్నిళ్ళ కెప్పపాటు లేనట్లు పెద్దగా విచ్చి చూచుచున్నవారు

త్కులై యుందురు. వారు దేవతలో మనుష్యులో యూహించి తెలియనేరను.

(పుండరీకవిశాలాక్షౌ) పుండరీకము తనస్థానమునందుండి తీసినవెనుక వసచెడునట్లు స్వస్థానమందు నవు ర్థులైయుండినను మఱి యిట్టి వనప్రదేశమందు అశక్తులేయని వారికన్నులే తెలుపుచున్నవి. వా రశ క్తులైనను, ఐశ్వర్యముచే బలముసంపాదించి యుద్ధముసేయుటకు వారి కద్దేమియని యూరకుండవ చ్చునాయనఁగా (చీరకృష్ణాజినాంబరౌ) ధరించుకొనుటకు మంచిబట్టలు సైతము లేక యడవియందు చెట్ల నారలును జింకలతోళ్లను గట్టుకొని త్రిమ్మరువారు, కాఁబట్టి వారికి బలముగూర్చుకొనిరాఁబోదురా, (చీర కృష్ణాజనాంబరౌ) క్రిందఁగట్టుకొనునది యొకవిధముగాను పైనివేసికొనునది మఱియొకవిధముగాను గా దా యున్నది (చీరకృష్ణాజినాంబరౌ) అవికారి స్థావరము (వృక్షము) ఒకటియు జంగమము (జింక) ఒక టియు నియ్యఁగా నిట్లు పెక్కింటిని యాచించి తెచ్చుకొన్నదేకాన సపారువముతోఁ దెచ్చుకొన్నదిగావు.

లేక:—ఖరుని ప్రోత్సాహపఱుచుటకై వారిబలాతిశయమును శూర్పణఖ చెప్పుచున్నది:— (తరుణౌ) 'ఊనషోడశవర్షః' అన్నట్లుపిన్నలిబాలురుగాక 'అనేకవర్షసాహస్రో వృద్ధస్త్వమసిపార్థివ' అన్నట్లు ముదిమియుఁగాక యుద్ధమనిచెప్పినమాత్రనే ఎక్కడెక్కడచూపుదుమని వచ్చునట్టి కటు వైన యౌవనవయస్సుగలవారు, (తరుణౌ) 'యౌవనే విజిగీషూణామ్' 'యౌవనమందు గెలువని చ్ఛగలవారు' అన్నట్లు ఇంకను రాజ్యము సంపాదింపవలయునని విజిగీషగునట్టి వయస్సుగలవారు (తరుణౌ) ఇట్టివయస్సుగలవాఁడొక్కఁడే చాలియుండఁగా నిద్దఱుగూడిరేని యింక నసాధ్యముగలదా? తగిన పరువంపువయస్సును యోగ్యతయునున్నవికాని ఆకారమును అందులకుఁ దగినదాయనఁగా, (రూ పసంపన్నౌ) 'సింహోరస్కం మహాబాహుమ్' అన్నట్లు వారికి శత్రువులను గెలుచుట కాయుధముల క్కఱలేదు-వారిభుజములను వక్షస్సులను చూచినంతనే శత్రువులు పలాయితులగునట్టి వీరరససూచకమైన మేనికట్టుందిట్టముగలవారు, (రూపసంపన్నౌ) ఇట రూపశబ్దమునకు 'రూప్యతేఽనేన' అనువ్యుత్పత్తిచే త అసాధారణనిరతిశయరూపవిశేషము తెలియునది. కనుక వీరి వయిరూపమును పరువమును బట్టి కాదు వీరిపరాక్రమ మూహించుట 'గత్వాసౌమిత్రి సహితో నావిజిత్యనివర్తతే' 'లక్ష్మణునితోఁగూడి పోయిగెలువక మరలిరాఁడు' 'యశసశ్చైకభాజనమ్' 'కీర్తికి ముఖ్యస్థానము' అన్నట్లు బాల్యమాదిగా గుబాహుఁడు మొదలైనవారిని నిరసించుటచేత ఇంతపర్యంతమును విరోధినిరసనమందు ప్రసిద్ధగౌరవము గలిగియేయున్నవారు. విరోధివధమును శ్రమపడియే చేయఁజాలుదురా యనఁగా, (సుకుమారౌ) అనా యాసముగా శత్రువుల నిరసించువారు, (మహాబలౌ) 'సదేవగన్ధర్వమనుష్యపన్నగం జగత్సశైలంపరివర్త యామ్యహమ్' 'దేవగంధర్వమనుష్యపన్నగపర్వతములతోఁగూడ ప్రపంచమును తలక్రిందుఁజేసెదను' 'భిన్నసాగరవేలాం॥ మహీందహామికోపేన' 'సముద్రము మేరదాఁగలభూవలయమునంతయు కోపమున ద హింపనున్నాఁడేల' అన్నట్లు ప్రసిద్ధబాహుబలమును మహత్సత్త్వముచేత మనోబలమును ఉపాయబలమును గలవారు, (మహాబలౌ) వారిబలాతిశయమునుండుట నీచతురంగబలమును లేనట్టేమిమి, (మహాబలౌ) బహుకాలము యుద్ధముచేసినను శ్రమను గలిగింపకుండునట్టి బల అతిబల అనెడివిద్యలుగలవారు. ఇట్లు శ్రాంతి లేకుందురని తెలియుట యెట్లు? అనఁగా, (పుండరీకవిశాలాక్షౌ) అతిసంకటమైనప్రదేశమునం దు సంచరించినను వారినేత్రములు తనచోటునుండెడి తెల్లదామరలవలె వాఁడక విస్పష్టగులుకువంఁడుటచే వారికి శ్రమనుగలుగదని తెలుపుచున్నవి. (పుండరీకవిశాలాక్షౌ) యుద్ధాదికాలములందును శత్రువు లందవలక్ష్యబుద్ధి కలిగియుండుటచే వారినేత్రములు సంకోచించుట వికసించుటయనెడి వికారములులేక యున్నవి. (పుండరీకవిశాలాక్షౌ) 'ప్రీతివిస్ఫారితేక్షణమ్' అన్నట్లు వారినేత్రములు శత్రువులను జూచు

మంచియౌవ్వనము గలిగి మిక్కిలి చక్కదనముతోఁగూడి సమస్తభూషణా లంకృతలై సన్నని నడుము నకనకలాడుచున్న యొక చెలువ వారిద్దఱి నడుమ నుండఁగంటిని. ఆచెలువ నిమిత్తముగా వారిద్దఱును ఒక్కటిగాఁజేరి నన్ను అనాథవలెను కులటవలెను నిట్టి యవస్థను బొందించినారు. * ఆచెడునడతలదాని నెత్తురును, రణ

నప్పుడు సైతము ఉగ్రములు గాక మయిమయి నుత్సాహముచేత మఱిమఱి విస్తృతములగుచుండును జూహా. పగవారినిజూడఁగానే వెంగములు వికసించినంతనే పనయేమి? యుద్ధసన్నాహమునకుఁ దగినట్లు కవచాదులు దాల్చియుండినంగదా యట్టివి కానవుదగును. ఏమఱుపాటున శత్రువులు పైపడితేని యేమి సేయఁగలరనఁగా, (చీరకృష్ణాజినాంబరౌ)'సన్నద్ధా వితరివ్యతః' అన్నట్లు యుద్ధసన్నాహసూచకము గా వస్త్రము బిగిగాఁ గట్టి కవచమువలె తోలుగప్పుకొనియే యున్నారుసుమీ, (చీరకృష్ణాజినాంబరౌ) అడవిలో వేఁటాడుచు సంచరించువారగుటచే కృష్ణాజినమును నారచీరలను కట్టువస్త్రములుగాఁ గలిగి యున్నారు. ఇట్లు 'సత్యేనలోకాన్ జయతి, దీనాన్ దానేన రాఘవః । గురూన్ శుశ్రూషయావీరో ధనుషా యుధి శాత్రవాన్' అన్నట్లు సుందరులను సౌందర్యముచేతను, శత్రువులను బాణముల చేతను, అగతికలను కృపారసముచేతను వశపఱచుకొనుచు వారివారికిఁ దగిన వేషవ్యాపారములు గలిగియున్న వారు సుమీ యీకుమారులు - కనుక నేను మొక్కుకొనికొన్న రీతిని నీవుతలకొసికొనవలసినదేకాని వారితో యుద్ధము చేయుదునని నీవనుకొన్న మేమియుఁగొనసాఁగదని పౌరుషము పురికొలుపుట తెలియునది:— తన్నిల్లోకి.

'నతం పశ్యామ్యహం లోకే పరోక్షమపినావరః।స్వమిత్రోఽపి నిరస్తోఽపి యోఽస్య దోషము దాహరేత్'' రామునకు మిత్రుఁడుగాని శత్రుఁడుగాని ఎదుటనో మఱుఁగుననో అతనిపై దోషమునెన్న వాఁడెవఁడును నాకు లోకమునఁ గనఁబడకున్నాఁడు' అన్నట్లు సర్వలోకస్పృహణీయమైన శ్రీరాముని దివ్యరూపగుణములు మిత్రులకును అమిత్రులకు సమానముగానే ఆనందకరములు గావున శూర్పణఖ యతి నిచేత విమోహితయయ్యును అతనిరూపగుణముల వర్ణనమున పరమసుఖమును బడయఁగోరి యట్లువర్ణించినదయ్యె' మహేశ్వరతీర్థులు.

శేషధర్మమునందు భీష్మయుధిష్ఠిరసంవాదమున భీష్ముఁడు 'యాజ్ఞవల్క్యసుతా రాజన్ త్రయోవై లోకవిశ్రుతాః । చంద్రకాంతో మహామేధ విజయా బ్రాహ్మణోత్తమాః। ఖరశ్చదూషణశ్చైవ త్రిశిరా బ్రహ్మవిత్తమాః।ఆసన్ తేషాంచ శిష్యాశ్చ చతుర్దశసహస్రధా' 'యాజ్ఞవల్క్యునికి చంద్రకాంతుఁడు మహామేధుఁడు విజయుఁడు అని లోకప్రసిద్ధులైన బ్రాహ్మణోత్తములగు మువ్వురుకొడుకులుగలరు. ఆబ్రహ్మవిత్తములు శివశాపమువలన ఖరదూషణ త్రిశిరులైరి. వారిశిష్యులు పదునాలుగు వేవురు రాక్షసులైరి' అని యున్నది మొదటివాఁడగుచంద్రకాంతుఁడే ఖరుఁడు. వానికి శివుఁడు 'తస్మాద్యూయం రాక్షసరూపేణ దేహేనసారతామ్పృతిమ్।విష్ణుర్దాశరథి ర్భూత్వా మోక్షయిష్యతి సువ్రత' అని దాశరథివలన శాపమోక్ష మగులునట్లు చెప్పియున్నాఁడు కాఁబట్టి వాఁడు శూర్పణఖవలన రామువృత్తాంతము విన్నపిదప విష్ణువనియెఱింగి సపరివారముగా రామునిచేఁ జావఁగోరి పైకి అప్పసెల్లెలికి ప్రీతిసేయునట్లు యుద్ధార్థము రాక్షసుల నాజ్ఞాపించినాఁడని తెలియునది. కాఁబట్టి మయిచూపునకు పరుషోక్తులుగాతోఁచు వానివాక్యము లకు సౌమ్యరూపముగా నర్థమట్లన:—

* ఇట'తస్యాశ్చాన్నృజున్వృత్తా యాస్తయోశ్చహతయోరహం । సఫేనంపాతు మిచ్ఛామి రుధిరం రణమూర్ధని' 'ఏష మేప్రథమః కామః కృతస్తాతత్వయాభవేత్ ।తస్యాస్తయోశ్చ రుధిరం పిబేయ మహ

గ్రమున హత్తు లయినయా రామలక్ష్మణుల వల్లను నురుఁగుతోఁగూడఁ ద్రావఁ గోరెదను. నాయనా! నేను యుద్ధమున నాముగ్గురి నెత్తురుం ద్రావవలయును. ఇది నా మొదటికోర్కి. దీని నీవు నెఱవేర్పవలయును' అనెను. ఇట్లది చెప్పుచుండఁగా ఖరుఁడు విని క్రుద్ధుఁడై 'మహాబలశాలులును అంతకసమానులు నగుపదునలువురు రాక్షసులను జూచి, 'ఇద్దఱు మనుష్యులు ఆయుధధారులై నారచీరలును గృష్ణాజినము నుగట్టి యొక స్త్రీని వెంటఁగొని ఘోరమైనదండకారణ్యమును జొచ్చియున్నారు. వారి నిద్దఱిని దురాచార యగునాయాఁడుదానిని చంపి తీసికొనిరావలయును. నా యప్ప సెల్లెలీశూర్పణఖ వారలనెత్తురుం ద్రావును. రాక్షసులారా! ఈ నాయప్పసెల్లెలి కోర్కి నాకును సమ్మతముగానున్నది.* కావున మీరు మీపరాక్రమమున నా రామ లక్ష్మణుల నిద్దఱిని ఆ స్త్రీనిని జంపి నాతోఁబుట్టినదానికోరికను శీఘ్రముగా నొడఁ గూర్పుఁడు' అని యాజ్ఞాపించెను. అంత నాపదునలువురు రాక్షసులును ఖరుని యా జ్ఞఁ జొప్పన, శూర్పణఖ మార్గము చూపుచు రా, వాయుప్రేరితము లైనమేఘముల వలె నతివేగంబున దానితోడ రాముఁ డున్న యెడకుఁ బోయిరి. అంత నారాక్షసులు వాఁడిబాణములు గలవారయ్యును తమ్ముం జూచి తేజంబు రాజిల్ల నెదురుకొన్న రాముని జూచి, అడవి యేనుఁగులు మండుచున్న కార్చిచ్చునుజూచి భయపడునట్లు,

---

మహానే' అనిమూలము. 'తరుణౌ' అని శూర్పణఖ వారిని వర్ణించుటవలన ఖరుఁడు తన్నుఁ గాముకిఁగాఁ దలంచునోయని తలఁచి వారినెత్తురు ద్రాగెద నని వానికిశంక దూర్చినది. ఇందులకు వ్యాఖ్యానార్థమేమనఁ గా:—రణాగ్రమందు, (రామలక్ష్మణయోః) ఇట తృతీయార్థమందు షష్ఠి-రామలక్ష్మణులచేత, (అనృజావృ త్తాయాఃతస్యాః) వరికానినడవడి గలదానియొక్క-అనఁగా అట్టినీయప్పసెల్లెలైనట్టినాయొక్క, అని శేష ము, (తాతయోః) ఇట ద్వితీయార్థమందు షష్ఠి-ఛేదింపఁబడినముక్కుచెవులును చూడుమనుట. కాఁబట్టి యిఁకమీద నేను, (సఫేనమపి రుధిరం) నురుఁగుతోఁగూడినట్టి నెత్తురునైనను, (పాతుమిచ్ఛామి) త్రావఁగోరుదునా అనికాకువు. త్రాగకనుట (ఆహవే) యుద్ధమందు, (తయోః) వారిరువురిపట్ల (అ యంకామః కృతోభవేద్యది) ఈకోరిక - ఈయపకారము-చేయఁబడునేని-వారికినీవిట్టి యపకారము చేయుదువేని, (రుధిరంపిబేయం) నెత్తురుత్రావెదను. నాముక్కు చెవులుగోసియుండుటఁ జూచియు నీ వుపేక్షింతువేని నేను ఆహారమునువిడిచి దేహమును విడలుదునని భావము:—మహేశ్వరతీర్థులు.

*ఇందులకు 'తౌ హత్వా తాంచ దుర్వృత్తాం ముపావర్తితుమర్హథ। ఇయంచ రుధిరం తేషాం భగినీ మమ పాస్యతి॥మనోరథః 'యమిష్టోఽస్యా భగిన్యా మమరాక్షసాః।శీఘ్రం సంపాద్యతాం తౌచ ప్రమథ్య స్వేవ తేజసా' అనిమూలము. వ్యాఖ్యానార్థమెట్లనగా:—ఓరాక్షసులారా! (ఇయంభగినీ) ఈనాతోఁబుట్టువు, (ప్రమథ్య) నన్నుఁజంపి,(మమరుధిరంపాస్యతి) నానెత్తురు త్రాగెడిని. కాఁబట్టి, (తేషాం)(సమీపంగ త్వా) అని శేషము- వారియొద్దకుఁబోయి, (స్వతేజసా) మీతేజస్సుచేత, (శీఘ్రేణ) శీఘ్రముగా, (తౌ) ఆరామలక్ష్మణులను, (దుర్వృత్తాం) దుర్గతమైన ఆచారముగల సీతనను, (హత్వా) 'హన' హింసాగత్యోః అని గత్యర్థము జ్ఞానార్థముగావున-తెలిసికొని, (అపావర్తితుం) మరలివచ్చుటకు, (అర్హథ) తగుదురు. (అయంమమభగిన్యాం ఇష్టోమనోరథః) ఇది నాయప్పసెల్లెలికి ప్రియమైన యభిలాషము - అని సౌమ్య ముగానర్థము గ్రాహ్యము. శూర్పణఖ మఱిమెచ్చునకై ఊరక పోయి రండని ఖరుఁడుచెప్పినాఁడు.

భయపడి తోడనే యాతనిం గొట్టఁజాలక యూరకుండిరి. ఇది పందొమ్మిదవసర్గము.

పదునలువురురాక్షసప్రధానులను రాముఁడు వధించుట.
శూర్పణఖ భయపడి ఖరునియొద్దకు మరలి పోవుట.

అంత భయంకరాకార యగుశూర్పణఖ రామునియాశ్రమమునకు వచ్చి సీతను రామలక్ష్మణులను ఆరాక్షసులకుఁ జూపెను. ఆరాక్షసులు, పర్ణశాలయందు జనకరాజసుత యగుసీతతోడఁ గూర్చుండి యున్న మహాబలుని రామునిం గాంచిరి. శ్రీమంతుఁ డగురాముఁడు, ఆరాక్షసులును రాక్షసి యగునా శూర్పణఖయు వచ్చుటం జూచి మహాతేజుం డగుతనతమ్ముఁడు లక్ష్మణునితో 'లక్ష్మణా! నీవు కొంతసేపు సీతయొద్ద నుండుము. నే నిపు, డీశూర్పణఖదారిం ద్రొక్కి దీనిని గావ వచ్చినయీ రాక్షసులను చక్కాడివుచ్చెదను' అనెను. లక్ష్మణుఁడు, విదితాత్ముం డైనరాముఁడు చెప్పినది విని వల్లె యనియంత రాముని యాజ్ఞ చొప్పును పాటించి నడచుకొనెను. ధర్మాత్ముఁడగురాముఁడును బంగారున రంగారువింటి నెక్కుపెట్టి యారాక్షసులం జూచి 'మేము దశరథమహారాజుకొమారులము; అన్నదమ్ములము; మా పేరు రామలక్ష్మణులు. దీని పేరు సీత. ఈ యబలతోఁగూడ దుశ్చరమైనదండకారణ్యమునకు వచ్చితిమి. మేము ఫలమూలములను దినుచు జితేంద్రియులమై, తపమునలుపుచు ధర్మమునాచరించుచు దండకారణ్యమున నున్నారము. ఇట్టి మమ్మేల హింసించెదరు? నేను, ఋషుల నియోగమున, వారలను హింసించునట్టి పాపాత్ములను మిమ్ము మహాహవమున వధించుటకొఱకే బాణములను నాయుధములను దాల్చి యిచ్చటికి వచ్చితిని జుఁడీ. రాక్షసులారా! పరమదుష్టులారా! అట్లె యట నిలువుఁడు. పై పడిరాఁవలదు. పాఱిపోవరాదు. మీకు ప్రాణములతో నక్కఱగలదేని మరలి పొండు' అనెను. బ్రాహ్మణఘాతుకు లగునా పదునలువురురాక్షసులు (కన్నులు మిక్కిలియు నెఱ్ఱఁబాఱఁగా, మధురభాషణుఁడును పూర్వపరాక్రముఁడు నగురాముఁడు కన్నుల కెంపుగదుర) నట్లు చెప్పినది విని చేతుల శూలములు గ్రాల మిక్కిలి క్రుద్ధులై *'మాదొర ఖరుఁడు మిక్కిలి గొప్పవాఁడు. అట్టి దొరకుఁ గోపము గలిగించితివి కావున నీవే యిపుడు యుద్ధమున మాచేత హతుఁ

---

* ఇందులకు 'క్రోధ ముత్పాద్య నో భర్తుః ఖరస్యసుమహాత్మనః। త్వ మేవహాస్యసే ప్రాణా నద్యాస్మాభిర్హతో యుధి॥ కాహి తే శక్తి రేకస్య బహూనాం రణమూర్ధని। అస్మాక మగ్రతః స్థాతుం కింపునః యోద్ధుమాహవే। ఏహి బాహుప్రయుక్తైర్నః పరిఘైశ్శూలపట్టిసైః। ప్రాణాం స్త్యక్ష్యసి వీర్యంచ ధనుశ్చ కరపీడితమ్' అనిమూలము. దీనికి ప్రాతీతికార్థము స్పష్టము. వాస్తవార్థము:—(సుమహాత్మనః) గొప్పశరీరముగలవాఁడైన, (భర్తుఃఖరస్య) మాభర్తయగు ఖరునికి, (క్రోధముత్పాద్య) కోపముపుట్టించి, (అస్మాభిః) అతఁడు పంపిన తమ్ములమైనమాచేత, (హతః) కొట్టఁబడినవాఁడవైనను, (త్వం) నీవు, (ప్రాణాన్) ప్రాణములను, (నోహాస్యసేఏవ) విడువనే విడువవు-మావలన నీకుప్రాణనాశము కలుగనే కలుగదనుట. ఇందులకు హేతువు:—(రణమూర్ధని) రణాగ్రమందు, (ఏకస్య తే అగ్రతః స్థాతుం) నీ ఒక్కనియెదుట నిలుచుటకు,

డవై ప్రాణములు విడువఁగలవు. నీ వొక్కఁడవు. మేము పెక్కండ్రము. రణాగ్రమున మాయెదుట నిలుచునంతటిబలము నీ కెక్కడిది? ఇఁక మాతో యుద్ధమున బోరుటను జెప్పనేల ? యుద్ధమునకు రమ్ము. మాబాహువులచే ప్రయుక్తములై సపరిఘపట్టిసశూలములు దాఁకి, బలిమి వీడి, చేతఁ బట్టినవింటిని జాఱవిడిచి, ప్రాణములు విడువఁగలవు' అనిరి. ఇట్లారాక్షసులు పదునలువురును జెప్పి కోపమినుమడింప దుర్జయుఁ డగురామునిమీఁద దమచేత నున్నయాశూలములను వైచిరి. రాముఁడా పదునాలుగుశూలములను బంగారుచే రంగారుచున్నయన్నిబాణములచేత నడుమనే ఖండించెను. అంత మహాతేజుఁ డగురాముఁడు మిక్కిలియు కుపితుఁడై సూర్యునివలె ధగధగ మెఱయుచుఁ జక్కఁగా సానఁబెట్టి పదను తీరి శిలలనై నసుచ్చికొనిపోవఁజాలినవాఁడిబాణములు పదునాలుగింటిని గయికొని వింటి నాకర్ణాంతముగా వంచి రాక్షసులను గుఱివెట్టి, యింద్రుఁడు వజ్రములను బ్రయోగించునట్లు, వానిని వారిపయిని బ్రయోగించెను. బంగారుపూఁతపింజలుగలిగి,తళతళ కాంతి తళుకొత్తుచుఁ గాంచనాలంకృతములై నయాబాణములు వేగమున నారాక్షసులవక్షములను భేదించి నెత్తుటతోఁగూడి యావలికి దూసికొనిపోయి, యపుడు పిడుగులవలె మ్రోయుచుఁ గ్రిందఁబడి భూమియందుఁ జొరఁబాఱినవి. ఆరాక్షసులు ఱొమ్ములు అగలి, అవయవములెల్ల నెత్తుటఁదోఁగ వికృతాకారులై ప్రాణములువిడిచి, వ్రేళ్లుదెగినం(ద)ద్రెళ్లువృక్షములవలె, నేలఁబడిరి. అట్లువారు నేలఁగూలుటఁ జూచి రాక్షసి శూర్పణఖ కోపపరవశయయ్యును చేయునది లేక భయమున నట భయంకరముగా కూయిడెను. ఆశూర్పణఖ యట్లు మాటిమాటికి బెడిదముగా నఱచుచు మరల వేగముగాఖరుని యొద్దకుఁబోయి, ముక్కుచెవులకోఁతనుండి కాఱి కొంతయెండి యున్న పచ్చినెత్తురుతోఁగూడిన దగుటం జేసి బంకతోఁ గూడినయందుగుఁజెట్టువలె నేలం బడెను. అట్లపు డాశూర్పణఖ ఖరునిదాపుం జేరి పలుమాఱు పలువిధములుగా నఱచుచు దుఃఖితయై రోదనముసేయుచుఁ గన్నీళ్లుగార్చెను. ఆపదునలుగురురాక్షసులును యుద్ధమున రామునిచేఁ గూలుటఁ జూచినంతనే, ఖరునితోఁబుట్టు వగునాశూర్పణఖ యచ్చటఁ గాలూనక పరుగెత్తి ఖరునియొద్దకుఁబోయి యారాక్షసులందఱును హతులగుట మొదలుగా జరిగినవృత్తాంతమంతయును జెప్పెను ఇదియిరువదియవసర్గము.

(బహూనామపి అస్మాకం) పెక్కండ్రయ్యునుమాకు,(కాశక్తిః)శక్తియెక్కడిది-శక్తిలేదనుట. కాఁబట్టి ఖరుని నిర్బంధమునవచ్చినవారమై, (బాహుప్రయుక్తైః పరిఘైః శూలపట్టిసైః ఉపలక్షితానాం)పరిఘాదులతోఁ గూడినవారమునైన,(అస్మాకం) అని యిట యొకర్థింపుకొనవలయును.మాయొక్క,(ప్రాణాన్) ప్రాణములను, (వీర్యం) ఇదిజాత్యేకవచనము-వీర్యాదులను, (త్యక్ష్యసి) ఇది ణిచ్‌గర్భితము - విడుచునట్లు చేయఁగలవు, ఇందులకు సందేహములేదు. కాఁబట్టి,(ఏహి) రమ్ము అనిసంబంధము నిన్నుండి మరలిపోవఁగా ఖరునివలనఁ గలుగు వధముకంటెను నీచేత వధమునొందుటయే మేలనిభావము.

శూర్పణఖ ఖరునికి పదునలువురు రాక్షసుల వధమును వినిపించుట.

ఖరుఁడు అట్లువచ్చి మరల నేలంబడినశూర్పణఖను జూచి కుపితుఁడై రాక్షస వినాశార్థముగా వచ్చినయద్దానితోఁ దేటమాటల 'నేను, ఇపుడే నీకుఁబ్రీతిగా శూరులును రుధిరాహారులు నైనయారాక్షసులను పొండని పంపితినే! మరల నేల రోదనముచేసెదవు? నేను బంపినరాక్షసులో నాకు మిక్కిలి కూర్పువారు; నాయందనురాగముగలిగి నాకు మేలుసేయుచుండువారు; ఎట్టిపగవారినైనఁ జంపఁ జాలినవారు; ఎదిరికిఁ జంప నలవిగానివారు. వారలు నాపంపు చేయుదురే కాని చేయకుండరు. అట్లుండఁగా మఱల నిపుడు వచ్చి 'అయ్యో! నాథుఁడా!' యని బిగ్గఱ నాక్రోశించుచు సర్పమువలెఁబడి నేలంబొరలుచున్నావే! ఇందులకుఁగారణమేమి? చెప్పము వినఁగోరెదను. నాథుండనై నేనుండఁగానే యనాథవలె నీవు వలవించుచున్నావేల? లేలెమ్ము. భయపడకుమా! దిగులువిడువుము' అనెను. ఇట్లు ఖరుఁడు పేలువిధములఁజెప్పి యూఱడింపఁగా మార్కొనరానిదిట్ట యగునాశూర్పణఖ కన్నులనీరు దుడుచుకొని యన్న యగుఖరునితో 'ఇంచుకమునుపే నేను ముక్కుసెవులు పోఁగొట్టుకొని నెత్తుటివెల్లువతోఁ దొప్పదోఁగుచు నిచ్చటికి వచ్చితిని,నీవు నన్నూఱడించితివి. వీరా ! నీవు కోపించి నాకొఱకు రామలక్ష్మణులను బంపుటకై యారాక్షసులను పదునలువురను బంపితివి. వారందఱును కోపమున శూలములను బట్టిసములను చేతంగొని రామునిపై నడరఁగా యుద్ధమున రాముఁడు వారినెల్ల మర్మములభేదించునట్టి బాణములేసి వధించెను. వారందఱును మహాబలులయ్యును క్షణమాత్రముననే నేలంగూలుటయును, రామునిగొప్పపరాక్రమ కృత్యమును,జూడఁగా నాకు మిక్కిలి భయముగలిగినది. రాక్షసోత్తమా! నేను మిక్కిలియు భయమునొంది దుఃఖితనైయున్నాను. ఎందుఁ జూచినను రాముఁడేయున్నట్లు నాకు భయమగుచున్నది. కావున మరల నిన్నే శరణుఁజొచ్చితిని. దుఃఖమనెడి మొసలి లోపలఁగలిగి, భయ మనెడి తరఁగలవరుసలతోఁగూడి మిక్కిలి విశాలమైయున్న దుఃఖమనెడి సముద్రమున మునిఁగితిని. మునిఁగిన నన్నురక్షింపవా యేమి? నావెంబడి వచ్చినమాంసాహారు లారాక్షసులు గూడ రామునిచే వాఁడిబాణములహతులై నేలంగూలిరే! రాక్షసవరా!దయ,నాయందుఁ గలదేని, ఆరాక్షసులయందును గలదేని, నీకు రామునితో సాటియైనశక్తియు పరాక్రమమును గలదేని, దండకారణ్యమున రాక్షసులకు కంటకముగానున్నవానిని జంపుము. నీవు నాపగవాఁడగురాముని నిపుడు వధింపవేని నేనిట్లు ముక్కుసెవులు పోయి సిగ్గులేనిదాననై నీయెదుటనే ప్రాణములు విడిచెదను. మహాత్ముండగురాముని యెదుట యుద్ధమున, నీవు నీబలము లన్నిటితోఁగూడినవాఁడవయ్యు నిలువఁజాలవని నాబుద్ధికిఁ దోఁచుచున్నది. రామలక్ష్మణులు కేవలము మనుష్యులే,అట్టివారిని బంపఁజాల కున్నావే! నిన్ను శూరుఁడని నీవే యెన్నుకొందువు తేకాని నిజముగను శూరుఁ

డవుగావు. పట్టిబింకములచే లేనిపోనిపరాక్రమము పయి నెక్కించుకొన్నవాఁడవు, వంశమును జెఱుపఁబుట్టినవాఁడా! రామునంతటి బలమును పరాక్రమమును గలవాఁడవేని, దండకారణ్యమున నున్నరాముని జంపుము, చూతము నీకు సత్త్వము లేదు. నీవీర్య మల్పము. ఇట్టినీకు భయంకరమైనయిట్టిజనస్థానమున వసించి యుండఁదగదు. కాఁబట్టి త్వరితముగా బంధువులంగూడి యిచ్చటనుండి తొలఁగిపొమ్ము, లేక యిచట నేయుంటివా, రాముని తేజమున కీడ్పడినవాఁడవై త్వరితముగా నశింతువుసుమీ! దశరథమహారాజకుమారుఁడౌ రాముఁడు మహాతేజోయుక్తుఁడు. నన్ను విరూపఁగాఁ జేసిన యతనితమ్ముఁడు లక్ష్మణుఁడును మహాపరాక్రమవంతుఁడు' అనెను. పెద్దపొట్టగల యా కట్టిఁడిరక్కసి యిట్లు పలువిధములఁ బలవించి యంత దుఃఖము మఱియు హెచ్చునె రుగఁగా చేతులతో కడుపును మోఁదికొనుచు రోదనముగావించెను. ఇది యిరువది యొకఁడవసర్గము.

ఖరుఁడు పదునాలుగువేల రాక్షసులతోఁగూడి యుద్ధమునకు వెడలుట.

ఖరుఁ డీట్లు రాక్షసులనడుమ శూర్పణఖ తన్నవమానింపఁగా శూరుఁడు గావున క్రూరాకారుఁడై మిక్కిలియు బెడిదం బగువాక్యంబున దానితో 'నీకుఁ గలిగినయవమానముచే నా కిపుడు మితిలేనికోపము పుట్టినది. పర్వకాలమునఁ బొంగినలవణసముద్రమువలె దాని నిప్పుడు నిలుపోవ నలవి గాకున్నది. మనుష్యుఁడై యాయువు క్షీణించి యున్నరాముని పరాక్రమమును నేనెంతమాత్రమును పరకు సేయను. వాఁ డిప్పుడు తాను గావించినదుష్టకృత్యములకు ఫలముగా నాచే హతుఁడై ప్రాణములు విడువఁబోవుచున్నాఁడు. కన్నీరు తుడుచుకొనుము. తొందరపాటు విడువుము. నేను రామునిని వానితమ్మునిని యమపురికిఁ బంపెదను. రాక్షసీ! నేనుయుద్ధమందు రామునిఁ గుఠారమునఁ బంపెదను అంత వాని ప్రాణములు మందగిల్లుచుండఁగా వాని వేఁడి నెత్తురును ద్రాగఁగల'వనెను ఆ శూర్పణఖ ఖరునినోటనుండి వచ్చిన మాటకు మిక్కిలియుబ్బి, మనస్సు కుదురుగానది గాన, యారాక్షసశ్రేష్ఠుని ఖరుని మరలఁ బ్రశంసించెను అట్లది మొదట బిరుసుగా పలికి మరల బొగడఁగా ఖరుఁ డప్పుడు సేనాపతి యగుదూషణునిఁ జూచి "సౌమ్యా! రాక్షసులు పదునాలుగువేవురు నామనస్సునొప్పున నడచువారై బెడిదంపువేగము గలిగి, యుద్ధములందు వెనుదీయక, నల్లనిమబ్బుల చాయగలిగి, భయంకరులును క్రూరకర్ములు నై యున్నవారు. వారు లోకహింసయందె క్రుమ్మరుచు, బలవంతులుచు ఉగ్రప్రతాపులు నై యుందురు. పెబ్బులివలె విజృంభించుచు వికారముఖములతోఁగూడి, గర్వితులైయున్న యారాక్షసులఁ గొని సర్వవిధములఁ యుద్ధమునకుఁ గావలసినన్ని ప్రయత్నములను చేయింపుము. మఱియు నారథమును ధనుస్సును నానావిధము లయిన బాణములను ఖడ్గములను పలు

విధములయిన వాఁడియాఁకులను సమకట్టితెమ్ము * పులస్త్యవంశమునఁ బుట్టినమహాత్ములకు నందఱికిని ముందఱగా రణపండితుఁ డగునేను దుష్టుఁ డగురాముని వధించుటకుఁ బోవవలయునని యున్నాను.” అనెను. ఇట్లు వాఁడు చెప్పుచుండఁగానే, దూషణుఁడు వింతవింతరంగులు గులుకును త్తమాశ్వములు గట్టంబడి సూర్యునివలె ధగధగ మెఱయుచున్న గొప్పరథము ‘అయత్తముగా నున్నది’ యని చెప్పెను. ఆరథము మిక్కిలి పొడవై యుపరంజివికారమై రంజిలుచుండుటవలన మేరుపర్వతపు శిఖరమువలెఁ గనుపట్టుచు బంగారుచక్రములును వైడూర్యమణిమయములై నకొగలును గలిగి యిఱుకటము లేక పఱపుగా నుండెను. మంగళకరములై బంగారుమయములగు మత్స్యములును పుష్పములును వృక్షములును పర్వతములును చంద్రసూర్యులును, పక్షిసమూహములును నక్షత్రములును పలుగడలఁ గలిగి, ధ్వజములతోను ఖడ్గములతోనుగూడి, చిఱుగంటలు మురువుగులుకఁ, మేటిగుఱ్ఱములం బూన్చినయామహారథమును ఖరుఁ డారోహించెను. ఖరుఁడు రథము నెక్కుట చూడఁగానే వానిని మహాబలుఁడైన దూషణునిని భయంకరపరాక్రము లగురాక్షసులుపరివేష్టించి నిలిచిరి. ఖరుఁడు, గొప్పవిండ్లు దాల్చి బెడిదము లైనకవచములను ఆయుధములను గలిగి భయంకరము లగుధ్వజములను బట్టుకొని యున్నయారాక్షసుల నందఱిని జూచి రథముననుండియే ‘బయలుదేఱుఁ’ డని యాజ్ఞాపించెను అంత బెడిదములైన కవచములను ఆయుధములను ధ్వజములను దాల్చి యున్నయారాక్షససైన్యము మహాధ్వని గొలుపుచు మిక్కిలివేగమున జనస్థానమునుండి వెడలినది. మహాభయంకరులైనరాక్షసులు పదునాలుగు వేవురును, ఇనుపగుదియలను, ఇనుప దుడ్డుకఱ్ఱలను, మిక్కిలి వాఁడిమొన గలశూలములను, గొడ్డండ్రను, ఖడ్గములును, చక్రములును తళతళ మెఱయుచున్న తోమరములను శక్తులను భయంకరము లగునినుపగుదియలను మిక్కిలియుం బెద్దవిండ్లను గదలను కత్తులను రోఁకండ్లను, ఎనిమిదంచుల యాయుధములను కేలంబట్టి, ఖరచిత్తముచొప్పున నడచువారై జనస్థానమునుండి బయలు వెడలిరి. భయంకరపరాక్రము లగునారాక్షసులు యుద్ధాభిముఖులై యురవడించి పోవుటఁజూచి సమ్మర్దమువలన ఖరునిరథము వారికిఁగొంచెము వెనుకగాఁబోయినది. అంత సారథి ఖరుని యభిప్రాయ మెఱిఁగి యుపరంజిచే రంజితములును చిత్రవర్ణములు నగునశ్వములను శీఘ్రముగాఁ దోలెను అప్పుడు పగవారి పీచ మడఁచునాబలుజోదు, రథమును సారథి శీఘ్రముగాఁదోలఁగా ఆధ్వనిచే దిక్కులును వానిమూలలును పూరితములయినవి. మహాబలుఁ డగుఖరుఁడు పరుషముగానార్చుచు, అంతకంతకుఁ గోపముగ్గలింపఁగా

* ఇందులకు‘అగ్రే నిర్యాతు మిచ్ఛామి పౌలస్త్యానాం మహాత్మనాం। వధార్థం దుర్వినీతస్య రామస్య రణకోవిదః’అనిమూలము వాస్తవార్థము:-(రామస్య అగ్రే) రాముని ముందఱ,(పౌలస్త్యానాం రాక్షసానాం వధార్థమ్) పులస్త్యవంశ్యు లయినరాక్షసుల వధమునకుఁగాను,(నిర్యాతుమిచ్ఛామి) బయలుదేఱఁ గోరుచున్నాను. అనియర్థము:-మహేశ్వరతీర్థులు.

శత్రువులను వధించుటకై యమునివలె నురవడించుచు,ఝంఝూవాతప్రేరితమై జాళ్లు జడిగురియ నుద్యుక్తమైనమహామేఘము,తనపై నివ్యాపించియున్న మేఘమును దోలునట్లు,పేరెలుంగున సారథిని రథముఁదోలనాజ్ఞాపించెను. ఇది యిరువది రెండవసర్గము.

ఖరుఁడు యుద్ధమునకుఁ బయలుదేఱఁగా దుశ్శకునములగుట.

రాక్షససైన్యము జనస్థానమునుండి వెడలఁగానే గాడిదవంటి బూడిదవన్నెగల మహామేఘము మాసేనపయిని అమంగళకర మగు రక్తజలముఁగురిసెను. వానిరథమునకుఁ బూన్చియున్న వేగవంతము లయినగుఱ్ఱములు పోవునపుడు, అది రాజమార్గమున,సమభూమియై పుష్పములుచల్లఁబడియున్నను దైవగతిచేఁ బడినవి. సూర్యునిచుట్టును నల్లనై యోరలందు మాత్రము రక్తవర్ణముగలిగి చక్రాకారమైనకొఱవివలె నున్నగాలిగుడి కలిగినది.అంత పెద్దకాయము గలదై బెసిదముగానున్న యొకగ్రద్ద, బంగారుదండము గలిగి మిక్కిలిపొడవై యున్న ధ్వజము నాక్రమించి నిలిచెను. మాంసభక్షకములయినమృగపక్షులు జనస్థానసమీపమునఁజేరి నానావిధముల వికారముగాను పరుషముగాను నఱచినవి. నక్కలు సూర్యుఁడు వెలుఁగుచున్నదిక్కునఁజేరి, భయంకరములై పేరెలుంగున రాక్షసుల కమంగళసూచకముగా నఱచినవి. బ్రద్దలు వాఱినకొండలవలె గండుమీఱుచు బెడిదముగా గండరించు,మేఘములు నెత్తురువంటిజలమును వర్షించుచు, ఆకాశమంతయు నిరవకాశము గావించినవి. చీఁకటి భయంకరమై గగ్గురుపుట్టించుచు మిక్కుటముగాఁ గ్రమ్మినది.దిక్కులుగాని విదిక్కులుగాని యెంతమాత్రమును ప్రకాశింపకుండెను.సంధ్యాకాలము రాకమునుపే నెత్తురువంటిరంగు గలసంజ యుదరినది.అప్పుడు భయంకరములై నక్రూరమృగములును పక్షులును రాపులుఁగులును నక్కలును గద్దలును ఖరుని దిక్కుమొగమై భయము సూచించుచు నఱచినవి.ఏవి తోఁచెంచు నేని యుద్ధమునఁ దప్పక యమంగళము గలుగునో, మఱి భయమునకు సూచకములగునో, అట్టి నక్కలు సైన్యమున కెదురుగా నోటనుండి నిప్పుసెగ లురుల నఱచినవి. సూర్యుని సమీపమున నినుపగుదియవంటి నల్లనిమానిసిమొండెము ఒకటి చూపట్టినవి. రాహువు పున్నమగాని యమావాస్యగాని కానికాలమున సూర్యుని గ్రసించెను. వాయువు మహావేగమున ప్రతికూలముగా వీచెను. సూర్యుండు కాంతిగుందినవాఁడయ్యె. పట్టపగటనే నక్షత్రములు మిడుఁగురుబుర్వులవలె నుదయించినవి. ఆసమయమందు తామరకొలఁకులు, మత్స్యములును జలపక్షులును జలముల నడఁగఁగా, తామరలెండఁగా, కాంతిహీనములై యుండెను. వృక్షములు, పుష్పములును ఫలములును లేకుండెను. ఆ రాక్షససేనయందు గాలిలేకయే మేఘమువలె ధూసరవర్ణము గలదుమ్ము రేఁగినది. గోరువంకలు వీచి కూచియని పరుసుగాఁ గూయుచుండినవి. పిడుగులు చూపఱకు మహాభయంకరములై మిక్కుటపుఁగాంతితో మిఱుమిట్లు గొలుపుచుఁబడియె. పర్వతములతోను వనములతోను భూమియంతయు నల్లలాడెను. బుద్ధిమంతుఁడగు

ఖరుఁడు రథముపైఁ గూర్చుండి గర్జించుచుండఁగా వాని యెడమభుజ మదిరిపడి. వాని కంఠధ్వనియు డగ్గుత్తికపడి తడఁబడసాఁగినది. ఖరుఁడును నాలుగుప్రక్కలఁ జూచినప్పుడు నిర్నిమిత్తముగా వానికన్నులనుండి నీళ్లుగాఱినవి. వానికి నెత్తియం దొకవిధమైన వికారముగలిగెను. అయినను వాఁడు యుద్ధముసేయవలయు ననెడిమోహమును విడిచినవాఁడు గాఁడు. అప్పుడు ఖరుఁడు భయంకరము లైనయీ యుత్పాతములు ఉదయించుటంగాంచి పకపకనవ్వుచు రాక్షసుల నందఱిని జూచి "ఇప్పుడు భయంకరములై యుదయించుచున్న యీ మహోత్పాతములను నేను పరాక్రమబలమున, బలవంతుఁడు బలహీనులను తృణీకరించునట్లు, ఎంతమాత్రమును సరకుసేయను. నేను కోపించితినా, వాఁడిబాణములువైచి నక్షత్రములనుగూడ నాకాశమునుండి పడఁద్రోయుదును; మృత్యువునకుఁగూడ మరణముగలిగింతును నేను కఱకుబాణములచే బలగర్వితుఁ డైనరామునిని వానితమ్ముని లక్ష్మణునిని వధింపక మరలివచ్చుటలేదు. నాయప్పసెల్లెలు శూర్పణఖయు నారామలక్ష్మణుల రుధిరముద్రావి తనకోర్కె నీడేర్చుకొనుఁగాక. ఆబిడకొఱకే కదా యిప్పు డాసీతారామలక్ష్మణులకు చేటు వాటిల్లినది. ఇంతవఱకును నాకెన్నఁడుగాని యెచ్చటనేని పరాజయము కలిగినదిలేదు. ఇది మీకును జక్కఁగా దెలిసినదే కదా! నే నబద్ధము చెప్పలేదు. నేను కోపింతునేని యుద్ధమునందు, మత్తిల్లిన యైరావతముపైఁ గూర్చుండిన వజ్రహస్తుఁడగు దేవేంద్రునేని వధించి వుత్తును. ఇంక నాకుచ్ఛితంపుమనుష్యులగు రామలక్ష్మణులవిషయము చెప్పనేల?" అనెను. ఆసైన్యమునందలి రాక్షసులందఱును ఖరుని గర్జిల్లుమాటవిని మృత్యుపాశవశంగతులు గావున పరమసంతుష్టులైరి. మహాత్ము లగుఋషులును దేవతలును గంధర్వులును సిద్ధులును చారణులును యుద్ధమును జూడఁ గోరి యచ్చటికివచ్చిరి. పుణ్యాకర్మ లయినయీ దేవర్షులును గంధర్వులును చారణులును అచ్చటికివచ్చి యొక్కటిగాఁగూడి యొండొరులతో 'గోవులకును బ్రాహ్మణులకును లోకహితముగోరు మహాత్ములకును మంగళమగుఁగాక. చక్రపాణి యగువిష్ణుఁడు యుద్ధమున నసురులనందఱిని జయించినట్లు, రాముఁడు యుద్ధమునఁ బులస్త్యవంశ్యు లయినరాక్షసుల నందఱిని జయించుఁగాక' యని చెప్పుకొనిరి. ఆమహర్షులును దేవతలును యుద్ధమును జూచు వేడుకలతోడ విమానారూఢు లయి 'గోబ్రాహ్మణులకు మంగళము కలుగుఁగాక' యని యీమున్నగుమాటలం జెప్పికొనుచు గతాయుష్కు లగునారాక్షసులసైన్యమును గాంచిరి. భయంకరసేనాపరివృతుఁ డైనఖరుఁడు రథమునెక్కి వేగమున వెడలెను. వాఁడు వెడలుటంజూచి రాక్షసులందఱును వెడలిరి. శ్యేనగామియు, పృథుగ్రీవుఁడును, యజ్ఞశత్రుఁడును, విహంగముఁడును, దుర్జయుఁడును, కరవీరాక్షుఁడును, పరుషుఁడును, కాలకార్ముకుఁడును, మేఘమాలియు, మహామాలియు, సర్పముఖుఁడును, రుధిరాశనుఁడును, మహాపరాక్రము లయినయీపన్నిరువురు రాక్షసులు ఖరునిం బరివేష్టించి వెడలిరి. మహాకపాలియు, స్థూలాక్షుఁడును, ప్రమాథియు, త్రిశిరుఁడును, అను నలువురు

సేనాపతులు దూషణునిం బరివేష్టించి తరలిరి. భయంకరవేగులై, మహాబలశాలులగు రాక్షసవీరు లందఱును యుద్ధోత్సాహం బొప్ప, అంగారకాదిగ్రహములు చంద్రసూర్యులం బొందునట్లు, ఆ రామలక్ష్మణులయొద్దకుం బోయిరి. ఇది యిరువదిమూఁడవ సర్గము.

రాముఁడు జయసూచకములైనశుభనిమిత్తములం గాంచి సీతను గొండగుహయందుఁ బదిలముగానుంచుకొని తాఁ
బయుండ లక్ష్మణుని నియోగించి యుద్ధసన్నద్ధుఁడగుట.
రాక్షససైన్యము రాముని సమీపించుట.

భయంకరపరాక్రముఁ డగుఖరుఁడు రామునియాశ్రమమునకుఁ బయనమై వచ్చుచుండఁగా, రాముఁడు లక్ష్మణుఁడును మున్ను రూపింపఁబడినయుత్పాతముల నే కాంచిరి. రాముఁడు, మిక్కిలి బెడిదములై గగుర్పుట్టించుచు జనులకుఁ గీడుఁ గావించునట్టి యుత్పాతములు పొడసూపుటం గాంచి లక్ష్మణునిఁజూచి 'మహాబాహూ! సమస్తరాక్షసులను సంహరించుటకై సమస్తభూతసంహారకరముగా నీమహోత్పాతములు పొడసూపినవి; చూడుము. కటువులై గాడిదవన్నె గలయీమేఘములు రక్తధారలుగురియుచు మహాధ్వని గలుగునట్లు గర్జించుచు నాకాశంబునం జెరలాడుచున్నవి. లక్ష్మణా! నాబాణములన్నియును పొగగ్రాజుచు యుద్ధముగోరుచున్నవి. బంగారుపూఁతలు గలపిడిపట్లతోఁ దళతళలాడునాధనువులు యుద్ధంపుతమకంబున పొరలుచున్నవి ఇప్పుడు కూయుచున్న వనచరములైన పక్షులనుజూడఁగా ముందు మనకు భయమును ప్రాణసంశయమును గలుగునని తోఁచుచున్నది. మహాయుద్ధమునూత్రము జరుగును. ఇందులకు సందేహములేదు నాకుడిభుజము మాటిమాటికి నదరుచుండుటవలన నిది తెలియవచ్చినది. శూరా! ఇంక శీఘ్రముగానే మనకు జయమును శత్రువునకు పరాజయమును గలుగును. నీమొగమును గాంతి దళుకొత్తుచు ప్రసన్నముగా చూపట్టుచున్నది. లక్ష్మణా! యుద్ధమునచ్చినపుడు ఎవ్వరిముఖము కాంతిహీన మగునో వారికిఁ బ్రాణహాని కలుగును. ఇవిగో రాక్షసుల సింహనాదములును భేరీధ్వనులును, మహాభయంకరముగా మనచెవులకు వినవచ్చుచున్నవి. ఆపద వచ్చునేమోయని భయపడువాఁడును, మంగళముగోరువాఁడును పండితుఁడునగు పురుషుఁడు, ఆపద వచ్చుటకుమునుపే దానికి ప్రతీకారము సేయవలయును. కాఁబట్టి నీవు వింటిని బాణములనుదాల్చి సీతం దోడ్కొని, దుర్గమము లయినవృక్షములచేఁ గప్పంబడినగుహం బ్రవేశించి కాచియుండుము. లక్ష్మణా! నీవీమాట కడ్డము చెప్పవలదు. నాపాదములయాన, జాగుసేయవలదు. శీఘ్రముగాఁబొమ్ము. నీవును శూరుఁడవు; బలవంతుఁడవు; ఈరాక్షసులనందఱను వధింపఁజాలుదువు. ఇందులకు సందియము లేదు. అయితే నేనే యీరాక్షసులనెల్ల వధింపఁ దలఁచియున్నాను' అనిచెప్పెను. ల

క్ష్మణుఁడు రామునిమాటనువిని వింటిని బాణములను దాల్చి సీతందోడ్కొని దుర్గమం బయినగుహా నాశ్రయించెను. లక్ష్మణుఁ డట్లు సీతతోఁగూడ గుహను ప్రవేశించి నంత రాముఁడు 'ఆ! మంచియుపాయము తోఁచినది. లక్ష్మణుఁడు చెప్పినపని చక్కఁగాఁ జేసినాఁడు' అని మేన కవచము దొడిగెను. అగ్నివలె ధగధగ మెఱయు చున్న కవచమున నలంకృతుఁడై రాముఁడు చీఁకటియందుఁ బొగలేక మండుచున్న యగ్నిహోత్రమువలెం బ్రకాశించుచుండెను. ఆ వీర్యవంతుఁడు తనగొప్పవింటిని బాణములను దీసికొని యల్లెత్రాటిచప్పుళ్లచే దిక్కులు పిక్కటిల్లఁ జేయుచు నచ్చటనుండెను. అంత మహాత్ములయిన దేవతలును, గంధర్వులును, సిద్ధులును, చారణులును యుద్ధముఁ జూచుకోరికలతో నచ్చటికి వచ్చి కూడిరి. ముల్లోకంబుల మహాత్ములును పుణ్యకర్ములును బ్రహ్మర్షి ప్రవరులు నగుఋషులు నచ్చోటికి విచ్చేసి యందఱును జేరి యొండొరులతో 'గోవులకును బ్రాహ్మణులకును లోకానుకూలురైనవారికిని మంగళమగుఁగాక. చక్రహస్తుఁడైనవిష్ణుదేవుఁడు యుద్ధమున సమస్తరాక్షసవీరులను జయించి నట్లు రాముఁడును యుద్ధమున పులస్త్యవంశ్యు లగురాక్షసులనెల్ల జయించుఁగాక' యని చెప్పుకొనిరి. ఇట్లు వారు చెప్పి మరల నొండొరులంజూచి 'భయంకరకర్ములగు రాక్షసులు పదునాలుగువేవు రున్నవారు. ధర్మాత్ముఁ డగురాముఁడో ఒక్కఁడే. యుద్ధమెట్లు జరుగును' అని గుజగుజలు వోయిరి. ఇట్లు దేవత్వము నొందినరాజర్షులును, సిద్ధులును, బ్రహ్మర్షులును, దేవతలును, తమతమ పరికరముతో యుద్ధమును జూచుకుతూహలమున విమానారూఢులై యాకాశమున నుండిరి. అప్పుడు అత్యంతమైన తేజమావేశింపఁగా యుద్ధాగ్రంబున నున్నరామునిఁజూచి సమస్తభూతములును భయమున కొందలపడినవి. సహజముగా నెవ్వరికిఁగాని నొవ్వుకలిగించుకార్యములు చేయని రాముని మొనలేని యాకారము *అప్పుడు మహాత్ముఁడగురుద్రుఁడు క్రుద్ధుఁడైనప్పటి యాకారముపగిది నతిభయంకరముగానుండెను (ఇట్లు దేవతలును గంధర్వులును చారణులును చెప్పుకొనుచుండఁగానే) యంత రాక్షససైన్యము గంభీరధ్వనులు సెలంగఁ బెడిదము లగుకవచములును ఆయుధములును ధ్వజములును దాల్చి నలుగడలం గ్రమ్మి రాఁజూపట్టెను. వారు సింహనాదములు సేయుచు ఒండొరులనుజూచి 'నేను నేనుజయించెదను' అని బిగ్గఱగాగర్జిలుచు, నారి మొరయించుచు, మిక్కిలియు మత్తిల్లి మీఁదికి నిక్కుచును, బిగ్గఱగా గుంజనధ్వనులు గావించుచును, భేరులు వాయించుచును, గ్రమ్ముకొనఁగా వారలవలని యాతుములధ్వని యావనమంతయు నిండి చెలంగిన

---

*ప్రళయకాలరుద్రునివంటిరూపమే ఖరాదివధార్థ ముద్యుక్తుఁడైనరామునికిఁ గలిగెను. ఇందులకు స్కాందమున 'రుద్రతేజో విలసితం దృష్ట్వా రామకళేబరం| శంఖం చక్రంచ శూలంచ పినాకం ఖేటమేవచ| ఖట్వాంగం ఘంటాం డమరుం బాణపాశాంకుశం తథా| చాపం వజ్రంచ ఖడ్గంచ పరశుం త్రాసనాకారణమ్|| జటాశ్శియంచ గంగాంచ దదృశుః సిద్ధచారణాః' అని సిద్ధచారణులు రామునియందు ప్రళయకాలరుద్రుని చిహ్నములన్నియుఁ గాంచిరనియున్నది—మహేశ్వరతీర్థులు.

డి. అడవిలో చరించుక్రూరజంతువులును, ఆధ్వనికి బెదరి, తిరిగిచూడక నిశ్శబ్దముగానున్నస్థలమునకుఁ బాఱిపోయినవి. ఆసైన్యము నానావిధాయుధముల ధరించి యితరులకు దుష్ప్రవేశమై సముద్రమునవలెఁ జెలంగుచు భయంకరమై రాముని సమీపించి నదయ్యె. రాముఁడు రణకర్మమునం బండితుండుగావున నలుప్రక్కల దృష్టిఁ బఱపి యుద్ధమునకై సన్నద్ధముగా వచ్చి యున్నఖరసైన్యమును జూచెను రాముఁడు బెడిదంబగువింటినిబట్టి యమ్ములపొదులనుండి బాణములను దీసి కొంత బాణవిసర్జనము గావించి సమస్తరాక్షసవధమునకై తీవ్రంబగుకోపంబు నవలంబించినవాఁడయ్యె. అట్లు రాముఁడు క్రుద్ధుఁడై ప్రళయకాలాగ్నివలెఁ దేఱి చూడ నలవిగాక తేజరిల్లుచుండెను. అట్లు తేజం బావేశింప దుర్నిరీక్ష్యుఁడై వెలుంగు చున్నరామునిఁజూచి వనదేవతలు భయంబునఁ బాఱిపోయిరి. అప్పుడు రాక్షసవధార్థమట్లు క్రుద్ధుఁడైనరాముని యాకారము దక్షునియజ్ఞమును ధ్వంసముసేయఁ గ్రుద్ధుఁడైనరుద్రునియాకారమునవలె నతిభయంకరముగా చూపట్టెను. అట్లు యుద్ధాగ్రమున నిలుచుండి దుర్నిరీక్షతేజుఁడై యున్నరాముం జూచి సమస్తభూతములును భయార్తములై పరుగిడినవి. విండ్లను ఆభరణములును ధ్వజములనుదాల్చి †అగ్నివలె ధగధగలాడు కవచములనుదొడిగి యారాక్షససైన్యమును, సూర్యోదయమున సూర్యకిరణంబులం గ్రాలుచు నింద్రధనువునను ఉత్పాతధ్వజములను రాజిలుచుండునీలమేఘసమూహమువలెఁ బ్రకాశించుచుండెను. ఇది యిరువదినాలుగవసర్గము.

{ రామునకు రాక్షసులతోడితుములయుద్ధము; రామునిగాంధర్వాస్త్రప్రయోగము; రాక్షసులచిత్రవధము. }

ఖరుఁడు తనపురస్సరులతోఁగూడ రామాశ్రమమునకు వచ్చి విల్లు గయికొని క్రుద్ధుఁడై, పగవారిఁజీల్చ నడంచు వీరలలాము రాముం జూచెను. వాఁడు రామునిఁ జూచి వింటిని పరుషముగా మ్రోయించుచు బాణముఁగూర్చి రామునికభిముఖముగాఁ దోలుమని సారథికాజ్ఞ యిచ్చెను. ఆసారథియు ఖరునియాజ్ఞ చొప్పున, గుఱ్ఱములను, మహాబాహుఁడగు రాముఁడు తానొక్కఁడె వింటిని విదుల్చుచు నెలకొనియున్నస్థలమునకుఁ దోలెను. ఆఖరుఁడట్లు రామునిపయికి నడరుటఁ జూడఁగానే యతనిమంత్రులగు శ్యేనగామి మొదలగురాక్షసు లందఱును మహాధ్వనిగలుగ సింహనాదములు సేయుచు వానిం బరివేష్టించిపోయిరి. నక్షత్రములనడుమ నుదితుండైన యంగారకుఁడు ప్రకాశించునట్లు, ఆ రాక్షసులనడుమ రథగతుఁడగుఖరుఁడు తేజరిల్లెను. అంత ఖరుఁడు యుద్ధమునకుఁ దొడఁగి యప్రతిమ తేజమున రాజిలుచున్నరాముని వేయిబా

---

† ఇట రాక్షసులకును నీలమేఘములకును సామ్యమునందు అగ్నివలె మెఱుఁగు లడరించుకవచములకును సూర్యకిరణములకును, విండ్లకును ఇంద్రధనుస్సునకును, ధ్వజములకును ఉత్పాతసూచకముగా మేఘములం దోఁచు ధ్వజములకును, వరుసగా సామ్యము దెలియునది.

ణములు వైచి నొప్పించి పెనుచప్పుడుగా నార్చెను. అంత రాక్షసులందఱును కుపితు లగుచు, భయంకరధనుర్ధరుఁడై జయింప నలవిగాకున్న రాముని మీఁద నానావిధము లయిన యాయుధములం గురియించిరి. రాక్షసులు క్రోధమున యుద్ధంబున మాఱ్కొని ముద్గరములు పట్టిసములు శూలములు ప్రాసములు ఖడ్గములు గొడ్డండ్రు మున్నగు నాయుధంబులచేత రాముని బ్రహరించిరి. మహాపరాక్రమశాలు లగు నా రాక్షసులు మేఘములఁబోలెఁ గారుకొనుచు బిట్టుగా నార్చుచు యుద్ధమున రాముని వధింపఁగోరి కొందఱు రథముల నెక్కియు కొందఱు గుఱ్ఱముల నారోహించియుఁ గొందఱు పర్వతశిఖరాకారము లైన గజములపైనుండియు రాముని నెదుర్కొని పైఁ బఱతెంచిరి. ఆ రాక్షససమూహములు, మేఘములు గొప్పపర్వతముపయిని జలధారలు వర్షించునట్లు, రామునిపయిని బాణవర్షము గురియించిరి. రాముఁ డప్పుడు భయంకరము లగు రాక్షసగణములు చుట్టు గ్రమ్ముకొనఁగా నుల్లసిలుచుండెను. సముద్రమునందు నదీప్రవాహములు సేరి మాయునట్లు, ఆ రాక్షసులు ప్రయోగించిన యాయుధము లన్నియు రాముని బాణములఁ దాఁకి రూపుమాసినవి. ఆ రాముఁడు భయంకరము లయిన యా రాక్షసప్రహారణములవలన భిన్నగాత్రుఁ డయ్యెను, పిడుగులు మెఱుంగు లడరించుచుఁ బెక్కులు పడినను చలింపని మహాపర్వతమువలె, బాధ నొందినవాఁడు గాఁడయ్యె. ఆ రాముఁడు తన యవయవము లన్నిటను బాణములు గ్రుచ్చుకొనఁగా నెత్తుటఁ దొప్పదోగి సంజెమబ్బులచే నావరింపఁబడిన సూర్యునివలెఁ బ్రకాశించుచుండెను. అప్పుడు దేవతలును గంధర్వులును సిద్ధులును పరమర్షులును, రాముఁ డొక్కఁడు పెక్కువేవురు రాక్షసులతో మాఱ్కొనుటను జూచి విషాదము నొందిరి. అంత రాముఁడు మిక్కిలియుఁ గుపితుఁడై కోదండంబు మండలాకారముగా వంచి నందలకొలఁదిని వేనవేలుగాను అర్ధచంద్రాగ్రములైన బాణములను బ్రయోగించెను. రాముండు రణమునందు నివారింపనలవి గానివియు, దుస్సహములునై యమదండములం బోలి గుఱి దప్పక నిగుడు బాణంబులఁ బెక్కింటి నవలీలఁ బ్రయోగించిన వాఁడయ్యె. రాముఁ డట్లు రాక్షససైన్యములపయి నవలీలగా వైచిన బాణములు యమప్రయుక్తములైన పాశములవలె యుద్ధమున రాక్షసుల ప్రాణముల నెల్లఁ గొనెను. ఆ బాణములు రాక్షసదేహములను భేదించి* నెత్తుటఁ దడిసి యాకాశంబున కెగసి మండుచున్న యగ్నులవలె తేజంబునఁ బ్రకాశించుచుఁ గనిపించినవి. అప్పుడు మండలాకారమై యున్న రాముని వింటినుండి మిక్కిలి యుగ్రములై లెక్కపెట్టనలవి గాని బాణములు వెడలి రాక్షసుల ప్రాణముల నపహరించినవి. రాముఁడు యుద్ధమున రాక్షసుల ధనుస్సులను ధ్వజముల కొనలను, కవచములను శిరములను, కడియములతోఁ గూడిన బాహువులను ఏనుఁగు తొండములవంటి తొడలను వందలకొలఁదిని వేనవేలుగను వాఁడి బాణంబులఁ ఖండించె. రాముఁ డట్లు యుద్ధమున, బంగారపుజీని మొదలగువాని

* నెత్తుటం దడియుటచేత మండుచున్న యగ్నితో సాదృశ్యము చెప్పఁబడినదని తెలియునది.

చే నాయత్తములై సారథియుక్తములై రథములకుఁ బూన్పంబడియున్న గుఱ్ఱములను మావటీలతోఁగూడిన యేనుంగులను, రౌతులతోఁగూడిన గుఱ్ఱములను, కాలిబంటులను, దునుమాడి యమపురికిఁబంపెను. అంత రాక్షసు లట్లు వాఁడిమొగములగల నాళీక (తూండ్ల) బాణములచేతను, ఇనుపబాణములచేతను కర్ణిబాణములచేతను భిన్నులగుచు నోర్వఁజాలక భయంకరముగా నార్తస్వరంబున నఱచిరి. అట్లు రాముండు మర్మములు గాఁడ నేసిన వాఁడిబాణములచేత నాసైన్యమునొచ్చి, యెండినవనము కార్చిచ్చుచేఁ గాలినట్లు, మిక్కిలియు వ్యథచెందెనుగాని కొంచెమైనను సుఖముగానదయ్యెను. భయంకరబలశాలులును శూరులు నగు రాక్షసులుగొందఱు రామునకెదురుగాఁ బోయి యుత్తమము లయినశూలములు ఖడ్గములు గొడ్డండ్రు మొదలయిన యాయుధములను నతనిపైవైచిరి. మహాబాహుఁడగు రాముఁడు బాణములచే నారాక్షసులు ప్రయోగించిన యాయుధములను వారించి యుద్ధంబున వారికంఠములను దునుమాడి ప్రాణములను గొన్నవాఁడయ్యె. ఆ రాక్షసులు తలలుదెగియు, కవచంబులును విండ్లును తుంటెములయ్యు, గరుడుని ఱెక్కలగాలిచే వృక్షంబులు భూమిపయిని ద్రెళ్లినట్లు, నేలంగూలిరి వారలలోఁ జావఁగా మిగిలిన రాక్షసులు, రామబాణంబులు గాఁడ దుఃఖితులయి కావుకావుమని శరణార్థులై ఖరునియొద్దకుఁ బాఱిరి దూషణుఁడు వారినందఱినిమరలఁ గూర్చి తోఁడ్కొని యాశ్వాసించి క్రుద్ధుండై, రుద్రునిపైకిఁబోవు యమునివలె, రామునిపైఁ దలపడెను. ఆ రాక్షసులందఱును మరలినవారై దూషణుని నండగొని యాయుధములన్నియు నష్టప్రాయము లగుటవలన సాలవృక్షములను తాళవృక్షములను ఆయుధములుగాఁగొని రామునిపైకి నడరిరి. రాక్షసులు శూలములను ముద్గరములను చేతంబాల్చియు విండ్లనిగొనియు బహుబలులుగావున యుద్ధమున రామునిపై బాణవర్షములను ఆయుధవర్షములను వృక్షవర్షములను శిలావర్షములనును గురియించుచుండిరి. అప్పుడు మరల రామునకును ఆరాక్షసులకును మిక్కిలియద్భుతముగాను గగుర్పుట్టించునట్లతి భయంకరముగాను బాణయుద్ధము జరిగెను. ఆరాక్షసులు కుపితులై మరల రాముని నలుగడలం గ్రమ్ముకొనిరి. మహాబలుఁడగు రాముఁడు ఆరాక్షసులు ప్రాసములుగొని బాణవర్షములు గలయ వర్షించుచు దిక్కులను విదిక్కులను నావరించియుండుటను జూచి భయంకరముగా సింహనాదము సేసి మిక్కిలియు భాస్వరమగు గాంధర్వాస్త్రమును రాక్షసులపైఁ బ్రయోగించెను. అంత గుడునువడియున్న రాముని వింటినుండి వేలకొలఁదిని బాణములు వెలువడెను. దానినుండి వెడలివచ్చిన బాణంబులచే దశదిశలును గప్పంబడినవి. రామబాణపీడితు లగు నారాక్షసులు అతండు వాఁడిదంపుబాణములను దీయుటగాని బాణములవిడుచుటగాని వింటినాకర్షించుటగాని గానఁజాలరైరి; కాని శరాణములం బీడితులగుచుమాత్రముండిరి. బాణము లవ్వారిగా నిగిడి, చీఁకటివలె గ్రమ్మి సూర్యునితోఁగూడ నాకాశమునంతయు నావరించెను. రాముఁడాబాణములను గ్రక్కుచుండునట్లు చూపట్టుచుండెను. రాముఁడు లెక్కలేని బాణము

లవ్వారిగా నొక్కుమ్మడిని బ్రయోగించులాఘవాతిశయమువలనను వేగాతిశయమువల
నను రాక్షసులు నేకకాలమున గుంపులుగుంపులుగా బడుచున్నవారును, ఒక్కుమ్మడి
ని మిక్కిలియు గుంపులుగా వధింపఁబడుచున్నవారును, ఉద్వేత్తుగా వివశులై నేలంబడి
యున్నవారునయిరి. కాఁబట్టి వారిచే నాయుద్ధభూమియంతయు నెరసి బెరసి యుండెను.
ఆయుద్ధమునం దచ్చటచ్చట రాక్షసులుగొందఱు కేవలముకొట్టుపడియు, మఱికొం
దఱు పిడుగుపై పడినట్లు భయమున నేలంబడియు, కొందఱు కుత్తుకను గొఱప్రాణములు
గలిగియుఁ, గొందఱు రెండుగాఁద్రుంపఁబడియుఁ,గొందఱు అవయవములు తుండింపఁ
బడియుఁ, గొందఱు పొట్టమొదలుగాఁ గుత్తుకవఱకుఁ జీల్పఁబడియు, వేనవేలుగాఁగూ
లి గనుపట్టుచుండిరి. రాముని బాణములచే తుంచింపఁబడినతలగుడ్డలతోడి తలలును,
పట్టితలలును, బాహుపురులచే నలంకృతము లయిన బాహువులును, నానావిధాలంకా
రములైన చల్లాడములతోడితొడలును, కటకములతోడిజానువులును పలువిధములు
గా భిన్నములయిన నానావిధము లగుగుఱ్ఱములును, మేటియేనుఁగులును, రథములు
ను, విచ్ఛిన్నములైన పలుదెఱంగుల చామరములును,వీవనలును, గుబ్బగొడుగులును,
ధ్వజములును, ఖండితములైన వింతవింత లగుశూలములును, పట్టిసములును, ఖడ్గ
ములును, ప్రాసములును, చెల్లచెదరయిన గొడ్డండ్లును,పలుదునియలుగా చూర్ణితము
లయిన శిలలును, చిత్రము లగుశరీరములును, ఆయుద్ధభూమిని వ్యాపించియుండఁగా
నదిచూడ భయంకరముగానుండెను. ఇది యిరువదియైదవసర్గము.

దూషణాదివధము.

మహాబాహుఁ డగుదూషణుఁడు తన సైన్యమునంతయు రాముఁడు హతముఁ
గావించుచుండుటం జూచి, బెడిదంపువేగము గలవారు గాన దురాసదులై యుద్ధంబు
న వెనుదీసి పోవనియైదువేలరాక్షసులను రామునిపైఁ దలపడ నాజ్ఞాపించెను. వారు
రాముని నలుప్రక్కలను గ్రమ్మి శూలములును పట్టిసములును ఖడ్గములును శిలావ
ర్షములును వృక్షములును బాణవర్షములును, తెఱపి లేకుండునట్లుగాఁ గురియించిరి.
రాముఁడు ధర్మంబున యుద్ధముసేయువాఁడు గనుక నెదిరి ప్రాణంబులను దీయున
ట్టి యాగొప్పవృక్షవర్షమును శిలావర్షమును వాఁడిబాణములువైచి నివారించెను.
రాముఁడు, ఆఁబోతు కన్నుమూసికొని యెంతటివానినుగాని సరకుసేయకుండునట్లు,
రాక్షసులు గురియునావర్షమును సరకుసేయక గయికొని సమస్తరాక్షసులను వధిం
చుటకై కోపము మిక్కిలియుఁ బూనినవాఁడయ్యె. అంత రాముఁడు, కోపముపైకొ
నఁగా, తేజంబున మిక్కిలియు వెలుంగుచు దూషణసహితమగు నారాక్షససైన్యము
పైనంతయు నలుగడల బాణముల బఱపినవాఁడయ్యె.అంత శత్రుదూషణుఁడగు సేనా
పతి యాదూషణుఁడు క్రుద్ధుఁడై పిడుగులంబోనియుగ్రబాణములను రామునిపైఁ బఱ
పెను. పిదప వీరుఁడు రాముఁడును యుద్ధమున నొక్కక్షత్రివాతియయ్యున నాదూషణుని

పెనువింటిని ఖండించి నాలుగుబాణంబులచే వానిగుఱ్ఱముల నాలుగింటిని గూలనే సెను. రాముఁ డట్లు వాఁడిబాణములచే గుఱ్ఱములను జంపి యొక యర్ధచంద్రబాణము న సారథిశిరముఁ ద్రుంచి యంతంబోక యా దూషణునిఱొమ్మున మూఁడమ్ములు వైచి నొప్పించెను. దూషణుఁ డట్లు విల్లువిఱిగి విరథుఁడై గుఱ్ఱములును గూలి సారథియు హతుండు గాఁగా నంత పర్వతశిఖరమువలె చూడ గరుపుట్టించునట్టిగొప్పపరిఘ ముఁ గేలం బూనెను. ఆపరిఘము బంగారుకట్లచేఁ జుట్టంబడి కఱకు లయినయినుపమే కులు నాటిసినదై వజ్రమణులవలెను వజ్రాయుధమువలెను బిఱుసుగాఁ దాఁకుచు, పెక్కుదేవసైన్యంబుల మర్దించియు పగవారి మేదస్సులం దోఁగియు శత్రుపురద్వా రముల బదలుపఱిచియు మెఱయుచుండునది. క్రూరకర్ముఁ డగునారాక్షసుఁడు మహా సర్పముంబోనియాపరిఘమును జేకొని యుద్ధమున రామునిపయికిం బోయెను. రా ముఁడట్లు దూషణుఁడు పరిఘమును జేతంబట్టి తనపయికి వచ్చుచుండుటం జూచి రెండు బాణములు వేసి బిరుదభూషణాలంకృతము లయిననాని బాహువులను ద్రుంచెను. రణా గ్రమున వాని చేతులు రెండును ఖండింపఁబడఁగా వెనుకోలఁదిగా నుండు వానిపరిఘము జాఱినదై, యుత్సవాంతమున నింద్రధ్వజము పడునట్లు, ముందఱ పడెను. అట్లువాఁడు రెండుచేతులును తెగి, రెండుకొమ్ములును తెగినధీరగజమువలె, నేలఁగూలెను. దూ షణుఁడట్లు యుద్ధమున హతుఁడై పుడమిని ద్రెళ్లుటం జూచి సమస్తభూతములును కా కుత్థ్సుని రాముని బాగుబాగని ప్రశంసించినవి. ఇంతలో మహాకపాలుఁడును స్థూలా క్షుఁడును, మహాబలుఁ డగుప్రమాథియు ననుముగ్గురురాక్షసులు మృత్యుపాశబద్ధు లగుటం జేసి క్రుద్ధులై యొక్కుమ్మడిగా రామునిపైకి నడచిరి. మహాకపాలుఁడు విశాలమగు శూలమును స్థూలాక్షుఁడు పట్టిసమును ప్రమాథి పరశ్వథమును చేకొని దలపడిరి. రాముఁడు వారు ముగ్గురును తనపైకి వచ్చుటం జూచి, యతిథులు వచ్చినచో వారికి నర్ఘ్యాదులిచ్చునట్లు, శీఘ్రముగా నారాక్షసులను వాఁడిమొనలుగల బాణంబులం బ్ర యోగించి ప్రతిగ్రహించెను. రాముఁడు మేటిబాణములు వైచి మహాకపాలుని శిరసు ఖండించెను. లెక్కలేనిబాణములు వైచి ప్రమాథిశరీరమును పెక్కుతునియ లు గావింపఁగా వాఁడు పెక్కుకొమ్మలతోఁ గూడినమహావృక్షమువలె నేలఁగూ లెను. రాముఁడు స్థూలాక్షుని కన్నులనిండ కఱకుబాణములు వైచెను. మఱియు కు పితుఁడై దూషణుని వెంబడించి వచ్చినయైదువేలరాక్షసుల నయిదువేల బాణముల చే క్షణమున యమపురికిఁబంపెను. దూషణుఁడును వాని వెంటఁ బోయినవారును ని హతు లగుటం జూచి ఖరుఁడు క్రుద్ధుఁడై మహాబలు లగుతన సేనాధ్యక్షులను జూచి 'చూచితిరా! ఈ దూషణుఁడును వీని వెంటఁబోయినవారును రామునిచే హతులైరి. రాక్షసులారా! మీరందఱును గొప్పసైన్యముతోఁ గూడి నానావిధరూపంబులైన యాయుధములనుగొని కుత్సితమనుష్యుఁ డగురామునితో యుద్ధముగావించి వానిని బట్టి వధింపుఁడు' అని యాజ్ఞాపించెను. ఇట్లు ఖరుఁ డానతిచ్చి తానును రామునిమీఁది కే

పోయెను. శ్యేనగామియు, పృథుగ్రీవుఁడును, యజ్ఞశత్రుఁడును, విహంగముఁడును, దుర్జయుఁడును, కరవీరాక్షుఁడును, పరుషుఁడును, కాలకార్ముకుఁడును, మేఘమాలియు, మహామాలియు, సర్పాస్యుఁడును, రుధిరాశనుఁడును, అను మహావీర్యులగు నీ సేనాధ్యక్షులు పన్నిద్దరు సేనాసమేతులై వాఁడిబాణముల నేయుచు రామునిమీఁదికే యడరిరి. అంత రాముఁడు మహాతేజుండుగావున బంగరుచేతను వజ్రమణులచేతను నలంకృతములై యగ్నిహోత్రములవలె వెలుఁగుచున్న బాణములేసి యామిగిలిన సైన్యమునుగూడ వధించెను. బంగారుపింజలుగలిగి,పొగరాఁజుచున్న యగ్నిహోత్రములవలె తేజరిలుచున్నయాబాణములు, వజ్రములు మహావృక్షముల నఱకునట్లు, ఆరాక్షసుల నందఱిని ఖండించినవి. రాముఁడు రణాగ్రమున నూఱ్వుర రాక్షసులను కర్ణాకారము లగునూఱు బాణంబులను వేవురు రాక్షసులను వేయిబాణములను నేసి వధించెను. రాక్షసు లాబాణములచే కవచములు తునిసి సొమ్ములు పడియయై విండ్లు ఛిన్నభిన్నములై నెత్తుటఁ గలయం దోఁగుచు భూమింబడిరి. అట్లు విరిసినతలవెండ్రుకలతో నెత్తుటఁ దోఁగుచుఁ బడియున్న రాక్షసులచే నావృతమైనయాయుద్ధభూమి, దర్భలచేఁ గప్పఁబడినయాగవేదికవలె నొప్పుచుండెను. మహాభయంకరమైనయావనము రాక్షసులందఱును హతులుకాఁగా, క్షణమాత్రంబున రక్తమాంసంబుల రొంపిగొనుచున్న నరకమువలె నుండెను. రాముఁ డొక్కఁడు కేవలమనుష్యుఁడు; అందును పదాతి. ఇట్టియొక్కఁడు భయంకరకృత్యు లగుపదునాల్గువేలు రాక్షసులను వధించెను. ఆ సైన్యమున కంతయును మహారథుఁ డగుకర్ణుఁడును త్రిశిరుఁడును శత్రుసూదనుఁడగు రాముఁడును, వీరు మువ్వురే మిగిలిరి. *మహాబలవంతులై ఘోరాకారులగుచు మార్కొనఁ దరముకాని తక్కినరాక్షసు లందఱును లక్ష్మణాగ్రజుఁ డగురామునిచేత యుద్ధమున హతులయిరి. అంత బలవంతుఁ డగురామునిచేత మహాయుద్ధమున భయంకర మగుతనబలమంతయు హతమగుటం జూచి ఖరుఁ డప్పుడు మహారథము నెక్కి వజ్రాయుధము నంకించినయింద్రునివలె భయంకరాకారుఁడై రామునిపైఁ గవిసెను.
ఇది యిరువదియాఱవ సర్గము.

త్రిశిరునివధము.

ఖరుఁడు రాముని కభిముఖముగాఁ బోవుచుండఁగా సేనాపతి యగుత్రిశిరుఁడు వానిదాపునకుఁబోయి†'పరాక్రమనిధీ!నన్ను నియోగింపుము. యుద్ధమున కురవడించు నీసాహసమేల ! మరలుము. ఇదిగో మహాబాహుఁ డగురాముని యుద్ధమున

---

* ఇట 'మహాబలవంతులే' నంపఁబడిరనుటచే బలహీనులగు కొందఱు హతులుగాక మిగిలిరనియు వారే యుత్తరసర్గమున హతశేషు లనఁబడిరనియుఁ దెలియుచున్నది.

† 'ఇట 'మాం నియోజయ విక్రాన్త సన్నివర్తస్వ సాహసాత్। పశ్య రామం మహాబాహుం సంయుగే వినిపాతితమ్॥ ప్రతిజానామి తే సత్యం మాయుధం చాహమాలభే। యథా రామం వధిష్యామి వధార్హం సర్వరక్షసామ్॥ అహం వాస్య రణే మృత్యు రేష వా సమరే మమ। వినివృత్య రణోత్సాహాన్ ముహూర్తం ప్రా

వధించెదను. చూడుము. నేను సమస్తరాక్షసులకును వధ్యుం డగురాముని వధించెదను. ఇట్లని ఆయుధమును దానికి సత్యముగాఁ బ్రతిజ్ఞగా వించెదను. నే నయినను ఈ రాముని యుద్ధంబునఁ జంపెదను. లేక రాముఁడేని నన్ను యుద్ధంబున వధించుఁగాక. నీ విప్పుడు యుద్ధోత్సాహమును వదలి కొంచెము సేపు సాక్షివిగా నుండుము. రాముఁడు హతుఁడగునేని నీవు సంతుష్టుఁడవై జనస్థానమునకయినను బోఁగలవు. లేక నేను హతుఁడ నగుదునేని రాముని తో నేని యుద్ధమునఁ దలపడుదువు' అని చెప్పెను. ఆ త్రిశిరుఁ డిట్లు వేఁడికొనఁగా ఖరుఁడు, మృత్యువు తనకుఁ బుట్టించినయుద్ధలోభమునుడిగి, 'పొమ్ము! యుద్ధము గావింపుము' అని యనుమతింపఁగా, నా త్రిశిరుఁడు రామునిక భిముఖముగాఁ బోయెను. త్రిశిరుఁడు మంచిగుఱ్ఱములు బూన్పఁబడి, దేదీప్యమానం బగురథ మారోహించి మూఁడుతలలుగలవాఁడు గావున మూఁడుశిఖరములతోఁగూడినపర్వతముకరణి యుద్ధమున రామునిపయికి నడరెను. ఆ త్రిశిరుఁడు మహామేఘము జలధారలను విడుచునట్లు, బాణములు గురియించుచు నీటందడిసిన భేరినాదమునకు తుల్యముగా సింహనాదము గావించెను. రాముఁడు త్రిశిరుఁడు వచ్చుటం జూచి తీక్ష్ణము లగుబాణములను వింటను సంధించి ప్రయోగించుచు నాతనిని బ్రతిగ్రహించెను. అంత మహాబలశాలు లగునారామ రాక్షసులకు, సింహమునకును మదపుటేనుఁగునకుంబోలె గొప్పతుములయుద్ధము గలిగెను. అంతఁ గ్రుద్ధుఁ డైన

శ్లోకోభవ॥ ప్రహృష్టో వా హతే రామే జనస్థానం ప్రయాస్యసి । మయివా నిహతే రామం సంయుగా యోపయాస్యసి ॥' అనిమూలము వీనికి ప్రాతీతికార్థము స్పష్టము.వాస్తవార్థము:—(హేఖర) ఖరుఁడా, (సంయుగే) యుద్ధమందు, (రామం) రాముని, (వినిపాతితం) (సైన్యం అనికేవము) రామునిచేఁ గూల్పఁబడిన మనసైన్యమును, (పశ్య) చూడుము కాఁబట్టి నీవు, (సాహసాన్నివర్తస్వ) సాహసమునుండి మరలుము, (మాం నియోజయ) నన్ను నియోగింపుము 'నన్ను సాహసము సేయక మరలు మనెద వేని? నీవుమాత్రము రామునిఁ జంపఁగలవాఁడవని' ఖరుఁ డడుగఁగా చెప్పుచున్నాఁడు-(సర్వరాక్షసాం వధార్థం) సర్వరాక్షసహంతయగు, (రామం) రాముని,(యథా) యథావిత్తుగా-కలరూపున, (అహంప్రతిజానామి) నేను చక్కఁగా నెఱుఁగుదును కాఁబట్టి, (తం వధిష్యామి) ఇతి అనికేవము 'అతనిని జంపుదునని, (సర్వాయుధం ఆలభే)సర్వాయుధములను ఊరక పట్టుకొనుచున్నాను. కాని నిజముగా నతనిని జంపుట యొక్కడిది చంపను శక్యముగాదేని యీ యుద్ధప్రయత్న మేల? యనఁగా చెప్పుచున్నాఁడు. (అస్యరామస్య) ఈరామునికి, (అహంవారణే మృత్యుః) నేనా యుద్ధమున మృత్యువగుదునా? కానమట అయితే,(ఏవవా సమరే మమమృత్యుః) ఇతఁడే నాకుమృత్యువు. కాఁబట్టి నీవు, (మహోత్సాహాత్ నివర్తస్వ) ఈగొప్పయుత్సాహమును విడిచి మరలుము (ముహూర్తం ప్రాశ్నికోభవ)కొంతసేపు జయాపజయముల నిర్ణేతవు గమ్ము అని సంబంధము (ప్రహృష్టోవా హతే)అనుచో 'అహతే' అనిఛేదము.(రామే అహతేసతి) రాముఁడు హతుఁడు కాకుండఁగా,(మయివ నిహతే సతి) నేను హతుఁడనుకాఁగా,(ప్రహృష్టః) మిక్కిలి సంతుష్టుఁడవై,(త్వం) నీవు,(రామంప్రతి) రామునిఁగూర్చి, (సంయుగాయ ఉపయాస్యసి) యుద్ధమునకుఁ బోదువు. లేదా,(జనస్థానం ప్రయాస్యసి) జనస్థానమునకైనను బోదువు. అని దూషణుఁ డిట్లుప్రార్థింపఁగా ఖరుఁడు యుద్ధమునకుఁ బొమ్మని యనుజ్ఞ యిచ్చెనని తెలియునది

రాముఁడు, త్రిశిరుఁడు నొసట నాటినమూఁడుబాణములం బాఁడితుఁడై మఱియుఁ గోపమునొంది 'ఓహో! పరాక్రమశూరుఁ డగురాక్షసునిబలము చాల గొప్పదిగా నున్నదే! ఈబాణములు నానొసటం దగిలి పుష్పములవలె నున్నవి. ఇఁక నావింటినుండి వెడలెడి బాణములను బ్రతిగ్రహించిచూడుము' అనెను. ఆరాముఁ డిట్లుచెప్పి కుపితుఁడై వేగముగ క్రూరసర్పంబులకు సాటి యగుపదునాలుగుబాణములను త్రిశిరునిఱొమ్మున గాఁడనేసెను. అంత మహాపరాక్రమశాలి యగురాముఁడు నాలుగు బాణములచేత నాత్రిశిరునిగుఱ్ఱముల నాలిగింటిని గూలనేసెను. రాముఁ డెనిమిది బాణముల సారథిని గూలనేసెను. ఒక్కబాణమున రథమునందుండు ధ్వజమును దెగవ్రేసెను. అంత రాముఁడు, గుఱ్ఱములు దూలినయారథమునుండి త్రిశిరుఁ డుద్గమించుటం జూచి వానివక్షస్థలమునఁ బెక్కుబాణంబులు గాఁడనేయఁగా వాఁడు మూర్ఛిల్లెను. అప్రమేయబలుఁ డగురాముఁడు కోపమునొంది వేగవంతము లగుమూఁడు వాఁడిబాణముల నాత్రిశిరుని మూఁడుతలలను తుండించెను. ఆత్రిశిరుఁ డిట్లు రామబాణములచే శిరంబు ఖండితంబుగా నెత్తురుగ్రక్కుచు తలతోఁగూడ నేలఁగూలెను. అంత ఖరసైనికులలో హతశేషు లగురాక్షసులు భయపడి, పెద్దపులికి భయపడిన జింకలపగిదిని, నిలువక పలాయితు లైరి. ఖరుఁ డిట్లు పరుగెత్తుచున్న రాక్షసులం జూచి కుపితుఁడై వారల మరలించి, రాహువు చంద్రునిపైకిఁ బోవునట్లు, రామునిపైకిఁ బోయెను. ఇది యిరువదియేడవసర్గము.

రాముఁడు ఖరుని రథతురగాదిసకలపరికరమును నాశముసేయుట.

రాముఁడు యుద్ధమున దూషణుని త్రిశిరునిని గూడ వధింపఁగా చూచి ఖరునకుఁగూడ రామునిపరాక్రమమునకు బెదరు గలిగెను. మహాబలుఁ డా ఖరుఁడు రాముఁ డొక్కనిచే దుర్జయం బగురాక్షససైన్యమంతయును త్రిశిరుఁడును దూషణుఁడును హతులగుటంజూచి, మేటు లగురాక్షసులందఱును నశించుటనుం గాంచి, మనమున గర్వముదూలి, నముచి యింద్రునిపై నడరినట్లు, రామునిమీఁదికిఁ దలపడెను. ఖరుఁడు బలముకొలఁదిని వింటిని లాగి క్రుద్ధములగు సర్పములంబోలినవై నెత్తురు గుడుచునట్లు నెత్తుటం బ్రుంగి యున్నబాణములను రామునిపయిని ప్రయోగించెను. ఖరుఁడు రథగతుం డై యుద్ధమున ధనుర్వేదంబు గఱచినకౌశలమేర్పడ నారి విదుల్చుచు, మిక్కిలియుం బెక్కువిధముల బాణములు ప్రయోగించుపటిమను బ్రకటించుచు,నిట్లు బాణములచే గూర్చుట యేయుట మున్నగు నానాప్రకారములను బచరించెను. మహారథుఁ డా రాముఁడు ఖరుఁడు తనపైఁ గవియుటఁజూచి తనువెనువింటను బాణములు నిండించియు సమస్తములైనదిక్కులును విదిక్కులును నిండార బాణముల నిగిడించెను. రాముఁడు మిడుఁగుఱులు గుప్పించు నగ్నిహోత్రములవలె సహింప నలవిగానిబాణములును గురియించి యాకాశమునంతయు, మేఘుఁడు వర్ష ధా

రలచే దట్టముగాఁ గప్పినట్లు, ఆబాణవర్షములచే తెలిపిలేకుండునట్లు గావించెను. అట్లు ఖరుఁడును రాముఁడును ఒండొరులపయిని ప్రయోగించినవాఁడిబాణములచేత వారలచుట్టు నున్నయాకాశమంతయు బాణములు దొమ్మిగాఁ గ్రమ్ముకొనఁగా నిరవకాశమయినది. అప్పుడు ఒండొరులను వధించుసంరంభమున వారిద్దరును మిక్కుటముగా యుద్ధముసేయగా సూర్యుఁడు వారిబాణములచే నావృతుఁడై ప్రకాశింపఁడయ్యె. అంత ఖరుఁడు, బరిగోలలచే మహాగజమును బొడుచునట్లు, నాళాకారములును కర్ణాకృతులు నైనవాఁడిమొనలబాణములచే రామునిఁ బ్రహరించెను అట్లు రథగతుఁడై ధనువు చేతంబట్టి, యుద్ధసన్నద్ధుఁడై ఖరుఁడు, పాశముచేతం దాల్చియున్న యమునికైవడి, భయంకరాకారంబున సమస్తభూతములకును గనుపట్టెను. రాముఁడు మహాబలుఁడును పరాక్రమంబున నెంతయు స్థిరుఁడు నయ్యు,అంతటి మహాసైన్యమునంతయు వధించినవాఁడుగావున నప్పుడు బడలియుండునని ఖరుఁడుతలంచెను. రాముఁ,డట్లు సింహమువలె విక్రమించి సింగమువంటి బీరంపునడతో వచ్చుచున్నయాఖరునిఁజూచి, సింహము క్షుద్రమృగమును చలింపఁజూచినట్లు, తానెంతమాత్రమును జలింపఁడయ్యె. అంత సూర్యునివలె ధగధగ మెఱయుచున్నరథమెక్కి ఖరుఁడు యుద్ధంబునకుఁ బూని, మిడుత యగ్గిమీఁద నుఱుకునట్లు, రామునిపైకి నడచెను. అంత ఖరుఁడు,మహాత్ముఁడురాముఁడు కొంతబడలికచే పరాకుపడిన తెఱపివలనఁ,దనహస్తలాఘవమును నెఱపుచు, అమ్మునఁ గూర్చినయతనివింటిని, పిడికిలిపట్టుదాపున, తుంచెను. వాఁడుక్రుద్ధుఁడై మరల నింద్రునివజ్రముంబోని బాణములేడు దీసి రామునికవచముపై బిట్టు దాఁకవైచెను అంత ఖరవిముక్తములై మంచిగఱువులు గలిగియున్న యాబాణములచేఁ గొట్టుపడి రాముని కవచము నేలఁబడెను. అట్లు కప్పువిడుచుటచే రాముఁడు సూర్యునివలెఁ దేజరిల్లినవాఁడయ్యె. పిదప సప్రతిమ తేజమున రాజిలుచున్న రాముని యుద్ధమున ఖరుఁడు వేయిబాణములేసి బిట్టు దాఁకించి మహాధ్వని గలుగునట్లుగా సింహనాదముగావించెను. ఆరాముఁ డట్లు యుద్ధమున తనగాత్రములందెల్ల బాణములునాటఁగా, క్రుద్ధుఁడై, పొగలేక మండునగ్నిహోత్రముకైవడిని, ప్రకాశించెను. అంత శత్రువిరాముఁ డగురాముఁడు ఆపగవానిని తుదముట్టించుటకై మిక్కుటముగా మొరయునట్టిమఱియొక వెనువింటిని గొని సజ్యము గావించెను. మిక్కిలియు గొప్పది యగునాధనువు వైష్ణవమైనది. అది యగస్త్యమహామునిచే నొసంగఁబడినది. రాముఁ డామేటిధనువును బుచ్చుకొని ఖరునిపైకి నురువడించెను. పిదప రాముఁడు క్రుద్ధుఁడై, బంగారుపింజలును చక్కనిగఱువును గలిగిన బాణములనేసి, యుద్ధమున ఖరునిధ్వజమును ఖండించెను. మిక్కిలి చూడఁజగి యొప్పు నాబంగారుధ్వజము చెల్లచెదరై నేలంగూలి దేవతలశాపమున భూమికి వచ్చిన సూర్యుఁడోయనఁ జూపట్టుచుండెను.ఖరుఁ డాయాపట్టుల నెఱిఁగినవాఁడుగావున యుద్ధమునఁ గ్రుద్ధుఁడై, చిల్లకోలల నేనుఁగును బొడుచునట్లు, రాముని యవయవంబుల మ

ర్మముల నాలుగుబాణములు నాటి నొప్పించెను. రాముఁడు అట్లు ఖరునివింటినుండి వెడలినబాణములు పెక్కు గ్రుచ్చుకొనఁగా నంగములెల్ల నెత్తుటం దోఁగ మిక్కిలి రోషావిష్టుఁడయ్యెను. విలుకాండ్రలో నెల్ల మేటియు మేటివిల్లుదాల్పును నగు రాముఁడు, అట్లు యుద్ధమున మఱియొకవింటిని జేకొని మిక్కిలి ప్రసిద్ధములయిన బాణము లాఱింటినిగొని ఖరునిశిరమున నొకబాణమును బాహువులు రెంటను రెండు బాణములును ఱొమ్మున నర్ధచంద్రాకారము లగుమూఁడుశరములును నాటి వానిని నొప్పించెను. పిమ్మట నమ్మహాతేజుఁ డారాక్షసునిఁ జంపఁబూని కుపితుఁడై సూర్యునివలె ధగధగలాడుచున్న పదుమూఁడు బాణములను దీసెను. ఇంద్రసమానుఁడును మహాబలసంపన్నుఁడు నగురాముఁడు అట్లు బాణంబులఁగొని, నవ్వుచున్నట్లే యనాయాసముగా వానిలో నొకబాణమున రథముకాఁడిని ఖండించి నాలుగింటిచే గుఱ్ఱములను గూల్చి, యాఱవబాణమున వాని సారథిశిరమును దెగవ్రేసి, మూఁడింట నొగను తుముకసేసి, రెంట నక్షకమ్మిని వమ్ము గావించి, యంత వజ్రాయుధముంబోనిపండ్రెండవబాణమున వానిచేత నున్నబాణముతోడివింటిని తుండించి, పదుమూఁడవబాణమున వానియంగముల జర్ఝరితము గావించెను. ఖరుఁ డప్పుడు విల్లువిఱిగి, రథమును గూలి, గుఱ్ఱములు ద్రెళ్లి, సారథి గొడసినవాఁడై, గద చేతంగొని రథమునుండి లంఘించి నేలపయి నిలిచెను. అప్పు డచ్చటికివచ్చి కూడి యాకాశమున విమానాగ్రగతులైయున్న దేవతలును మహర్షులును మహారథుం డగురాముఁడు ఖరునిఁబఱిచినయాపాటుం జూచి మిక్కిలి సంతుష్టులై యంజలిఁ గీలించి యందఱు నొక్కటిగాఁ గూడి రామునిఁ బూజించిరి. ఇది యిరువదియెనిమిదవ సర్గము.

— ✦ —

రాముఁడు ఖరునితో * మృదుపూర్వము లయినపరుషోక్తులాడుట.
ఖరుఁడు గద వైచుట. రాముఁడు దానిని ఖండించుట.

మహాతేజుఁ డగు రాముఁడు, ఖరుఁ డట్లు విరథుఁడై గద చేతందాల్చి నిలిచియుండుటం జూచి, న్యాయమునుబూనుటం జేసి మృదువులై మర్మములనొత్తి పొడుచుటం జేసి పరుసులుగా నుండుమాటలతో, 'నీవు గజములును తురగములును రథములును గ్రిక్కిఱిసి యున్నమహాసైన్యమునకు నధిపతివై యుండి సర్వలోకములకు మిక్కిలి రోవపుట్టించునట్టి పరమదారుణకర్మములను గావించితివే. ప్రాణులకు దుఃఖము సేయుచు ఘాతుకుఁడై, పాపములు సేయుచుండు నేని, అట్టివాఁడు ముల్లోకములకు నాథుఁడయినను బ్రతుకఁడు. ఇఁక నినుఁబోఁటివాఁ డెంత! రాక్షసా! దుష్టసర్పము వచ్చినయెడ జనులందఱును దయాళువయినను దానిని బట్టి వధించునట్లు, లోకవిరుద్ధ మగుకర్మముసే

---

* ఖరునకు, సాధనములన్నియు వికలములగుటచే యుద్ధముమాని యనుకూలుఁడై వచ్చునో రాఁడోయని వానిచిత్తమును బరీక్షించుటకై మృదుపూర్వములైన పరుషోక్తులు వాల్సల్యమున రాముఁ డాడినాఁడని తెలియునది.

యుచుండు పరమక్రూరుని సమస్తజనులు చంపుదురు. లభించిన వస్తువుల నొసఁగ నోపని లోభమునఁగాని, లభింపని వస్తువులు గావలయునని యాఱాటపడు కామమునఁ గాని పాపములాచరించుచు పిదప దెలిసియును పరితాపపడక యెవఁ డుండునో వాఁడు భ్రష్టుఁడై *వడిగల్లురాయి దిన్నవలిగండ్ల పామునవలె దానిఫలమునుబొందును 'నేనేమి పాపము చేసితినందువా?' రాక్షసా! ధర్మచారులును మహాభాగులునై దండకారణ్యమున వసించునట్టిఋషులను వధించితివే! వారిని జంపి ఫలమేమి గట్టికొంటివి? 'అయిన ను పాపులు పెక్కండ్రు జీవింపలేదా' యందువా? [కేవలము పాపముచేయువా రు జన్మాంతరమున ఫలమునందుదురు. కాని] పాపకర్ములేకాక క్రూరులునయి లోక ములకు రోఁతఁ బుట్టించువారన్నను కొంతపుణ్యలేశమున నైశ్వర్యమును బొంది బ్ర తికియున్నను చిరకాల ముట్లుండరు; వ్రేళ్లు దెగినవృక్షములవలె శీఘ్రముననే నాశము నొందుదురు. ఋతుకాలము వచ్చినప్పుడు వృక్షము లయ్యైఋతువులకుఁ దగినపుష్ప ములను దప్పకహొందునట్లు, పాపముసేయుప్రాణి యేదిగాని కాలమువచ్చినపుడు తన పాపకర్మమునకు దుఃఖరూపముగాఁ గలుగుఘోరఫలమును తప్పకపొందును. రాక్ష సా! విషముతోఁగూడినయన్నమును భుజించినచో దానిఫలము శీఘ్రముగానే పొం దునట్లు మిక్కిలి యుత్కటము లయినపాపములు సేసినవారలకు వానిఫలము శీఘ్రము గానే కలుగును. రాక్షసా! ఘోరపాపము లాచరించుచు లోకమునకుఁ గీడుసేయఁగో రుచుండుదుష్టుల ప్రాణములను దీయుటకై రాజయినదశరథునియాజ్ఞచే నేను వచ్చి యున్నాను. ఇప్పుడు బంగారుచే రంగారుచున్న బాణములు, నేను బ్రయోగింపఁగా, వచ్చి నిన్నుఁ జీల్చి పాములు పుట్టలఁ జొచ్చినట్లు నాభిదులందు బ్రవేశింపఁగలవుసుమీ! నీ విం౯సకులకు దండకారణ్యమున ధర్మచారు లగుమునుల నెవ్వరెవ్వరిని భక్షించియున్నా వోకదా! ఇప్పుడు నీవుయుద్ధమున నాచే హతుఁడవై సైన్యసహితముగా †వారల యొద్దకుఁ బోగలవు. మున్ను నీచే హింసితు లగుమహర్షులిప్పుడు విమానగతులై యా కాశమునుండి, నీవు నాబాణంబులం గూలి నరకమున దుఃఖమును బొందఁగాఁ జూడఁగలరు. కులాధమా! నీవు యథేచ్ఛముగా నన్నుఁ బ్రహరింపుము. నీచేనైనంతయ ట్టునకుఁ జూడుము. ఇప్పుడు తాటిపండువలె నీతలను నేలంబడఁ గూల్చెద' ననెను. రా ముఁ డిట్లు చెప్పఁగా ఖరుఁడు కోపమునఁ గన్నెఱ్ఱఁబాఱఁ బకపకనవ్వుచుఁ గోపావేశమున నైమఱచి రాముంజూచి 'దశరథపుత్రా! ‡నీవు యుద్ధమున సామాన్యులైనరాక్షసులఁగొం

* వడిగల్లుతొలయి నలిగండ్లపామునకు విషమునంటిబి.

† పాపులుసైతము తాము చంపినట్టివారి యుత్తమలోకములను బొందుటగలదు స్కాందమున 'రామవిద్ధా నిశిచరా బాణైర్మర్మసు తాడితాః। రామ మాసాద్య సమరే సాయుజ్యపదవిం గతాః' అని రాక్షసులయుండ రామబాణహతులై సాయుజ్యమునే పొంది రని యున్నది.

‡ ఇందులకు మూలము 'ప్రాకృతాన్ రాక్షసాన్ హత్వా యుద్ధే దశరథాత్మజ। ఆత్మానాకథ మాత్మానం మప్రశస్యం ప్రశంససి' ఇత్యాదులు. ఇందులకు వాస్తవార్థమెట్లనఁగా:—(ఆత్మానంప్రశంససి)

దళిని జంపి యంతమాత్రమునఁ బొగడ్తకుం దగనినిన్ను నీవే పొగడుకొనుచున్నావేమి? పరాక్రమశాలురును బలవంతులును నగుపురుషతిలకులు తమప్రతాపమునకు గర్వించి తమ్ముఁదామే యొంతమాత్రమును బొగడుకొనరు. రామా! అల్పులై ధైర్యము రూఢిగా లేని క్షత్రియాధములు, నిష్ప్రయోజనముగాఁ దమ్ముఁదామె పొగడికొందురు. నీవుఁ జెప్పఁడు, యుద్ధమున, మరణకాలము వచ్చియుండునపుడు, అవసరము గాని యపుడు, తనమహాకులీనత్వమును ప్రకటించుకొనుచు ఆత్మస్తుతిఁ జేసికొనును? నీవే నిన్నుఁ బొగడికొనుటచేత నీయల్పత్వము స్పష్టముగాఁ దెలియవచ్చినది. *దర్భను గాఁచుకొన్న నిప్పు శీఘ్రముగా బంగారువలెఁ బ్రకాశించుచు మండినను దోడనే యాఱి మఱియొకవస్తువును దహింపలేనట్లు, తన్నుఁదాను డెప్పరముగాఁ బొగడికొనువాఁడు తోడనే యందులకుఁ దగినశౌర్యము చూపఁజాలఁడు. నీయెదుట నిశ్చలముగా

నిన్ను నీవే పొగడుకొనుచున్నావు- మహాత్ముఁడగు నీకిది యుక్తముగాదని భావము. 'శూరాస్తు బలవన్తో వా యే భవన్తి నరర్షభాః। కథయన్తి న తే కిఞ్చిత్తేజసా స్వేన గర్వితాః॥' (యేనరర్షభాః) నీవంటి మహాత్ములైనవారో, (తే) వారు, (ఏవం) ఇట్లు అని అధ్యాహార్యము, (నకథయన్తి) చెప్పుకొనరు. (తేజసా స్వేన గర్వితాః) తమతేజస్సుచేత గర్వించినవారు కొందఱే, చెప్పుదురనుట. కనుక ఇది నీకుఁదగదని భావము. 'ప్రాకృతాస్త్వకృతాత్మానో లోకే క్షత్రియపాంసనాః। నిరర్థకం వికత్థన్తే యథా రామవికత్థసే' (క్షత్రియపాంసనాః) క్షత్రియపాంసనులు, (యథానిరర్థకం వికత్థన్తే) ఎట్లు వ్యర్థముగాఁ బొగడికొందురో యట్లు, (త్వం వికత్థసే) నీవును బొగడికొనెదవు- ఇది నీకుఁ దగదనుట. 'కులం వ్యపదిశన్వీర స్సమరే కోఽభిదాస్యతి। మృత్యుకాలే హి సంప్రాప్తే స్వయమప్రస్తవే స్తవమ్' (సమరే) యుద్ధమందు- శత్రుప క్షమునను అని అధ్యాహార్యము, (మృత్యుకాలే సంప్రాప్తేసతి) మరణకాలము ప్రాప్తింపఁగా, (స్తవం కోవా అభిధాస్యతి) స్తోత్రము నెవఁడు చెప్పుకొనును- ఎవఁడును చెప్పుకొనఁడనుట. 'సర్వథైవ లఘుత్వం తే కత్థనేన నిదర్శితం। సువర్ణప్రతిరూపేణ తప్తేనేవ కుశాగ్నినా' నిన్నిట్లు పొగడుకొందువేని యపుడు (తవ లఘుత్వమేవ నిదర్శితం భవతి) నీలఘుత్వమే చక్కఁగాఁ దేటపడునుగాని గౌరవము కలుగదు. కావున యది నీకుఁ దగదనిభావము. 'న తు మామిహ తిష్ఠన్తం పశ్యసి త్వం గదాధరం। ధరాధరమివాకంప్యం పర్వతం ధాతుభిశ్చితం॥' 'పర్యాప్తోఽహం గదాపాణిర్హన్తుం ప్రాణాన్ రణే తవ। త్రయాణామపి లోకానాం పాశహస్త ఇవాన్తకః' (గదాధరం మాంపశ్యసినను) గదనుదాల్చియున్న నన్నుఁజూచుచున్నావుగదా. ఇట్టి గదనుదాల్చిన నేను, (పాశహస్తః అంతకఇవ) పాశహస్తుఁ డగుయమునివలె, (త్రయాణామపిలోకానాం ప్రాణాన్ హన్తుం పర్యాప్తః యద్యపితథాపి) ముల్లోకముల ప్రాణములను హరింపఁ జాలినవాఁడ నయ్యును, (రణే) యుద్ధమందు, (తవ) నీకు, (నపర్యాప్తః) అని శేషము- చాలినవాఁడనుగాననియర్థము. 'చతుర్దశ సహస్రాణి రాక్షసానాం హతాని తే। త్వద్వినాశాత్కరోమ్యేష తేషామశ్రుప్రమార్జనమ్' పదునాలుగువేల రాక్షసులు నీచే హతులైరి. అట్లే, (త్వద్వినాశాత్ =త్వత్తః నాశాత్) నీవలన నేను నశించుటవలన, (తేషాం అశ్రుప్రమార్జనమ్ కరోమి) వారలభార్యాదుల కన్నీళ్లను దుడిచెదను. వారలను నీచేఁ జంపించినట్టి నేను జావఁగా వారలభార్యలకు దుఃఖము నివర్తించు ననిభావము. మహేశ్వరతీర్థులు.

* ఇందులకు 'సర్వథైవ లఘుత్వం తే కత్థనేన నిదర్శితం। సువర్ణప్రతిరూపేణ తప్తేనేవ కుశాగ్నినా' అనిమూలము. (కత్థనేన) ఆత్మస్తుతిచేత, (తేలఘుత్వం) నీతేలిక, (సర్వథైవ) సర్వవిధముల, (నిదర్శితం) చ

నిలిచి, శత్రులనెత్తుటం దోఁగినగదను దాల్చి, యున్న నన్ను, ధాతువులు నెఱసియున్న పర్వతమువలె కంపింపరానివాఁడుగాఁ గనుఁగొనవు. కావుననే యిట్లు పొగడికొనెదవు. నేను గదను దాల్చి పాశహస్తుఁడైన యంతకునివలె యుద్ధంబున నీప్రాణములను ముల్లోకముల ప్రాణములను నపహరింప నొక్కఁడనే చాలుదును. ఇట్లాత్మస్తుతిఁ జేసికొను విషయమై యింకను బరుసుగాఁ జాలఁ జెప్పవలసియున్నది. అయినను నిప్పుడు చెప్పను. *అట్లు చెప్పినచో సూర్యుఁడస్తమించును. అంత యుద్ధమునకు విఘ్నము గలుగును. నీవు పదునాలుగు వేల రాక్షసులను వధించితివి నేనిప్పుడు నిన్నుఁ బరిమార్చి వారిబంధువుల కన్నీళ్లను తుడిచివైచెదను' అనెను. ఖరుఁ డిట్లు చెప్పి, మేలయిన బాహుపురులు సిరులు గులుక మిక్కిలియుఁ గోపము మీఱి, వజ్రమునవలె ధగధగ మెఱయుచున్న యాగదను రామునిపై నైచెను. అట్లు ఖరుఁ డమ్మహాగదను ప్రయోగింపఁగా నది మిక్కిలి వెలుఁగుచు దారిపొడుగున నున్న వృక్షములను గుల్మములను భస్మము గావించుచు, రామునిఁ జేరసించిపోయెను. రాముఁ డిట్లు మృత్యుపాశమువలె నమ్మహాగద జ్వలించుచు వచ్చుటం జూచి దాని నాకాశముననే బాణములచేఁ బెక్కువ్రయ్యలుగా ఖండించెను. అట్లాగద బాణములచేఁ గొట్టబడి తుత్తునియలై, మంత్రౌషధబలమున పడఁద్రోయఁబడిన సర్పమువలె, నేలంబడెను. ఇది యిరువదితొమ్మిదవసర్గము.

శ్లో॥ ఇట్లనఁగా (అస్త్రైవ) కాల్పఁబడినదియు, కావుననే (సువర్ణప్రతిరూపేణ) బంగారుతో సాటియైనదనియు నగు, (కుశాగ్నినా) దర్భలయందలి యగ్ని చేత, (లఘుత్వం విదర్శ్యతే యత్) తేలిక చూపఁబడినట్లు, నీ తేలికయుఁ జూపఁబడినదని భావము. అనఁగా తృణాగ్ని బంగారువలె అతివేగముగా మండి ప్రకాశించుచున్నను వేరే వస్తువును దహింపలేనట్లు, ఆత్మస్తుతి చేసి నీవు వీరునివలె వెలుఁగుచున్నను తోడనే నీస్తుతికి తగిన ట్లొకరిపై ప్రతాపము నెఱపలేవు అని భావము. గోవిందరాజులు:— 'సువర్ణప్రతిరూపేణ తప్తేతే కాశ్మనాగ్నినా' అని పాఠాంతరము; అప్పుడు, (సువర్ణప్రతిరూపేణ) బంగారుతో సాటియైన, (అగ్నినా) అగ్నివర్ణమైన, (అశ్మనా) పాషాణము చేత, (తప్యతే) నిప్పు అని శేషము - వస్తువు కాల్పఁబడదు. బంగారువలె మెఱయుచున్న రాయిని జూచి యిది నిప్పు అని తలఁచి పేర్కొనుచున్నారు గాని దానిచే వస్తువులు దహింపఁబడవు; యథార్థాగ్ని చేతనే దహింపఁబడును' అని యర్థము. అనఁగా అగ్నియనుబుద్ధితో అగ్నివర్ణము గలరాయిని తాఁకినవు రుషునికి ఉష్ణస్పర్శము లభింపమిచే అది తన లఘుత్వమును - అనఁగా అగ్ని కాకుండుటను - తెలుపునుగదా, నిన్ను వీరునిగాఁ దలఁచుచున్న నాకు నీయాత్మస్తుతి చేత నీ అవీరత్వమనెడి లఘుత్వముకు విదర్శితమై నదని యనిభావము. 'సువర్ణప్రతిరూపేణ తప్తేనేవ కుశాగ్నినా' అనుపాఠమున, (కుశాగ్నినా) బంగారును శోధించు అగ్ని చేత, (తప్తేన) కాల్పఁబడిన, (సువర్ణప్రతిరూపేణ) బంగారువలెనుండు నీ కత్తి చేత, (లఘుత్వం) వట్టిదనము అనెడి తేలిక యిట్లు విదర్శితమో యట్లే, (తే) నీ చేత, (కత్థనేన) ఆత్మస్తుతి చేత - నీవు చేయు నాత్మస్తుతి చేతననుట, (లఘుత్వం) అసారత్వము, విదర్శితమైనదని భావము: మహేశ్వరతీర్థులు.

* ఇట రాక్షసుఁడగు ఖరునికి రాత్రివలన బలము పెరుఁగునదైనను రాత్రి అగు వఱకు యుద్ధమును నిలుపుచేయుటవలనఁ దనకుఁ గీర్తి యేదియుఁ గలుగదని వానియభిప్రాయము.

గదాధ్వంసమునుజూచి క్రుద్ధుఁడైనఖరుఁ డనుకూలుఁడై వచ్చునోయ
ని రాముఁడు న్యాయవచనములాడుట. ఖరుఁడుసాలవృక్షము
గొని రామునిపైఁగవిసి పర్ణముల బాణములు గాఁడ నతని
సమీపమునఁ బడఁగా రాముఁడు తెఱపిచ్చి వెనుకరెండడుగులిడి
యగస్త్యదత్తబాణమున ఖరునిహృదయముభేదించుట. మహా
ర్షిస్తోత్రాదులు పర్వతగుహనుండి సీతవచ్చి భర్తపరాక్రమ
ముఁ జూచి యానందపరవశయై యతనినిగౌఁగిలించుకొనుట.

రాముఁ డాగదను బాణములచేఁ దునియలుగావించి ధర్మవత్సలుఁడు గాన నిరా
యుధునిపయి నేయక పరిహాసము సేయువాఁడై, తొట్రుపడుచున్న ఖరుంజూచి "రాక్ష
సాధమా! ఇదె నీబలమంతయుఁ జూపితివి. ఇంక నేమిసేయఁగలవు? నీవు బలమున నాకం
త హీనుఁడ వయ్యు వ్యర్థముగాఁ బ్రేలెదవు. ఇంతదూరము ప్రేలితివే! నట్టిమాటలాడు
టయందుమాత్రము మంచిదిట్టవు వే. ఇంతియకాక గద నీపగవారిని దుంచుచు మించినది;
కాన యిప్పుడును నీకు జయముఁ గల్గించునని నమ్మియుంటివి. అట్టి యీగద యిప్పుడు నా బా
ణములఁ దుత్తునియలై నేలంబడినదే! చూడుము. నాతో 'నిన్ను వధించి యిప్పుడు నీచేతి
హతులైన రాక్షసుల బంధువుల కన్నీళ్లు తుడిచెద' నంటివే ఆమాటయు నసత్యమాయెగదా.
నీవు కేవలము వదరుచుండువాఁడవు, హీనస్వభావుఁడవు, మంచియాచారమును త్యజించిన
రాక్షసుఁడవు, నీ ప్రాణములను గరుడుఁ డమృతమును హరించినట్లు నేను హరింపఁగలను.
ఇప్పుడు నా బాణముల ద్రొమ్ము చీలి కంఠము వెగిపడు నీదుర్నెత్తురు, నురుఁగుబుగ్గల
తోడఁ, దొరుఁగఁగా భూమి త్రాగఁగలదు. నీవు, అంగములెల్ల దుమ్ముగ్రుంగి చేతు
లు రెండును జాపుగా నేలంబడనై చిక్కినాఁడవనై, దొరకరాని వనితను బోలె భూమిని
గవుఁగిలించుకొని, పెద్దనిదుర వోవఁగలవు. రాక్షసకులపాంసనుఁడవు నగు నీవు పడినయ
రం బొంది శయనించినపిదప, అగతికులు గానున్న ఋషులాదులకు నీవనమందు నిత్యము సుఖ
వాస మగును. రాక్షసా! జనస్థానమందుఁ గలరాక్షసుల పట్టణమ్ము నాశరములచే
హతము కాఁగా మును లీవనమందు అంతటను నిర్భయముగా సంచరింపఁగలరు. ఇం
తవఱకు నితరులకు భయముఁ గలిగించుచుండిన రాక్షసస్త్రీలు, ఇప్పుడిటుగో వారిబంధువు
లందఱును హతులు కాఁగా, కన్నీళ్లు మొగములు దడియ, దీనలై, భయము చెందుచు
మాని, తామే భయమునొంది వలుగడలఁ బొఱలిపోఁగలరు. నీకు సద్బుద్ధియు దుష్టమి
త్రులు గలిగి, యిట్టిపాపి నగునిన్నుఁ బెండ్లాడినట్టి రాక్షసస్త్రీలు, ఇంతలోనె నీదుఃఖముఁ
గని వారయ్యు నిపుడు దుఃఖరసం బెట్టిదో చక్కఁగా నెఱిఁగి నాదుష్కృతము దూ
లివవారగుదురు. ఓరీఘాతుకా! నీచవుపడశీలవాఁడా! క్షుద్రబుద్ధీ! బ్రాహ్మణ
కంటకుఁడా! మును లగ్నిహోత్రములోఁ హవిస్సువేల్చునపుడు, నిన్నుఁ జూచి యేమి
విఘ్నములగునోయని శంకించుచునే హవిస్సును అందు వైతురు. ఇట్టిపాపిని నిన్నుఁ

జెట్టఁబట్టినందులకు నీపడఁతులు దుఃఖ మెట్టిదో తెలియఁగల’ రనెను. *ఇట్లు రణమునకు నం రంభించి రాముఁడు పలుకుచుండఁగా ఖరుఁడు రోషముగదుర మిక్కిలియు దెప్పరంపు ధ్వనితో నారామునింజూచి ‘నీవు మిక్కిలియు గర్వితుఁడవు. ఇది నిజము, కావుననే భయకారణములు గలుగుచుండినను గూడ భయముమాలి మృత్యువశుఁడ వగుటం జేసి ‘ఇది చెప్పవచ్చును ఇది చెప్పరాదు’అని కూడఁ దెలియవు, కాన నోటికివచ్చినట్లు ప్రేలుచున్నావు. ఎవ్వరు మృత్యుపాశమున బద్ధులగుదురో యాపురుషులు ఇంద్రియ ము లాఱింటివ్యాపారములును దప్పి యిది చేయఁ దగును దగదని యెఱుంగఁజాలరు’ అనెను. ఖరుఁ డిట్లు రామునితోఁ జెప్పి యంత బొమలుముడి పెట్టి యుద్ధమునకై యా యుధమునకుఁగాను నలుప్రక్కలను జూచుచుం డాపున నొక్కమహావృక్షముగని, యది వికల్పరానట్లు గట్టిగానుండుటచే, బిగ్గ పెదవిం గొఱుకుచు దానిని బెల్లగించెను. అతిస్థూల మగుటవలన దానిని, అమ్మహాబలుఁడు రెండుచేతులను బట్టియెత్తి సింహనా దముసేసి రామునిపై నేసి ‘నీవు చచ్చితివి’ అనియుఁ జెప్పెను. ప్రతాపశాలి యగురా ముఁ డట్లుతనపైకి వచ్చుచున్న యమ్మహావృక్షమును బాణములఁ దుండించి, ఖరుఁడు సా మగ్రులన్నియు నశించినను అనుకూలుఁడై కొంచెమైనను రాకుంటంజూచి యుద్ధ మున వానిని జంపుటకై తీవ్రం బగురోషముఁ గయికొనెను. అంత నట్లు రాముఁ డు రోషావేశమున దేహమంతటను జెమ్మట గ్రమ్మ కన్నుల నెఱ్ఱదనము గదుర ఖరు ని వేయిబాణముల భేదించెను. ఖరునిమేన బాణములు నాటినగండినుండి నురుఁ గుతోఁ గ్రొత్తనెత్తురులు, ప్రస్రవణపర్వతమునుండి జలధారాప్రవాహములు స్రవిం చునట్లు, మిక్కిలియుఁ గాఱినవి. ఆ ఖరుఁడు యుద్ధమున రాముఁ డేసినబాణముల నపయనములు విరవిరపోఁగా, మత్తుఁడై, నెత్తురు వాసనదేఱఁగా, శీఘ్రమున రామునిమీఁదికే యురవడించెను. అట్లు ఖరుఁడు సంభ్రమించి ఆయుధములను బాఁచుటకుఁగాని బాణములను వేయుటకుఁ గాని యవకాశము లేకుండునట్లుగా పై పడి మిక్కిలి సమీపించి వచ్చుచుండఁగా రాముఁడు బాణముదొడిగియు దానినేయుట్కై తెలివి గల్గుటకును, వానిమేనినెత్తురు తనదేహమును సోకునని యేవముపలనను,


* ఇందులకుమూలము ‘తమేవ మభిసంరబ్ధం బ్రువాణం రాఘవం రణే। ఖరో నిర్భర్త్సయామాస రోషాత్ఖరతరస్వనః॥ దృఢం ఖల్వవలిప్తోసి భయేష్వపి చనిర్భయః। వాచ్యావాచ్యం తతో హి త్వం మృత్యువశ్యో న బుధ్యసే॥ కాలపాశపరిక్షిప్తా భవన్తి పురుషాహి యే। కార్యాకార్యం నజానన్తి తే నిరస్తషడిన్ద్రియాః’ దీనికివా స్తవార్థము.-(ఏవం బ్రువాణం రామం)ఇట్లు చెప్పుచున్న రామునిఁగూర్చి, (మృత్యువశ్యః ఖరః) మృత్యువునకుఁ జిక్కినఖరుఁడు, ఓరామా, (త్వం వాచ్యావాచ్యం న బుధ్యసే ఇతి) నీవువాచ్యావాచ్యము లెఱుఁగవు అనియు, (నిర్భర్త్సయామాస) భర్జించెను. ఇట్లు భర్జించుటకు హేతువేమనఁగా (కాలపాశ పరిక్షిప్తాః...షడిన్ద్రియాః) లోకమున కాలపాశమునఁ జిక్కినపురుషులు మహాత్ములైనను

శ్వరిలిముగా నవుగులిడుచుఁ గొంత వెనుకకుఁ* దొలఁగెను. అంత రాముఁడు ఖరుని వధింపఁబూని యగ్నివలె వెలుఁగుచు రెండవ బ్రహ్మదండమువలె విలసిల్లుచున్న బాణమును చేకొనెను. ఆబాణము, మున్ను, దేవేంద్రుఁడు బుద్ధిమంతుఁడుగావున భావినం గతి నెఱిఁగి యగస్త్యమహామునిమూలముగా రామున కొసఁగియుండెను. రాముం డా బాణమును వింటఁ దొడిగి ఖరునిపయిఁ బ్రయోగించెను. అట్లు రాముఁడు ఆకర్ణాంతముగా వింటినిలాగి విడువఁగా నామహాబాణము పిడుగుపాటువలె మిక్కిలి ధ్వనిసెలఁగ ఖరునివక్షస్థలమున నాటుకొనెను. అంత నాఖరుఁడు రామునిబాణాగ్నిచే దగ్ధుఁడగుచు, రుద్రునినేత్రాగ్నిచే శ్వేతారణ్యక్షేత్రమందు దగ్ధుఁడైనయంధకాసురునివలె, నేలం గూలెను. దేవేంద్రునిచేత వజ్రాయుధమునచే నిహతుఁడైన వృత్రాసురుని వలెను, నురుఁగున గీటడఁగినసముచిపగిదిని, వజ్రమునఁ గూలిన బలాసురునికరణిని, ఆ ఖరుఁడు రామబాణహతుఁడై నేలంగూలెను. అంత రాజర్షులును బ్రహ్మర్షులును వచ్చికాశి పరమసంతుష్టులై రామునిఁ బూజించి యతనితో 'మహాతేజుఁడును పాకాదిరాక్షసజయశాలియు నగుదేవేంద్రుఁడు, ఈఖరాదివధముకొఱకే పవిత్రమగుశరభంగాశ్రమమునకు వచ్చెను. క్రూరులును పాపకర్ములునైనయీరాక్షసులను జంపించుకొఱకై మహర్షు లుపాయము నన్ని యయ్యెయాశ్రమములు చూచునెపమున, నిన్నీస్థలమును జేరునట్లు గావించిరి. దశరథకుమారా! నీవు మాకుఁ జేయవలసిన దీకార్యము, నీనిం జేసి తీర్చితివి, ఇఁక మీఁద మహర్షులు దండకారణ్యమున సుఖముగా ధర్మము నాచరించుచు నుండఁగల'రనిరి. ఈనడుమ దేవతలును చారణులును గూడి వచ్చి పరమసంతుష్టులై మిక్కిలి విస్మయమున, భేరులు వాయించుచు రామునిపైఁ బుష్పములవాన లవుడు గురియించిరి. అంత నాదేవతలు 'రామునిచే మహాయుద్ధమున ఒకటియు నఱగడియలో ఘోరపరాక్రము లగుఖరదూషణాదులు పదునాలుగువేల రాక్షసులు హతులైరి. ఏమాశ్చర్యము! విదితాత్ముఁ డగురాముఁ డెంతగొప్పకార్యము గావించినాఁడు! ఔరా! ఈతనిపరాక్రమేమి? ఇతనిసామర్థ్యమేమి! అంతయు విష్ణుదేవునిపరాక్రమసామర్థ్యములుంబోలె అచింత్యములై చూపట్టుచున్న'వి యనిరి. ఇట్లు దేవతలుచెప్పి యందఱును దమతమవచ్చినదారిం బోయిరి. అయ్యవసరమున వీరుఁ డగు లక్ష్మణుఁడు రామపరాక్రమముం జూచి సంతుష్టుఁడై సీతతోఁ గూడ పర్వతగుహనుండి వెడలి యాశ్రమముఁ బ్రవేశించెను. అంత వీరుఁడగు రాముండు జయంబుగొని మహర్షులు పూజించుచుండఁగా, లక్ష్మణుఁడు నెదురొ్కని పూజలుసలుప, నిజాశ్రమమును జొచ్చెను. ‡సీత, యట్లు సమస్తశత్రువులను సం

---

* అతిసంకటములైన దేశకాలములందు వీరధురంధరులైనవారికిఁ గూడ నిట్లు కొంత యెడదొలఁగుట సప్పుత మేయగును. కావుననే వేదాంతాచార్యులు దీయభిప్రాయముగొని 'క్వచిదతిసంకటవిషయే సుభటానా మభిమతో౽యమపసర్పః' అని చెప్పియున్నారు.

‡ ఇందులకు మూలము 'తం దృష్ట్వా శత్రుహంతారం మహర్షీణాం సుఖావహమ్। బభూవ హృష్టా



654 ఖరదూషణత్రిశిరుల వధము.

హాతిం[illegible]వాడై మహర్షులకు సుఖంబు గూర్చినయారాముని జూచి మిక్కిలిసంతుష్ట యై పనిమిటిని బిగియ గాఁగిలించుకొన్నదయ్యె. జనకరాజసుత యాసీత రాక్షసగ [illegible]లు హతము లగుటకుఁ బరమసంతుష్టిం బొంది రాముఁడును సమరంబున నే

[illegible] విశేషార్థము:— పదునాలుగువేల రాక్షసులతో [illegible] [illegible] కలఁగఁబడుచున్న సీత [illegible] గెలుపునొందెరా[illegible] [illegible] — (౧౦ దృష్ట్వా) ఆరాముని జూచి— [illegible] [illegible] సమీపమున రాఁగా కన్నులకగపడుచున్న రాముని [illegible] [illegible]

[illegible]

మియు గాసి నొందకుండుటయుం జూచి మఱియుఁ దుష్టినొందినదయ్యె. అంత నప్పడు రాక్షసులపిండులనెల్లం జెండాడి యందులకై మహర్షులు ముదితులై పూజించుచుండఁ

నది 'సతి ధర్మిణిధర్మాః' 'ధర్మియుండఁగా ధర్మములు కలుగును' అను న్యాయముచొప్పున రాముని జయరూపమైన ధర్మి లభింపఁగా దానిధర్మమైన హర్షమును గలిగెనని యర్థము. లేక (హృష్టా) గగ్గురుపాటు నొందినది లోపలి ప్రీతియొక్క మొలకలవలె నున్న నిడు పెండ్రుకలతోఁ గూడినది. ఇట్లు రాముని శౌర్యమును జూచి ప్రీతినొందుటకు హేతువును జెప్పుచున్నాఁడు (వైదేహీ) 'మిథిలాధిపతిర్వీరః' 'జనకుఁడు వీరుఁడు' అన్న వీరుని కులమునఁ బుట్టినది గాన రాముని వీరత్వము కొలఁది దెలిసి ప్రీతినొందినదనుట, (భర్తారం పరిషస్వజే) కొలఁదిలేనట్టి ప్రేమాతిశయమును గలిగియుండుటచే తానై కౌఁగిలించెననుట, (భర్తారం) లోకభర్తయైనవానిని తాను సర్వలోకములకు బాలగాన తనబిడ్డలైన సర్వలోకులను రక్షించుటను జూచి. (పరిషస్వజే) యుద్ధములు గ్రుచ్చుకొనినట్టి గాయములను వెలివెచ్చగానున్న పాలిండ్లతో నొత్తెననుట, (పరి+సస్వజే) (పరి) సర్వావయవములు గాఁ—పరిపూర్ణముగా వెనుకను ముందును ప్రక్కలను స్పృశించెననుట, యుద్ధమున వెన్నుఁ జూపి పాఱిపోవనివానికి వీఁపున బాణము తగులుటయే కలుగదు గాని శత్రువులు నలుప్రక్కల క్రమ్మి ఆయుధములను వైవఁగా వీఁపునఁ గూడ వ్రణము సంభవించినది. మఱి బాణములు పక్కఁగాఁ బ్రయుక్తములై అటొసఁగ నుచ్చికొని వీఁపున వెడలుటయుఁ గలఁదు గావున వీఁపున వ్రణము సంభవించును. కావున నే నీరి సులివెచ్చలినమ్మలతో వీఁపునందలి గాయములనుగూడ నొత్తెననుట, (మహర్షీణాం సుఖావహం పరిషస్వజే) మహర్షులకు సుఖావహుఁడైనవానిని కౌఁగిలించినది—అనఁగా పుత్రులయెడ భర్తయుపకరింపఁగా పుత్రులయందలి వాత్సల్యముచేత వారి కుపకరించిన భర్తయెడల సంతోషించు భార్యవలె నే ఋషిజనుల రక్షించినందులకు రాముని కౌఁగిలించుకొనెను. ఇచట 'రాముని విడిచి గుహకుఁబోయిన సీత, ముందుగనే వెడలివచ్చి సమస్త శత్రువులను నిరసించిన రాముని కౌఁగిలించినది' అనుటచే హృదయంగుహనున్న జీవుఁడు పరతంత్రుఁడై ఆచార్యముఖముగా పరమశేషినిఁ జూచి యతనిచే సకలవిరోధినర్గము నివర్తింపఁబడఁగా ఆ గుహనుండి వెడలి నిత్యసూరిసభనడుమఁ గూర్చున్న శేషిని జొంది తద్భోగపరీవాహము ను అనుభవించెనని ధ్వనిచూపట్టుచున్నది గోవిందరాజులు.

వి:—(తిం) 'తేఱు యావత్త ఏవాతౌ రాక్షసాస్తు వపృ తేసర్వేః' 'నా రెందటో తాను అంపమై రాముఁడు గనుపట్టెను' అన్నట్లు తెలిక్కలమందు తనయిచ్చచే బరిగ్రహించిన పదునాలుగువేల దివ్యమంగళవిగ్రహములు గలవాఁడగుటచే ఒక్కొక్కరాక్షసునికి ఒక్కొక్కరాముఁడుగా నగపడుచున్నవాఁడని తచ్ఛబ్దార్థము, లేక (తిం) ఇంద్రాదులెల్ల నొక్కటిగాఁ గూడియు ఎదిరింపరాని బలవంతులగు పదునాలుగువేల రాక్షసులను ఒకటొన్నఁ గడియలో తాను గొట్టువడకయే యవలీలగా సంహరించి తన నుండుట నిలుచున్నవానిని, లేక (తిం) 'రామజామాతరం ప్రాప్య స్త్రియం పురుషవిగ్రహమ్' 'పురుషవిగ్రహముతో నున్న కేవల స్త్రీయైనను అల్లునిగాఁ బొందె' అని అజ్ఞానముచేఁ దాను బూర్వము పరిహసించినవానిని, (తిం) 'వైర్ధమాంశ్చ ధ్వజాగ్రాణి వర్మాణిచ శిరాంసిచ । బాహూన్ సహస్తాభరణాన్ రూన్ కరికరోపమాన్ । చిచ్ఛేద సమరే రామః' 'వారిబండ్లను టెక్కెములకొనలను కవచములను శిరములను విరుదాభరణములతోఁ గూడిన భుజములను, ఏనుఁగుతుండములవంటి తొడలను, రాముఁడు యుద్ధమున ఛేదించెను' అన్నట్లు (శత్రుహన్తారం) శత్రులను హతులను జేసినవాఁడైన రామునిఁ జూచి, మఱియు 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం। ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అన్న తన ప్రతిజ్ఞను పరిపాలింప నవతరించి అసజ్జనులగు రాక్షసులను జంపి సజ్జను లగు ఋష్యాదులకు

గా రాజిలుచున్న రాముని జూచి, చంద్రబింబమువంటి నెమ్మొగము గలయా చెలువ మలికిమలికి బిగ్గ గిన్గుంగలించుకొని పరమసంతుష్టురాలయ్యెను. ఇది ముప్పదవసర్గము.

— ✧ —

{ అకంపనుఁడు జనస్థానమున ఖరాదిసమస్తరాక్షసవధమును రావణునకుఁ బోయి తెలుపుట. రావణుఁడు మారీచునికడకు వచ్చి సాహాయ్యము వేఁడుట. మారీచుఁడు రాముని ప్రభావమును బోధింపఁగా రావణుఁడు లంకకు మరలుట. }

[illegible] జనస్థానమునుండి త్వరితముగా లంకకుఁ బోయి [illegible] 'రాజా! జనస్థానమం దున్న రాక్షసులు పెక్కండ్రు [illegible]

[illegible]

[illegible]

యుద్ధమున హతులయిరి. ఖరుఁడును దూషణత్రిశిరులును హతులయిరి. నేను మాత్ర మెట్లో తప్పించుకొనివచ్చితిని' అనెను. రావణుఁడు సహజముగానే కుపితుఁడై కన్నెఱ్ఱఁబాఱి యుండువాఁడు; మఱి యకంపనుఁ డట్లు చెప్పినప్పుడు మిక్కిలియుఁ గ్రుద్ధుఁడగుటవలన మఱింత కన్నులెఱ్ఱఁబాఱ దహించువాఁడుంబోలె చూచుచు వానితో 'చచ్చినవాఁడెవ్వఁడు నా దయినజనస్థానమును హతముచేసినవాఁడెవఁడు? ఇంక వానికి సమస్తలోకములందును నిలువ నీడయెక్కడిది? నాకు అప్రియమునుగావించిరేని, దేవేంద్రుఁడుగాని కుబేరుఁడుగాని యముఁడుగాని విష్ణుదేవుఁడుగాని సుంత మాత్రమును సుఖమును బొందఁజాలరుసుమా. నేను యమునికి యముఁడను; అగ్నిని కూడ దహింతును, మృత్యువునకుఁగూడ మరణధర్మమును గూర్పనేర్తును. నేను క్రుద్ధుఁడనయితినేని, నా తేజమున సూర్యాగ్నుల నిద్దఱినింగూడ దహింపఁగలను. నా వేగమున వాయువు వేగమునుగూడఁ ద్రోసివేయఁగలుగుదును' అనెను. అకంపనుఁ డట్లు క్రుద్ధుఁడగుటఁ జూచి యకంపనుఁడు చేతులుమోడ్చి భయపడుచు మాటలు తొట్రుపడ 'అభయ'మని రావణుని యాచించెను. రాక్షసప్రభుఁడు [illegible] వాని కభయమొసఁగెను. వాఁడంతట భయమును విడిచి నమ్మిక గలిగి [illegible] రావణునితో 'దశరథునికుమారుఁడు రాముఁ డనువాఁడు గలఁడు. అతనిరూపము లోకోత్తరమయినది. అతఁడు నవయువకుఁడు. అతనికి మూఁపులు ఆఁబోతుమూఁపుములవలె నుండును; బుజములు గుండ్రనై [illegible] నిడుపులుగా నుండును. అతఁడు మంచివీరుఁడు; మిక్కిలి కీర్తిగన్నవాఁడు; శ్రీమంతుఁడు; అసమానబలపరాక్రమసంపన్నుఁడు. అతని చేతనే జనస్థానమునందలి రాక్షసులును ఖరుఁడును దూషణుఁడును హతులైరి' అనెను. రాక్షసాధిపతి యగు రావణుఁడు అకంపనుని మాటవిని సర్పరాజువలె నిట్టూర్చి వానితో 'అకంపనా! ఆ రాముఁడు దేవేంద్రునిని దేవతలను గూడి జనస్థానమునకు వచ్చెనా యేమి? లేక యొంటివాఁడై [illegible]

మాగతిః' అనిమూలము విశేషార్థము:- లంకకు జనస్థానము ప్రతిద్వారము [illegible] మొదలగువారు [illegible] గలిసియున్న రాజ్యము [illegible] లంక ఒక్కటియే; [illegible] జనస్థానమెక్కడిది? ఆ జనస్థానము నశింపఁగా లంకకు మూసియున్న ద్వారము తెఱచినట్లు-(గతా) [illegible] కేశాంతనుమీ! (రాక్షసా) నీవు రాక్షసులకుఁగదా [illegible] రాక్షసులు [illegible] (దూషణః) ఒక్కరిద్దఱు నశించినను హానిక లుగునవఁగా [illegible] (సాకం) [illegible] పంచబడెదరి-పంచప్రాణములతో మున్న వారు గారు సమస్తరాక్షసులు నశింపఁగా ఖరుఁడు [illegible] నఁగా చెప్పుచున్నాఁడు. (ఖరశ్చ) ఖరుఁడును హతుఁడాయెను-ఇట్టి [illegible] చేతిలో [illegible] హతులైరని చెప్పఁబడినది. (కథంచిత్ అహమాగతః) నేనెట్లో వచ్చితిని-పూర్వము రావణునితో 'స్త్రీవధ శంకయా నేన ఏకాకీ ధంచిష్ముక్తానామ్' 'స్త్రీవధమునకు జంకుచు నన్నొక్కనిని ఎట్లో విడచి పెట్టెనాఁడు' అని జనస్థానమునుండి తాను తప్పించుకొనివచ్చినందులకు స్త్రీత్వమే హేతువుగాఁ జెప్పటంబట్టి అకంపనుఁడును స్త్రీవేషమున నే తప్పించుకొని వచ్చినాఁడని యూహించుకొనవలె.

యఁగలఁడు? నాకాపిసరము చెప్పుము అనెను. అకంపనుఁడు మరల రావణుఁడు చె ప్పినమాటవిని మహాత్ముఁ డగునా రాముని బలమును పరాక్రమమును జెప్పఁదొడై రావణునితో 'రాముఁ డనువాఁడు మహాతేజస్వి; సమస్తధనుర్ధరులలో నగ్రగణ్యుఁడు. దివ్యాస్త్రములను గన్యకల్యాణగుణములచేతను సంపన్నుఁడు. యుద్ధమున దేవేం ద్రునితో సాటియైనవాఁడు. ఆ రామునకుఁ దగినట్లుగా లక్ష్మణుఁ డనునొకతమ్ముఁడు గలఁడు. అతఁడు బలవంతుఁడు; అతనికన్నులెఱ్ఱనిసెరల మురువు గులుకును; కంఠధ్వని భేరివలె గంభీరముగా నుండును; మొగము చంద్రబింబమువలె డంబుమీఱును. శ్రీమంతుఁడును రాజశ్రేష్ఠుఁడు నగునారాముఁడు, వాయువు అగ్నితోఁ గూడినట్లు, ఆ ల క్ష్మణునితోఁ గూడియున్నాఁడు. ఆ రాముఁడే జనస్థానము నంతయుఁ బడఁగూల్చెను. మహాత్ములు దేవతలెవ్వరుగాని యచటికి వచ్చి రామునకు సహాయపడినది లేదు. ఈవి ష యమును సంశయింపవలదు. బంగారుపింజలు గలగఱులబాణములను రాముఁడు ప్ర యోగింపఁగా నవి ఐదేసితలలు గలపాములై రాక్షసులను భక్షించినవి. *రాక్షసులు భ యమున స్రుక్కి యాత్మరక్షణార్థము ఏయేమార్గములఁ బాఱిపోవుదురో ఆయామా ర్గములయందెల్లను రాముఁడే వారికెదుటఁ గాన్పించుచుండెను. అనఘా! రాముఁడీప్ర కారముగ జనస్థానము నంతయు నాశము నొందించెను' అనెను. అకంపనుఁడు చెప్పినది విని రావణుఁడు 'నేను రాముని లక్ష్మణుని జంపుటకై జనస్థానమునకుఁ బోయెదను' అనె ను. రావణుఁడట్లు చెప్పుటవిని యకంపనుఁడు †'రాజా! రాముని బలమును పౌరుషమును జ

* శ్లోకములకు మూలము 'యేనయేనచ గచ్ఛంతి రాక్షసా భయకర్శితాః। తేనతేనస్మపశ్యన్తి రామమే వాగ్రతః స్థితమ్' దీనికి విశేషార్థము:—(యేనయేనగచ్ఛన్తి) ఏయేమార్గమునఁ బోవుదురో ఆయామార్గమున కెదుట రాముఁడే యున్నట్లు చూచెదరు. మార్గమందెల్ల రాముఁడే కనుపట్టుట భయము చేతనని తెలియం బడు. కేక (యేనయేనచ) ఏయే వస్తువులను దాఁగికొనుటకు సాధనములుగాఁ దలఁచి, (గచ్ఛన్తి) పోవుదు రో, (తేనతేన) ఆయా వస్తువులందు, (రామమేవ అగ్రతః స్థితం పశ్యన్తి) రాముఁడే కెదుటనుండఁగాఁ జూచెదరు—ఇట్టి రాక్షసుని కోపోద్రిక్తుఁ డగు రాముఁడుగా నిచ్చచేత దేవాయులు పరిగ్రహించుట ధ్వనించుచున్నది. ఇట్లు మహాశ్వరతత్త్వము

† శ్లోకమునకు 'శృణు రాజన్ యథావృత్తం రామస్య బలపౌరుషమ్। అసాధ్యః కుపితో రామో విక్ర మేణ మహాయశాః। ఆపగాయాస్తు పూర్ణాయా వేగం పరివారయేచ్ఛరైః' అనిమూలము. విశేషార్థము:—(య థావృత్తం) వాలిదానవాదులఁ జంపిన అతిమానుషకర్మములను దప్పకుండునట్లుగా రాముని బలపౌరుష ములు గల్పింపనవి—లేక (రామస్య వృత్తం) రాముని ఇతిహాసపురాణోక్తమైన వృత్తాంతమును, (య థావత్) కలరూపముగాను,(బలం) పరులను క్రిందుపఱచు సామర్థ్యమును,(పౌరుషం) మహాపురుషకర్మము లెట్టివనియునుటు,(కుపితః) మంచ్యాదనత్రికమించినందులకు నిగ్రహముగలవాఁడు, (రామః) రమయతి అనువ్యుత్పత్తిచే రామునికోపము అపూర్వమని వ్యంజితమగుచున్నది. (విక్రమేణ అసాధ్యః) విక్రమ మునకుఁ బ్రాపించి చేసి వారింపవలనుగానివాఁడు, (అసాధ్యః) అని ఉపపదము మఱొకటి కాక సామా న్యముగాఁ జెప్పుటచే బ్రహ్మరుద్రేంద్రాదులకును అసాధ్యుఁడనుట ధ్వనించుచున్నది. (మహాయశాః) లో కములను జేరియునను ప్రసిద్ధముగానున్న విభవముగలవాఁడు అనిమూర్థము. దీనిచే త్రివిక్రమావతారము

రిగినది జరిగినట్లుగాఁజెప్పెద వినుము. మహాయశుఁడగు రాముఁడు కుపితుఁడై పరాక్రమముఁజూపెనా, అతనిని సాధింప నెవ్వరికి నలవిగాదు. అతండట్లు కోపించి పూనెనేని పరిపూర్ణమైన నదీప్రవాహమునైనను బాణములచే నరికట్టి నిలుపును. *ఆ రాముఁడు నవగ్రహములతోడను నిరువదియేడు నక్షత్రములతోడను లక్కిఁన జ్యోతులతోడనుగూడ నాకాశమునంతయు చెల్లచెదరు గావింపఁజాలును. శ్రీమంతుఁడా రాముఁడు సముద్రమున భూమి మునుఁగునేని, దానినిగూడ లేవనెత్తును. ‡రాముఁడు

సూచితమగుచున్నది. 'ఆపగాయాః సుపూర్ణాయా వేగం పరివారేచ్ఛరైః' 'పూర్ణమైన నదీప్రవాహపు వేగమును మాన్పఁగలఁడు' అనుటచే 'భయానకావర్త శతాకులానదీ మార్గం గతా సింధు రివా [illegible] తే॥' 'భయంకరములైన నందలకొలఁది సుళ్లచే చుట్టుకొన్న నది [illegible] మార్గమును పొందెను.' అను భాగము ప్రాగ్భాగమున భవిష్యత్కృష్ణావతారముగాని భూతకృష్ణావతారముగాని వ్యక్తమగుచున్నది - అని శ్రీ మహేశ్వరతీర్థులు.

* ఇందులకు మూలము 'సతారగ్రహనక్షత్రం నభశ్చాప్యవపాతయేత్ । అసౌ రామస్తు సీదన్తీం శ్రీమానభ్యుద్ధరేన్మహీమ్॥' (సతారగ్రహనక్షత్రం) నక్షత్ర గ్రహతారములతోఁగూడిన, (నభశ్చ) అని వానికి అధిష్ఠానమైన ఆకాశమును [illegible] (అవపాతయేత్) [illegible] అనిచెప్పుటచే త్రివిక్రమావతారము ధ్వనించుచున్నది. అట్లే 'సోఽ యం [illegible] తరగం [illegible]' అనిశ్రుతి (సీదన్తీం) మునుఁగుచున్న, (మహీం అభ్యుద్ధరేత్) భూమిని [illegible] అనుటచే వరాహావతారము సూచితము. ఇందు (శ్రీమాన్) అనుటచే 'అ [illegible] ' 'ఇతరములైన యవతార [illegible] సీమె [illegible]' వరాహాద్యవతారము లన్నిటను లక్ష్మి అనువర్తించుచుండుట సూచితమగుచున్నది. ఇట (శ్రీమాన్) అని లక్ష్మినిగూడఁ జెప్పుటంబట్టి శ్రియఃపతి, 'సీదన్తీం మహీమభ్యుద్ధరేత్' అనుట [illegible] యందలి జనులను అనుగ్రహింపఁగా సంసారమందు మునుఁగు చేతనులను ఉద్ధరించునని భావము సిద్ధించుచున్నది. శ్రియఃపతికి పరత్వము [illegible] మోక్షప్రదత్వము గావున (శ్రీమాన్) శబ్దము శ్రియఃపతియగు పరుఁడు సంసారమునుండి యుద్ధరించి మోక్షమునొసఁగునని యున్నది. (శ్రీమాన్ మహీమభ్యుద్ధరేత్) అనుచో లక్ష్మితోఁగూడియె భూదేవి నుద్ధరించినాఁడు గావున లక్ష్మి [illegible] భూదేవి నుద్ధరించుటయందు సహాయపడుటచే వర్ధిష్ణుకు [illegible] సూచితము. [illegible] మహేశ్వరతీర్థులు

‡ ఇందులకు 'భిత్త్వా వేలాం [illegible] లోకానాం ప్లావయేద్వ్యథు [illegible] వాయుం బాణైర్నివారయేత్' అనిమూలము. సముద్రవేలను భేదించి లోకములను మునుఁగఁజేయుటచే [illegible] రము ధ్వనితము. అనఁగా—లోకములను ముంచుననుటచే సంహారకారణమును [illegible] యుచున్నది. మహేశ్వరతీర్థులు. సముద్రవేగమును బాణములచే నిలుపుననుటచే [illegible] సముద్రబంధనము ధ్వనితము. (వాయుం వా [illegible]) ఇటవాయువు ఆకాశాదిభూతముల [illegible]. సమస్త భూతములకు 'పృథివ్యప్సు లీయతే' 'ఆపస్తేజసి లీయన్తే' అన్న ప్రకారము ప్రళయము గావించునని ధ్వనించుచున్నది. మఱియు నీ ప్రళయము మీఁది శ్లోకమున 'సంహృత్య' అని యనువదించుటచేతను ఇట సరిగా ధ్వనితమగుచున్నది. అని శ్రీ మహేశ్వరతీర్థులు.

స్వాతంత్ర్యుఁడుగావున సముద్రము చెలియలికట్టను భేదించి లోకముల నన్నిటిని జానిజలముల ముంచును; బాణములచే సముద్రపువురవడినిగాని వాయువువేగమునుగాని నడఁగఁద్రొక్కును. *మహాయశుఁడగునాపురుషసింహుఁడు పరాక్రమమున లోకముల నన్నింటిని సంహరించి మరల మొదటనుండి ప్రజలను సృజించుటకుఁగూడ సమర్థుఁడు. † రావణా! స్వర్గము పాపజనులకుఁ బడయనలవిగానట్లు నీకుఁగాని మన రాక్షసజనములకుఁగాని యుద్ధమున రాముని జయింప నలవిగాదు. ‡ దేవాసురులందఱు నొక్క...

---

* ఇందులకు 'సంహృత్యవా పునర్లోకాన్ విక్రమేణ మహాయశాః। శక్తస్స పురుషవ్యాఘ్రః స్రష్టుం పునరపి ప్రజాః' అనిమూలము (పునః సంహృత్య) అని మరలసంహరించుటను జెప్పుటచే పూర్వపు సంహారమును సృష్టియు నితఁడే చేసినవాఁడని వ్యంజితమగుచున్నది. (లోకాః) లోకములు అని బహువచనము ఏవిశేషణమునుచేరను సంకోచమునొందక సామాన్యముగాఁ జెప్పఁబడుటచే అండములతోఁజేరిన సర్వలోకములును వివక్షితములు, (విక్రమేణ) సంకల్పమాత్రముచేత-ఇందులకు 'ఏతస్యవా అక్షరస్య' ఇత్యాదిశ్రుతులు. (మహాయశాః) షడ్గుణైశ్వర్యములవలనఁ గలిగినప్రసిద్ధి యుటఁజెప్పఁబడియె (శక్తః) అనంతశక్తిగలవాఁడు 'పరాస్యశక్తిః' అని యిందులకుశ్రుతి. 'ఏకోహవైనారాయణః' ఇత్యాదిశ్రుతులు నారాయణునికే సృష్ట్యాదుల కర్తృత్వము చెప్పుచుండఁగా రామునికట్టికర్తృత్వమెట్లు పొసఁగా, (సపురుషవ్యాఘ్రః) ఆపురుషోత్తముఁడు- 'సహిదేవైరుదీర్ణస్య' ఇత్యాదులచే ఆనారాయణుఁడే రాముఁడుగా నవతరించినాఁడు అని యర్థము, కాన రామునికి కర్తృత్వముగలదని భావము. (స్రష్టుం పునః) మరల సృజించుటకు - ఇట (పునః) అనుట పూర్వసృష్టిగూడ ఇతనికి లోనైనదేయని సూచించుచున్నది-అని శ్లోక - మహేశ్వరతీర్థులు.

† ఇందులకు మూలము 'నహి రామో దశగ్రీవ శక్యో జేతుం త్వయా యుధి। రక్షసాం వాపిలోకేన స్వర్గః పాపజనైరివ' (రామః) విక్రమములచే రంజింపఁదగినవాఁడు. (దశగ్రీవ) పదిపుత్తుకలు గలవాఁడగురావణుఁడు-ఎవరికిలేని పదితలలు నాకున్నవి అని కదా నీకు గర్వముగలిగినది. రాముఁడును రామానుజుఁడును సహస్రశిరములు గలవారు సుమీ యని దశగ్రీవశబ్దముచే సూచితమగుచున్నది, (త్వయా జేతుం యుధశక్యః) యుద్ధమునజయించుటకు నీకు నలవిగాఁడు, అల్పశక్తిగల నీవు అపరిమితానంతశక్తిగలరాముని యెట్లు గెలువఁగలవనుట. (రక్షసాం) నముచి హిరణ్యకశిపుఁడు శంబరుఁడు బలిమొదలైనరాక్షసులయొక్క, (లోకేన) సమూహముచేతను జయింప నలవిగానివాఁడనుట. జయము నీకెంతమాత్రము గలుగ నేరదను చున్నాఁడు. (స్వర్గః పాపజనైరివ) పాపులకు స్వర్గమెంతమాత్రమును గలుగనట్లు నీకు రాముని జయించుట గలుగదనుట. మేము ప్రసిద్ధులమై పెక్కండ్రముండఁగా ఒక్కని జయింప లేమనుట యెట్లనఁగాఁ జెప్పుచున్నాఁడు, (స్వర్గః పాపజనైరివ) పాపజనులు పెక్కండ్రుండియు ఒక్కస్వర్గమును జయింపలేనట్లు మీరు పెక్కండ్రయ్యు రామునొక్కని జయింపలేరని భావము.

‡ ఇందులకు మూలము 'నతం వధ్య మహం మన్యే సర్వైర్దేవాసురైరపి!' రాక్షసులగుమనము ఒంటిగా గెలువ లేకపోయినను ఇంద్రజిత్తుచే గెలువఁబడిన యింద్రాదులను తోడుచేసికొని గెల్వరాదా యనెడిశంకను వారించుచున్నాఁడు, (దేవాసురైః) దేవతలచేతను అసురులచేతను-ఇట బహువచనముచే తినే సర్వదేవాసురులును గ్రహింపఁబడఁగా మరల 'సర్వ' శబ్దమును పెట్టుటవలన భూతభవిష్యద్వర్తమానకాలములందలి ఇంద్రాదులందఱిని యుక్తముగాఁగొని చెప్పినట్టుగా తెలియునది. ఇట్లు రాముని

టిమ్మైనను రాముని వధింప శక్యము గాదని నాయభిప్రాయము. రాముని వధించు నుపాయమొకటియున్నది. దానిని జెప్పెద. ఎచ్చరికతో వినుము. అతనికి సీతయనుభార్య యొకతెగలదు. ఆబిడ మిక్కిలి యుత్తమురాలు; బెడంగారు నెన్నడుముగలది. నవయౌవనము గలిగియుండునది. ఆ చెలువ యవయవములు ఒండొంటికి సమముగా తీరియుండును. ఆయింతి కాంతలలోపల మేలుబంతి; రత్నాభరణములతో రాణించుచుండునది. దేవతలలోఁగాని గంధర్వులయందుఁగాని, యప్సరసలలోఁగాని, దానవులలోఁగాని యాసీతకు సవతియైనవనిత లేదు? ఇంక మనుష్యులలో నెక్కడిది? ఆ మహారణ్యమునకు నీవుపోయి బలాత్కారమున రామునిభార్యను దొంగిలికొని రమ్ము. రాముఁడు సీతయందు మిక్కిలియు కామముగలవాఁడు గావున సీతను బాసి యుండఁజాలక ప్రాణములు విడుచును' అని చెప్పెను. *రాక్షసులకేఁడును మహాబా

గెలువ నలవికాదని,(అహంమన్యే) నేను దలఁచుచున్నాను నేను రాక్షసజాతిని బుట్టినను సుకృతపరిపాకవిశేషమున శ్రీరామమహాత్త్వమును గూర్చినజ్ఞానము నాకుఁగలిగినది - సీతో 'అసురం యోనిమాపన్నా మూఢాజన్మనిజన్మని' అను శాస్త్రరీతిని దుష్కర్మవశమున ఇట్టిజ్ఞానము గలుగదయ్యెనని భావము. అనిశ్లోకి-మహేశ్వరతీర్థులు.

ఇట అకంపనునికి రామునిఁగూర్చిన పరతత్త్వజ్ఞానము సనత్కుమారాదులు చెప్పిన యితిహాసాదుల వినుటచేఁగాని, మాల్యవంతుఁడు మొదలైనవారు సుమాలిమాలిప్రభృతి వృత్తాంతములు చెప్పుటవలనఁగాని, విశ్వరూపాదుల దర్శించినట్లు పదునాలుగు వేలరాక్షసులతో పోరునప్పుడు ఒక్కొక్కరాక్షసునికి రాముఁడు ఒక్కొకవిగ్రహముచొప్పునఁ గనఁగొనుటచేఁగాని కలిగియుండవచ్చును. లేక అకంపనుని పేరుబూపి తానే రామునిపరత్వమును ప్రకటించినాఁడనియుఁ దలంచినచో విరోధ మేదియుఁ గలుగదు–తన్నిశ్లోకి.

ఇందులకు 'అరోచయత తద్వాక్యం రావణో రాక్షసాధిపః। చిన్తయిత్వా మహాబాహు రకంపన మువాచహ' అని మూలము. దీనికిట్టు స్తవార్థము:—రావణుఁడు అకంపనునివలన రామువృత్తాంతమును విన్నపిదప,(చింతయిత్వా) త్రేతాయుగమున శ్రీరాముఁ డవతరించు నని సనత్కుమారుఁడు చెప్పినవాక్యమును దలఁచుకొని, శ్రీరామునిచేత వధమునుగోరినవాఁడై,(తద్వాక్యం) సీతను అపహరింపుము అని యకంపనుఁడు చెప్పినవాక్యమును, (అరోచయత) అనుకూలముగానున్నదని యంగీకరించెను. ఇందులకు ఉత్తరరామాయణమున రావణసనత్కుమారులనుగూర్చి అగస్త్యునికిని రామునికిని గలిగినసంవాదమును జూచునది. అందు అగస్త్యుఁడు రామునితో 'రామా! రావణుఁడు మున్ను సీతను అపహరించిన కారణము వినుము. తొల్లి కృతయుగమున రావణుఁడు బ్రహ్మపుత్రుఁ డగుసనత్కుమారునిఁజూచి దైత్యులును దానవులును రాక్షసులును యుద్ధమునహతులై యేగతిఁ బొందుదురు. విష్ణుఁడెందులకు వారిని జంపుచున్నాఁడు' అని యడుగఁగా సనత్కుమారుఁడు 'విష్ణువుచేఁ జంపఁబడినరాక్షసులందఱును అద్దేవునిలోకమునే పొందిరి. అద్దేవునికోపముకూడ వరముతో సాటియైనది' అనఁగా రావణుఁ డాశ్చర్యపడి 'ఆ విష్ణువుతో నాకు యుద్ధమెప్పుడు గలుగును?' అని యడుగఁగా సనత్కుమారుఁడు 'రావణా! కొంతకాలమోర్చియుండుము. కృతయుగము గడచి త్రేతాయుగ మారంభింపఁగానే దేవహితార్థముగా భగవంతుఁడు ఇక్ష్వాకుకులీనుఁడగు దశరథమహారాజునకు రాముఁడనుపేరఁ గొడుకై పుట్టగలఁడు' అని చెప్పెను. రావణుఁ డదివిని యతనితో

హుఁ డగు రావణుఁ డకంపనునిమాటకు నిష్టపడి దానిని జక్కఁగా నాలోచించి వానితో 'మంచిది నేనొక్కఁడనే ప్రొద్దున సారథితోఁగూడఁబోయి సంతోషమున నీవు చెప్పినసీత నిమ్మహాపట్టణమునకుఁ దీసికొనివచ్చెదను' అనెను. రావణుఁ డిట్లు చెప్పి యంత ప్రాతఃకాలమున, సూర్యునివలె మెఱయుచు గాడిదలు పూన్చియున్న రథము నారోహించి దిక్కులు వెలిఁగించుచు బయలువెడలెను. రాక్షసప్రభుం డయినయా రావణునిమహారథము ఆకాశమార్గమునఁ దిప్పంబడుచు, మేఘమండలమునం దిరు గు చంద్రునిభంగి ప్రకాశించుచుండెను. ఆ రావణుఁడు మారీచాశ్రమముఁ జేరి యచ్చట తేరుడిగ్గి తాటకాపుత్రుఁ డగుమారీచునొద్దకుఁబోయెను. మారీచుఁడు మనుష్యులకు దుర్లభంబు లయినభక్ష్య భోజ్యంబులచే రాక్షసప్రభుని రావణునిఁ బూజించెను. మారీచుఁడు రావణునికి గద్దెయిడి యర్ఘ్యాదులం బూజించి మహార్థ మయినవచనము న వానినిం జూచి 'రాజా! రాక్షసేశ్వరా! రాక్షసులందఱికిని కుశలమా? నీవింత వేగిరముగా వచ్చుటవలన నాకు సంశయము కలుగుచున్నది' అనెను. మహాతేజుఁ డగు రావణుఁడు మాటలయందు నేర్పరిగావున మారీచుఁ డిట్లు చెప్పఁగా నంతఁ దాను వానితో 'నాయనా! అక్లిష్టకర్ముఁ డగురాముఁడు నాతలారిని ఖరుని చంపినాఁడే! మఱి యెట్టివారికిని వధింప నలవి గానిజనస్థానమందలిరాక్షసులును అందఱును యుద్ధమున వానిచేఁ గూలిరి. వానిభార్య నపహరింపనున్నాను.నీవు ఈవిషయమున బంధువులనెల్లఁ బోఁగొట్టుకొని యున్ననాకు సహాయము గావింపుము' అనెను. ఆరాక్షసేంద్రుఁడు చెప్పినమాటను విని మారీచుఁ డతనితో 'రాక్షసపాలకా! మిత్రునివలె నయికి నగపడుచు లోపల నీకు శత్రువై నిన్నుఁ జెఱుపఁదలంచిన వాఁడెవ్వఁడు నీకు సీతపేరు చెప్పెను? ఎవ్వఁడు నీచే తిరస్కృతుఁడై నీయైశ్వర్యమునకు నోర్వకున్నాఁడు?సీత నిచ్చటికిఁ దెమ్మని నీకుఁ జెప్పువాఁ డెవఁడు? వానిని నాకుఁ జెప్పుము. ఎవ్వఁడు, రాక్షసలోకమున కెల్ల కొమ్ము వలె నున్నాఁడై యున్న నిన్నుఁ ద్రుంపఁజూచినాఁడు? ఎవ్వఁడు ని స్త్రీవిషయమునఁ బురికొలుపుచున్నాఁడో వాఁడే నీకుశత్రువు; సందేహము లేదు. ఎవ్వఁడు నిన్నుఁ గ్రూరసర్పమునోటనుండి కోఱఁ బెఱికింపుమన్నాఁడు? ఎవ్వఁ డిట్టి కార్యముచే నీకు చెడుత్రోవను పట్టించినాఁడు. రాజా! సుఖముగా నిదురించుచుండఁగా నీతల నెవ్వఁడుగొట్టినాఁడు? రావణా! పరిశుద్ధ మైనయున్నతవంశమునఁ బుట్టుటయే తొడవై నతొండముగాఁ గండమిాఱి,సహింపరాని ప్రతాపమే మదజలముగా చెలువుసూప,చక్కఁగాఁ దీరిన నిడుదబాహువులే నిడుదకొమ్ములుగా నెమ్మిసూప, దనమదగంధమును మూర్కొ-

విశేషమునుగాని సనత్కుమారుఁడు చెప్పినవాక్యము మాటికి నిందించుచు మదముతో యుద్ధాభిముఖుఁడు రావణుఁడు. ఇందులకుఁగాఁపె రావణుఁడు సీతను అపహరించికొనిపోయి తల్లివలె యత్నముతోఁ గాపాడెను'అని యున్నకథ నూహించుకొనునది. దీనిఁబట్టి రావణుఁడు సీతారాములనుగూర్చి చెప్పఁబోవుమాటలు నయికి దుర్భాషలుగాఁదోఁచినను వా స్తవమునకు స్తుతిపరములే యగుననగాన అచ్చటచ్చట స్తుతిపరము గాఁగూడ వ్యాఖ్యానము చేయుదము.మహేశ్వరతీర్థులు.


న్నమాత్రనే తక్కినగజములను వలాయితములు సేయుంచు రాముండు దనుమదపుణ్యె నుంగును. ఇప్పుడు, ఈదేశమునను యుద్ధమునం దేతిమాదనైన నలవి కాదు. ఇంక యుద్ధము సేయుట చెప్పవలయునా? యుద్ధాగ్రమును సుండుటయే కోపమున నదుము దాం కియున్న నాలముగాం, గ్రాల, బాణములే వాఁడిగోళ్లు మొదల లగునవయవములుగాం గలిగి, కటికైననక్తిరమే కోఱలుగా మీఱు, పటువు లయినరాక్షసుల నెడి మృగములను జంపునది యగు రామండ కేసరిసింహము నిదురించుచున్నది. నీవు దానిని మేలుకొలువం దగదు. *రాక్షసరాజా! విల్లనెడి మొసలితోం గూడి, బుజములచే తూపు లేయు వేగమనెడి రొంపి గలిగి, బాణము లనెడియలలవంక్తులు మీఱి, యుద్ధమను మహాజలప్రవాహము వహించి, మిక్కిలి భయంకరముగా నున్న రామండనెడి మహాబిలమువాతం బడుట మొదలిమాత్రము యుక్తముగాదు. లంకేశ్వరా! కాఁబట్టి రామునిమొద కలంత విడువుము. రాక్షసేంద్రా! కలఁక విడువుము. లంకకు తెన్న పొమ్ము. అచట నీభార్యలంగూడి హాయిగా నిత్యము క్రీడింపుము. రాముఁడు తనపత్నిని గూడి యడవులం గ్రీడించుం గాక' యని చెప్పెను. మారీచుఁ డిట్లు చెప్పఁగా రావణుఁడు విని లంకకు మరలినవాఁడై యుత్తమంబగు తనగృహమును బ్రవేశించెను. ఇది ముప్పదియొకండవ సర్గము.

శూర్పణఖ రావణునియొద్దికిం బోవుట.

అంత శూర్పణఖ రాముఁ డొక్కఁడే భయంకరపరాక్రము లగుపదునాలుగు వేలరాక్షసులను దూషణుని ఖరుని త్రిశిరుని వధించుటంజూచి మరల మహాధ్వని గలుగునట్లు మేఘమువలె గర్జిల్లెను. రాముఁ డితరులకుఁ జేయ నలవిగానట్టి పరాక్రమకృత్యమును జూచి యది మిక్కిలి భయమునొంది రావణుఁడు పాలించు లంకకుం బోయెను. అట్లు పోయి పుష్పకవిమానాగ్రమునందు, మంత్రులు చాపున బలసి యుండఁగ, దేవతలతోఁ గూడఁ గూర్చున్న దేవేంద్రునివలెఁ, దేజము వెలుఁగు చున్న రావణునిఁ జూచెను. వాఁడు సూర్యునివలె వెలుఁగుచు, బంగారుమయమైన మేలియాసనమునఁ గూర్చుండి, బంగారపుటిటికరాలు వఱచినవేదియందు మిక్కిలియు నేయి వేల్వఁగా ధగధగఁ బ్రజ్వలించుచున్నయగ్నిహోత్రునివలెఁ దేజరిల్లు చుండెను. వాఁడు దేవతలకుఁగాని, గంధర్వులకుఁగాని, భూతములకుఁగాని, మహాత్ము లగుఋషులకుఁగాని యుద్ధమున జయింప నలవిగానివాఁడు; శూరుఁడు; నోరు తెఱచుకొని యుండుయమునివలె భయంకరాకారుఁడు. దేవాసురయుద్ధములందు నింద్రునివజ్రాయుధపువాటులచే వాని మేనియందు గంట్లువడి యుండెను. మఱి

---

*ఇట విందెని మొసలిగాఁ జెప్పుటచే తనకాలమందే పట్టుకొనఁబడుటయు, బాణములు వేయు వేగమును బురదగాఁ జెప్పుటచే దిగంబడిన పిదప తప్పించుకొనరామియు, బాణములను తరంగపంక్తులుగాఁ జెప్పుటచే మునుఁగుటకు అయితియు, యుద్ధమును జలపూరముగాఁ జెప్పుటచే దాఁట నలవిగామియు సూచితములు.



66+ ముక్కు-చెవులు తెగినశూర్పణఖ రావణునికడకు నెత్తురు కాలుంగా వచ్చి రామలక్ష్మణుల ధూర్తతను జెప్పుట.

ఐరావతము తనకొమ్ములకొనలు గ్రుచ్చఁగా వానివక్షమున మేటిదైనకాయలు నీటు గులుకుచుండును. వానికిఁ జేతు లిరువది ; తలలుపది; ఛత్రచామరాదు లయినవాని పరిచ్ఛదమును జూడ వేడుకదైనది. మఱియు వాఁడు విశాలం బగువక్షముగలిగిన వీరుఁడు; రాజలక్షణంబులు వన్నెగులుకువాఁడు, ఆభరణములందలి వైడూర్యమణులు తళతళమని వెలుఁగ వాఁడు మిక్కిలియుఁ బ్రకాశించుచుండును. అపరంజికుండలములు చెవుల గండుమీఱ, గుండ్రని బలుపుబుజములు గ్రాల, తెల్లని పలువరుస మురువు చూప, వెడఁదనోరు గలిగి పర్వతమువలె మిక్కిలియెత్తుఁబొడువునఁ బొడసూపుచుండును. దేవతలతోడి యుద్ధములందు నూఱుమాఱులు, విష్ణుదేవునిచక్రాయుధమునఁ గొట్టువడినవాఁడు; మఱి యితరము లైనమహాయుద్ధములందును నితరములైన యాయుధములచేతను గొట్టువడి గడిదేఱినదిట్టఁడు. దేవతలకుఁ గలసమస్తాయుధముల చేతను నట్లు గొట్టువడి గట్టిపాఱినమేనిదిట్టము గలవాఁడు. కలఁచి పుచ్చరానిసముద్రములనేనియుఁ గలఁచిపుచ్చువాఁడు; తలఁచినకార్యమును తోడనే చేసితీర్చువాఁడు. వాఁడు పర్వతములనేని యెగఁజిమ్మువాఁడు, దేవతలను మిక్కిలి నలఁచినవాఁడు, ధర్మములను ద్రుంచువాఁడు, పరస్త్రీలఁబట్టువాఁడును. సమస్తములైనదివ్యాస్త్రములను వాఁడు ప్రయోగింపఁ జాలును. వాఁడెప్పుడును పరులయజ్ఞములకు విఘ్నము లాచరించుచుండును. మఱియు వాఁడు భోగవతీపురమునకుఁ బోయి వాసుకి నోడించి తక్షకుని ప్రియభార్యను నపహరించెను. కైలాసపర్వతమునకుఁబోయి కుబేరుని గెలిచి కామగమన మగునతనిపుష్పకవిమానమును అపహరించెను. కుబేరునివన మగుచైత్రరథమును, అతని పుష్కరిణిని, ఇంద్రుని నందనవనమును, మఱియు నితర దేవతలయుద్యానవనములను, ఆ వీర్యవంతుఁడు, కోపముగొని నాశమునొందించెను. వాఁడు పర్వతశిఖరముఁబోలెఁ గ్రాలుచు, మహాభాగులును పరంతపులు నగుచంద్రసూర్యులుదయించునప్పుడు వారలను రెండుచేతులతో నడ్డగించును. ఆధైర్యశాలి మున్ను మహావనమునందు, పదివేలేండ్లు తపస్సు గావించి తనతలలను దానే త్రుంచి పూజోపకరణములుగా బ్రహ్మదేవునిఁ బూజించినవాఁడు. వానికి మనుష్యుఁ డొక్కఁడు తప్పఁ దక్కిన దేవదానవగంధర్వపిశాచపతగోరగాదులవలన యుద్ధమున మరణభయము గలుగదు. ఆ మహాబలుఁడు యాగములందు, బ్రాహ్మణులచే మంత్రముల నభిష్టుతమై పవిత్ర మగుసోమాభిషవశాలలయందలిసోమమును నాశముసేయును. వాఁడు, యాగము లంతయు ముగిసి దక్షిణ నిచ్చుకాలమున వానిం జెఱుచును. మఱియు వాఁడు క్రూరుఁడు; బ్రహ్మహత్య గావించువాఁడు, దుష్టచారుఁడు, నిర్దాక్షిణ్యుఁడు, నిర్దయుఁడు, ప్రజలకెప్పుడును గీడుసేయుటయందే వాని కాసక్తి. వాఁడు సమస్తభూతముల నేడ్పించుచుండును; సకలలోకములకును వెఱపుగొలుపుచుండును. ఇట్లు శూరుఁడును మహాబలవంతుఁడు నైనతనతోఁబుట్టువును రావణుని శూర్పణఖఁ గాంచినదయ్యె. అట్లు దివ్యవస్త్రాభరణములు దాల్చి దివ్య పుష్పమాలికలతో నొప్పుచు, సింహాసనమున లెస్సఁగాఁ

గూర్చుండి; లోకసంహారమున కుద్యుక్తుండయిన మృత్యువుంబోలె, బెడిదముగాఁ బాడకట్టుచు, మంత్రులు చుట్టును బలసి కొలువ వెలుఁగుచు, పౌలస్త్యకులమునకు సొంపు గూర్చుమహాభాగుఁడును శత్రుహంతయు నగురావణునియొద్దకుఁ బోయి యారాక్షసి భయమున నవయవములు విరవిరఁబోవఁగా నిట్లనియె. నిర్భయముగా సర్వపురుషులవలనను సర్వలోకములందును గ్రుమ్మరుచుండునట్టి యాశూర్పణఖ యట్లు మహాత్ముఁ డగులక్ష్మణునిచే విరూపితయై చని, విశాలంబు లగుకన్నులు వెలుఁగుచున్న రావణునిఁజూచి, భయమునను మోహమునను సోలుచు మిక్కిలిభయంకరముగా నిట్లు చెప్పెను. ఇది ముప్పదిరెండవసర్గము.

శూర్పణఖ రావణుఁ డూర కుండుటకుం గినిసి వానిని నిందించుట.

అంత శూర్పణఖ విరూపితయగుటంజేసి దుఃఖితయై, మంత్రులనడుమ, లోకరావణుం డగురావణునిం జూచి మిక్కిలియుఁ గుపితయై, పరుషవాక్యముల 'నీవు మత్తిల్లి, యెదురులేక యథేచ్ఛముగా మన్మథభోగములం బడియున్నావు. ఇప్పుడు మహాభయము నీకు దాపరించియున్నదే! ముఖ్యముగా దీనిని నీవే చారులవలనఁ దెలిసికొనవలసియున్నను, మదోన్మత్తుఁడ వగుటచేఁ దెలిసికొనకున్నావు. ఎల్లప్పుడును మైథునాదిగ్రామ్యభోగములందే తగిలి యథేచ్ఛముగా వర్తించుచు లుబ్ధుఁడై యుండురాజును ప్రజలు వల్లకాటినిప్పువలెఁ జూతురు; కాని యెంతమాత్రము గౌరవింపరు. ఏరాజు యుక్తకాలమునఁ దనకార్యములను దానే చేసికొనఁడో యతఁ డాకార్యములను బోఁగొట్టుకొనుటయేకాక రాజ్యమునుం బోఁగొట్టుకొని తానును నశించును. వీటియందు, మెలఁగరానిదై తనయందు మెలఁగువానికి లోఁబడకానిదై కానరాకున్నయడుసులోనికి,ఏనుఁగులు వ్రాయునఁ దగులుకొందుమని దానిని దూరముననే వదలునట్లు, స్వపరరాజ్యవృత్తాంతములకై చారులను నియోగింపక తగినకాలములందు ప్రజలకుఁ గొలువుసదర్శనమియ్యక స్త్రీపరతంత్రుఁడై స్వబుద్ధిమాలి యొకరిబోధనకు లోనై యుండురాజును, ప్రజ లట్టివానితోఁ జేరినయెడఁ దాముచెడుదుమని దూరమునఁ బెడుద్యజింతురు. స్త్రీపరతంత్రులై చక్కఁగా దేశమును బాలింపనిరాజులు వృద్ధిఁబొందుచున్నను, సముద్రమునందు మునిఁగినపర్వతమువలెఁ బ్రకాశింపరు. దేవగంధర్వదానవులు నీకుఁ బ్రతీకారము చేయుటయందే యెచ్చరిక గలిగియున్నవారు. నీవో, చారులను ఆయాకార్యములకు నియోగించి సంగతులు తెలిసికొనక విషయలోలుఁడవై యున్నవాఁడవు. ఇట్టినీవు అట్టిదేవాదులతో విరోధము పెట్టుకొని దొరతనము నెట్లు దక్కించుకొనఁగలవు. రాక్షసా! నీవు బాలునివంటి స్వభావము గలవాఁడవు. కనుక వివేకమే లేదు. మఱి బుద్ధియుఁ జాలదు. దేనిని ముఖ్యముగాఁ దెలిసికొనవలయునో దానినిఁగూడఁ దెలిసికొనకున్నావే. నీవెట్లు రాజుగా నుండఁగలవు? జయించువారలలో మేటివి. అయినను ఏరాజులు చారులను బొక్క-

సమును నీతిని తమవశమున నేర్పఱచుకొనకుందురో వారలు సాధారణజనులవంటి వార లే. రాజులు చారులవలన బహుదూరమున జరిగినవిషయములనన్నిటిని కనుఁగొను చుందురుగాన, వారలు దీర్ఘచక్షువు లనఁబడుదురు. జనస్థానమందలినీజనులందఱును హతు లగుటనుగూడఁ దెలిసికొనకున్నావే! కావున నీవు చారులనే యుంచుకొనలేదని యు కేవలము సామాన్యులై నమంత్రులే నిన్నుఁ జుట్టుకొనియున్నారనియుఁ దలఁచు చున్నాను. క్రూరకర్ము లగుపదునాలుగువేల రాక్షసులును ఖరుఁడును దూషణుఁడును రాముఁ డొక్కనిచేతనే హతులైరి. ఇంతేకాదు. అక్లిష్టకర్ముఁ డగురాముఁడు ఋషులకెల్ల నభయ మొసఁగినాఁడు. జనస్థానమునందియుఁ జక్కఁడి దండకారణ్యమును క్షేమకరముఁ గావించినాఁడు. రావణా! నీవ్రో చారాదులకుఁ గోరినట్లు లియ్యనిలుబ్ధుఁడవు, పరాధీనవాఁడవు, స్త్రీపరతంత్రుఁడవు. కావున నీ విషయమునందే పుట్టినభయమునుగూడఁ దెలిసికొనకున్నాఁడవు క్రూరుఁడును, ఎంతకార్యముచేసినను అల్పముగానిచ్చువాఁడును, ప్రమత్తుఁడును, గర్వితుఁడును, గూఢముగా నప్రియము చేయువాఁడును నైన రాజునకు, ఆపద వచ్చినపుడు మంత్రులు భృత్యులు మొద లగుజను లెవ్వరుగాని రక్షింపరారు. మిక్కిలియునహంకారముగలిగి, సత్పురుషులకుఁ జేకొనరాని వాఁడై, తన్నుఁ దానే యెక్కువగాఁ బొగడుకొనుచు, తగనిచోట చుఱుచుఱ మండిపడు చుండురాజునకు ఆపద వచ్చినపుడు, వానిజనులే వానిని వధింతురు. ఏరాజు, కార్యముల నవైర్యకాలములందు సరిగాఁ జేయక భయములు వచ్చునపుడు బెంకుగొని జాగ్రత్త నొందకయుండునో వాఁడు శీఘ్రముగ రాజ్యభ్రష్టుఁడై గర్వముడిగి, గడ్డిపఱకతో సాటి యగును. ఎండుకొయ్యలచేతను మట్టిగడ్డలచేతను తుదకు దుమ్ముచేతను నేదైన నొకకార్యము గావచ్చును; కాని పదవినుండి భ్రష్టులైనరాజులచే నేకార్యమును గలుగదు. కట్టుకొని విడిచినవస్త్రమును నుడుచుకొని నలఁగినపుష్పములును నెట్లు పనికిరావో యట్లు రాజ్యభ్రష్టుఁ డగురాజు యెంతగట్టివాఁడైనను బనికి రాఁడు. ఏరాజు ఏమఱుపాటులేక సమస్తమునెఱింగి జితేంద్రియుఁడై, చేసినమేలునుఱుఁగ, ధర్మశీలుఁడు నైయుండునో, యట్టివాఁడు బహుకాలము సుఖముగా రాజ్యముఁ బాలించుచుండును. ఏరాజు మాంసపుఁగన్నులచే నిదురపోవుచుండినను నీతి యనెడికన్నుఁ దెఱచుకొని మేలుకొనియుండునో, మఱి యెవ్వనికోపముగాని యనుగ్రహముగాని గూఢములుగాక స్ఫుటముగాఁ బచరించునో, యతఁడు జనులచేతఁ బూజితుఁ డగుచుండును. రావణా! నీవన్ననో, జనస్థానమున రాక్షసులందఱును మిక్కిలియు వధింపఁబడుట చారులచే నింతకును దెలియకున్నావు. కాన దుర్బుద్ధి వగు నీకిపుడు చెప్పఁబడినరాజయోగ్యము లగుగుణము లేవియు లేవు. నీవు పగవారి నుపేక్షించువాఁడవు; పగుల నవమానించువాఁడవు; విషయభోగంబులఁ జిక్కినవాఁడవు. ఆయాదేశభేదములయు కాలవిశేషములయు తత్త్వము నెఱుఁగనివాఁడవు. గుణదోషముల నిశ్చయించుటకై బుద్ధి నుపయోగించువాఁడవుగావు. కావున నీవు శీఘ్రముగ రాజ్యమును బోఁగొట్టుకొని యుడుగు

లం బడఁగలవు' అనెను. ధనమును దర్పమును బలమును గలిగి రాక్షసులకెల్ల దొర
యైయున్న యారావణుఁ డిట్లు శూర్పణఖ యెత్తి వివరించినతనదోషములనెల్లను స్వ
బుద్ధిచేఁ జూచుకొని బహుకాల మాలోచించెను. ఇది ముప్పదిమూఁడవసర్గము.

శూర్పణఖ రావణునితో రామలక్ష్మణులరూపసౌందర్య
పరాక్రమములను జెప్పి సీతసౌందర్యాతిశయమును
వర్ణించి యామెను నపహరింపఁ బురికొలుపుట

అంత, రావణుఁడు ఖరాదివధమును విని మిక్కిలియుఁ గ్రుద్ధుఁడై, లసత్కో
పంబునం బరుషముగాఁ బలుకుచున్నశూర్పణఖను జూచి మంత్రిమధ్యమున దానితో
'రాముఁడెవ్వఁడు? వాని వీర్య మెట్టిది. వానిరూప మెట్లుండును? వానిపరాక్రమమేపాటి?
ఎవ్వరికిని ఎంతమాత్రమును జొరరాని దండకారణ్యమునకు ఏలవచ్చెను? మఱి
యు రాముఁడు యుద్ధమునం దాయుధము దేనినిగొని రాక్షసులను అట్లే ఖరుని
దూషణత్రిశిరులను జంపెను?' అనియడిగెను. రాక్షసప్రభుఁడు రావణుఁ డిట్లడుగఁగా
రాక్షసి కోపము పెనఁగొనఁగా నంత రాముని గలరూపుఁ జెప్పఁదొడఁగి రావణు
నితో 'దశరథుని కుమారుఁడగు రాముఁడు నిడుదలయినభుజములు గలవాఁడు.
విశాలములగు కన్నులు వానికి పన్నగులుకును. వాఁడు నారచీరలును గృష్ణాజిన
మును గట్టుకొనియుండును. వానిరూపము మన్మథునింబోలియుండును. ఆ రాముఁడు,
బంగారుపట్టబంధము గలిగి యింద్రధనుస్సువలె వెలుంగువింటి నాకర్షించి మహా
విషంబు లగుసర్పములంబోని మెఱుంగుబాణములను విడుచును. యుద్ధమున రా
ముఁడు వాఁడిమ లయినబాణములను తీసికొనుటగాని బాణములను విడుచుటగాని
వింటినాకర్షించుటగాని నాకుఁ గనఁబడినదికాదు. కాని, యింద్రుఁడు గురియుపడగం
డ్లచే మంచిపయిరు పడనూలుకొట్లు, బాణవర్షములచే నాసైన్యమంతయు నఱుకఁబడు
చుండుటమాత్రమే నాకుఁ గనఁబడుచుండినది. పదాతి యగునారాముఁ డొక్కఁడే
ఒకటియు నఱమువాూర్తమున తీక్ష్ణము లగుబాణముల భయంకరాకారము లగుపదు
నాలుగువేలమంది రాక్షసులను దూషణుని ఖరునింగూడ వధించి పుచ్చెను. ఇంతే
కాదు. అతఁడు ఋషులకభయము నొసఁగినాఁడు. దండకారణ్యమును క్షేమకరముఁ
గావించినాఁడు. ఆమహాత్ముఁడు విదితాత్ముఁడుగావున స్త్రీనివధించుటకుఁ గొంకుచు న
న్నొకతెను మాత్రము నవమానించి విడువఁగా, నే నట్టికష్టమునుఁ దప్పించుకొని
వచ్చితిని. ఆ రామునకు లక్ష్మణుఁ డనునొకతమ్ముఁడు గలఁడు. వాఁడు మహాతే
జుఁడు; గుణములను పరాక్రమమునను రామునిం బోలువాఁడు. వాఁ డన్నయెడ
మిక్కిలి యనురాగముగలిగి, యంతనిని గొలుచుచునే యుండును. వాఁడు
వీర్యవంతుఁడు, మిక్కిలియుఁ గోపవంతుఁడు; పగవారిని గెలువ నలవిగానివాఁడు;
ఎట్టివానినైనను జయించునట్టివాఁడు. మహాపరాక్రమశాలి, బుద్ధిమంతుఁడు, బలవం

తుఁడు, రాముని కుడిభుజము, రామునకు నిత్యమును వెలుపలఁదిరుగు ప్రాణము. రామునికి అనుఁగు ధర్మపత్ని యొకతెగలదు. ఆబిడ వెడందకన్నులుగలది. దాని నెమ్మొగము పున్నమచందురునివలెఁ దులకించుచుండును. అది యెప్పుడును, పెనిమిటికిఁ బ్రియమును హితమునే కావించుచుండునది. ఆచెలువ సొగసైన నెరికురులుగలిగి, సొబగైన ముక్కును దొడలును పెడఁగుచూప, చక్కందనపుఁగుబ్బలై, మిక్కిలి సొగసై గాంచి యా దండకారణ్యదేవతయో, రెండవ లక్ష్మియో,యనఁదగి ప్రకాశించుచున్నది. ఆలలన మంచియపరంజిచాయగలది. దానిగోళ్లు ఎఱ్ఱనై నిక్కఁగలిగి యుండును. ఆయింతి సుందరము లైన పిఱుందులును సన్నని నడుమునుగలిగి వెలుఁగుచుండును. అది శుభలక్షణంబులు గలది.ఆబిడ పేరుసీత,అది విదేహదేశపురాజు పెంపుడుఁగూఁతురు. నేను ఆబిడవంటిరూపు గలదేవతాస్త్రీనిగాని గంధర్వినిగాని యక్షీనిగాని కిన్నరినిగాని, జూడలేదు. మఱి భూతలమునం దట్టిరూపు గలచెలువను ఇంతవఱకుఁ జూచినదానను గాను. ఆ సీతి యెవ్వనికిఁ, గౌఁగిలించుకొనక పోయినను ఊరక భార్యగానుండునో, వాఁడు సమస్తలోకములను మించిన పరమసుఖజీవనమును బడయును; భార్యగాకపోయినను ఎవ్వనిని ఒకమాఱయినను గౌఁగిలించుకొనునో వాఁడు దేవేంద్రునిగూడ నతిశయించి బ్రతుకును. అది మంచిశీలముగలది. దానిమేను ఏమని పొగడుదును? పేరేల! దానివంటిరూపము భూలోకములో లేదు. అట్టిది నీకుఁ దగిన భార్య; అట్లే నీవు నాబిడకుఁ దగిన పెనిమిటివి. విశాలమైన కటియును, బలితంపుఁబిఱుదును, బలు పయినగబ్బిగుబ్బలును, చక్కని ముద్దుమొగము గలయాచెలువను, నీకు భార్యగా నుండు నని నే నిచ్చటికిఁ దేను బ్రయత్నించితిని. మహాభుజా! నేనట్లు ప్రయత్నింపఁబోఁగా క్రూరుఁడగు లక్ష్మణుఁడు నన్నిట్లు విరూపఁ గావించినాఁడు.నీవు,నిండుచందురునిం బోలునెమ్మొగంబు గలయాసీత నిపుడు చూచితివేని, తత్క్షణమ మన్మథబాణములపాలిం బడుదువు. నీ కాసీత భార్య గావలయునని కోర్కిగలుగు నేని, ఇప్పుడే శీఘ్రముగా రామలక్ష్మణులను జయించుటకై కుడికాలును ముందెత్తి పెట్టుము. రాక్షసేశ్వరా! ఘాతుకుఁడై యాశ్రమంబులఁ గాపున్నరాముని వధించి దానం జేసి వాఁడు వధించినట్టి రాక్షసులకందఱికిని ప్రియము గావింపుము. ఆ రామునిని మహారథుఁడగు లక్ష్మణునిని వాఁడిబాణముల వధింతువేని యప్పుడు సీత, రక్షించునాథుఁడు చావఁగా దిక్కుమాలిన దగుటను గాన,దానిని సుఖముగాఁ గయికొని గలరూపున భోగముల ననుభవింపఁగలవు. రాక్షసేశ్వరా! రావణా! నేనిప్పుడు చెప్పుచున్నమాట నీ కిష్టముగానున్న దేని నేను జెప్పినదానిని జంకుఁ గొంకుమాలి చేసి తీర్పుము. రాక్షసాధిప! సీతకుఁ గలబెడఁదమును ఆలోచించి, ఏయంగమునందును గందులేనియాసుందరిని ఆ సీతను, భార్యగా బలాత్కారమునం గొనితెచ్చుకొమ్ము. రాముఁడు జనస్థానమందలి రాక్షసులనందఱిని జంపుట, వినియు ఖరునిని దూషణునిని

గూల్చుటఁ దెలిసియు నిఁక నీవిషయమునఁ జేయవలసిన దిది యని నిశ్చయించుట దగును' అనిచెప్పెను. ఇది ముప్పదినాలుగవసర్గము.

రావణుఁడు మారీచునొద్దకుఁ బోవుట.

అంత నా రావణుఁడు, శూర్పణఖ గగుర్పుట్టునట్లు చెప్పినమాటవిని మంత్రులవలన రాచకార్యములు తెలిసి వారలను వీడ్కొలిపి యంతఃపురమునకుఁ బోయెను. రావణుఁ డేకతమున సీత నపహరించుటనుగూర్చి తాన్నె యాలోచించి యిట్లు చేయవలయునని మొదటనిశ్చయించి యంత నది యూహించి యగుటకుఁగాను * దానిని తీర్పవలసి నమార్గములలో దోష మెందుతక్కువ గుణమెందు మిక్కిలి యని యాని దోషగుణముల బలాబలములను విమర్శించి తుదకు నిట్లు చేయవలసినదని మనస్సులో నిశ్చయము చేసికొని యాబుద్ధిచలింపక యచటనుండి రమణీయమైనయశ్వశాలకుఁబోయెను. ఆ రాక్షసవీరుఁడు తాను జేయుకార్యము మండోదరి మంత్రులు మొదలగువా రెఱింగి లేని వారింతురని, యెవ్వరికిని దెలియకుండునట్లు యాగశాలకుఁబోయి సారథింజూచి 'రథమాయత్తముసేయు'మని యాజ్ఞాపించెను. ఇట్లు చెప్పఁగా నాసారథి త్వరితముగాఁ బోయి క్షణమాత్రమున రావణునకు సమ్మత మయినయుత్తమరథమును బూన్చి తెచ్చెను. కుబేరునితమ్ముఁ డగునారాక్షసేశ్వరుఁడు శ్రీమంతుఁడు గావున కామగమనమై రత్నభూషితమై పిశాచవదనములతోఁ గూడి కాంచనాలంకృతము లై యొప్పు గాడిదలను బూన్చినరథమును,మేఘమువలె ధ్వనిగొలుపఁగా, నెక్కి సముద్రము చెంతకుఁ బోయెను. దేవతలకు శత్రుఁడై మునీంద్రులం బొరిపుచ్చు రాక్షసేశ్వరుఁ డారావణుఁడు తెల్లని వింజామరలును తెల్లనిగొడుగును బెఱుఁగార, నిద్ధమగు వైడూర్యమువంటి చాయగలిగి, యిట్లు చామరాది పరిచ్ఛదము కన్నులపండువుసేయఁగా,నిరువదిచేతులు గలిగి పదితలలతోఁగూడి పది శిఖరములుగల పర్వత రాజమువలె దేదీప్యమానుఁడై ‡ అపరంజి పోఁగులు దాల్చియు కామగమనమ్మైన రథము నెక్కియు, మెఱుఁగు జొంపములతోను గొక్కెరలతోను గూడినమేఘమువలె మిక్కిలియుఁ బ్రకాశించెను.

---

* రావణుఁడు తానుబూనిన సీతాపహరణకార్యము పౌరుషమున చేయుట సుకరమా లేక శౌర్యము చేత చేయఁదగినదా, ఏపక్షమున దోషము అల్పముగాను గుణము ఎక్కువగాను నున్నది. అందు పౌరుషమునఁ జేయఁబూనినరొడల ఖరాదులతోడి యుద్ధమున రాముని యచింత్యపరాక్రమము దెలియుట వలన నది శక్యముగాదు. ఉపాయమున చౌర్యము చేయుటకుఁ బూనినచో నప్పటికి దోషము లేకయుండఁగనఁబడవు. మఱియు సీతను బాసినవ్యసనమున రాముఁడు క్రుంగి పోయినయెడలయుఁ జేయు నేరఁడు,అని ద్వోషములయొక్కయు గుణములయొక్కయు ప్రాబల్యమును దౌర్బల్యమును ఆలోచించి నిశ్చయించుట యొప్పునని భావము.

‡ ఇట అపరంజిపోఁగులను మెఱుపులును,అలంకృతమైన రథము కొక్కెరసమూహమును, రావణుఁడును మేఘమును, ఉపమానోపమేయములని తెలియునది.

ఆ వీర్యవంతుఁడు పర్వతములతోఁ గూడినదై నానాపుష్పఫలములు గలవేలకొలఁది వృక్షములు నెరసి బెరసినదై యున్న సముద్రతీరమును జూచుచుఁబోయెను దాని తీరమున నలుగడల మంచిచల్లనినీళ్లు గలతామరకొలఁకులును, విశాలములై యాగవేదికలతో నొప్పుచున్న యాశ్రమములును నావరించి యుండినవి. మఱియు నరఁటిచెట్లును కండితీఁగెలును గ్రిక్కిఱిసియుండినవి కొబ్బరికాయచెట్లు వన్నెగులుకుచుండెను. మద్దిచెట్లు తాటిచెట్లు తమాలపుచెట్లు మున్నగు వృక్షములు చక్కఁగాఁ బూచి యొప్పుచుండెను. నాగులును, గరుడులును, గంధర్వులును, గిన్నరులును, అయోనిజు లగు, వైఖానసులును మాషగోత్రమునఁ బుట్టినవారును, చంద్రసూర్య కిరణములె యాహారముగాఁ గొను వాలఖిల్యులును మిక్కిలి నియతాహారులైన పరమర్షులును, అచట సొంపు గూర్చుచుండిరి. కామములనెల్ల గెలిచినవా రగుసిద్ధులును చారణులును అందు సొబగుగఁ గనుపట్టిరి దివ్యము లయినయాభరణములను బుష్పమాలికలను దాల్చి దివ్యరూపములు గలిగి నానావిధ క్రీడారతులం దారితేఱినయప్సరసలు వేవురకొలఁది నాతీరమునఁ గనుపట్టిరి శ్రీమతు లగు దేవతాపత్నులును అందు సేవించుచుండిరి. మఱియు నది మిక్కిలియు సిరులు గులుకుచుండెను, అమృతమును ద్రాగిన దేవతలును, తక్కుంగల దేవదానవులును అందు గుంపులుగ కొలఁగుచుండిరి. మఱియు హంసలును క్రౌంచములును నీరుకోళ్లును నెరసియుండెను. సారసపక్షులు కొలకొలమని మిక్కిలియు చప్పుడు గొలుపుచుండెను. వైడూర్యపురాళ్లును మెండుగాఁ గాన్పట్టుచుండెను. మఱియు నది రమణీయమై సముద్రకాంతిచే మఱింత సుందరముగాఁ జూపట్టుచుండెను. ఇట్లు సముద్రతీరమున వీనినెల్లఁ జూచుచుం బోయి యాకుబేరునితమ్ముఁడు మార్గమునఁ దెల్లనివియు విశాలములునై, దివ్యపుష్పమాలికలతోఁ గూడి, తూర్యఘోషములను గీతధ్వనులను బొరలించుచు, కామగమనములై, తపోబలమున దివ్యలోకమును సాధించినట్టిపురుషు లెక్కినట్టి విమానములను, గంధర్వులను, అప్సరసలను గాంచెను. మఱియు నిండునిర్యాసము దొలఁకు చుండుమూలము లనెడి యోషధులను, చందనవృక్షములు గలిగి సుందరములై ఘ్రాణమునకుఁ దనివిగా సుగంధము గుబాళించుచుండునవనములను, మే లయిన యగరువృక్షములయు తక్కోలవృక్షములయు మేలివాసనగల జాజికాయలయు వనములను, ఉపవనములను, తమాలవృక్షముల పుష్పములనును, మిరియపుఁ దీఁగెలను, తీరమునంబడి యెండుచున్న ముత్తెములసమూహములనును, నలుగడల సంకువులసమూహములనును, పగడముల రాసులనును, బంగరుకొండలనును, మఱియు మనోహరములయిన సెలయేళ్లనును, తేటనీటిని గులుకుచున్న మడుఁగులను జూచుచుఁబోయెను మఱియు ధనధాన్యసంపన్నములై యుత్తమస్త్రీలతో నొప్పుచు రథగజతురగములు నిబిడములై యొప్పునగరములను వాఁడు చూచుచుఁ బోయెను. మిట్టపల్లములు లేక యంతటను రమణీయమై చల్లఁగా గాలి సోఁకుచుండ స్వర్గమువలె నతిసుందరమైయున్న సముద్రతీరమును

రావణుఁడు చూచెను. అచ్చట వాఁడు మేఘమువలె నున్నయొక మఱ్ఱిచెట్టును జూచెను. దానియందు ఋషులుండిరి. దానిశాఖలు నలుప్రక్కలను నూఱుయోజనములనిడువు గలిగియుండెను. ముందు మహాబలవంతుఁ డగుగరుడుండు, పెనుకాయము గలయేనుఁగును, తాఁబేలును, దీసికొని వానిని దినుటకై యామ్రానికొమ్మకు వచ్చివ్రాలెను. మహాబలవంతుఁ డగునాపక్షిశ్రేష్ఠునిభారమునకు దాళఁజాలక యాచెట్టుకొమ్మ తటాలున పెళపెళ విఱిగినది. ఆకొమ్మక్రింద చంద్రసూర్యకిరణములు త్రావువారును ధూమమును త్రావువారును అయోనిజులు నగువైఖానసులును వాలఖిల్యులును మాషులును అను మహర్షులుగూడి తపస్సుగావించుచుండిరి. గరుత్మంతుఁ డాఋషులపలనికనికరముచేత నూఱుయోజనముల నిడివి గలయాశాఖను గజకచ్ఛపములను రెంటిని దీసికొని వేగమునఁ బోయెను. ఆ గరుత్మంతుఁడు ధర్మాత్ముఁడు గావున నొంటికాల నూని యామెరను దిని,యంతనాశాఖను నిషాదులగ్రామముపై వైచి దానిని హతముచేసి వారినిభక్షించి యామహామునులను విడిపించి మిక్కిలి సంతోషమును బొందినవాఁడయ్యె. ఆ గరుత్మంతుఁడు బుద్ధిమంతుఁడు గావున నిట్లు గావించి యా సంతోషాతిశయమునఁ బరాక్రమము రెట్టింపఁగా, యమృతమును దేరఁ దలంపుగొనెను. అతఁడు ఇనుపకిటికీలను బగులఁగొట్టి రత్నమయ మగుగృహమును భేదించి మహేంద్రునిగృహమునఁ బదిలముగా రక్షితం బై యున్న యమృతమును దెచ్చెను. మహర్షిసమూహములు సేవింపఁగా, గరుడుఁడు కొమ్మ విఱిచినగుఱుతు నొకఁడు చూపఁగా, నొప్పుచు సుభద్రమను పేరుగలిగి యున్న యామఱ్ఱిచెట్టు రావణునకుఁ గనుపట్టెను. వాఁడట్లు సముద్రమునవ్వలిగట్టుఁ జేరి, యచట,నే కాంతమును నతిరమణీయమునై పవిత్ర మగువనమునడుమ నొకయాశ్రమమును గాంచెను. రావణుఁ డయ్యాశ్రమమున కృష్ణాజినమును జటావల్కలములను దాల్చి నియతాహారుఁ డై యున్న మారీచుఁ డను రాక్షసునిఁ జూచెను. రావణుఁ డామారీచునియొద్దకుఁ బోవఁగా వాఁడును యథావిధిని మనుష్యులకు దుర్లభము లగునసకలభోగ్యపదార్థములచే నారాక్షసరాజుం బూజించెను. వాఁ డారావణున కట్లు అర్ఘ్యపాద్యము లిచ్చి యాహారములిడి,యలనితో మిక్కిలి యర్థనంతముగా, 'రాజా! రాక్షసేశ్వరా! లంకయందెల్ల నందటికిని మిక్కిలిక్షేమమే కదా! నీవే మగిలి యొంటిగా వేగ నిచ్చటికి రానేల?' అని యడిగెను. మారీచుం డిట్లడుగఁగా మహాతేజుఁడు దొలఁక మాటనేటుగులుక రావణుఁడు వానితో నంత నీవాక్యమును చెప్పెను. ఇది ముప్పదియేనవసర్గము.

రావణుఁడు మారీచునకు జనస్థానవృత్తాంతమును జెప్పి
సీత నపహరించుటకై విచిత్రమృగరూపముదాల్చి
తనకుఁ దోడుపడ వేఁడుట.

నాయనా! మారీచా! నేను జెప్పుచున్నమాటలను బాటించివినుము. నేను మిక్కిలి యార్తుఁడ నయితిని. అట్లార్తుఁడ నగునాకు నీవే పెద్ద దిక్కుచుమీ! నాతమ్ముఁడు ఖరుఁడును, మహాభుజుఁ డగుదూషణుఁడును, నాచెల్లెలు శూర్పణఖయు, మహాతేజుఁడును మాంసాహారుఁ డగుత్రిశిరుఁ డనురాక్షసుఁడును, మఱియు శూరులయి కయ్యమునకుఁ దెఱపి గని లమకించుచుండుశక్తిగలరాక్షసులు పెక్కండ్రును, నాయాజ్ఞచేత దండకారణ్యమున ధర్మచారు లగుమునులను బాధించుచు జనస్థానమున నెడతెగక యింపుసొంపారఁ గాఁపుండురని నీకుఁ దెలిసియున్నది. భయంకరకర్ములును క్రూరులునై కయ్యమునకుఁ దిమకించుచు ఖరునిచిత్తము ననువర్తించుచు నానిక్రింద రాక్షసులు పదునాల్గువేవు రందు వాసము సేయుచుండిరి గదా. జనస్థానమున నిపుడు వాసముచేయుచున్న మహాబలవంతు లగు ఖరుఁడు మున్నగు రాక్షసులు నానావిధము లయినయాయుధములను గొని కట్టలుకతులై రామునితో యుద్ధమునకుఁ బురికొనిరి. దానికి రాముఁడు రోషముగొని, కొంచెమేనియుఁ బరుసులయిన పలుకక గంభీరుఁడై వింట బాణములు గూర్చియు నేసియు విలువిద్యయంతయు జూపెను. కాలుబంటగునా కేవలమనుష్యుఁ డొక్కఁడే యుగ్రప్రతాపు లగుపదునాలుగు వేలరాక్షసులను తీక్ష్ణము లయినబాణము లేసి రూపుమాపెను. ఖరుఁడు యుద్ధమున హతుఁడయ్యెను. దూషణుఁడును గూల్పఁబడెను. త్రిశిరుఁడుగూడ హతుఁడయినాఁడు. దండకారణ్య మిపుడు నిర్భయము గావింపఁబడినది. * తండ్రి కోపించి తఱుమఁగొట్టఁగా భార్యను దోడ్కొని యడవికి వచ్చినక్షత్రియపాంసనుఁడా రాముఁడు ఆయుష్షు క్షీణించుటచే నానలసిసైన్యమును హతము సేసినాఁడు. ఆరాముఁడు చెడునడతలవాఁడు, కఠినహృదయుఁడు, క్రూరుఁడు, మూర్ఖుఁడు, లుబ్ధుఁడు, ఇంద్రియలో

* ఇందులకు మూలము 'పిత్రా నిరస్తః క్రుద్ధేన సభార్యః క్షీణజీవితః। స హన్తా తస్య సైన్యస్య రామః క్షత్రియపాంసనః। దుశ్శీలః కర్కశః తీక్ష్ణో మూర్ఖో లుబ్ధో ఽజితేన్ద్రియః। త్యక్తధర్మా హ్యధర్మాత్మా భూతానాం అహితే రతః' ఇందులకు వ్యాఖ్యాతలు:— (క్రుద్ధేన పిత్రా) కోపితుఁడైన తండ్రిచేత, (నిరస్తః కిం) వెడలఁగొట్టఁబడినవాఁడా? కాదు-స్త్రీయొనరదానంబున మోహితుఁడైన తండ్రిచేత ప్రార్థితుఁడై తనంతనె వచ్చినవాఁడు, (సభార్యః - సభా+అర్యః) సభయందు పూజ్యుఁడు - సభ్యుఁడనుట, (క్షీణజీవితః కిం) నశించిన జీవితము కలవాఁడా? కాదు. (అస్య సైన్యస్య హంతా) ఖరునిసైన్యమును సంహరించినవాఁడు, ఏలాఁగ? (క్షత్రియపాంసనః) క్షత్రియాన్ పాతీతి - క్షత్రియపః-సచ అసౌ అంసనశ్చ - 'అంసన అఘాతే' అనుటంబట్టి క్షత్రియులను పాలించువాఁడు శత్రువులను అంసనుఁడు- అనఁగా నాశము సేయువాఁడని యర్థము. ఇట్టివాఁడు కాఁబట్టి, (దుశ్శీలః కిం) దుశ్శీలుఁడా, కాదు-సద్వృత్తుఁడు, అయినను (కర్కశః) శత్రువులయెడల కఠినుఁడు. (తీక్ష్ణః) కార్యములందు అలసుఁడుగాఁడు-చుఱుకైన

లుఁడు, ధర్మమువిడిచి యధర్మము నాచరించువాఁడు, ప్రాణులకుఁ గీడుగావించుట యందాసక్తుఁడైనవాఁడు. ఎవ్వఁడు వైరము లేక ధర్మమునుగూడ నెంచక కేవలము తనబలమునే యూని యరణ్యముననా చెల్లెలిని ముక్కు చెవులు గోసి విరూపగావించెనో, యట్టివానిభార్యయు, దేవకన్యంబోలుదానిని సీతను జనస్థానమునుండి పరాక్రమించి దేవున్నాను. నీ వావిషయమున సహాయపడవలయును. నీవు మహాబలుఁడవు; కావున నీవును నాతమ్ములును సహాయులై నాప్రక్కనుండఁగా నేను యుద్ధమున దేవతలందఱును నొక్కటిగావచ్చినను సరకుసేయనుగదా! కాబట్టి, రాక్షసా! నాకు సహాయుఁడవగుము. నీవు మిక్కిలి సమర్థుఁడవుగదా! వీర్యమునను, యుద్ధమునను, దర్పమునను, నీకు సాటి యెవ్వఁడును లేఁడు. నీ కన్నియుపాయములును దెలియును. నీవు మహాశూరుఁడవు. సమస్తమాయలందు నారితేఱినవాఁడవు. మారీచా! ఇందుకొఱకే నేను నీయొద్దకువచ్చితిని. నాకు నీవు సాహాయ్యవిషయమై యేకార్యము చేయవలయునో చెప్పెదనువినుము. నీవు వెండిబిందువులతో వింతవన్నెలు గులుకు చున్నయొక బంగారుజింకరూపు దాల్చి యారాముని యాశ్రమమునకుఁబోయి సీతముందఱ సంచరింపుము. సీత బంగారుజింకరూపున నున్న నిన్నుఁ జూడఁగానే 'దీనిని బట్టియిండు' అని తనపెనిమిటితోను లక్ష్మణునితోను తప్పక చెప్పఁగలదు. అంత వారిరువురును తరలిపోఁగా మఱియెవ్వరు నచ్చట లేక యది శూన్యముగా నుండును. అప్పుడు ఏయడ్డియు లేక సుఖముగా, రాహువు చంద్రుని ప్రభవును హరించునట్లు, సీత నపహరించెదను *అటుపిమ్మట రాముఁడు భార్యాపహరణము నక్కృశించిపోవునుగాన నతఁడు యుద్ధమునకువచ్చినను గృతార్థుఁడనై బిరుసుమాలి యతనిని బ్రహరించెదను' అనెను. రామునిఁగూర్చి విన్నంత నే మహాబలుఁడగు నామారీచుఁడు నోరెండి పడవడంకెను. వాఁడు ఎండిన పెదవుల నాకుచు, నుచు, తెప్పపాటు లేని నేత్రవ్యాపారములతో చచ్చినజంతువువలె నా ర్యుఁడై రావణుని [illegible]

నవాఁడు, కాఁబట్టి (అమార్గః) మార్గుఁడుగాఁడు, (అబుద్ధః) బుద్ధుఁడుగాఁడు, ('నజితేంద్రియః') అజితేంద్రియుఁడు - జితేంద్రియుఁడుగానివాఁడు, (ధర్మకర్తరి) విరుద్ధధర్మములను బ్రవర్తింపవాఁడు, కాఁబట్టి (అధర్మాత్మా కిం) అధర్మాత్ముఁడా? కాఁడు ధార్మికుఁడే, కాఁబట్టియే, ('భూతానాం అహితే రతః' అను చోవను) సర్వభూతహితుఁడగువాఁడనుట. మహేశ్వరతీర్థులు.


* ఇందులకు మూలము 'తతః పశ్చాత్సుఖం రామే భార్యాహరణకర్శితే। విస్రబ్ధః ప్రహరిష్యామి కృతార్థే నాన్తరాత్మనా' నానార్థము:— (రామే భార్యాహరణకర్శితే) రామునిభార్య నపహరించుటచే రామునియొక్క, ఆర్యుఁ=పూజ్యురాలైన సీతను, హరణ=హరించుటవలన, కర్శితే=కృశింపఁజేయఁబడినదగుచుండఁగా-నాశరీరము అని శేషము - రామునిచేత నాశరీరము సీతాహరణమును బట్టి కర్శితము కాఁగానుట, (తతః) దానిచేత, (కృతార్థేన అంతరాత్మనా ఉపలక్షితః సన్) కృతార్థమైన అంతరాత్మ గలవాఁడనగుచు, (పశ్చాత్) వెనుక, (విస్రబ్ధం) నిష్కళంకముగా, (సుఖం) పరమానందసుఖమును - మోక్షమనుట, (ప్రహరిష్యామి- ప్రకర్షేణ హరిష్యామి) మిక్కిలిపొందఁ బడసెదను. అని యభిప్రాయము

ను. వాఁడు తొల్లి దండకారణ్యమున రాముని పరాక్రమమును దెలిసియున్నవాఁడు గావున రామునిమాట వినఁగా మనసు తత్తఱించి యుత్తలపడ చేతులుమోడ్చి రావణునిఁజూచి వానికిని తనకును, హితకరును యథార్థమునగుమాట నిట్లుచెప్పెను. ఇది ముప్పదియాఱవసర్గము.

మారీచుఁడు సీతాపహరణము సమస్తరాక్షసనాశమునకును మూలముగాన వలదని రావణునకు హితోపదేశము సేయుట.

మాటలయందు నిపుణుఁడును మహాప్రాజ్ఞుఁడు నగుమారీచుఁడు రాక్షసప్రభుఁ డగురావణుఁడు చెప్పినదివిని వానితో 'రాజా! స్వామికి, ఆపదవచ్చినపుడును, కీడు మేలెంచక యిచ్చగము లాడువారలు ఎల్లప్పుడును గావలసినంతమంది దొరకుదురు. అప్పటికి అప్రియమైనను పిదప హితమగుదానిని చెప్పువాఁడును, చెప్పినదో వినువాఁడును దొరకుట యరుదు. నీవు చారులను బుచ్చి శత్రువుజాడలు తెలిసికొనలేదు. మఱియుఁ జపలుండవు కావున రాముఁడు మహాపరాక్రమశాలియనియు సకలగుణసంపూర్ణుఁడనియు మహేంద్రునగుణములతో సాటియైనవాఁడనియు నిజముగా నీవుఁ దెలియకున్నది. నాయనా! భూమిలో నింక రాక్షసుల కెల్లను మంగళము కలుగునా? రాముఁడు కుపితుఁడై లోకములో రాక్షసులే లేకుండునట్లు చేయకుండునా? జనకరాజసుత సీత నీప్రాణము తొలగనూడ్చుటకై పుట్టినదికాదుగదా? సీతానిమిత్తమై నాకు వ్యసనము కలుగకుండునో? అసమర్థునితో మనసువచ్చినట్లు విచ్చలవిడి నడచుకొను నిన్ను నేలికగాఁ బొందిన, లంక నీతోను సమస్తరాక్షసులతోను నాశమునొందకుండునా? ఎవ్వఁడు నీవలె విచ్చలవిడిగా నడచుకొనుచు దుశ్శీలుఁడై దుష్టవిచారములు సేయుచుండునో యట్టి దుర్మతియగురాజు తన్నును తనరాజ్యమును తనరాష్ట్రమును జెఱుచుకొనును. రాముఁడు తండ్రిచేఁ దఱుమఁగొట్టఁబడినవాఁడని పెక్కులు చెప్పితివి. అతఁడు తండ్రిచే వెడలఁగొట్టఁబడినవాఁడుగాఁడు. అట్లగుటయు మర్యాద తప్పినవాఁడుగాఁడు, లుబ్ధుఁడుగాఁడు, దుష్టస్వభావుఁడును గాఁడు, క్షత్రియకులపాంసనుఁడును గాఁడు; ధర్మమునుగాని గుణములుగాని లేనివాఁడునుగాఁడు; క్రూరుఁడుగాఁడు. అతఁడు కౌసల్యకడుపు చల్లఁగాఁ బుట్టి యానందమునొసంగినవాఁడు. అతఁడు సమస్తభూతములకును మేలు సేయుచుండువాఁడు ఖిన్నుఁడునుగాఁడు. నాయనా! అతఁడు తనతండ్రి కైకవంచనకుఁ జిక్కి సత్యపాశమునఁ గట్టువడియున్నవాఁడుగాఁ జూచి యథార్థాత్ముఁడు రాముఁడు కైకకోర్కి తీర్చి తండ్రిని సత్యసంధునిగా వింతునని యూరుగు వెడలి యడవికి వచ్చినాఁడు. అతఁడు కైకకు యిష్టముకోర్కి తీర్పుటకును తండ్రి దశరథునికోర్కి తీర్చుటకును రాజ్యమును భోగములను దిగవిడిచి దండకారణ్యమునకు వచ్చినాఁడుగాని వేఱుగాదు. నాయనా! రాముఁడు కర్కశుఁడుగాఁడు; మూర్ఖుఁడుగాఁడు; ఇంద్రియలోలుఁడుగాఁడు; అబద్ధమును తప్పుడుమాటలనువిని నీవిట్లు చెప్పరాదు. రాముఁడు రూపమునొందినధర్మము; సత్పుర

షుఁడు, సత్యపరాక్రముఁడు; దేవతలకందఱికి నింద్రుఁడుంబోలె సమస్త జనములకును సతండు ప్రభుఁడు. అతనిసతి సీత తనపాతివ్రత్యపువైభవముననే సురక్షితమైనది. అట్టిసతినిబలాత్కారమున నీవెట్లు హరింపఁగోరెదవు. సూర్యునిప్రభ నెవ్వరేని తోడింబడ హరింపఁగలరా? బాణములును వాఁడరలును జ్వాలలుగా మీఱి, విల్లును వాలును కట్టెలుగా నెట్టుకొన, రణమునఁ జెనకరానిదై దిగ్గనఁ బ్రజ్వలించుచున్న రాముఁ డనునగ్నిహోత్రములోఁ బడఁదగదు. ఆకర్ణాంతముగా లాగుటచే గుడుసుపడిన విల్లే విచ్చినదై మండుచున్న వాయిగాను, బాణములే యంబలిమంటలుగాను గలిగి లోకసంహారార్థము కుపితుఁడై వింటిని బాణమును దాల్చి వీరుఁడై పగవారిసైన్యము ల వీఁచ మడంచునట్టిరాముఁ డనుయమునిచెంతకు, నాయనా! నీరాజ్యమును సుఖమును బ్రియమైన జీవితమును దిగవిడిచి యిప్పుడుపోవలదు. జనకరాజసుతయగు సీత కుం బతి యైనయారాముని తేజము అప్రమేయముసుమీ! అట్టిరామునివింటి నండ గొని యున్నయామచ్చకంటిని, జనకుని కులమునఁబుట్టిన యావాలుఁగంటిని, వనమున హరింప నీవు సమర్థుఁడవుగావు. సింహామువంటి విశాల మగువక్షము గలయానరసింహుఁడు ఆరాముఁడు, ఆరమణిని, తనప్రాణములకంటె మిక్కిలి గారాముగాఁజూచును. ఆ సీతయు నెప్పుడును పతినే యనువర్తించుచుండును. మండుచున్నయగ్నిహోత్రపుజ్వాలను జెనకఁ నలవిగానట్లు మహాతేజస్వి యగునారాముని గారాబుసీతను ఆ సుమధ్యను జెనకుట కెంతమాత్రము నలవిగాదు. రాక్షసాధిపా! ప్రయోజనములేని యీ పూన్కిని గావించుటవలన నీకు ఫలమేమి? యుద్ధమున నీవు రామునికంటఁబడితివా! అదియె నీప్రాణమునకు అంతము సుమీ! జీవితమును సుఖమును దుర్లభమగు రాజ్యమును చిరకాలము అనుభవింపఁగోరుదువేని రామునికప్రియమును జేయకుమీ! నీవు, మిక్కిలి ధర్మాత్ము లయినవిభీషణుఁడు మొదలగుమంత్రులతోఁగూడి యాలోచించి పిదప నీయంత నొంటిగాను నిశ్చయించి గుణములయు దోషములయు బలాబలములను జక్కఁగా విమర్శించి నీబలమును రామునిబలమును గలరూపునఁ దెలిసికొని కీడుమేళ్లను నిశ్చయించుకొని, యేది యుక్తమో దానిని జేయుము. రాక్షసేశ్వరా! నాకుమాత్రము నీవు దశరథరాజకుమారుఁ డగురామునితో యుద్ధము గావించుట యుక్తముగాదని తోఁచుచున్నది. నేను ముమ్మాటికి నీమాటయే చెప్పెదను. యుక్తియుక్తమును దేశకాలోచితము నగునాయీయాయుక్తసువాక్యమును వినుము" ఇది ముప్పదియేడవసర్గము.



{ మారీచుఁడు రావణునితోఁ దాను మున్ను బాలుఁడైనరామునివలనఁ బడినబన్నములును రాక్షసులవధమును జెప్పుట. }

"మున్నొకప్పుడు నేను వేయిగజములబలిమి గలిగి కొండవలె గండుమీఱినల్లనిమేఘమువలెఁ జూపట్టుచు, యపరంజిపోఁగులు చెవుల దులకింప కిరీటంబు దాల్చి ప

రిఘము కేలఁగొని లోకమునకంతయు భయముగలిగించుచు విక్రమమున భూమిని గ్రుమ్మరుచుండి ఋషిమాంసము భక్షింపవలయునని కొంత కాలము దండకారణ్యమునఁ దిరుగుచుంటిని. అంత, ధర్మాత్ముఁ డగువిశ్వామిత్రమహాముని, నాకు భయపడి, తానై దశరథమహారాజునొద్దకుఁ బోయి యతనితో 'రాజా! మారీచుఁడు మమ్ము మిక్కిలి ఘోరముగా బాధించి భయపెట్టుచున్నాఁడు. కాన నిప్పుడు రాముఁడు వచ్చి యెచ్చరికతో పర్వకాలమున నన్నుఁ గాచుచుండుఁగాక' అనెను. ముని యిట్లు చెప్పఁగా ధర్మాత్ముఁ డగునాదశరథమహారాజప్పుడు మహాభాగుఁ డగువిశ్వామిత్రమహర్షిం జూచి 'ఈబాలుఁడు రాముఁడు పండ్రెండేండ్లవాఁడు. అస్త్రములందు గడిదేఱకున్నాఁడు. నీవు కావలెనన్నచో నాకుఁ గలసైన్యమునంతయు వెంటఁదీసికొని నేనే యెంతయు వచ్చెదను. మునితిలకా! చతురంగబలములతోడ నేనేవచ్చి రాక్షసులను మఱి నీమనస్సునఁ గోరినశత్రువులను వధించెదను' అనెను. రా జిట్లు చెప్పఁగా ముని యతనితో 'ఈలోకమున రాముఁడు తప్ప, మఱి యెంతబలమయినను, ఆరాక్షసునిఁ దీర్పఁజాలదు. నీవో కేవలుఁడవుగావు పరే. యుద్ధములను దేవతలనుగూడ రక్షించినవాఁడవే. రాజా! నీవు గావించినకృత్యములు ముల్లోకములను ప్రసిద్ధమైయున్నవి. పరంతపా! నీకుఁ గలసైన్యము గొప్పదే యగుఁగాకేమి! అయినను నది యీరాక్షసునిఁ జెనకఁజాలదు. అదంతయు నిచటనే యుండుఁగాక. ఈ రాముఁడు బాలుఁడయినను, మహాతేజుఁడు. పరంతపా! అట్లుగావున నేను రామునిఁ దోడ్కొనిపోయెదను. నీకు శుభమగుఁగాక' యనెను. విశ్వామిత్రముని యిట్లు చెప్పి రాజకుమారుని రామునిఁ దోడ్కొని పరమసంతుష్టుఁడై తనయాశ్రమమునకుఁ బోయెను. అప్పుడు రాముఁడు దండకారణ్యమునం దాముని తనయాశ్రమమున యాగమునకై దీక్షవహించి యుండుటఁ జూచి చిత్రంబగుధనువును సారించుచు నమ్మునిదాపునఁ బదిలముగాఁ గాపుండెను. అప్పుడు ఆశ్రీమంతునకు మీసములు మొదలయినయౌవనపుఁజిన్నెలు తలసూపలేదు. కన్నులు తామరరేకులవలె దులకించుచుండెను. బ్రహ్మచారియగుటచే నొంటివస్త్రముగట్టి బంగారుదండలోఁ జుట్టఁబడిన కూఁకటిజుట్టుగలిగి నెమలికుత్తుకవలె నిగనిగ మెఱయుఁ దనమేని మెఱుంగుఁజాయచే దండకారణ్యమును వెలిఁగించుచు క్రొత్తగాఁ బొడిచిన బాలచంద్రునివలె కన్నులపండువుగా నాకుఁ గనుపట్టెను. అంత నీలమేఘాకారమున మంచి బంగారుపోఁగులు చెవుల చౌకళింపఁగా, బలము మిగిలియున్న నేను, వరముఁ బడసియున్న గర్వమున విఱ్ఱవీఁగుచు నామునియాశ్రమమునకుఁ బోయితిని. నే నాయుధమునుఁ బట్టి రాముఁడు చూచుచుండఁగా, వేటాలున నాశ్రమమునుఁ జొచ్చితిని. రాముఁడు నన్నుఁ జూడఁగానే యెంతమాత్రమును దొట్రుపడక వింటినిమోపెట్టెను. నేను అజ్ఞానమున 'వీఁడొకపిల్లవాఁ' డని రాముని సరకుసేయక వేగిరపడి విశ్వామిత్రుని యాగవేదిపైకి నుఱికితిని. అంత నా రాముఁడు పగవారిపీచమణంచు నొకవాఁడిబాణమును వైచెను. ఆ బాణపుఁదెబ్బకు నేను నూఱుయోజనముల కావలసముద్రమునఁ

బడితిని. నాయనా! అప్పు డావీరుఁడు నన్ను వధింపనొల్లనందున నా ప్రాణములఁ గొనక రక్షించెను. నేను రాముని బాణపునురవడిచేఁ జిమ్మఁబడి సముద్రమునఁబడి మూర్ఛనొందితిని. నాయనా! అప్పు డాబాణవేగమున నేను లోఁతయినసముద్రజలములంబడి చాలసేపటికి తెలివినొంది తెప్పిరి లంకాపురికి వచ్చితిని. అప్పటికి రాముఁడు బాలుఁడు, ఇంకను అస్త్రములం జాలి తేఁటియునుండ లేదు. అక్లిష్టకర్ముండు. అట్లుండఁగానే నను బోఁటివాని నట్లు జిమ్మివిడిచెను. నాసహాయులనెల్లఁ బొంగూల్చెను. రావణా! రాముఁ డిట్టివాఁడుగాపున నేను వలదని వారించుచుండఁగా వినక నీవు రామునితో విరోధము పెట్టుకొందువేని, శీఘ్రముగా గొప్ప యాపదం బొందఁగలవు నీవు చెడగొట్టుకొనెదవు! నానావిధ లీలాభోగక్రమములు చేయుచు సభలు గూడుచు పండుగలు సేయుచు సుఖించుచున్న రాక్షసులకునుగూడ దుఃఖమును సంతాపమును దెచ్చినవాఁడవగుదువు. మేడలును ఉప్పరిగలును క్రిక్కిరిసి గృహద్వారములందు నానా రత్నములచే నలంకృతములై యున్న లంకాపురి సీతానిమిత్తమై నశించుటం జూడఁగలవు. సర్పములందు నట్టిపుడుగునం దుండుటచే మత్స్యములుగూడ గరుడునిచే భక్షింపఁబడునట్లు, పాపము లేమియుఁ జేసియెఱుంగని పరిశుద్ధాత్ములుగూడఁ బాపులసహవాసముచేత వారలపాపదోషమునఁ బాముచు నశింతురు. దివ్యమైనచందనము మేన నలఁదుకొని, దివ్యములైనభూషణములను నలంకరించుకొని యుండు రాక్షసులు నీదోషమునంజేసి రామబాణములం గొట్టుబడి కూలుట చూడఁగలవు. హతశేషులగురాక్షసులు, రక్షించు దిక్కుగానక కొందఱు భార్యలను దిగవిడిచియు, కొందఱు భార్యలంగూడియు పలుదిక్కులఁ బోవుచుండఁగాఁ జూడఁగలవు. లంకాపురమంతయు బాణజాలములఁ బొదువంబడి యగ్నిజ్వాలలు నలుగడలఁ గడలుకొన, మండుచును మండి నీఱయియున్న గృహంబులతోఁగూడి యుండఁగాఁ జూడఁగలవు ఇది నిజము. రాజా! పరదారగమనము కంటెను, గొప్ప పాపము మఱొకటి గలుగదు. వేయిమంది స్త్రీలు నిన్నుఁ బెండ్లాడినవా రున్నారు. పరస్త్రీలఁ గోరకుము. రాక్షసతిలకా! పరస్త్రీసంగమమువాని నీ సొంత భార్యలయందె యాసక్తుఁడవై యుండుము. నీకులమును, మానమును, సంపదను, రాజ్యమును, ప్రియమగు జీవితమును, రక్షించుకొనుము. చిరకాలము సౌందర్యవతు లగుభార్యలతో నుపభోగించుచు, మిత్రవర్గముతోఁగూడి సుఖించుచు నుండఁగోరుదువేని, రాముని కెంతమాత్రము నపకారము సేయవలదు. హితైషులు మనస్ఫూర్తిగోరి నేను వలదని నొక్కి చెప్పుచుండఁగా వినక నీవు బలాత్కారమున సీతనుబట్టుదువేని, రామబాణములకు నీయుసు రప్పగించి నీవు బలము క్షీణించి బంధుసహితముగా యమపురము సేరంగలవు" ఇది ముప్పదియెనిమిదవ సర్గము.

మారీచుఁడు రామవృత్తాంతమును రావణునకుఁ జెప్పుట.

"అప్పుడు బాల్యమునందు రాముఁడు నన్నిట్లు కేలకు మన్నించి విడిచిపుచ్చెను. అతనికి యౌవనము వచ్చినవెనుక జరిగినవృత్తాంతమును జెప్పెదను వినుము. మారీచుఁడు యథార్థకవినుము. రామునిచే నట్లు దెబ్బదినియు వంటనూరకుండక నేను మరల మృగరూపములను దాల్చినయిద్దఱురాక్షసులతోఁ గూడి దండకారణ్యమును జొచ్చితిని. నేను నాలుక మిక్కిలియు వెలుంగ నిడుకొనుచు పెద్దకోఱలును గలిగి మహాబలమును మాంసభక్షణము నగుచు పెద్దజింకనై దండకారణ్యమునఁ బంచరించితిని. రావణా! నేను మిక్కిలియు భయంకరుఁడనుగా నగ్నిహోత్రములయొద్దను బుణ్యతీర్థములందును వైశ్యాల్పవృక్షములచెంతను బుషులను మిక్కిలి యదల్చుచుఁ దిరుగుచుంటిని. దండకారణ్యమున ధర్మచారు లగుబుషులను వధించి వారి నెత్తురుఁ గ్రోలుచు మాంసములను భక్షించుచునుంటిని. ఇట్లు క్రూరుఁడనై బుషిమాంసము లాహారముగా నెనసుచు వనమున నలివారిని వెఱపించుచు మిక్కిలియు నల్లఁ ద్రావి మత్తిల్లి ధర్మములను జెఱుపుచుఁ దిరుగుచుంటిని. అప్పుడు నేను, బుషివేషమును దాల్చి ధర్మము నాచరించుచున్న రామునిని మహాభాగ యగుసీతను మహారథుఁ డగులక్ష్మణునిని చేరంబోయితిని. నేను గట్టికొమ్ములుగలజింకరూపమును దాల్చినవాఁడనై యతినిచేఁ గొట్టినదెబ్బను తలఁచి మిక్కిలి కుపితుఁడనై, పూర్వవైరమును స్మరించుచు బుద్ధిమాలి 'సీ, వీఁడా, తాపసవేషమును దాల్చి యున్నవాఁడు గావున నిపుడేమియుఁ జేయఁడ'ని తలఁచి, యాతనిని జంపఁబూని తాపసుఁడును నియతాహారుఁడును సర్వభూతహితరతుఁడునై యచటికి వచ్చియున్నమహాబలుని రామునిఁ దృణీకరించి వధింపవలయునని మూఁడునిడుకి నుగ్రు:పెంచితిని. ఆరాముఁడు వింటిని బలముగా నాకర్షించి, గరుడునివలెను వాయువువలెను శీఘ్రముగ వేగముగల నట్టి బాణములు మూఁటిని పగవారిని జీల్చువానిని బ్రయోగించెను. వజ్రములవలెఁ గటువులై రక్తంబు గ్రోలునవై వంగిన కనుపులుగలయాబాణములుమూఁడును, వింటిని బలముగా లాగి విడుచుట చేసి, నొక్కటిగ మావైపుకు నురువడించినవి. నేను మున్ను రాముని బాణముచేఁ గొట్టబడి భయపడియున్నవాఁడను గావున రామునిపరాక్రమము నెఱిఁగి మరలా తుండు నయితిని రామబాణము వలనుండి బొండిని యొకఁడ గమక దానినుండి తప్పించుకొంటిని. ఆ యిద్దఱు రాక్షసులును రాముని పరాక్రమము నెఱుఁగనివారు గావున మారిపోయిరి. ఇట్లు రామునిచేఁ బారిపోయి యెట్లో తప్పించుకొని ప్రాణములు దక్కించుకొని దుష్టకార్యములన్నియుఁ దొలఁగఁబెట్టి తపోనిష్ఠుఁడనై యోగాభ్యాసము సేయుచు నిచటనున్నాను. చెట్టుచెట్టునకు రాముఁడు నారచీరలును గృష్ణాజినమును దాల్చి విలుఁబట్టి పాశహస్తుఁ డగుయమునివలె భయంకరముగా నాకుఁ గానఁబడుచున్నాఁడు. రాముఁ డొక్కఁడే చెట్టుచెట్టుకడ వచ్చి చూపట్టుచున్నాఁడు గాఁడు. రావణా! దిగులుచెందిననాకుఁ బెక్కువేలరాములు గనుపట్టుచున్నారు.

ఈయడవియంతయు నాకు రామమయముగాఁ దోఁచుచున్నది. రాక్షసాధిపా! ఇది రామునిమాయచేఁ గలిగినదిగాదు. రాముఁడు లేనిచోటఁగూడ నాకు రాముఁడే తప్పక పొడసూపుచున్నాఁడు. మేలుకొన్నప్పుడే కాదు; కలలోఁగూడ రామునిఁజూచి నెఱుకతప్పి తబ్బిబ్బునఁ గలవరించుచున్నాను. రావణా! నేను రామునింజూచి దిగులుగూరియుండుటవలన రకారము మొదటఁగల రత్నములు రథములు మొదలగు పేళ్లుగూడ, మొదటియక్షరము వినుచుండఁగానే రామునిపేరే చెప్పఁబడునోయని భయము గలిగించుచున్నవి. వాని రెండవయక్షరము విన్నపిదప నది నివర్తించుచున్నది. నాకా రాముని ప్రభావము చక్కఁగాఁ దెలియును. కనుక నతనితో యుద్ధముసేయుట నీకెంతమాత్రము దగదు. రాముఁడు బలినిగాని, నముచినిగాని, వధింపఁజాలు నంతటివాఁడుసుమీ! రాక్షసోత్తమా! నీవు పగదీర్పఁగోరుదువేని రాముని మాఱొక్కని యుద్ధముసేయుము. కాదేని ఖరాదులను జంపినందుల కోర్చి కాని యూరకుండిన నుండుము. నీవు నన్నుఁ బ్రాణములతో నుండఁ జూడఁగోరుదువేని రాముని ముచ్చటమాత్రము నాయొద్దఁ జేయవద్దు. లోకమునందు యోగ్యులై ధర్మము ననుష్ఠించుచుండు సత్పురుషులు పెక్కండ్రు తాము దోషరహితులయ్యును ఒరుల యపరాధమువలనఁ దమపరిజనులతోఁగూడ నాశమునొందియున్నారు. రాక్షసేంద్రా! అట్లే సాధువృత్తిఁ బూనియున్న నేనును నీయపరాధమున నాశమునొందుదును. నీకేది యుక్తముగాఁ దోఁచునో యట్లు చేసికొనుము. నా కాజోలి వలదు. నీవెంట నే నెంతమాత్రము రాను. రాముఁడు మహాతేజుఁడు, మహాధీరుఁడు, మహాబలుఁడు. రాక్షసులకందఱికిని నాశాంతకుఁడే కాఁబోవునా? రాముఁడు లోకదుఃఖము గలిగించుకార్యములు సేయువాఁడుగాఁడు. 'శూర్పణఖను విరూపను జేసి యందులకై యుద్ధమునకు వచ్చిన ఖరునిఁ జంపినాఁడే' యందువేని శూర్పణఖ సీతను జంపఁబోవఁగా రాముఁడు దాని నట్లుగావించెను. అందులకై ఖరుఁడు మితిమీఱి యతనిఁ గొట్టఁబోఁగా రాముఁడాత్మరక్షణమునకై వానిని వధించెను. ఇంక రాముని తప్పేమియున్నది? యథార్థముగాఁ జెప్పెదను. నేను బంధుఁడను నీకు హితమునుగోరువాఁడను గనుక నేను యథార్థముగాఁ జెప్పుచున్నమాటను అంగీకరింపక యుద్ధమున రాముని చేతిబాణముల హతుఁడవై బంధుసహితముగా నిపుడు ప్రాణములు విడువఁగలవు" అనెను. ఇది ముప్పదితొమ్మిదవ సర్గము.

(రావణుఁడు మారీచుఁడు చెప్పిన హితోపదేశమును నిరాకరించి బలాత్కారమునం దనకుఁ దోడుపడ నియమించుట.)

రావణుఁడు, మారీచుఁడు తనకు యుక్తియుక్తముగాఁ దన్నుమఱల్పఁదగున ట్లెంత చెప్పినను, జావఁగోరినవాఁడు మందును బుచ్చుకొననియట్లు, వానిమాటను గయికొనఁడయ్యె. ఆరాక్షసవిభుఁడు కాలచోదితుఁడగుటం జేసి తన కసహ్యముగాను సుభాష

హితముగాను నుండుమాటలను మారీచుఁడు చెప్పినవాఁడయ్యు వానితో నయుక్తార్థము
గాను బరుషముగాను, 'మారీచా ! నావిషయమై రాజుచిత్తమునకుఁ బొసఁగని యీయ
నుచితార్థములను చెప్పితివిగా ! అవియెల్లఁ జవుటినేలయందు నాటినవిత్తనములవలె
నెంతయు నిష్ఫలములైనవిగా ! రాముఁడు నిష్కారణముగా ఖరాదులను జంపినపాప
శీలుఁడు, మూర్ఖుఁడు, విశేషించియు నొకమనుష్యుఁడు. అట్టివానితో యుద్ధము సేయు
నాకుఁ దగునా ? కాన సీతాపహరణమునుండి మరల్చి వానితో యుద్ధముసేయ నన్నుఁ
బూన్చుట నీమాటలచే నెంతమాత్రము శక్యముగాదు అట్టివానికి భార్యనపహరిం
చుటయే తగిన ప్రతీకారము. 'వాఁడు మూర్ఖుఁ డెట్లగునువా? కేవలయైన యొకయాఁడు
దానిమాటవిని తత్క్షణమే చెలికాండ్రను రాజ్యమును తల్లిని దండ్రిని దిగవిడిచి యచ
టినుండి యడవిని చేరినంతటివాఁడుగదా. అవశ్యము నేను యుద్ధమున ఖరునివధించి
న యామహాత్మునికి ప్రాణములకంటె మిక్కిలియుఁ గారామగు నిల్లాలిని సీతను నీయెదు
టనే తప్పక నపహరింపవలయునని కంకణము గట్టుకొంటిని. మారీచా! ఇట్టియభిప్రా
యము నేను మనస్సున గట్టిగా నిశ్చయించుకొనియున్నాను. ఈ నిశ్చయమును దేవేం
ద్రుఁడును సురాసురులందఱును ఒక్కటియై వచ్చినను మరల్పఁజాలరు. నేను బూ
నినకార్యమును నిశ్చయించువిషయమై 'గుణమేది? దోషమేమి? దానిని సాధించుమపా
యమేది? అపాయమెట్టిది?' యని నిన్నడిగితినేని నీవిట్లు చెప్పవచ్చును. సంప
త్తిని బడయఁగోరినసేవకుఁ డగుమంత్రి, రాజు తన్నడిగినపిమ్మటనే చేతులుమోడ్చు
కొని తనకుఁ దోఁచినది రాజునకు జెప్పికొనవలయును. అడుగనియెడఁ జెప్పనేరాదు.
అట్లు రాజునకు హితము చెప్పుటయందును, రాజునకు విరుద్ధముగానుండునట్లు మృదు
వుగను ఉపచారపూర్వముగను మంచిమాటలుగనుఁ జెప్పవలయును. మారీచా !
తిరస్కారముతోఁ జెప్పఁబడునేని యది హితవాక్యమయినను సమ్మానరహితమగుటచే
సమ్మానయోగ్యుఁ డగురాజు దానిని మెచ్చఁడు. అమితప్రతాపు లగురాజులు, అగ్ని,
ఇంద్రుఁడు, చంద్రుఁడు, వరుణుఁడు యముఁడు అను నీ దేవపురుషుల రూపములను దాల్చి
యుందురు. రాక్షసా! అట్లు మహాత్ము లగునారాజులు అగ్నిదేవుని వేఁడిమిని, నింద్రుని ప
రాక్రమమును, చంద్రుని చల్లఁదనమును, వరుణుని ప్రసన్నతను, యముని దండనమును,
దాల్చియుందురు. కాఁబట్టి రాజులను సర్వావస్థలయందును గౌరవించుచుఁ బూజించుచు
నుండవలయును. నీవు రాజధర్మమును దెలియక కేవల మజ్ఞానమునం బడి దుష్టత్వము
వలన నీయింటికి వచ్చినరాక్షసరాజును నన్నుఁ జూచి పరుషములాడఁగోరుదువా! మా
రీచా ! ఇప్పుడీవిషయమునందు గుణదోషములనుగాని యుక్తాయుక్తములనుగాని నే
ను నిన్నడుగ లేదు. నేనిప్పుడు నీకింతమాత్రము కార్యము చెప్పితిని. నీవు కొలఁది లేని
పరాక్రమము గలవాఁడవుగావున దానిని చేసి తీర్పవలయునుగాని మాఱాడఁగూడ
దు. ఆ కార్యమేమనఁగా ఈ మహాకార్యమునందు నీవు నాకు సాహాయ్యము చేయ
వలయును. నాకు సాహాయ్యము చేయుటకై నీవు నాకేమి చేయవలయునో చెప్పెద

వినుము. నీవు వెండిచుక్కలచే చిత్రింపఁబడిన బంగారుజింకరూపు దాల్చి యారాముని యాశ్రమమునకుం బోయి సీత యెదుటం దిరుగుము. సీతకు నీపయిని మిక్కిలి యాసఁ గల్పించి యంతట నీ వచ్చినదారిని బోవచ్చును. బంగారుమయమైన మాయామృగ మగు నిన్నుం జూడఁగానే సీత యబ్బురపడి 'యాజింకను దెచ్చి యి'మ్మని రాము నడుగం గలదు. రాముఁడు నిన్నుఁ బట్టుటకై సీతను లక్ష్మణుని వదలి తొలఁగిపోవునపుడు నీవు దూరముగాఁ బోయి రాముఁడు చెప్పినట్లుగానే శోకించునట్లు, 'అయ్యో! సీతా! లక్ష్మణా!' యని యఱవుము. ఆ మాటను విని లక్ష్మణుఁ డేమియుఁ దోఁచక తొట్రుపడుచు సీత పురికొలుపుటవలనను అన్నవలని మంచిమనస్సువలనను రాముఁడు పోయిన మార్గమును బట్టిపోవును. అట్లు రాముఁడును లక్ష్మణుఁడును సీతను విడిచి తొలఁగి పోవఁగానే, ఇంద్రుఁడు శచీదేవిం బోలె, సుఖముగా సీతను దెచ్చెదను. సువ్రతా! నీ వీకార్యము నేనుజెప్పినయీరీతిని గావించి నీయిచ్చవచ్చినచోటికిఁ బొమ్ము. నీకు నా రాజ్యములో సగమిచ్చెదను. సౌమ్యా! ఈ కార్యము వర్ధిల్లుటకొఱకు సుందరమగు మృగరూపమునొంది దండకారణ్యమునకుఁ బొమ్ము. నేనును రథమునెక్కి నీవెంట వచ్చెదను. ఇట్లు రాముని వంచించి యుద్ధము సేయవలసినదిలేక యే సీత నపహరించుకొని కృతార్థుఁడనై నిన్నుఁ గూడి లంకకు మరలిపోయెదను. మారీచా! నీ వీకార్యమును జేయవేని నిన్నిపుడే చంపుదును. కాన యిపుడు బలాత్కారమునైనను నీచే నీకార్యము నవశ్యము చేయింతును. రాజునకు ప్రతికూలుఁడుగా నుండువానికి నొకప్పుడును సుఖము గలుగదుగదా! నీ వా రామునియొద్దకుఁ బోవుదువేని నీకు ప్రాణములు దక్కినను ఒకవేళ దక్కవచ్చును గాని మరణము సందేహము. నాతో విరోధించితివా మరణ మిప్పుడే నిశ్చయము సుమీ! ఇది యిట్టిదిగాన నీబుద్ధియందు రూఢిగా నిశ్చయించి యీ రెంటిలో నీకేది హితమో దానిని గావింపుము" అనెను. ఇది నలుబదియవసర్గము.

మారీచుఁడు రావణునకు మఱియు హితములు బోధించుట

రావణుఁడు తన రాజత్వమును దొలఁక 'నీ కిష్టము లేకున్నను జేసి తీఱవలయును' అని తనకుఁ బ్రతికూలముగా నాజ్ఞాపింపఁగా, మారీచుఁ డారాక్షసేశ్వరుని జూచి, పరుషవాక్యముల 'రావణా! ఏపాపాత్ముఁడు నీకును నీకొమరులకును నీరాజ్యమునకును నీమంత్రుల కిందఱికిని వినాశముగలిగించునట్టి యీ యుపాయము నీ కుపదేశించినవాఁడు? రాజా! నీవు సుఖముగా నుండుట నే పాపాత్ముఁడు చూడఁజాలకున్నాఁడు. మృత్యువునకు ద్వారమువంటి యీ తుంటకార్యమును నీకు సాకుపెట్టి యెవఁడు బోధించెను. పరాక్రమహీనులైనట్టి రాక్షసులు నీశత్రువులు. ఇందులకు సందేహము లేదు. నీకంటె బలీయుఁ డగు రామునిచేత నీవు చిక్కి నశింపవలయునని వారు కోరెదరు. రావణా! కేవలము ఎగవాఁ డిట్లు చేయఁడు; అందును క్షుద్రుఁడును గూడ నగువాఁ డెవ్వఁడు, నీకు నీవే ప్రయత్నపడి నాశము పొందవలయునని కోరి యహితవాదియై యీ బుద్ధి నుప

జేశించినాఁడు? రావణా! లోకశాస్త్రవిరుద్ధ మగుమార్గమును ద్రొక్కిన నిన్ను నీమంత్రులెవ్వరును నిగ్రహింపకున్నారే! కావున, వారలందఱును వధ్యులు. వారల నేల వధింపకున్నావు? రాజు తనయిచ్చవచ్చినట్లు నడచుచు, దుర్మార్గమునకుఁ బూనునేని సత్పురుషు లగుమంత్రు లతని నన్నివిధముల నిగ్రహింపవలయును. అట్లు దుర్మార్గము నొంది నిగ్రహింపవలసియున్న నిన్ను వారేల నిగ్రహింపకున్నారు? జయించువారలలో మేటివి! రాజు దోషములు లేనివాఁడై సుగుణములు గలిగియుండునేని మంత్రులకును ధర్మమును గామమును కీర్తియును గలుగును. రావణా! రాజు దుర్గుణుఁడగునేని మంత్రులకు ధర్మము మొదలైన వొక్కటియుఁ గలుగదు. అన్నియు వ్యర్థము లేయగును. మంత్రులేకాదు, రాజునకు గుణము లేనందున నితరజనులుగూడ వ్యసనముపాలగుదురు. జయశీలతిలకా! ధర్మమునకును జయమునకును రాజే మూలము సుమీ! కావున సర్వావస్థలయందును రాజులను రక్షింపవలయును. రావణా! క్రూరుఁ డగువాఁడుగాని, ప్రజలకు ప్రతికూలుఁ డగువాఁడుగాని, ఇంద్రియనిగ్రహము లేనివాఁడుగాని, రాజ్యము నెంతమాత్రము పాలింపఁజాలఁడు. గుఱ్ఱములు పటుత్వము లేని సారథితోలఁగా, మిట్టపల్లములుగానుండు ప్రదేశమున మిక్కిలి వేగముగాఁ బోయి యాసారథితోఁగూడఁ గూలునట్లు, నేంత్రములైన యుపాయములను ప్రయోగించు మంత్రులు అసమర్థుఁడగుటచేఁ దమయాలోచనలు వినురాజుతోఁగూడ భగ్నులగుదురు. లోకమునందు నీతిమార్గనిష్ఠులై ధర్మము నిచ్చక యనుష్ఠించు శిష్టు లగుసత్పురుషులు పెక్కండ్రు ప్రకృతులను నమ్మి, యనిలయపరాధములవలనఁ బాపమునుపరి వారిసహితముగా నాశమునొందియున్నారు. మేకలు తమకుఁ బ్రతికూలమై క్రూరసింహముగాఁ బెట్టికొని నక్కరక్షణమునొందునేని పెంపుతో క్షీణించునట్లు, ప్రజలకు విరోధియు క్రూరుఁడునగు రాజుచే రక్షింపఁబడువారు పెంపునొందరు; మఱి క్షీణింతురు. రావణా! నీవును క్రూరుఁడవై యింద్రియలోలుఁడుగా నుండుటచే, నీవు రాజుగాఁగల రాక్షసులందఱును తప్పక నాశమును బొందఁగలరు. నాకు దైవికముగా భయంకరమగు నీకార్యము, ఈవిపత్తుగలిగినది. నేను గావలయునని కోరి చెప్పుకొన లేదుగావునను ఏరామునిఁ గెలుచుటవలనను నాకొక్కనికి నాశము గలుగుటనుగుఱించి దుఃఖింపవలసిన పని యేమియు లేదు. నీవుమాయావియత్నము బుద్ధిపూర్వకముగా నిట్టిగి చెప్పుకొన్నవాఁడవు, మఱియొక్కఁడవుగావు నీ బంధుపరివారములతోఁగూడ నశించెదవే! కావున నిన్నుగుఱించియే దుఃఖింపవలసియున్నది. *'నీవు లేదా' యందువా? రాముఁడు నన్నువధించినపిదప శీఘ్ర

* ఇట మారీచుఁడు విశ్వామిత్రయాగరక్షణము మొదలుగా నింతవఱకును రాముఁడు చూపిన అతిమానుషచారిత్రములను దలఁచుకొని అతఁ డసాధారణమహిమగలవాఁడనియుఁ గావున పరమపురుషుఁడనియు నిశ్చయించి యతనిచేతులార వధింపఁబడుట పరమపురుషార్థమని చెప్పినాఁడు. కావున నృసింహపురాణమున 'రామాదపిహి మర్తవ్యం మర్తవ్యం రావణాదపి। ఉభయోరపి మర్తవ్యే వరం రామాన్న రావణాత్' అని రావణునిచేఁ జచ్చుటకంటె రామునిచేతఁ జచ్చుటే మేలన్నాఁడు.

ముగానే నిన్ను వధించును. నిన్నుఁ జంపునట్టి రాముని చేతఁ జచ్చుటవలనఁ గృతార్థుఁడ నయ్యెదను. రామునిఁ జూచినంతనే నేను హతుఁడనైతినని నిశ్చయించుకొనుము. సీత నపహరించినంతనే నీవును నీబంధువులతోఁగూడ హతుఁడ వౌదువని తెలియుము. నీవు నన్నుఁగూడి యాశ్రమముననుండి సీతను దెత్తువేని, యిఁక నీవు బ్రతికియుండఁ బోవుటలేదు. నేనును లేదు; లంకయు నశింపక మానదు. రాక్షసులును జీవించియుండఁబోవరు. రావణా! నేను నీమేలుగోరి వలదని యెంతదూరము వాదించుచున్నను, నామాటను పాటిగా విమర్శింపకున్నావు. ఆయువు మురిగియున్నప్పుడు, మరణము దాపింపఁగా, మనుష్యులు మిత్రులతో సాటిదే యగుదురుగావున, మిత్రులవలెనే స్నేహితులు చెప్పునట్టి హితమును నాలకింపరు" అని మారీచుఁడు చెప్పెను. ఇది నలుపదియొకండవసర్గము.

| మారీచుఁడు రావణునితోఁగూడ రథమున నానానగరాదు
| లనుసూచుచు దండకారణ్యమందలి రామాశ్రమమునకుఁ
౪౨ | బోవుట విచిత్రమృగరూపమును దాల్చి మెలఁగుట అప్పుడు | ౧౦
| పువ్వులు గోయ వచ్చినసీత దానిం జూచి యాశ్చర్యపడుట.

అంత మారీచుఁడు రావణునితో నిట్లు చెప్పి యంత రాక్షసరాజగు రావణునకు భయపడి, దుఃఖితుఁడై 'పోవుద' మని 'వానితో వింటెని శరములను గత్తిని దాల్చి నన్నుం జంపుటకై బాణము దీసినరామునికంటియెదుట నేను బడవలసినదంతే! రాముఁడు బాణమువేయవలసినదిగూడ నక్కఱలేదు. నాప్రాణములు తీఱినవి సుమీ! రాముని యెదుట ఎరాక్రమమును జూపి యెట్టివాఁడును ప్రాణములతో మరలిరాలేఁడు. నీ మృత్యువు యమదండమునఁ గొట్టునడి చావనున్నవాఁడవు. నీవలెనే వీఁడు నొక్కఁడు నున్నాఁడు. నీకిట్లు దుర్బుద్ధి కలిగియుండఁగా నేనేమిచేయఁగలను. నేనిదిగో పోవుచున్నాను. నీకు మంగళమగుఁగాక" అనిచెప్పెను. ఆరావణుఁడు వాఁడు చెప్పినమాటలకు మిగుల సంతుష్టుఁడై వానిని మిక్కిలియు బిగ్గఁ గౌఁగిలించుకొని*"నీ విట్లు వీరత్వముగలుగఁ జెప్పినమాట ననుబోఁటి చెప్పినట్లయున్నది. ఇప్పుడు నీవు మారీచుఁడవు. ఇంతకు మునుపు మఱియొకరాక్షసుఁడుగా నుంటివి. రత్నాలంకృతమై పిశాచముఖము లగుఖరములు పూన్పఁబడియున్న యీరథమును శీఘ్రముగా నాతోఁగూడ నారోహింపుము. నీవు సీతను మిక్కిలి యాసఁబోలిపి యంత యథేచ్ఛముగాఁ బొమ్ము. నేను రామలక్ష్మణు లవ్వలికి తొలఁగి యెవ్వరు లేనప్పుడు సీతను దీసికొని వచ్చెదను' అనెను. అంత రావణుఁడును మారీచుఁడును, విమానమువలె నున్న యీరథము నారోహించి, ఆయాశ్రమపదమునుండి శీఘ్ర

---

* లేక 'ఏత చ్ఛౌండీర్యయుక్తంతే మచ్ఛందాదివ భాషితమ్' 'నాయిచ్ఛనుబట్టి చెప్పినమాటగా నున్నదిగాని వీరత్వముతోఁగూడి యుండుటనూడఁగా నీవై చెప్పినమాటయేయగు' ననియు అర్థము.

ముగాఁబోయిరి. వారిద్దఱు నట్లు రథగతులై *పట్టణములను నుద్యానములను నెఱసి యున్న పురములను పర్వతములను సముద్రగము లయిననదులను రాజ్యములను జిన్నపట్టణములను జూచుచుఁబోయిరి. అంత రాక్షసవిభుఁ డగు రావణుఁడును మారీచుఁడును అట్లు దండకారణ్యమునకు వచ్చి రామునియాశ్రమమును జూచిరి. అంత రావణుఁడు బంగారుచే సింగారింపఁబడియున్నయారథమును డిగ్గి మారీచుని చేయిఁబట్టుకొని 'చెలికాఁడా! అరఁటిచెట్లు చుట్టు వెనఁగొని యున్న రామాశ్రమ మిదిగో కనఁబడుచున్నది చూడుము. ఇఁక మన మెందులకై వచ్చితిమో దానిని శీఘ్రముగాఁ గావింపుము. అప్పు డా మారీచుఁడు రావణుఁడు చెప్పినమాటవిని జింక రూపము దాల్చి, రామునియాశ్రమపుద్వారమున సంచరించుచుండెను. వాఁడు దాల్చినయారూపము చూపఱకు మిక్కిలి యాశ్చర్యము గలిగించుచుండెను. వాని కొమ్ముల కొనలు ఇంద్రనీలమణిమయములు; మొగమునందు శోభారేఖలు, కొన్ని తెల్లగను గొన్ని నల్లగను నుండెను. వాని ముఖపుటములలో నొకటి యెఱ్ఱదామర వన్నెగలిగియుండెను; మఱొకటి నల్లకలువరంగు గులుకుచుండెను. చెవులు కలువ ఘూవునలె రూపుదీరి యింద్రనీలమునలె నల్లనై నిగనిగ లాడుచుండెను. కుత్తుక కొంచెము ఎత్తుగానుండెను. వెదవులు ఇంద్రనీలమణిపలుకులంలె వన్నె గులుకుచుండెను. వాని కడుపు మొల్లలవలెను చందురునివలెను మగరాలవలెను తెల్లగా మిక్కిలి మెఱయుచుండెను. వాని పార్శ్వ మొకటి యిప్పపూవన్నెగలిగి యుండెను. తక్కిన యవయవములన్నియు తామరయాకరువ్వులవలె వన్నెగలిగి యుండెను. గిట్టలు నైడూర్యమణులం బోలుచుండెను. పిక్కలు సన్నగా నుండెను. సంధిబంధములు మిక్కిలి గృఢముగానుండెను. వాని తోఁక పలుచెల నింద్రధనుస్సువలువిధములయిన రంగులు రంగారుచుండెను. వాఁడు మనోహరముగాఁ బొడకట్టి నిగ్గులుగాంతులు

* ఎవరి యందును పత్తన యందును పుర యందును భేద మెట్లనఁగా 'గ్రామశ్చ నగరం చైవ పత్తనం పుర్వటం పురం। ఖేటకం సేనాముఖం దెవ శిబిరం రాజధానికం। సేనా ముఖం మాత్రేవం దశధాశాస్త్రసంబుధైః' అని పదివిధ ములు. అందు 'విప్రాశ్చ విప్రభృత్యాశ్చ యత్ర చైవ వసన్తి హి స తు గ్రామ ఇతి ప్రోక్తః శూద్రాణాం వాస ఏవ చ' గ్రామమనఁగా విప్రులును విప్రభృత్యులును శూద్రులును వసించు స్థలము. 'క్రయవిక్రయకైర్యుక్తం నానాజాతిసమన్వితం। నగరం తదితి ఖ్యాతం' అని నానా జాతులతోఁ గూడి క్రయవిక్రయికులు గలిగి యుండునట నగరము. 'పత్తనం శ్రేష్ఠసాంద్రస్థానం। ద్వీపాంతర క్రయవిక్రయికైర్యుతం। పత్తనం తద్ధి విజ్ఞేయం' సముద్రతీరమునం దెగసుతి దిగుమతులును క్రయవిక్రయములును జరుగుచుండునట పత్తనము. 'మోహాత్ క్షత్రియైః పూర్వైః' నగరలక్షణములును పత్తనలక్షణములును గలిగియుండునది పుర్వటము. 'క్రయవిక్రయయుక్తం నానాజాతిసమన్వితం। తంతువాయసమాయుక్తం పురం' క్రయవిక్రయికులతోఁ గూడి నానాజాతులు గలిగి సాలెవాండ్రచే నొప్పునది పురము.

దొంతరగాన, నానావిధములయిన రత్నములవంటి బిందువులు మేన నందగింప,నొప్పు చుండెను. అట్లు మారీచుఁడు రమణీయ మగునవ్వనమును రాముని యాశ్రమ పద మును వెలిఁగించుచు క్షణమాత్రమునఁ బరమసుందర మగుమృగరూపమును ధరి యించెను. వాఁడట్లు మనంబున కింపై కన్నులకుసొంపై నానావర్ణములచే చిత్రి తమై యొప్పు రూపమునుదాల్చి సీతాదేవిని మోసపుచ్చుటకై పచ్చికలు మేయుచు, నల్లనల్లఁ గ్రొళ్లుఱుకుచును బోయెను వాఁడు, వెండిచుక్కలు వందలకొలఁదిని మేన వింతలు గులుకుటచే కన్నులకుఁ బండువుగాఁ గనుపట్టుచు, చెట్ల చిగుళ్లం గొఱికి దినుచు సంచరించెను. వాఁడు గృహమునలెఁ బన్నియున్న యరఁటిచెట్లకుఁ బోయి, కొండగోఁగుచెట్లను దాసి,మెల్లని యడుగుల నిటునటుతిరిగి, సీతను జూడ నవకాశము గలుగునట్టిస్థలమును జేరి యల్లల్ల చెరలాడుచుండెను. ఆ మేనుమృగము తామర యాకరువులవన్నె గులుకు వెన్ను మీఁఱ మురువు గులుకుచు రామాశ్రమపగమునకు దాపున సుఖముగా విహరించుచుండెను.ఆమేటి మృగము మరలినుండి యన్వ లికిఁ బోయి మరల వచ్చి విహరించుచు, మరలఁ గొంతసేపు ఆవలఁబోయి తోడనే మరలి పాఱివచ్చుచు, నిట్లు నానావిధముల రాక పోకలు సలుపుచుండెను. వాఁడట్లు క్రీడించుచుండి నేలపై నొకచోటఁ గూర్చుండెను. ఆశ్రమద్వారమునకుఁబోయి యందలి మృగముల కదుపులను జేరఁజూచును మృగరూపమునుదాల్చి సీతాదర్శన మును గోరుచున్నయామారీచుఁడు మృగములకదుపులు తన్ను నొంట సంటుటఁ జూచి మరల తలఁగి వచ్చును. పుఱిచిత్రము లగుమండలాకారములుగా నుసిగొని తిరుగుచుండెను. అడవియందుఁ గలయితరమృగములన్నియును ఆచిత్రమృగమును జూచి దాపునకుఁబోయి మూర్కొని తమ్ముం దిను రాక్షసుఁడని తెలిసి భయమున దశ దిశలకుఁ బాఱిపోయినవి. ఆరాక్షసుఁడును మృగములను జంపి తినుటయే స్వభావ మయ్యును తన భావము గప్పిపుచ్చుటకై యాయడవి మెకములను ముట్టియు భక్షింప డయ్యె. చెలువంపుగన్నులు వన్నెగులుకు సీత,యంత నపుడే పువ్వులుగోయఁగోరి క ముసొద్దకు వచ్చెను. ఆ మదిరేక్షణ, యా సుందరానన, పువ్వులుగోయుచు ఎచెట్లు అశోకవృక్షములు మామిడిచెట్లు మొదలగువానికడకుఁ బోయెను. సనాయికారత్నము, అడవిలో వసింపఁ దగనియామనుకుమారి, నానారత్న ము త్తైపుబింపువులచే చిత్రింపఁబడిన మొదలు వెడఁగాగునామృగమును మంచి పలువరునయుఁ బెదవులును గలయామగున, యబ్బురపాటున గవ వికసిల్లఁగా, వెండియు గైరికము లగురాగి మొదలగువాని వన్నెలును కలతో నొప్పుచున్న యాజింకను నెయ్యముదొలఁకఁ గాంచెను. జనకి రాజ సీత మున్నెప్పుడును జూడఁబడనిదై లోకోత్తరమై, పలువిధములయిన వంటి బిందువులచే నందముచూపుచున్న యాసుందరమృగమునుజూచి పర మ్ము నొందెను. ఇది నలువదిరెండవసర్గము.



687 సీత మాయామృగమును జూచికోరుట. లక్ష్మణుడు మారీచుడు మాయవన్ని అట్లు మృగరూపియై వచ్చెనని చెప్పుట.

సీత మాయామృగమునుజూచి రామలక్ష్మణులఁ బిలిచి దానినిబట్టి
ఋయ్యవేఁడుట. లక్ష్మణుఁ డది మారీచునిమాయ యనఁగా రాముఁ
డక్లేనియుఁ బట్టఁదగు నని చెప్పి సీతను గాచి యుండు మని
యానతిచ్చి దానిని బట్ట బయలువెడలుట.

మేలి బంగారుచాయగలిగి యవయవములందు కందేమియు లేనియామందరి యాసీత,బలితంపు బిఱుందు లందముగులుకఁ బువ్వులుగోయుచుండి,యొక్కప్రక్క బంగారువన్నెయును మఱియొకప్రక్క వెండివన్నెయుఁ గలిగిచెన్నారుచున్న యామృగమును జూచి పరమసంతుష్టయై పెనిమిటి యగురాముని లక్ష్మణుని ఆయుధముల తో "రం"డని బిగ్గఱగాఁ బిలిచెను. అట్లాచెలువ పిలువఁగాఁ బురుషసింహులగురామ లక్ష్మణులు వచ్చి యాప్రదేశమును నలుప్రక్కలంజూచుచు నామాయజింకను గాంచి రి. లక్ష్మణుఁడుమాత్రము దానిని జూడఁగానే సందేహపడుచు రామునితో 'ఈమృగమే యా మారీచుఁ డనురాక్షసుఁడని నాకుఁ దోఁచుచున్నది. రాజా ! కామరూపి యగు మారీచుఁడు మృగరూపముదాల్చి యా పాపపురూపము కారణమున వనము నందు సంతోషముతో వేఁటాడ వచ్చినరాజులను జంపినాఁడు. . పురుషసింహమా ! వాఁడు బహుమాయలనెఱింగినవాఁడు. కాన వానిమాయయే యిట్లు కాంతిదొలఁకుచు గంధర్వనగరమువలెఁ గల్లయై మిక్కిలి వింతగొలుపుచున్న యీ మృగరూపముగా నయినది. జగతీనాథా ! రతనపుబిందువులచేఁ జిత్రితమై విచిత్రముగానున్న యిట్టిమృగము ప్రపంచమునం దెచ్చటను లేదుసుమీ! కాన నిది మాయయే. సందేహము లేదు'అనెను. లేలి చిఱునవ్వు మొగమున మొలకొత్తుచుండు సీత యిట్లు చెప్పుచున్న లక్ష్మణునివారించి యామృగముతోలు మేలిమికి బుద్ధి మునింపఁగా,మిక్కిలి వంతసమున రాముని జూచి 'ఆర్యపుత్రా! మహాబాహూ! ఈమృగము మిక్కిలి సుందరముగానున్నది కాన నామనస్సు దీనియందు మిక్కిలియుఁ దగిలియున్నది. దీనింబట్టి తెమ్ము; మన కాటలాడుకొనుట కుపయోగించును. ఇచట మన యాశ్రమపదమునందు అతిసుందరముగాఁ గనఁబడునట్టి మృగములును సృమరములును చమరములును పెక్కులు గుంపులు గుంపులుగాఁ దిరుగుచున్నవి మహాబాహూ! అట్లే మేలయినరూపులు గలిగి మనస్సునుహరించునట్టి యెలుఁగుబంట్లును బింపుమృగములును గోతులును గిన్నరమృగములును మనయాశ్రమమునఁ దిరుగుచున్నవి. రాజా! ఈమేటిమృగమునం దెట్టి రంగును తిన్నందనమును మేనినిగ్గును కనఁబడుచున్నవో యట్టిరంగు మొదలైనవి గలిగి దీనికి సాటియై యున్నమృగమును నింతవఱకు మనము చూచినది

౬. ఇఁకమీఁదను జూచుటలేదు. పలువిధములయిన రంగులచే విచిత్రములగు గములు గలిగి రతనంపుబొట్లు మేనెల్ల నెరసి యీమృగము చందురుని వలెఁ గన్నులకుఁ జల్లనై యీవనమునంతయు వెలిఁగించుచున్నది. ఔరా! ఇది యేమివర్ణము ! ఇదేమికాంతి ! దీనికంఠధ్వనియేమి ! మెచ్చులుగులుకు

దీనియవయవములసిరియొప్పిద మేమి! విచిత్రము లగునంగములుగలిగి వింతలు గొలుపుచున్న యీమృగము నామనస్సు నెంతయు నాకర్షించుచున్నది. ఈమృగము ప్రాణముతో నీకుఁ బట్టుపడు నేని యిపుడు మన కందఱకి నాశ్చర్యమునుగలిగించును. ఇఁక వనవాసము తీరి మరలరాజ్యమున నుండునపుడును నాశ్చర్యము గలిగింపఁ గలదు. ఇంతేకాక యపుడు మన యంతఃపురమున కలంకారముగాను నుండఁగలదు. ప్రభూ! ప్రశస్తమైన యీ మృగమురూపము అయోధ్యలో భరతునకును నీకును నాయత్తలకును నాకును వ్యక్తముగా నాశ్చర్యము గలిగించుచుండఁగలదు. ఈ మేటి మృగము, ప్రాణములతో నీ పట్టునకుఁ జిక్కదేని చచ్చినదీని చర్మమేనియు నాకు నింపు గూర్చుచుండఁగలదు. దీనిని జంపి తెత్తువేని బంగారువన్నె గులుకు దీనిచర్మమును పేతగడ్డిల బ్రసియాసనముపైఁ బఱచుకొని దానిపయిని నీతోఁగూడ నుండఁ గోరెదను. స్త్రీలిట్లు స్వేచ్ఛగా భర్తలను ప్రేరేపించునడత భయంకరము. ఇది స్త్రీల కెంతమాత్రము దగదు. అయినను, ఈమృగముదేహమును జూడఁగా నాకెక్కడ లేనికుతూహలము కలుగుచున్నదే! తెమ్మనరాదు; నీకుఁగూడ గుతూహలమేని తెమ్మా' యనెను. ఇంద్రనీలములవంటి కొమ్ములుగలిగి బంగారువన్నె గులుకు వెండ్రుకల నిగనిగలచే బాలసూర్యునివంటి వన్నెఁ దేజరిల్లుచు తలతలలాడుచుక్కలు గలఛాయాపథమువలె మినుక్కురను తెల్లనిబిందువులతోఁ గూడియున్న యీ మృగమును జూడఁగా రామునిమనస్సునకు నాశ్చర్యము గలిగినదయ్యె. ఇట్లు సీత వేఁడుకొన్నది విని యు తానే యద్భుతమైన యామృగమునుజూచియు రాముఁడు దానిరూపమున కాశపడి, సీతయుఁ బురికొలుపఁగా, సంతుష్టుఁడై తమ్ముని లక్ష్మణునిం జూచి 'లక్ష్మణా! సీతకు నీమృగముపై నెంతి యాశ గలిగినదో చూడుము. ఇంత మేలయినరూపము గలయిటువంటి మృగ మెందును లేదు. కావున నిపు డీవనమునను దొరకదు. లక్ష్మణా! దీనికి సాటియైన మృగము నందనవనమందును చైత్రరథవనమునందును దొరకదు. ఇఁక భూమియందు దొరకుట యెక్కడిది? మేనియం దెదురుమొగముగాఁ దిరిగియు నొక్కమొగముగాఁ జాఁగియు నున్న వెండ్రుకలు బంగారుబిందువులచే చిత్రితములయి మృగము రూపున కెంతేయు నురువుగూర్చుచు నొప్పుచున్నది. ఈ మృగ మావులించునప్పుడు దీనినాలుక నోటినుండి వెడలి యగ్నిజ్వాలవలె వెలుఁగుచు, మబ్బునుండి వెడలునట్టి మెఱుఁగుదీగకైవడి మెఱయుచున్నది చూడుము. ఇంద్రనీలపు గిన్నెవలె నున్న మొగము ముట్టెగలిగి, సంకుపువలెను ముత్తెములవలెను తెల్లనైన కడు పుల్లసిల్లఁ, జెలువుఁ గులుకుచు నిట్టి దట్టి దని వర్ణింప నలవికాకున్న యీమృగము నెవ్వనిమనస్సు దగులువడదు? ప్రభూ! (సమర్థా) బంగారుమయమై పలువిధములగు నరత్నములబిందువులచే సుందరమైనదీనిదివ్యరూపమును జూచి యెవ్వనిమనస్సున కబ్బురము గలుగదు. లక్ష్మణా! రాజులు మహారణ్యమున మాంసముకొఱకును, విలువిద్య మెఱయించుచు విహరించుకొఱకును, వేఁటయందు మృగమును జంపుదురు. మఱి యిట్టి విధి

త్రవస్తువునకై చంపుట చెప్పవలయునా? రాజులు మహావనమున వేటాడునుద్యోగము చే నేనుఁగులమెదటిముత్యములు మొదలయినధనములను, మేలగునవుణులును బంగారమును గలిగియుండుపలువిధము లయినధాతువులును, సంగ్రహించుకొందురు. ఇదియు నీవనమున మహాధనమే కావున దీనిని వేటాడి సంగ్రహించుట దగునే కదా! *లక్ష్మణా! మనుష్యులు మనస్సున గొంతెమకోర్కులు గోరుధనమంతయును శుక్రుని కోశమును నిండించునట్లు, వనమందు దొరకెడి నానావిధములయినధనములలో మేలయిననన్నియు రాజులకోశమును జేరి నిండించును. 'అయినను విచారించి యేపనియుఁ జేయఁ దగు'నందువా? వస్తువును గోరువాఁడు, ఏవస్తువు మేలిమికిని మురువునకు లోనయి ముందు వెనుక విచారింపక దానిని సంపాదించుటకుఁ దుకతుక పడునో, నీతిశాస్త్రజ్ఞులును అర్థసంతులును దానినే అర్థము-అనఁగా ఆశింపఁదగినవస్తువు అని చెప్పుదురు. ఇదియు నట్టిదే కాన విచారింప నలదు. ఈమృగిలలామమున మిక్కిలి విలువగల బంగారుచర్మమునందు, నీరి లేఁగాఁదీఁగ వన్నెగులుక నాతోఁ గూడఁ గూర్చుండఁ గలదు. నల్లచాలలయిజ్జీగాని, బొట్లయిజ్జీగాని, ప్రవేణీమృగముగాని, అలిమృగముగాని, మృదువైన స్పర్శమున, దీనికి సాటి గా నేరవని నాకుఁ దోఁచుచున్నది. కాంతి దళుకొత్తుచున్న యీమృగమును, ఆకాశమునఁ జరించుమృగశీర్షమనుదివ్యమృగమును, ఈభూమృగనక్షత్రమృగములు రెండును, ఉత్తమములయిన మృగములు. లక్ష్మణా! నీవు నాతోఁ జెప్పినట్లు ఇది మారీచునిమాయయే యగునేని, యప్పటికిని దీని నవశ్యము చంపవలసినదియే. మున్ను క్రూరుఁడును దుష్టభావుఁడు నైనయీమారీచుఁడు, ఈవనమునం దిరుగుచుఁ, బెక్కుమునివరులను జంపియున్నాఁడు, ఇది వేటకై వచ్చిన గొప్పవిలుకాండ్రగురాజులఁ బెక్కండ్ర జంపి యున్నది గాన దీని నవశ్యముఁ జంపవలయును. మున్నీదండకారణ్యమున వాతాపి యనురాక్షసుఁ డొకఁడు ఋషులను నిరాకరించి తాను మేఁకరూపున వారలకు భోజ్యమై వారియుదరమును జేరి, యశ్వ్వలిరి యీసు

*ఇందులకు 'ధనాని వ్యవసాయేన విచీయన్తే మహావనే। ధాతవో వివిధాశ్చాపి మణిరత్నసువర్ణినః॥ తత్సారమఖిలం నౄణాం ధనం నిచయవర్ధనమ్ ॥ మనసాచింతితం సర్వం యథా శుక్రస్య లక్ష్మణ॥' అనిమూలము. శుక్రుఁడు మనస్సున చింతించువస్తువు లన్నీ నిజముగాఁ గలిగి యతనికోశము నిండించునట్లు అడవులయందలి ధనములలో మే లయిన వెల్ల రాజులకోశమున నిండించునని యర్థము.— శ్లో:— భారతీయుం డుద్యోగపర్వమున 'మనుష్యైశ్వర్య స్సమావర్తే శుక్ర శ్చిన్తాభిరితం ధనమ్' అనిమనుష్యులగొంతెమకోర్కులన్నియు శుక్రుని కోశము నిండించునని యున్నది. కావున 'మనుష్యులు గొంతెమకోర్కులు గోరువస్తువు లన్నీ యుప్పటిల్లఁగా శుక్రుఁడు తనకోశము నిండించుకొనునట్లు, అడవులందలి వస్తువులలో మేలయినవానిచే రాజులు తమకోశము నిండించుకొందురని యర్థాంతరము. లేక:—(ధనినాం) రాజులకెం దరైన ధనికులకు, (కోశవర్ధనం) కోశమును బెంచునట్టి, (ధనం) ఆ వస్తువుగుధనము, (సారం) శ్రేష్ఠము-జానపదాదులిచ్చు ధనముకంటె మేలయినది, అగుననుట - అపూర్వమగుటచేత అతిప్రశస్తమైనదగు ననిభావము కాఁబట్టి తవకాసముమివిడిచిపోవునప్పుడు మనము వన్యమగు నీమృగచర్మమును అపూర్వధనముగాఁ బట్టణమునకుఁ గొనిపోవం దగుననియు భావమూహ్యము.

ఇప్పుడు దూర గహనమున జిక్కుకొనివచ్చి [illegible] [illegible] నీ సంహ
రించి చంపుచుండుటను పెం డ్లట బహుకాలముయినది పలు నొక్క [illegible] మారాగిహింసా
సక్తి పెరాసవలన ప్రభావింపబ్బె [illegible] స్త్రీ పతకములనిచ్చు [illegible] బోగుబా
యూతాగిన పుద్యేను భగవంతుని [illegible] స్త్రీ [illegible] ప్ర
చ్చుకొని [illegible] ముగింపగలేదు [illegible] జేసె నీ
'సాతాళీ! నీవు భుజింగోనము [illegible] [illegible] ప్రస్తుతో త్తము
లను బంధించి అందువలన నీవు నా [illegible] లుగాచిరి' అనెను. లక్ష్మణా!
ధర్మమునం [illegible] నిలిచి [illegible] [illegible] పుట్టించిన [illegible]
చు నేని యూ నారీచుని నాతాప [illegible] [illegible] స్త్రీని సీత [illegible]
తుండయునట్లు వీడు నాచేత హతుడగును. లక్ష్మణా! నీ నిక్కుడు సన్నద్ధుడవై [illegible]
త్తుతో సీతను రక్షించుచుండుము. [illegible] [illegible] కార్యములన్నియు [illegible]
యాడే [illegible] యున్నవి. మనకార్యము లన్నియు [illegible]
చుమీ. లక్ష్మణా! నే నీమృగమును బట్టినను బట్టకున్నను, [illegible] బా
దను. నే నిదిగో మృగమును గిసికొని రాబోవుచున్నాను. లక్ష్మణా! ఈ మృగచర్మమున
సీత కాశగలిగియుండుట గనుము. [illegible] మృగమును గిని చర్మమును బట్టియే
యిది బ్రతుకదు నే నొక్కబాణముచే నీ మృగమును సంహరించి చర్మమును నీవు సీత
తోడ నాశ్రమమునందుండి నిలిచియుండ [illegible] [illegible] లక్ష్మణా!
నేను మృగచర్మమును గిసికొని శీఘ్రముగా వచ్చెదను. లక్ష్మణా! [illegible]
అతిబలవంతుడవు బుద్ధిమంతుడవు [illegible] [illegible] [illegible]
సంశయము [illegible] [illegible] [illegible] ప్రతి [illegible]
జేసరాకుండ కాచుచుండుము' అనెను. [illegible]

<table><tr><td>••◆</td><td>రాముడు మాయామృగమును వెంబడించి [illegible] [illegible]
యంబును బాణము వేయుట అట 'సీతా! లక్ష్మణా!' యని [illegible]
[illegible] [illegible] రాముడు [illegible] [illegible]</td><td>◆••</td></tr></table>

మహాతేజుం డగు రాముడు [illegible] [illegible] [illegible]
మకుపిడి గలకత్తిని నడుమున గట్టుకొనెను [illegible] [illegible]
కారముగా మువ్వంకలు గలిగి యున్న [illegible] [illegible] [illegible] లను [illegible]
టిని మూపుల గట్టుకొని పోయెను [illegible] [illegible] [illegible]
చుండుటం జూచి, మారీచుడు ఆతని [illegible] [illegible] [illegible]
పడియుండి మఱల వతనికి బొడకట్టుచు. [illegible] [illegible] [illegible]
ని, మృగము పోయిన దారిని పరుగునబోయెను. [illegible] నా మృగము [illegible] మం
దల మెఱయుచున్నట్లుండి మహారణ్యమున రాముని [illegible] [illegible] [illegible]



69. మాయజింకపై రాముడు బాణము వేయుట. జింక మారీచునిరూపమును దాల్చి నేలగూలుట.

దాల్చినయతనిం జూచి జంకులేకుండియు, ఇతరమృగములవలె జంకు చూపుచు వేయు బాణము తగులకుండునట్లు తప్పించుకొను దవ్వుల చెంగలించుచు నొకప్పుడు చేతికిఁ జిక్కినయట్లు లానఁగొలుపుచు, ఒకప్పుడు తొట్రుపడిపోవుచు, ఆకాశమున కెగిరిపోవునట్లు చాఁగుచు, శరత్కాలమునందు మబ్బుతునుకలనడుమఁ జిక్కి యొప్పుడప్పుడు కనఁబడుచును మఱుఁగుపడుచు నుండుచంద్రమండలమువలె, ఎనప్రదేశములందుఁ గొన్నిటఁ గనఁబడుచును గొన్నిట నంతర్హిత మగుచును [illegible] గానిపించెను. అది ముహూర్తమాత్రమున చాపుడుఁ గనఁబడును. మరల ముహూర్తమునకు [illegible] మునఁ గోచును. ఇట్లు మారీచుండు మృగరూపుండయి యొకప్పుడు కనఁబడుచును నొకప్పుడు మఱుఁగుపడుచును నిట్లు రాముని నాశ్రమమునకు మిక్కిలి దూరముగాఁ గొనిపోయెను. రాముఁ డామృగము చేష్టలకుఁ గొంతసేపు కుపితుఁడగును. దాని రూపు [illegible] చూచినపుడు కొంతసేపు కుతూహలమునకు నశుఁడగును. ఇట్లు [illegible] తో ట్రిలుచుండు, ఒక చెట్టునీడయందుఁ బచ్చికపట్టున నిలుచుండెను. మృగరూపుండైన నామారీచుండు రాముని బహుదూరము తీసికొనిపోవుటవలన మనస్సు [illegible] పడునట్లు గానిపించెను, అది, మరల నతఁడా శ గలిగి తన్ను వెంబడించుటకై [illegible] మృగములు చుట్టు బలసియుండ, చాపుననే పొడచూపెను. అట్లు చాపునను [illegible] నున్నట్టి బట్టుకొన నుంకింపఁగా మరలఁ జిక్కక సరుగ త్తేను. అంత నాతఁ [illegible] [illegible] సంగల [illegible] గాని మఱుఁగయ్యెను. అంత [illegible] యొకప్పు [illegible] నుండి వెడలుటం జూచి మహాతేజుఁ డగు రాముఁడు దానిని [illegible] [illegible] చేసెను. [illegible] గోలుచెట్టు మిక్కిలియుఁ గుపితుండై యుం [illegible] ప్రముఖ్యమును [illegible] సూర్యరశ్మి వలె జ్వలించుచున్న [illegible] మిక్కిలి [illegible] [illegible] నమ్ముని సంధించి యూర్ణాంతముగా నారి గిరిచి భయంకరము [illegible] వలె [illegible] చున్నయా మృగమును గురిపెట్టి బ్రహ్మనిర్మితము [illegible] మండుచు చున్నయూదివ్యాస్త్రముం బ్రయోగించెను. పిడుగునంటి [illegible], [illegible] మారీచుఁడు ధరించిన మృగశరీరమును భేదించి, యంత [illegible] [illegible] హృదయమును భేదించెను. అంత [illegible] గాఢపీడితుండై తాటిచెట్టంతయెత్తు [illegible] [illegible] చును జీవము సుమారు నేలంబడెను. మారీచుండు [illegible] [illegible] ము సుగునామృగరూపమును విడిచి రాముఁడు చెప్పినమాట [illegible] తనలో 'సీత లక్ష్మణుని నిచటికిఁ బంపుట కేమి యుపాయము' అని [illegible] [illegible] రావణుఁడు సీతను హరింపఁగలఁ'డని యాలోచించెను. ఆమారీచుఁడు [illegible] [illegible] ముని తెలిసికొని రామునికంఠధ్వని వంటియెలుంగున 'అయ్యో! సీతా! లక్ష్మణా!' యని యఱచెను. రాముండు వేసినయమోఘమైన బాణము మర్మము నాటఁగా, [illegible] మారీచుఁడు మృగరూపమును విడిచి తనరాక్షసరూపమును గయికొని [illegible] విడిచెను. అంత రామబాణమునఁ గొట్టుపడ్డయామృగము విచిత్రము [illegible]

పురుసు వజ్రల, సర్వాభరణభూషితుఁడై బంగరుమాల దాల్చి కౌడిదము లగుకోఱలతో గంపు మీఱునొకరాక్షసుఁడయ్యెను. రాముఁడు, నేలంబడి నెత్తుటఁ సంగములు దోఁగి, పొరలాడుచున్న భయంకరాకారుని రాక్షసునింజూచి లక్ష్మణుఁడు చెప్పినమాటఁ దలంచుకొనుచు సీతాదేవిపై మనస్సుపోవఁగా తనలో 'ఇది మారీచునిమాయయే మఱొకటి గాదని లక్ష్మణుఁడు పూర్వము చెప్పినాఁడు.' అది యట్లే యైనది. నే నిప్పుడు వధించినయీరాక్షసుఁడు మారీచుఁడే ఈ రాక్షసుఁడు నా యెలుఁగున 'అయ్యో!సీతా!హాలక్ష్మణా! అని మిగుల బిగ్గఱగా నాక్రోశించి ప్రాణములు విడిచినాఁడు. ఇది విని సీతయెట్లగునో! మహాబాహుఁడగులక్ష్మణుఁ డేమియవస్థనుబొందునో!' యని మిక్కిలి చింతించుచుండఁగా నాధర్మాత్మునికి భయమువలన దేహము గరుపాటెను. అట్లు రాక్షసుఁడు మృగరూపమునరాఁగాఁ జానుజంపుటయు, వాఁడాయెలుంగునఁ బలికినది వినియు "ఇది యంతయు నేమో దుఃఖమునకుఁగాఁ బొడసూపిన"దనిమిక్కిలియు తీవ్రభయ మావేశించినవాఁడయ్యె. రాముఁడంత మఱియొకమృగమును జంపి దానిమాంసమును దీసికొని త్వరితుఁడై జనస్థానమున నున్నతనయాశ్రమమును దారిం బట్టి చానికభిముఖుఁడై పోయెను ఇది నలువదినాలుగవ సర్గము.

సీత మారీచునియఱపు విని లక్ష్మణుని రాముని యొద్దకుఁబొమ్మని పురికొలుపుట. లక్ష్మణుఁడు రామున కేభయమును గలుగ నేరదని చెప్పి పోవకుండుట. సీత దుర్భాషలాడుట. దానికిసైఁపక లక్ష్మణుఁడు రామునికడకు బయలుదేఱుట.

సీత తనపెనిమిటినెలుఁగువలె నున్నయీయార్తధ్వనిని విని లక్ష్మణునిం జూచి 'పొమ్ము, రాముని కేమయ్యెనో తెలిసికొనుము రాముఁడు మిక్కిలి యార్తుఁడై యఱచుచున్నధ్వనిని వింటిని ఇఁక నామనస్సుగాని ప్రాణములుగాని కుదుటనుండవు గదా! అడవియందు దిక్కులేక యాక్రందించుచున్న నీయన్నను రక్షింపుము. అది నీకు నలయును. సింహమునకుఁ జిక్కినయాఁబోతువలె రాక్షసులచేతిఁ జిక్కి కాచు దిక్కులేక నశియుచున్న నీయున్నయొద్దకు శీఘ్రముగాఁ బరుగిడుము.' అనెను. సీత యట్లెంత చెప్పియు నతఁడన్నయాజ్ఞనుఁదలఁచి పోవలేడయ్యె అంత సీత కంపితయై యతనిం జూచి "లక్ష్మణా! నీయన్న కిట్టిదురవస్థవచ్చినపుడును అతని రక్షింపఁబోవకున్నావే! కావున నీవు నీయన్నకు పయికిమిత్రునివలె నగపడుచున్నావుకాని నిజమునకు శత్రుఁడవే! లక్ష్మణా! నీవు,నాకుఁగా, రాముఁడు నశింపవలయునని కోరెదవు నాయందాశపడియున్నావు గాన నన్నుఁబట్టి రామునిజాడను దెలియఁబోవకున్నావు. ఇది నిజము. రామునకుఁ గష్టమువచ్చుటే నీకుఁ బ్రియమని నాకుఁ దోఁచుచున్నది. నీ కన్నయం దెంతమాత్రమును నెయ్యము లేదు. కావున నమ్మహాతేజుని కాపదగలిగినను పోయిచూడక నెమ్మదిగా నున్నాఁడవు. 'నిన్నుఁ గాచుట విడిచి యెట్లుపోదు' నందువా?

నీవు ముఖ్యముగా రామునిఁబట్టి యిట వచ్చినవాఁడవు గాని నన్నుఁబట్టిఁ కాదు ! అట్టి రాముఁడు ప్రాణసందేహము నొందిన పిదపనే నియ్యాశ్రమమున నుండి చేయవలసిన పని యేమున్నది. కాఁబట్టి నన్ను రక్షింప నీ విచట నుండవలసినది లేదు'' అనెను. ఇట్లు పలుకుచు బాష్పములం దోఁగి రోదనము సేయుచు బెదరిన యాఁడుజింక కైవడి చపలయై యున్న సీతం జూచి లక్ష్మణుఁడు ''వైదేహీ! పన్నగులుగాని యసురులుగాని గంధర్వులుగాని దేవతలుగాని మనుష్యులుగాని రాక్షసులుగాని నీభర్తను రాముని జయింపఁ జాలరు ! ఇందులకు సందియము లేదు. దేవీ ! మంగళరూపిణీ ! యుద్ధమున దేవేంద్రునితో సాటి యగు రామునితో మార్కొనువాఁడు దేవతలలోఁగాని మనుష్యులలోఁగాని గంధర్వులలోఁగాని పక్షులలోఁగాని రాక్షసులలోఁగాని పిశాచములలోఁగాని కిన్నరులలోఁగాని మృగములలోఁగాని భయంకరాకారు లగు దానవులలోఁగాని కలుగఁడు, రాముని యుద్ధమున వధింపనెట్టివారికి నలవిగాదు. కావున నీవిట్లు చెప్పవలదు. రాముఁడు లేకుండునపుడు ని న్నీవనమున నొంటిగా విడిచిపోవ నాకుఁ దెంపు గలుగదు. మిక్కిలి బలవంతు లగువారు బలములతోఁ గూడివచ్చినను, ఇంతేల ! దేవేంద్రునిని దేవతలనుంగూడి ముల్లోకములును సన్నద్ధులై యొక్కటై వెత్తి వచ్చినను రామునిబలిమిని వారింప నలవిగాదు. మనస్సున నూఱట నొందుము. ఈసంతాపమును దిగవిడువుము. నీపనిమిటి యామేటిమృగమును జంపి శీఘ్రమున వచ్చును. మనమువిన్నధ్వనియు రామునికంఠస్వరము గాదు. ఎవఁడో యొకఁడు మాయచేత నిట్లు గావించినాఁడనుట నిజము. ఎవఁడో కాఁడు. *గంధర్వనగరమువలె విచిత్రముగా వ్యామోహము గలిగించునది యారాక్షసుని మారీచునిమాయయే. వైదేహీ ! నీవు నా కిల్లడ వైతివి. 'ఎవ రిల్లడ వెట్టి' రందువా? వరారోహా! మహాత్ముఁడగు రాముఁడు నిన్ను నావశమునం దిల్లడగా నుంచినాఁడు. కాన ని న్నీవనమున నొంటిగా విడిచిపోఁ జాలను. వైదేహీ! మఱియు నిందలి రాక్షసులు తమస్వామి యగుఖరుని జంపినందువలనను జనస్థానమునందు జరిగినవధమునుగూర్చియు అందఱును మన మీఁదఁ బగగొనియున్నారు. వారు హింసావిహారులు. మనఁ హింసింపఁ గోరి మోహముగొలుపుటకుఁగాను ఇమ్మహావనమున పలువిధములయిన మాటలను గావించుచున్నారు. ఇది యాలోచింప నేర కున్నావే'' అనెను. లక్ష్మణుఁ డిట్లు చెప్పఁగా సీత కుపితయై మిక్కిలియుం గన్నెఱ్ఱఁ జేసి సత్యవాది యగునతనింజూచి పరుషవాక్యముల ।'చేయరానిపనిని జేయ మొదలుపెట్టితివా ? క్రూరుఁడా ! కులపాంసనుఁడా ! రామునికి మహావ్యసనము గలిగినదియు నీకుఁ బ్రియమే యని నాకుఁదోఁచుచున్నది. కావు

---

* గంధర్వనగరమనఁగా మేఘాదులందు ఆరోపితములగు ప్రాసాదములు వనములు మొదలగునవి. ఇవి యొకానొకప్పుడు విచిత్రముగాఁ గనఁబడును క్షణభంగురములైయుండును.

। ఇందులకు 'అనార్యాకరుణారంభనృశంస' అని గోవిందరాజీయపాఠము. అప్పుడు 'దుశ్శీలుఁడా ! నీవు దయాప్రసక్తి లేనివాఁడవు. క్రూరుఁడవు' అని యర్థము.

ననే రామున కిట్టివ్యసనము గలిగియుండుట చూచియు నతనిని రక్షింపఁబోక యీ మాటలనెల్ల నాడుచున్నావు. లక్ష్మణా ! పైకి మిత్రులవలె కపటప్రవర్తనముచేఁ దిరుగుచు శత్రువులును క్రూరులు నై యుండు నీయట్టివారల కిట్టి పాపబుద్ధిగలుగుట యొక యాశ్చర్యముగాదు. నీవు మిక్కిలి దుష్టుఁడవు. కాన నీయంతటనో, లేక భరతుఁడు ప్రేరించిపంపుటచేతనో, నానిమిత్తమై కపటవేషమున నీ వొక్కఁడ వంతటినిని విడిచి రాము నొక్కని నడవియందు వెంబడించిపచ్చుచున్నావు. లక్ష్మణా ! నన్నుఁ బొందవల యునని కోరియున్నావు. నీకుఁగాని భరతునికిఁగాని సిద్ధింపను. నల్లగలువలవంటి చామనచాయగలిగి తామరరేకులవంటి కన్నులు నున్నగలుగు నున్న రామునిభర్తగాఁ జేపట్టి మఱియొకయల్పపురుషు నెట్లు కామింతును? సౌమిత్రీ ! నీయెదుటనె ప్రాణములు విడుతును ఇందులకు సందేహము లేదు. రాముని విడిచి క్షణమైనను భూతలమందు బ్రతికి యుండను జుమీ!' యనెను సీత యిట్లు మేను గగ్గుర్పొడుచునట్టు లాడిన పరుషవాక్యమును వినియు లక్ష్మణుఁడు జితేంద్రియుఁడు గావునఁ గలంగక యంజలి గీలించి 'నేను నీకు బదులు చెప్పఁజాలను. నీవు నాకు దేవతవు. మైథిలీ! ఇట్లు మిక్కిలి యనుచితమైనమాట చెప్పుట స్త్రీలయం దొక చిత్రముగాదు. స్త్రీలకిది స్వభావమే లోకములందంతటను నిట్లే యగపడుచున్నది. స్త్రీలు వినయము ధర్మములను వదలిన వారు, చంచలచిత్తలు. క్రూరహృదయులు. ఎట్టిస్నేహితులకైన విరోధముగలిగింతురు. వైదేహీ నీవు జనకరాజకుమారిపుఁబుట్టియు నిట్లాడినమాట నాచెవులు రెంటను నిప్పునఁ గాచిననారసమువలె నున్నది ఇటువంటిమాటను నేను సహింపఁజాలను. న్యాయవాది నగునన్నుఁజూచి నీ వెట్లన్యాయముగాఁ బరుషములాడితివో సాక్షులైయీ వనచరదేవతలందఱు విందురుగాక. పెద్దయగు నన్న యాజ్ఞయందు నిలిచియున్న నన్నుఁ గూర్చి యిట్లు సందేహించుచున్నావే! ఇసీ! నీవేమి! ఇప్పుడే నశించిపొమ్ము. స్త్రీత్వము స్వభావముననే దుష్టమైనది. వరాననా! నేను రాముఁడున్నచోటికిఁ బోయెదను. నీకు శుభమగుఁగాక. విశాలాక్షీ! నిన్ను వనదేవతలందఱును రక్షింతురుగాక. జానకీ! ఇప్పుడు నాకుఁ గానవచ్చుచున్న దుర్నిమిత్తములు భయంకరములుగా నున్నవి. కాన నేను మరలవచ్చి రామునితోఁగూడ నిన్నుఁ జూతునో (చూడనో ఇది యెఱుఁగను)' అనెను. లక్ష్మణుఁ డిట్లుచెప్పఁగా సీత రోదనము సేయుచుఁ గన్నీళ్లఁదొప్పదోఁగుచు నతనిం జూచి తీక్ష్ణముగా 'లక్ష్మణా' రామునిం బాసి నిమిష ముండలేను; గోదావరిలోఁబడి ప్రాణములు విడిచెదను. ఉరిగా దేని యుఱిపోసికొనెదను. ఒడుదొడుకైన యెత్తునుండి పడినైనను దేహమును విడిచెదను. తీవ్రమగు విషమునైనను త్రాగెదను. నిప్పునైన నంటికొందును. కాని ప్రాణములు పెట్టుకొనను. నేను రామునిఁదక్కఁ దక్కినవానిని త్రేలితోనైన సముట్టను'అనెను. ఇట్లు సీత లక్ష్మణుని నిందించి దుఃఖితయై యాదుఃఖాతిశయమున రోదనముసేయుచుఁ జేతులతో కడుపు మోఁదికొన్నదయ్యె. విశాలములగుకన్నులు గలయాసీత యాంగ్రయై కనుప.

ట్టుచు రోదనము సేయుచుండుటం జూచి చిత్తమునం దత్తఱపడుచు లక్ష్మణుం డూఱడించెను. కాని యాబిడ యూఱడించునెపమున వీరొక జాగుసేయుచున్నాండని కుపితరాలై మఱందితో నేమియుం బలుకదయ్యె. అంత ధీరుండగు లక్ష్మణుండు సీతకు నభివందనము గావించి యంజలిఘటించి కోపవశమున నించుకయే నమస్కరించి యొంటిగా నెట్లువిడిచిపోదునని మాటిమాటికి సంశయించి తిరిగి తిరిగి చూచుచు రామునియొద్దకుం బోయెను. ఇది నలువదియైదవసర్గము.

(లక్ష్మణుండు తరలిపోఁగా రావణుండు పరివ్రాజక వేషమున సీతకడకువచ్చి యామెసౌందర్యాదులను బొగడుట. సీతను వృత్తాంత మడుగుట. సీత చెప్పుట.)

రాముని తమ్ముండగు లక్ష్మణుండు, సీత యట్లు పరుషముగాఁ బలుకఁగా, ఎంతమాత్రమును విడిచిపోవ నిచ్చలేనివాఁడయ్యును సీత నొంటిగావిడిచి పోవలయునే యని కాళ్లు వెనుకకీడ్వఁగా రాముని త్వరితముగాఁ జేరవలయునని వేగిరపడునట్లున్నవాఁడై రామునికొఱకు బయలుదేఱెను. రావణుండును అవకాశము నెదురుచూచుచుండెను. కావున లక్ష్మణుండుగూడ తరలిపోవుటచే సీత యొంటిగానుండుటం జూచి సమయము దొరకెనని శీఘ్రముగా సన్యాసిరూపము దాల్చి సీతాదేవిం గూర్చి పోయెను. ఆ రావణుండు సన్నకావివస్త్రమును ధరించి మంచిజుట్టు దలపైనుంచుకొని) గొడుగును బట్టి పావల దొడిగి, యెడమమూఁపుమీఁద త్రిదండమునకు గమండలువుం దగిల్చియుంచుకొని, యిట్లు సన్యాసిరూపమున సీతయొద్దకుం బోయెను. సూర్యచంద్రులు లేకుండునపుడు బెడిదంబగు చీఁకటి సంజను గ్రమ్మినట్లు, మహాబలుండా రావణుండు అన్నదమ్ములు రామలక్ష్మణులు లేకుండునపుడు సీతయొద్దకుం బోయెను. అంత మిక్కిలి దారుణమైనయంగారక గ్రహము* చంద్రుని బాసి యున్నప్పుడు రోహిణిని జూచునట్లు, మహాభయంకరుండగు రావణుండు రాముని బాసియున్న యాబాలను యశస్విని రామపత్నిని గాంచెను. రావణుండు బెడిదంబగు తేజమును భయంకరకృత్యములును గలవాఁడు గావున వానిం జూచి జనస్థానమునం గలవృక్షములన్నియు గడగడవడంకెను. వాయువును జక్కఁగా వీవఁడయ్యె. శీఘ్రముగాఁ బ్రవహించునట్టి గోదావరీనదియు. ఆరావణుని డెప్పని కన్నులతోఁ జూడఁగా భయంబున చలనము మాలి మెల్లమెల్లనఁ బోవసాగెను. రాముండు పాసిపోవు సమయము చూచుచుండిన రావణుండు, అతఁడు లేనియాయవకాశమున సన్న్యాసిరూపమున సీతను సమీపించిపోయెను. ఆ దుర్జనుండు సుజనవేషుండై, పెనిమిటినిం గూర్చి పల్లటిలుచున్న సీతయొద్దకు, చిత్రానక్షత్రమునకుం జంద్రుండు పోవునట్లు పోయెను. వాఁడు పచ్చికచేఁగప్పంబడిన బావివలె లోపలం బాపాత్ముండై పైకి

---

* క్రూరములగు నంగారకాదిగ్రహములు రోహిణిని వీక్షించుటవలన లోకానర్థము గలుగునట్లు రావణుండు సీతను వీక్షించుటవలనను గలుగునని భావము.

మంచివానివేషము వేసికొని మహాకీర్తిమతి యగు రామునిపత్నిని సీతనుజూచి నిలుచుండెను. మంగళస్వరూపిణియై, మంచి పలువరుసయు మించుకెమ్మోవియు నెమ్మొగముకుఁ బున్నమచందురునివంటి నెమ్మొగముగలిగి, తామర రేకులవంటి వాలుఁగన్నులు వన్నెచూప,పచ్చని పట్టుపుట్టముగట్టి, రామునియార్తస్వరము విన్నందున శోకపరవశయై కుదురులేక వెలుపలఁ గన్నీళ్లు దొరుగంగఁ, బర్ణశాలయందుఁ గూర్చుండియున్న యాసీతకడకు దుష్టాత్ముఁడా రావణుఁడు పోయెను. ఆరాక్షసవిభుఁడు మనస్సు బాణములు మదినిగాఁడ వేదపఠనమున బ్రహ్మఘోషము సేయుచు,ఎవ్వరు లేనపుడు సీతను జూచి వినయముగా నిట్లనియె. శోకమునందెల్ల నీలుబంతి యగునాయుతి రామునిఁ బాసియుండుటచే, తామరను బోసినలచ్చికై పతిఁ జూపెట్టుచు, దేహకాంతులఁ దుఱంగలించుచుండఁగా వాగుచూచి పొగడువాఁడై 'బంగారువన్నెగలిగి పచ్చని పట్టుపుట్టముగట్టియున్న యోచిన్నారీ! కమలముపంటి మొగమును కన్నులును చేతులును చరణములును గలదానవుగావున కమలమాలికను దాల్చిన తామరతీఁగవలె నున్నావు. నీ వెవ్వతెవు? శుభాననా! నీవు భూదేవివా? కీర్తివా? శుభాత్రరాలగు శ్రీదేవివా? కాంత్యధిష్ఠాన దేవత యగులక్ష్మివా? అప్సరసవా? భూత్యధిష్ఠాన దేవతవా? వరారోహా! స్వతంత్రురాల యగు రతీదేవివా? నీ పండ్లు ఒకదానితోనొకటి సమములై మల్లెమొగ్గలవలె నిగ్గయిన మొనలుగలిగి సున్నపై తెల్లగా నుల్లసిల్లుచున్నవి. నీకన్నులు విశాలములై నిర్మలములై యెఱ్ఱని కొలుకులును నల్లని పాపలును గలిగి వెలుఁగుచున్నవి. నీకటియు ఎక్కుడు విశాలమై బలుపుగలిగియున్నది. నీ తొడలు ఏనుఁగు తొండములవలె గుండుమీఱినవి. నీచన్నుగుబ్బలు బోదవులై ఎత్తునలగుచు నొండొంటితోఁ గ్రిక్కిఱిసి మిక్కిలి బరువులై నిక్కుటచే కొంచెము వ్రాలినట్లు గనుపట్టుచున్నవి మఱియు నవి కొనలయందును నిక్కియుండు మెఱుగుబారుపు పైతొడవుగలిగి పదిక్కోళ్ళల నూరించుచు నిట్టములై నునుపారి తాలఫలములంబోలి, మేలగు నవరత్నములు గూర్చినహారముల నలంకృతములై యెంతయు సుగుప్తులగుచున్నవి. చిన్నది నవ్వుదోఁకఁ జెలువంపుఁబలువరుసలు ముద్దుగులుకు నిన్నుఁ గనఁగ నన్నే చేగాఁపున్నవి విలాసినీ! కాంతా! నది తనప్రవాహముచే గట్టును హరించునట్లు నీవు నీచక్కఁదనముచే నామనస్సును హరించుచున్నావు. నీనడుము పిడికిటిలోనిది నీకురులు నల్లనై నిగనిగలు గులుకుచున్నవి. నీబలితంపుగుబ్బలు నొండొంటి నొరసి క్రిక్కిఱిసియున్నవి నీయందమేమందును! నీ యట్టిరూపము గలస్త్రీని దేవతలలోఁగాని గంధర్వులలోఁగాని కిన్నరులలోఁగాని భూతలమున మనుష్యస్త్రీలలోఁగాని యిదివఱకెన్నఁడును జూచిన దేలేదు. లోకమునందెల్ల వాసిగన్న నీ లావణ్యమును, నీ సౌకుమార్యమును, నీ ప్రాయంపువయస్సును, వీనినెల్లను విరుద్ధముగా నీ వీ యడవియందు వాసము సేయుటయుం, జూడఁగా ఇట్టిలక్షణవతి యీ యడవికి రానేల? యని నామనస్సు నిశ్చయింపలేక తబ్బిబ్బు గొనుచున్నది. ఇట్టి సుకుమారివి, ఇట్టి ప్రాయ

పుదానవు, నీవీ యడవియం దుండఁదగదు. నీ యింటికి మరలిపొమ్ము. ఇది భయంకరాకారులును గామరూపులు నగురాక్షసులు వాసముసేయుస్థలము. నీవు సమృద్ధములును సుగంధయుక్తములును రమణీయములు నగుప్రాసాదాగ్రములందును, నగరోపవనములందును సంచరింపఁదగినదానవు. మంగళరూపిణీ! అసితేక్షణా! *మేలయిన పూదండలును, మీటయిన భోగ్యద్రవ్యములును, మంచివస్త్రములును,మిక్కిలి కన్నాకయినపురుషుఁడును నీకుఁదగునని తలంచెదను. వరాననా! వరారోహా! నిన్నుఁజూడఁగా నాకు దేవతాస్త్రీయని తోఁచుచున్నది. నీవు రుద్రులతో సంబంధించినదానవా? లేక మరుత్తులలోఁ జేరినదానవా? కాదేని వసువులలోఁ గలయొక్కతివా? లేక ఆదిత్యులలోనిదానవా? గంధర్వులుగాని దేవతలుగాని కిన్నరులుగాని యిచ్చటికిరారు ఇది రాక్షసులు వసించుప్రదేశము. నీ వెట్లిచటికి వచ్చితివి? ఇందు కోఁతులును సింహములును చిఱుతపులులును పులులును జింకలును ఎలుఁగుబంట్లును, బెబ్బులులును రాబందులుఁగులును సంచరించుచుండును వానింజూచి నీకు భయ మెట్లు కలుగకున్నది? వరాననా! ఈ మహారణ్యమున మిక్కిలి మత్తిల్లి భయంకరములై బలవంతము లగునేనుంగులకు నీవొక్కతెవు భయపడకెట్లున్నావు? కల్యాణీ! నీ వెవ్వతెవు? నీ పేరేమి? ఎవ్వరిదానవు? ఎందుండివచ్చితివి? భయంకరమైరాక్షసులు మెలఁగుచుండుదండకారణ్యమున నొంటిగా నేల సంచరించుచున్నావు?' అని యడిగెను. దురాత్ముఁ డగురావణుఁ డిట్లు ప్రశంసచేయఁగా, సీత బ్రాహ్మణసన్యాసివేషముతో వచ్చినవానినిఁ జూచి నిజ మగుసన్యాసియని తలఁచి యన్నపానాదిద్రవ్యములతో వాని కతిథి సత్కారము లిట్లు గావించెను. ఆబిడ రావణునకు ముదటఁ బీట తెచ్చి వైచి, పాద్యమొసఁగి, యంత సౌమ్యవేషముతోఁ బొడసూపుచున్నయా రావణునిఁ జూచి 'పక్వాన్నము సిద్ధమయ్యెను; భుజింపుఁ'డని చెప్పెను. అట్లు బ్రాహ్మణవేషము వేసికొని పాత్రకమండలుధారియై కుసుమయుద్ధిన కాషాయవస్త్రమును గట్టవచ్చిన రావణుఁ డాబిడ నపహరించుటయందే కన్ను గలిగియుండుటవలన వానిని భోజనమునకై యిచ్చగింపుట సీత కెఱుఁగరాదు. అట్టివానినిఁజూచి సీత బ్రాహ్మణునిఁబోలె నవుడు భుజింపఁ బిలిచెను 'బ్రాహ్మణా! ఇదిగో బ్రస్యాసనము. యథేచ్ఛముగాఁ గూర్చుం

* లేకోలోకోత్తరియగు నన్నుఁ బొందవమాల్యాదులును భోగ్యద్రవ్యములును వస్త్రములును మిక్కిలి ప్రశస్తములగుననియు అట్లనన్ను భార్యగాఁ బడసినపురుషుఁడే సర్వోత్తముఁడనియు తలంచెదను' అని యభిప్రాయము. లేక 'ద్విజాతివేషేణ సమీక్ష్య మైథిలీ సమాగతం పాత్రకుసుంభధారిణమ్।అశక్యముద్ద్వేష్టు ముపాయదర్శనమ్। న్యమంత్రయద్బ్రాహ్మణవత్తదాంగనా' అని మూలము ఇట(మైథిలీ)యనుటచే ఆ చారప్రధానమగు జనకకులమున జనించినదిగావున రావణుని దేష్టలవలన వాఁడు కపటవేషధారియని తెలిసినదయ్యు నైన కేవలము సన్న్యాసివేషమును ధరించినమాత్రమున, (ఉద్ద్వేష్టుం) ద్వేషించుటకు (అశక్యం) అలవిగాకున్న యారావణుని-'కాషాయపణ్ణమాత్రేణ యతిపూజ్యో నసంశయః' అనుటచే నుంబట్లి ద్వేషింపలేక బ్రాహ్మణునివలె నే నిమంత్రించినదని యభిప్రాయము.

డుము. ఇదిగో పాద్యము; ప్రతిగ్రహింపుము. ఇవిగో నీకుఁగాను మేలయినకందమూలాది వన్యపదార్థములు పక్వముచేయఁబడియున్నవి; ఇచ్చట వీనిని గొఱంత లేకుండునట్లు భుజింపుము' అని యిట్లు సర్వమన్నము సంపన్నమని యతిథికిఁ జెప్పవలయుమాటలాడుచు నిమంత్రించుచున్న యారాజేంద్రుని రాముని పత్నిని సీతను జూచి వాఁడు తన చావుకొఱకై, తెగువాఱితినపుడు, బలాత్కారముగ నపహరించుటకు మనస్సు గొన్న వాఁడయ్యె. అంత నప్పుడాసీత వేటకుఁ బోయియున్న సుందరాకారుని తనపతిని రాముని, లక్ష్మణునిని ఎదురుచూచుచు నానావిధముల నారు పోయినదిక్కు నెంతి చూచినను నా చెలువకు పట్టియరణ్యమే కానవచ్చెనుగాని రామలక్ష్మణులు గానరారైరి. ఇది నలుబదియాఱవసర్గము.



{ సీత తనవృత్తాంతమును రావణునకుఁ జెప్పుట. రావణుఁడు తన్నుఁ దెలిపి చేపట్టుమని సీతకుఁ జెప్పుట. సీత పరుషోక్తుల నిరాకరించుట. }

సీత, తన్నపహరింపఁగోరి యట్లు రావణుఁ డడుగఁగా, వాని యతివేషమును బట్టి, యాయంగన తనవృత్తాంతము నిట్లు చెప్పఁదొడఁగెను. ఆబిడ తనలో 'ఇతఁడు బ్రాహ్మణుఁడు. అందును అతిథి. అడిగినది చెప్పనియెడల నన్ను శపించును' అని కొంచెము సేపాలోచించి వానితో "బ్రాహ్మణోత్తమా! నేను మహాత్ముఁడగు మిథిలదేశాధిపతికి జనకునికి గూఁతురను; నా పేరు సీత. నీకు శుభం బగుఁగాక. రాముని భార్యను. నేను పెండ్లియైనపిదప మామగారగు నిక్ష్వాకులయింటఁ బండ్రెండు సంవత్సరములు సమస్తమైన భోగపదార్థములును సమృద్ధముగాఁ బడసి పతితోడ * మనుష్యులనుభవించు భోగములనెల్ల ననుభవించుచుంటిని, అంతఁ బదుమూఁడవసంవత్సరమున సమర్థుఁడగు మామగారు దశరథమహారాజు సామంతరాజులతోను మంత్రులతోను గలసి రామునకుఁ బట్టాభిషేకము సేయవలయునని యాలోచించెను. అట్లు రామునకుఁ బట్టాభిషేకము నారంభించుచుండఁగా నాయత్తగారు కైకయను నామె పెనిమిటిని వరమడిగెను. ఆ కైకేయి సత్యసంధుఁడగు రాజశ్రేష్ఠుని నా మామగారిని, తా నతనికి మున్ను చేసియున్న యుపకారమున వశునిఁ జేసికొని, సత్యము మీఁద నొట్టు పెట్టి, నా పెనిమిటిని రాముని నూరినుండి వనమునకుఁ బంపుటయు తన కొడుకు భరతునిఁ బట్టము గట్టుటయు నని రెండువరము లడిగెను. ఆ కైకతన పెనిమి

* ఇందులకు 'భుంజానా మానుషాన్ భోగాన్ సర్వకామసమృద్ధినీ' అనిమూలము. (మానుషాన్ భోగాన్) మనుష్యులు ఫలించదగిన క్రీడాదులు; రతిక్రీడ లనుట గ్రామ్య మని తలఁచి మానుషభోగము లని చెప్పినదని భావము. లేక (అమానుషాన్ భోగాన్) అని ఛేదము చేసినయెడల మనుష్యులకు దుర్లభమువైన భోగములని యర్థము - లేక వాస్తవమునకుఁ దాను దివ్యభోగ పరురాలుగావున, (మానుషాన్ భోగాన్) అని యుపశబ్దమై తన కేవలభోగములను చెప్పినదనియు గ్రాహ్యము. లేక (మానుషాన్) మనుష్యుఁడై యవతరించిన రామునితోఁ గూడించిన భోగములనియు నర్థము గ్రాహ్యము.

టితో 'నీవు మఱేమిచేసినను నే నిపుడు భోజనముసేయను, కన్నుమూయను, నీళ్లు త్రాగను. రామున కభిషేకముసేయుదువేని యిపుడే నాప్రాణములు విడుతును' అని చెప్పుచుండఁగా బహుమానప్రదుఁ డగునామామగారు కైకను తమ కోరికిం దగినట్లు మిక్కిలిమేలయి యనుభవింప నుచితమైయొప్పు సున్నిరత్నాద్యర్థములు, అపరిమలకు బదులుగానిచ్చె నెంత యడుగుకొన్నను ఆబిడ వాని నంగీకరింపదయ్యె. అప్పుడు మహాతేజమున రాజిలుచున్న నాపెనిమిటికి వయస్సు *ఇరువదియైదేండ్లు. నేను బుట్టి యప్పటికిఁ బదునెనిమిదేండ్లు లెక్కయగుచున్నవి. నాపెనిమిటి రాముఁడనుపేర లోకమునఁ బ్రసిద్ధుఁడు, గుణవంతుఁడు, సత్యసంధుఁడు, పరిశుద్ధుఁడు, విశాలములైన కన్నులును నిడుదలయినబాహువులును గలవాఁడు, సర్వభూతహితపరాయణుఁడు. రాముఁ డడవికిఁ బంపరానియిట్టిప్రియమును నిట్టిగుణములుగలవాఁడు. మహాతేజుఁ డగునితండ్రి, కామార్తుఁడగుటచే కైకకు 'నీవు చెప్పినట్లు చేసెద'నన్న ప్రతినచేసి ప్రియమును గావింపఁగోరినవాఁడై యట్టిగుణవంతునికి రామునికిఁ బట్టాభిషేకముసేయుట మానెను. కైకయు, పట్టాభిషేకమునకై తండ్రికడకు వచ్చిననాపెనిమిటిని రామునిఁజూచి తెగుడెంపుగా 'రామా! నీకు మీతండ్రి నాతో నిట్లాజ్ఞాపించియున్నవాఁడు. అది చెప్పెదవినుము. అకంటకమైనయీరాజ్యమును భరతునకియ్యవలయును. రామా! నీవుమాత్రము పదునాలుగేండ్లు అడవిలో వాసము సేయవలయును. కావున్నీ యూరు వెడలి యడవికిఁబొమ్ము. నీతండ్రిని అసత్యదోషమునుండి తప్పింపుము' అనెను. రాముఁడు వేనికిని భయపడనివాఁడు; మఱియు దృఢవ్రతుఁడు కావున నాపెనిమిటి యపుడు కైకతో 'అట్లచేసెద'నని చెప్పి యామెమాటచొప్పున వనమునకు వచ్చెను. బ్రాహ్మణా! రాముఁడు దృఢవ్రతుఁడు గాకేమి? ఒకరి కిచ్చునుగా

* ఇప్పుడు రాముని వయస్సును సీతవయస్సును విచార్యములు:—రాముఁడుపుట్టిన పండ్రెండేండ్లకు విశ్వామిత్రునితో రాక్షసవధకై పోయి సీతతోఁగూడ వయోవస్థలో పండ్రెండేండ్లు వాసము. ఆవాసము ఇరువది మూఁడవయేఁట రాజ్యాభిషేక మారంభించుట కాబట్టి వనప్రవేశసమయమున రామునికి ఇరువదియైదేండ్లని సీత చెప్పినట్లు సరిపోవుచున్నది. ఇటుప వనవాసపు పదునాలుగేండ్లలో ఋష్యాశ్రమములందు బదియేండ్లును పంచవటియందు మూఁడేండ్లును గడువఁగా పదునాలుగవయేట సీతాపహరణము. కాబట్టి యిప్పటికి రామునకు ముప్పదియెనిమిదేండ్లగుచున్నవి. సీతకు భూమినుండి పుట్టి మిథిలయందు జరిగినవి యారేండ్లు, అంతపయిన్ని సంవత్సరము అయోధ్యయందు వాసము పండ్రెండేండ్లు. కాబట్టి వనప్రవేశసమయమున సీతకు పదునెనిమిదేండ్లు సరిపోవుచున్నది. ఇప్పటికి వనవాసము పదుమూఁడేండ్లు గడచి పదునాలుగవయేఁడు జరుగుచుండుటచే సీతకు ముప్పది యొక్కటవయేఁడు గడచి ముప్పదిరెండవయేఁడు జరుగుచున్నదని తెలియుచున్నది.

'మమభర్తా మహాతేజా వయసా పంచవింశకః। అష్టాదశహి వర్షాణి మమ జన్మనిగణ్యతే' అనియాలను. ఇట 'మమ భర్తా' అనుచో భకారము గాయత్రితో ముప్పదవయక్షరము. కాన తో ముప్పదవసర్గ ప్రారంభింపఁబడెనని తెలియుచున్నది.

ని తాను ప్రతిగ్రహింపఁడు; సత్యమే చెప్పును. అబద్ధము నెంతమాత్రమును బలుకఁడు. ఇది రాముని యొనలేని వ్రతము. దీని నెప్పుడు వదలఁడు. రాముని సవతితల్లి కొడుకు లక్ష్మణుఁ డనుతమ్ముఁడు గలఁడు. అతఁడు మహావీర్యవంతుఁడు; యుద్ధమున నెట్టిపగవారి నిదుదముట్టించువాఁడు రామున కెల్లప్పుడు నతఁడు సహాయుఁడై యుండును. పరమ ధార్మికుఁడును దృఢవ్రతుఁడు నగునాలక్ష్మణుఁడు, రాముఁడు నాతోఁగూడ వనమునకు రాఁగా, తాను విలుదాల్చి యతనిని వెంటనంటివచ్చెను. రాముఁ డెప్పుడును ధర్మమును దప్పక జితేంద్రియుఁడై యుండువాఁడుగావున తాపసవేషముఁగైకొని, జటలను ధరించి, నేనును లక్ష్మణుఁడును నెంబడింపఁగా, దండకారణ్యమునకు వచ్చెను బ్రాహ్మణోత్తమా! అట్లు కైకనిమిత్తమై రాజ్యభ్రష్టుల మయిన మేము ముగ్గురమును, అతిభయంకర మగునీయరణ్యమున ప్రవేశమున సంచరించుచున్నాము. కొంచెమునుసేపు నిలిచి యిట శ్రమముతీర్చుకొనుము. ఇచ్చటి నుండుట నీకుఁ గష్టముగానుండదు. నాభర్త జింకలను ఉడుములను పందులను జంపి పలువిధములైన మాంసములను పెక్కు-డక్కినవన్యపదార్థములను దీసికొని శీఘ్రముగావచ్చును. బ్రాహ్మణా! *ఇఁక నీవును నీగోత్రమును ఊర్పుఁడియున్నట్టుగా చెప్పుము. ఇట్లొంటిగా నీ దండకారణ్యమున నేల తిరుగుచున్నావు?'' అనెను రామునిపత్ని యగుసీత యిట్లు చెప్పఁగా నగరి మహాబలుఁ డగురాక్షసవిభుఁడు రావణుఁడు తీవ్రముగా నుత్తరము నిచ్చువాఁడై "సీతా! దేవాసురులును పన్నగులును మున్నుగా సమస్తలోకములు నెవ్వనికి వెఱచియుండునో యట్టి రాక్షసగణ ప్రభుండగురావణుఁడనువాఁడు నేనుజుమా! †బంగరుకొక్కినదానా! బంగారువంటి మేనిచాయగలిగి పట్టుపుట్టముగట్టి యొప్పుచున్న నిన్నుఁ జూచినది మొదలుగా నాభార్యలయందు నాకెంతమాత్రము మింపుగలుగకున్నది. ‡అయ్యాస్థలములనుండి నేను పెక్కుస్త్రీలను బట్టితెచ్చియున్నాను నీకు శుభంబగునుగాక వారి యందఱిలోన

* యతిని కులగోత్రములడుగ రాదు. మరి యేల సీత యతిని కులగోత్రము లడిగెనని ప్రశ్నయేని చెప్పెదను. ఒంటిగా సింహేల సంచరించెదవని యడుగుటయు దగదు. అయినను సీత యతని నాం ప్రశ్న లడిగి యతని కులగోత్రములను అడిగినదనియు 'భిక్షార్థం గ్రామం ప్రవిశేత్' అను శ్రుతిచొప్పున గ్రామమునందుండక యరణ్యమునందు భిక్షార్థము గ్రామములకుఁ బోవుట యతికి విహితము గావున గ్రామములను విడిచి భిక్షపెట్టు జనులులేకుండునట్టి యీమహారణ్యమున నేల తిరుగుచున్నావు అని యడిగినదనియు గ్రహించుకొనవలెను.

† ఇందులకు 'త్వాం తు కాంచనవర్ణాభాం దృష్ట్వా కౌశేయవాసినీం । రతిం స్వకేషు దారేషు నాధిగచ్ఛామ్యనిందితే' అని మూలము. ప్రతిపదార్థము స్పష్టము-వాస్తవార్థము:—(త్వాం) నాయొక్క పతివైన నిన్ను, (దృష్ట్వా) చూచి, (స్వకేషు) నావారైన బ్రహ్మచారులందును, (దారేషు) భర్తలందును (రతిం) ఇచ్చను, (నాధిగచ్ఛామి) పొందను-నాయిష్టదేవత యగునిన్ను దర్శించుటవలన ఆనందపూర్ణుఁడనై యన్నిటియందు విరక్తిఁ బొందినవాఁడనైతినని భావము.

‡ ఇందులకు 'బహ్వీనా ముత్తమస్త్రీణా మాహృతానా మితస్తతః । సర్వాసామేవ భద్రం తే మమాగ్రమహిషీ భవ' అని మూలము. వాస్తవార్థము:—(ఆహృతానాం చ ఉత్తమస్త్రీణాం సర్వాసాం) నేను పట్టి

ల నీవు నాకుఁ బట్టపుదేవిగా నుండుము. సముద్రమునడుమ నున్నయొక పర్వతముకొన పయిని నా మహాపట్టణము ఏర్పఱుపఁబడియున్నది. దానికి లంకయని పేరు. అది చుట్టును సముద్రముచే నావరింపఁబడియుండును. సీతా! నీ వాలంకయందు నాతోఁ గూడ నుద్యానవనములందు విహరింపఁగలవు, అట్లు విహరింతువేని యపుడు నీ వీ యరణ్యమందలి వాసమును ఎంతమాత్రమును నొల్లవు *సీతా! నీవు నాకు భార్య వగుదువేని సమస్తాభరణభూషిత లగునైదువేలదాసీలు నీ కెప్పుడును బరిచర్య సేయుచుందురు' అనెను. ఏ కళంకమును లేనియవయవములపొందు గలయాజనక రాజసుత యాసీత రావణుం డిట్లు చెప్పఁగా విని మిక్కిలి కుపితయై, యా రాక్షసు నెంతమాత్రము సరకుసేయక 'మహాపర్వతమువలె నెట్టివారికిని గదల్పరాని వాఁడును, మహేంద్రునికి సాటి యగువానిమిటియును, స్వామియును, మహాసముద్రమువలె కలఁచి పుచ్చరానివాఁడునయి యొప్పురామునికి నే ననువ్రతనైనదానను. ఇట్టి నన్నా యిట్లాడెదవు? నేను సర్వలక్షణసంపన్నుఁడై †మఱ్ఱిమ్రానువలె పఱపైనమేని కట్టుదిట్టముగలిగి సత్యసంధుఁడును మహాభాగుఁడునై బాగుమీఱురామునికనువ్రతనైనదానను. ఇట్టి నేను నిన్నుఁగింటనైనఁ జూతునా? నిడుదలగు బుజములును వెడందటొమ్మును గలిగి సింగంబువలె బీరంపునడలు నడచు పురుషసింహునికి సింహసమానునికి రామునికి నేను అనువ్రతను. తప్పఁడుమాటలాడఁడు. నిండుచందురునివంటి నెమ్మొగము గలవాఁడును, జితేంద్రియుఁడును, మహాకీర్తిమంతుఁడును మహాత్ముఁడు నగురాజకుమారునికి రామునికి ననువ్రతనైనదానను నీవు నక్కవు; నీ కెంతమాత్రముపొందరాని యాఁడుసింగమును నన్నుఁ గోరెదవు. సూర్యునిఁ గాంతి వాయనట్లు, రామునిఁ బాసియుండనినన్ను నీకు స్పృశింప వలవిగాదు రావణా! రాముని ముక్కువయిల్లాల నగునన్నుఁ గోరుచున్నావే! ఇట్టి మందభాగ్యుఁడ వగునీవు నింక ‡బం

తెచ్చిన మేలు స్త్రీలంపశాలోపల, (మమ) నాకు, (అగ్రమహిషీయా) ప్రథమ పట్టపుదేవియో, (తస్యాశ్చ మమ) దానికిని నాకును, (భవ) (ఈశ్వరీ) అని శేషము-ఏలికసానివి కమ్ము.

* ఇందులకు 'పంచదాస్య స్సహస్రాణి సర్వాభరణభూషితాః। సీతే పరిచరిష్యన్తి భార్యాభవసి మే యది' అని మూలము. వా స్తవార్థము:— (పంచసహస్రాణిదాస్యః) ఐదువేలదాసీలు, (మే) నాతోఁ గూడ-నాయొక్క సేనను గూడి యనుట, (పరిచరిష్యంతి యది) (తవ) అని శేషము-నీకు పరిచర్య సేయుదురేని, అపుడు, (భార్యా-భ+ఆర్యా, భయా-కాంత్యా, ఆర్యా-పూజ్యా) కాంతిచేత పూజ్యురాలవు. (భవసి) అగుదువు-పూజ్యకాంతిని వహించుదువనుట.

† ఇందులకు 'న్యగ్రోధపరిమండలమ్' అనిమూలము మఱ్ఱిచెట్టువలె బహుశాఖలవలె బాహుబంధువులుగలవాఁడనికాని లేక దానివలె సర్వసమాశ్రయణీయుఁడనికాని, లేక 'కూపోదకం వటచ్ఛాయా యువతీనాం స్తనద్వయమ్। శీతకాలే భవత్యుష్ణ ముష్ణకాలేచ శీతలమ్' బావినీరు మఱ్ఱినీడ యౌవనవతుల చన్నుఁగవ శీతకాలమున వెచ్చగాను ఉష్ణకాలమున చల్లగాను నుండునట్లు సమస్తకాలములందు సర్వజనానుకూలుఁడనికాని యర్థాంతర మూహ్యము.

‡ మరణము సమీపించినవారికి బంగారుమయము లగుచెట్లు కనఁబడునని ప్రసిద్ధి. నన్నుఁ గోరితివిగావున నీవు తోడనే చావుఁ గలవనిభావము.

గారు వృక్షములను జెక్కఁజూచుచున్నావు. ఇది నిశ్చయము. ఆఁకలిగొని మిక్కిలి యురవడించుచున్న సింగమునోటనుండియు, అట్లె చిందఱ రేఁగుచున్న సర్పము నోటనుండియు, కోఱ పెఱుకఁగోరుచున్నావు. నీవు పర్వతోత్తమమయిన మందరమును చేతం బట్టుకొని పోవఁగోరుచున్నావు. అది యలవిగానట్లే నన్నుఁ గొనిపోవుట సుమీ! మఱియుఁ గాలకూటమును త్రాగి సుఖముగా నింటికిఁ బోవఁజూచెదవు. నీవు రాముని ప్రియభార్యయగు నన్నుం బొందఁగోరుచున్నావే. సూదితోఁ గన్ను తుడుచుకొన్నావు; నాలుకతో కత్తిని నాఁకుచున్నావు. నీ వ్రుట నాశముదెలియవు. రాముని ప్రియకాంత నగు నన్ను నిరసింపఁజూచుచున్న నీవు కుత్తుకకు రాయిఁగట్టుకొని సముద్రమును దాటఁగోరుచున్నవాఁడవు. సూర్యచంద్రుల నిద్దఱిని చేతఁబట్టుకొన నుంకించుచున్నవాఁడవు. ఇది తరముగాదని తెలియవా! శుభాచార యగు రాముని భార్యను నపహరింపఁగోరుచుండుట చూడఁగా మండుచున్న నిప్పును గుడ్డలోఁగట్టుకొని పోవఁగోరుచున్నట్లున్నది. నీవు, రామునికిఁ దగినట్టిభార్య యగు నన్నుఁబొందఁగోరెదవు. ఇది యినుపముకొనలు గల శూలములపై నడవఁ గోరునట్లే యున్నది. అపాయము తెలియవు. అడవిని సింహమునకు నక్కకు నెంతభేదమో, చిన్న చెలమకును సముద్రమునకు నెంత వాసియో, మేలయిన మద్యమునకును కడుగునీళ్లకును నెంత యంతరమో, రామునకును నీకును అంత తారతమ్యమున్నది. బంగారమునకును సీసమునకును ఎంతభేదమో, చందనపుముద్దకును బురదకును నెంతభేదమో, ఏనుఁగునకును పిల్లికిని నెంత భేదమో, వైనతేయునకును కాకికిని నెంత భేదమో, రామునికిని నీకును నంతభేదమున్నది. సముద్రమునకు గిన్నెకును, సింహమునకును నక్కకును, గద్దకును హంసకును నెంత భేదమో రామునికిని నీకును నంత భేదమున్నది. దేవేంద్రునికి సాటి యగుప్రభావముగలిగి ధనుర్బాణంబులు కేలఁబూనిన రాముఁడుండఁగా, నీవు నన్ను నపహరించినను, ఈఁగ నెయ్యిత్రాగినట్లు నిన్ను విడువక మ్రింగినను అది దానికి జీర్ణముగానట్లు, నేను నీకు వశమగాను; నాకై సముద్రము కలిగింపనెను. పరిశుద్ధహృదయ యగు నా సీత యిట్లు అధీరముగా రావణునితోఁ జెప్పి యంతట భయమున గాలిచే నల్లలాడు నరఁటిచెట్టువలె గడగడ వడఁకసాగెను. మృత్యువువలెనుండి బోలుమహాప్రభావము గలయా రావణుఁడు అట్లు సీత భయమునుగొని వడఁకుచున్నదని యెఱిఁగి, మఱియును భయమును గలిగింపఁదలఁచినవాఁడై, తనకులమును బలమును పేరును దాను గావించినమహాకార్యములను జెప్పవాఁడయ్యెను. ఇది నలుబదియేడవ సర్గము.

—•—

* ఇందులకు 'వజ్రం యథా మక్షికయా భక్షితమ్' అనుమూలము. ఇందులకు (మక్షికయా భక్షితం) ఈఁగతోఁగూడ (అజీర్ణం) మ్రింగఁబడిన, (వజ్రం) 'వజ్రోవా అన్యథా' అన్నట్లుగా 'వజ్ర నెయ్యి, (యథా అజీర్ణం భవతి) జీర్ణము గానియట్లు, నీవు నన్నపహరించినను నీకు లోఁగను; నేను మరణమే కలిగింతునని యర్థాంతరము పూర్వము.

రావణుఁడు నిజరూపమును జూపి తనపరాక్రమాదులు పొగడి వరింపుమని సీతతోఁ జెప్పుట. సీతచూఱుట.

సీత యిట్లు చెప్పుచుండఁగా రావణుఁడు కుపితుఁడై నొసట బొమముడి గీలుకొలిపి పరుషవాక్యముల 'వరవర్ణినీ! నేను కుబేరునికి తమ్ముఁడను; అతనికి సవతితల్లికొడుకను. పదితలలుగలిగి మహాపరాక్రమశాలియగువాఁడను. నన్ను రావణుఁ డందురు. మృత్యువును జూచి పాఱు ప్రజలవలె నన్నుఁ జూచి దేవతలును గంధర్వులును పిశాచోరగపన్నగులును భయమున నెప్పుడును పాఱిపోవుచుందురు. మున్ను ఒక కారణమునుబట్టి నా సవతితల్లికొడుకగు కుబేరునకును నాకును యుద్ధము కలిగెను. అప్పుడు, నేను పరాక్రమమునెఱపి యతనిని గెలిచియున్నాను. ఆకుబేరుఁడు, నావలని భయమునఁ బీడితుఁడై సర్వవస్తుసమృద్ధమైనతనపట్టణమును లంకను వదలి, కైలాసపర్వతము శివస్థానము గావున నచ్చట నేను తొందరచేయలేనని తలఁచి యాపర్వతోత్తమమునై వసించి యున్నాఁడు. కల్యాణీ! ఇప్పుడు నేను దేనినెక్కి యాకాశమున సంచరించుచున్నానో కామగమనమును శుభము నైనయాపుష్పకవిమానము నా కుబేరునియొద్దనుండి పరాక్రమబలమున గెలిచి సంపాదించినదే. నాకు కోపము కలిగియున్నప్పుడు నింద్రుఁడు మొదలగుదేవతలును నా మొగమును జూచి రేని క్షణమే భయముగొని పాఱిపోవుదురు. నే నెచ్చటనుందునో యచట నంతయు వాయువు భయమున మెల్లగా వీచును. సూర్యుఁడు వేఁడికిరణములు గలవాఁడయ్యును భయమున జల్లనికిరణముల విగిసించును. ఎందెందు నేను నిలుచుందునో, ఎచ్చటెచ్చట సంచరింతునో, యందందెల్ల చెట్లు ఆకులుగూడఁ గదలకుండును. నదులు నీళ్లుపాఱక నిలిచియుండును. నాకు, సముద్రమునకు పారమువలె నుండు త్రికూటపర్వతముపయిని, భయంకరులగు రాక్షసులు నిండియున్న లంక యనుమంచిపట్టణము, ఇంద్రునకమరావతివలె విలసిల్లుచుండును. ఆపట్టణమునకుఁ జుట్టును మెఱిమయమై తెల్లగా నుల్లసిలుచున్న గొప్పప్రాకార మొకటి యుండును. అందు మేడలు మొంగిళ్లు మొదలయినవి బంగారుమయములై యుండును. బయిటిద్వారములు వైడూర్యమణిమయములై యుండును. అందు రథములును గజములును గుఱ్ఱములును క్రిక్కిఱిసియుండును. ఎప్పుడును వాద్యధ్వనులు మ్రోయుచుండును. సమస్తకాలములందు వృక్షములు ఫలించుచుండునుద్యానవనములు గండరించుచుండును. సీతా! రాజపుత్రీ! నీవట్టిపట్టణమునందు మనస్సునిగిలి నాతోఁగూడ వసించుచుందువేని, మనుష్యస్త్రీల నెంతమాత్రము స్మరింపకుందువు. *వరవర్ణినీ! అచ్చట నీవు నాతోఁగూడ మనుష్యలోకపుభోగములను దేవలోకభోగములను

*ఇందులకు 'తత్ర త్వం వసతీ సీతే రాజపుత్రి మయా సహ। న స్మరిష్యసి నారీణాం మానుషీణాం మనస్విని॥ భుంజానా మానుషాన్ భోగాన్ దివ్యాంశ్చ వరవర్ణిని। న స్మరిష్యసి రామస్య మానుషస్య గతాయుషః' అనిమూలము. శాస్త్రవార్థము. (తత్ర)(వసతీ) ఆలంకయందు వసించుచున్నదానవై, (మయా) భర్తృండనగు నాచేత, (సమర్పితాన్) అని శేషము — సమర్పింపఁబడిన, (మానుషాన్ దివ్యాంశ్చభోగాన్

అనుభవించుచుందువేని కేవల మొకమనుష్యుఁడై అల్పాయు వగు రాముని నేంత మాత్రమును స్మరింపవు. ¶దశరథమహారాజు, తనకుఁ బ్రియపుత్త్రుఁ డగుభరతుని రాజ్యమున నిలుపుకొని రాముఁడు జ్యేష్ఠకుమారుఁ డయ్యును, వీర్యహీనుఁడు గావున రాజ్యమునుండి యడవికిఁ బంపినాఁడు అట్టిరాముఁ డొక్కఁడ నేనొక్కఁడ! ‡విశాలాక్షీ! అట్లు రాజ్యముదూలి యడవిపాలగుటచే పరాక్రమముతోడి బుద్ధియుచెడి తాపసుఁడగుటచే శూరత్వమును బ్రుంగి, మెచ్చుకొనుటకుఁగా కమిక్కిలిబాలిశుఁడు కే గిగియున్నరాముని బెట్టుకొని నీవేమి చేయఁగలవు? నేను సమస్తరాక్షసులకును బ్రభుండను. ఇట్టి నన్ను, నీవె ప్రార్థింపవలసి యుండఁగా నేనే మన్మథశరపీడితుండ నై నాయంతనె,

భుంజానా) మానుషభోగములను దివ్యభోగములను అనుభవించుచున్నదానవై, (మానుషీణాం చారీణాం) ఇట మ్మతి గార్థమందు షష్ఠి - మనుష్యస్త్రీలను, (న స్మరిష్యసి) స్మరింపవు మరి, (మానుష్యమ్) మనుష్య రూపమున నవతరించినవాఁడును, కావున నే(గతాయుషః—గతః ఇ గ్రాహ్యః, తాయుషః ఏకాదశసహస్రవత్సరాయుః) పదునొకండు వేలయేండ్ల యాయువును బొందనవాఁడును, అగు (రామస్య) భగవంతుఁడగు శ్రీమద్రామాయణునియొక్క, (సంబంధినః) అని శేషము - సంబంధులగు (గుణ) ములు, (స్మరిష్యసి) స్మరింపవు. మనుష్యులను స్మరించుటవలని వారాచుణ సంబంధుల మనిగార్థము మస్తు స్మరింపవని ఓ-మహేశ్వరతీర్థులు

¶ఇందులకు 'స్థాపయిత్వా ప్రియం పుత్రం రాజ్ఞా దశరథేన యః । మన్దవీర్యః సుతో జ్యేష్ఠః స్థాపితో'ప్యాయుష్' అనుమూలము నా స్తవార్థము:—(మందవిర్య,) వీర్యహీనుఁడును,(అప్రియమపి) అప్రియుఁడయినవాఁడు నయ్యును (ప్రియం భరతం) ప్రియుఁడగు భరతుని, (రాజ్ఞా) అంతరంగ్యమునై స్థాపించే ప్రేరితుఁడైన రాజుచేత, (స్థాపయిత్వా) రాజ్యమందు నిలుపునట్లు చేసి, (రాజ్ఞా) [illegible] ప్రేరితుఁడైన యారాజుచేత, (జ్యేష్ఠః) 'జ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః' అను సనాతనమైన [illegible] శ్రీమన్నారాయణుఁ డగు శ్రీరాముఁడు సర్వరాక్షసనంహారి నుత్తోఅడ, (వనం) (ప్రస్థాపితః) అడవికిఁ గంపఁబడినవాఁడు-మహేశ్వరతీర్థులు.

‡ఇందులకు 'తేన కిం భ్రష్టరాజ్యేన రామేణ గతచేతసా । కిం వ్యాపి విశాలాక్షి తాపసేన తపస్విన' అనిమూలము నా స్తవార్థము:—(భ్రష్టరాజ్యం-భ్రష్టం అవిణరం రాజ్యం యేన సః) నిజరాజ్య మునకు భ్రంశము చేసినవాఁడును, (గతచేతసా) సూర్యోపాధికాలము వరకు [illegible] శ్రీరాముని అంతఃకరణము గలుగదు గావున అంతఃకరణములేనివాఁడును,ఇందులకు 'అస్య జ్ఞానం కరణం విద్యతే' అను శ్రుతి, (తాపసేన తపస్వినా-తాపస+ఇం+తపస్వి నాకివ) తాపసులకు [illegible] ప్రభువును తపస్వియును అగు, (రామేణ సహా) రామునితోఁగూడ, (త్వం) నీవు,(అయుం) (కిన్తున్ ఇవ) అని శేషము- ఈభిజ్ఞాపనమును (కరిష్యసి కిం) చేయుదువా ?

*ఇందులకు 'సర్వరాక్షసభర్తారం కామాత్స్వయమిహాగతమ్ । న మన్మథశరావిష్టం ప్రత్యాఖ్యాతుం త్వమర్హసి' అనిమూలము నా స్తవార్థము:—(సర్వరాక్షసభర్తారం) అను సమస్తరాక్షసులకు భర్తయును, (కామాత్) నీకుభర్తస్యుఁడనగుదునని మనోరథముచే, (ఇహాగతం) ఇక్కడ కువచ్చినవాఁడును అగునన్ను, (మన్మథశరావిష్టం (పతి)-ప్రతి ఇవట ఇవార్థక ము-మన్మథశరపీడితుఁడైనవానిగాఁ, (స్వయం) నాయుష్మదేవేత్యగనీవు, ఇట్లు (ప్రత్యాఖ్యాతుం నార్హసి) తప్పఁదగదు



705 రామాశ్రమమునకు రావణుఁడువచ్చి సీతనుకామించుట. సీతరావణునిదూఱుట.

నీయొద్దకు వచ్చి వేడుకొనుచుండఁగా నీవు నిరాకరించుట దగదు. ¶పిచ్చిదానా! ఒకవేళ రామునికి భయపడి నన్నిపుడు తిరస్కరించినను, ఊర్వశి మొదట చరణపతితుఁడైన పురూరవునిఁ గాలందన్ని యవ్వల నతనిని బొంద పరితపించినట్లు, నా కొంటివానిసంగతిని 'చెఱుపుకొంటినే' యని పశ్చాత్తాపము నొందఁగలవు, 'వరవర్ణినీ! కేవలమొక మనుష్యమాత్రుఁడగు రాముఁడు యుద్ధమున నాయొక వ్రేలికి సాటిగాఁడు. కావున వానికి భయపడవలదు. నీభాగ్యమున నేను నీకుఁ బ్రాప్తించితిని. ఇఁక నన్నుఁబొందుము' అనెను రావణుఁ డిట్లు చెప్పఁగా, కోపాతిశయమున కన్నులెఱ్ఱఁబాఱ, సీత, విజనప్రదేశమయ్యు, అంతటివాఁడు తన్ను వరించియు, మనస్సు గలఁగనియామహాపతివ్రత, పరుషవాక్యముల నా రాక్షసప్రభుని జూచి "సర్వభూతములును మ్రొక్కునట్టి దిట్టదేవుం డగుకుబేరుఁడు నా కన్నయని చెప్పికొనుచు, ఎట్లు ఇట్టిపాపమున కొడిగట్టఁబూనితివి? రావణా! నీ వెట్లు క్రూరుఁడును దుర్బుద్ధియునై యిం ద్రియలోలుఁడుగా నున్నావు. కాన నీవు రాజుగా నుండుకోవలసిన సకలరాక్షసు లందఱును దప్పక నాశము నొందుదురు. దేవేంద్రునిభార్యయగు శచీదేవిని అపహరించిననను ప్రాణములతో నుండవచ్చును, కాని రామునిభార్యయైన నన్నపహరించితివా, ఎంతమాత్రము బ్రతుకు దక్కదుసుమీ. అప్రతిమాన మైనరూపసౌందర్యము గలశచీదేవిని తిరస్కరించి వజ్రాయుధధరుఁ డగుదేవేంద్రునిచేతినుండి యీమెను తప్పించుకొని చిరకాలము జీవింప వచ్చునుగాని, రాక్షసా! నావంటిదానిని దూషించి, నీవు అమృతము నే త్రాగినను, చావునుండి తప్పించుకోఁజాలవు' అనెను ఇది నలుబదియేడవ సర్గము.



¶ఇందులకు 'ప్రత్యాఖ్యాయ హి మాం భీరు పరితాపం గమిష్యసి। చరణేనాభిహత్యేవ పురూరవస మూర్వశీ' అని మూలము వ్యాఖ్యాతారః:— రామునకు భయపడి పురూరవుని యూర్వశి కాలితోఁదన్ని పశ్చాత్తాపమును బొందినటుల యుక్తమే అనఁగా యుక్తుఁడనగు నన్ను, కాన మాత్రమే నీవు, (చరణేనాభిహత్య) కాలితోఁదన్ని - అనఁగా తిరస్కరించి, (పరితాపం గమిష్యసి) పరితాపమును బొందఁగలవనుట యుక్తము గాదు

*ఇందులకు 'అంగుళ్యా న సమో రామో మమ యుద్ధే స మానుషః। తవ భాగ్యేన సంప్రాప్తం భజస్వ వరవర్ణిని' అని మూలము వ్యాఖ్యాతారః:— రాముని విడిచి లంకకు రాను నీతి యొల్లకుండఁగా ప్రార్థించుచున్నాఁడను (యుద్ధే) యుద్ధమందు, (యున్న అంగుళ్యా సమః కోసినా న్తి) ఎవ్వని వ్రేలికి సాటరైనవాఁడును లేఁడో, ఏలనఁగా, (యున్సగామ) ఏశ్రీమన్నారాయణుఁడే, (మానుషః) మనుష్యరూపమును నవతరించినవాఁడో, (అం) అట్టినారాయణుని, (తవభాగ్యేన) నాభాగ్యముచే, (సంప్రాప్తం) లంకయందే ప్రాప్తించిననానిని - నాభాగ్యవశమున నే రాముఁడును లంకకు నేం దేయఁగా అట్లు వచ్చిననీపతిని (భజస్వ) సేవింపుమని నంబంధము తెలియునది - మహేశ్వరతీర్థులు

{ రావణుఁడు నిజరూపమును దాల్చి సీత నపహరించికొనిపో
వుట. సీత ప్రలాపము. }

మహాపరాక్రమశాలి యగు రావణుఁడు సీత చెప్పినమాటవిని, క్రోధమున చేతి పై చేతినిగొట్టి, భయంకరాకార మగు పెనురూపమును దాల్చెను. ఆరావణుఁ డంత మరల సీతను జూచి మఱింత బిరుసుగా ‡'సీతా! నీవు పిచ్చిదానవు: కావున నాబలప రాక్రమములను, నేను మున్ను చెప్పినప్పుడు, నీవు విన లేదని తోఁచుచున్నది. నేను ఆ కాశమునఁ నిలిచి రెండుచేతులతో నిభూమినంతయు నెత్తుగాను సముద్రమునంతయు ద్రావివైతును యుద్ధమున మృత్యువునుగూడ వధించివుత్తును. వాఁడిశరాణములచే సూర్యు నడ్డగింతును. భూమినంతయు భేదింతును పిచ్చిదానా! నాసంగతి నీకుఁ దె లియలేదు. నేను కామరూపిని. మఱి కోరినవాని నెల్లనొసఁగువాఁడను. నీకుం దగిన పెనిమిటిని. నారూపమును జూడుము' అనెను. రావణుఁడట్లు చెప్పినంతనే వానికన్నులు సూర్యునివలెఁ దేజరిల్లుచు, అగ్నివలె వేఁడినిప్పుక లుగులుచు, చివరలందు గోరోచనపు వన్నెగలిగి క్రోధవశమున మిక్కిలి యెఱ్ఱఁబాఱెను. కుబేరునితమ్ముఁ డారావణుఁడు, ఆక్షణమే సౌమ్యమై చూచువారిమదికి నొప్పిదమై యుండినభిక్షుకరూపము విడిచి య మునిరూపమునలె నతిభయంకర మగునిజరూపమును ధరించెను. విచిత్రశక్తిసంప న్నుఁ డగునారాక్షసుఁడు మిక్కిలియు కోపము పుట్టుకొనఁగా కన్నులు మిక్కిలియు నెఱ్ఱఁబాఱ మంచి బంగారుకుండలములు చెవులఁ దులకింప నీలమేఘమువంటి చాయఁగ లిగి పదితలలు వెలుఁగ విల్లును బాణములును దాల్చి పొడసూపెను. మహాకాయుఁ డగు నారాక్షసరాయుఁడు రావణుఁడు ఆసన్న్యాసివేషమును విడిచి నిజరూపమును దాల్చి కోపమున కన్నులు మిక్కిలియు నెఱ్ఱఁబాఱ మేఘసమూహమువంటి నల్లని కాంతి వెల్లివిరియ రక్తవస్త్రమును ధరించి యాస్త్రీరత్నమును సీతను జూచుచు, ఇట్లనారూప

† ఇంతవఱకు ఆగ్రహమును ముందు తెచ్చుకొనియే సౌమ్యాంతరమును స్వీకరించినట్లు తె లియుచున్నది. కావున ఆగ్రహములేక క్రూరరూపమును స్వీకరించుట పొసఁగదు. గావున రావణుఁడు ను జేవికొనియుండ్డ కపట యుచితము గాదని తనసామర్థ్యమును జెప్పుచు నిజరూపమును స్వీకరించినాఁడని తెలియుచున్నది:—మహేశ్వరతీర్థులు.

‡ ఇంచుకకు 'నోన్మత్తయా శ్రుతౌ మన్యే మమ వీర్యపరాక్రమౌ' అనుమూలమునకు—నా మహావీర్యపరాక్రమములు, (ఉన్మత్తయా మత్తగజాత్ ఉద్ధత ఉన్మత్తభీతా తాదృశయా) గుణశీల రాలవు కావుట్టి నీచేతను, (న శ్రుతౌ మన్యే) వినఁబడలేదని తలఁచెదను—నాగుణములు నీకు వినిపించె దని తోఁచుచున్నదనుట అని యిట్లు చెప్పి భూమి నెత్తుట మొదలైన తనపౌరుషములు ప్రశంసించి 'కామ రూపిణ మున్మత్తే పశ్యమాం కామదం పతిమ్' (కామదం పతిం) నాశక్తులను కోరిన యెల్లనొసఁగు నట్టి ప్రభుఁడనగు నన్ను (పశ్య) చూడుము, అని చెప్పెనని పూర్వయుక్తి నన్వయము. ఇప్పటికిగల 'ఉన్మత్తే' ఆ మదాంతని మీఁది శ్లోకములో 'ఏవ ముక్తవత స్తస్య సూర్యాగ్ని ప్రతిమే... క్రుద్ధస్య... రక్తే నేత్రే' అని యిట నేత్రములకు విశేషణముగా గ్రహించుటవలన మత్తిలిన కన్నులనుట—మహే శ్వరతీర్థులు.

మును జూచితైనను నన్నుచేపట్టునా యనుతలంపున నిలుచుచుండెను. నెఱి కురులు చివరలందు నల్లనై నిగనిగలాడ, సూర్యుని ప్రభవలెఁ దేఱిచూడ నలవిగానిదై మేలయిన వలువగట్టి యాభరణంబులం దాల్చి పొల్చుచున్న యాసీతంజూచి రావణుఁడు *"సుందరములైన పిఱుందులుగలదానా! ముల్లోకములందును మిక్కిలి ప్రసిద్ధిగాంచిన పెనిమిటి కావలయునని కోరుదువేని నన్ను చేపట్టుము నీకు సరియైన పెనిమిటి నినేను.కల్యాణీ! చిరకాలమునకు నీకు పొగడ్తకెక్కిన మంచిమగఁడు నేను దొరికితిని. కాన నన్నుఁబొందుము. నీకు నే నిచ్చటఁగాని యొకయప్రియమును జేయనే చేయ

*ఇందులకు'త్రిషు లోకేషు విఖ్యాతం యది భర్తార మిచ్ఛసి!మా మాశ్రయ వరారోహే తవాహం సదృశః పతిః॥ మాం భజస్వ చిరాయ త్వ మహం శ్లాఘ్యః ప్రియ స్తవ! నైవ చాహం క్వచి ద్భద్రే కరిష్యే తవ విప్రియమ్॥ త్యజ్యతాం మానుషే భావో మయి భావః ప్రణీయతాం।రాజ్యాచ్చ్యుత మసిద్ధార్థం రామం పరిమితాయుషం॥కై ర్గుణై రనురక్తాసి మూఢే పండితమానిని!యస్స్త్రీ వచనా ద్రాజ్యం విహాయ ససుహృజ్జనః॥ అస్మి న్వ్యాళానుచరితే వనే వసతి దుర్మతిః'అనిమూలము.వ్యాఖ్యానార్థము:—(యది అహం పతిః)రక్షసామితి శేషః-నేను రాక్షసులకు ప్రభుఁడనయ్యును,(తవసదృశః) (కిం) భృత్యోఇతి శేషః—నీకుఁ దగిన భృత్యుఁడ నా-తగినభృత్యుఁడను గాననుట. అయినను నీవుభృత్యునిగా నన్నుఁగోరుదువేని, (త్రిషు లోకేషు విఖ్యాతం యథాతథా) ముల్లోకములందు ప్రసిద్ధముగనట్లుగా, (మా)నన్ను,(భర్తారం - శుశ్రూషాది నావ్యాపునం విభర్తీతిభర్తా భృత్యఇత్యర్థః) భృత్యునిగా, (ఆశ్రయ) అంగీకరింపుము, పిలువఁగా-(చిరాయ) చిరకాలమునుండి, (అవ) నీకు (శ్లాఘ్యః) పొగడఁదగిన, (ప్రియః —ప్రీణయతి శుశ్రూషాదిభావ్యాపునమితి (ప్రియాన్వృత్యః)భృత్యుఁడను-నైపుణ్యద్వారమాలను పరుగాయుఁడే కదా రావణుఁడైపుట్టెను. కాన చిరకాలముగా శుశ్రూషాదులచే ప్రీతిని బుట్టించు భృత్యుఁడనవిభావము నొందినట్టియున్న భృత్యుఁడని, (భజస్వ) గౌరవింపుము. కావట్టినేను, (నైవచాహం...విప్రియం) నీకొకప్పుడును అప్రియమును చేయను (మానుషే భావ స్త్యజ్యతాం) మనుష్యుఁడే రక్షింపఁదగినవాఁడను అనెడి ముఖ్యభావమును విడువుము-అయితే ప్రార్థనముగానున్న నాయందలి కృపచే, (మూఢే పండితమానిని) యూహింపఁదగు పండితమానినియు నగు రాక్షసుఁడనైన, (మయి) భృత్యుఁడనగు నాయందు, (భావః ప్రణీయతాం) స్నేహముగా రక్షింపఁదగినవాఁడని యనుసంధింపుము. మఱియును; (రాజ్యాత్ చ్యుతం) రాజ్యభోగములను అన్యభునుగా సేవించినవాఁడును, పిలువఁగా (అసిద్ధార్థం-అశ్చ అసౌ సిద్ధార్థశ్చ అసిద్ధార్థః) అఃఅనఁగా విష్ణువు సిద్ధార్థుఁడైన-అనఁగాఅవాప్తసమస్తకాముఁడైన-విష్ణుస్వరూపుఁడుగాన రాజ్యమును తుచ్ఛముగాఁ దలఁచినవాఁడనుట, (పరిమితాయుషం-పరిగతం-వ్యక్తం, మితం-అల్పం, ఆయుః యేన తం) అపరిమితాయుష్యుఁడైనవాఁడును, మఱియును (కైర్గుణైః)కైః=అనిర్వచనీయములైన, (గుణైః) - యుక్తమితి శేషః-అనంతకళ్యాణగుణములతోఁ గూడినవాఁడును అగు వానిఁగుఱ్ఱి,(అనురక్తాసి)అనురక్తిగలదానవగుదువు.-పిలువఁగా నతఁడు,(దుర్మతిః-సు ష్ఠు స్వ్వసి, మతి అనుగ్రాహి ఆ బుద్ధి, యస్య సః)దుష్టులైనవారియందును అనుగ్రహబుద్ధిగలవాఁడు,కావున నే (స్త్రీ) మాటవలన) ఆతఁడు దానిమాటుననిట్టి,(ససుహృజ్జనః రాజ్యం విహాయ వసతి) మిత్రజనులను రాజ్యమునుపటిలి అడవిని వసించుచున్నాఁడు.అట్టివానియెడల అనురక్తిగలిగి యుండుటంబట్టి నీవు సర్వోత్తమురాలవగు లక్ష్మివి కాఁబట్టినేను నన్ను భృత్యునిగా నంగీకరింపుము నుట తాత్పర్యము-మహేశ్వరతీర్థులు.

ను. నీవు మనుష్యుఁడగు రామునిపై మనస్సువిడిచి నాయెడ స్నేహబంధము నుంపుము. సీతా! నీకేమియుఁ దెలియదు. అయినను అన్నియును దెలిసినపండితురాలుగా మాత్రము నిన్ను నీవే తలఁచుకొనుచున్నావు. ఒకయాఁడుదానిమాటకు నెమ్మదియైన రాజ్యమును విడిచి సుహృజ్జనులను విడిచి క్రూరమృగములు చెరలాడునీయరణ్యమునఁ ద్రిమ్మరుచున్నాఁడే! ఇట్లు రాజ్యభ్రష్టుఁడై యేకార్యము నొడఁగూడక యల్పాయుష్కుఁడై యున్న యాదుర్మతియందు ఆరామునియందు ఏగుణములను చూచి నీవనురక్తి కలిగియున్నావు? అనెను.*కొంతసేపుండుము మరల సత్కరించెద నని ప్రియోక్తులాడినదిగాన ప్రియమునే చూపఁదగినట్టియాసీతను, ఆరాక్షసుఁడు రావణుఁడు, మిక్కిలియుదుష్టాత్ముఁడు గావున నిట్టిపరుషవాక్యము లాడి యంతి కామమోహితుఁడై దగ్గఱకుఁబోయి, బుధుఁ డాకాశమున సుఖముగఁ దిరుగురోహిణిం బట్టినట్లు, తాను సీతను బట్టుకొనెను. వాఁడు తనకుఁ గలతొంటిశాపమునలని భయమున సీతదేహము తనకుఁ దగులకుండునట్లుగా నడుముచేలి నాభిశవెండ్రుకలను గుడిచేతఁ దొడలను బట్టుకొనెను. మృత్యువువలె భయంకరాకారుఁడై పెనుఁగొండవలె గండుమీఱును వాఁడికోఱలు మెఱయు నిడుదబుజములతో రాజిల్లునారావణుఁడు సీతను బట్టుకొను చుండుటం జూచి వనదేవతలెల్లరును భయపీడితులై పాఱిపోయిరి. అంతర్ధానాదులకుఁ దగినదిగాన ఆశ్చర్యమయమై, గాడిదములు పూన్పఁబడి,బిట్టుగా మ్రోఁగుచు, బంగారుచక్రములతో రంగారురావణునిమహారథము పూర్వము గుప్తమైయుండి యప్పుడు పొడసూపెను. ఆరావణుఁడు మహాధ్వని మీఱఁగాఁ బరుషవాక్య

*ఇందులకు 'ఇత్యుక్త్వా మైథిలీం వాక్యం ప్రియార్హాం ప్రియవాదినీం। అభిగమ్య సుదుష్టాత్మా రాక్షసః కామమోహితః। జగ్రాహ రావణస్సీతాం బుధః ఖే రోహిణీమివ' అనునాలయు వాస్తవార్థము:— రావణుఁడు, (సుదుష్టాత్మా) ఇతరులకడ దుష్టాత్ముఁడైనవాఁడును,(కామమోహితః)కామమోహితుఁడును అయినను, సీతయెడల నట్టివాఁడుగాఁడు. కావున నే (బుధః రోహిణీమివ జగ్రాహ)బుధుఁడు తనతల్లియైన రోహిణిని బూజార్థము గ్రహించునట్లు రావణుఁడును తన్ను గ్రహించినవాఁడు.-తిన్నగృహము దుంచుకొని తనయిష్టదేవత యనుబుద్ధితోఁ జూచుటకే గ్రహించినాఁడనియర్థము.ఇట రావణుఁడు సీతనుబట్టికొన్నాఁడనియున్నది. నలకూబరు దేవతలశాపమున బలవంతముగా పరభార్యను బట్టుట చేతను వల్లనను యతఁడు గవచ్చునని ఇట నిజమే కాని, రావణుఁడు ఏనిని సాక్షాత్తుగా నుర్కినవాఁడు గాఁడు. రాక్షసులు నీడలను బట్టుటగలదు గావున సీతమోఁకాళ్లు నిరులు నెంధిలనువా సీడ నేపట్టి గగా మనుగొనిపోయిరా గాఁడు. స్కాందమున 'ఛాయా గ్రాహిత్వమస్యాస్తి సర్వవిద్యావిశారదే। సీతచ్ఛాయాం పరామృశ్య బాహుచ్ఛాయాం తథైవచ। గృహీత్వా జానకీం వ్యాప్త్యా లంకాం ప్రాగగాత్స రావణః' అనటాను 'సీతచ్ఛాయలను బట్టియే సీతను రావణుఁడు కొనిపోయినాఁడనియున్నది.—మహేశ్వరతీర్థులు

సీత రావణుఁడు తోడనే చచ్చునట్లు శాపము పెట్టఁజాలినదయ్యును, వేదవతిరూపమున దాను జేసినప్రతిజ్ఞ పొప్పనను ఋషులకుమ గళతిల్లను, ప్రమోల రాముఁడు చేసిన ప్రతిజ్ఞ పొప్పనను రావణుని కులాలముగా నాశముచేయవలయునని దానిని శపింపదయ్యెనని తెలియునది.

ముల నాసీతను బెదరించుచు తొడలు చేతంబట్టి యెత్తుకొని యపుడు తనరథముపైఁ గూర్చుండఁబెట్టెను. *పాతివ్రత్యమున మిక్కిలి కీర్తిగాంచినయాసీత యట్లు రావణునిచేతఁ బట్టువడినదై యడవియందు దూరమున నున్నరామునిఁగూర్చి 'రామా'యని పేర్కొని యెంతయుఁ బలవించెను. కామార్తుఁ డగునారావణుఁడు, తన్నెంతమాత్రము నొల్లనిదై, కావున, తనతోఁగూడ రానొల్లక నాగరాజకన్యకయుఁబలె రథంబు మోపులఁబడి పొరలాడు చున్నయాసీతను మరల తొడలంబట్టుకొని యెత్తికొని రథముతోఁగూడ నాకాశమున కుద్గమించెను. అట్లారాక్షసవిభుఁడు ఆకాశమునఁ దన్నపహరించికొని పోవుచుండఁగా నాసీత యాతురయై మత్తుగొన్నదానివలెను మనస్సు తడఁబడ్డదానివలెను మిక్కిలియు నిట్లాక్రోశించినదయ్యె "అయ్యో! లక్ష్మణా! మహాబాహూ! అన్నమనస్సు నెప్పుడు నుల్లసిల్లఁజేయువాఁడా! ఖరవధముంబట్టి రాక్షసుఁడు కుపితుఁడై నన్నిపుడపహరించుకొని పోవుచున్నాఁడని నీకుఁదెలియదే! రఘుకులదీపా! రామా! ఆశ్రితుల రక్షించుట నీకు ధర్మమే! ఆ ధర్మమునకై ప్రాణములను సుఖమును ధనములను పరిత్యజించునట్టివాఁడవే. ఇట్టినీవు, నిన్నాశ్రయించిన నన్నొకఁ డధర్మముగాఁ బట్టికొనిపోవుచుండఁగాఁ జూడకున్నావే! పరంతపా! నీవు దుర్జనులనెల్ల శిక్షించువాఁడవే కదా! ఇట్టివాఁడవయ్యు, నీ విటువంటిపాపిష్ఠుని రావణుని శిక్షింపకున్నావేల? ఔను. శిక్ష తోడనే యెట్లు కలుగును. ఓరిదుర్జనుఁడా! ఈదుష్కార్యము చేసినయెడల, ఈపాపకర్మమునకు ఫలము తోడనే కనుపట్టదు. పైరు తోడనే పండదుగదా. కాలమునచ్చిననే యది పరిపక్వమగును. అట్లే యిదియు ఫలించుటకు కాలము సహాయముగా కారణమైయున్నది. అది కూడిరావలయును. అట్టి దుర్జనుఁడ వగునీవు, కాలవశమున బుద్ధిచెడి యిట్టిపాపకార్యమును జేసితివి. కాన నీవు ప్రాణాంతకర మయినభయంకర విపత్తు రామునివలనఁ బొందుదువు. రాముఁడు ధర్మకాముఁడు; మహాకీర్తిమంతుఁడే! అట్టివానికి ధర్మపత్ని నగునన్ను, అయ్యో! రాక్షసుఁ డపహరించుకొని పోవుచున్నాఁడు కావున, ఇపుడు కైకయు నామెచుట్టాలును తమకోర్కె యీడేఱి యుబ్బుదురుగాక! జనస్థానమునఁ జక్కఁగాఁ బూచియున్నయోకొండగోఁగువృక్షములారా! మిమ్ముఁబిలిచి వేడుచున్నాను. రావణుఁడుసీతను దొంగిలికొని పోవుచున్నాఁడని శీఘ్రముగా రామునకుఁజెప్పుఁడీ. మంచి పూవులు పూచి మేలయినశిఖరములు గలిగి వెలుఁగు నోప్రస్రవణపర్వతమా! నీకు మ్రొక్కెద. నీవు, రావణుఁడు సీతనపహరించుకొని పోవుచున్నాఁ డని శీఘ్రముగా రామునకుఁ జెప్పుమీ! హంసలును

*ఇందులకు "వామేన సీతాం పద్మాక్షీం మూర్ధజేషు కరేణ చ। ఊరోస్తు దక్షిణేనైవ పరిజగ్రాహ పాణినా" అని మూలము. వాస్తవార్థము. (మూర్ధజేషుకరేణ=మూర్ధజ+ఇషు+కరేణ) మూర్ధజ=శ్రేష్ఠములయిన, ఇషు=బాణములుగల, కరేణ దక్షిణేన=కుడిచేతను, వామకరేణచ=ఎడమచేతను (ఊర్వోశ్చ పరిజగ్రాహ) ఊరువులనఁగా పాదములను గ్రహించునది. రెండుచేతులతో సీతపాదములను బట్టి లంకకు రమ్మని ప్రార్థించినాఁడనుట.

సారసములును గొలకొల కూయుచున్న యోగోదావరీనదీ ! నీకు వందనము చేసెద. రావణుఁడు సీత నపహరించుకొని పోవుచున్నాఁడని శీఘ్రముగా రామునకుఁ జెప్పుము. నానావిధవృక్షములు నెరసి యున్న యీవనమందుఁ గల దేవతలారా! మీకెల్ల నమస్కరించెదను. నేను పట్టుపడి పోవుచున్నానని నా పెనిమిటికిఁ జెప్పుదురుగాక. ఈ వనమునందు నివసించుజంతువులను, ఇందుఁ గల మృగపక్షిసమూహములనుగూడ అన్నింటిని శరణమొందెదను. పెనిమిటికి మిక్కిలి ప్రియురాలనై ప్రాణములకంటె నెక్కుడై యుండియు,నిట్లు పట్టువడి పోవుచున్న నన్నుఁ గుఱించి 'సీత పరవశురాలై రావణునిచే నపహరింపఁబడినది' అని రామునకుఁ బోయి చెప్పుఁడు. ఆమహాబాహుఁడు,మహాబలుఁడు గావున,నాసంగతి తెలిసెనేని నేను స్వర్గలోకమున నున్నను,యముఁడు పట్టుకొనిపోయినను,పరాక్రమమును నెఱపి నన్నుఁ బట్టిదెచ్చుకొనును'' అని బిగ్గఱ నఱచినది. అట్లప్పుడు సీత వినువారికిఁగూడ జాలిఁబుట్టించుమాటల మిక్కిలి దుఃఖమునఁ బలవించుచుఁ బోవుచుండఁగా నొకవృక్షమువ గృధ్రుని జటాయువునిం గన్నులు వెడవికసిల్లఁ గాంచినదయ్యె. రావణుని బారిం బడినయాసుశ్రోణి యాజటాయువును జూచి దుఃఖమున పలుకులు తొట్రుపడ భయంబు పైకొని హా యని పేర్కొని 'ఆర్యా ! జటాయూ ! నన్నుఁ జూడుము. దిక్కులేనిదానింబోలె నీచుఁ పాపకర్ముఁడు రావణుఁడు చూపఱకును జాలిపుట్టఁ బట్టుకొని పోవుచున్నాఁడే చూడుమీ! ఈరాక్షసుఁడు క్రూరుఁడు, బలవంతుఁడు,జయశీలుఁడు, ఆయుధమును జేతఁగలఁడు. మఱియుఁ గపటయుద్ధములు సేయు దుర్బుద్ధి, నీకు వీని నడ్డగింపనలవిగాదు. మఱేమిచేయవలదు. జటాయూ ! ఇట్లుగావున నీవు పోయి రావణుఁడు నన్నపహరించినవృత్తాంతమునంతయు జరిగినరీతిగా నొకటియు మిగులకుండునట్లు రామునకును లక్ష్మణునకును దప్పక చెప్పవలయును' †అనెను. ఇది నలువదితొమ్మిదవ సర్గము.

---

‡ {జటాయువు రావణు నడ్డగించి సీతను విడుచునట్లు హితోక్తులుచెప్పుట.}

ఆవృక్షముమీఁదఁ గొంత నిదురించుచుండినజటాయువు సీత తన్ను పిలిచినది విని మేల్కొని యంత సీత యాక్రోశించి చెప్పిన వాక్యములను విని పెద్దకాయము గలవాఁడుగావున మొదట వేగ రావణునిఁ జూచి యంత సీతను గాంచెను. పిదప పర్వతశిఖరాకారుఁడై వాఁడి నఖములు గలిగిన శ్రీమంతుఁ డాపక్షిరాజు, చెట్టుమీఁదనుం

† ఇట సీత యాక్రోశించుట మొదలయినవి లౌకికరీతి ననుసరించి యభినయించినవ్యాపారములుగాఁ దెలియునది-మహేశ్వరతీర్థులు.

‡ ఈసర్గమున, దాసుఁడైనవాఁడు తనస్వామికి తనచేతనైనంతవఱకును శేషవృత్తిని అవశ్యము చేయవలయునని జటాయువృత్తాంతముచే సూచితమగుచున్నది.

డియోఁ శుభ వాక్యముల రావణునిఁ జూచి * 'రావణా! నేను సనాతన ధర్మమును దప్ప నివాఁడను, సత్యసంధుఁడను. నాపేరు జటాయువండ్రు. గృధ్రములకు నాథుఁడను, మహాబలుఁడను. కాన నడ్డచేసి నామాట వినుము. దశరథకుమారుఁడు రాముఁడు సమస్తలోకములకును ప్రభుండు; దేవేంద్ర వరుణులతో సమానుఁడు; సమస్తలోకములకును హితము సేయువాఁడు నీ నపహరింపఁ గలుచున్న యీబిడ, యీలోక నాథుని రాముని ధర్మపత్ని; మహాకీర్తిమతి. ఈయువ పేరు సీత. మహాబలా! ధర్మమును దప్పక నమస్థించుచుండు నీయట్టిరాజు పరస్త్రీల నెట్లు దాఁకవచ్చును? అందును రాజస్త్రీలను విశేషించి రక్షింపవలయును! రాముఁడు రాజుగాకున్న మానెఁగాక. పరదారనంటుట దిగదుగదా. పరదార నంటఁ దలఁచుట నీచము. అట్టిబుద్ధి మానుము. పండితుఁడైనవాఁడు ఇతరులు నిందించునట్టికార్యమును ఎంతమాత్రమును జేయఁడు. తన భార్యను పరపురుషు లంటకుండ నెట్లు రక్షింపవలయునో యట్లె యితరులభార్యలను గూడ రక్షింపవలెను. నీవు పౌలస్త్యునికడుపునఁ బుట్టినవాఁడవు. † శిష్టులగురాజులు శాస్త్రమునందుఁ బ్రతిపాదింపఁబడని ధర్మమునుగాని యర్థమునుగాని కామమునుగాని యెంతమాత్రమును గోరరు. తక్కిన లోకు లెట్లయినను నగుదురుగాక; నినుబోఁటిరాజుల కిది యుక్కలి యనుచితము. ‡ రాజే ధర్మమునకు ప్రవర్తకుఁడు; కామమునకుఁ బ్రవర్తకుఁడు; అర్థములకును నే లయినయాటపట్టు. ధర్మ

* ఇందులకు 'దశగ్రీవః స్థితో ధర్మే పురాణే సత్యసంశ్రయః। జటాయుర్నామ నామ్నాహం గృధ్రరాజో మహాబలః' అనిమూలము-వాస్తవార్థము. పురాణే ధర్మే) సనాతనధర్మమందు-దాస్యబుద్ధియందనుట, (స్థితః) ఉన్నవాఁడను-శేషపరాయణుఁడ ననుట, (సత్యసంశ్రయః) - (సత్యం) 'సత్యంజ్ఞానమనన్తంబ్రహ్మ' అనఁబడు పరమాత్మయే, (సంశ్రయః) అలంబనముగాఁ గలవాఁడను - భగవదాపాయవిస్థాఁడనుట, జటాయువని ప్రసిద్ధుఁడను. భగవద్దాసుఁడనగు నేనుండఁగా నీలినపహరించుట అయుక్తమనుట. ఇట్లు తనస్వరూపమును జెప్పి తనస్వామి స్వరూపమును జెప్పుచున్నాఁడు 'రాజా సర్వస్య లోకస్య మహేంద్రవరుణోపమః' ఇట వీకదేశసామ్యమును బట్టి మహేంద్రవరుణులతో నుపమ చెప్పఁబడినది. (సర్వలోకస్య రాజా) సమస్తలోకములకును స్వామి కావున నీకును స్వామియగునని యర్థము.

† ఇందులకు 'అర్థం వా యది వా కామం శిష్టాః శాస్త్రేష్వనాగతం। వ్యవస్యన్తి న రాజానో ధర్మం పౌలస్త్యనందన' అనిమూలము. సినిక 'ధర్మమర్థం చ కామం చ... వ్యవస్యన్త్యనురాజానధర్మం' అని పాఠాంతరము అప్పుడు, (శాస్త్రేషు అనాగతం) శాస్త్రములందు తెలియరాని-రహస్యములగుటచే శాస్త్రములను బాగుగాలోచించినను సూక్ష్మదృష్టి లేనివారికిఁ దెలియరానివైనయనుట, ధర్మమును అర్థమును కామమును, (శిష్టాః) గొప్ప తక్కిన జనములు, (రాజానమను) రాజు ననుసరించి, (వ్యవస్యన్తి) చేయుదురు. రాజునకు సూక్ష్మధర్మాదులను దెలిసికొను పటిమగలదుగావున అట్టి రాజు ననుసరించి యతఁ డుపదేశించిన ధర్మాదులు శాస్త్రములందు చక్కఁగా తేటపడకపోయినను ప్రజలు ఆచరింతురని భావము కాఁబట్టి ధర్మోపదేశపరుఁ డగురాజునకు అధర్మమునఁ బ్రవర్తించుట అనుచితమని తాత్పర్యము - మహేశ్వరతీర్థులు.

‡ ఇందులకు 'రాజా ధర్మశ్చ కామశ్చ ద్రవ్యాణాంచోత్తమో నిధిః' అనిమూలము. 'రాజా ధర్మస్య కామస్య' అని పాఠాంతరము. అప్పుడు ధర్మార్థకామములు మూడింటికీ స్థానమైనవాఁడనియర్థము.

మునకుఁగాని శుభమునకుఁగాని పాపమునకుఁగాని రాజే మూలము. రాజువలననే యవి ప్రవర్తించును. రాజునుజూచియే లోకులు ధర్మాధర్మములం బ్రవర్తింతురు; కాని రాజు తన్నుఁబట్టి కాకపోయినను లోకమునుబట్టియైని పాపమును విడిచి ధర్మాదులనే యాచరింపవలయును. రాక్షసవీరా! నీకు పాపమే సహజస్వభావము. కాఁబట్టి విషయలోలుఁడవు ఇట్టి నీకు, దుష్కర్మునికి దేవార్హమగు విమానమువలె, ఐశ్వర్యమెట్లు యోగ్యమగును. ఇట్లు విషయలోలుఁ డగుదువేని నీయైశ్వర్యముదూలును. ఔను. ఎవని కేది పుట్టుకతో వచ్చినస్వభావమో దానిని ఉపదేశాదులచేఁ బోఁగొట్టుట కెంతమాత్రమును శక్యముగాదు. మంచి యుపదేశము దుష్టాత్ములహృదయమున చిరకాలముండదు. 'శత్రుభార్యల నపహరించుట నాస్వభావ' మనెదవా? మహాబలవంతుఁడును ధర్మాత్ముఁడు నగురాముఁడు నీరాజ్యమునందుఁగాని పట్టణమందుఁగాని నీకేవిధమైన యపరాధమును జేయఁడే! శత్రువే కానియట్టివానికి నీ వేల యపరాధము చేసెదవు? 'రాముఁ డెవ్వరికిని దుఃఖము కలిగించుకార్యములు చేయనివాఁడయ్యెను, మున్ను శూర్పణఖనిమిత్తమై మితిమీఱి నడచుకొన్న ఖరునివధించినాఁడు. అందులకై రామునిభార్యను అపహరించుకొని పోయెద'నందువా? మంచిది. ఈవిషయమునందు రాముని తప్పేమున్నది? యథార్థము చెప్పుము. తప్పున్నదని యీ లోకనాథుని భార్య నపహరించుకొని పోవుచున్నావే! శీఘ్రముగా సీతను విడువుము. ఇంద్రునివజ్రాయుధము వృత్రుని రూపుమాపినట్లు, రాముఁడు భయంకర మగుకంటి చిచ్చున నిన్నుఁ గాల్పకుండుఁగాక. మహావిషము గలసర్పమును కొంగునఁ గట్టుకొని దాని నేమియుఁ దెలియకున్నావు, కుత్తుకకుఁ గాలపాశము దగుల్చుకొని యుండుటను చూచుకొనకున్నావు. సౌమ్యా! ఎంతమోసినచో మనుష్యునికిఁ బీడగలుగదో యంత బరువునే మోయవలయును. ఏది తెవులు పుట్టింపక సుఖముగా జీర్ణమగునో యా యన్నమును భుజింపవలయును. దేనిని జేసినచో ధర్మముగాని కీర్తిగాని గలుగదో, దేహమునకు దుఃఖముమాత్రము కలుగునో, అట్టికార్యము నెవ్వఁడు సేయును? మూఢుఁడే చేయును. 'నన్ను ముదుక'వందువా? రావణా! నేను బుట్టి, తండ్రి తాతలనుండి వచ్చినగృధ్రరాజ్యమును గ్రమముగాఁ బరిపాలించుచుండి, యింతకు నలుపదివేల యేండ్లు అయినది. మఱి విల్లు మొదలగునాయుధములును నాకు లేవు నేను ముదుకఁడను. నీవు వయసుకాఁడవు. మఱి విల్లును బాణములను దాల్చియున్నావు కవచమును దొడిగియున్నావు. రథము నెక్కియున్నావు. అయినను సీతను దీసికొని నీవు సేమముగాఁ బోనేరవు. నిన్నుంబోనిత్తునా? వేదవిత్తముఁడైనవాఁడు చూచుచుండఁగా న్యాయశాస్త్రసిద్ధము లయినయనుమానాదులచేత చలింపరానిప్రామాణ్యము గల వేదశ్రుతిని బ్రతిపక్షికి అన్యపరముగా నర్థముచేసి తీసికొన శక్యముగానియట్లు, నేను జూచుచుండఁగా సీతను బలవంతముగాఁ గొనిపోవ నీ కెంతమాత్రము నలవిగాదు. రావణా! నీవు శూరుఁడవైతేని నాతో నిలిచి యుద్ధముసేయుము; లేదా రా

మఁడు వచ్చువఱకుఁ గొంతసేపాఁగుము. మున్ను ఖరునివలె, నీవును హతుఁడవై నేలం బడుదువు. ఎవ్వఁడు యుద్ధమున బలువూఱు దైత్యదానవులను జంపినాఁడో, ఆ వల్కలధారి యారాముఁడే శీఘ్రముగా నే నిన్ను యుద్ధమున వధించివుచ్చును. పాఱిపోవుచున్నావేమి ? నీచుఁడా ! ఆరాజకుమారులు బహుదూరము పోయియున్నారు. నేనేమిసేయఁగలను. వారలను శీఘ్రముగా బిలుచుకొని రాఁజాలను. ఇంతలో నీవు వారలవలని భయమున త్వరితముగాఁ గంటఁబడకమఱుఁ గయిపోదువు. సందేహము లేదు. వారు రాకున్న నేమి? నేను ప్రాణములతో నుండఁగా నీవు తామరపూరేకులవంటి కన్నులు గలయీకల్యాణిని రామునిమక్కువరాణిని సీతను గొనిపోవంజాలవు. 'నీ వేమి చేయనేర్తు' వందువా? నేను నా యసువునయిన నిచ్చి మహాత్ముఁడగురామునకును సతినితండ్రియు నాచెలికాఁడు నగుదశరథునకును ప్రియము సేయవలయును. రావణా! నిలునిలు. కొంతసేపుచూడుము. నాబలముకొలఁదిని నీకు యుద్ధమనెడి యతిథిసత్కారము గావించెదను రాక్షసా! నిన్నూరక పో నీయను. పండును తొడిమనుండి పడఁగూల్చునట్లు, నిన్నీ మేటి రథమునుండి నేలం బడఁద్రోసెదను'' అనెను. ఇది యేఁబదియవసర్గము.

జటాయు రావణులయుద్ధము. జటాయువు హతుఁ డగుట.

ఇట్లాజటాయువు న్యాయయుక్తముగాఁ జెప్పఁగానే రావణునకుఁ గోపము రేఁగి యిరువదికన్నులును నిప్పులవలె వెలిఁగినవి. ఆ రాక్షసవిభుఁడు కోపమున కన్నులు మిక్కిలియు నెఱ్ఱఁబాఱ, చెవులందు మంచి బంగారుపోఁగులు చౌకళింప, నామాటలకు సైఁపక యాపక్షివిభునిపై నుఱవడించెను. ఆకాశమున మేఘములు ప్రతికూలవాయువులచేఁ జిమ్మంబడి యొండొంటిని బిట్టొరయునట్లు, ఆ మహారణ్యమందు ఆ రావణజటాయువు లొండొరులం దాఁకి తుములముగా పోరిరి అప్పుడు రెంకుమాల్యవంతమహాపర్వతములు ఱెక్కలనొంది పోరునట్లు ఆపక్షిరాజ రాక్షసరాజులు ఆశ్చర్యకరముగా యుద్ధముసేసిరి. అంత మహాబలుఁ డగురావణుఁడు మహాభయంకరములై వాఁడిమొనలు గలనాళమాత్రబాణములను, ఇనుపబాణములను, అంకుశపువాతులు గలబాణములును జడివలె నాపక్షిరాజుచుట్టును వర్షించెను. పక్షీంద్రుఁ డగునాగృధ్రమును రావణుఁడు ప్రయోగించినయా బాణజాలములనెల్లను సరకుసేయక సహించెను. మహాబలుం డగునాపక్షికులకుఁడు ఆరావణుని దేహమునంతయుఁ గఱకుగోళ్లు గలకాళ్లతోఁ గీఱి పెక్కుగాయములు గావించెను. అంత రావణుఁడు క్రుద్ధుఁడై తనపగవానిని మర్దింపఁగోరి బెడిదములై కాలదండములంబోని పదిబాణములనెత్తికొనెను. మహావీర్యుఁ డగురావణుఁడు చక్కఁగా తీడంబడి మిక్కిలి వాఁడులై వాతులం దలుఁగులు గలిగి బెడిదములై చక్కఁగుఱి దాఁకం బోవునాపదిబాణములను ఆకర్ణాంతముగా వింటిని దిగిచివైచి జటాయువును భేదించెను. ఆజటాయువు నా

బాణములతాఁకున నొచ్చియు, ఆ రాక్షసునిరథమునఁ గన్నీళ్లు గార్చుచున్న సీతను జూచి, వానిని సరకుసేయక మరల రావణునిపై గడఁగెను. అంత మహాతేజుఁడగు నా పక్షిరాజు, ముక్తామణులచే శోభించుచున్న బాణములు గూర్చియున్న యా రావణునివింటిని తనకాళ్లచే బ్రల్లన విఱిచెను. రావణుఁడు కోపమున్మత్తుఁడై మఱి యొక విల్లునెత్తికొని జటాయువుపైని నూఱులు నూఱులుగను వేలకొలఁదిగను బాణములు గురియించెను. అప్పుడు యుద్ధమున జటాయువు, రావణుని పైనను బాణములు తన్ను చుట్టును నిమ్ములఁ గ్రమ్ముకొనఁగా గూటిలోఁ బ్రవేశించు పక్షివలె నిక్కలియు నొప్పెను. జటాయువు మహాతేజమున నా బాణములను తెక్కలచేఁ దట్టి దూలిచి కాళ్లచే రావణుని గొప్పధనుస్సును త్రుంచెను. ఆ పక్షిసర్వ్యము మిక్కిలియు నీగ్యమై వెలుఁగ నా రావణుని కవచమును నిప్పులవలె ధగధగ మెఱయుచున్నదానిని తనతెక్కలచే దునిఁగి తుమురుగఁ జిమ్మివైచెను. మఱియు నాబలశాలి పోరున యుద్ధమున బంగారుతో నమరింపఁబడిన దివ్యములై పిశాచముఖములఁ గ్రాలుచు, మిక్కిలి వేగవంతములై రావణునియొక్క గాడిదలను జంపివేసెను. ఉత్తమమై మంచినాగలితోఁ గూడి కామగమనమునై, అగ్నివలె ప్రకాశించుచు, బంగారుచేసిన మణులచేతను చిత్రితమై యున్న చిత్రమగు రథమును జటాయువు విఱిచెను. మఱియుఁ బూర్ణచంద్రునివలె నాణెముగానున్న రావణుని శ్వేతచ్ఛత్రమును వింజామరలను వానిని బట్టుకొనియుండిన రాక్షసులను తుండముచే బడఁగొట్టెను. మఱియును శ్రీమంతుఁడును బలవంతుఁడు నగు నా పక్షిరాజు మగల నాతుండముచేతనే వేగముగ నా రావణుని సారథిశిరస్సును త్రుంచిన నను ఆ రావణుఁడు విల్లు విఱిగి, రథము కూలి, గుఱ్ఱములు చచ్చి, సారథియుఁ జచ్చిపడఁగా సీతను దుడి నెత్తుకొని నేలకు దూఁకెను. రావణుఁడు వాహనము లేక నేలపైనుండుట జూచి సమస్తభూతములును జటాయువును పొగడుచు సాధువాదము నిచ్చినవి. అంత నా పక్షిరాజు జరాయువు ముసలితనమున నలసియుండుటను జూచి, రావణుఁడుబ్బి మరల సీత నెత్తుకొని యాకాశమునకు నెగసెను. ఆ మహాతేజుఁడగు పక్షిరాజు గృధ్రరాజు రావణుఁడు తన్ను తృణీకరించి సంతోషమున సీతను గొని పోవు రావణుటను జూచి, లేచి ఎగిరి రావణుని వెంబడించి పోయి వానిని తాఁకి వానిని జూచి 'ఓరీ! అల్పబుద్ధీ! రావణా! వజ్రసమానములగు బాణములు గలవాఁడే; అట్టి రామునిభార్యను, నీవు, రాక్షసవినాశము కొఱకే గొనిపోవుచున్నావు సుమీ! దప్పిగొన్నవాఁడు జలమును త్రాగునట్లు నీవు నీతోడివారితోను విషమును త్రాగుచున్నావు. ఇది నీకుమాత్రమే కాదు, నీ మిత్రులకును బంధువులకును మంత్రులకును బలములకును పరివారములకును అందఱికిని నాశనము కలిగించును. మూఢులు తాము చేయు కార్యమునకు వెంబడి దుష్ఫలములను తెలిసికొననివారై, నీవలెనే, శీఘ్రముగా నే వినాశము నొందుదురు. కాల పాశము



714 రావణజటాయు యుద్ధము. రావణునియొక్క చేతులను జటాయువు తనముక్కు చేత ఖండించుట

నీవుఁ గట్టఁబడియున్నదే. చేప తన్నువధించుటకై యొరగ్రుచ్చియున్నగాలమును మ్రింగి తప్పించుకొనిపోయినను దానిని వీడలేకచచ్చునట్లు, నీ వీపాశమును చాపునకై తగుల్చుకొని యెక్కడికిపోయినను, అది వీడదు; కావున నెక్కడికిఁబోయి దానినుండి విడివడఁగలవు? రావణా! ఎట్టివారికి నెదిరింపరాని యీ కాకుత్స్థకుల తిలకులు రామలక్ష్మణులు, నీ విపుడు వారియాశ్రమమునకుఁ గావించిన యీ యవమానమును ఒకప్పుడును క్షమింపరుచుమీ; నిన్నుఁ దప్పక వధింతురు. నీ విప్పుడు పిఱికివై యెవరులేని తెఱఁగుచూచి లోకనిందిత మగుకార్యమును జేసితివే! ఇది దొంగలు చేయురీతి. వీర లెంతమాత్రము నిట్టి దారిం ద్రొక్కరు. రావణా! నీవు వీరుఁడవయితివేని యుద్ధముసేయుము. రామలక్ష్మణులు వచ్చువఱకు నిడియసేపు నిలిచియుండుము. అప్పుడు సీతమ్మఁడు ఖరునియట్లు నిహతుఁడవై నేలమీఁదఁ బరుండుదువు మృత్యుకాలమువచ్చినప్పుడు పురుషుఁడు తనవినాశమునకై యెట్టి యధర్మకార్యమును జేయునో యట్టి యీ యధర్మకృత్యమునకు నీ వొడిగట్టితివి. నీకు మరణము దాపించినది. ఏకార్యమునకు పాపఫలము సంబంధించియుండునో యట్టి కార్యమును ఎవఁడుచేయును? సమస్తలోకాధిపతియు భగవంతుఁడు నగుబ్రహ్మదేవుఁడు గూడఁజేయఁడు' అనెను. ఇట్లు వీర్యశాలి యగునాజటాయువు మేలుగూర్చువాక్యమును జెప్పి యంత నారావణుఁడు తన్నుఁబొటింపక పాఱిపోవుచుండుటను జూచి వేగ రముగా వాని వీఁపుపయిని దూఁకి వ్రాలెను. ఆ జటాయువు వాని నిట్లుపట్టి బలవంతముగా పోవక నిల్పి, మావటీఁడు దుష్టగజము నెక్కి యంకుశముచే దానిని పరిపరి విధములఁ బొడుచునట్లు, రావణుని పైవ్రాలి వాఁడు లగుగోళ్లచే వాని వీఁపునంతటను గీఱెను. ఆ జటాయువునకు గోళ్లును ఱెక్కలును ముక్కునే యాయుధములుగాని వేఱుగావు. కాన తుండమును వానివీఁపుపై నిగిడ్చి గోళ్లతో వానిని జీఱి వెండ్రుకలను బెఱికివైచెను. ఆ గృధ్రరాజు అట్లు తన్ను మాటిమాటికి నలఁచుచుండఁగా సహింపలేక యారావణుఁడు పెదవులదర వానింగొట్టుటకై మరలంబడెను. ఆరావణుఁడు కోపమున నోడలెఱుఁగక యెడమచంకను సీతను నిఱియఁబట్టి, శీఘ్రముగా జటాయువు, నఱచేతఁ జఱిచెను. పగవారిని వీఁచమడఁచునట్టి యాపక్షిరాజు జటాయుఁడు వాని చుట్టుఁ దిరిగి తెఱపిచూచి మూతిచేత వానియెడమచేతులు పదింటిని చెండివైచెను. రావణునిబాహువు లిట్లు దెగిపడఁగా తోడనే, పుట్టనుండి విషజ్వాలలపంక్తులతోఁ గూడ సర్పములు వెడలునట్లు, త్రుంపఁబడినచోటనుండి యాయుధముల మెఱుఁగుల తోఁగూడ మరల బాహువులు పొడమినవి. అంత కోపమున రావణుఁడు సీతను విడిచి యాగద్దలరాయని పిడికిళ్లం గ్రుమ్మి గాళ్లం దన్నెను. అంత ననమానపరాక్రము లైన యారాక్షసముఖ్యునకుఁ బక్షిప్రవరునకును గడియసేపు మహాయుద్ధము జరిగినది. ఆపక్షి యట్లు రామునికొఱకై శ్రమంపడి పోరాడుచుండఁగా, రావణుఁడు ఖడ్గము నెత్తి వాని ఱెక్కలను ప్రక్కలను పాదములను ఛేదించివైచెను. రౌద్రక

ర్మ్యుఁ డగు నా రాక్షసుఁ డట్లు ఱెక్కలు ద్రుంపఁగా, ఆగృధ్రమాత్రుఁడు హతుఁడై యొఱలు చున్న కొలఁది ప్రాణములతో భూమిపైఁ బడెను. సీత, యట్లు జటాయువు నెత్తుటఁదోఁగి నేలం బడియుండుటఁ జూచి, తనబంధు వొకఁడుగూలినప్పటివలెనే పరమదుఃఖితయై యతనిగొద్దకుఁ బరుగెత్తిపోయెను. నల్లని మేఘమువలె కాంతిఁ దేజరిల్లుచు తెల్లనై యక్కు నల్లనిల్ల, మేటి వీర్యమెసలారు నాజటాయువు నేలంగూలి చల్లారినదావాగ్నివలె లంకేశ్వరునకు రావణునకుఁ జూపట్టెను. అంత నపుడు చందురునివలె కాంతి దళుకొత్తు మొగము గల యాజనకరాజసుత సీత రావణుని యురవడికి నలఁగి నేలంబడి యున్న యాపక్షినిజూచి మాటికిని చేతులం దడవుచుఁ గవుంగిలించుకొని రోదనము గావించెను. ఇది యేఁబదియొకండవసర్గము.

సీతను మరల రావణుఁడెత్తికొనిపోవుట. పోవువేగమున నాబి డవృూదండలు సొమ్ములు మొదలగునవి క్రిందఁబడుట. జగమంతయు నంపులకు విశ్మృతపడుట.

రాక్షసవిభుఁడగు రావణుఁడు, కొంచెప్రాణములతో నిట్టట్టు గదలుచును రాముని యాశ్రమమునకు సమీపమున నేలంబడి యున్న జటాయువును జూచెను. ఆ చంద్రబింబానన సీతయో, రావణునిచే నిహతుఁడైన యాగద్దలరాజుం జూచి మిక్కిలి దుఃఖితయై విలపింపసాఁగెను. ఆచంద్రవదన బలవంతుఁ డగు రావణునిచే హతుఁడైన యా గృధ్రమును చేతులం దడవుచు మిక్కిలియు కొండలమునఁ గుందుచు నిట్లు పలవించెను. 'కన్నదరుట మున్నగు లక్షణములును నెఱుఁగుటయు పక్షిస్వరములును పింగళి మొదలగు నాపుల నెఱుఁగుటయును తప్పక సుఖదుఃఖములయందు మనుష్యులకు సూచకములుగానుంట గానంబడుచున్నవి. రామా! నీ కిప్పుడు గలిగిన మహావ్యసనము నింకను నెఱుఁగకున్నావా? మీఁదిశకునములచేఁ దెలియదయ్యెనా? ఈమృగపక్షులు నాకొసమై కాకుత్థ్సకులునికి నీకుఁ దెలుప పరుగెత్తుచున్నవే. నన్నుఁ గాపాడుటకై వచ్చిన యాజటాయువును, నా దౌర్భాగ్యముచే, పాపిష్ఠుఁడగు రావణుని చేత నిహతుఁడై భూమియందుఁ బండియున్నాఁడు. రామా! లక్ష్మణా! కాపుమీ" నన్ని ష్ఠుడు' అని యివ్విధమున నాయుత్తమకాంత, వినుచున్నవారి మొఱ్ఱలనఱచుచనట్లు, దూరమున నేదియు వినరాకనున్న రామలక్ష్మణులం జేరఁ గాని యాక్రందించెను. పుష్పమాలికలును భూషణములు నలఁగి యనాథయుంబోలె విలపించు చున్న యాసీతయొద్దకు రాక్షసవిభుఁడు రావణుఁడు పోయెను. అంతకునితో సాటి యగు నా రాక్షసుల మేటి, తీఁగవలె భూమిపై చుట్టుకొనుచును, పెద్దవృక్షములను గవుంగలించుకొనుచును, మహారణ్యమున రాముని఼ బాసి యొంటిమెయిని 'రామా! రామా!' యని యఱచుచు నున్న యాసీతను 'విడువు విడువు' మని పలువిధములఁ జెప్పుచు తన జీవితము తుదముట్టుటకై కేశములం బట్టికొనెను. సీత కిట్టి తిరస్కారము గలుగఁగానే

చరాచరములతోఁగూడిన ప్రపంచమంతయు కొలఁదులుతప్పి సత్వప్రకృతిచెడి చిమ్మచీఁకటిగ్రమ్మినట్టు లేమియుఁ దోఁచకుండెను. అప్పుడు వాయువు వీవదయ్యె. సూర్యుఁడును గాంతి మాసి చూపట్టె. శ్రీమంతుఁ డగు బ్రహ్మదేవుఁడును,సీత రావణునిచే నపహృతయై దీనత్వ మొందుటను దివ్యదృష్టిచేతఁ జూచి 'కార్యమయినది' యని చెప్పకొనెను. దండకారణ్యవాసు లగుమహర్షులందఱును సీతను రావణుఁడు దొంగిలికొనిపోవుటకును దుఃఖమును, దైవికముగా నట్లు రావణునకు వినాశము ప్రాపించినది యెఱింగి సంతోషమును, బొందినవారైరి. రాక్షసేశ్వరుఁ డారావణుఁడు 'రామా రామా' యనియు'లక్ష్మణా'యనియు రోదనము సేయుచున్న యాసీతను జేకొని యాకాశమార్గము నొందెను. * మేలి బంగారుసొమ్ములనంటివన్నె గులుకు మేను గలిగి పసుపుపట్టు వలువ గట్టియున్న యారాజకుమారి మేఘమునందు మిక్కిలియు ధళధళలాడు మెఱుపువలె నారావణుని యంకమునం బ్రకాశించినది. †ఆబిడ గట్టిన పచ్చని వస్త్రము గాలిచే పైకెగురఁగా దానిచే రావణుఁడు అగ్నిరాజి ప్రకాశించుచున్న పర్వతమువలె మఱియు నెచ్చుగా ప్రకాశించెను. పరమకళ్యాణి యగునాసీత మేననుండి తావులు బుగులుకొనుచున్న యెఱ్ఱని తామరపూరేకులు చుట్టు రావణుని యంకమునఁ జెదరిపడినవి. బంగారుకాంతి కలిగి యాకసమున గాలి కెగురుచున్న యాబిడ పట్టువలువ, మధ్యాహ్నమందు సూర్యునికాంతిచే ‡ ఎఱ్ఱవాఱిన మేఘమువలె నెలింగినది.చక్కఁగా దీరియున్న ముక్కుగల యాసీత ముద్దునెమ్మొగము §రావణునియంకమునం జిక్కి. రాముఁడు లేకుండుటం జేసి, తూఁడులేని తామరవలె నెంతమాత్రము ప్రకాశింపదయ్యె. సుందరమైన నెన్నుదురును నెఱికురులచివరలును చెలువుగులుక,విరిదమ్మివలె నెమ్మొలుచూపుచు, ఏ కందును బొందనిదై, మిక్కిలియు నిగనిగలాడు నచ్చంపుఁ జెలి పలువరుసలు మురువుగూర్ప,మిక్కిలి తేటయై సీటు గులుకునా బిడ నెమ్మొగము, రావణుని యంకమునం జేరి, నల్లనిమబ్బునందు తెలుపిఁ జేసికొని పొడసూపి ¶ప్రకాశించుచుండు చందురునివలెఁ గనుపట్టెను. మఱియు తీరిచినముక్కును జక్కనై నయెఱ్ఱని పెదవులును గుదిరి బంగరువన్నెతో మెఱయుచు చందురునివలెఁ జూచుటకింపై యుండినయానెమ్మొగము, రోదనమువలనఁ గన్నీరు విడువక దొరుఁగు

* దీనివలన మెఱుపు మేఘమున గూఢకాలముండునట్లు సీత రావణునియొద్ద నుండుననుట సూచితము.

| కొండమీద నిప్పువలె రామునకు సీతవలనను సూచించుటచే వానికి సంతాపము గలుగు నని ధ్వనితము.

‡ సీత వస్త్రమును రక్తవర్ణముగు నట్లుగా వర్ణించుటచే ఎఱ్ఱనిమబ్బులు ఉత్పాతసూచకములుగాన రావణవినాశము సూచితము.

§ ఇట నీలి శుభ్రవర్ణ వ్యత్యాసము దుఃఖాతిశయమును దెలియుచున్నది.

¶ చంద్రుడు రెండవవాఁడు గనఁబడుట ఉత్పాతసూచకము. సీతమొగము ప్రతిచంద్రుఁడుగా రూపించుటచే రావణనాశము సూచితము.

చుండుటచే నెంతయు పస గుందినదయ్యె. ఆ రాక్షసునివలని భయమునం గంపితమై యాబిడ ముద్దునెమ్మొగము రాముఁడు లేకుండుటం జేసి పగట నుదయించిన చందురునివలె నెంతమాత్రమును పసగులికినదిగాదు. బంగారువన్నెగలయాబిడ నీలాంగుఁడైన రావణునం దుండుటవలన * నీలమణిని బొందినబంగారుమొలనూలువలెఁ బ్రకాశింపదయ్యె. తామరవలె నవకంపుఁబసిమివన్నెగలిగి బంగారుచాయతోఁగూడి మేలి బంగారుసొమ్ములు దాల్చి యున్నయాజనకరాజకుమారి, రావణునింజొచ్చి † మేఘమునంగు మెఱయు మెఱుపువలె నెంతయు బ్రకాశించినది. ఒకానొకచెట్టుచిగురునవలెఁ ఒప్పువన్నె గలయాసీత, యేనుఁగునకు బంగారునడికట్టుత్రాడుంబోలె, నీలదేహుఁ డయిన యారావణునిం జేరి వానిని బ్రకాశింపఁ జేసినదయ్యె. ఆరాక్షసవిభుఁ డాసీతను ధరించియు నాబిడ యాభరణధ్వనులతోఁగూడియునుండుటచే వాఁడు మెఱుముతోను ఉఱుములతోను గూడిన మేఘమునవలెఁ బ్రకాశించెను. సీత నపహరించుకొని పోవుచుండఁగా, ఆ వేగమున నాబిడ శిరస్సునుండి పువ్వులు సోనవలెఁ దొరిఁగి యచట భూమియాసీటను బడినవి. ఆపువ్వులసోన రావణుఁడు పోవునురవడిచే నంతటను జిమ్మంబడి వానికి ముందుగాఁ బోయినదికాని మరలి వాఁడు వేవేగ దాపింపఁగా వానిచుట్టునే పొదకట్టినవి. ఉన్నతమగు మేరుపర్వతముచుట్టు విమలమగు నక్షత్రమాల యానరించునట్లు, రావణునిచుట్టును నాపువ్వులబంతి పరివేష్టించినది సీత వామపాదమునుండి రత్నములు దాపఁబడి మెఱపులమండలివలె ధగధగ మెఱయుచుఁ జూపట్టుచున్న యందె యూడి యింపారుధ్వనితో నేలంబడినది. కుబేరునితమ్ముఁ డారావణుఁ డాకాశమున ‡ మహోల్కవలె వెలుంగుచున్న సీతాదేవిని జేకొని యాకాశమార్గమునకుఁ బోయెను. అగ్నివలె ధగధగ నిగ్గులుచావుచున్న వయినయాసీత యితరాభరణములు ఓక్కలి చప్పుడుతోఁ, ఆకాశమునునుండి నక్షత్రములవలె, నేలంబడినవి. అప్పుడు చందురుని తెల్లనిమెఱుఁగులు దుఱఁగలించుచు సీతచన్నుగుబ్బలనడుమనుండి, ముత్తైపు

* వెంకరమే నీలమునకు శోభాకరముగాని బంగారుగాదు. ఇట బంగారును జెప్పుటచే బంగారు నీలమునకు శోభాకరమగునట్లు సీత ప్రకాశింపలేదని వ్యతిరేకోక్తి. గ్రాహ్యము ఇందులకు 'శుభే కాంచనీ కాంచీ ఏం మణిమివాశ్రితా' అని గోవిందరాజపాఠము 'గజం మణిమివాశ్రితా' అని మహేశ్వరతీర్థపాఠము అప్పుడు 'బంగారు మొలనూలు ఏనుఁగు నాశ్రయించినట్లు' అనియర్థము. ఇది మఱింత సరసముగానున్నదిగాని యింకేమిఁ డప్రాశోభయాన వైదేహీ గజం కక్ష్యేవకాంచనీ' అనుదానితోఁ బునరుక్తమగుచున్నది. అయిన నీశ్లోకము మహేశ్వరతీర్థులపాఠమున మఱింత యుజ్వలముగాఁ గానిపించుచున్నది. ఇందులకు 'కక్ష్య గజమునుపొంది మావటివానిచే దానిని నిగ్రహింపదగినదిగాఁ జేయునట్లు, సీతయు రావణునిఁ జేరి రామునిచే వానిని నిగ్రహింపఁ దగినవానినిగాఁ జేసెను' దని భావము గోవిందరాజులు

† ఇందుచేత, మెఱుపు మేఘమునందుంబోలె సీత క్షణకాలము రావణునం దుండెయు వాని సాహచర్యమును గోరదయ్యె ననుట సూచితము.

‡ ఉత్పాతమును సూచించెడు నక్షత్రము మహోల్కయనఁబడును.

సరి పతితమై,యాకాశమునుండి పడుగంగానదియుంబోలెఁ దులకించినది.వృక్షములు,
రావణునివేగమునం బుట్టినవాయువుచేఁ గొట్టువడి శిరములు గదల్చుచు నానావిధము
లగుపక్షులధ్వనులతోఁ గూడినవై, సీత నూఱడించుకొఱకు తలలు గదల్చుచు భయ
పడవల దని పలుకునట్లు చూపట్టినవి. తామర కొలఁకులు, కాంతిమాసిన తామరలనె
డి మొగములతోఁ గూడి,కలఁత నొందినచేఁప లనెడికన్నులు గలిగినవై, ఆపన్నురాలై
నతమచెలిం జూచి దుఃఖపడునట్లు, సీతంజూచి దుఃఖించినవిగా తోఁచినవి.అప్పుడు సిం
గములు పులులు మొదలగున మృగములును, పక్షులును, నలుగడలనుండి వచ్చి రా
వణునిపయి కోపంబున నీడ ననుసరించి సీత వెంటం బరుగెత్తినవి. పర్వతములు, ము
ఖంబులందు కన్నీళ్లవలె జలప్రవాహము లొప్ప, పయికెత్తఁబడిన చేతులవలె శిఖ
రంబులుమీఱ, సీతాదేవి నపహరించుకొనిపోవుచుండుటం జూచి,రోదనము సేయుచు
న్నట్లు చూపట్టినవి. సీత యపహృతయై పోవుచుండుటఁ జూచి శ్రీమంతుఁడు సూర్యుఁ
డును దీనుఁడై ప్రభదూలి బింబము వెలువెలఁబాఱినవాఁడయ్యెను. సమస్తభూత
ములును గుంపులుగుంపులుగాఁ జేరి 'రామునిభార్యను సీతను రావణుఁ డపహరించు
కొనిపోవుచున్నాఁడే! కాన ధర్మమే లేదు. మఱి సత్యమెక్కడిది? నిష్కాపట్యమును
దయయును లేవు !' అని విలపించినవి. చిన్నజింకపిల్లలు మిక్కిలి దిగులొంది మొగ
ములు విన్ననై, దొరఁగుచున్నకన్నీళ్లచే కలఁగినచూపులతో కన్నెత్తి చూచి
చూచి రోదనము గావించినవి. అట్లు ఇంతింతనరానిదుఃఖముపాలై బిగ్గఱగా నాక్రో
శించుచు 'లక్ష్మణా! రామా!' యని యింపారుస్వరమున నేడ్చుచు రామలక్ష్మణులు వ
త్తురో యని మాటిమాటికిని భూమిని జూచుచున్న సీతంజూచి, వనదేవత లందఱి
కిని మేనులు గడగడ వడంకినవి.ముంగురులు చెల్లాచెదరై ,తిలకముమాసి గాసిలుచున్న
యాపతివ్రతను సీతను, ఆరావణుఁడు తన వినాశముకొఱకే తెలియక యపహరించె
ను. సొగసైన పలువరుసగలిగి సహజముగా దెలినవ్వు దులకించుచుండినయాసీత
యపుడు బంధుజనులకుఁ బాసి రామలక్ష్మణుల నిరువురినిఁగానక భయము పెల్లున పల్ల
టిల్లుచు మొగము విలవిలపోయినదయ్యె ఇది యేఁబది రెండవసర్గము.



సీత రావణుని చౌర్యాదులను బలువిధముల నిందించుట.

జనకరాజసుత సీత రావణుఁడు తన్నుఁ గొని యాకాశమునఁ బోవుచుండు
టం జూచి, మిక్కిలి భయమునొంది మిక్కుటముగా వడఁకుచు దుఃఖించినదయ్యె.
రావణుఁ డట్లుగొనిపోవుచుండఁగా సీత వినువారికి జాలిపుట్టునట్లు లేడ్చుచు రోదనము
నను రోషమునను గన్ను లెఱ్ఱఁబాఱ భయంకరాక్షుఁడైన యారాక్షసేశ్వరునిఁ జూచి
"ఓరీ రావణా! నీవెంత నీచుఁడవురా? ఎవ్వరును లేకుండుసమయమునుజూచి నన్నుదొం
గలించుకొని పరుగెత్తుచున్నావే! ఇట్టికార్యమునకు నీకు సిగ్గులేదా? దుష్టాత్మా! నీవే నన్న
పహరింపఁగోరి, పిఱికివిగావున రామునకు భయపడి, మాయచే మృగరూపము దాల్చి

వంచనమై రామునిఁ దొలఁగఁదీసికొని పోయితివి. ఇది నిజము. నన్ను రక్షించుటకై పూనివచ్చినయీగృధ్రరాజు మిక్కిలి వృద్ధుఁడు, ముదుకనిఁ జంపితి వెంతశూరుఁడవురా! నామామగారి మిత్రుఁడు, జటాయువుగూడఁ గూల్పంబడినాఁడు. రాక్షసాధమా! నీవు 'నేను రావణుఁడను' అని నీపేరువాడి *నన్ను యుద్ధమున గెలిచితివిగదా! ఆహాహా! నీ పరాక్రమము మిక్కిలి గొప్పదిగా! నీచుఁడా! స్త్రీని, ఎవ్వరు లేకుండునప్పుడు, అందును పరునియిల్లాలిని, హరించితివే! ఇట్టి హేయపుకార్యమును జేసినందులకు లజ్జపడకున్నా వేమి? శూరుఁ డని యెన్నుకొనుచుండునీవు, నింద్యమును అతి క్రూరమును మిక్కిలి యధర్మమునైనకార్యమును ఇపుడు చేసితివే లోకములందెల్లపురుషులు, దీనిని జెప్పుకొనఁగలరు. అప్పుడు, నన్న పహరించు నప్పుడు, నీవు చెప్పుకొన్న శౌర్యమును నీబలమును, 'ఇసీ' కాలిపోవుఁ గాక, కులమున కంతయు దూఱు తెచ్చు నీ యీ అనడత ఇసీ! పాడైపోవుఁగాక. నీవిట్లు మిగుల వేగముగ బరుగెత్తి పోవుదువేని యొక రేమిచేయు వచ్చును. ఒకగడియయైన నిలిచియుండుము. ప్రాణములతో మరలిపోనవు. చచ్చియే తీఱుదువు. నీవు, నీ రాక్షససైన్యముల నన్నింటినిగూడి నచ్చినను, ఆ రాజకుమారుల కన్నులబారిం బడుదువేని ముహూర్తకాలమైనను జీవింప నేరవు. అడవియందు రాజి మంటలెగయుచున్న కారుచిచ్చుసోఁకినను, పిట్ట సైఁపఁజాలనట్లు, ఆరామలక్ష్మణుల బాణముల తాఁకును నీ వెంతమాత్రమును సహింపఁజాలవు. రావణా! నీకు హితమును జక్కఁగా విచారించి నన్ను మలఁకలుమాని చక్కఁ విడిచిపెట్టుము. నీవు నన్ను విడిచిపెట్టవేని, నన్నిట్లు తిరస్కరించి నందులకు రోషావిష్టుఁడైనా పెనిమిటి రాముఁడును అతనితమ్ముఁడును నిన్ను వధించుటకై పూనును జుమీ! 'రాముఁడు చంపినను జంపునుగాక నీతోడినాకోర్కె నెఱవేఱినఁ జాలు' నందువా! †నీచా! నీవు నాతో నేయిపూన్కి గావించుటకై నన్నిట్లు బలవంతముగా నపహరింపఁగోరెదవేని యాపూన్కియంతయు వ్యర్థమేయగును. నేను దేవేంద్ర సమానుఁ డగునా ప్రాణేశ్వరుని రాముని జూడలేక పగవానిపాల నిప్పుడు బ్రతికియున్నను, ఇట్లు చిరకాలము ప్రాణములు పెట్టుకొనియుండనేరను జుమీ! మనుష్యుఁడు మరణకాలమున విపరీతములు గావించునట్లు నీవును, నీకు హితమేదియో మేలెద్దియో తెలిసికొనవు; విపరీతము లాచరించుచున్నావు. చావఁబోవువారి కందఱికిని హితమేదో యది రుచింపదు. నీ విప్పుడు కంఠమున కాలపాశమును దగుల్చుకొని యుండుటను జూచుచున్నావుగదా. కనుక చావ నున్ననీకు నేను జెప్పు పథ్యము రుచింపదు. రావణా! ఇది భయపడవలసినతఱి; నీవు భయపడకున్నావు. కాఁబట్టి నీకు చావు

* లేక 'యుద్ధేనాస్మి జితా త్వయా' అనుటకు (యుద్ధే)యుద్ధమందు, (త్వయా జితా న అస్మి) నీచే గెలువఁబడిన దానను గానుగదా! యనియు నర్థాంతరము.

† 'నాతో భోగించుటకై నీవు పూనితివి' అని చెప్పుట గ్రామ్యముగానున్న 'నాతో నేయిపూన్కి' అని అగ్రామ్యముగా సీత చెప్పినదని తెలియునది.

దాపించుటచే, నింక శీఘ్రముననే బంగారువయము లగువృక్షములను జూడఁ గలవు. ఇది స్పష్టము. ఇంక శీఘ్రముగానే వేడిదము లైననెత్తురు ప్రవాహములతోఁ గూడిన వైతరణీనదిని అసిపత్రవనమునుగూడ యమలోకమునఁ జూడఁగలవు. కాఁచంబడి క్రాఁగుచున్న బంగారుపువ్వులుగలిగి, యట్లె కాఁచంబడి మేలి వైడూర్యముల మించెడియాకులతోఁగూడి, యినుప ముండ్లతో నిండి, తీక్ష్ణమైయుండు నరకమందలి శాల్మలీవృక్షపుంగంబమును జూడఁగలవు. 'కాలాంతరమున నట్టిగతి రానీ' ఇప్పుడు సుఖమబ్బినదిగదా యందువేని, దయనాలిన నీవు మహాత్ముఁడైన యారామునకు నిట్టి యపకారము గావించితివి. కావున విషము క్రాఁగినవానివలె నింక బహుకాలము బ్రతికి యుండఁజాలవు. 'నిన్నుఁగొని దేశాంతరమునకుఁ బోయెద. అప్పుడు రాముఁ డేమిచేయు'నందువా? రావణా! మహాత్ముఁ డగునాభర్త రాముఁ డుండఁగా త్రోసి పుచ్చరానికాలపాశమును మెడకుఁ గట్టికొని యున్నట్టియునదే! ఎక్కడికిఁ బోయి సుఖము పడెదవు? 'రాముని కిట్టిశక్తి యె'ట్లందువా? ఎవ్వఁడు లక్ష్మణుఁడుగూడ లేక తా నొక్కండే మహారణ్యమునందు నిమేషమాత్రమున పదునాలుగు వేల మహారాక్షసులఁ బొరిపుచ్చెనో అట్టి మహాపరాక్రమశాలియు సర్వాస్త్రకుశలుఁడును బలవంతుఁడు నగు రాముఁడు లేనమయ్యమునఁ బుల్లాలి నపహరించినట్టి నిన్ను, వాఁడి బాణముల వధించి పుచ్చక విడుచునా?" అనెను. సీత రావణుని యంకమున నుండి భయమును దుఃఖమును ముంచుకొన పరుసఁగాను జాలిపుట్టునట్టుగాను విలపించుచు నీమాటలను మఱియుఁ దక్కిన మాటలను జెప్పెను. అట్లు సీత పరమదుఃఖితయై పలవించుచు జాలిపుట్టునట్లు పరిపరివిధములఁ జెప్పుచున్నను, దుఃఖమునఁ బొరలుచున్నను, మేనంతయు గడగడవడఁకుచున్నను, ఆ పాపాత్ముఁడు దాని నంతయుఁ బాటింపక యాబిడం గొనిపోయినవాఁడయ్యె. ఇది యేఁబదిమూఁడవ సర్గము.

సీత కొన్ని భూషలు కొంగులోముడిచి కట్టి దారిని గనఁబడ్డ
వానరులకు రావణునికిఁ దెలియనట్లు విసరివైచుట. రావణుఁడు
సీత నశోకవనముననుంచి జనస్థానమునకు రాముని వధింప
రాక్షసులను గొందఱిని బంపుట.

రావణుఁ డట్లు అపహరించి కొని పోవుచుండఁగా సీత యొందును దిక్కుగానక యొక పర్వతశిఖరమున నున్నవానరశ్రేష్ఠు లేవురిని గాంచెను. వాఁడిగన్నులును నలుఁదవీఁఁడులును గలయాయయిదు 'ఈ వానరోత్తములు రామునికైవికముగాఁ జూచి రేని నా సంగతిని జెప్పినఁజెప్పుదు' రని తలఁచి బంగారువన్నె గలపట్టుయుత్తరీయమున నాభరణములను మూటగట్టి వారి నడుమఁ బడునట్లు పాఱవైచినది. భూషణములు గట్టినవస్త్రమును విడిచి దానిని దారినడుమ సీతవైచినకార్యమును, రావణుఁడు సీతను గొనుపోవుసంభ్రమమున నెఱుంగఁడయ్యెను. గోరోచనపు

వన్నెకన్నులు గలయావానరులో కేవలము కాదు; వానరశ్రేష్ఠులు. వారట్లు 'రామా రామా'యని యాక్రోశించుచున్నయా విశాలాక్షిని సీతను తమ కన్నులను దేఱకొని విచ్చి ఱెప్పపాటు లేనివారుంబోలె ఱెప్పల నల్లార్పక చూచుచునుండిరి. ఆ రాక్షసేశ్వరుఁడు, సీత యట్లు రోదనము సేయుచుండఁగాఁ గొని పంపానరస్సును గడచి యింతవఱకు రామాశ్రమము వంక నిగుడుచుండిన చూపును మరల్చి లంకాభిముఖముగా నిచ్చలుపోయెను. రావణుఁడు తనకు మృత్యుహేతువైన యాసీతను, వాఁడికోఱలు గలిగి వెనువిసము గ్రక్కెడి యాఁడుసర్పమును గొనిపోవునట్లు, చంకలోఁగొని మిక్కిలియు నుబ్బునఁ బోయెను. వాఁడు, వింటినుండి విడువంబడిన బాణమునవలె, అతివేగమున ఆకాశమార్గమున వనములను నదులను పర్వతములను కొలఁకులను గడచి పోయెను. వాఁడు, తిమి మకరములకు నివాసమై వరుణుని కాటపట్టయి యక్షయమై నదులకెల్లను శరణమయి యొప్పునసముద్రమును జేరి దానిని దాఁటెను. సీతను గొని పోవుచుండఁగా రావణుని జూచి భయమున సముద్రము తొట్రుపడుచు, అల లడంగి, మత్స్యములును మహాసర్పములును వెలికి రాక లోపలనే ముడుంగుకొని, యుండెను. అప్పు డాకాశమున నున్నచారణులును జూచి 'రావణుని కింతటితో సరి' యనుపలుకు లాడిరి. సిద్ధులు నవు డట్లే యనిరి. ఆ రావణుఁడు రూపు దాల్చినతనమృత్యువై, భయశోకముల సంగమును సుడిగొనుచున్న సీతను, చంక నెత్తుకొని లంకాపురిం బ్రవేశించెను. రావణుఁడు, చక్కగా రాజమార్గము లేర్పడి యున్నలంకాపురిని జేరి పెక్కు జనులునిండియున్న కక్ష్యలు గ్రిక్కిఱిసియుండు తనయంతఃపురమును బ్రవేశించెను. రావణుఁడు, మయుఁ డాశ్చర్యశక్తియు క్తయగు స్వయంప్రభను బిలమున నుంచినట్లు, నల్లని కన్నులు ఎన్నిగలుకుచు శోకమోహములపా లయి యున్నసీత నచ్చట నుంచెను.* అంత రావణుఁడు పిశాచములవలె భయంకరముగాఁ గనఁబడు రాక్షసస్త్రీలఁ జూచి "నాయనుజ్ఞ లేక పురుషుఁడుగాని స్త్రీ గాని యాసీతను జూడఁ గూడదు; ఇట్లు మీరు కావలి యుండవలయును. ముత్తెములుగాని రత్నములుగాని సువర్ణముగాని వస్త్రములుగాని యాభరణములుగాని సీత యేదేది కోరునో యదంతయు నా చెలువకు, నాకిచ్చునట్లే, యియ్యవలయును. ఎవ్వతె, తెలిసియో తెలియకయో సీతకు కొంచె మేదేని యప్రియము చెప్పునో దానికి ప్రాణములు తీపిగావు; దానిని వధించివుత్తును?" అనెను. ప్రతాపవంతుఁ డారాక్షసప్రభుఁడు ఆ రాక్షస స్త్రీలకట్లు

*ఇందులకు 'తత్ర తా మసితాపాంగాం శోకమోహపరాయణామ్। నిదధే రావణః సీతాం మయో మాయామివ స్త్రియమ్'. అని గోవిందరాజపాఠము 'మాయామివాసురీం' అని తిలకపాఠము. మయుఁడు రాసురిమాయనువలె'నని యిందులకర్థము. లంకకు ముఖ్య యగుసీత రాలేదనియు మాయారూప యగుసీతయే వచ్చినదనియు నిట ధ్వనించుచున్నది. ముఖ్యసీత అగ్నిని బ్రవేశించెనని పూర్వమే ధ్వనితము. మాయారూప రావణుఁ డెత్తికొని రాఁగూడినదయ్యె. మాయాత్వమునుబట్టియే రావణుని కది తెలియదయ్యె.

చెప్పి యంతఃపురమునుండి వెడలి యింకేమి చేయవలయునని యాలోచించి మహావీర్యులును మాంసాహారులు నగు రాక్షసుల నెనమండ్రను జూచెను. మహాపరాక్రమం డగునారావణుఁడు బ్రహ్మవరదానమున మైమఱచి వారలబలపరాక్రమములను జేర్కొని పొగడి వారితో "మీరలు నానావిధము లైనయాయుధములుగొని యిచటనుండి శీఘ్రముగాఁ గదలుఁడు. పూర్వము జనస్థానము ఖరునికి వాసస్థానమైయుండినది. అదియిపుడు సన్నివేశములన్నియుశూన్యమై పాడుపడియున్నది అచటికిఁబొండు. మీరలు కేవలనీతిబలమునే కాక పౌరుషబలమునుగూడ నాశ్రయించి, బెదరును దూరమునఁబో ఁదోలి, రాక్షసులందఱును హతులగుటచే శూన్యమై యున్నయాజనస్థానమునఁ గాఁపుండుఁడు. 'పౌరుషబలము నాశ్రయింపనేల'యందురా? నేను ఖరదూషణుల నాయకులుగా నేర్పఱిచి మిక్కిలియు గొప్పసైన్యమును జనస్థానమున నుంచియుంటినే! ఆసైన్యమునంతయు ఖరదూషణసహితముగా యుద్ధమున రాముఁడు బాణముల దూఁపు మాపెను. ఆనిమిత్తమై నాకుఁ దాళలేకుండుటవలన ధైర్యమును మించి క్రోధము విజృంభించుచున్నది. ఇట్లు కోపావేశమున దేహము తెలియకున్నదిగావున నేను నిద్రపోవుటలేదు; కాని, నేను పోకుండుటకు భయము హేతువుగాదు. ఇంతేకాక నాకు రామునిపై మిక్కిలి బెట్టిదమగు గొప్పవైరమును గలిగియున్నది. కనుక నాపగవానిపై పగ తీర్చుకొనఁ గోరుచున్నాను. పగవానిని యుద్ధమునఁ జంపకున్నచో నాకు నిదురపట్టదు గదా. అందులకే పౌరుషబలమును బూనియుండుఁ డని చెప్పితిని. ఖరదూషణులను క్రూరముగాఁ జంపిన యీ రామునిఁ జంపుదునేని, పేదకు పెనులిబ్బి దొరికినట్లు, సుఖము నొందుదును. మీరుమాత్రము జనస్థానమున నుండుచు రామునివలని పోకడల న్నియు ఉన్నదియున్నట్లుగాఁ దెలిసికొని యాసంగతి నాకుఁ బంపుచుండవలయును. మీరలందఱు నెంతమాత్రమును పరాకులేక పోవలయును. రామునివధనును గుఱించి యెడతెగక ప్రయత్నము చేయుచునేయుండవలయును 'ఖరాదు లుండినట్లే నేటి మము బోటు లెట్లుండఁగల'మందురా? నేను యుద్ధాగ్రములందు పెక్కుమాఱులు మీబలములను కనుఁగొనియున్నవాఁడను. కావుననే యీ జనస్థానకార్యమునందు మిమ్ము నియోగించితిని!" అనెను. అంత నారాక్షసు లెనమండ్రును, మిక్కిలియు సంగతులు చెప్పి యీ రావణుఁడు ప్రియవాక్యములు పొగడఁగా, అతనికి నమస్కరించి వేగాతిశయమునఁ దమరూపములు దేటిచూడరాకుండఁగా, లంకనుండి జనస్థానమునం డుచక్కటికిఁ బోయిరి.* అంత రావణుఁడో, సీతనుజూచి మిక్కిలి కామవికారమునొంది

*ఇందులను 'కలస్తు సీతా ముపలభ్య రావణః సుసంప్రహృష్టః పరిగృహ్య మైథిలీం। ప్రసజ్య రామేణ చ వైరముత్తమం బభూవ మోహాన్ముదితస్స రాక్షసః' అని మూలము. దీనికి వాస్తవార్థము—రావణుఁడు రామునితోడి వైరము లోకవృద్ధికి అనర్థముగాతోఁచినను, గాఁడు, సీతాపహరణముద్వారా [illegible] తనను వధయుగలుగుట మిక్కిలి యిష్టమగుటచే రామునితోఁ బగఁగొని సంతోషించెనని భావము

యాబిడను బట్టితెచ్చి దానిచే రామునితోఁ బగగొన్నందులకు దుఃఖపడవలసియుండియు, అజ్ఞానమున సంతోషమును నొందినవాఁడయ్యెను ఇది యేఁబదినాలుగవసర్గము.

రావణుఁడు సీతకుఁ దనభోగసాధనములు చూపి తన్ను వలచునట్లు చేయఁ గోరుట.

రావణుండు భయంకరాకారులును మహాబలశాలులు నగురాక్షసుల నెనమండ్ర జనస్థానమునకుఁ బంపి, బుద్ధిపాటవము లేనివాఁడు గావున సంతటికేఁ దాను కృతార్థుఁడైనట్లు తలంచుకొనెను. రాక్షసవిభుఁ డా రావణుఁడు అంతఃపుర మందిరమును ప్రవేశించి యచట రాక్షసస్త్రీలనడుమ శోకమునం బొక్కుచున్న సీతం గాంచెను. మొగమునిండఁ గన్నీళ్లు గాఱుచుండఁగా విన్ననై దుఃఖభారమునకు సైఁపలేక పల్లటిల్లుచు, వాయువేగమునఁ బడుకొనఁగా సముద్రమునఁ మునుఁగుచున్న యోడవలె, వ్యాకులలై మృగములకు దుపులకుఁ దప్పి కుక్కలనడుమం జిక్కిన లేడివడువున రామలక్ష్మణులం బాసి రాక్షసులనడుమం జిక్కి తల్లడిల్లుచు, తలవాంచి దుఃఖము భరింపఁబడి, యేదియుఁ జూడఁగోరక యున్నసీతకడ కారాక్షసవిభుఁడు చేరి యా బిడ దుఃఖమునఁ బొక్కుచు దీనయై వలదని యెంతమాఱు వేఁడినను బలాత్కారముగం దీసికొనిపోయి దేవతాగృహమునకు సాటివచ్చుతన మేటిగృహమునం గలయం జూపెను. అందు విమానములును కుఱుచలైనవియు పొడవులైనవియును క్రిక్కిఱిసియుండెను. వేవురకొలఁదిని స్త్రీలు మెలఁగుచుండిరి. మఱి పలువిధములైన పక్షులు పెక్కులు కొలకొలమనుచుండెను. అనేకవిధరత్నములు నొప్పుచుండెను. మఱి దంతములతోను అపరంజితోను పటికపురాలతోను వెండితోను వజ్రవైడూర్యములతోను గట్టింపఁబడినవై వింతలుగులుకుచు కన్నులకును మనస్సునకును విందులుగూర్చుస్తంభములు, అందు గలుగుచుండెను. దానిని జూపి రావణుఁ డంత సీతం దీసికొని, దివ్యదుందుభుల శబ్దముగలిగి బంగారుమయమైనద్వారముతోఁ గూడి, వింతలుగూర్చుచున్న పసిండి సోపానముపయి నెక్కెను. ఆసోపానపంక్తియందు దంతపుఁగిటికీలును వెండిగవాక్షములును చూచుటకు మనోహరములై యుండెను. ఆ సోపానపంక్తిపయిని బంగారుకిటికీలు వరుసగా నీటు గులుకుచున్న మేడలంగునలు చూపట్టెను. ఆ కిటికీలమూలమునను రావణుఁడు సీతను గచ్చుపూసినవియు రత్నములు పొదిగినవియునై విచిత్రములుగా నున్న యయ్యెప్రదేశముల నన్నింటిని తనయింటను జూపెను. శోకంబున బ్రుంగియున్న యా సీతకు రావణుఁడు నదిబావులను నానావిధవృక్షములతోఁ గూడినకొలఁకులను జూపెను. ఆపాపాత్ముఁడు యుత్తమమైన తనగృహమునంతయు సీతకుఁ జూపి ఆబిడకు తనయందు వలపుగొలుపుటకై కోరి 'సీతా! పదికోటులరాక్షసులును ఇంకో నిరువదికోటులరాక్షసులును నున్నారు. వారందఱును భయంకరకర్ములు. వారలకం దఱికిని నేను ప్రభుండను. వృద్ధులును బాలురును గప్ప నాయొక్కనికిమాత్రము పరి

చారకులు వేయిమందియున్నారు. నాకు రాజపరికర మేదేదియున్నదో అదంతయు నీ యధీనము. నాప్రాణముగూడ నీయధీనమే! విశాలాక్షీ! నీవు నాకుఁ బ్రాణముల కంటె నెక్కుడైనదానవు. ప్రియురాలా! నీవు నాకు భార్యవగుము. * అప్పుడీయం తఃపురమునం గలపెక్కండ్రు ఉత్తమకాంతలలో నాభార్య లెవ్వరెవ్వరున్నారో వా రలకందఱికిని నీ వేలికసాని వగుదువు. నేను చెప్పినమాట కయికొనుము. ఇదినా కిం చిది. † రాముఁడని నీకు వేఱుబుద్ధివలనఁ బ్రయోజనమేమి. కాఁబట్టినన్నుఁ జేపట్టుము. నున్మథతప్తుఁడ నగునామీఁద ననుగ్రహ ముంపఁదగును. అందుకుఁ దగవా? ఈ లంక నూఱుయోజనముల వెడలుపు గలసముద్రముచే చుట్టును పరివేష్టింపఁబడియు న్నది. దేవతలును అసురులును ఇంద్రునితోఁ గూడివచ్చినను దీనిని మార్కొన నలవి గాదు. వీర్యమున నాకు సమానుఁడైనవాఁడు ఏలోకమునను దేవతలయందుఁగాని యక్షులందుఁగాని పక్షులయందుఁగాని యొవ్వఁడును లేఁడు. ‡ రాజ్యభ్రష్టుఁడై దీనుఁ డును తాపసియునై యల్పాయుష్కుఁడును నల్పతేజస్కుఁడు నగు కేవలమనుష్యునితో రామునితో నీ కేమిపని? § సీతా! నీవు నన్నే చేపట్టుము. నేనే నీకుఁ దగిన పెనిమి టిని. పిఱికిదానా! యౌవనము నతముగాదుగదా. నాతోఁగూడి యిచటఁ గ్రీడిం

---

* ఇందులకు 'బహూనాం స్త్రీసహస్రాణాం మమ యోఽసౌ పరిగ్రహః। తాసాం త్వమీశ్వరీ సీతే మమ భార్యా భవ ప్రియే॥' అనిమూలము-వా స్తవార్థము:—(భార్యా అభవ ప్రియే) అనిఛేదము, (అభవప్రియే) మోక్షప్రియురాలైనదానా! (భార్యా-భా+ఆర్యా-భా=చిద్రూపిణీ, ఆర్యా=శ్రేష్ఠా) చిద్రూపిణివై శ్రే ష్ఠురాల వగునీవు, నాకును నాభార్యలకును ఈశ్వరి వగు మని భావము.

† ఇందులకు 'సాధు కిం తేఽన్యయా బుద్ధ్యా రోచయస్వ వచో మమ। భజస్వ మాభితప్తస్య ప్రసాదం కర్తుమర్హసి' అనిమూలము. వా స్తవార్థము—(కామ+అభితప్తస్య) కామ=నిష్కృత్యుఁడను అగుదునను మనోరథము చేత, అభితప్తుఁడనైన నన్ను, (భజస్వ) భృత్యునిగాఁ జేపట్టుముమంట.

‡ ఇందులకు 'రాజ్యభ్రష్టేన దీనేన తాపసేన గతాయుషా। కింకరిష్యసి రామేణ మానుషేణాల్ప తేజసా॥' అనిమూలము. వా స్తవార్థము:—(రాజ్యభ్రష్టేన-రాజ్యాద్భ్రష్టా రిపవో యస్మాత్తేన) రాజ్య మునుండి శత్రువులను తొలఁగించినవాఁడును, (దీనేనతాపసేనగతాయుషా) ఇది యేకపదము-'దీన+ ఇన+తాపస+ఇన+గత+ఆయుషా' అనిఛేదము. ఇనుఁడనఁగా ప్రభువు-దీనులకు ప్రభుఁడును, తాపసుల కు ప్రభుఁడునై, (గత+ఆయుషా) ప్రాప్తించిన యేకాదశ సహస్రసంవత్సర పరిమితమైన ఆయుష్య ముగలవాఁడును-దీనజనులను తాపసులను రక్షించుటకై యవతరించినవాఁడనుట, (మానుషేణ) మనుష్యరూపమున అవతరించినవాఁడును, (అల్పతేజసా-అల్పమితరేషాం తేజో యస్మాత్తేన) ఎవనివలన ఇ తరుల తేజస్సులు అల్పములగునో యట్టివాఁడును. ఇందులకు 'తమేవభాంతమనుభాతిసర్వం తస్యభాసా సర్వమిదం విభాతి' అనుశ్రుతి (ం॰శోణకిం) ఇటువంటి పరమపురుషుఁ డగురామునిగుఱించి యేల విలా పము చేసెదవని భావము.

§ ఇందులకు 'భగస్వ నీ లేమా చేంప భర్తాహం సదృశ స్తవ। యౌవనం హ్యధ్రువం భీరు రమస్వేహ మయాసహ' అనిమూలము. 'మాచేంప' అనుచో 'చేం+అప' అనిఛేదము, 'సహాసన' శబ్దముచే నిట భా ష్యవార్థకాద్యవస్థలుగూడ లక్షితములు -అనఁగా ఆయుష్యమంతయు దీనిచే లక్షితమగుచున్నది.(యతః)

పుమా! *వరాననా! రాముని జూడవలయుననిగూడ మనస్సు నాశ యుంపకుము. వానికి నిచ్చట రావలయునని మనస్సునఁ దలంచుటకుఁగూడ శక్తి యేమున్నది? మహావేగము గలవాయువును ఆకాశమునఁ ద్రాళ్లంబట్టి కట్టనలవిగాదు. మండుచున్న యగ్ని పొగలేని సెగనుగాని బట్టఁదరముగాదు. కల్యాణీ! నాభుజములచేఁ బాలింపంబడుచున్న నిన్ను, పరాక్రమమున నిచ్చటినుండి కొనిపోఁజాలినవాఁడు ముల్లోకములందును నాకుఁ గానంబడఁడు. నీవు లంకయందు మిక్కిలియు గొప్పదయిన యీ రాజ్యమునంతయుఁ బాలించుచుండుము. †ఇఁకను నాయట్టివారును దేవతలును జంగమస్థావరములును నీకుఁ బరిచారకుల మగుదుము. నీవు నాకుఁ బట్టమహిషిగా నభిషేకజలంబులం దోఁగి, సంతోషమున నన్ను రమింపఁజేయుము. ‡నీవుమున్ను గావించిన పాపకర్మము వనవాసముచే తీఱిపోయినది. ఇఁక నీవు చక్కఁగా నాచరించిన

ఎందువలన - ఇది అధ్యాహార్యము, (మే) నాయొక్క, (యౌవనం) నీకు సేవచేయుట కనుకూలమైన ఆ యుష్యమంతయును, (అధ్రువం) స్థిరమైనది కాదో, (యతం) ఎందువలన, (అహం) నేను, (తవ) నీకు, (నా దృశః) తగినవాఁడైన, (భర్తా- విభక్తి శుశ్రూషాదివా స్వాయివ మితిభర్తా భృత్యః) భృత్యుఁడనో, (అతః) అందువలన, (మా) నన్ను (భజస్వ) భృత్యునిగాఁగైకొనుము (అవ) రక్షింపుము. అందులకై యీలంకయందు (మహాసనా-మా=లక్ష్మీ-రాజ్యలక్ష్మీ) రాజ్యలక్ష్మితోఁగూడ, (రమస్వ) క్రీడింపుము.

*ఇందులకు 'దర్శనే మాకృథా బుద్ధిం రాఘవస్య వరాననే। కాస్య శక్తిరిహాగన్తుమపి వీ తేమనోరథైః। నశక్యో వాయు రాకాశే పాశైర్బద్ధుం మహాజనః। దీప్యమానస్య వాప్యగ్నే ర్గ్రహీతుం విమలాంశిఖామ్॥ త్రయాణామపిలోకానాం న తం పశ్యామి శోభనే। విక్రమేణ నయే ద్యస్త్వాం మద్బాహుపరిపాలితామ్॥' అనిమూలము. వాయువును త్రాళ్లంగట్టుటకును అగ్నిశిఖను బట్టుటకును అలవిగానట్లు అటంపుచేతఁగాని యీలంకకు వచ్చుటకు ఎవ్వనికిని శక్యముగాదు. (రామం వినా) రామునితప్ప అని శేషము. రాముఁడుతప్ప మఱెవ్వనికిని శక్యముగాదనుట. అట్లైన నాబాహువులచేఁ బరిపాలింపఁబడుచున్న నిన్ను హరించువానిని రాముని దప్ప మఱెవ్వనిని జూడకుము అనియర్థము, రాముఁడునోరినా రాను శక్తుఁడగును; నిన్నుఁగొనిపోవను శక్తుఁడగును. కాఁబట్టి యతఁడు తా నేవచ్చి నిన్నుఁబొందఁగలఁడు. సీతో, (దర్శనే మాకృథాబుద్ధిం రాఘవస్య) రాముని ఎప్పుడు నాశునో యగి భ్రమించపడవలదు అని యర్థము.

† ఇందులకు 'లంకాయాం సుమహ ద్రాజ్య మిదం త్వ మనుపాలయ। త్వ ద్ప్రేష్యా మద్విధాశ్చైవ దేవాశ్చాపి చరాచరాః॥' అని మూలము. ఇది మొదలుగా రావణుఁడు తనకులదేవతయగు సీతాదేవిక్ తన్నును తనసొమ్మును సమర్పణము చేయుచున్నాఁడు.—(మద్విధాః) నవంటివారు నీకు పరిచారికు లగుదురనుటచే ఆత్మ సమర్పణమును, (లంకాయాం రాజ్య మనుపాలయ)లంకయందు రాజ్యము పాలింపుమనుటచే ఆత్మీయసమర్పణమును, దెలియునది.

‡ ఇందులకు, 'దుష్కృతం యత్పురా కర్మ వనవాసేన తద్గతం। యశ్చ తే సుకృతో ధర్మ స్తస్యేహ ఫల మాప్నుహి' అని మూలము వాస్తవార్థము:—(వనవాసేన)వనమునఁగా జలము-జలమధ్యమున నుండు లంకాద్వీపమున వసించువాఁడ నగు, (మాయా) అని శేషము- నాచేత, (పురా యద్దుష్కృతం కర్మ) కృతం అని శేషము-పూర్వమేదుష్కర్మము చేయఁబడినదో, (తత్ గతం) అది (నా యొక్క

ధర్మమునకు ఫలము నిచట ననుభవింపుము. *సీతా! నీవిచట నాతోఁగూడ దివ్యగంధము లగునట్టి పూమాలికలను ఉత్తమము లైనభూషణములను అనుభవింపుము. † సుశ్రోణీ! నాయన్న కుబేరునికి పుష్పక మనువిమానము గలదు, అది సూర్యునివలె ధగధగ మెఱయుచుండును. నేను భుజబలమున జయించి దానిని గయికొంటిని. ఆ విమానము ఎంతటికేని కూర్చుండుటకుఁ జాలినంత పెద్దదై రమణీయముగానుండును. దానికి సాటి వేఱెద్దియుఁ గలుగదు. సీతా! ఆ విమానమందు నన్నుఁ గూడి సుఖముగా విహరించుచుండుము. వరారోహా! తామరపలెఁ దులకించుచుఁ జూచుటకు ముద్దులు గులుకుచుండుమేలయిన నీ నెమ్మొగము దుఃఖమునఁ గంది కుంది ప్రకాశింపకున్నదే. కాన దుఃఖము వదలుమా!" అనెను. రావణుఁ డిట్లు చెప్పుచుండఁగా నాకాంతారత్నము సీత, చీరకొంగునఁ జందురునివలె సుందర మగు మొగమును గప్పుకొని కన్నీళ్లు మిక్కిలియుఁ గార్చినదయ్యె. పాపాత్ముం డగునా రాత్రిచరవిభుఁడు రావణుఁడు, ఇట్లు రాముని ధ్యానించుచు భూతముపట్టినట్లు నెఱిఁదప్పి విన్ననై చింతచే వన్నె గుంది కొంకు దలపడుచున్న సీతం జూచి ‡ 'సీతా! సిగ్గువిడిచి మఱొకనిఁ జేపట్టినచో ధర్మము

చెడునని యనుకొన్నదర్పింటివలె(త్రిసి) ఎఱించినది. (పురా మయా సుకృతో యో ధర్మః) పూర్వము నేను ఆకళ్ళగాఁ ఏ ధర్మమును జేసితినో, (తస్య ఫలం) దానిఫలమును, (తే) నీకు నివేదించుచున్నా ననుట, (అనుభవ) దానిని గయికొనుము. అని యిట తన సుకృతఫలమును సమర్పించినట్లు తెలిసికొనవది.

* ఇందులకు 'ఇమాని మాల్యాని సర్వాణి దివ్యగంధాని మైథిలి। భూషణాని చ ముఖ్యాని సేవస్వ చ మయా సహ' అని మూలము. వాక్యార్థము:—(మయా) నాచేత, (సమర్పితాని) అని శేషము - సమర్పింపఁబడిన దగుమాల్యభూషణములను, (సహ ఏకత్రైవ) ఒక్కసారిగనే, (సేవస్వ) అనుభవింపుము అనుట.

† ఇందులకు 'పుష్పకం నామ సుశ్రోణి భ్రాతుః వైశ్రవణస్య మే। విమానం సూర్యసంకాశం తరసా నిర్జితం మయా॥ విశాలం రమణీయం చ తద్విమాన మనుత్తమం। తత్ర సీతే మయా సార్ధం విహరస్వ యథాసుఖమ్' అని మూలము - వాక్యార్థము:—(మయా) నాచేత, (సమర్పితే) అని శేషము - సమర్పింపఁబడిన దగుపుష్పకమునందు, (సార్ధం) సర్వసంపద్భిః అని శేషము - సమస్తసంపదలతోఁగూడ, (విహరస్వ) విహరింపుము. అనియర్థము.

‡ ఇందులకు 'అలం వ్రీడేన వైదేహి ధర్మలోపకృతేన చ। ఆర్షోఽయం దైవనిష్యందో యస్త్వామభిగమిష్యతి' అనిమూలము - వాక్యార్థము:—(అలం వ్రీడేన) సిగ్గుచాలును - ధృత్యర్థ రక్షణవిషయమందు సిగ్గుపడదనుట - దీనివలన ధర్మలోప మేమి కలుగదనుట - ఏలననఁగా, (అయం దైవనిష్యందః) మన కిపుడు కనుగొనఁబడు దైవముచే సంపాదితమై దాసదాసభావరూపమైన యీసంబంధము, (ఆర్షః) అనాదిసిద్ధము - అనాదిగా నేను దాసుఁడను గాను నీవు స్వామినివి గాను ఈ సంబంధ మనుట, ఇట్టిసంబంధమే, (త్వామభిగమిష్యతి) నిన్నుఁ గలుగుచున్నది - క్రొత్తదియేమియుఁ గాదు. కనుక సిగ్గుపడదని భావము - మహేశ్వరతీర్థులు

నాగదుఁడు 'పరపూర్వా త్రియస్త్వన్యాః స్మృతాః ప్రోక్తాః స్వయంభువా। పునర్భూ స్త్రివిధా తాసాం స్వైరిణీ తు చతుర్విధా॥ కన్యా వాక్షతయోనిర్యా పాణిగ్రహణదూషితా। పునర్భూః ప్రథమా ప్రోక్తా పునస్సంస్కారకర్మణా॥ దేశధర్మా నవేక్ష్య స్త్రీ గురుభిర్యా ప్రదీయతే। ఉత్పన్న సాహసా సాన్యస్మై సా ద్వితీయా ప్రకీర్తితా॥ మృతే భర్తరి తు ప్రాప్తా దేవరాదీ నపాస్య యా। ఉపగచ్ఛేత్పరం కామా

లోపించునే యని సిగ్గుపడవలదు. దైవగతిచే నీకు నాతోడఁ గలుగనున్న యీ సంబంధము అధర్మముగాదు, ఋషులచే ననుమోదించి చెప్పఁబడినదియే. సుందరము లైననీచరణములను నాతలలు సోఁకి నలఁగుచనొందునట్లు పలుమాఱు మ్రొక్కితిని. నామీఁద ననుగ్రహ ముంపుమీ. నీకు నేను లోనైతిని నీ దాసుఁడ నైతిని. నేను మన్మథతాపమునఁ బొక్కుచు నా పరుషునకుఁ దగని నీచము లైనయీ మాటలం జెప్పితిని. రావణుఁ డింతవఱకు నెట్టిస్త్రీకిఁగాని తలవంచి మ్రొక్కి యెఱుఁగఁడే' అనెను. రావణుఁడు జనకరాజసుత యగుసీతతో నిట్లు చెప్పి కాలునిబారిం జిక్కి 'ఈ సీత నెట్లయినను నాది గావించుకొనవలయు' ననితలంచినవాఁడయ్యె. ఇది యేఁబదియేనవసర్గము.

సీత రావణుని నిరసించి పలుకుట. సీతను మరల నశోకవనమునకుఁ గొని పోవుట.

శోకంబునఁ గంటకుండియున్న సీత, 'రావణుఁడట్లు చెప్పినఁగివిని భయమువిడిచి, పతివ్రత పరపురుషునితోఁ జక్కఁగా మాటలాడరాదు గావున రావణునకును దనకును నడుమ తృణము నుంచుకొని రావణునిం జూచి "దశరథుఁ డనుమహారాజొక్కఁ డుండెను. అతఁడు సేతువువలె ధర్మమర్యాదను వ్యవస్థాపించువాఁడు; స్థిరుఁడు; సత్యసంధుఁడని ప్రసిద్ధిగన్నవాఁడు. అతని కుమారుఁడా రాముఁడు. అట్టి కులమును బెట్టి నది తప్పినడచునా ? రాముఁ డనునాతఁడు ధర్మాత్ముఁడు, ముల్లోకములందుఁ బ్రఖ్యాతిగన్నవాఁడు, ఆజానుబాహుఁడు, విశాలనేత్రుఁడు, సర్వలోకములకును దైవత మైనవాఁడు. అతఁడే నాపెనిమిటి; కావున నాకును దైవము. అట్టి పతిని చేపట్టినదియు తప్పినడచునా ? అతఁ డిక్ష్వాకువంశమునఁ బుట్టినవాఁడు. సింగంబునకుంబోలె నున్నతము లగుభుజశిఖరములుగలవాఁడు, మహాతేజుండు అతనికి లక్ష్మణుఁ డనుతమ్ముఁడు గలఁడు. ఆరాముఁడే తమ్మునితోఁగూడి వచ్చి, నీప్రాణములను బుచ్చుకొనఁగలఁడు.

త్సైతృతీయా ప్రకీర్తితా। ప్రాప్తా పేళోద్ధనక్రీతా ఉత్పత్తిహా [illegible] చతుర్థీ ప్రకీర్తితా॥ అక్షతయోనియైన కన్య ఒకరికి పెండ్లాడఁబడినది మఱొకరిని సంగ్రహించినది పునర్భువు అనఁబడును. ఎవ్వతె వ్యభిచారముగలదై యుండుటఁజూచి గతధర్మములవారెవ్వని దాని పద్ధతు మఱొక్కని కిత్తురోయది రెండవది; భర్తృమృతుఁడు కాఁగా మఱఁదులను నుండకైన వారిని ఇంక కామమునని మఱొకనిని బొందునది మూఁడవది; ధనముచేఁ గొనఁబడినది గాని ఉత్పత్తించినలనవైనకు 'నేను నీదాన ను' అని యొకనిని జేపట్టునది నాలుగవది. ఈసలుపురును బుషిప్రోక్తలక్షణము అందు పునర్భువు విధివాక్య వ నీవు నన్నుఁ జేకొనవచ్చునని రావణుని అభిప్రాయము-గోవిందరాజులు. స్త్రీయములను బలాత్కారమున రాక్షసవివాహము ఋషిప్రోక్తమే కావున అవిధిని నన్నుఁ జేకొనవచ్చునని రావణుని యభిప్రాయము. అయినను కన్యను బలాత్కారమున గ్రహించుటయే రాక్షసవివాహమను స్మృతి చెప్పుచున్నది; వివాహితను నట్లు గ్రహించుటనుగాదు. కాఁబట్టి యిది విమోహము ప్రాధాన్యమునుబట్టి యిట్లు రావణునిచే పొరపాటుగ చెప్పఁబడినదని గ్రహించునది-మహేశ్వరతీర్థులు.

అయితే నింతకు నూరకున్నాఁ డేమి'యందువేని? నీవు రాముని యెదుటమాత్రము నన్ను బలాత్కారమున హరించి యుండువేని యింతకు ఖరునివలె యుద్ధమున హతుఁడవై జనస్థానంబునఁ బరుండి యుందువు. భయంకరాకారులును మహాబలవంతులు నగు రాక్షసు లున్నారని చెప్పితివే. గరుత్మంతుని దెస సర్పముల విషము పసమాలునట్లు రాముని దెస వారలవీర్య మెంతమాత్రము పనికిరాదు. ఆరాముని వింటినుండి వెలువడి బంగారుచే రంగారుచుండు బాణములు, అలలు గంగాతీరమును గలఁచునట్లు నీశరీరమును దూలఁగొట్టును. రావణా! నీవు దేవతలకుఁగాని రాక్షసులకుఁగాని యవధ్యుఁడవయ్యును ఆరామునికి నీపయిని మిక్కిలి వైరము గలుగునట్లు చేసికొంటివి. కావున నీవు ప్రాణములలోనుండి యతనితూపులతాఁకును తప్పించుకొనఁ జాలవు. నీ కింక బ్రతుకవలసినదినములు మిగిలి యుండు నేని, వానిని రాముఁడే తుదముట్టించువాఁడు. యూపస్తంభంబునఁ గట్టఁబడినపశువునకు నింక జీవితాశ లేనట్లు నీకింక బ్రతుకు నాశ యెంతమాత్రము లేదు. రావణా! రాముఁడు నిన్నిపుడు రోషంబున వెలుంగు చేఁడికంటఁ జూచునేని నీవు తోడనే దగ్ధుఁడవై పరాభవమునొందుదువే. రాముఁడు ఆకాశమునుండి చంద్రుని నేలం బడవైవఁజాలును; నాశమునొందింపను జాలును. సముద్రమునంతయుఁగాని శోషిల్లఁజేయఁజాలును. అట్టి రాముఁడు తనసీత నిచ్చటినుండి కొనిపోఁగలఁ డనుట చెప్పవలయునా? నీకు ఆయువు తుదముట్టినది. నీసిరియు దూలఁగలదు. నీ బలమును గ్రుంగఁగలదు. నీ యింద్రియములు నశించును నీవు పరస్త్రీస్పర్శము చేసినపాతకమున లంకయు వైధవ్యము నొందఁగలదు. అడవియందు నన్ను నా పెనిమిటిప్రక్కను నెడఁబాపితివి. ఇట్లు దెచ్చి నాయెడల నీ వీసాహసకార్యమున కొడిగట్టితివే; ఇది నీకు సుఖము చేరదు! దుఃఖమునే కలిగించును. 'రాముఁడు దీనుఁడు తాపసుఁడు' నంటివి. నా పెనిమిటి యా రాముఁడు దైవబలముగలవాఁడు, మహాతేజస్వి; కావున నేతనపరాక్రమము నండగొని శూన్యంబగుదండకారణ్యంబున నిర్భయుఁడై యున్నాఁడు; నిన్ను వదలఁడు. ఆరాముఁడు యుద్ధమున బాణవర్షముం బరపి నీయుసయుపములందుఁ గలమదమును బలమును వీర్యమును మిసిమిటును మఱి యట్లున్నవాని నెల్లఁ గీసివేయఁగలఁడు. దైవకృతిచే భూతములకు వినాశము కనుపట్టుకాలమున మనుష్యులు కాలవశంగతులై యవును పరాకుపడి విపరీతముగా కార్యములు చేయుదురు. రాక్షసాధమా! నీవు నన్నిట్లు నిరసించితివి కావున, ఇప్పుడు నీవును నీరాక్షసులందఱును అంతఃపురజనమును వధమునుబొందునట్టి కాలము నీకు దాపరించియున్నది. యాగశాలనడుమ స్రుక్స్రువాద్యుపకరణములతోఁ గూడినదై బ్రాహ్మణులు పఠించుమంత్రంబుల పరిశుద్ధమై యుండుయాగవేదికను చండాలుఁడు కాలం ద్రొక్కఁజాలఁడుగదా. రాక్షసాధమా! ఆప్రకారమునఁ బరమధార్మికుఁ డగురాముని ధర్మపత్నియు బతివ్రతయు నగునన్నుఁ బాపిష్ఠుఁడ వగునీకు స్పృశింప నెంతమాత్రము నలవికాదు. ఎప్పుడును తామరవనమునందు రాజహంసముతోఁ గ్రీడించుచుండు

హాంసి. గడ్డితంపరలం దిరుగునీరుకాకిని కన్నెత్తియు నెట్లుచూచును? రావణా! ఈ దేహము తనంతటనే జడమైనది; మఱి చేష్టలు దక్కియుండునది. ఇట్టి దీనిని బంధించినను బంధించుము; భక్షించినను భక్షింపుము. నాకు ఈదేహమునుగాని ప్రాణమునుగాని రక్షించుకొనవలసిన దెంతమాత్రము లేదు. కాన నీ వలని భయము లేదు. నేను 'సీత పాతివ్రత్యము వీడినది' అను నపవాదమునుమాత్రము భూమియందుఁ గలిగించుట కెంతమాత్రమును సైఁపను'' అని చెప్పెను. సీత క్రోధవశమున నిట్లు పరుషోక్తులాడి యంత రావణునితో మరల నేమియు పలుకక యూరకుండెను. సీత యిట్లు పరుషముగా చెప్పినందులకు రావణుఁడు కోపవశమున మేను గగుర్పొడువ సీతం జూచి భయమును బుట్టించు వాక్యమున*"సీతా! నేను జెప్పు మాటను వినుము. ఇఁకఁ బండ్రెండు నెలలు ఎదురుచూచెదను. చిఱునగవు సొగసు గులుకుదానా! ఇంత కాలములో నీవు నన్నుఁ జేపట్టవేని యంత మఱునాటి ప్రాతఃకాలపు భోజనము నకై నిన్ను నా వంటవాండ్రు తునుకలు తునుకలుగా ఛేదింతురు'అనెను. రావణుఁడో పగవారిని ఏడిపించువాఁడు; కాన సీతతోడ నిట్లు పరుషముగాఁ జెప్పి యంత కుపితుఁడై రాక్షస స్త్రీలం జూచి, '†మాంసరక్తాహార లగు రాక్షస స్త్రీలారా! మీరలు శీఘ్రముగా వికృతము లయిన భయంకరాకారములను దాల్చి యీ సీత గర్వమును అడంతురుగాక' అనెను. మిక్కిలియు భయంకరాకృతులు గలయా రాక్షసీతతులు రావణుని మాట మాత్రమున అంగీకార సూచకముగా చేమోడ్పులు గీలించి సీతచుట్టును బరివేష్టించి నిలిచిరి. భయంకరాకారుఁ డగు రావణుఁడును భూమిని బ్రద్దలు వాఱించునట్లుం బోలె నడుగులం దాటించుచు లేచి యా స్త్రీలం జూచి'ఈ సీతను అశోకవనమునడుమఁ దీసికొనిపోయి యుంపుఁడు. అచట నీ పడఁతిని చుట్టుమీరు పరివేష్టిం

*ఇందులకు 'శృణు మైథిలి మద్వాక్యం మాసాన్ ద్వాదశ భామిని। కాలేనానేన నాభ్యేషి యది మాం చారుహాసిని। తతస్త్వాం ప్రాతరాశార్థం సూదాశ్ఛేత్స్యన్తి లేశశః' । అనిమూలము. వాస్తవార్థము.— సీతా నావాక్యమును వినుము. పండ్రెండు నెలలవఱకు గాచియుండును ఇంత కాలములో, (న అభ్యేషి) భృత్యుని అనుగ్రహించుటకై యిచటనుండుటకు అంగీకరింపవేని, (తతః) అంతట, (త్వాముద్దిశ్య) నిన్ను గూర్చి, (ప్రాతః) మఱునాఁటి వేకువనే, (ఆశార్థం) ఆశయాఁగాఁదిక్కు - దిక్కులందుండు గద్దలు మొదలైనవానికొఱకు, (సూదాః) వంటవాండ్రు, (ఛేత్స్యన్తి) నన్ను తిఱుఁగుదురు - నాయాజ్ఞ వొస్పున అని శేషము. లేదా నీవు నన్ను భృత్యుఁడుగా నంగీకరింపవేని, నేనికమీఁద జీవింపనొల్లను వంటవాండ్రతో నన్ను శస్త్రములతో ఛేదించి కాకి గద్దలు మొదలైనవానికి వేయుండని నేనే యాజ్ఞ నేయుఁగా వా రిట్లు చేయుదురని భావము.

†ఇందులకు 'శీఘ్రమేవహి రాక్షస్యో వికృతా ఘోరదర్శనాః। దర్పమస్యా వినేష్యధ్వం మాంసశోణితభోజనాః' అనిమూలము. వాస్తవార్థము.—(మాంసశోణితభోజనాః ఘోరా రాక్షస్యః) మాంసరక్తాహారలును భయంకరాకారలు నగునోరాక్షస స్త్రీలారా! మీరు శీఘ్రముగా, (అవికృతాః) అవికారరూపలై: (దర్పం వినా+ఇష్యధ్వం) (దర్పం వినా) గర్వము మాని, (అస్యాస్సమీపే) ఈమె చెంతను, (ఇష్యధ్వం) నేహార్థులై యుండఁగోరుఁడు.

చిరియుండి,రహస్యముగా దీనిని రక్షించుచుండవలయును. *ఆయశోకవనమున, మిూర లు బెదిదముగా బెదరించుచును,మిక్కిలి భయమున ప్రాణములుపోవును గాన మరలం దిన్నవిమాటలం దేర్చుచును, అడవిలోని యాడుగజమును వశమునకుం దెచ్చునట్లు ఈ సీతను వశమునకుం దెండు' అనిచెప్పెను. రావణుం డీట్లాజ్ఞాపింపంగా, ఆరాక్షస స్త్రీలు సీతను దీసికొని యశోకవనమునకుం బోయిరి అందలివృక్షములు సర్వకాల ములందును బండ్లు పండుచు పలువిధములైనపువ్వులతోను బండ్లతోను నావృత ములై యొప్పుచుండును.అందలి పక్షులును సర్వకాలములందును క్రొవ్వి కేరుచుండు ను. జనకరాజసుత యగునాసీత యారాక్షసీజనులబారిం జిక్కి, పులులనడుమం జి క్కినలేడివలెను, దుఃఖమునను భయమునను నంగములెల్ల విరవిరంబోవుచు నుండెను. †జనకరాజకుమారి యాసీత సహజముగా స్త్రీత్వమువలన భయస్వభావముగలదిగా వున, త్రాళ్లం గట్టంబడినలేడి కైవడి, మిక్కిలియు దుఃఖము గ్రమ్ముకొనంగా, ఎంతి మాత్రమును సుఖము నొందదయ్యె. అప్పుడు సీత వికృతనేత్ర లగురాక్షసస్త్రీలు మిక్కిలియు బెదరింప నచట సుఖమెంతిమాత్రమును గానదై తనకు దైవత మగు

*ఇందులకు'లత్తై(?)సాం తర్జనై ర్ఘోరైః పునస్సాంత్వైశ్చ మైథిలీం'అనిమూలము-టా. స్త్రైవార్థముః- (తర్జనైః ఘోరైః)వినా అని శేషము. ఘోర తర్జనములుమాలి సాంత్వములచేతనే వశయగావించుకొనుం డని యర్థము.

ఇటనెలి దుఃఖముచే ప్రలాపించినట్లు తో(?)చుచువాక్యములు లోకరీతి ననుసరించి చెప్పంబడిన వని తెలియునది-మహేశ్వరతీర్థులు.

† 'శీతాలక్ష్మీర్భవాన్విష్ణుః' అని మిూందను, విష్ణుపురాణమున 'రాఘవత్వేభవత్సీతా రుక్మిణీకృష్ణ జన్మని' అనియుం జెప్పంబడుటంబట్టి సీత లక్ష్మీ యవతారమేయని సిద్ధము. యుద్ధభూమిని శేషులకు మూ ర్ఛితుం డైనలక్ష్మణునిని 'హిమవాన్మన్దరో మేరుః త్రైలోక్యం వా సహామరైః।శక్యం భుజాభ్యాముద్ధ ర్తుం నసంఖ్యే భరతానుజః' అని లేపనెత్తుటకుంగూడ సమర్థుండుగాని రావణుండు ఇట్టి సీతనెట్లు బలా త్కరింపంజాలెనని యడుగవచ్చును.సీత వేదవతిగానుండిన పూర్వజన్మమున నట్లురావణునిచే బలాత్కా రమునొందునట్లు తానే సంకల్పించుకొన్నది ఉత్తరకాండమునందు 'యస్మాత్తు ధర్షితా చాహం త్వయా పాపాత్మనావనే।తస్మాత్తవవధార్థం హి ఉత్పత్స్యేహం మహీతలే'అని దేవకార్యము నిర్వహించుకొనుట కు తానే తన్నుధర్షించుట నంగీకరించినది. బిడ్డ బాకిలోపడంగా తల్లి తాను బానిపై వాత్సల్యాతి శయముచే మాటలోంబడునట్లు రావణుండు చెఱపెట్టిన దేవస్త్రీలను రక్షించుకొనుటకు తాను వానిచే చెఱంబడివచ్చుటను అనుమతించినదయ్యె నదియే సుందరకాండమున 'నాపహర్తుమహం శక్యా తస్యరా మస్యధీమతః।విధిస్తవ వధార్థాయ విహితో నాత్రసంశయః''బుద్ధిమంతుండగు రాముని భార్యను నన్ను నపహరించుట నీకలవిగాదు అయితే నీవధముకొఱకు విధి యిట్లేర్పడియున్నది గాన యిట్లు చేయంబా లితివి. ఇందుకు సందేహములేదు.' అని చెప్పంబడియున్నది. అయితే ప్రలాపాదులు ఏలచేసినదన్నచో పతిని బాసినప్పుడు పతివ్రత యిట్లే వర్తింపవలయునని తెలిపి లోకహితము జరుపుటకై యిట్లు గావిం చెనని తెలియునది-గోవిందరాజులు.

ప్రాణవల్లభుని రాముని దలంచుకొనుచు భయమును దుఃఖమును పల్లటిల్లం జేయంగా నెఱుక తప్పి మూర్ఛిల్లిన దయ్యెను. ఇది యేబదియాఱవసర్గము.

రాముఁడు మృగరూపుఁ డగుమారీచునిఁ జంపి మరలుట. మార్గమున దుశ్శకునములు. దారిని దను వచ్చు లక్ష్మణునిం జూచుట. మరల దుశ్శకునములం జూచి శోకించుచు వచ్చుట.

రాముఁడు మృగరూపమునఁ దిరుగుచున్న కామరూపి యగుమారీచుని వధించి శీఘ్రముగా తన యాశ్రమము దారింబట్టి పోయెను అతఁడు సీతను జూడఁ గోరి వేగిరమునఁ బోవుచుండఁగా, అతని వెనుక నొకనక్క భయంకరధ్వనితో నఱచెను. రాముఁడు పూర్వమే మారీచునిస్వరముచే నేమి గలుగునో యని శంక నొంది యున్నవాఁడు.మఱియు వెఱిదమై గగుర్పు బుట్టించు నట్లా నక్కయు నఱవఁగా విని మిక్కిలియు శంకితుఁ డై తనలో “నక్క యఱచుచున్న విధముఁ జూడఁగా ఏమో యశుభము కలుగు నని నాకుఁ దోఁచుచున్నది. అకటా! సీత రాక్షసులచే భక్షింపఁ బడక క్షేమముగా నుండునా! మృగరూపుఁ డై నమారీచుఁడు నాస్వరమును దెలిసి కొని యా స్వరముననే పూని ‘హా సీతా! లక్ష్మణా!’ అని బిగ్గఱగా వేసిన కేకను లక్ష్మణుఁడు విను నేని,వాఁడు నాస్వరమును విని యూరకుండఁడు,అట్లె దానిని విన్నసీతయు నిచ్చటికిఁబొమ్మని పంపక మానదు;కాన యా పడఁతిని విడిచి నన్ను వెదకుకొని శీఘ్రముగా నిచ్చటికి రాఁ గలఁడు.మారీచుఁడు బంగారుజింక యై నన్నాశ్రమమునుండి దూరము దీసికొని పోయి తుదకు నా బాణమునఁ గొట్టుపడి కూలి మరల రాక్షసుఁ డై నాఁడు;మఱియు నూరక చావక ‘అయ్యో లక్ష్మణా! హతుఁడ నై తి’నే’అని నా వలెఁగున నీమాట చెప్పినాఁడు ఈ కారణములవలన రాక్షసులందఱును జేరి సీతను జంపి వేయవలయునని కోరిరనుట నిజము. జనస్థానవాసము నిమిత్తముగా రాక్షసులతో వైరము పెట్టుకొంటిని. మహారణ్యమున నెవరు లేక యొంటిగా నున్న యా సీతా లక్ష్మణులు క్షేమముగా నుందురా ? మఱియు నిప్పుడు భయంకరము లయినదుర్నిమిత్తములుగూడఁ బెక్కులు చూపట్టుచున్నవే’ అని రాముండు చింతించెను. ఇట్లు రఘువంశ్యుఁ డారాముఁడు ఆ నక్క యఱచుట విని, మృగరూపమున మారీచుఁడు తన్నాశ్రమమునుండి తొలఁగ దెచ్చుటం జూచి, సంశయము నొందినవాఁడై యిట్లు చింతించుకొనుచు జనస్థానమునఁ దన యాశ్రమముఁ గూర్చి వచ్చుచుండెను మృగములును పక్షులును మనసున దీనము లై, దీనుఁ డైనరాముని చెంతకు వచ్చి మహాత్ముఁ డగునతనికి ప్రదక్షిణముగాఁ దిరిగి భయంకరముగాఁగూఁతలిడినవి. రాముఁడు మహాభయంకరము లైనయాదుర్నిమిత్తములను జూచి మనంబు తొందరపడ మరల వేగమున తనయాశ్రమము దారింబట్టి నడచెను. ఆ రాఘవుఁడు అందము లగుపిఱుందులు గలసీతను మహాబలవంతుఁ డగులక్ష్మణునిని

తలంచుకొనుచునే జనస్థానమున తన యాశ్రమమునకు వచ్చుచుండెను. అంత నతండు, తనయొద్దకు లక్ష్మణుండు, వన్నెదప్పి మోము వెలవెలఁబాఱ వచ్చుచుండఁగాఁ జూచెను. అట్లు చూచినపిదప, ఆ లక్ష్మణుఁడు దిగులొంది దుఃఖించుచు, తనవలెనే దిగులొంది దుఃఖముపాలం బడియున్న రామునిసమీపమునకుఁ బోయి కలిసికొనెను. అంత, అన్న యగురాముఁడు, నిర్జనంబై రాక్షసులు తిరుగుచుండునట్టియడవిలో సీత నొంటి విడిచి లక్ష్మణుఁడు వచ్చినందులకతనిని నెంతయు నిందించెను. ఆ రఘునందనుఁడు రాముఁడు లక్ష్మణుని యెడమచేతినిబట్టుకొని మొదట బిరుసుగాను తుదకు మధురముగాను నుండుపలుకులు నార్తి దోఁపఁగ 'అయ్యో' లక్ష్మణా! నీవు ఆ మన సీత నొంటిగా విడిచి యిట వచ్చితివే! ఔరా! నిందింపఁదగిన పనిచేసితివి, పోనీ! సౌమ్యా మన కిచట క్షేమమే యగునుగదా. వీరా! ఇప్పుడు నా కశుభశకునములే మిక్కిలిగాఁ గనఁబడుచుండుటను జూడఁగా అన్నివిధములను సీతను వనచరు లగురాక్షసులు అపహరించుకొనియైనను బోయి యుందురు; లేదా భక్షించియైన నుందురు. దాకు సందేహములేదు. పురుషతిలకా! జనకరాజకుమారి సీత బ్రతికి క్షేమముతో నుండుట మనము చూడఁగందుమా! ఏలనఁగా జింకకదుపులును నక్కయును పక్షులును సూర్యునిచే వెలుఁగుచుండుదిక్కు మొగమై భయంకరముగా నఱచుచున్నవి. మహాబలా! ఆ రాజకుమారికి సీతకు క్షేమముగునా యేమి? మున్ను మృగమువలెఁ దోఁచిన యారాక్షసుఁడు తన్ను వెంబడించుచున్న నన్ను మోసపుచ్చి బహుదూరము కొనిపోయి యెంతో శ్రమమున గుఱికిఁ జిక్కఁగ తుదకు నాచే హతుఁడై చచ్చుచునే రాక్షసరూపము నొందెను. ఇప్పుడు సీతను గూర్చి నామనస్సు విన్ననై శాంపు లేకున్నది. నా యెడమకన్నదరుచున్నది. కావున లక్ష్మణా! సీత రాక్షసులచే నపహరింపఁబడినదో మరణమునొందినదో మార్గమునఁ గొంపోఁబడుచున్నదో గాని యాశ్రమమునం దుండదు. ఇందులకు సందేహము లేదు' అని చెప్పెను. ఇది యేఁబదియేడవసర్గము.

రాముఁడు సీతను బడయుట సందేహమని తోఁపఁగా శోకమునఁ బ్రలాపించుట

దశరథకుమారుఁడగు రాముఁడు, శూన్యంబగుమహారణ్యమున సీతను విడిచి వచ్చి విన్ననై యున్నలక్ష్మణునిం జూచి 'లక్ష్మణా! భయంకరమైనదండకారణ్యమునకు నేను బయనమైనను నన్నుఁ బాయక వెంబడించివచ్చినదే! అట్టి సీతను విడిచి నీ విచ్చటికి వచ్చితివే! ఆ సీత యిపు డెక్కడనున్నది? నేను రాజ్యమును బోఁగొట్టుకొని దీనుఁడనై దండకారణ్యమునఁ గ్రుమ్మరుచుండఁగా నాతోడ సమానముగా ఆ దుఃఖములను దానును అనుభవించుచు నాకుఁ దోడై యున్నయాసీత, యూసన్ననినడుము గలదిన్నారి యెక్కడకేగెరా! ఎవ్వతిని విడిచి నేను ముహూర్తకాల

మైనను బ్రతుక నొల్లనో, నా ప్రాణములకుం దో డయినయాసీత, దేవకన్యవలెం దళు
కొత్తు నా సొబగులాఁడి, యెక్కడ ? లక్ష్మణా ! బంగారు వన్నెవంటి మేనిచాయ గల
యా జనకరాజకుమారి సీత లేనిచో దేవతాపతిత్వముగాని భూమండలాధిపత్య
మును గాని నే నెంతమాత్రము నొల్లను. సౌమ్యా ! నాకుఁ బ్రాణములకంటెను
నిం పయినసీత బ్రతికియున్నదే గదా ? అట్టి సీతను బాసితినేని నా కిప్పుడే ప్రాణ
ములు పోవును. కనుక నా వనవాసవ్రతమును పదునాలుగేండ్లు తుదముట్ట జరుపక
పోవుదును. ఇట్టి విపత్తికలుగమిచే నా వ్రతము పొల్లుగాఁ బోవదుగదా ? దానిని
జరిపియేతీర్తునా ? లక్ష్మణా ! సీత నశింపఁగా దానింబట్టి నేను మరణమునొంది
నీవయోధ్యకుఁ బోఁగానే * ఆ కైకేయి నిన్నుఁ జూచి తనకోర్కె యీడేఱినదై
యెంతయు హాయిగా నుండునే కదా. అట్లు పుత్రుఁడనైననేను మృతినొందఁగా
నాతల్లి కౌసల్య మిక్కిలి జాలిపడవలసినదశ నొందినదై, కొడుకుతోను దొరతనము
తోను గూడియు కోర్కెలన్నియు నొడఁగూడియు నున్నకైకను కొలువున కొలు
వఁగలదే కదా ? లక్ష్మణా ! సీత బ్రతికియుండునేని మరల నాశ్రమమునకు వత్తును.
ఆ చెలువ మేలైననడవడి గలది. అట్టిది మృతిఁబొంది యుండెనేని, యాశ్రమ మెందుకు ?
ప్రాణములనే విడుతును. లక్ష్మణా ! నే నాశ్రమమునకు రాఁగానే, సీత మొగంబున
తెలినవ్వు మొలకొత్త, నాతో మాటాడుచు నడుగురాదేని, ఓపనే బతింతును.
లక్ష్మణా ! సీత బ్రతికియున్నదేని చెప్పుము. అది బ్రతికి యున్నదా ? లేదా ? లేక
నీవు పరాకున నుండఁగా రాక్షసులు చూచి దిక్కులేకున్న సీతను భక్షించివైచిరా ?
ఆ సీత సుకుమారి; మఱి పసిది, ఎప్పుడును దుఃఖము నెఱుఁగనిది. అది నన్నెడఁబాసినం
దులకు నల్లను తల్లడిల్లి దుఃఖపడుచుండును ఇది నిజము. కపటియు మిక్కిలి దురా
త్ముఁడు నగు నారాక్షసుఁడు 'లక్ష్మణా' యని బిగ్గఱ నఱచుటచేత నీవారుఁడ నగు
నీకుఁగూడ నన్నివిధముల భయముగలిగినది. నా కంఠధ్వనివలె నున్న యారాక్షసుని
యెలుఁగు విని నీవు వచ్చితివి గావున అది సీతయు విని యుండుననియు గావుననే యు
ది భయపడి నిన్నుఁ బంపఁగా నన్నుఁజూచుటకై శీఘ్రముగా వచ్చితివనియు శంకించు
చున్నాను. అడవియందు సీత నొంటిగావిడిచి వచ్చితివి గావున అన్నివిధముల నీవు చా
లఁ గష్టముగావించితివి. క్రూరు లగు రాక్షసులకు మనపై పగదీర్చుకొనుట కవకాశము
లేకుండినది. ఇప్పుడు నీవు అవకాశమును గలిగించితివే. రాక్షసులు, నేను ఖరునివధించుట
చేత చాల దుఃఖితులై యున్నారు. భయంకరాకారులగువారు, ఆదుఃఖమునుబట్టియు,
అందును మాంసాహారులు గావునను, సీతను వధించియుందురు. ఇందులకు సంశయము
లేదు. శత్రుసూదనా! నే నన్ని విధముల నిప్పుడే వ్యసనములో మునిఁగితిని. ఏమి చేయఁ
గలను. ఇట్టి వ్యసనమున మునుఁగవలయునని విధి యున్నదని తలఁచుచున్నాను' అనెను.

* రామునకు, తాను నిలించుటకే కైక తన్ను వనమునకుఁ బంపిన దనునట్టి పోయియున్న మనస్సునందు కొ
ష్పుడు మన్నది. అది యిట్టిపారవశ్యమునందు అవశమై బయలుపడెనని తెలియునది

రాముఁడిట్లు సుందరను లగుపిఱుందులు గలసీతనే తలఁచుకొనుచు లక్ష్మణునితోఁ గూడ వేగముగా జనస్థానమునకుఁ బోయెను. ఇట్లావీరుఁడు రాముఁడు ఆర్తరూపుఁడగు తన తమ్మునిని నిందించుచు, ఆఁకలివలనను బహుదూరము పోయి వచ్చిన శ్రమమునలనను, దప్పి వలనను, నిట్టూర్పులు పుచ్చుచు, నో రెండ మొగము వెలవెలఁబొఱ తనయాశ్రమము సమీపమునకుఁ బోయి యచ్చట సీతంగానక యంత నాశ్రమముఁ జొచ్చి యచ్చటను సీతం గానక సీత విహరించు కొన్నిస్థలంబులందును బోయి యచ్చట నున్నక్రీడాస్థానమున ఇది యిట్టిది అట్టిదని చెప్పుచు మేనుగగుర్పొడువ సీతం గానక మిక్కిలియు దుఃఖితుఁడయ్యె. ఇది యేఁబది యెనిమిదవ సర్గము.

{*రాముఁడు సీతను గానక యాశ్రమము విడిచివచ్చినకారణమును లక్ష్మణు నడుగుట. లక్ష్మణుఁ డావృత్తాంతమును జెప్పుట.}

అంత నా రఘునందనుఁడు రాముఁడు, ఆశ్రమమునుండి వచ్చి మిక్కిలి దుఃఖమునఁ దల్లడిల్లుచున్న లక్ష్మణుని జారిపడుమంజూచి మరల నతనితో 'నేను నీవు గావుగా నున్నాఁడవే; కాని యేమి' యనునమ్మికతో సీతను వనమున విడిచి పోయియుండఁగా, నీ వాపడఁతిని విడిచి యెందుకు వచ్చితివి? లక్ష్మణా! సీత నడవిలో విడిచివచ్చిన నిన్నుఁ జూడఁగానే, సీతకే మో యనిసంశయము గలిగియుండు నను జంకునొందె, నామనస్సు వాస్తవముగా మిక్కిలియు వ్యథనొందినది లక్ష్మణా! సీతను విడిచివచ్చుచున్న నిన్ను దారిలో దూరమునుండి చూచినంతనే నాయెడమకన్నును ఎడమబుజమును, నడిఱొమ్మును అదరుచున్నవి!' అనెను. ఇట్లు రాముఁడు చెప్పఁగా, శుభలక్ష్మణుఁడౌ సుమిత్రాపుత్త్రుఁడు లక్ష్మణుఁడు, సీత యాడినమాటలకు పట్టదుఃఖముతోఁ గూడ, తగనిపని చేసితినని రాముఁడన్నమాటలకు మఱియు దుఃఖము పయికొన్నవాఁడై యన్నతో 'నేనై, సీతను అచ్చట విడిచి యిట వచ్చినవాఁడను గాను. మిక్కిలి క్రూరములైన మాటలాడి, ఆయమయే పొమ్మని తొందరపెట్టఁగా నీయొద్ద కిచ్చటికి వచ్చితినిగాని వేఱుగాదు. 'అయ్యో! సీతా! లక్ష్మణా!' అనియు 'రక్షింపుము' అనియు నీవు చెప్పినట్లు నీ యెలుఁగున నారాక్షసుఁ డఱచినవాక్యమును సీత చెవిసోఁకెను. ఆ యేడ్పుగొంతును విన్నంతనే యాసీత నీయందలి నెయ్యముచేత నీకేమో విపత్తు కలిగెనని భయమున నంగములు విరవిరిఁబోవ రోదనము సేయుచు, నీయొద్దకు 'పొమ్ము పొమ్ము' అని బలవంత పెట్టెను. అట్లాయమ, మాటికి నన్నుఁ బొమ్మని ప్రేరింపుచుండఁగా నేను, నీ నీర్యమెదిరింపరానిదనియు, నీకు దీనత్వము గలుగదనియును దృఢవిశ్వాసము గలవాఁడ నగుటచే, ఆబిడంజూచి 'రామునకు భయముగలిగించునంతటి రాక్షసుని నేను జూడనే లేదు. నీవు ఊఱటగా నుండుము. ఇది రాముని యఱపుగాదు; ఎవ్వఁడో యిట్లు అఱచినాఁడు. రాముఁడు, దేవతలనైనను భయసు

---

* పూర్వసర్గమున సంగ్రహముగాఁ జెప్పఁబడినవిషయములే యీసర్గమున సవిస్తరముగాఁ జెప్పఁబడినవి.

గలిగినప్పుడు రక్షించునట్టివాఁడు. 'సీతా! రక్షింపుము' అనునీమాటమహాకులమునం బుట్టినవారునకు నిందితంబును, అందును ఆపత్కాలమున ఆఁడుదానిం బిలుచుటచే అతినీచమును నగు. ఇట్టిది రాముఁ డెట్లు చెప్పును? కల్యాణీ! ఎవ్వఁడో యొక రాక్షసుఁడు, ఏదో యొక ప్రయోజనము నుద్దేశించి, నా యన్న కంఠస్వరమువంటి యెలుంగు గయికొని 'రక్షింపుము రక్షింపుము' అని యఱచినాఁడే కాని వేఱు కాదు 'లక్ష్మణా! నన్ను రక్షింపుము' అని చెప్పిన వాక్యమున ధ్వనిమాత్రము వేఱువిధముగా నుండినది. కాఁబట్టి యీవిశేషమును బరిశోధింపఁగా నది రామధ్వని యే కాదు. కాన నినుబోఁటికిట్లు దుఃఖింపఁగూడ తగదు; కుత్సిత స్త్రీలకే యిట్లు దగును. చాలును; విలవిలఁబోనకు. నన్నుఁబంపుటకై తహతహపడక నెమ్మది నుండుము. యుద్ధమున రాముని గెలువఁజాలినట్టి పురుషుఁడు మూఁడులోకములం దెచ్చటఁగాని యిదివఱకుఁ బుట్టినది లేదు. ఇంకఁ బుట్టుటయు లేదు. దేవేంద్రుని పురస్కరించుకొని దేవతలందఱును సైన త్తీసచ్చినను యుద్ధమున రాముని జయింపఁజాలరు." అని చెప్పితిని. ఇట్లు నేను చెప్పఁగా సీత, బుద్ధి కలంగి యుక్తాయుక్తము దెలియక కన్నీళ్లు విడుచుచు నొవ్వఁడింపుమాటల నన్నుఁ జూచి 'అన్న యెట్లో నాశము నొందినంత నన్నుఁ బొందవలయునని నీవు నా యందు మిక్కిలియు పాపపుఁదలంపు నుంచియున్నావు. ఊరక పెట్టెదలంపు నుంపవచ్చునే కాని నీవేమో నన్నుఁ బొందఁజాలవు ఇట్లు రాముఁడు బిగ్గఱఁగా నఱచుచున్నను, అతనియొద్దకుఁ బోకున్నావే! కావున భరతుఁడు సంకేతము చేసి పంపఁగా తెలిసి చూచి రాముని జంపవలయునని యతని వెంబడి వచ్చియున్నావు కాని వేఱు కాదు. నీవు పగవాఁడవు. కపటవేషము చేసికొని యున్నాఁడవు. నాకొఱకై రాముని వెంబడించి వచ్చుచున్నాఁడవు. కాని రామునియందు సందు వెదకుచున్నావు. ఇప్పుడది దొరికినదిగాన ముసుపటివలె నాపనికిఁ బోయి తోడుపడకున్నావు' అని చెప్పెను. సీత యిట్లు చెప్పఁగా నేను తొంగసిఁడి కన్ను లెఱ్ఱఁబాఱ కోపంబున పెదవులదుర, ఆశ్రమము వెడలి నిన్నుఁగూర్కొని వచ్చితిని' అనెను. లక్ష్మణుఁ డిట్లు చెప్పుచుండఁగా రాముఁడు సగలం బొగులుచు మై మఱచి యతనితో 'సౌమ్యా! సీతను విడిచి నీవు వచ్చుట మిక్కిలి యొప్పొక్కదు. నేను రాక్షసులను వారించుటయందు సమర్థుఁడనని నీ వెఱింగియు సీత యీ కోపవాక్యములాడినంతకు దానిని విడిచి బయలు వెడలితివే! నీవు సీతను విడిచివచ్చినందులకు నిన్నుఁ జూడ నాకు సంతోషము కలుగలేదు. స్త్రీ వివేకము లేనిది. అందును కోపము నొందినది. అది యేమో పరుషముగాఁ జెప్పితే అంతమాత్రమున దానిని విడిచి వచ్చితివే ఇది యెంతమాత్రము యుక్తముగాదు. సీత యిట్లుని ప్రేరేపింపఁగా యాఁడుది చెప్పినదని యోర్చుకొనవలెను. ఓర్పు లేనివాఁడు మఱుఁగుననున్న సాగసి కాచుచుండవలెను; కాని యది బలవంత పెట్టినంతనే కోపమునొరిం జిక్కి నా యాజ్ఞను జేయవైతివి. అన్ని విధములఁ జూచినను ఇది నీమీఁద గొప్ప యపనీతి.

ఎవ్వఁడు మృగరూపము దాల్చి వంచించి నన్నాశ్రమమునుండి దవ్వుగ తోలుకొనిపోయినాఁడో యా రాక్షసుఁ డిదిగో నా బాణముచేఁ ద్రెళ్లి నేలంబడియున్నాఁడు. నేను వింటియందు సలీలముగా బాణముఁగూర్చి యాకర్షించి యవలీల నేయఁగా వాఁడు దానిచేఁ గొట్టుపడి మృగదేహమును వదలి, బాహుపురులతో నొప్పుచున్న రాక్షసరూపము నొందెను. అప్పుడు నా బాణమునఁ గొట్టుపడఁగానే యా రాక్షసుఁడు ఆర్తస్వరమున నా యెలుఁగు గయికొని బహుదూరము చక్కఁగా వినవచ్చునట్లు మిక్కిలి జెడిదమయిన యామాట నఱచినాఁడు దానిని విని నీవు సీతను దిగవిడిచి వచ్చితివి' అనెను. ఇది యేఁబది తొమ్మిదవ సర్గము.

— ⁂ —

రాముఁ డాశ్రమంబున సీతనుగానక దుఃఖించుట.

అట్లు రాముఁ డాశ్రమమునకు వచ్చుచుండఁగా *అతని యెడమకంటి క్రింది ఱెప్ప మిక్కిలియు నదిరినది. అతనివడఁ దొట్రుపడెను. దేహమునందు వడఁకును పుట్టెను అతఁడు మాటిమాటికిని దుర్నిమిత్తము లెచ్చుగా సగపడుటంజూచి 'సీత క్షేమముగ నుండునా' యని యనుకొనెను. అంత సీతం జూడఁవలయునని యువ్విళ్లూరుచు మిక్కిలి వేగమున నడచి యాశ్రమమునకుఁబోయి యందు గృహమున సీత లేకయుండుటం జూచి యుల్లము మిక్కిలి పల్లటిల్లినవాఁడయ్యె. రాముఁడు వేగమున నెగురు వానింబోలె నవయవము లిటునటు విదుర్చుచు,పర్ణశాలయందచ్చటచ్చట సీత యుండుపట్టిస్థానముల నన్నింటినిం గలయఁజూచెను. ఆపర్ణశాల యపుడు సీత లేకుండుటచే మంచుకాలమున సిరినూలి దూలి యున్న తామరకొలంకువలె, రామునకుఁ జూపట్టెను. అయ్యాశ్రమమున వృక్షములందు హీనస్వరములతో తుమ్మెదలు రోదనలు సేయుచుండఁగా, అది రోదనముసేయుచున్నట్లు చూపట్టుచు,సిరి సెంపుదూలి,కలఁగి నలంగి, వనదేవతలచే విడువంబడియు నుండెను. అందు సీత రావణునకుఁ దెచ్చినవైపుటచే కృష్ణాజినమును దర్భలును తమ యెప్పటిచోట లేక వైచినచోట చెల్లచెదరుగాఁ బడియుండెను. రావణుఁడుపట్టికొన్నప్పుడు సీత వెనఁగుచు ముని బ్రసినిని, చాపను బట్టుకొనఁగా అవి తాఱుమాఱై యుండెను. ఇట్లు చిన్నె వన్నెకుంది శూన్యమై యున్న తనస్థానమును జూచి రాముఁడు 'సీత భయశీలురాలు,అది యెవరిచేనైన నపహరింపఁబడినదో! మరణము నొందినదో! మఱి యాదృచ్ఛికముగాఁ గానరాకున్నదో! భక్షింపఁబడినదో! లేక యెందేని నేమకకు మఱఁగియున్నదో! ఈదేని యెవ్వరును లేకుండుటచే భయపడి గూఢముగా వనమునకే పోయియున్నదో! సీత పువ్వులనుగోయనో పండ్లను దేరనో పోయియుండునా! లేక స్నానార్థము తామరకొలనునకే పోయినదో! లేక జలము తెచ్చుటకు నదికే పోయెనో!' అని మాటిమాటికి విలపించెను. రాముం డెంతో ప్రయత్న

* కంటిక్రింది ఱెప్ప యదరుటయు, అడుగులు తొట్రుపడుటయు, దేహమున వడఁకుపుట్టుటయు అశుభశకునములని తెలియునది.

పడి వెదకుచున్నను నరణ్యమునం బ్రియురాలిం గానఁడయ్యె. *అతఁడు శోకమునం గన్నులెఱ్ఱఁబాఱ, ఆశోకమువలన పిచ్చిగొన్నవానివలె చూపట్టెను. రాముఁడొక చెట్టునుండి చెట్టునకు, కొండనుండి కొండకును, నదమునుండి మఱొకనదికిని, పరుగిడుచును విలపించుచును శోకం బనుకలుషసముద్రమున మునింగినవాఁడయ్యె. అట్లతఁడు ఒక్కొక్కవృక్షముకడకుం బోవుచు 'కదంబవృక్షమా! నా ప్రియురాలు సీత యనునొకానొకతెని నీవుచూచితివా? ఆచెలునకు కడిమిపువ్వులయందుఁ బ్రీతి; కనుక నీకడకు రాఁగా చూచియుండవచ్చును. మఱి దానిమొగము సొగసుగానుండు ను. నీ వెఱుఁగుదువేని అది యెక్కడనున్నదో నాకుఁ జెప్పుమా. బిల్వమా!నుసుఁజిగు

*ఇందులకు 'శోకరక్తేక్షణశ్శోకా దున్మత్త ఇవలక్ష్యతే। వృక్షా ద్వృక్షం ప్రధావన్ స గిరేశ్చాద్రిం నదాన్నదీం। బభూవవిలపన్ రామ శ్శోకార్ణవపరిప్లుతః' అనిమూలము. ఇచ్చట ఇవశబ్దము శ్లోకమునం దంతటను 'శోకరక్తేక్షణఇవ శోకాదున్మత్తఇవ శోకార్ణవపతితఇవ విలపన్నివ శోకార్ణవపరిప్లుతఇవ లక్ష్యతే' అని సంబంధింపఁజేయవలయును. రాముఁడిట్లు వాస్తవముగా శోకాదులు గలవాఁడు కాఁడు. కావుననే సీత కెందరైనవారిం గూర్చి విలాపాదులుసేయుటయు సీతనువెదకునప్పుడు వృక్షములను మృగాదులను సీతక్కైయడుగుట మొదలైనవియు సర్వము రాముఁడు లోకశిక్షార్థముగా నటించినాఁడని తెలుపుకొఱకే సర్వజ్ఞం డగువాల్మీకి 'ఉన్మత్త ఇవ' 'లక్ష్యతే ఇవ' ఇత్యాదులయందు, అచ్చటచ్చట ఇవశబ్దమును బ్రయోగించియున్నాఁడు. కావుననే శ్రుతులును 'రక్షోఘ్నేన వపుషా ద్వితీయేన సమక్షం। సైషా రామకథా శ్రౌతా యాజిభిః। శ్రౌ త్రాపనే కృపణవద్విప్రియయా వియుక్తః। స్త్రీసంగినాం గతి మితి ప్రథయంశ్చచార॥ మర్త్యావతారస్త్విహ మర్త్యశిక్షణం। రక్షోవధాయైవ న కేవలం విభోః। కుతోఽన్యథా స్యాద్రమతః స్వ ఆత్మని సీతాకృతాని వ్యసనానీశ్వరస్య। స వై న ఆత్మా ఆత్మవతా మధీశ్వరో న స్త్రీకృతం కశ్మలమశ్నువీత న లక్ష్మణం చాపి విహాతు మర్హతి' 'రాముఁడు నాథముఁ డగుమారీచుఁడు రాముఁడొసుటచేనప్పుడు అరణ్యమునందు తోడేలువలె సీతను తోడ్కొనిపోఁగా, అంత రాముఁడు ప్రియురాలిని కాపాడీనునివలె విప్పుటితోఁగూడ 'స్త్రీసంగము గలవారిగతి యిట్లు' అని ప్రకటించువాఁడై, యరణ్యమునఁ దిరిగెను. ఆవిభుఁడు భూలోకమున మనుష్యుఁడై యవతరించుట రాక్షసవధముకొఱకే కాదు, మనుష్యుల కాయావిషయములు గలుగుటవలన నెగడు అట్లగాగా ని తనయాత్మస్వరూపమునందే రమించుచుండు నీశ్వరునికి సీతవలన వ్యసనములు గలుగుటయెట్లు? ఆత్మవంతుల కెల్ల నధీశ్వరుఁడును పరమాత్మయు భగవంతుఁడునగు నా రాముఁడు స్త్రీకృతములగు దుఃఖములకు లోనగువాఁడు గాఁడు. కాన స్త్రీవలనఁ గలిగినకాలుష్యమును బొందఁడు. లక్ష్మణుని విడువఁగోరినట్టియు లేదు' అని చెప్పియున్నారు. అట్లె పాద్మపురాణము నందును విష్ణువు 'అహం దాశరథిర్భూత్వా హత్వా రావణ మాహవే। శ్రీమద్రామాయణాంగే స్మిన్ సర్వజ్ఞత్వం ప్రియతే మయా। త్రిత కాంతా న కర్తవ్యా సర్వజ్ఞేనాపి మాయయా। పశ్యా మానుషం రక్షో మనుష్యం మే మమ వేత్స్యతి। అన్యథా తస్య సామానం నభవే ద్వ్యత్యయం చిత్' 'నేను దశరథునికి పుత్రుఁడనై పుట్టి రావణుని యుద్ధమునఁ జంపెదను. నేను సర్వజ్ఞుఁడనయ్యును ఈరామావతారమందు నా మాయనుగొని అజ్ఞానివలె కార్యములు చేయుదును. ఈవిషయమై సందేహపడవలసినది లేదు. రావణుఁడు నాచాయ చేత మా

రాకునంటి నెమ్మేను గలిగి పచ్చపట్టువలువ గట్టినదై బిల్వఫలములవంటి పాలిండ్లు గల సీతను జూచియుందువేని, యెచ్చటనున్నదో చెప్పుము. అటులుగాదేని, అర్జునవృక్షమా! నీయందు మిక్కిలి ప్రీతిగలదిగాన దానిసంగతి నీకుఁ దెలిసియుండును. కాన నీవైనం జెప్పుము. భయశీలురా లాజనకరాజపుత్త్రి బ్రతికియున్నదా లేదా? ఈ కకుభవృక్షము సీతను జూచియుండును. కావుననే చిగుళ్లతోను బువ్వులతోను బ్రకాశించుచున్నది. కనుక దీనికి తనవంటితొడలు గలసీతసంగతి స్పష్టముగాఁ దెలిసియుండును. ఈతిలకవృక్షము తావున తుమ్మెదలగీతములతో నొప్పుచున్నది. కాబట్టి యిది మేటివృక్షము. అందును సీత,తిలకమునందు ప్రీతిగలది కావున దీనికి సీతసంగతి చక్కఁగాఁ దెలిసియుండును. అశోకవృక్షమా! నీ వెప్పుడును శోకమును బోఁగొట్టుదువు. శోకమున మనస్సు పల్లటిల్లియున్న నాకు, నాప్రియురాలిం జూపి శీఘ్రము నన్నును శోకము లేనివానిగాఁ జేయుమీ. తాలవృక్షమా! పండినతాలఫలములవంటి గుబ్బచన్నులు గలసీతను నీవు చూచియుందువేని,నాయందు నీకు దయగలపక్షమున,సుందరములగువిఱుందులు గలయామెయెందు యెచటనున్నదో చెప్పుము.జంబూవృక్షమా!నీవు సీతను జూచియుందువేనిఁ జెప్పుము. నీ జంబూఫలములవలెనె నిద్దమై నిగనిగలాడుచుండు ననుమేనుగలది, నాప్రియురాలు. ఈచిన్నెచే నీవు దానిని దెలిసియుందువేని జంకువిడిచి నాకుఁ జెప్పుము. కర్ణికారవృక్షమా! నీ విపుడు మంచిపువ్వులచే మిక్కిలియు, శోభా! నివ్వటిల్లుచున్నావు. పతివ్రత యగునాప్రియురాలు నీ పువ్వులమీఁద మిక్కిలి మక్కువగలది. కాన నీయొద్దకు వచ్చియుండవచ్చును. దానిని జూచియుందువేని యెచ్చటనున్నదో చెప్పుము' అని చెట్టుచెట్టునకుఁ బోయి సీతనడిగెను. మహాయశుం డగునారాముఁడు మామిళ్లను, కడపచెట్లను, పెద్దమద్దిచెట్లను, పనసలను, గోరంటచెట్లను, చండ్రచెట్లను, దానిమ్మచెట్లను, వేగిసచెట్లను, మల్లెలను, పువ్వుగురివెందలను, సంపెగచెట్లను, అట్లే మొగిలిపొదరులను, జూచ్చి పోయి వానింజూచి సీతి నడుగుచు వనంబున నలుగడలఁ ద్రిమ్మరుచు చిత్తభ్రమము గలవానివలె చూపట్టుచుండెను. మఱల రాముఁడు మృగములదెసఁ జూచి 'మృగమా! ఈపృశిను లెంత

హితుండై నన్ను మనుష్యునిగాఁ జూచును మఱియొకవిధమున నాకెప్పటికిని మరణముగాని కలుగదు' అని చెప్పియున్నాఁడు; మఱియు బహువిధదుఃఖప్రలాపాదులు గేహాదులయందు ఆత్మబుద్ధిసేయుటవలన నే కలుగుచున్నవి. అట్టిబుద్ధికిమూలము అజ్ఞానము.అట్టియజ్ఞానమీశ్వరునకుఁగలుగదు. మఱియు సచ్చిదానందఘనవిగ్రహుండును, పరమాత్ముండును, శ్రీరామరూపుఁడును,బూయాధిష్ఠాతయు నగుపరమేశ్వరుఁడు తాను జేయులీలలు వినుటవలన సర్వలోకులకును ముక్తినొసంగుకొఱకు మనుష్యరూపమున నవతరించినాఁడు గాన నట్టివానికి తనంతటఁ గాకపోయినమఱ్ఱునఖాపాదులవలనవైనను అజ్ఞానము, మిక్కిలిగాఁ నున్నను లేశమైనను,కలుగునని చెప్పుట కలుగదు. కనుక శ్రీరాముఁడు ఇట్టివిలాపంబు లెల్ల అజ్ఞానమువలనఁ గాక లోకశిక్షార్థమే కావించినాఁడని తెలియునది. తక్కినయెడల నట్టిపట్టులం దీరీతినే యర్థమును అనుసంధింపవలయును.-మహేశ్వరతీర్థులు.

యడిగినను జెప్పనవ్యో. అవి నొఱుఁగకున్నను, నినుంబోలు జింకపిల్లవంటి కన్నులు గలసీతను నీవెఱింగియుందువు. జింకపిల్లలవలె బెళుకుచూపులు గలదిగాన నా ప్రియురాలును లేళ్లతోఁ గూడియుండును. గజములలో నెల్ల మేటివైన యో గజరాజమా! నీ తొండమువలెనే నా ప్రియురాలి తొడ లుండును. అట్టి చిన్నదానిని నీ వొకవేళ చూచియుందువేని నాకుఁ జెప్పుము. శార్దూలమా! దానిసంగతి నీకుఁ దెలిసియుండునని తలంచెదను. చంద్రబింబమువంటి మొగము గల నా ప్రియురాలిసంగతి యిన్నిగములు భయమున నాకుఁ జెప్పవయ్యె. నీవు భయపడవు గాన నట్టిభయము లేక నా ప్రియురాలిని జూచితివేని నిశ్చయముగా నాకుఁ జెప్పుము. ప్రియురాలా! [illegible] చేసితివా? దూరమున నిన్నుఁ జూచితిని. ఇఁక నిలువుము. వృక్షములచే నిన్ను నీవు [illegible] చేసికొని మఱుఁగున నాతో మాటాడవేల నేఁ [illegible] నా! నిలు నిలు [illegible] నీవు నాయందు [illegible] ఇంతగా నవ్వులాటదానవు కావే ఇప్పుడేల నన్నిట్లు పేక్షించి యూరకుందువు. సరిసర్లి నీ! నీవు పరుగెత్తుచున్నను నీ పచ్చచీరచేతనే నిన్ను గుర్తించి [illegible] నిన్నుఁ జూచితిని. నాయందు నీకు మంచిమనస్సు గలదేని, పరుగెత్తకు [illegible] [illegible] నిలుకు నాసీవి [illegible] [illegible] [illegible] [illegible] యుందువు. [illegible] దేని, ఇట్లు దుఃఖమున [illegible] [illegible] నన్ను ఉపేక్షించి యుండవొప్పదు. కావున, నేను లేనప్పుడు [illegible] [illegible] నా ప్రియురాలిని [illegible] [illegible] భక్షించి యుందురు. ఇది స్పష్టము. [illegible] [illegible] [illegible] [illegible] నాతో [illegible] [illegible] [illegible] [illegible] నా ప్రియురాలిని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రాక్షసులు భక్షించియుందురు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అనీతిని, రాక్షసులు భక్షించి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రాక్షసులు [illegible] [illegible] హా! లక్ష్మణా! [illegible] ప్రియురాలిని [illegible] [illegible] నా ప్రియురాలి [illegible] అయ్యో సీతా! [illegible] [illegible] రాముఁ డిట్లు విలపించుచు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సీతపోలిక యొంతమాత్రము లేనివానినిగూడ సీతయని భ్రమించుచు, మ



741 రాముఁడు సీతనుగానక లక్ష్మణుని 'సీత యెక్కడ' నని యడుగుట

యొక్కచో సీతపోల్కి గలతీఁగలు మొదలైనవానిం జూచి యాపోలికిబలిమివలన సీత యని భ్రమియించుచును, ఇంకొకచోఁ బ్రియురాలిని వెదకుటందాసక్తుఁడై మత్తుఁగొన్నవానివలె మార్గామార్గవివేకము లేక పరిభ్రమించుచును, ఉండెను. రాముం డట్లు మనస్సు నిలుకడలేక యొకచోటను గాలూనక చిన్నయడవులను బెద్దయరణ్యములను నదులను పర్వతములను, సెలయేళ్లను నతివేగమున నొకచోనుండి మఱొకటికిఁ దిరుగుచుండెను. రాముం డట్లు మిక్కిలి విశాలమైనయా దట్టంపుమహారణ్యంబునొంది యంతటను మాటిమాటికిఁ జుట్టితిరిగి సీతం గానక సీత దొరకు ననియాశ గలుగనివాఁడై మరలఁ దనప్రియురాలిని వెదకుటకై మిక్కిలియు శ్రమము పుచ్చుకొన్నవాఁడయ్యె. ఇది యఱువదియొకసర్గము.

రాముఁడు సీతనుగానక పలవించుట. లక్ష్మణుం డూఱడించుట.

దశరథకుమారుఁడు రాముఁడు సీత లేనందునఁ బాడుపడియున్న యాశ్రమమును, శూన్యమైయున్న పర్ణశాలను, చెల్లచెదరైయున్న యాసనములను జూచి యంతటను వెదకి యచ్చట సీతం గానక 'సీతా!' యని పేరుకొని బిగ్గఱగా నఱచి యార్తి పట్టలేక లిని చేతులు పిసికికొని 'లక్ష్మణా! సీత యెక్కడ? ఇక్కడనుండి యెచ్చటికిఁ బోయినది లేక, లక్ష్మణా! ఎవ్వఁడపహరించినాఁడు? లేక ఎవ్వఁడు భక్షించివేసినాఁడు? సీతా! నీవు చెట్టుమఱుఁగున దాఁగి నన్ను 'నేను దాఁగియుండఁగా నీవు తెలిసి పట్టలేకపోతివి' అని నవ్వులాటఁబెట్టఁ గోరుదువేని, యింక నీ నవ్వులాట చాలును. నేను మిక్కిలి దుఃఖితుఁడనై యున్నానే. నాయొద్దకు రమ్ము. సీతా! సౌమ్యురాలా! బహుకాలము లాలించుచుండుటం జేసి నీపట్ల జంకునూలి నుఱిఁగి యుండు నీ జింకపిల్ల లిప్పుడు నీవు లేకుండుటచేఁ గన్నుల నీళ్లుగాఱ నిన్నే చింతించుకొనుచున్నది. లక్ష్మణా! నేను సీతను విడిచి బ్రతుకఁజాలనుగదా! సీతాపహరణము వలనఁ గలిగినమహాదుఃఖమువలన నేను మృతిఁబొందఁగా నన్ను స్వర్గమున నా తండ్రి దశరథమహారాజు చూడఁగలఁడు. ఇది నిశ్చయము. పరలోకమున నాతండ్రి నన్నుఁ జూచి 'నే నాజ్ఞ సేయఁగా నీవు నాయాజ్ఞచొప్పున పదునాలుగు సంవత్సరములు వనవాసము గావించెదనని ప్రతిజ్ఞ సేసి యాగడువుకాలము నిండకుండఁ బూర్వమే, యిచ్చటికి నాయొద్దికెట్లువచ్చితివి? నీవు విచ్చలవిడిగా నడచుకొను వాఁడవు. దుర్జనుఁడవు. అబద్ధ మాడువాఁడవు. ఇసీ పో' అని నిందించునే. సందేహము లేదు. సుందరములైన పిఱుందులును సన్నని కౌనునుగలిగి వెలుఁగుచుందువుగదే! సీతా! పరవశుండును, మిక్కిలి దుఃఖితుఁడును, దీనుండునై, మనోరథము భంగమొందియున్న నన్ను, కపటాచారుని కీర్తి విడుచునట్లు, విడిచిపెట్టి నీ వెచ్చటికిఁ బోవుచున్నావు. బాలింబడి నన్ను విడిచి పోదువే? నిన్ను విడిచి నిమిషమేని జీవించియుండఁజాలనే. ప్రాణములు విడిచెదను' అని రాముండు పలవించెను. రాముఁడు సీతం జూడ నువ్వి

ఘూరుచు మిక్కిలి దుఃఖమునఁ బల్లటిల్లుచు నింత విలపించియు సీత గానరాదయ్యె. లక్ష్మణుఁ డట్లు, పెనుబురదలోఁ బడి నవయుచున్న యేనుఁగువలె సీతంగానక దుఃఖసముద్రంబున మునుంగుచున్న దశరథకుమారుని రామునిం జూచి మిక్కిలియు నతని హితముఁగోరి 'మహాబాహూ! నీవు శూరుండవు. దుఃఖింపకుము, నేను సీతాదేవిని వెదకఁ బ్రయత్నించెదను. నీవును నాతోఁగూడఁ బ్రయత్నముసేయుము. ఈయడవి, గుహలవంటి పెనుఁబొదరిండ్లు పెక్కులు గలది. కావున సీత యిం దెందేనియు నుండనచ్చును. సీత, అడవులం దిరుగుటయందు మిక్కిలి ప్రియముగలది. జలములందు క్రీడించుటకును మిక్కిలి పిచ్చిగలది. కావున, ఆయమ వనములోనికిఁ బోయియుండును. లేక చక్కఁగాఁ బుష్పించియున్న తామరకొలంకునకుఁగాని పోయియుండును. సీత, జలకమాడుటకై, చేఁపలుచేరలాడ, ప్రబ్బలితీఁగ లల్లిబిల్లిగాఁ బెనఁగియున్న నదికిఁ బోయిరో, నవ్వుటాలకుఁగా వనమునం దొక్కచో డాఁగిరో, యుండును. పురుషతిలకా! సీత మనల భయపెట్టఁగోరిరో, లేక మన సామర్థ్యము నెఱుఁగఁదలంచిరో, వనమునం దొక్కచో నెందేని డాఁగియుండును. శ్రీమంతుఁడా! ఆమెను వెదకుటకు శీఘ్రముగాఁ బ్రయత్నింతము రామా! నీ కిష్టమ్ముండు నేని, సీత యుండుచోటు దెలియుటకై యీవనమంతయు వెదకుదము. మనమున దుఃఖ ముంచుకోనకుము' అనెను. రాముఁడు స్నేహమున లక్ష్మణుఁడు చెప్పినమాటల విని, మనస్సున సమాధానము నొంది లక్ష్మణునితోఁగూడ సీతను వెదక నారంభించెను. దశరథకుమారు లారామలక్ష్మణులు అరణ్యములను, పర్వతములను, నదులను, గొలఁకులును అంతటను సీతను వెదకిరి ఆ రామ లక్ష్మణులు ఆ ప్రస్రవణపర్వతమందలి సానువులను గుహలను శిఖరములను అంతటను ఎంత వెదకినను సీత కనఁబడినదిగాదు. రాముఁ డాప్రస్రవణపర్వతము నంతయు వెదకి లక్ష్మణుం జూచి 'లక్ష్మణా! ఈ ప్రస్రవణపర్వతమునందు కల్యాణి యగుసీత కనఁబడినదికాదు' అనెను. అంత దండకారణ్యమున సీతను వెదకుచు లక్ష్మణుఁడు పరమదుఃఖితుండై మహాతేజుం డగురామునిం జూచి 'మహాప్రాజ్ఞా! మహాబాహుం డగువిష్ణువు బలిచక్రవర్తిని బంధించి యీ భూమిం బొందినట్లు నీవు నిస్సందేహముగా సీత నపహరించినవానిని శిక్షించి రూ జనకమహారాజపుత్రినిం బొందఁగలవు' అనెను. రాముఁడు, లక్ష్మణుండు నెయ్యము దొలఁక చెప్పిన పలుకులు విని, దుఃఖమున నుల్లము తల్లడిల్ల, లక్ష్మణునిం జూచి, దన వాక్యంబుల 'మహాప్రాజ్ఞా! ఈయడవి యంతటను, తామరలు వికసించియున్న తమ్మి కొలంకులను, పెక్కు గుహలును సెలయేళ్లును గల యీ ప్రస్రవణ పర్వతంబునను, జక్కఁగా వెదకితిమి. నాకుఁ బ్రాణములకంటె నెక్కుడయినసీత యింకను నగపడకున్నది గదే' అనెను. రాముఁడు సీత యపహృతి యగుటం జేసి మిక్కిలియు నలఁగి, దీనుండును దుఃఖితుండు నై, యిట్లు విలపించుచు దుఃఖాతిశయంబున మూర్ఛితుండయ్యెను. రాముఁడు సంతాపము నొంది, అవయువ

ములు కృశింప, సంజ్ఞ తప్పి, చేష్టలుడిగి యాతురుఁడై దుఃఖమునఁ బొక్కుచు వేఁడి నిట్టూర్పులు పుచ్చుచు, ఏమియుఁ జేయఁజాలక కూర్చుండెను. కమలముల వంటి కన్నులు గలరాముఁడు అట్లు బిట్టుగా నిట్టూర్పులు నిగిడించుచు, కంఠమున మిక్కిలి యు డగ్గుత్తికగదుర 'అయ్యో! ప్రియురాలా !' యని పేర్కొని పిలిచి బిగ్గఱగా నేడ్చెను. అంత బంధుప్రియుండును ధర్మజ్ఞుండు నగులక్ష్మణుఁడు, చేమోడ్చి గీలించి నానావిధంబుల సవినయముగా, ఆరాముని మంచిమాటలతో నూఱడించెను. ఆ రాముఁడు, లక్ష్మణుఁడు చెప్పెడునాశ్వాసవచనములను ఎంతమాత్రము సరకు సేయక ప్రియురా లగుసీతం జూడరాకున్నందున మాటి మాటికి రోదనము సేయుచుండెను. ఇది అఱువది యొకటవ సర్గము.

రామునివిలాపము.

* నిడుదబుజములును తామర రేకులవంటికన్నులును గలయామహాబాహుఁడు రాముఁడు సీతంగానక యా విరహముచే మెఱుక తప్పి యిట్లు మిక్కిలియు విలపించెను. రాముఁడు, సీత యెదుట లేకుండుటవలన, ఆచెలువను జూడకున్నను, మన్మథుని బారింబడి పరవశుఁడై, సీతను కట్టెదుటఁ జూచు చున్న వానివలెనే, విలాపముచే డగ్గుత్తిక గలిగి పలుకు లుచ్చరింప నలవి గాకుండఁగా 'ప్రియురాలా ! నీవు పువ్వుల యందు మిక్కిలి ప్రీతిగలదానవు గావున † పువ్వులు పూచి బంగరువన్నెగలుగు చున్నయశోకపుకొమ్మలచే నీదేహమును, నాదుఃఖమును పయి బయిఁబెంచుచుఁ, గప్పికొనుచున్నావు. నిన్నుఁ జూచితిమైన దే. ఈ కప్పుకొను టేల? ‡ దేవీ! నీతొడలు అరఁటిబోదియలతో సాటిగానుండును గాన నరఁటిచెట్టుచే మాటుచేసినను ఆ రెండును నాకుఁ గనఁబడుచునున్నవి. నీవు చక్కఁగా మఱుఁగుఁ జేసికొననేరవు. దేవీ! కల్యాణీ! నీవు నవ్వులాటకై కొండగోఁగులతోఁ బొలోఁ దిరుగుచున్నావు. నీనవ్వులాట


* ఇందులకు 'సీతా మపశ్యన్ ధర్మాత్మా కామోపహత చేతనః। విలలాప మహాబాహూ రామఃకమలలోచనః' అనిమూలము. ఇట (ధర్మాత్మా)(కామోపహత చేతనః) అని రెండును జెప్పుటచే ధర్మమునకు విరుద్ధము కాని కామము అనింద్యమని చెప్పఁబడినది. (మహాబాహుః)చేత లెత్తికొనుట సూచితము. (కమలలోచనః) అను పూఁబోడితోడను తామరలతోడ సామ్యముచే కన్నులు కన్నీళ్లచే కలఁకఁబాఱియుండుట తెలియునది.

† పూచియున్న యశోకపుకొమ్మలు బంగారుచాయగలిగి యుండుసుగాన బంగారుచాయగలసీత దేహముపలె కనుపట్టఁగా రాముఁడు వానిని సీత దేహముగాఁదలఁచి 'సీతా! నీవశోకపుకొమ్మలతో మాటుచేసికొన్నను నాకుఁ గనఁబడితివి. కాన యిఁక మాటుచేసికొన నేల' యని చెప్పెనని తెలియునది.

‡ తొడలు అరఁటిబోదెలవలె నుండును గాన అరఁటిబోదియలనుచూచి సీతతొడలుగా భ్రమించి 'సీతా నీ వరఁటి బోదెమఱుఁగున దాఁగినను నీతొడలు నాకుఁగనఁబడుచున్నవి గావున నీవు చక్కఁగా దాఁగుటకు తెలియనిదానవు' అని చెప్పినట్లు తెలియునది.

వలన నాకు మిక్కిలి బాధ గలుగుచున్నదే. ఇట్టి నవ్వులాట యెందులకే? ఇఁకఁ జాలుఁ జాలు. సీతా! ప్రియురాలవుగదే. నన్నుగేలి సేయుటవలన నీకేమి ప్రయోజనము. మునుపు నాకీపరిహాసము ఇంపుగానే యుండినను ఇపుడు మిక్కిలి బడలియున్నాను. కావున నది నాకెంతయు నింపుగాకున్నది ప్రియురాలా! పరిహాసము విశేషించి యాశ్రమములందు మంచిదిగాదు. పరిహాసమునందె నీకు ప్రీతియని నీ స్వభావము నాకుఁ జక్కఁగాఁ దెలియుచున్నది. విశాలాక్షీ! ఇంక నీవు రమ్ము! నీవు లేకుండుటచే నీపర్ణశాల పాడుపడి యున్నదే! లక్ష్మణా! రాక్షసులు సీతనుబట్టి భక్షించియైనను౦దురు, లేక యపహరించుకొని పోయి యైన నుందురు. ఇది స్పష్టము. కాదేని నే నింత పలవించినను, అది నాయొద్దకురాక నన్నుపేక్షించియున్నదే. ఇట్లుండునా? లక్ష్మణా! ఈమృగములకడుపులు కన్నీళ్లఁ గార్చుచుండుటఁ జూడఁగా సీత రాక్షసులచే భక్షింపఁబడినదని చెప్పునట్లు చూపట్టుచున్నది. అయ్యో! నాప్రియురాలా! లోకమునకెల్లఁ బూజ్యురాలా! ఓ పతివ్రతామణీ! వరవర్ణినీ! ఎక్కడికిఁ బోయితివే! అయ్యో! నీవిట్లు నశించుటచే కైకేయీదేవి కోర్కె యీడేరినదయ్యెనే. సీతతోఁగూడ వెడలివచ్చి యిఁక సీత లేకయే యూరికిఁబోయి పాడుపడియుండు నంతఃపురమును మఱల నెట్లని యడుగు పెట్టుదును? లోకు లింక నన్ను వీర్యహీనుఁడనియు దయాశూన్యుఁడనియుఁ జెప్పుదురే. సీత దొంగిలఁబడి పోఁగా నేను ప్రాణములు పెట్టుకొని యుండనోపను గాన నాయధైర్యము బట్టబయలగును గదా? సీత అపహరింపఁబడి పోవుటచే నాపిఱికితనము వెల్లడియైనదిగదా! నేను వనవాసము ముగించి మరలి యూరుచేరఁగానే మిథిలాధిపతి జనకుఁడు వచ్చి నన్నుక్షేమ మడుగునపుడు, అతనిమొగ మెట్లు చూతును? జనకమహారాజు సీత లేక నేనుమాత్రము వచ్చియుండుటను జూచి కూఁతునందలి గారాబముచే పురపురఁ బొక్కుచు మూర్ఛనొందును. ఇది నిజము లేక అయోధ్యకు, అది భరతుని పాలనమువలన సమస్తపదార్థములు సమృద్ధముగాఁ గలిగియున్నదయినను, నేను పోవను. వేయేల! సీత లేనియెడల, స్వర్గము కూడ నాకుఁ బాడుపడియున్నట్లే యుండును. లక్ష్మణా! నీవు నన్నిచట నడవిలోనే విడిచిపెట్టి శుభమైన యయోధ్యాపురమునకుఁ బొమ్ము. నేను సీతనువిడిచి యేవిధమునఁగాని యెంతమాత్రమును జీవింపలేను నీవు పోయి భరతుని బిగ్గఁ గౌఁగిలించుకొని వానితో 'రాముఁడు నీకనుజ్ఞ యిచ్చినాఁడు. యథేచ్ఛముగా భూమిని బాలింపుము' అని నేను జెప్పినట్లు చెప్పవలయును. మాతల్లిగారు కైకేయికిని, సుమిత్రకును, కౌసల్యకును, నీవు నే నానతిచ్చినట్లు న్యాయముచొప్పున నమస్కరింపవలయును. అందులకు నీవు సమర్థుఁడవే కదా. నీవు చెప్పినట్లు చేయువాఁడవు. కావున నాతల్లి కౌసల్యను, పాటుపడి రక్షించుచుండవలయును. పగవారిని స్రుక్కించు లక్ష్మణా! ఇట్లు సీత వినాశము పొందుటను, నేనును నశించుటను, సవిస్తరముగ నాతల్లి కౌసల్యకుఁ జెప్పవలయును" అని విలపించెను. ఇట్లు రాముఁడు నెఱికురులు మురువుచూపుసీతను

వనంబున వెదకి, యెందుఁ గానకపోవఁగా మిక్కిలియుదీనుఁడై పలవించుచుండఁగా లక్ష్మణుఁడును భయమున మొగము వెలవెలం బోవ, ఉల్లము మిక్కిలియు పల్లటిల్ల మేనెల్ల మిగుల పురపురఁబొక్కుచు నున్నవాఁడయ్యె. ఇది యఱువదిరెండవసర్గము.



రామునివిలాపము.

రాజకుమారుఁ డా రాముఁడు ప్రియురాలిని బాసి, యా చెలువను దలంచుకొనుటచే మోహమును, ఎడఁబాసినందున దుఃఖమును మిక్కిలియు దన్నుఁ బీడించుచుండఁగా, లక్ష్మునికి నీతఁడు మిక్కిలి విషాదముఁ బుట్టించుచు, ఒడలు తుందుడుకు వడ, మరల మును పటికంటెను వేండ్రమగువిషాదమును బొందినవాఁడయ్యె లక్ష్మణుఁడు శోకముబారికిం జిక్కి క్రుక్కుచుండుటం జూచి, రామునికి సీతనుబాసిన శోకము మిక్కిలి విపులముకాఁగా, అతఁడు దాని యందు మునింగి, వ్యసనము ప్రసక్తించినపుడు లోకులు గావించునట్లు, వేఁడి నిట్టూర్పులు నిగిడించుచు రోదనము సేయుచు దుఃఖయుక్తం బగువాక్యంబున నా లక్ష్మణునిం జూచి 'నావలె పాపకార్యములు చేసినవాఁడు, నేను దప్ప మఱి యొకఁడు భూలోకములో లేఁడని తలఁచెదను. ఏలనఁగా, పరంపరగా దుఃఖము వెంట దుఃఖము నా మనస్సును గుండెకాయను భేదించుచు నాకు సంభవించుచున్నదే! ఇక్కెవరికిఁ గలుగును? నేను పూర్వజన్మమున కావలయునని కోరి పెక్కు పాపములు పలుమాఱు చేసియున్నాను, ఇదినిజము. దుఃఖముపై దుఃఖమును బడుచున్నానే, ఇది యా పాపముల ఫలమే, ఇప్పుడు నాకుఁ గుడువ వచ్చినది. ఔను, దుఃఖముపై దుఃఖమే! లక్ష్మణా! రాజ్యముపోవుట, బంధువులను బాయుట, తండ్రిని దారపోసికొనుట, తల్లిని విడిచి వచ్చుట, ఇవన్నియును, ఒక్కొక్కటిని తలంచు కొనఁగా, నా దుఃఖరాశిని నిండించుచున్నది లక్ష్మణా! నేను జనశూన్యమైనయీయరణ్యమునకు వచ్చిచేరి సీత మొగము చూచుచుంటచేతను, ఇచ్చటఁ గల దేహప్రయాసము చేతను, ఈ దుఃఖమునంతయు మఱచి యుంటిని. ఇప్పుడు సీత నెడఁబాసినంతనే, కట్టెలనుంచి నిప్పు తేకాలున ప్రజ్వలించినట్లు, ఆ దుఃఖమంతయు మరల పయికి రేఁగినది. లోకప్రాజ్ఞురాలగు నా ప్రియురాలు భయశీలురాలు. రాక్షసుఁడు బలాత్కారమున నపహరించికొని యాకాశమునకుఁ గొనిపోవఁగా, మిక్కిలి బిగ్గఱగా పలవించుచు భయమున తన తీయనియెలుఁగు మాలి వికృతస్వరమున మిక్కుటముగా రోదనముచేసి యుండును. ఇదినిశ్చయము. కన్నుల విందులుసేయుచు మిక్కిలి మేలయిన యెఱ్ఱనిచందనమునకు నెల్లపుడుఁ దగినవై, వట్రువలై, యొప్పునా ప్రియురాలి గుబ్బచన్నులిపుడు, రాక్షసుఁడు భక్షించుటకై త్రుంపఁగా నెత్తుటిరొంపిం దోఁగి నలువు చూపకుండును. ఇది నిశ్చయము. నునుపు తీయనై తేటనీటుగలుగు మెత్తని ముద్దుఁబలుకులును నెఱుఁగొన్న దట్టంపుకురులును గలిగి వెలుగుచుండు దాని

నెమ్మొగము, ఇప్పుడు రాక్షసుని చేతికిం జిక్కిన దగుటచే, రాహువు వాతనున్న చందురుని వలె నెంతమాత్రము ప్రకాశింపకుండును. ఇది నిశ్చయము. నన్నుఁ దప్ప మఱొక్కని ముట్టుటకుఁ గోరని యాపతివ్రతామణి యా ప్రియురాలి కంఠము ఎప్పుడును హారముచే నలంకృతమై యుండఁదగినది. అట్టి కంఠమును రాక్షసులు శూన్యమైన యరణ్యమున ఎవ్వరును దిక్కులేనందున, తప్పక విఱిచి నెత్తురులు ద్రావియుందు రే! నిర్జనమైన యరణ్యమున, సీత, నేను లేకున్నందున రాక్షసులు తన్నుఁ దొంగిలి యీడ్చుకొని పోవుచుండగా, దుఃఖితురాలై తళతళలాడుకన్నులఁ మిక్కిలియు విచ్చి నేను వచ్చుమార్గమును జూచుచు క్రౌంచపక్షివలెఁ బెద్దయెలుంగున విలపించి యుండును.* లక్ష్మణా! గొప్పస్వభావము గలదై చిఱునవ్వు మురువు గులుకుచుండు నాసీత, యీ నిర్జనప్రదేశమున మున్ను ఈ ఱాతిబండమీఁద నాతోఁగూడఁ దాపునఁ గూర్చుండి నవ్వులు మొలకొత్తి నిన్నుఁ జూచి పెక్కుమాటలఁ జెప్పుచుండెను. నదులలో

*ఇందులకు 'అస్మిన్మయాసార్ధ ముదారశీలా | శిలాతలే పూర్వ ముపోపవిష్టా | కాన్తస్మితా లక్ష్మణ జాతహాసా | త్వామాహ సీతా బహువాక్యజాతమ్' అనియూల మునకు విశేషార్థము:— రాముఁడు పూర్వము గోదావరియందు సీతతోఁడ సరసలీలావిహారములు సల్పిన ప్రదేశమునకుఁ బోయి దానిని జూచునప్పుడు వాని హాసములు తలంపునకురాఁగా లక్ష్మణునిఁ జూచి చెప్పుచున్నాఁడు. (అస్మిన్) ఇట్లు శూన్యముగానున్న యీ ప్రదేశమునందే కదా పూర్వము నాతోఁ గ లిన్పటిదొరకెను. (మయాసార్ధం) ప్రణయపుచిన్నెలు ఎన్నో చేసి కళ వచరించుటయందు నన్నుఁ బండితునిగాఁ దలంచుకొనియుండెను. అట్టినేను, ఆసీత మిక్కిలి జాణతనములోఁ గావించునట్టి వ్యవహారములందు అప్రధానుఁడనైపోయితిని, (ఉదారశీలా) పూర్వము పట్టణమందుండునపుడు అత్తమామలు కొందలగుటచే వారలున్నందున సీత విహారములను సంకుచితము చేసి యుండెను. కానయిపుడు సీతకు, 'సీతయాసార్ధం విజహార గహనేష్వసౌ' అనఁగ 'సీతయాసార్ధమ్' 'సీతతోఁడ' అని తృతీయచే అప్రాధాన్యమును రామునికి ప్రథమచే ప్రాధాన్యమును చెప్పఁబడెను. ఇప్పుడు రాముఁడు అప్రధానుఁడగుటచే (మయాసార్ధం) 'నాతోఁడ' అని నాకు తృతీయచే అప్రాధాన్యమును సీతకు ప్రాధాన్యమును చెప్పినాఁడు. ఇప్పుడు ఏకాన్తస్థలమగుటచే సరిసమయములందు సర్వస్వమును దాఁచనక్కఱలేకయుండెను (శిలాతలే పూర్వ ముపోపవిష్టా) గోదావరీజలములందు జలక్రీడజరుగఁగా రాముఁడు ఒడలి దానినుండి పడుటకు మఱియొక చోటు దొరకనందున ఈ ఱాతిపట్టుమార్గముగా బయలుపడుటకు దానిపైఁ దృష్టినిలిపెను. సీత పెనుముడి [illegible] యనుసు తెలిసికొని యాతనిని మరల వలయించుటకు వానికంటె ముందుగా చక్కనైన (ఉపోపవిష్టా) ఇట, ఉప+ఉప అని చెప్పుచె, అందు రాముఁ డేయేమాలముట్టుకొని యటకు రాఁగోరెనో ఆ మాలలను దాను క్రిందుచుకొని పెంగయున నీళ్లు చల్లుచున్నట్లు, (కాన్తస్మితా) ఎవాటలగా మధురమైన చిఱునవ్వు గలది (జాతహాసా) తాను గెలుచుట వలనియు బ్బావెం బుట్టినట్టి నవ్వుగలది. స్త్రీలమనంగా నిశ్చబ్దమైన నవ్వునకును హాసమనఁగా కొంచముశబ్దముతోఁ గూడిన నవ్వునకుఁ బేరు. (త్వాం) నిన్ను—అంత కనుమును రామునిచెప్పటను పరాజయము పడకుండుటవలన ఇప్పుడు స్త్రీలవలె గ్రహముగా నవముయుక్తి గిరంధులకు సిగ్గున మొగముపవాంచియుండఁగా, ఆ రామునిని విడిచినదైయున్నను పలుకిధములవాఁగడుచున్న లక్ష్మణునిఁజూచి, (బహువాక్యజాతం) అనేక మగునుతైనమాటలు—అనఁగా 'మీయిద్దఱు తలఁగులుకొన్న దానినెల్ల సిర్వహించినట్టివారు; విశాలయుపురుషు,

మిన్నయగుగోదావరియెడల నా ప్రియురాలి కెప్పుడును మిక్కిలి ప్రీతి. ఒకవేళ నచ్చటికిఁ బోయియుండునా అని తలంచెదను. పోయి యుండదు. నన్ను విడిచి యాపడఁతి యెప్పుడుగాని యొంటిగాఁ బోయినది లేదు. కాన యట్లు తలఁప రాదు. కమలమువంటిమొగమును తామరరేకులవంటి వాలుఁగన్నులు వన్నె గలుగు నా చిన్నెలాఁడి యొకవేళ తామరలు గోసి తెచ్చుటకై పోయినదో యేమో! ఆ! అట్లనుట సరికాదు. అది యెప్పుడుగాని నన్ను విడిచి తామరలు గోయుటకుఁబోవున దేకాదు. ఈవనమునందు వృక్షసమూహములు మిక్కిలియుఁ బుష్పించియున్నవి. పలువిధము లైనపక్షులు గుంపులుగొని యిందు విలసిల్లుచున్నవి. ఇంతరమణీయముగా నుండుటచే ఈవనమున కేమైనను బోయెనా? అట్లు చెప్పుటయు యుక్తముకాదు. అది పిఱికి. ఒంటిగా నుండుటకు మిక్కిలియు భయపడును. ఓసూర్యుఁడా! నీవు లోకమున నేమిజరుగుచున్నదో యేమి జరుగఁగలదో యవన్నియుఁ దెలిసినవాఁడవు; లోకు లాచరించు పుణ్యపాపకర్మములకు సాక్షివి. నా ప్రియురాలు ఎక్కడికిఁ బోయెను? ఎవరైన నపహరించికొనిపోయిరా? ఎప్పుడును దుఃఖమే నాపాలు. ఇట్టి నాకింత మాత్రము చెప్పుము. వాయూ! సమస్తలోకంబులందును నీకు నిత్యమును దెలియని దేదియు నెప్పుడును లేదు. నత్కులప్రసూత యగునాయిల్లాలిసంగతిని జెప్పుము. ఎవరేని దాని నపహరించుకొని పోయిరా? లేక తాను మృతిఁబొందినదా? ను తేదారిలోనైనను.ఉన్నదా?' అని యడుగుచు రాముఁడు విలపించెను. ఇట్లు విలపించుచు,శోకపరవశుఁడై సంజ్ఞతప్పి యున్న రామునిఁజూచి లక్ష్మణుఁడు ధైర్యము గుందని వాఁడుగావున న్యాయమునూని యప్పటి కుచితము లగువాక్యముల 'ఆర్యా! శోకము విడువుము. ధైర్యమును దెచ్చుకొనుము. సీతను వెదకుటకై యుత్సాహము గయికొనుము. లోకమునం దుత్సాహముగలవారు మిక్కిలి దుష్కరము లైనకార్యములందును వెంపు దూలరుగదా? అనెను. ఇట్లు మహాపరాక్రముఁ డగులక్ష్మణుఁ డెంతయూ అటుచెప్పుచున్నను, రఘువంశవర్ధనుఁ డారాముఁడు ఆర్తుఁడై యామాటలను బాటింపక, యున్న ధైర్యమునుగూడ దిగవిడచి మరలను మహాదుఃఖముపాలు పడినవాఁడయ్యెను. ఇది యఱువది మూఁడవసర్గము.

అతిబలపరాక్రమశాలు రగుపురుషధౌరేయులను. మేము అబలలము.మీరు వేఁటకనియు శత్రులఖండించుటకనియు బయలువెడలిపోవువారలు. మేము ఇంటివాకిటిదాఁటి పోవము. మీరిద్దఱికి తిలఁచుకొన్న దల్ల చేసి తీర్పశక్తిగలదు ఇట్టి మీయుద్ధతిలో నీయన్న గెలువఁబడెనుగా' అని యిట్టి పలువిధములైన మాటలను. (ఆహా) చెప్పినది. తనిశ్లోకి.

* రాముఁడిట్లు శోకపడుటనెల్ల, రావణుఁడు చారులమూలముగా విని తిన్న మనుష్యుఁడేయ దృఢముగా నమ్మి దాని వే తనను వధ్యుఁ డగునట్లు గావించుటకే యని తెలియునది. ఇదిరే బ్రహ్మాండపురాణమున '(స్త్రీ) పుష్పలానునంగాత్మా దేశకాలాస్య విజాయతే। కింతు నిర్దోష చైతన్యం సుఖనిత్యాం స్వకాం

దారియందుఁ గనఁబడినచిహ్నవిశేషములచేత సీత యపహరింపఁబడినదని నిశ్చయించుట.

రాముఁడు దీనుఁడై దీనవాక్యమున లక్ష్మణుం జూచి 'లక్ష్మణా! సీత తాను కలుగోయుటకై గోదావరినది కేమైనఁ బోయియుండునో. నీవు శీఘ్రమున గోదావరికిం బోయి తెలిసికొనిరమ్ము' అనెను. శత్రువీరుల నణఁచువాఁడు లక్ష్మణుఁడు, రాముఁ డిట్లు చెప్పఁగానే, అడుగులు చుల్కనడిగా నడుచు రమణీయమైనగోదావరీనదికిఁ బోయెను. లక్ష్మణుం డా నదిలో రేవులనంతటను సీతనువెదకి రామునియొద్దకు వచ్చి, 'గోదావరిరేవులం దెచ్చటను నాకు సీత కనఁబడలేదు. నే నెంతపిలిచినను నామొఱ వినఁబడినదిగాదు. సీత, దుఃఖములనెల్లఁ దూలించునట్టిసీత, యెచ్చటికిఁబోయినదో! ఆ జనకరాజకుమారి యెచ్చటనున్నదో, యాస్థలము నాకుఁ దెలియకున్నది' అనెను. లక్ష్మణుఁడు చెప్పినది విని రాముఁడు దీనుఁడై సంతాపమున యుక్తాయుక్తములు దెలియక తానే గోదావరినదికిఁ బోయెను. రాముఁ డట్లానదికడకుఁబోయి 'సీత యెక్క-

శనుం । ప్రకాశయతి పైనేయం బని ర్విష్ణోర్న చాపరం । కథావ్యసుర మోహార్థం పరేశుం క్వాచిత్క్వ చిత్ । దుఃఖాజ్ఞానశ్రమాదంశ్చ దర్శయేచ్చద్మదగ్ధణః । స్వ ప్రదాది క్వచాజ్ఞానం స్వతిం తాచింతి నిగ్రహే । మాతృభావాయు తేషాంలు దర్శయత్యా నపోహరిః॥ 'స్త్రీపురుషులసంగంధ మయుమైనదేహము భగవంతునికిఁగలుగదు, అయితే విష్ణుదేవుని మహోయవతారమును గాక రామావతారమే, గోచరహితమైన చైతన్యమే స్వరూపముగాఁ గలిగి నిత్యసుఖాల్మకమైయున్న పరశరీరమును ప్రకాశింపఁ జేయుచున్నది. అయినను, అసురులను, ఒక్కొక్కచోట నితరులను, మోహింపఁజేయుటకై దుఃఖమును అజ్ఞానము శ్రేమును మొదలైనవానిని, శుద్ధసత్త్వగుణుఁడైనభగవంతుఁడు చూపింపను. కాని స్వతంత్రుఁడై అచింత్యుఁడైనట్టి సత్త్వగుణుఁడగు భగవంతునియందు గాఁబోయి యట్టివి అజ్ఞానమెక్కడిది? నిగ్రహింపఁదగినవారి అరాతిమాదులకు మోహము కలుగుటకై వానినెల్లఁ జూపెను. ఇంతే కాని' అనియున్నది. దీనిచేత రావణునికి రాముని యందు తుచ్ఛబుద్ధి కలుగునట్లు చేసి దానిచే వానికి మోహము కలుగునట్లు చేయుటయే రాముఁడు దుఃఖించినట్లు చెప్పఁబడెను. ఇట్లే రావణునిపూర్వకముగా సీతాపహరణము కల్పించుటయు వాని పుణ్యస్థితి నశింపఁజేసి వానిని వధింప సిద్ధముగనవానినిగాఁ జేసికొనుటకే. ఇట్లనియే ఉత్తరకాండమున 'మహాశా తపసాలబ్ధబలో రావణ స్తపదా తపోబలం వినా జేతుం నశక్యో గేవాశ్చ స్వయం తపఃకరణం కర్తుమశక్తా అతి స్తేషాం కార్య మత్యంతాముచితం సీతామంగీకృత్య సంపాద నేన రావణస్య తపోవీర్యక్షయం కృత్వా సంహారం కర్తుమితి లక్ష్మణ సహితశ్చార్య తదర్థం విష్ణుస్సీతయా బ్రహ్మవిద్యయా సహావతీర్ణః' 'రావణుఁడు మహాతపస్సు చేసి బలము పొందినవాఁడుగావున వానికంటె గొప్పదైన తపోబలము లేక వానిని జయింపశక్యము గాదు. దేవతలు తపం తానికంటె గొప్పదైన తపమును చేయశక్తులుగారు. కాఁబట్టి విష్ణువు, రావణునికి సీతయందనురాగమును మిక్కిలి యనుచితమైనదానిని బుట్టించి దానిచే వాఁడు మహాతపస్సును ఆచరింపనట్లు చేసి, దీనిచే వాని తపోవీర్యమును దూలించి దేవతలకార్యము తీర్పవలయునని లక్ష్మితోఁగూడ, నాలోచించి యుండులకై సీతతోడను బ్రహ్మవిద్యతోడను గూడి అవతరించినాఁ'డని యున్నది.- మహేశ్వరతీర్థులు.

డవో యని యడిగెను 'వధ్యుం డగురాక్షసప్రభుఁడు రావణుఁడు సీత నపహరించినాఁ'డని రామునకు మున్ను వనంబునందలి సత్వము లొక్కటియుఁ జెప్పినవి కావు. అట్లే యి ప్పుడు గోదావరీనదియుఁ జెప్పదయ్యె. రాముఁడు దుఃఖించుచు నట్లడుగఁగా, ఆ నది, తానై చెప్పకుండుటయే కాక యంత సమస్త భూతములును మాకుఁగా నీవు రాముని కతని ప్రియురాలివార్తం జెప్పుమని ప్రేరించినను సీతావృత్తాంతము నెంతమాత్ర మును జెప్పకపోయెను. ఆ నది దురాత్ముఁ డగురావణుని భయంకరరూపమును వాని బెదిరింపుకార్యములను తలఁచుకొని భయపడుటం జేసి, రామునకు సీత పోక డ చెప్పదయ్యె. రాముఁడు సీతం జూడకుండుటచే మిక్కిలియు స్రుక్కుచు,గోదావరి బదులేమియుఁ జెప్పక సీతను జూడవచ్చు నను విషయమున ఆశ పోఁగొట్టఁగా, లక్ష్మ ణునింజూచి, 'సౌమ్యా! ఈ గోదావరి యెంతమాత్రమును అడిగినందులకు బదులు సెప్పకున్నది. నేను సీత లేక, జనక మహారాజు నొద్దకును, నునతల్లి కౌసల్యయొద్దకును, బోయి, సీతంగూర్చి వారి కప్రియమును ఏమని చెప్పుదును. నేను రాజ్యమును బోఁ గొట్టుకొని యడవియందు ఆకు లలుము లేరి యుబుసుపుచ్చుచు, మిక్కిలి దుఃఖపడు చున్నను, సీత నా శోకమునంతయుఁ దూలఁబుచ్చునే. అట్టి సీత యెక్కడికిఁ బోయి నది? సహాయు లగుబంధువులను బాసితిని వాగు లేకున్నను సీతయేని తోడ నున్న దిగదా యనుకొన్నచో ఆ రాచకుమారిని గానమైతిని. ఇంతకింటికి నిదురపట్టకున్న నాకు ఒక్కొక్కరాత్రి యొకయుగముగా నుండునని తలఁచెదను. ఇప్పుడు సీత య గపడునేని, నేను దానింగూడి, గోదావరినదీతీరములను, జనస్థానమునను, ఈ ప్రస్రవ ణ పర్వతమునను, వీనియందెల్లను విహరింతునే. మహావీర్యా! ఈ మృగములు మా టిమాటికి నన్నుఁ జూచుచున్నవి. ఇవి నాకు సీతసంగతి చెప్పవలయునని యున్నట్లు, వీని యింగితములవలనఁ దెలియవచ్చుచున్నది' అని చెప్పి యంత పురుషతిలకుఁ డా రాముఁడు వానిని జూడఁగానే కన్నీళ్లు గ్రమ్మిన చూడ్కులు నిగిడించుచు, 'సీత యెక్కడ?' యని యడిగెను. రాముఁ డట్లడుగఁగానే యామృగములన్నియు తోడనే లేచి దక్షిణాభిముఖము లయి, యన్నియు నాకాశతలమును జూచుచు, నాసీత యప హృతయై యేమార్గంబునం బోయినదో యామార్గమును బట్టి పరుగెత్తుచు రామునిఁ జూచుచుండినవి. ఆ మృగములు ఆకాశమార్గమును దక్షిణపు భూమియుఁ జూచుచు మరల నాదక్షిణమార్గమునసే పోవుటకుం గోరుచుండుటఁ జూచి వానిచేష్టల య భిప్రాయమును లక్ష్మణుఁడు దెలిసికొనెను. లక్ష్మణుఁడు బుద్ధిమంతుఁడుగావున, ఆ మృగములు గావించినచేష్టలు, అవి చెప్పవలసిన మాటలన్నియుఁ జెప్పినట్లుంబోలె నుండఁగా, ఆ చేష్టలవలన మాటలవలనంబోలె నభిప్రాయము దా నూహించి, మిక్కిలి దీనార్తితో అన్నను జూచి 'దేవరా! నీవు సీత యెక్కడ యని యడుగఁగానే యీ మృగములు వేగమున లేచి దక్షిణపుదిక్కును భూమిని జూపుచున్నవి. కావున మన ము దక్షిణ పశ్చిమముగా రాక్షసులుండు నైరృతి దిక్కుంబట్టియే చనవలెంబోవుదము.

ఒకవేళ సీతను గనుఁగొనునుపాయ మేదేని దొరకవచ్చును. కాదేని ప్రాణప్రియురాలగు నా సీతయే దొరకినను దొరకవచ్చును' అనెను. శ్రీమంతుఁడగు రాముఁడు వల్లెయని, లక్ష్మణుఁడుతోడ వెంబడింప, తలవంచి నేలంజూచుచు దక్షిణదిక్కుం బట్టి పోయెను. ఆ యన్నదమ్ము లిట్లొండొరులతో మాటలాడుకొనుచుఁ బోయి మార్గమున భూమిపై పువ్వులు రాలియుండుటం జూచిరి. వీరుఁడగు రాముఁడు నేలపైని వానవలె పడియుండి దొరఁగియున్న యాపువ్వులం జూచి దుఃఖితుఁడై, తనవలె దుఃఖమొందియున్న లక్ష్మణునింజూచి 'లక్ష్మణా! నే నీ పువ్వుల గుఱుతెఱుంగుదును. నేనే యడవిలో నీపువ్వులనుగొని సీతకియ్యఁగా నా యొయ్యారి గొప్పనం దుఱుముకొన్నది. నాకు ప్రియము గావించువారై యీ పువ్వులను వాడనీయక సూర్యుండును, ఎగఁజిమ్మక వాయుదేవుఁడును, పయినిదాల్చి యశస్విని యగుభూదేవియు, రక్షించుచున్నారని తలంచెదను' అనెను. పురుషతిలకుఁడగు నాధార్మికుఁడు రాముఁడిట్లు మహాబాహుండగు లక్ష్మణునకుఁ జెప్పి ప్రస్రవణపర్వతముం జూచి *'పర్వతశ్రేష్ఠమా! సర్వాంగసుందరియై నాతోడు మాలి యుండుచున్న యొక్క రమణిని రమణీయ మగువనప్రదేశమునఁ జూచి యేమైనసుందువా?' యని రాముఁడడిగెను. అంతఁ బర్వతము మాఱుపలుకకుంటఁ జూచి రాముఁడు, సింహము క్షుద్రమృగమునుం బోలె, అప్పర్వతంబును కుపితుఁడై బెదరించుచు 'పర్వతమా! నేను నీ చఱులన్నిటిని నుగ్గు నూచ చేయుటకు మునుపే బంగారుఛాయ గలిగి బంగారుబొమ్మవలె నెమ్మెగులుకు నాసీతం జూపు' మనెను. అంత నా పర్వతము రాముఁ డిట్లు చెప్పినదివిని ప్రతిధ్వనిచే సీతనుగూర్చి చెప్పినట్లుండినది; కాని రాముఁడు తానాడినమాటలనే బదులు ప్రతిశబ్దించి యనాదరము సేసినదని తలంచుటచే, అది రామునకుఁ జెప్పియుఁ దుదకు సీతను జూపని దేయయ్యెను. అంత దశరథకుమారుఁడు రాముఁడు మరలఁ గొండం జూచి 'బాణాగ్నిచే నిన్నుఁ గాల్చి నీఱుచేసెదను. అంత నీయందుఁ బచ్చికగాని చెట్లుగాని చిగుళ్లుగాని లేకుండునుగాన నిన్నెవ్వరు సేవింపరు సుమా' అని మరల లక్ష్మణునితో 'లక్ష్మణా! లోకమునం బూజ్యురాలై చం

---

* రాముఁడు 'కచ్చిత్ క్షితిభృతాంనాథ దృష్టా సర్వాఙ్గసుందరీ। రామా రమ్యే వనోద్దేశే మయా విరహితా త్వయా' అని రాముఁడు పర్వతమునడిగెను. పర్వతము ఈ శ్లోకమునే ప్రతిశబ్దించి సీతను దాను జూచినట్లు బదులు చెప్పెను. ఎట్లన; (క్షితిభృతాంనాథ) రాజశ్రేష్ఠా; (త్వయా విరహితా) నీవు పాసినట్టి, (సర్వాంగసుందరీ రామా) సర్వాంగసుందరియైన యొక స్త్రీ, రమణీయమైన వనప్రదేశమునందు, (మయా దృష్టా ఇతి కచ్చిత్) ఇట కచ్చిత్ 'కామప్రవేదనే' అని అభిమతము దెలిపెడి. నేను జూచితి నను నిది మిక్కిలి నాకభిమతము; అని పర్వతపరమైనయర్థము. అయినను 'ఏవముక్తస్తు రామేణ పర్వతో మైథిలీం ప్రతి శంసన్నివ తత్ సీతాం నాదర్శయత రాఘవే' 'రాముఁడు తన్నడిగినమాటలనే ప్రతిశబ్దించినదిగాన బదులు చెప్పక యనాదరము సేసినదని తలంచుటచే అది చెప్పియుఁ దుదకు చెప్పనట్టిదే యయ్యె నని' యర్థము. గోవిందరాజులు. ఈ రెండవశ్లోకమునకు 'రాముఁ డిట్లు చెప్పఁగా నాపర్వతము సీతను గూర్చి ప్రతిధ్వనిచే నేమో చెప్పెనట్లు చూపట్టెనుగాని రామునకా సీతను జూపలేదు' అని మహేశ్వరతీర్థుల యర్థము.

ద్రుని బోలునెమ్మొగముగలిగి వెలుఁగునాసీతసంగతి యీ నది గనుక నాకుఁజెప్పదేని దీని నిప్పుడే శోషిల్లఁజేసెద ననెను. ఇట్లతఁడు రోషావేశమున చుఱచుఱ వేఁడిచూడ్కుల దహింపం దలంచినట్లుండఁగా, ఒకానొకరాక్షసుని పెద్దయడుగులును, వానికిభయపడి రామాశ్రమమునకుఁబోవఁగోరినదై యారాక్షసుఁడు వెంటనంటఁగా నిటునటు పరుగిడు సీతయడుగులును, ఇంతవఱకు నగపడకుండుటచే, అప్పుడు భూమినుండి వెలికుబ్కినట్లు కానఁబడినవి. రాముఁడు సీతయడుగులును రాక్షసునియడుగులునుం జూచి మఱియు నందందు దునిసిపడియున్న వింటిని, అమ్ముల పొదులను, నానావిధముల ఛిన్నభిన్నమై యున్నరథమునుఁగని తొట్రుపడుచు తన గారాబుతమ్మునిం జూచి 'లక్ష్మణా! ఇటు చూడుము. సీత భూషణములనుండి బంగారుదునుకలు రాలియున్నవి. మఱియు పలువిధములైన పుష్పమాలికలును రాలియున్నవి. లక్ష్మణా! బంగారుబిందువులంబోలి చిత్రములై యున్న రక్తబిందువులు భూమియందంతటఁ గ్రమ్మియున్నవి చూడు. లక్ష్మణా! కామరూపు లగురాక్షసులు సీతను ఛేదించి ఛేదించి, చెఱికొంచెము పంచుకొనియైనను, లేక భక్షించియైనను, ఉందురు. లక్ష్మణా! ఆ సీతనిమిత్తమై రాక్షసులిద్దఱు వివాదమాడి, యిచ్చట భయంకరమైనయుద్ధము గావించిరి. సౌమ్యా! ముత్తెములచేతను మణులచేతను బొదుఁగఁబడి, బంగారుచే రంగారుచు విఱిగి నేలంబడియున్న యీ పెనువిల్లు, ఎవ్వనిది? బాలసూర్యునివలె మెఱయుచున్నవై డూర్యమణులు పొదిగినదై విఱిగి, నేలందొర్లియున్న యీబంగారుకవచ మెవ్వనిది? నూఱుకమ్ములుగలిగి, దివ్యమాలికలతోఁ గ్రాలుచున్న యీగొడుగుదండము నూఱుపఱియలుగా విఱిగి నేలం ద్రోయఁబడియున్నదే! ఇ దెవ్వనిది? బంగారుఱొమ్ముకవచములును పిశాచముఖములును భయంకరాకారములును గలయీకంచర గాడిదలు యుద్ధమున హతములై యున్నవే! ఇవి యెవ్వనివి? మిక్కిలి కాంతినిధగధగలాడుచు మండుచున్నయగ్నివలెఁ బ్రకాశించుచున్నవై యుద్ధమున నాయకుని గుఱుతై సూచించెడియీ ధ్వజమును దునిసిపడియున్నది యుద్ధార్థమైన రథమొకటియు నిదె విఱిగి కూలియున్నది. ఇది యెవ్వరిది? తేరుకాఁడియంత నిడుపులై, బంగారుచే రంగారుచు మొనలు విఱిగి మొక్కవడియున్నయీ బాణములు చెల్లచెదరై పడియున్నవే! ఇవి యే భయంకరకర్తునివి లక్ష్మణా! బాణములు నిండియున్న తూణీరములు రెండును, నుగ్గునూచ గావింపఁబడియున్నవి చూడు మునికోలయు పగ్గములును చేతఁ బట్టికొని చచ్చిపడియున్నవాఁ డెవ్వనిసారథి? పురుషతిలకా! సౌమ్యా! ఇదిగో యిద్దఱు తలగుడ్డలతోను రత్నకుండలములతోను యుద్ధమున హతులై పడియున్నారే. వీరలిద్దఱును ఎవ్వని చామరగ్రాహులు? ఈమార్గము(పోకడ) ఎవ్వఁడో యొకరాక్షసునిది, సందేహము లేదు. ఇంతవఱకు రాక్షసులమీఁద నాకంతగా వైరము గలుగలేదు. కాఁబట్టి వారియపరాధముల కోర్చియుంటిని. ఇప్పుడు నాకెంతలు వైరముకలిగినది. ఇఁక వారి ప్రాణములనెల్ల తుదముట్టించెదను చూడుము. సౌమ్యా! దిక్కుమాలి జాలికిఁ దగి

యున్న సీతను మిక్కిలి ఘోరహృదయులును కామరూపులు నగు రాక్షసులు అపహరించిగాని లేక చంపిగాని భక్షించిగాని యుందురు. మహారణ్యమున సీత యపహృతయై పోవుచుండఁగా ఆపదలందు ధర్మము రక్షించునందురే ! ఆ ధర్మమైనను దానిని రక్షింపదయ్యెనే. సౌమ్యా! లక్ష్మణా! రాక్షసులు సీతను భక్షించిగాని యపహరించిగాని యైనచో నాకు దేవత లెవరు ప్రియము సేయఁజాలువారు? ప్రియము సేయువారేని మును పే సీతను రక్షించియుందురే! లక్ష్మణా! లోకములు సృజించునంతవాఁడైనను శూరుఁడైనను, దయాళువైనచో, అట్టివాని సామర్థ్యము దెలియమిం జేసి సమస్తభూతములు నతని నవమానించును. ఇది లోకస్వభావము. నేను, లోకహితము నందాసక్తుఁడ నగుటచే మెత్తని మనస్సుగలవాఁడనై దయాపరుఁడనై పిఱికివాఁడను లేకయుండుటఁజేసి దేవతలందఱును నన్ను వీర్యహీనునిగాఁ దలఁచుచున్నారు. ఇది నిశ్చయము. లక్ష్మణా! నన్నుఁ బొందిన కారుణ్యాది సద్గుణసమూహము దోషమైనది చూడుము. (అవమానము దెచ్చుటచే దోషము నైనగుణముచే ప్రయోజనమేమి?) రాక్షసుల కనుకూలములై యుండు సమస్తభూతములకును రాక్షసులకును, ఇపుడే నాశముకొఱకే గుణము నాయందు దోషమైనది దగాను. టంగినిసెది కోపముం బూనెదను గొప్పవాఁడగు సూర్యుఁ డుదయించి చంద్రుని వెన్నెలనణఁచి సంహరించియే యెట్లు ప్రకాశించునో యట్లే నా తేజము మృదుత్వము మొదలైన గుణముల నెల్ల నడఁగఁద్రొక్కియే ప్రకాశించెదను. లక్ష్మణా! దేవతలు తాము, ఇక నెవరిని జీరిన యక్షులుగాని, గంధర్వులుగాని, పిశాచములుగాని, రాక్షసులుగాని, కిన్నరులుగాని, మనుష్యులుగాని సుఖంబు నొందరు సుమా. లక్ష్మణా! బ్రహ్మాస్త్రము మొదలగు నా యస్త్రములచేతను బాణములచేతను ఆకాశమునంతయు నిండించెదను. ముల్లోకములందును ఎవ్వరికిఁగాని సంచరింపుటకుఁ దెఱపి లేకుండునట్లు గావించెదను. ఇప్పుడే గ్రహగణముల సంచారము అరికట్టి, చంద్రుని గప్పివైచి, అగ్నిని జలమును వాయువును నాశము సేసి, సూర్యుని మఱుఁగుపఱిచి, కొండకొమ్ముల నమ్ముగాఁ జెదరి, కొలంకులనెల్ల నెండించి, చెట్లుచేమలను తీఁగెలను తుత్తుమురుగాఁజేసి, సముద్రమును రూపుమాపి యిట్లు ముల్లోకములును నాశము నొందించెదను. సిద్ధము. దేవతలు నాసీతను కనుగొనక కుశలముగా మునుపున్నట్లు నాకొసఁగరైనా దుగదా. కాబట్టి లక్ష్మణా ! ఈ రెండుగడియలలోపలనే నా పరాక్రమమును వారు చూడఁగలరు. లక్ష్మణా నా వింటినారినుండి విడువఁబడిన బాణజాలములు ఆకాశమునంతయు నెంతమాత్రము! తెఱపి లేకుండునట్లు దట్టముగాఁ గ్రమ్మించెదఁగా సమస్తభూతములును తప్పించుకొనుటకై యవకాశమునకును నగుచుండవు. లక్ష్మణా ! నా బాణములచే నీజగమంతయు కలఁగినదగుగి, పక్షులును మృగములును చెల్లాచెదరై వికా

'ఇందులకు 'శకొలాంతే ప్రియంకర్తుం శక్తాస్స్యుస్స మహేశ్వరాః!' అని మూలము. దీనికి 'దేవతలెవ్వరు నాకు ప్రియము సేయఁజాలువారు' అని గోవిందరాజులు.

కుపిడ, తక్కినవన్నియు నాకులపడ, అనియువి తమతమ మేరలుమీఱి రూపఱంగలవు చూడుము. ఇప్పుడు, సీతానిమిత్తముగా, వారింప నలవిగాని బాణముల నాకర్ణాంతముగా విలునివిచి ప్రయోగించి బ్రహ్మాండమునందు పిశాచములుగాని రాక్షసులుగాని యూచముట్టుగ లేకుండునట్లు గావించెదను. ఇప్పుడు నేను రోషంబునం బ్రయోగింపఁగా విడినడి బహుదూరము పోవం జాలునాబాణములబలిమిని దేవతలు చూతురుగాక. నాక్రోధమునంజేసి ముల్లోకములును నాశమునొందఁగా, దేవతలుగాని దైత్యులుగాని, పిశాచములుగాని రాక్షసులుగాని యెవ్వరును దక్కరు; తోడనే రూపుమాయుదురు. నాబాణములచేఁ గుత్తునియలై దేవలోకములును దానవలోకములును యక్షలోకములును రాక్షసలోకములును ఏవేవి గలవో యవియన్నియు నిక నుండవు. లక్ష్మణా! దేవతలు, సీతను, అపహృతయైనంగాని మృతినొందిననుగాని దెచ్చి నాకొసంగ రేని, నే నిప్పుడు బాణములచే నీలోకములన్నియుఁ దమతమ మేరలు దప్పునట్లు గావించెదను. నా ప్రియురాలిని,అది అపహృతయై కాని మృతినొందిగాని యుండినను,దేవతలు నాకొసంగ రేని,యిప్పుడు ముల్లోకములందు జంగమస్థావరములగుసమస్తజనములను నాశము చేసెదనని యనెను. ఇట్లు ధీరముగుపలికి, కోపంబునఁ గన్నులెఱ్ఱఁజేసి, వింటిని చేతంబట్టి, క్రూరసర్పముంబోలి భయంకరమై తళతళమెఱయుచున్న బాణముదీసి,యావింటంగూర్చి పరపురంబులు గెలుచు నా శ్రీమంతుఁడు రాముఁడు ప్రళయకాలాగ్నికైవడి క్రుద్ధుఁడై ' లక్ష్మణా ! లోకమున సమస్తభూతములును, ఎట్లు ముదిమినిగాని, మృత్యువునుగాని, కాలమునుగాని, యదృష్టమునుగాని, యెప్పుడును వారింపఁజాలవో, యట్లే క్రుద్ధుండగునన్నును వారింప నెవ్వరికి నలవిగాదు. *మును పుండినట్లే సొగసు గులుకుపలువరుసతోఁగూడి, ఏకంటను లేకుండుమిథిల

---

* ఇందులకు మూలము 'పురేవ మే చారుదతీ మనిందితాం దిశంతి సీతాం యదినాద్య మైథిలీమ్ సదేవగంధర్వమనుష్యపన్నగం జగత్సశైలం పరివర్తయామ్యహమ్' విశేషార్థము:—(పురేవ) మునుపటివలె, (మే చారుదతీం) మా యింటివానిగ యునుగూర్చి నేనుపోకయును నన్నుఁబాసి 'ఈ మృగమునుబట్టి నాకుఁ దెచ్చియిమ్ము' అని యిచ్చిన పేచిఅంగవ్వవన్నివదో అనవ్వుతోఁడనే దాని నాకొసంగ రేని, (అనిందితాం) నింద కలిగింపనిదానిని - దానిని బహుయవనదున నేను జగమునంతయు దహించినను ఇది నిందితమని యెవ్వరును నాపై నింద మోపరని భావము. కావుననే సర్వజ్ఞుఁడగు వాల్మీకిముని సుందరకాండమున 'యది రామస్సముద్రాంతాం మేదినీం పరివర్తయేత్ । అస్యాః కృతే జగచ్చాపి యుక్తమిత్యేవ మే మతిః' రాముఁడు కాలాగ్నివలె క్షుభితుఁడై, సముద్రము కడపలగాఁ గలభూమినంతయు తలక్రిందు చేసినను అది తగు నేయని నాయభిప్రాయము' అని చెప్పెను; (సీతాం) నాఁగటిచాలునఁ బుట్టిన అయోనిజ గాన కౌసల్యకడుపునఁ బుట్టిననాకంటెను అతిశయించినదానిని, (మైథిలీం) సిరిశ్రేష్ఠుఁడగు జనకచక్రవర్తికడుపునఁ బుట్టుటచేత నాకు సాటియైనదానిని, ఇట్టి సీతను దేవతలొసంగ రేని, దేవమనుష్యాదులతోఁ గూడినప్రపంచమునంతయును, (పరివర్తయామి) నాశము చేయుదును లేక మఱియొకవిధము గావింతునని యర్థము. సర్వలోకములకును సంభూతమరణము నే కావింతునని యర్థము.

రాజనందనను సీతను దేవతలు నాకిపు డొసంగరేని దేవగంధర్వ మనుష్యపన్నగుల తోడను పర్వతములతోడనుం గూడ ప్రపంచమునంతయు నాశము గావించెదను అనెను. ఇది యఱువదినాలవసర్గము.

లక్ష్మణుఁడు రామున కూఱట చెప్పుట.

అటు సీత యపహృతయైనందులకు స్రుక్కి పురపురఁబొక్కుచు రాముఁడు ప్రళయకాలాగ్నియుంబోలె లోకముల నాశముసేయం బ్రవృత్తుండై యెక్కుపెట్టిన వింటిపైఁ జూడ్కులునిగుడ్చుచు, మాటిమాటికి నిట్టూర్పులువిడుచుచు, యుగాంత కాలరుద్రునికైవడి జగమునంతయు దహింపఁజూచుచు, ఇదివఱ కెన్నఁడు దాల్పని భయంకరాకారమునొంది పరమక్రుద్ధుండై యుండం జూచి లక్ష్మణుఁడు లోకనాశము కలుగు ననుభయమున నోరెండ చేమోడ్పుగీలించి 'నీవు ముందింతవఱకు,మృదుస్వభావుండును జితేంద్రియుండును సర్వభూతహితరతుండు నై యుండి యిప్పుడు కోపవశమునం జిక్కి నీయాస్వభావమును వదలుట యుచితముగాదు.చంద్రునియందుఁ గాంతియు, సూర్యునియందు వెలుఁగును, వాయువునందుగతియు, భూమియందు క్షమయును, ఇట్లొక్కొక్కరియం దొక్కొకటి నియతముగానుండును. నీయందు ఇవి యన్నియును, సాటి లేనియశస్సును నియతములై యుండును. (ఒక్కరథమే చూపట్టుచున్నది. ఒక్కనిజాడయే తెలియుచున్నది. కావున నొక్కఁడే నీకపరాధము సేసిన వాఁడు) ఒక్కఁడు చేసినయపరాధమునకు నిరపరాధము లగులోకములనన్నింటిని వధించుటయర్హము గాదు. ఆయుధములతోను, ఇతరములయిన యుద్ధపరికరములతోను గూడ విఱిగిపడి యున్నయీయుద్ధరథము ఎవ్వనిదో, ఏ పగతునిచే విఱువఁబడెనదో, విఱువఁబడిన దెందులకో మఱి యెందులకుఁగానో నాకేమియుఁ దెలియకున్నది. రాజకుమారా! ఈప్రదేశము గుఱ్ఱములగొరిజలచేతను రథచక్రములచేతను క్రొట్లుపడి నెత్తురుబొట్లం దడిసి మిక్కిలి దెడిదముగా నున్నది. కాన యిం, దింతకుమునుపు మహాయుద్ధము జరిగినదని కానవచ్చుచున్నది. మేటిమాటకారీ! ఈయుద్ధ మొక్కరథికునిదిగానే యున్నది; ఇద్దఱిదిగాఁగాని పెక్కండ్రదిగాఁగాని కానిపింపలేదు. ఏలయనఁగా, గొప్పసేనయుండినట్లు అడుగులజాడ భూమియందు నగపడలేదు. ఒక్కనికిఁగా, లోకములనన్నింటిని నాశముసేయుట యర్హముకాదు. రాజులు తప్పనకుఁ దగినంతదండమేసేయుచు మృదుస్వభావులును మిక్కిలి శాంతులునై యుందురుగదా. నీవైనా, ఆరాజులవంటివాఁడవుమాత్రమే గావు, సర్వకాలములందును సమస్తభూతములకును శరణ్యుఁడవు; పరమగతివి. రామా! ఇట్టి నీకు భార్యనశించుట మంచిదని యెవ్వఁడు తలంచును? యజ్ఞానుష్ఠానమునకు దీక్షితుఁడైనవానికి ఋత్విజులు కావారు లైనయపచారములు సేసినచో అది యాగమునుచెఱిపి తన్నాశమునఁ దమకును సంభవించు ననుభయమున నాతని కా యప్రియములు సేయనో

పరు. అట్లే లోకరక్షకుండ వగునీకు నదులుగాని సముద్రములుగాని పర్వతములు గాని, దేవగంధర్వదానవులు గాని, తామే చెడుదుమనుభయమున, అప్రియ మెంత మాత్రముం జేయఁజాలరు. రాజా! లోకనాశమును విడిచి, నాతోఁడఁగూడి, విలు వట్టి యుండుఁ గలసరమన్షులు తోడ్పడ, సీత నపహరించినపాపాత్ముని వెదకుటయే యుచితము. సముద్రములను,పర్వతములను, వనములను, నానావిధము లయినభయం కరపుగుహలను, నదులను, తామరకొలఁకులను, వెదకుదము. అట్లు ఎచ్చరికమీఱి, దేవగంధర్వలోకములనుగూడ, నీభార్య నపహరించినవాఁడు దొరకునంతవఱకు, వెద కుచుందము. కోసలేంద్రా! దేవతలు సామోపాయంబునకు, నీపత్ని నొసంగరేని, యటుపిమ్మట దండోపాయమునకు యుక్తకాల మగునుగావున దానిని గావింపఁ గలవు. రామా! నీ సుచరిత్రమునను, సామోపాయమునను, వినయమునను, నయ మునను సీత దొరకకపోవునేని, యంతమీఁద బంగారుపింజలు గలిగి, మహేంద్రుని వజ్రమునకు సాటి యగుమేటిబాణములచేఁ దలంచినకార్యమును దీర్చుకొనుము' అనెను. ఇది యఱువదియేనవసర్గము.

లక్ష్మణుఁడు రామున కిఁకఁ జేయవలసిన కార్యమును జెప్పుట.

అంత నార్తిని శోకమునఁ బొక్కుచు, అనాథునివలెఁ బలవించుచు మిక్కిలి యు మోహమునఁ బొందిన రోదనము సేయుచు మనస్సు కుదుగఁజెప్పి యున్న రాముని, ముహూర్తమాత్రమున సుమిత్రాసుతుండగు లక్ష్మణుఁ డూఱడించి యతనిపాద ములఁ రెండింటిఁ బట్టుకొని యతనితో 'రామా! పెక్కుదేవతలు చేరి మిక్కిలి ప్రయా సపడి యతిభోగ్య మగునమృతమును సంపాదించినట్లు లోకగంజకుఁ డగుదశరథుఁ డొక్కఁడు ప్రతోపవాసాదులచే మిక్కిలి దేహప్రయాసముపడి యశ్వమేధాదు లైనగొప్ప కార్యములను గావించి యతిభోగ్యుఁ డగునిన్నుఁ బడసినాఁడు. జనరంజ కుం డైనయామహారాజు, నీ యొక్క నిగుణములచే బద్ధుఁ డై, నిన్నెడఁబాసినంత లకుఁ దాళఁజాలకయే, దేవత్వమునొందెను. ఇది భరతుని వలన విన్నదై నేను జెప్పితిని, కాన యబద్ధముగాదు. నీవు కాకుత్స్థవంశమునఁ బుట్టినవాఁడవు. కాన మహాసత్త్వము గలయప్రాకృతుఁడవు. ఇప్పుడు సంభవించిన యీ దుఃఖమును, సహింపఁజాలవేని, యింక నల్పబలుఁ డగుక్షుద్రుఁ డెవ్వఁడు సహింపఁగలఁడు. పురుష సింహమా! నీ విట్లు దుఃఖితుండ వైనకారణమున, తేజస్సుచే లోకములనెల్ల దహిం తువేని, దానంజేసి పీడితులై ప్రజలు మఱి యెచ్చటికిఁ బోయి యూరట నొందఁ గలరు? ఇట్లు అర్థానర్థములఁ బొందుట లోకములకు స్వభావమే కాని వేఱుగాదు. *నహుషునిపుత్రుఁ డగుయయాతి, యింద్రలోకమునొందియు, అనయమువలన స్వర్గ

---

*ఇంద్రుఁ డసూయవలన యయాతిని 'మీరాజ్యమున నెవ్వఁడు శ్రేష్ఠుఁడని యడుగఁగా నతఁ

మునుండి జాఱిపడి దుఃఖముపాలు పడినవాఁడయ్యె. ఎవ్వఁడు మహర్షి యగునో ఎవ్వఁడు మన తండ్రికిఁ బురోహితుఁడో యట్టి వసిష్ఠునికి నూఱుగురు కొడుకులు పుట్టి యొక్కనాఁడే యొక్కుమ్మడిగా నూఱుగురును విశ్వామిత్రునిచే హతులైరి. సత్య ప్రతిజ్ఞా! ఎవ్వతె జగత్తునకెల్లఁ దల్లియై విష్ణుదేవుని యిల్లాలై లోకముచే నెల్ల మ్రొక్కులు గొనుచుండునో, అట్టియీ భూమికింగూడఁ జలనము కనఁబడుచున్నది. ఇట్లని నీవే నాకుపదేశించితివి. ఎవ్వరు ధర్మప్రవర్తకులో, ఎవరు కాలవిభాగాదుల వలన జగమును ప్రవర్తింపఁజేయుదురో, ఎవ్వరు సమస్తపదార్థములను గోచరింపఁ జేయుటచే జగమునకు గన్నులగుదురో, *ఎవ్వరియందు జగమంతయు నెలకొనియున్నదో, అట్టి మహాబలవంతు లగుచంద్రసూర్యులకుఁ గూడ, గ్రహణము గలుగుచున్నది వేయేల! పురుషతిలకా! మిక్కిలి గొప్పప్రాణులును, మాంధాత నలుఁడు మొదలైన మహాజనులుగూడ, సమస్తభూతాంతర్యామి యగు దైవము సంకల్పము నతిక్రమింపఁ జాలరు. పురుష సింహామా! దేవేంద్రుఁడు మొదలుగాఁ గలదేవతల యందు సైతము, నయానయమూలకము లైనసుఖదుఃఖము లుండునట్లు విన వచ్చుచున్నది. కాఁబట్టి నీవు దుఃఖింపఁ దగదు. నీవు పాపదూరుఁడవు; మఱి వీరుఁడవు; సీత నాశమునొందినను, అపహరింపఁబడినను, నీవు కేవల మొకక్షుద్రునియట్లు దుఃఖించుట యుచితముగాదు. రామా! పదార్థముల నెల్లప్పుడును కలరూపునఁ గనుఁగొనుచు, మిక్కిలి గొప్ప దుఃఖములు సంభవించినను, కృత్యాకృత్య వివేకము చెడకుండ నీయట్టివారలు, ఎట్టి కష్టములయందేని దుఃఖింపరు. పురుష శ్రేష్ఠా! మఱి దేనిచేతను కలంగనిబుద్ధితో, మంచి సెబ్బరలను గలరూపున నాలోచింపుము. అప్పుడు, ఈకష్ట మేలవచ్చెనో తెలియును. మిక్కిలి ప్రాజ్ఞులైనవారు, అప్పటికిఁ దగిన బుద్ధిగలవారై, రాఁగల మంచిచెడుగులను దెలిసికొందురు. పూర్వము చేసిన కర్మముల గుణములుగాని దోషములుగాని ప్రత్యక్షముగాఁ గనుఁగొన శక్యము గాదు మఱి యీ కర్మము లేరీతిని జేసినదియు నిశ్చయింప నలవిగాదు ఫలములనుబట్టియే యూహింపనగును. పూర్వము వానిని జేయకున్నచో, ఇప్పుడు వాని ఫలములు కలుగవు. అప్పుడా కర్మములం గావించి యుండుటంబట్టియే యిప్పుడు వాని ఫలము లనుభవింపవలసి యున్నది. ఇందులకు దుఃఖింపనేల? రామా! నీవే మున్ను నాకీ విషయములన్నియు నిట్లు బహువిధముగా బోధించియున్నావు.

మా యభార్గవాదియగుటచే 'శేనే శ్రేష్ఠుఁడ' నఁగా, అంత నింద్రుఁడు 'నీ వాత్మశ్లాఘివి; స్వర్గమున నుండఁ దగవు' అని క్రిందఁ ద్రోయించినకతమున యయాత్యాదు

*ఇందులకు 'యత్రసర్వం ప్రతిష్ఠితమ్' అని మూలము సమస్తలోకుల స్వరూపస్థితిప్రవృత్తులు ఎవ్వరివలన జరుగుచున్నవోయని భావము. అనఁగా 'ఆదిత్యా జ్జాయతే వృష్టి స్తతోఽన్నం మతో జాయతే' అన్నట్లు సూర్యుఁడు వర్షహేతువును చంద్రుఁడు ఓషధిహేతువునై జగములనురక్షించుటచే, నిట్లు చెప్పఁబడెరని తెలియునది

బృహస్పతి తానేయైనను, సర్వజ్ఞుఁడగు నీ కెవ్వఁడు బోధింపఁగలఁడు? మహాప్రాజ్ఞా! నీ బుద్ధి దేవతలకుఁ గూడఁ గలుగఁజాలదు. అయితే నీ యొఱుక యిప్పుడు దుఃఖముచే మాఱుపడియున్నది గావున నేను దానిని మేలుకొలుపుచున్నానుగాని వేఱుగాదు. ఇక్ష్వాకుకులతిలకా! స్వర్గమందు సాత్త్వికమగు దేవగంధర్వాది ప్రాణిసమూహమును జూడుము. మనుష్యలోకమందు బ్రాహ్మణాదిప్రాణిజాలమును జూడుము. సర్వలోకములను రూపుమాపం జాలిన నీపరాక్రమమును జూడుము. అట్టి వారిపై ఇట్టిపరాక్రమము నెఱపఁదగదని నీకే తెలియును. కావున శత్రువు లెవరో వారిని వధింపఁ బ్రయత్నింపుము. పురుషతిలకా! సమస్తమును నాశము సేయుటవలన నీకుఁ బ్రయోజనమేమి? పాపాత్ముఁడు శత్రుఁ డెవ్వఁడో తెలిసికొని వానినే నీవు నాశముసేయుట దగును' అనెను. ఇది యఱువదియాఱవసర్గము.

—⟡—

రాముఁడు జటాయువుం గని దుఃఖించుట.

రాముఁడు తాను పెద్దవాఁడయ్యును, సారగ్రాహి యగుటవలన, చిన్నవాఁడగు లక్ష్మణుఁడు మిక్కిలి సారయుక్తం బగు మేలిమాటను జెప్పఁగానే, యది యంగీకరించెను. మహాబాహుఁ డా రాముఁడు, తనకుఁ గలిగినకోపము నడంచుకొని, చిత్రం బగుధనువు నూని, లక్ష్మణునితో 'నాయనా! లక్ష్మణా! ఏమి సేయుదము? ఎచ్చటికని పోవుదము. సీత నేయుపాయమునఁ బొందఁ గలుగునో యాలోచింపుము' అనెను. అట్లు పరితాపమునఁ బొక్కుచున్న రామునింజూచి లక్ష్మణుఁడు 'ఈజనస్థానమున రాక్షసులు పెక్కండ్రు తిరుగుచుందురు, పలువిధములైన చెట్లు చేమలును గలవు. కాన యిందే నీవు వెదకనలయును. ఇందుఁ గొండలందలి దుర్గమములైన ప్రదేశములును పగుళ్లు పాఱినబండలసందులును, పాషాణసంధులును, నానామృగములు చెరసి చెరసి భయంకరములుగా నుండుపలువిధములైనగుహలును, కిన్నరులవాసస్థానములును, గంధర్వమందిరములును గలవు. వానినెల్ల నీవు నాతోఁ గూడ, సన్నద్ధుఁడవై వెదకుట యొప్పును. పురుషతిలకా! నీయట్టి బుద్ధిసంపన్నులును మహాత్ములునగువారు, వాయువేగమునకుఁ బర్వతములు చలింపనట్లు, ఆపదలకు చంచలచిత్తులుగారు' అనెను. లక్ష్మణుఁ డిట్లు చెప్పఁగా రాముఁడు సీత యగపడమికిఁ గోపంబుగదుర వెడిదంబగు క్షితివాతియమ్మును వింటఁగూర్చి లక్ష్మణునితోడం గూడి యా వనమంతయుఁ దిరిగెను. అంత రాముఁడు, పర్వతశిఖరము వలెఁ జూపట్టుచు నెత్తుటం దోఁగుచు నేలంబడియున్న పక్షితిలకుని మహాభాగుఁడగు జటాయువుని గాంచెను. రాముఁడు పర్వతశిఖరాకారుఁ డగు నా జటాయువుం జూచి, లక్ష్మణునితో, 'జనకరాజసుతను సీతను వీఁడే భక్షించినవాఁడు. ఇందులకు సందేహము లేదు. ఈరాక్షసుఁడు గృధ్రరూపము దాల్చి యీవనమున నున్నాఁడు.ఇది స్పష్టము. వాలుఁగన్నులు గలనావన్నెలాఁడిని సీతను బట్టి తిని హాయిగాఁ గూర్చు

న్నాఁడు. వాతులు తళతళ మెఱయు గుఱి దప్పక దూఁకునట్టి బెట్టిదపుబాణముల వీనిని బొరివుచ్చెదను' అనెను. రాముఁ డిట్లు చెప్పి యంతం గుపితుం డై, వింటఁ గత్తి వాతియమ్ముం గూర్చి, సముద్రపర్యంత మైనభూతలమంతయు వడఁకించువానిం బోలె నడుగు లిడుచు నా గద్ద కెదురుగా వేగపోయెను. ఆ పక్షియు దుఃఖితుఁ డై న దశరథకుమారుని రామునిం జూచి నురుఁగును నెత్తురును గ్రక్కుచు దీనవాక్యముల 'ఆయుష్మంతుఁడా! నీవు ఎవ్వతిని, మేలిమూలికనుంబోలె మిక్కిలి నెమ్మచ్చరికతో మహావనమున వెదకెదవో యాసీతను నా ప్రాణములను రెంటిని రావణుఁ డపహరించినాఁడు. రామా! నీవును లక్ష్మణుఁడును లేకుండునప్పుడు, బలవంతుఁ డగు రావణుఁడు సీత నపహరించుకొని పోవుచుండఁగాఁ జూచితిని. నే నంత అపహృత యై పోవుచున్న సీతం జూచి యాబిడ కభిముఖముగాఁ బోయి రావణుని రణమున మార్కొని, యిప్పుడు నే వానిరథమును నుగ్గునూచ చేసి దానినుండి వానిని క్రిందఁ గూలునట్లు గావించితిని. రామా! నాచే విఱువఁబడినయీవిల్లు రావణునిది; పడియున్న యీ కవచమును వానిదే. నాచే భగ్నమైన యీ యుద్ధరథమును వానిదే చూడుము. నా ఱెక్కలతాఁకున యుద్ధమునఁ గూలినవీఁడును వానిసారథి యగును. రావణుఁడు, నే నలసియుండఁగా, నా ఱెక్కలను ఖడ్గముచేఁ జక్కాడి, జనక మహారాజసుతను సీతను దీసికొని యాకాశమున కెగసిపోయెను. నన్ను ముందే రాక్షసుఁ డొకమాఱు చంపియున్నాఁడు. మరల నీవును జంపకుము' అనెను. అప్పుడు రాముఁడు తనకు జటాయువు సీతంగూర్చి చెప్పిన ప్రియవృత్తాంతమును వినఁగానే, మొగమునిండఁ గన్నీళ్లు గాఱ తాపము రెట్టించి తల్లడిల్లినవాఁ డయ్యె. అతఁ డంత గద్దలరాజును గౌఁగిలించుకొని చేతనున్న వెనువింటిని దిగవైచి, దుఃఖపరవశుం డై మూర్ఛిలి నేలఁబడె. లక్ష్మణుఁడును దానును రోదనము సేసెను. జటాయువు తానొంటిమొగుఁ, మిక్కిలి యిఱు కైనదారిని, ఇంతవఱ కెవ్వరికిని బోనలవిగానిదుర్గ ప్రదేశమున, దయతోఁ గనకుఁ దోడ్పడు తెరువరు లొక్కరుఁడును లేక, హతుఁ డై యతికష్టమున నిట్టూర్పులు వుచ్చుచుండఁగాఁ జూచి, రాముఁడు దుఃఖ మినుమడింపఁగా లక్ష్మణుం జూచి* 'రాజ్యమును బోఁగొట్టుకొంటిని. వననుండు వాస మైనది. సీతయుఁ గానకపోయినది. జటాయువుడును హతుఁ డయ్యెను. ఇట్టి నా దౌర్భాగ్యము అగ్నిహోత్రు నైనను దహించునే.

---

* ఇందులకు 'రాజ్యాద్భ్రంశో వనేవాసః సీతానష్టా ద్విజో హతః। ఈదృశీయం మమాలక్ష్మీ ర్నిర్దహే దపిపావకమ్' అని మూలము. 'నచాస్యంసుహతీం లక్ష్మీం రాజ్యనాశోఽపకర్షతి' 'రాజ్యనాశము ఇతని గొప్పశోభను ఎంతమాత్రమును తీసివదిగాదు' 'వనవాసో మహోదయః' 'వనవాసము మిక్కిలి యభ్యుదయకర మైనది' అని రాముఁడు రాజ్యనాశమును వనవాసమును తనకు మిక్కిలి యభీష్టములు గానవిగా నున్న చెప్పినను, ఇప్పుడు వానివలన సీతావిశ్లేషమును జటాయువువియోగమును గలుగుటంబట్టి యవియే తనకు అనర్థకరములైన వని చెప్పుచున్నాఁడు, (రాజ్యాద్భ్రంశః) ఆకస్మికముగా లభించిన రాజ్యము తప్పిపోవుట, (వనేవాసః) రాజ్యముపోయినను అందు విచ్ఛపుప్పత్తిలోనైనను నిలువ శక్యమగునుగదా.

ఇప్పుడు నేను తాపము చల్లారుటకై జలపూర్ణమగు మహాసముద్రములోఁ బోయి నోలాడితినేని, ఆ నదీపతిగూడ నాదౌర్భాగ్యమున నెండిపోవును. ఇది నిశ్చయము. ఇట్లొకటిపై నొకటిగా సాగివచ్చుచున్న పెనుదుఃఖములవలలోఁ జిక్కియున్నానే! ఇట్టినాకన్న నధికదౌర్భాగ్యుఁడు జంగమస్థావరసహితమైన యీ ప్రపంచమునం దెచ్చటను లేఁడు. నా తండ్రిచెలికాఁడైన యీ గృధ్రరాజు, నాదౌర్భాగ్యమున, ముదిమికాలమందు, నిహతుఁడై నేలం బడియున్నాఁడు' అనెను. రాముఁ డిట్లు పలువిధములం జెప్పి లక్ష్మణుండును దాను, తమ తండ్రియెడలఁ జూపునట్లు స్నేహగౌరవములు చూపుచు, జటాయువును, దేహమంతయుఁ దడసెను రెక్కలు ద్రుంపఁబడి, నెత్తుటఁదోఁగి, పడియున్న యా గృధ్రరాజును, రాముఁడు కౌఁగిలించుకొని 'నాకుఁ బ్రాణములతో సమానురా లయినసీత యెక్కడఁ?' అని పలుకు చెప్పి దుఃఖపరవశుఁడై నేలంబడెను.

ఇది యఱువదియేడవ సర్గము.

—•◆రాముఁడు జటాయువున కగ్నిసంస్కారాదులు గావించుట◆•—

రాముఁడు భయంకరుఁడగు రావణునిచే హతుఁడై నేలంబడి యున్న జటాయువుం జూచి మిక్కిలియు నెయ్యము గూర్పు లక్ష్మణునితో 'ఈ పక్షి, నా ప్రయోజనమునకై పూని, యుద్ధంబున రాక్షసునిచేత హతుఁడై విడువరాని ప్రాణములను విడుచుచున్నాఁడు. లక్ష్మణా! వీని దేహమునందు మిగులను మిగిలో సూక్ష్మముగాఁ బ్రాణమున్నది. కావున నేఁడితఁడు వెలుఁగు నన్నుమై నీక్షించుచుఁ గనఁబడుచున్నాఁడు. జటాయూ! నీకు మాటచెప్పుటకు శక్తియుంటేని సీతను గలిసి చెప్పుము. శుభంబగుఁగాక. నిన్ను రాక్షసుఁడు వధించినసంగతియుఁ జెప్పుము. రావణుఁ డెందుకుఁగా సీత నపహరించినాఁడు? నా ప్రియురాలిని అపహరించుకొనిపోవునంతటియపకార మేమి నేను వానికిఁ జేసితిని? పక్షిసత్తమా! చంద్రబింబమువలె మనోజ్ఞమై యుండునాసీత మొగము అప్పుడెట్లుండెను? అప్పుడు సీత యేమేమి చెప్పినది? తండ్రీ! ఆ రాక్షసుని వీర్య మెట్టిది? వానిరూప మెట్టిది? వానినెను లేమి? వాఁడుండుగృహ మెచ్చట? నే నడుగుచున్నాను, చెప్పుము' అనెను. అంత, జటాయువు, దీనమనస్కుండై నొడ తెగక పలవించుచున్న యా రామునిం జూచి మిక్కిలియు సురిఁగిన యెలుఁగున 'రాక్షసేశ్వరుఁడగు రావణుఁడు మాయచే, పెనుగా

అగ్నియును శోకపోయును, తనకు వనమంతా వాసము చేయుదుము, (వనే వాసః) వనవాసమందును అధికమైన జనుల యెడఁబాటు లేకుండ నేను హాయిగా నుండవచ్చును అదియును నిక నీతియు మాయమైనది. (నాతో ద్విజ.) అభిమతులైనవారలు ఎడఁబాసినను బంధుజనులైనను సమక్షమునందుండిరేని దుఃఖము అడఁచుకొనవచ్చు నన్న నిట జటాయువును గతించెను. (అవృత్తి) ఇట్టి యంతటిదుఃఖమునందు పర్యవసించినట్టి, (మమ అలక్ష్మీః) నాదౌర్భాగ్యము, (పావక మవ నిర్దహేత్) సర్వవస్తువులను దహించునట్టివాఁడైనను అగ్నినిగూడ దహించును. ఎప్పుడును నన్నెడఁబాయు ప్రసక్తియే లేకుండు లక్ష్మణునిగూడ ఎడఁబాయునట్లు చేయునని యర్థము;— తిలకోక్తి

లిని మబ్బులను బుట్టించి చీఁకటి గ్రమ్మఁ జేసి యాకాశమార్గమున సీత నపహరించి కొనిపోయినాఁడు. నాయనా! నేను బడలియుండునపు డా రాక్షసుఁడు నా ఱెక్కలం దెగనఱికి, జనకరాజసుతను సీతను దీసికొని దక్షిణదిక్కుగాఁ బోయెను రామా! నా ప్రాణములు మరణవేదనచేఁ బీడితములై క్రుంగిపడుచున్నవి. దృష్టి మసిబడుచున్నది. వట్టివేళ్ల చేత నయిన వెండ్రుకలు గల* బంగారువృక్షములు నాకంటి కగపడుచున్నవి. రావణుఁ డేముహూర్తమున సీతను గొనిపోయినాఁడో యా ముహూర్తమున, దారపోసికొన్నసొమ్ము శీఘ్రముగా సొంతదానిని జేరును. రామా! ఆ ముహూర్తమునకు విందమని పేరు. ఇది రావణునకుఁ దెలియదయ్యె. కావున నీవు పోఁగొట్టుకొన్న సీతను మరలఁ బొందుదువు. రాక్షసేశ్వరుఁ డా రావణుఁడు సహాయురాలిని సీత నపహరించి గాలమును మ్రింగినమత్స్యమువలె తప్పించుకొని పోయినను శీఘ్రముగనే నాశమునొందఁగలఁడు. జనకరాజసుతను సీతఁగూర్చి నీ వెంతమాత్రము వ్యథపడవలదు. యుద్ధమున రావణునివధించి శీఘ్రంబున సీతం బొంది యానందించెదవు'† అనెను. ఇంతవఱకు జటాయువు తెలివిదప్పక రామునితో ప్రత్యుత్తరములు పలుకుచుండెనుగాని యిప్పుడు మరణము మిక్కిలి దాపింపఁగా నతనినోటనుండి నంజుడుతోఁ గూడ నెత్తురు దొరఁగెను. జటాయువు! 'రావణుఁడు విశ్రవసునికి ఔరసపుత్త్రుఁడు; కుబేరునకుఁ దమ్ముఁడు' అని యింతమాత్రమే చెప్పి యంతమీఁద రాముఁ డడిగిన రావణునివీర్యగృహాదులను చెప్పుటకు మున్నే యొకరాని ప్రాణములను దొలంగినవాఁడయ్యె. రాముఁడు చేతులు మోడ్చి 'చెప్పుము చెప్పుము' అని యడుగుచుండఁగానే జటాయువుప్రాణములు శరీరమును బాసి యాకాశమున కరిగినవి. అప్పుడు జటాయువు మరణవేదనచే శిరసును నేలపైనుంచి కాళ్లు సాఁచి దేహమంతయు విలవిలఁగొట్టుచు ‡ ప్రాణములువిడిచి నేలంబడియుండెను. అల నాల్చుటచే పాటున నలఁగి యొజ్జనైనకన్నులతోఁ జచ్చిపడియున్న పర్వతాకారుని జటాయునింజూచి రాముఁడు పరమదుఃఖితుండై లక్ష్మణునితో 'ఈపక్షి, రాక్షసులయునికిపట్టయిన యీ దండకారణ్యమునఁ బెక్కుసంవత్సరములు హాయిగా నిర్భయముగా నుం

---

* మరణకాలమున బంగారుమయములగు వృక్షములు కనఁబడునని జ్యోతిశ్శాస్త్రప్రసిద్ధి.

† ఇందులకు 'పుత్త్రో విశ్రవసస్సాక్షా ద్భ్రాతా వైశ్రవణస్య చ' అనిమూలము. ఇది పూర్వార్థము ఉత్తరార్థమున రావణుని వీర్యాదులను జెప్పుటకుమున్నే జటాయువు మృతుఁడయ్యెను కవి, దీనినే పూర్వార్థముగాఁగొని సంపాతివచనమున, 'అధ్యాస్తే నగరీం లంకాం రావణో రాక్షసేశ్వరః' అని యుత్తరార్థము చెప్పినాఁడని లోకాచార్యులు చెప్పియున్నారు

‡ రావణునిచే వాలుఁడైన జటాయువు ఇంతవఱకుఁ బ్రాణములు పెట్టుకొని యుండుటకు ... చో నిది సీత యనుగ్రహమువలన నని తెలియుచున్నది. స్కాందమున 'దేవీ మాం ప్రాహ రాజేంద్ర యావత్త్వం ... ధారణం ... స్తావ ... ప్రాణా ఇ త్యాహ జానకీ' 'రాజేంద్రా! దేవి నన్నుఁజూచి నీతో మాటాడునంతవఱకు నాప్రాణములుండునని చెప్పినది' అనియున్న దని మహేశ్వరతీర్థులు.



౭౮౧ రాముఁడు జటాయువునకు మోక్ష మిచ్చుట.

డి, యిచటనే మృతుండయ్యెను. ఎవ్వఁడు పెక్కువేల సంవత్సరములు వయస్సుగలిగి చిరకాల మభ్యుదయముతోఁ గూడియుండెనో, యట్టి యీ జటాయువుగూడ నిప్పుడు హతుండై నేలంబరుండియున్నాఁడు. కాలము నెవ్వరికిని గడవ నలవిగాదు. లక్ష్మణా! ఈజటాయువు నా కుపకారము సేయువలయునని సీతను రక్షింపఁబోయి బలవంతుఁడగు రావణునిచే హతుండై యున్నాఁడు చూడుము. ఈపక్షిరాజు, తండ్రితాతలనాటినుండి వచ్చినగొప్ప గృధ్రరాజ్యమును విడిచి నానిమిత్తమై ప్రాణములు వదలినాఁడు. లక్ష్మణా! అంతటను, మృగపక్షిజాతులందుఁగూడ, సాధువులును ధార్మికులును శూరులును శరణ్యులు నగువారు గనఁబడుచున్నారు. పరంతపా! నాకు సీత యపహృతయై పోవుటచేఁ గలిగిన దుఃఖమును, నాకొఱకై జటాయువు నశించుటచేఁ గలిగిన దుఃఖమువలె నంత యెక్కుడుగా నాకుఁ దోఁపలేదు. నాకు శ్రీమంతుఁడును మహాకీర్తిమంతుఁడు నగు దశరథమహారాజెట్లో యట్లే యీపక్షిరాజును పూజ్యుఁడును, మాన్యుఁడు నగుచున్నాఁడు. లక్ష్మణా! కట్టెలు దెమ్ము. నానిని మథించి యగ్ని సంపాదించి నానిమిత్తము మరణమునొందిన గృధ్రరాజునకు దహనసంస్కారము సేయఁగోరెదను. లక్ష్మణా! భయంకరుండగు రాక్షసునిచే హతుండై నయీపక్షినాథుని చితిపైనుంచి దహనము సేయఁగోరెదను. మహాబలుఁడ వగు గృధ్రరాజా! యాగములు సేయువారికి గల లోకములును, ఆహితాగ్నులకు [illegible] సేయువానప్రస్థుల లోకములుగు

[illegible] (ప్రాణాహుతిం గృధ్రానాం [illegible]) [illegible] (అగ్నిహోత్రులకు) [illegible] (మహాయాం [illegible]) [illegible] సర్వక్షేత్రములైన, [illegible]

నో, సన్న్యాసు లేలోకమును బొందుదురో, భూభోగములను త్యజించినవైష్ఠికుల కే లోకము గలుగునో, నాచే సంస్కృతుఁడవై వానిని బొందుము. నాయనుజ్ఞఁబొంది

వ్యనాత్తిమేవనాత్తమేషు' ఇత్యాద్యుక్తప్రసిద్ధములైన విష్ణులోకములు - ఇచట బహువచనము విష్ణులోకమునందుఁగల అవయవములగు పెక్కులోకములంబట్టి కలిగినవని తెలియునది. (గచ్ఛ)పొందుము. నాచే సంస్కృతుఁడవై యజ్ఞశీలాదిలోకములను అనుజ్ఞాతుఁడవై విష్ణులోకములను బొందుము. భగవంతుని పరస్వరూపమునకే ముక్తిప్రదానము లక్షణముగావున మనుష్యభావము నటించుశ్రీరాముని కిది యెట్లు చెల్లునన్నచో 'సత్యేన లోకాన్ జయతి' అని రాముఁడు కాపాడించినధర్మవిశేషముచే సర్వలోకములను స్వాధీనములఁజేసికొన్నాఁడు గావున నిది చెల్లునని తెలియునది.

అర్థాంతరము:—(మయాసంస్కృతః) నాచే సంస్కారముఁబొంది, (తతోఽనుజ్ఞాతః) దానివలన అనుజ్ఞఁబొందినవాఁడవై, నీవు, యజ్ఞశీలుఁ డెందరైనవారియొక్క చేయఁబడిన గలవో, (తాన్ లోకాన్ గచ్ఛ) ఆలోకములను బొందుము. అన్ని లోకములను (మాం ప్రతి) నన్ను బొందుము 'సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా' అన్నట్లు ముక్తినెందుము బొందుదువుగాక. ఇట్లు ముక్తినిచ్చినచో నిర్హేతుకముగాను ముక్తిదానము చేయవచ్చుననియు ప్రసక్తిగలుగుచున్నదన్నచో, భగవంతుఁడు, తనకార్యమును గూర్చి జటాయువు ప్రాణత్యాగముచేసినదియే హేతువుగాఁగొని ముక్తినిచ్చినాఁడు గాని నిర్హేతుకముగాఁగాదు. కాఁబట్టియే నృసింహపురాణమున 'మత్కృతే నిధనం యస్మాత్ త్వయా ప్రాప్తం ద్విజోత్తమ।తస్మాత్ మమ ప్రసాదేన విష్ణులోకమవాప్స్యసి' 'పక్షిశ్రేష్ఠా! నాకొఱకై మరణమునొందితివిగావున నాయనుగ్రహమువలన విష్ణులోకమును బొందుదువు' అని చెప్పఁబడియున్నది. కర్మముచే ముక్తియెట్లుకలుగును 'కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః' 'జనకాదులు కర్మముచేతనే సిద్ధినిబొందిరి' అనికర్మమున ముక్తికలుగును. 'నాన్యః పన్థా అయనాయ విద్యతే' అను శ్రుతిచే ముక్తికిఁ గర్మముండ వలయునే యన్నచో పరమాత్మ తప్పమఱొక్కఁడు లేనంతట ముక్తిహేతువగుటచే యీ శ్రుతికి విరోధము లేదని యున్నది. అపరమాత్మగారు ప్రధానముగా నిట్టి ప్రాకృతుఁడు గాన గోమకుఁడేనని తెలియునది.

అర్థాంతరము:—మహాసత్త్వ యుగల ఓగృధ్ర! రాజా! నాచేత సంస్కృతుఁడవైన నీవు నాచే ననుజ్ఞాతుఁడవై, (అనుత్తమాన్ లోకాన్) మిక్కిలి శ్రేష్ఠములైన నాలోకములను, (గచ్ఛ) బొందుము. ఆనుషంగికముగా, (యజ్ఞశీలానాం యాగినాం) యాగశీలురైనవారి దేలోకములో, (ఆహితాగ్నేః) గాని, పత్యాహానిరియుగతోఽన్నిరతుఁడైనవానికి, ఏలోకమో— శ్రుతి 'అగ్నిహోత్రం జుహోతి యావజ్జీవం' అని యారంభించి 'తస్మాదగ్నిం పరమం వదన్తి' అని అగ్నిహోత్రమునుగూడ ప్రశస్తముగా ప్రతిపాదించుటచే దీనికిని ప్రత్యేకలోకము ఫలముగాఁ గలదని తెలియునది. (అపరావర్తినాం) యుద్ధమునందు మఱలనివారికి ఏలోకమో-జటాయువు అపరావర్తుఁడైనందులకు ఫలము అప్పుడే సిద్ధించియున్నదిగాన ఇప్పు డియ్యవలసినది లేదు. కనుక నిచట అపరావర్తుంగతి చెప్పుట దృష్టాంతముగో లేకమిఁయు, తిర్యక్కులకు యజ్ఞాదులం దధికారములేనందున తత్ఫలప్రాప్తి మేయెట్లఁ బగినని కనుక ఎట్లు అపరావర్తులుగలవి బొందుదురో అట్లే యజ్ఞశీలాదులలోకములనుగూడ, గ్రహ్మాప్తిని పసులొ్వాదులను బొందునట్లు, పొందుమనుట. ఉపలక్షణము,(భూమిప్రదాయినాం) అనుటను, భూదానము చేసినవారికి ఏలోకమో అని యర్థము. ఈలోకములన్నియు ఆనుషంగికములుగాఁ బొందుముఅని యర్థము.

తనిశ్లోకః:— గతి యుగుఁగాలోకము. తిర్యక్కులకు కర్మమునం దధికారములేకపోయినను, సంస్కారముచే బొందనివారికి పరలోకము లేనందున నీవు,(మయాసంస్కృతః) నాచే సంస్కారము

యుత్తమంబులగు విష్ణులోకంబులను బొందుము' అనెను. ధర్మాత్ముఁడా రాముఁడిట్లు చెప్పి, యాపక్షిరాజును, దీపనార్హం బగుచితిపై నెత్తిపెట్టి, దుఃఖితుండై తనబంధువునుంబోలె మంత్రపూర్వకముగా దహించెను. అంత వీర్యవంతుఁ డగు రాముఁడును లక్ష్మణునితోడ నడవికిఁ బోయి పెద్దకేసరిమృగములను జటాయువునకుఁగా జంపి, పిండప్రదానముకొఱకు దర్భలుఁ బఱచెను. మహాయశుం డారాముఁడు, ఆకేసరిమాంసములఁ దీసి ముద్దలుగాఁజేసి మెచ్చులుగులుకు పచ్చనిపచ్చికనేలపయిని జటాయువున కొసఁ

నొందినవాఁడవగుచు, నాయనుజ్ఞచేతనే (అను త్తమాన్ లోకాన్ గచ్ఛ) అను త్తమములైన లోకములను బొందుము (అపరావర్తినాం) 'న స పునరావర్తతే' అనిశ్రుతిచెప్పిన పునరావృత్తిరహితు లగుముక్తులయొక్క, (లోకాన్) అని పూజార్థము బహువచనము; లేక పరమవ్యోమమందు అవాంతరలోకములు పెక్కు లుండుటంబట్టి 'విశ్వతః పృష్ఠేషుసర్వతః పృష్ఠేష్వను త్తమే షూ త్తమేషు' అనియిందు బహువచనము నిర్దేశింపఁబడినట్లు ఇచటను బహువచననిర్దేశమని తెలియునది, (యజ్ఞశీలానాం) యజ్ఞశీలాదులలోకములమార్గముగా అపరావర్తులలోకమును బొందుమనియర్థము. అపరావృత్తిలోకమును బొందుట నృసింహపురాణమునను 'మత్కృతే మరణం యస్మాత్' ఇత్యాదులచేఁ జెప్పఁబడినది. భగవంతుఁ డగురాముఁడు తిర్యక్కగుజటాయువునకు సంస్కారము సేయుటయెట్లు? అన్నచో 'నశూద్రా భగవద్భక్తాః' 'భగవద్భక్తులు శూద్రులుగారు' అనుచో శూద్రశబ్దము పశుపక్ష్యాదులకుఁగూడ నుపలక్షకము భగవద్భక్తులగుసర్వప్రాణులకును మోక్షాధికారము తెలియుచుండుటచే నిది యుక్తమేయని తెలియునది ఇట్లుండఁగా, జటాయువునకు మోక్షమొసఁగుటవలన రాముఁడు పరమాత్ముఁడగుటప్రతీతమగుచున్నది 'త్వంగతిః పరమాతే' ఇత్యాదులచే బాలకాండమునను 'సహిగత్వా రుదీర్ణస్య' ఇత్యాదులచే యుద్ధకాండమునను 'సీతాలక్ష్మీర్భవాన్ విష్ణుః' ఇత్యాదులచే శ్రీమహాభాగవతమునను శ్రీరాముఁడు పరమాత్ముఁడగుట స్పష్టముగా చెప్పఁబడియున్నది. ఇట్లుసమస్తకల్యాణగుణాకరుఁడై రావణాదివధముచే లోకహితము సేయుటకై తానె దశరథగృహమున నవతరించిన శ్రీమద్రాముఁడు సీతంగూర్చి విలపించుటయెట్లు? అన్నచో ఇదిసత్యమే, కాని దోషముకాదు. 'వ్యసనేషు మనుష్యాణాం భృశం భవతి దుఃఖితః' 'మనుష్యులకు వ్యసనములు కలిగినప్పుడు తామిక్కిలియు దుఃఖితుఁడగును' 'నిశ్చితాపి హి మే బుద్ధిర్వనవాసే దృఢవ్రతా। భరతస్నేహ సంతప్తా బాలిశీక్రియతే పునః' 'నాబుద్ధి నిశ్చితమై వనవాసమందు దృఢముగా నెలకొనియుండెనను భరతునియందలి స్నేహముచే తపించుచున్నదై మరల బాలిశము - అజ్ఞగా వనవాసమునిడిచి భరతునియుద్ధకురాఁజామనట్టిదిఁ ఆగుచున్నది' 'సీతాపహరణజ దుఃఖంన మే సౌమ్య తథాగతం। యథా వినాశో గృధ్రస్య మత్కృతే చ పరంతప' 'పరంతపా! సీత యపహరింపఁబడుటచేఁ గలిగినదుఃఖము జటాయువునాకై నశించుటవలనఁగలిగిన దుఃఖమువలె నంతయిక్కువగా నాకుఁ దోఁపలేదు.' అని యీప్రకారమున సర్వేశ్వరుఁడుగూడ ఆశ్రితులవలన వాత్సల్యమువలన వారిదుఃఖమున తానును దుఃఖితుఁడుగా కనఁబడుచున్నాఁడు; వారి దుఃఖములను బోఁగొట్టుచున్నాఁడు;అని బుధియభిప్రాయముగాఁ దెలియునది. మఱికొందఱు 'మర్త్యావతారస్త్విహ మర్త్యశిక్షణం। రక్షోవధాయైవ న కేవలం విభోః' 'భగవంతుని మనుష్యావతారము కేవలము రాక్షసవధముకొఱకే కాదు; మనుష్యులకు బోధించుటకుఁ గూడ నగును' అని యిట్లు శ్రీరామునికి దుఃఖమే లేదని చెప్పుదురు. ఇట్లితిక్కనయెడల నిట్టిచోటుల పరిహార మెఱుఁగునది.

గాను. బ్రాహ్మణులు మరణమునొందినవానికి స్వర్గప్రదమని జపించునట్టి పితృదేవతాకమైన యామ్యసూక్తాదిమంత్రమును జటాయువునకుఁగా రాముఁడు జపించెను. అంత నా రాచకుమారులిరువురును గోదావరీనదికింబోయి యాగృధ్రరాజునకు జలతర్పణము గావించిరి. *అప్పుడు రామలక్ష్మణులు శాస్త్రోక్తవిధానమున జటాయువు నుద్దేశించి గోదావరీజలముల స్నానముగావించి యాగృధ్రరాజునకు జలతర్పణములు విడిచిరి. సీతానిమిత్తమై యా జటాయువు యుద్ధము సేసి రావణునిచేఁ గూలెనుగాన నెవ్వరికిని జేయ నలవిగాని కార్యమును జేసి మిక్కిలి శూరుఁడని కీర్తిగాంచెను. మహర్షితుల్యుం డగు రామునిచే సంస్కారము నొందుటంజేసి జటాయువు పుత్రరక్షణమే పుణ్యఫలమై తనకు సుఖావహమైన పుణ్యలోకమును బొందినవాఁడయ్యె. దేవతాధిపతు లగువిష్ణువును దేవేంద్రుఁడునుంబోలె నున్న యా రామలక్ష్మణులు జటాయువునకుఁ బిండోదకములు గావించి యాపక్షిరాజు చెప్పినమాటను గట్టిగానమ్మి, యంత సీతను వెదకుటకై యందు మనస్సు నిలిపి వనమునకుంబోయిరి. ఇది యఱువదియెనిమిదవసర్గము.

---

* ఇచ్చట జటాయువును దహించి స్వర్గగమనమగు సూక్తమును జపించి గోదావరికిఁ బోయి స్నానముచేసి జలతర్పణమిచ్చి కేసరిమాంసపిండము నొసఁగిరని క్రమము తెలియునది. వైదికోత్తముఁ డగు రాముఁడు హీనజాతి యగుతిర్యక్కునకు వైదికకర్మముచే సంస్కార మెట్లుచేసె ననరాదు. జటాయువు అత్యంతభక్తుఁడు గావున వానికి జాతిదోషము తొలఁగినదయ్యె. 'నశూద్రా భగవద్భక్తా విప్రాభాగవతాస్స్మృతాః। సర్వవర్ణేషు తే శూద్రాయేహ్యభక్తా జనార్దనే' అనియుఁ జెప్పఁబడియున్నది. భగవంతుఁ, 'అపశవో వా అన్యే గో అశ్వేభ్యః' ఇత్యాదులవలె ప్రశంసాపరమనరాదు. ఏలనన ట్లు చెప్పకున్న బాధకములేదు మఱియు బ్రాహ్మణత్వము కొంతవైనిజాతులు శాస్త్రములవలనే తెలియఁదగినవిగాని గోత్వాదిజాతులవలె ఆకృతిచేఁ దెలియఁదగినవిగావు గోత్వాదులవలె తెలియవలసినచో వానితో తుల్యముగా సందేహింపవచ్చునుగాని యట్లు లేదు. కాఁబట్టియే విశ్వామిత్రునికిఁగూడ క్షత్రియత్వజాతి తొలఁగింపఁబడి బ్రాహ్మణత్వజాతి కలిగింపఁబడినదని బాలకాండమునను ప్రతిపాదితమైయున్నది. సంఖ్యార్థమే శబరీవృత్తాంతమునను తపఃపాలితమయ్యెనని. మఱియుద్రావిడీనివాహాదులవలె ఇతిహాసపురాణములైన యొకానొకవ్యక్తివిశేషములకుమాత్ర మిట్టివి చెల్లునటయు చెప్పుట కవకాశములేదు.-గోవిందరాజులు.

తిర్యక్కులకు కర్మమునం దధికారము లేనిచేతను అగ్నిసంస్కారమునకు అర్హతలేనిచేతను నీకు ఉత్తమలోకములు లేకపోయినను, క్రమమున యజ్ఞశీలాదిలోకముల నొంది నాయనుజ్ఞవలన(అనుత్తమాన్ లోకాన్)లేమకంటె నుత్తమమైనవి లేనట్టియు క్రమముక్తి నొసఁగునట్టియు బ్రహ్మలోకములను బొందుమని యర్థము. ఇట భగవంతుఁడగు రాముఁడు కర్మమునందధికారములేనిదై సాధనహీనమైయున్న తిర్యక్కునకుఁగూడ సంకల్పమాత్రమున నుత్తమలోకదానము సేయుటచే తనస్వరూపాంశ మైన మాయచే జ్ఞానమాన్యత మైనవాఁడని ప్రలాపించువారిముఖము పొడిచినట్టయినది. శ్లోకాదులు నటన మేయని పలుమాఱును చెప్పఁబడియున్నది. ఇదియే పాద్మపురాణమున'సంస్కార మకరోత్ తస్య రామో బ్రహ్మవిధానతః। స్వపదంచ దదౌ తస్మై సోఽపి రామప్రసాదతః। హరే స్సారూప్యరూపేణ ప్రయయౌ పరమం పదమ్' అని జటాయువుంకూర్చి ముక్తినొసఁగుట చెప్పఁబడియున్నది.

అయోముఖిని విరూపఁ గావించుట. కబంధదర్శనము.

రామలక్ష్మణు లట్లు జటాయువునకు జలతర్పణాదులు గావించి పయనమై వనమున సీతను వెదకుచు, నిరృతిదిక్కుఁ బట్టిపోయిరి. ఆయిక్ష్వాకుకులులు విల్లును బాణంబులును ఖడ్గములును దాల్చి నిరృతిమూలగాఁ బోయి, అక్షుణ్ణము గానియొక మార్గమును బట్టిరి. ఆ మహాబలులు, గుల్మములును వృక్షములును నలుగడలఁ బరివేష్టించియు లతలావరించియు నున్న యాదండకారణ్యమును గడచిపోయిరి. ఆ మహారణ్యము, అంతటను మిట్టపల్లములుగలిగి చొరరాక ఘోరముగా కనుపట్టుచుండును, అందు మిక్కిలియు భయావహమై దుష్టగజములును సింహములును దిరుగుచుండెను. దానిని గడచిన పిమ్మట నా మహాతేజులు జనస్థానముదాఁటి మూఁడుకోసులదూరము పోయి క్రౌంచారణ్య మనునొక వనమును బ్రవేశించిరి సీత యపహృతయగుటకు స్రుక్కుచు రామలక్ష్మణులు నలునన్నెలు గలమబ్బులగుంపులవలె నొప్పుచున్నదై పూమొగ్గలుమున్నగువానిచే సంతుష్ట మయినట్లు చూపట్టుచు, నానావిధ పక్షిసమూహములుగలిగి, బహువిధసర్పమృగములతోఁ గూడియున్న యా క్రౌంచవనమంతయు, విశ్రాంతికై యచ్చటచ్చట నిలుచుచు, సీతంగూడ నువ్విళులూరుచుఁ, గలయ వెదకిరి. దశరథకుమారు లాయన్నదమ్ములు క్రౌంచారణ్యమును దాఁటి మతంగాశ్రమమునఁ దూర్పుభాగమున మూఁడుకోసులు పోయి క్రౌంచారణ్యమునకును ఆ యాశ్రమమునకును నడుమ. ఘోరముగానున్న యొకానొక వనమునంతయుఁ జూచిరి. అదిభయంకరములగుమృగపక్షులతోఁ గూడి నానావిధము లైనజంతువులు నెరసి యెరసియుండఁగా వృక్షములచే క్రిక్కిఱిసి చొరరాకుండెను వారచ్చట పాతాళమువలె మిక్కిలియు లోఁతైన యొకగుహనుగాంచిరి. అట యెప్పుడును జీకట్లు గ్రమ్మియుండును. అపురుషతిలకు లాగుహకుఁబోయి, దానిదాపున పెద్దకాయమును వికృతమయిన నోరును గలయొక రాక్షసిని జూచిరి. అంత, ఆరాక్షసి అల్పబలుల కతి భయమునుగలిగించునదై యేవ పుట్టించురూపముతో, వెడిదములయిన కన్నులు మిఱు, వ్రేలుకాఱు గడుపును వాఁడి కోఱలును పొడవయిన రూపును, బిఱుసువాఱిన చర్మమును గలిగి, భయంకరము లైనసింహాదిమృగములను భక్షించుచు, వికటాకృతితో వెంట్రుకలు విరియఁబోసికొన్నదై యన్నదమ్ము లా రామలక్ష్మణుల కచ్చటఁ గనుపట్టెను. అది యా వీరుల చెంతకు వచ్చి, యన్నముందట నడచుచున్న లక్ష్మణునిం జూచి, 'రమ్ము, మనమిద్దఱము రమింతము' అని యతనిం బట్టుకొనెను. మఱియు నది లక్ష్మణుని బిగియఁ గవుఁగలించుకొని 'నేను అయోముఖి యనుపేరు గలదానను. నీకు దొరకితిని. నీవు నాకుఁ బ్రియుండవు దొరకితివి నాథా! వీరా! కావున నీవింక బ్రతికియుండువఱకును బర్వతశిఖరములయందును, నదీపులినములయందును, నన్నుఁగూడి రమించుచుండుము' అనెను. అది యిట్లు చెప్పఁగా పగవారి పీఁచమడఁచు నాలక్ష్మణుఁడు కుపితుఁడై ఖడ్గమెత్తి, దాని చెవులును ముక్కును స్తనములనును తుండించెను.

ముక్కు చెవులు ఖండింపఁబడఁగానే, బెదరిపురూపు గలయా రాక్షసి వికృతస్వరమున బిగ్గఱ నఱచి వచ్చిన దారింబట్టి పరుగిడెను. అది పోఁగానే, శత్రుహంత లగు నా యన్న దమ్ములు రామలక్ష్మణులు పరాక్రమంబు నూని గహనం బగు వనంబునఁ బోవఁగా, వారి కి దుర్నిమిత్తములగపడెను. మహాతేజుండు గాన యతీనుండై నిర్మలమనంబుగలిగి, స ద్వృత్తుఁడును శాశ్వతబుద్ధినిని రాజలక్ష్మణుఁడు తేజము గ్రుంగలించుచున్న యన్నం జూచి చేతులు మోడ్చి 'నా యెడమభుజము మిక్కిలి యదరుచున్నది. నా మన స్సు వడఁకునట్లున్నది. బహుతరముగా దుర్నిమిత్తములు నాకగపడుచున్నవి. ఆర్యా! కావున నీ వాయితపడియుండుము. హితమగు నా వచనము చొప్పునఁ జేయుము. ఈ దుర్నిమిత్తములు నాకే తత్క్షణము భయము కలుగునని తెలుపుచున్నవి. మిక్కిలి భ యంకరమై యీ వంచులక మనువత్తి యఱచుటఁ జూడఁగా మనకు యుద్ధమునఁ జయ ముగలుగునని తెలుపుచున్నట్లున్నది' అనెను. అట్లు వా రిరువురు పరాక్రమంబున నా వనమునంతయు సీతకై వెదకుచుండఁగా, అచ్చట నా వనమునంతయు విఱుచునట్లు, గొప్పధ్వని యొకటి పుట్టెను. పెనువాయువు ఆకాశమునంతయు మిక్కిలియుఁ బూ రించినట్లు, ఆవనమునందలి ధ్వనియు నాకాశమునంతయు నిండుచున్నది. అంబోతె చెలంగినది రాముఁ డా శబ్ద మెచ్చటఁ బుట్టెనని తెలియఁగోరువాఁడై తమ్మునితోను తా నును బోయి యొకపొదయందు మిక్కిలి పెద్దకాయమును, విశాలవక్షస్స్థలమును గల యొక రాక్షసునిం జూచెను. వా రిరువురును నచ్చట తమ కెదుట నున్నవాని కడ కుం బోయిరి. వాఁడు పొడవై, తలయును మెడయును లేక, నోరు కడుపునందుఁ గలిగి యొక మొండెముగా నుండెను. వానికి దట్టములైన కఱకు రోమములు ప్రక్కలఁ గలిగి, పెనుకొం డవలె మిక్కిలిపొడవై, నల్లనిమేఘమువలెఁ జూపట్టుచు, భయంకరుఁడై మేఘగర్జనము నంటి స్వరముగలిగియుండెను. వానికి వక్షమునందుఁ గలనొసటితో, నొక్క కంటితో నుం డెను. అది యగ్నిజ్వాలవలె మండుచు, వట్రువై ఱెప్పగలిగి గోరోచనపువన్నెతో నుండి, విశాలమును నిడుపునై, వడి గలుగు కన్నులు నిగుడ్చుచు బెదరించుచునుండెను వానిప ెద్దకోఱలుగలిగి సెలవులు నాకుచుండెను. వానినోరును మిక్కిలియు పెద్దదిగానుండె ను. వాఁడు మిక్కిలి భయంకరములైన యెలుఁగుబంట్లను, సింగములను, మృగములను, ఏనుంగులనుబట్టి భక్షించుచుండెను. భయంకరములై యొక్కొక్కయోజనము నిడివి గల చేతులను రెంటిని ఇటునటు విదుర్చుచు నానావిధములగు నెలుఁగుబంట్లను, పక్షి సమూహములను మృగముల గమికాండ్రను గొప్పమృగములను పట్టుకొనిబట్టి దు ష్టములైనవాని దగ్గఱికి లాగికొనుచును అనిష్టములైనవానిని విడిచిపెట్టుచును (లేక తనయొద్దకు లాగికొనుచును విశేషించి యీడ్చికొనుచును) నుండెను. దారనిలిచి వచ్చిన యా యన్నదమ్ములదారి నడ్డగించియుండెను. రామలక్ష్మణులు వానిని సమీపించి యొక క్రోశమాత్రమున దాపునకుఁ బోయిరి. వాఁడు మహాకాయుండును, మిక్కిలియు భ యంకరుండునునై, భుజములచే మృగాదులను బెనఁచుచు, దేహస్థితినిఁ జూడ నప్పుడును

తలలేని పట్టిమొండెమువలె మిక్కిలియు ఘోరముగా వారికిఁ జూపట్టెఁ
ఆ కబంధుని బాహువు లతి దీర్ఘములుగావున నాఁ డానిపుడ బాహువులను
రామ లక్ష్మణుల నిద్దఱిని బలిమితో నొక్కటిగా నదుముచుఁ బట్టికొనెను.
లును, దృఢమైన విండ్లను దాల్చి, మిక్కుటపుఁ దేజమున మేనులు రాజిల్ల ను
సిల్లుమహాబలవంతు లా యన్నదమ్ము లిర్వురును, కబంధుఁడు తన బాహువు
లచేఁ బట్టి యాకర్షించుచుండఁగా, పరవశులైరి. ఆ యవస్థయందు శూరుఁ డ
గు రాముఁడు ధైర్యమునూని కొంచెమేనియు వ్యథనొందకుండెను. లక్ష్మణుఁడు
మాత్రము బాలుఁ డగుటచేతను, ధైర్యమునఁ బూనకుండుటవలనను, మిక్కి
లియు వ్యథ నొందెను. రాముని తమ్ముఁడు లక్ష్మణుఁడు విషణ్ణుఁడై రామునిం
జూచి 'వీరోత్తమా! నేను రాక్షసుని చేతంజిక్కి పరవశుఁడై యున్నాను జూడుము.
న న్నొకనిని నదలి(వినియోగించి)నీవు విడిపించుకొనుము(నన్ను విడువుము).నీవు నన్ను
ఈబూతమునకు బలియిచ్చి సుఖముగా పరుగెత్తిపొమ్ము నీవు సీతను శీఘ్రముగానే పొం
దఁగలవని నాయభిప్రాయము. కాకుత్స్థా! నీవు పోయి పితృపైతామహ మగుభూమం
డలమును బొంది యందు రాజ్యపరిపాలనంబుసేయుచు దివ్యసుఖము లనుభవించుచు
న న్నెల్లప్పుడుఁ దలఁచుకొనుచుండవలయును' అనెను. లక్ష్మణుఁ డిట్లు చెప్పఁగా రా
ముఁ డతనితో 'వీరా! భయపడకు. నీయట్టివాఁ డిట్లు విషాదము నొందఁడే' అనెను
ఇంతలో క్రూరుఁ డగునామేటిరాక్షసుఁడు కబంధుఁడు అన్నదమ్ములను రామలక్ష్మణు
లఁ జూచి, యుఱుముసువంటి బేరెలుంగున 'మీరిద్దఱెవరు? ఆఁబోతుమూఁపులవంటి మూ
గు బుజములును, పెనుఖడ్గములును విండ్లను దాల్చియున్నారే! భయంకరమైన యీ
ప్రదేశమునకువచ్చి నా కాహారమయితిరి. ఇచ్చట మీ కేమికార్యమున్నదిచెప్పుఁడు.
ఎందులకని మీరిక్కడికి వచ్చితిరి? మీ కేమి ప్రయోజనము లేదుగాని నాకుఁ జూడఁగా
నే నాఁకట నకనకలాడుచున్న యిచ్చోటికి మీరు నాయాఁకలి దీఱుటకే వచ్చినట్లున్నది.
విండ్లను బాణములును ఖడ్గములును దాల్చి వాఁడికొమ్ములు గలయాఁబోతులవలె మీ
రున్నారు. అయినను నావాతం బడితిరిగాన యిఁక మరల మీకుఁ బ్రాణములు దక్కు
ట యరిది' అనెను. దురాత్ముం డగునా కబంధుఁ డాడినమాట విని, రాముఁడు నోరెం
డ లక్ష్మణునింజూచి 'సత్యపరాక్రమా! మొదట రాజ్యభ్రంశము, అవ్వలనవాసము, పిదప
సీతాపహరణము, అని యిట్టికష్టములమీఁద మఱిమఱి యిసుమడి కష్టము వచ్చుచును, ఇం
తగను నా ప్రియురాలిని సీతను బొందనే పొందమైతిమి. ఇంతటితోఁ దీఱక మన కిద్దఱి
కిని చిక్కియున్న ప్రాణములనుగూడ తుదముట్టించుటకే యీభయంకరమైన వ్యస
నము దాపరించినది. పురుషతిలకా! సమస్తభూతముల విషయమందును కాలము
మిక్కిలియు బలవంతమైయున్నది. దానిబలిమి కెదురులేదు. ఇంతేల? చూడు. నీవును నే
నును మహాబలపరాక్రమశాలురయ్యును, మనల నది వ్యసనములచే మోహపెట్టుచు
న్నదే! లక్ష్మణా! సమస్తభూతముల విషయమందును కాలమునకు మిక్కిలి ప్రేఁగైన

చేసియు లేదు. రణాంగణమునందును శూరులును బలవంతులును అస్త్రములం దారి తేఱినవారును నగువారును, కాలము రాఁగా, ఇసుకతోఁ గట్టఁబడిన యనకట్టలవలె నశించెదరు' అని చెప్పెను. దృఢంబును నమోఘమునైన పరాక్రమునఁ నొప్పి మిక్కిలి యోగ్యతఁగాంచి యతిప్రతాపమున వెలుఁగు దశరథకుమారుఁడు రాముఁడు మహాపౌరుషశాలి యగు లక్ష్మణుఁడు దీనుఁ డగుటఁ జూచి, ధైర్యమున తనబుద్ధిని తానే స్థిరము గావించికొనెను. ఇది యఱువదితొమ్మిదవసర్గము.

రామలక్ష్మణులు కబంధుని బాహువులు దెగనఱుకఁగా వానికిఁ బూర్వజన్మస్మృతి కలుగుట.


కబంధుఁడు బాహుపాశంబులఁ బెనఁచిపట్టఁగా బట్టువడి యున్నదన్నులు రామలక్ష్మణులచ్చట నూరక నిలుచుండుటం జూచి, వాఁడు 'క్షత్రియతిలకులారా! దైవము మిమ్ము నా కాహారముగఁ జూపియున్నదే. ఆఁకట నకనకలాఁడుచున్న నన్నుఁ జూచి మతిదప్పి భయపడినట్లు ఊరక యేల నిలుచున్నారు? మీకుఁ బ్రాణములు దక్కుట యెక్కడిది?' అనెను. లక్ష్మణుఁ డామాట విని యాత్రింబొంది యెట్టకేలకు పరాక్రమంబును కుదుర్చుకొని యప్పటికిఁ దగిన హితవాక్యమున 'ఈ రాక్షసాధముఁడు, నిన్నును నన్నును ఇఁక ముందు శీఘ్రముగా మ్రింగును. కావున వీని పెనుబాహువులను రెంటిని ఖడ్గములచే నఱుకుదము. భయంకరాకారుఁడై పెద్దకాయము దాల్చియున్న యీ నాతుమనుజుఁ, తన బుజములచేతనే పరాక్రమమును నెఱపుచు లోకమునంతయు లోఁగొనఁ జేసినదికాక మనలనుగూడఁ జంపఁగోరుచున్నాఁడు. రాజా![*]అశ్వమేధయాగమధ్యమునకు తేఁబడిన యాజ్ఞ్యపశువులను వధింపఁగూడదని యట్లు, బదులేమియుఁ జేయలేని వారలను రాజు వధింపరాదు' అనెను. క్రూరాకారుఁ డగు నా రాక్షసుఁడు వారిద్దఱు సంభాషించుకొన్నది విని, కుపితుఁడై యంత నోరువిచ్చి వారలను మ్రింగ మొదలు పెట్టి చేతులతో లాగెను. అంత రామలక్ష్మణులు అద్వైత దేశకాలములందు అద్వైత కార్యములు చేయనలయునని చక్కఁగాఁ దెలిసినవారు గావున, ఖడ్గములంగొని, సుముఖముగా నఱుకంగూడుటచే [†]మిక్కిలియు నుబ్బిన, వాని చేతుల రెంటిని మూఁపుల నఱకను ఖండించిరి. అంత సమర్థుఁ డగు రాముఁడు వేగమున నొక్కింతయు నడ్డిగా కుండునట్లు కబంధుని కుడిబుజమును ఖండించెను; వీరుఁ డగు లక్ష్మణుఁడు[‡] ఎడమచేతిని తుంచెను. మహాబాహుఁ డగు నా కబంధుఁడు చేతులుదెగి పెద్దయెలుఁగున

---

[*] ఇందులకు 'క్రతుమధ్యోపనీతానాం పశూనామివ రాఘవ' అనిమూలము. 'క్రతుమధ్యోపనీతానాం' అని మహేశ్వరతీర్థపాఠము.-క్రతుపురుషునకుంచి యుప్పలికేఁగొనిపోఁబడినట్టి——అనఁగా క్రతుపురుషుని బాహ్యమైనట్టి పశువులను జంపుట పాపమని యర్థము. ఇది సరసముగానున్నది.

[†] దీనిచే రాముని నడిపైపునసే లక్ష్మణుఁడు పోవుటఁ దెలియునది.

[‡] ఇందులకు 'సుసంహృష్టౌ' అనిగోవింద రాజీయము. 'సుసంవిగ్నౌ' అని తీర్థీయపాఠము. రెండవదానికి 'మిక్కిలిభీతులై' అని రామలక్ష్మణులకు విశేషణముగా నర్థము గ్రాహ్యము.



768 రామలక్ష్మణులు కబంధుని బాహువులను దెగనఱుకుట.

నఱచుచు, మేఘమువలె, భూమిని ఆకాశమునను దిక్కులందును మాఱుమ్రోఁగునట్లు గర్జిల్లుచు, నేలంబడెను. ఆరాక్షసుఁడు నెత్తుటివెల్లిం దొప్పదోఁగుచు తనరెండు చేతులును ఖండింపఁబడుటఁ గని దీనుండై, యావీరుల నిరువురం జూచి 'మీ రెవ్వ రెవ్వరని?' అని యడిగెను. ఇట్లు కబంధుఁ డడుగఁగా, శుభలక్షణుఁ డగులక్ష్మణుఁ డన్న పోవరాక్రమశాలికి రాముని వృత్తాంతము నిట్లని చెప్పఁబూనె 'ఇతఁడు ఇక్ష్వాకు వంశ్యుఁ డగుదశరథమహారాజు కుమారుఁడు. జను లితనిని రాముఁడని పిలుతురు. నే నితని తమ్ముండనే కాని నేఱుగాదు. నాపేరు లక్ష్మణుఁడని తెలియుము. దేవతా ప్రభావుఁ డగు రాముఁడు, విజన మగువనమున వాసము చేయుచుండఁగా, ఇతని భార్యను రాక్షసుఁ డొకఁ డపహరించి కొనిపోయినాఁడు మే మాబిడనే వెదకు కొనుచు నిచటికి వచ్చితిమి. నీ వెవ్వఁడవు? కబంధమువలె తలలేక పిక్కలును లేక, ఱొమ్మునందుఁ బ్రకాశమానంబగు నోరు గలిగి, యివ్వనమునందుఁ బొరలుచు న్నా వేల?' అని యడిగెను. లక్ష్మణుఁ డిట్లడుగఁగా కబంధుఁడు తొల్లి తన కింద్రుఁడు చెప్పిన మాటం దలఁచుకొని, శాపము తీఱుకాలము వచ్చినదని మిక్కిలియు సంతుష్టుఁ డై "పురుషశ్రేష్ఠులారా! మీరాక స్వాగతము. నా భాగ్యవశమున మీ దర్శనము నాకుఁ గలిగినది. నాభాగ్యవశముననే మీరు నా భుజములు రెంటిని ఖండించుటయు నాకుఁ బ్రాప్తించినది పురుషతిలకా! నాయవినయదోషమున నాకీ వికృతరూపము గలిగిన విధమంతయు నీకు యథార్థముగాఁ జెప్పెదను వినుము" ఇది డెబ్బదియవసర్గము.

కబంధుఁడు తన వృత్తాంతమును జెప్పి శాపమోక్షముకొఱకై తన శరీరమును దహించునట్లు వేఁడుట.

"రామా! మహాబాహూ! మహాబలపరాక్రమా! తొల్లి, నాకు, చంద్రునికిని ఇంద్రునకును సూర్యునికినింబోలె అచింత్యవిభవమై ముల్లోకములఁ బ్రసిద్ధి గాంచిన దివ్యరూపము గలిగియుండెను. రామా! అట్టి సుందరాకారుఁ డగు నేను, లోకములను దిగులు కొలుపునట్టి యీ వికృతరూపమును దాల్చి వనములనుండు ఋషులను భయపెట్టుచుంటిని. అంత నొకప్పుడు పలువిధము లైనకందమూలాది వన్యములను సేకరించుకొనుటకై స్థూలశిరుఁ డనునొకముని రాఁగా నే నీరూపముతో నతఁడు సంచరించిన వన్యపదార్థముల నపహరించి యవమానింపఁగా, నతనికిఁ గోపము పుట్టెను. ఆస్థూలశిరుఁడు ఘోరశాపము నా కిచ్చువాఁడై నన్నుఁ జూచి 'క్రూరంబును నిందితమునైన యీ రూపమే నీ కెల్లప్పుడు నుండుఁగాక' యని చెప్పెను. నేను కుపితుఁ డగునమ్మహర్షిని జూచి 'మి మ్మవమానించినందులకై నాకుఁ గలిగిన యీ శాపమునకు అంతము ననుగ్రహింపుఁ'డని ప్రార్థింపఁగా నతఁడు 'ఎప్పుడు రాముఁడు విజనం బగువనమునకు వచ్చి నీ చేతులు ఖండించి నిన్ను దహించునో యప్పుడు నీవు

శాపము వీడి, సుందరమును గొప్పదియు నయినని సొంతరూపమును బొందఁగలవు అనెను. 'ఘోరరూపముగలిగినను ఈ కబంధరూపమెట్లువచ్చె' నందువా? లక్ష్మణా! నేను దనువంశజుఁడ*నైన శ్రీ యనువానిపుత్రుఁడ నని యెఱుంగుము. మునిశాపమునఁ గలిగిన ఘోరరూపమే కాక, యుద్ధభూమియందు, ఇంద్రునివలన, ఈ కబంధరూపమును ప్రాప్తించినది. 'ఇంద్రునితో పోరునంతసామర్థ్యము నీ కెక్కడిది?' యందువా? నేను ఋషిశాపమున ఘోరాకారము నొందినపిదప నా కులశత్రుఁడైనయింద్రుని జయింపుటకై యుగ్రమగుతపము గావించి బ్రహ్మదేవుని సంతోషపెట్టితిని. అతఁడు నాకు దీర్ఘాయువు నొసంగెను. అంత నాకు అహంకారము తలబిరుసుతనమును గలిగినది. దీర్ఘాయువును బొందితిని. 'ఇంక నన్ను దేవేంద్రుఁ డేమి చేయఁగలఁడు' అను తలంపు నాకు నేను యుద్ధమున దేవేంద్రుని దాఁకితిని. ఆ యింద్రుఁడు నూఱంచులవాఁ డగువజ్రాయుధమును ప్రయోగింపఁగా, దానిచే నా తొడలు కడుపులోనికిని తల భుజములోనికిని పోవునట్లుచేసెను. నే నిట్లు పట్టి మిగుల హేయముగ నయితిని. ఇందులకుఁ జాలక నన్ను జంపిన పుణ్యము నీకుండుగాక యని బ్రతిమాలుకొన్నను, ఇంద్రుఁడు 'నిన్ను యమపురికిఁ బంపను. బ్రహ్మ నీకు నిచ్చినవరము సత్యమై యుండుఁగాక' యనెను. అంత నేను దేవేంద్రునితో 'వజ్రాయుధమునచేత నే గొట్టఁబడితిని; దానిచే తొడలును తలయును నోరును భగ్నములైనవి. తినుటకును నోరును లేకుండఁగా నాకాహారమెట్లు? నిరాహారుఁడనై, కొంతకాలమునకు! మిక్కిలి యు దీర్ఘకాల మెట్లు బ్రతుకఁగలను?' అని చెప్పితిని. నే నిట్లు చెప్పఁగా, ఇంద్రుఁడు ఒక యోజనముపొడవుగల బాహువుల రెంటి నొసఁగెను. మఱియు నాకు నుదరమున కోఱలతో గూడిన నోటిని గల్పించెను. అప్పటినుండి నేను, ఈ వనమునందు తిరుగు సింగములను ఏనుంగులను మృగములను వ్యాఘ్రములను పట్టుకొని దీర్ఘములైన భుజములను బిగించి పట్టి లాగికొని భక్షించుచున్నాను. ఇంద్రుఁడు నాతో 'ఎప్పుడు రాముఁడును లక్ష్మణుఁడును వచ్చి యుద్ధమున నీ బాహువులను ఛేదింతురో యప్పుడు స్వర్గమును బొందుదువు' అని చెప్పెను. రామా! రాజసత్తమా! నే నిట్లుశరీరమును బొందినవాఁడనై యీ వనమునందు దేనిని నాకంటఁబడునో దానినంతయుఁ బట్టికొని తినవలయునని యెపుడు మిక్కిలి యత్నమునొందుచుందును గాని కొమక్కటి నైనను అభక్ష్యమని విడువుటలేదు. ఋషిమాటను నమ్మి యవశ్యము రాముఁడు నాపట్టునకు వచ్చి చిక్కఁగలఁడు అని తలఁచుచుందును. ఈ తలంపునే సన్నిదుకొని నావికారదేహమును త్యజింపుటకై పోరాడుచు నగ

*ఇందులను 'శ్రియావిరాజితంపుత్రం దనోస్త్వం విద్ధిలక్ష్మణ' అనుమూలము. సంపద చేత వెలుఁగుచున్న వాఁడగు దనుపుకుమారుఁడు' అనియర్థము. అయినను కిష్కింధాకాండమున 'ఒసఁగన్ష్టమ్ శ్రియాః పుత్రః శాపాద్రాక్షసతాం గతః' 'శ్రీయనువాని పుత్రుఁడు దనువు అనువాఁడు'ఆనుచుండుటచే నిచట 'శ్రియోవిరాజితం పుత్రం' అనుపాఠమే యుచితమని తోఁచుచున్నది.

దుల కై రాముఁడును నాకాహారిఁ జిక్కినాఁడని దొరకినవానినన్నిటిని బట్టికొనుటకు నా కెంతయు నిష్టముగానుండును. రామా! నీ వా రాముఁడే యగుదువు. నీకు శుభంబగుఁ గాక. ఏలన నన్ను వధించుట మఱియొకని కెంతమాత్రము నలవిగాదు. ఇట్లని యథార్థమునే యా ఋషి చెప్పెను. పురుషతిలకా! మీరలిద్దఱు నాకగ్ని సంస్కారముసేసితిరేని పిదప నేను యోచనచెప్పి మీకు బుద్ధిసాహాయ్యము చేయుదును. అంతేకాక మీకుఁ దగినమిత్రునిఁగూడ నుపదేశించెదను'' అనెను. దనువంశ్యుఁ డాకబంధుఁ డిట్లు చెప్పఁగా ధర్మాత్ముఁ డగు రాముఁడు, లక్ష్మణుఁడు దగ్గఱ నుండి వినుచుండఁగా వానితో 'నేను నా తమ్ముఁడును జనస్థానమునుండి వెడలి యొకచోటికిఁబోయి యుండఁగా, అప్పుడు రావణుఁడు మే మెవ్వరును లేకుండుటఁ జేసి కీర్తిమతి యగు నా సతిని సీతను సుఖముగా నపహరించికొనిపోయెను. ఆ రాక్షసుని పేరుమాత్రము ఆ వృద్ధుఁ డగుజటాయువునివలన నాకుఁ దెలియునుగాని వాని రూపుగాని యునికిపట్టుగాని ప్రభావముగాని మాకును మాపురజనులకును ఎంతమాత్రము దెలియవు. మేము దుఃఖమునఁ బొక్కుచు దిక్కుమాలి యిట్లల్లాడుచున్న వారము. మఱియు పరోపకారము చేయుచుండువారము. మావంటివారల విషయమై దయయుంచుట యొప్పిదమైనది. వీరా! మేము, ఏనుఁగులు విఱిచి బహుకాల ముండుటచే చక్కఁగా నెండియుండు కట్టెలఁ దెచ్చి పెద్దపల్లము సిద్ధముచేసి, యందు నిన్ను దహించెదము. నీకు నిజముగాఁ దెలియునేని, సీతను, ఎవ్వఁడు, ఎచ్చటికిఁ గొంపోయెనో నాకుఁ దెలియఁజెప్పుము. ఇట్లు కలరూపునఁ జెప్పుట నాకెంతయు కల్యాణము సుమీ. ఈపాటి శుభము గావింపుము' అనెను. రాముఁ డిట్లు చెప్పఁగా యాదనువంశ్యుఁడు కబంధుఁ డా మాటనేర్పరితో సైతము మాటాడ నిపుణుఁడు గావున మిక్కిలి యొనలేనివాక్యమున నతనింజూచి 'నాకు దివ్యజ్ఞానము లేదు. కాన సీతజాడ నే నెఱుఁగను. నన్ను దహించి యైనపిదప నా నిజరూపమునుబొంది, సీతను, నేనై చెప్పలేకపోయినను సీత నెఱుఁగఁగలవానిని జెప్పెదను. ప్రభూ! దహింపఁబడక మున్ను, నాకు నీభార్య నపహరించినమహావీర్యశాలి యగురాక్షసుని దెలిసికొనఁ దరముకాదు. రామా! శాపదోషముచే నాదివ్యజ్ఞానము నశించినది. అట్లు నేను జేసికొన్న దుష్కృతమువలననే లోకనిందిత మైనయీ రూపము దాపురమైనది. రామా! సూర్యుఁడు తనగుఱ్ఱములు బడలఁగా అస్తమయము నొందుటకు మునుపే నన్నుఁ బల్లమునందుంచి చక్కఁగాఁ గాలునట్లు దహింపుము. వీరా! రఘునందనా! నీవు నన్నుఁ బల్లంబునందుంచి చక్కఁగా దహించిన పిదప, నేను సీత నపహరించిన రాక్షసుని ఎవఁడెఱుంగునో వానిని నీకుఁ జెప్పెదను. రామా! అతఁడు నీతియుక్తమైన నడవడిగలవాఁడు; కాన నతనితో నీవు చెలిమిచేయవలయును. అతఁడు తీవ్రపరాక్రమశాలి; కావున నీకుఁ బ్రీతితో సాహాయ్యముగావించును. రామా! * అతనికిఁ దెలి

* ఈకబంధుఁడు రావణుని ఎఱుఁగఁడుగాని సుగ్రీవుని ఎఱుఁగును. కావున 'ఒక కారణమును

యనిచోటు ముల్లోకములందును లేదు. అతఁడు వే ఆలోకకారణమగుటఁబట్టి నున్న సమస్త లోకములను దిరిగియున్నవాఁడు' అనెను. ఇది డెబ్బదియొకటవసర్గము.

(కబంధుఁడు సంస్కారమునొంది నిజరూపముఁ బొంది తగినమిత్రుని రామునకుఁ దెలుపుట.)

వీరులైనయా నరపతులు కబంధుఁడు చెప్పినది విని, వాని కళేబరమును పర్వతములోని యొకపల్లమునఁ జేర్చి యందు నిప్పంటించిరి. లక్ష్మణుఁడు పెక్కుగా నుండిన పెద్దకొఱవులను నలుప్రక్కలం బెట్టి చితిని తెప్పగా రగుల్కొల్పఁగా నది యంతటను చక్కఁగా మండెను. ఆ కబంధుని మేనిలో గల్గిన క్రొవ్వు నేయివలె నున్నను మొదట మిక్కిలి పెరిగియుండుటవలన, దానిని అగ్ని మెల్ల మెల్లఁగా దహించెను. మహాబలుఁ డగునా కబంధుఁ డంత శీఘ్రముగా చితిని ద్రోసిపుచ్చి నిర్మలములగు వస్త్రములను దివ్యంబగుమాలికలను దాల్చి, పొగలేని యగ్నివలెఁ బ్రకాశించుచు, అందుండి లేచెను. అంత నతఁడు మిక్కిలి సంతసించుచు, మేలగునట్టివగు వస్త్రములనుగట్టి, అంగప్రత్యంగములయందున్న కేసు భూషణములు దాల్చి, మిక్కిలి సంతుష్టుఁడై వేగమున నాచితినుండి పైకి లేచెను. అప్పుడతఁడు *హంసలచేఁ బూన్పఁబడి ధగధగ మెఱయుచు మిక్కిలి కీర్తిగాంచినవిమానమున నెక్కి తన ప్రభచే దశదిశల వెలిఁగించుచు నుండెను. ఆ కబంధుఁ డంతరిక్షమునందుండి రామునిం జూచి "రామా! నీకు సీత యెట్లు దొరకునో కలరూపున నే జెప్పెదను వినుము. రామా! లోకమున (సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధీభావము, సమాశ్రయము) అని యుపాయములు ఆఱు గలవు. వానింబట్టియే రాజులు తమ పనులనెల్ల విమర్శించుకొందురు. 'ఈ ఉపాయములవలన నేమి' యందువా? దురవస్థ నొందినవాఁడు తనవలెనే దురవస్థ నొందినవానితోఁ గూడికొని కార్యమును సాధించుకొనును. రామా! నీవు, భార్యయపహృతయైన మహావ్యసనము నొందియున్నవాఁడవు గావున, నీవును లక్ష్మణుఁడును దురవస్థనొంది కష్టపడుచున్నారు. సహృద్రత్తమా! అట్లు కావున, దురవస్థాపీడితుఁడ వగు నీవు నీయట్లు దురవస్థపడియున్నవాని నొకనిని అవశ్యము నీకు స్నేహితునిగాఁ జేసికొనవలయును. అట్లు చేయనియెడల నీకుఁ గార్యసిద్ధి యగునని యెంత యాలోచించినను నాకుఁ దోఁచలేదు. రామా! అట్టివానిం జెప్పెదను వినుము. సుగ్రీవుం డనువానరుఁ డొక్కఁడు గలఁడు. అతఁడు, అతని యన్నయగు నింద్రపుత్రుఁడగు వాలి కోపించి రాజ్యము వెడలఁగొట్టెను.

బట్టి అనఁగా, అన్నతోడి విరోధముబట్టి సమస్తలోకములను దిరిగినవాఁడని చెప్పినాఁడు. ఇట్లు సుగ్రీవుని తెలిసియు దన్నుం రాముఁడు దహించుటకుఁ బూర్వమే యాతని పేరు చెప్పినచో విడచి పోవునేమో తనశరీరమును దహించుటకు రామునికి మనస్సుపుట్టక పోవునోయని యందుఁగాను చెప్పఁడయ్యెనని తెలియుచున్నది.

*హంసలు పూన్పఁబడినదనుటచే రాముని వేదస్థుండగుటంజేసి బ్రహ్మలోకప్రాప్తియు దెలియుచున్నట.

బలవంతుఁడగు నా వీరుఁడు సుగ్రీవుఁడు, పంపాసరః ప్రదేశమున రాజిలుచున్న ఋశ్యమూక మనుపర్వతమునందు నలువురు వానరులతోఁ గూడ నివసించుచున్నాఁడు. ఆ వానరేంద్రుఁడు మహావీర్యశాలి, తేజస్వి, అత్యంత కాంతిమంతుఁడు, సత్యసంధుఁడు, వినయసంపన్నుఁడు, ధైర్యవంతుఁడు, బుద్ధిమంతుఁడు, మిక్కిలియు గొప్పవాఁడు. మఱియు నతఁడు సమర్థుఁడు, ప్రౌఢుఁడు, కాంతిసంపన్నుఁడు, మహాబలపరాక్రముఁడు. ఇట్లు నీవంటిగుణసంపన్నుఁడు గావున నీకుఁ దగినమిత్రము. రామా! అతనియన్న వాలి, రాజ్యకామునిమిత్తమై మహాబలుఁ డగునతనిని ఊరు వెడల గొట్టినాఁడు. ఇట్లు నిన్నుంబోలి దురవస్థయుఁ గలవాఁడుగావున నీకుఁ దగినమిత్రుఁడు. రామా! అతఁడు సీతను వెదకుటయందును, నీకు హితముఁ గూర్చుటయందును, నీకుఁ దోడును స్నేహితుఁడునుగా నుండఁగలఁడు. నీవు మనమున దుఃఖింపకుము. ఇక్ష్వాకుకులతిలకా! మఱియును, ఏది యెట్లు కావలయునో అది యట్లే యగునుగాని దానిని వేఱువిధముగాఁ జేయ నెవ్వరికి నలవిగాదు. కాలము నెవ్వరు గడప నేరరుగదా. రామా! నీ విచ్చటనుండి బయలుదేఱి శీఘ్రమున మహాబలవంతుఁడైన యాసుగ్రీవునొద్దకుఁ బొమ్ము. రామా! నీ విప్పుడు వేగముగా నిచ్చటనుండి పోయి సుగ్రీవునిం జేరి, మీ యిరువురలో నొండొరులకు మరల ద్రోహబుద్ధి గలుగకుండుటకై మండుచున్న యగ్నిని సాక్షిగా నుంచుకొని యతనితోఁ జెలిమి చేసికొనుము. ఆసుగ్రీవుని కేవల మొకవానరుఁడని యవమానింపఁగాదుసుమీ. అతఁడు వానరప్రభుఁడు, నెనరుగలవాఁడు, కామరూపి. తానును ఆపన్నుఁడై సహాయము గావలసియున్నవాఁడు గావున నీతోడి చెలిమి నక్కఱతోఁ గయికొనును. మఱియుఁ బరాక్రమశాలి. కావున నతనిని చుల్కఁగాఁ దలఁపవలదు. మీ రిరువురును, ఇప్పు డాసుగ్రీవుఁడు గావింపఁగోరిన కార్యమును సాధించుటకు సమర్థులరుగదా. అతఁడును, తనకార్యము నెఱవేఱినను, ఇఁక మీఁద నెఱవేఱకున్నను, మీకార్యమును చేసిపుచ్చును. అతఁడు ఋక్షరజుని క్షేత్రజుఁడు; సూర్యుని ఔరసపుత్త్రుఁడు; వాలితో వైరము చేసికొని యతనివలని భయమున పంపాతీరమున సంచరించుచున్నాఁడు. రామా! ఆ వానరోత్తముఁడు ఋశ్యమూకమునఁ గాఁపున్నాఁడు. అడవినంబులఁ దిరుగుచుండును. నీవు పోయి శీఘ్రమున, అగ్నిసాక్షికముగానే కాక, ఆయుధసాక్షికముగాను, శపథము చేసికొని యతనితోఁ జెలిమి గావింపుము. ఆ వానరోత్తముఁ డీలోకమున నరమాంసాహారులు రాక్షసు లుండు స్థానములన్నిటిని మిగుల కౌశలమున నెఱింగియున్నాఁడుసుమీ. అరిందమా! సహస్రకిరణుఁ డగుసూర్యుఁ డెంతవఱకు నెండగాయునో యంతవఱకు ఈలోకమునం దా సుగ్రీవునికిఁ దెలియని ప్రదేశ మేదియు లేదు. అతఁడు వానరులంగూడి, నదులను విశాలము లగుపర్వతములను, దుర్గమము లగుపర్వతప్రదేశములను గుహలను వెదకి, నీపత్ని యున్నస్థలమును గనుఁగొనఁగలఁడు. నిన్నెడఁబాసి పరితపించుచున్న సీతను వెదకుటకై, యతఁడు మహాకాయు లగువానరులను, నలుదిక్కులకుఁ బంపును. అతఁడు రా

పఱుని యింట పాతివ్రత్యంబు సెడక యున్న నరాహోహాను సీతను కనుఁగొనఁగలవు. ఆ వానరశ్రేష్ఠుఁడు నీ ప్రియురాలగు సీత, మేరుశిఖరాగ్రమునను న్నను, పాతాళతలమును బ్రవేశించియున్నను అచ్చటికేఁబోయి రాక్షసులనెల్ల వధించి నీకు మరలఁ దెచ్చియొసంగఁగలఁడు' అనెను. ఇది డెబ్బది రెండవ సర్గము.

⟨ కబంధుఁడు రాముని సుగ్రీవుఁ డుండుస్థానముంకు మార్గమును జెప్పి యంతర్హితుఁ డగుట. ⟩

కార్యజ్ఞుఁ డగునాకబంధుఁడు ఇట్లు రాముని సీతను బొందుటకుపాయమును దెలిపి, మరల అర్థయుక్తంబగువాక్యమున నిట్లనియె, 'రామా! ఇచట పడమటి దిక్కున నేరేడుచెట్లు, మారెటు చెట్లు, పనసచెట్లు, జువ్విచెట్లు, మర్రిచెట్లు, తుమ్మికి చెట్లును, రావిచెట్లు, కొండగోఁగుచెట్లు, మామిడిచెట్లు, మఱియు నితరములగు నెన్నో వృక్షములును, చంద్రచెట్లును పొన్నలు గోట్టుగులు, కానుగచెట్లు, నల్లఁదుమ్మికపుఁజెట్లు, నసపచెట్లు, పురాచిన గన్నేరు చెట్లును, నీరిచెట్లు, అశోకపుచెట్లు, రక్తచందనపు చెట్లు, వేపచెట్లు, అన్నియును పుష్పితములై మనోహరముగాఁ బ్రకాశించుచున్నవి! ఇదియే శుభమైనమార్గము. మీరా వృక్షముల నెక్కిగాని లేక బలంబునఁ వానిఁ బడఁద్రోచి కాని, అమృతప్రాయములగు వానిఫలములను భక్షింపుచుఁ బోవఁగలరు. రామా! ఆ వనమును దాఁటఁగానే వృక్షములు పుష్పించియున్న మఱియొక వనముండును. అది ఉత్తరకురుదేశమునవలె సర్వకామసమృద్ధము సుఖకరమునై యున్నది. అందలి వృక్షములు ఎల్లకాలమును ఫలములను పుష్పములను గలిగి, తేనియలు దొరఁగుచుండును. కుబేరుని చైత్రరథవనమునందువలె ఆ వనమునందును సర్వ ఋతువులును సన్నిహితములై యుండును. ఆ వనమునందు మేఘములను బోలు వృక్షములు మిక్కిలి పెద్దశాఖలుగలిగి ఫలంబులచే వంగి యచ్చట నున్న మేఘములవలెను పర్వతములవలెను ప్రకాశించుచుండును. లక్ష్మణుఁడు వృక్షముల నెక్కిగాని లేక వానిని సులువుగా నేలం బడఁద్రోసికాని, యమృతప్రాయములగు ఫలములు గోసి నీకొసంగఁగలఁడు. రామా! అంత మీరు పర్వతమునుండి పర్వతమును వనమునుండి వనమునకు నిట్లు త్రిమము శైలప్రదేశములను దాఁటి పోయి యంత పంప యను పుష్కరిణిని జేరఁగలరు. దానియందు రాళ్లు గలుగవు. దానిదరులు చదునుగా నుండును. దాని రేవులు మిక్కిలి విస్తృతము లోతును గాక సమముగా నుండును. అందు, పాచియుఁ గలుగదు; బురద లేనిదై సన్నని యిసుక గట్టుచుండును. అందు తామరలును నల్లకలువలును తెల్లకలువలును గలిగియుండును. రామా! ఆ పంపాసరస్సునందు హంసలును, మరగాళ్లు, కొంగలును క్రౌంచపక్షులును కురరములును (బెగ్గురులును) దానిజలముల విహరించుచు మధురరుతంబులు సేయు

చుండును. మే లయినయీ పిట్టలు వధ నొట్టిదో యెఱుంగవుగావున మనుష్యులం జూచి భయపడవు. అవి కండబలుపుగలిగి నేతిముద్దలవలె నుండునుగావున మీరు భక్షింపఁగలరు. రామా! ఆ సరస్సునందు లక్ష్మణుఁడు, మంచి బలుపుగలిగి మిక్కిలి ముండ్లులేక మేలయినవిగా నున్నగండుమీలు చొఱమీలు, రొయ్యమీలు మొదలుగాఁగల చేపలను బాణములచేఁ జంపి పయిపొలుసులను తొక్కలను బుచ్చి, యినుపసలాకం గ్రుచ్చి పక్వము గావించి భక్తితో నీకుఁ బెట్టఁగలఁడు నీ వట్లు సుభక్ష్యముగా మత్స్యములను భక్షించుచుండఁగా, ఆలక్ష్మణుఁడు, పుష్పతంపరలపయిఁ బొలయుచుండుటచే తామరవాసనలు గుబాళించుచు, పాపహరమై మిక్కిలి చలువగాను యారోగ్యకరమై యెప్పుడు నచ్ఛమై వెండివలెను బటికమువలెను తలతలలాడు నిండయిన నీటిని పంపాసరస్సునుండి తామరాకుదొన్నెలోఁగొని తెచ్చి నీకొసంగఁగలఁడు. పురుషతిలకా! మిక్కిలి స్థూలములై వనములఁ గ్రుమ్మరుచుఁ గొండగుహలం బరుండుచు, ఆఁబోతులవలె గర్జిలుచుండు సుందరములైన వనంగులును నీళ్లు త్రావుటకై పంపకు రాఁగాఁ జూడఁగలవు. రామా! నీవు, సాయంకాలమునఁ విహరించుచు, విరిసిన పుష్పవనగసలను దాల్చియుండు వృక్షములను, పంపాసరస్సునందలి చల్లని నీళ్లనుం జూడఁగా, దుఃఖము మాని నీమనస్సునకుఁ గొంతయూఱటగానుండును. రామా! నీ వచ్చట పుష్పములు నెరసి క్రిక్కిఱిసియుండు బొట్టుగుచెట్లను, కానుగుచెట్లను, వికసిల్లిన కలువలను, తామరలను జూచి దుఃఖమునకుఁ బాసి కొంత యూఱటఁగందువు. రామా! అచ్చట నాపుష్పములను గోసి గ్రుచ్చి దాల్చువాఁ డెవ్వఁడును లేఁడు. అవి వాఁడిపోవవు; మఱి రాలవు, క్రొత్తపువ్వులవలనే యెల్లప్పుడుఁ జూపట్టుచుండును. లచ్చట మతంగమహామునిశిష్యులగుమహాత్ములు ఉత్తమసమాధిగలవా రుండిరి. ఆ మునులు తమ గురువునకై వన్యపదార్థములఁ గొనిపోవునపుడు, వాని బరువుచే పీడితులు కాఁగా, వారి దేహమునుండి నేలంబడిన చెమటబిందువులన్నియు వారి తపోబలాతిశయమునం జేసి యపుడు పువ్వులయినవి. రామా! ఆ చెమటబిందువులు వాయువశమున చెట్లమీఁదఁ బడి పువ్వులై వారి తపోమహిమమున నాశము నొందకున్నవి. రామా! ఆ మతంగశిష్యులందఱును స్వర్గస్థులైరి. వారల పరిచారిక చిరజీవిని యగుసన్న్యాసిని శబరి యనుపేరుగలది మాత్ర మిప్పటికి నున్నది. రామా! ఎల్లప్పుడును గురుపరిచరణాభ్యాసమందే నెలకొనియున్నట్టి యా శబరి, సర్వభూతనమస్కృతుఁడును దేవేంద్రసమానుఁడు నగు నీ దర్శనమునొంది, దివ్యలోకమునకుఁ బోఁగలదు. రామా! అంత నీ వాపంపాసరస్సు పశ్చిమతీరమునకుఁ బోదువేని, యచ్చట ఉత్తమంబై యితరులకుఁ గానరాక రహస్యమైయుండు శబర్యాశ్రమనామక మగునాశ్రమవనమును జూడఁగలవు అవనమునను, ఇఁకఁ జెప్పఁబడు ఋశ్యమూకపర్వతమునందును, నానావిధములైన యేనుఁగులు వలయునన్ని గలవు. అయినను, ఆయాశ్రమమును, అచ్చటియేనుఁగులు ఎంతమాత్రమును జొరఁజాలవు. ఏలనఁగా నాయాశ్రమవనము మతంగమహర్షినిర్మాణము చేఁ గలిగినది. (అప్ర భావ

ముగ [illegible] ద్యోగానములు [illegible] చేరవు) రామా! నందనవనమునకు సాటియై [illegible] చైత్రరథము [illegible] సమానమై, పలువిధములైన పక్షులు నెరసి పెరుగుచుం [illegible] దు నివ్వు గుంభమున విహరింపఁగలవు. ఆ పంపాసరస్సునకు [illegible] నె [illegible] యము [illegible] కుం దేహముబిల్లలు గొప్పవలెనా నలుగడల [illegible] [illegible] కేసినాను [illegible] గట్టిమైయుండును నుఱియు బూర్వకాలమున బ్ర [illegible] 'ఇక [illegible] బ్రశస్తినొందును' అని యనుగ్రహించియున్న [illegible] ప్రశస్తి గొనునదు. రామా! ఆ ఋశ్యమూక పర్వతశిఖరంబున [illegible] [illegible] కలుగును [illegible] వేలుకొన్న [illegible], అధిష్ఠానము ద [illegible] యశోరేయమును గలదు. [illegible] దురాచారులైనను [illegible] ప్రము, ఆ పర్వతము నారోహింపఁజాలరు. ఎవ్వఁడైన దురాచారుఁ [illegible] నారోహించునేని, రాక్షసులు, వానిని అప్పుడే [illegible] [illegible] రామా! [illegible] వనమునందలి గేనుంగులు [illegible] దుఁ గ్రీడించుచుండఁగా, ఆధ్వని సమీపంబగుటవలన ఆఋశ్యమూక పర్వతంబు [illegible] మేఘములవలె నల్లనైన మింగుల బలంబులు [illegible] [illegible] నుంగు [illegible] ఒక్కొక్క [illegible] స్వరము గొట్టుకొని నెత్తురు [illegible] [illegible] విహరించుచుండును. వనములం బ్రస్తరుచుండు [illegible] [illegible] నిర్మలంబై సుఖశీతలంబైన [illegible] జలంబు ద్రావి సుఖి [illegible] ప్రవేశించును. నీవచ్చట నుండు నలుగుబాట్లను వ్యాఘ్రములను నీలపు [illegible] కాంతిం దొక్కుచు జయశీలములై [illegible] నల్ల [illegible] [illegible] సుఖము నొందుదువు. రామా! ఆపర్వతమునందు [illegible] చే మూయఁబడియుండునొక గొప్పగుహ ప్రకాశించుచున్నది. దానిలోనికి [illegible] [illegible] గష్టము. ఆ గుహ పూర్వద్వారమున, తీరంబులందు [illegible] [illegible] నానామృగసమన్వితమై చెలువుగులుకుచు చల్లనినీళ్లు నలుసిల్లుచున్న [illegible] గొప్పమడుగున్నది. సుగ్రీవుండు నలువురు వానరులతోఁ [illegible] యా గుహయందు [illegible] ఒకానొకప్పుడు విహారార్థము ఆ పర్వతపు శిఖరమునందునిలిచి [illegible]. ఓ [illegible] భూమిపుత్రీ [illegible]' అనెను. వీర్యశాలియగు నా కబంధుండు, ఇట్లు రామలక్ష్మ [illegible] జెప్పి, పుష్పమాలికావిలసితుండై సూర్యబింబమువలె వెలుంగుచు [illegible] నియనుజ్ఞకై యాకాశంబునఁ గొంత నిలిచి ప్రకాశించెను. రామలక్ష్మణు లంత [illegible] వేతెవారై, యాకాశంబుననున్న మహాభాగుని కబంధుని సమీపించి 'నీవింక [illegible] నచ్చును' అనిరి. అప్పుడు కబంధుండును వారిరువురం జూచి 'కార్యసిద్ధికొఱకు మీర లు [illegible]' అనిచెప్పి వారు మిక్కిలి ప్రీతులై యనుమతి యొసఁగఁగా, పోయెను. అ [illegible] కబంధుండు, అట్లు దివ్యరూపమునొంది మహాతేజంబున సూర్యునివలె వెలుంగు చు ఆకాశంబునఁ గొంతదూరము పోయి మరల రాముంజూచి యాకాశమునసిలిచి

ఋశ్యమూకమార్గంబు చూపుచు (దన పూర్వోక్తరూపంబుఁ జూపుచు) 'సుగ్రీవుని తోఁ దప్పక సఖ్యంబు గావింపుఁ' డని చెప్పెను. ఇది డెబ్బదిమూఁడవసర్గము.

{ రామలక్ష్మణులు శబర్యాశ్రమమునకుఁబోవుట. శబరివారలఁ బూజించుట }
{ మతంగశిష్యాశ్రమాదులఁ జూపుట. శబరి పరమపదమున కరుగుట. }

రాజపుత్రు లా రామలక్ష్మణులు పడమటిదిక్కుంబట్టి కబంధుఁ డావనమునఁ జూపిన పంపాసరస్సుమార్గమును నూర్చి పయనమై పోయిరి. వారు పర్వతములందు, నెరసి విరసి తేనియంబోలునట్టి ఫలములు గలవృక్షములం జూచుచు సుగ్రీవునిఁ జూడవల యునని యువ్విళ్లూరుచుఁ బోయిరి. ఆరామలక్ష్మణులు పంపాసరస్సు పశ్చిమతీరము సేరి, యంత నచ్చట రమణీయ మైనశబర్యాశ్రమముఁ జూచిరి. వారు బహువృక్షము లు నలుగడలఁ బరివేష్టించి యున్న యయాశ్రమమును జేరి యందలిరామణీయక మునకు నచ్చెరువంది చూచుచు శబరియొద్దకుఁ బోయిరి. అప్పుడు, యోగసిద్ధినొం ది యున్నయా శబరి, యా రామలక్ష్మణులం జూచినంతనే లేచి, యంజలిగీలించి రా మునిపాదములకు నమస్కరించి బుద్ధిమంతుఁ డగులక్ష్మణునిపాదములకు మ్రొక్కె ను. అంత వారలకు యథావిధిని అర్ఘ్యపాద్యములను ఆచమనీయమును ఒసంగె ను. అంత రాముఁడు నానావ్రతములాచరించు నా సన్న్యాసినిం జూచి 'తపోధనా! నీవు తపోవిఘ్నములనెల్ల జయించితివికదా? నీతపస్సు వృద్ధి నొందుచున్న దేకదా. కోపమును ఆహారమును నిగ్రహించుకొంటివా? చారుభాషిణీ! నీవు చాంద్రాయణా దివ్రతము లాచరించితివా? క్షేమమే? నీ మనస్సునకు సుఖముగలుగునా? నీవు గావిం చిన గురుశుశ్రూష సఫలముగదా?' యని యడిగెను తపస్వినియు సిద్ధురాలునై సిద్ధులచే గౌరవింపఁబడినవృద్ధురా లాశబరి రాముఁ డట్లడుగఁగా నతనియెదుట నిలిచి, "నీదర్శనమువలన నిప్పుడు నాతపస్సు పండినది నేను సలిపిన తపమంతయు సఫ లమైనది. ఇప్పుడు నాగురువులును మిక్కిలిపూజితులైరి. వారికిఁ గావించిన శుశ్రూ షయు సఫలమైనది పురుషతిలకా! దేవతలలోనెల్ల నుత్తముండగు * (విష్ణుండ వగు) నిన్నుఁ బూజించుటవలన, ఇపుడు నాజన్మము సఫలమైనది. నా కింకఁ బరమపదమును సిద్ధింపఁగలదు. † అరిందమా! రఘునందనా! నీ చల్లనిచూపుచేత పాపములన్నియుఁ దూలి పరిశుద్ధురాల నైతిని. నీప్రసాదమువలన నక్షయము లగుపుణ్యలోకములను

* దీనిచే శబరికి పరమార్థజ్ఞానము కలిగియుండుట సూచితము.

† ఇందులకు 'చక్షుషా తవ సౌమ్యేన పూతాస్మి రఘునన్దన। గమిష్యా మ్యక్షయాన్ లోకాన్ త్వ త్ప్రసాదా దరిందమ' అనియూలము, (తవసౌమ్యేన చక్షుషా) నీసిగ్ధమగు కటాక్షముచేత, (పూతాస్మి) నాపూర్వాఘము లెల్ల నశించినవి. (అరిందమ) అనుటచే శత్రుభూతములైన ఈ త్తరాఘములను నశింపఁ జేయుట తెలియునది (త్వత్ప్రసాదాత్) 'ధాతుః ప్రసాదాన్మహిమాన మాత్మనః' అన్నట్లు ఆచార్య ప్రసాదముచే ఉపబృంహిత మైన నీప్రసాదమువలన, (అక్షయాన్ లోకాన్ గమిష్యామి) పునరావృత్తిర హితమైన పరమపదమును బొందెదను. గోవిందరాజులు.

(పునరావృత్తిరహిత మైనపరమపదమును) బొందిరి. 'సీయాచార్యులగువారు నాకు నేమేల హోదుదురని సేను పరిచరించుచుండిన మాతంగశిష్యులు మా యాచార్యులు, నీవు చిత్రకూటమును చేరినప్పుడే, సాటిలేక వెలుంగుచున్న మేటి విమానముల నారోహించి యిచటనుండి దివ్యలోకమున కరిగియుండిరి. వారు ధర్మములను దెలిసినవారు; మఱియు రాంగల వృత్తాంతమును దెలిసికొనుటకుం దగినట్టి మహాభాగ్యమును బడసినవారు. కావున నీకు భగవత్ప్రాప్తి కుపాయమైన యోగము లేకపోయినను, ఆచార్య ప్రసాదమువలన భగవత్ప్రసాదము లభించి దానివలన సద్గతిని బొందుదువని యెఱింగి యా మహాత్ములు నన్నుంజూచి * 'రాముండు నిన్నుం జూచుటకై యతిపవిత్రమగు నీయాశ్రమమునకు రాంగలండు. అప్పుడు నీవు రాముని లక్ష్మణుని, అతిథ్యసత్కారముతో సంతుష్టులం జేయుము. నీ వా రాముని దర్శించి, యా నిమిత్తమున, పునరావృత్తి లేని యుత్తమములగు పుణ్యలోకంబుల నొందంగలవు' అని చెప్పిరి. పురుషశ్రేష్ఠా! పురుషసింహమా! నీను నా యంతరము, నీ నిమిత్తమై, పంపానదియొడ్డున పెరిగిన నానావిధములగు ఫల మూలాది వన్యపదార్థములను, † వాని వాని రుచుల మాధుర్యమును బరీక్షించి మిక్కిలి తీయనివానిని, నీవు చిత్రకూటమునకు వచ్చినప్పటినుండి, సంగ్రహించి పదిల ముగా పెట్టుకొని యున్నాను" అనెను. శబరి యిట్లు చెప్పంగా, ధర్మాత్ముండగు రాముండు హీనజాతియయ్యు ఆచార్యప్రసాదమువలన సెప్పుడును బ్రహ్మజ్ఞానమునకు వెలి గాక తదనుసంధానపరాయణ యైనదానిం జూచి 'శబరి! కబంధుని వలన, మహాత్ముండగు నీ గురుని మతంగుని ప్రభావమును గలరూపున విన్నాను. ఆ ప్రభావమును, నీవుం జూప నిష్టమున్నచో, ప్రత్యక్షముగాం జూడగోరుచున్నాను' అనెను. రాముని నోట నుండి వెడలిన యావాక్యమును విన్నంతనే, శబరి వారి కిద్దఱికిని ఆ మహావనమును నంతయును జూపెను. అది రామునితో 'రఘునందనా! గొప్ప మేఘమువంటి కాంతి గాంగు

* దీనింబట్టి ఆచార్యప్రసాదము భగవత్ప్రసాదమును గలిగించి తనమూలమున మోక్షమునొసంగునని చెప్పంబడినదయ్యె. —గోవిందరాజులు.

† పాద్మపురాణమున శబరీప్రస్తావమున 'ప్రత్యుద్గమ్య ప్రణమ్యాథ నివేశ్య కుశవిష్టరే। పాదప్రక్షాళనం కృత్వా తత్తోయం పాపనాశనమ్। శిరసా ధార్య పీత్వాచ వృక్షస్యాగ్రప్రపూజయత్। ఫలానిచ సుపక్వాని మూలాని మధురాణిచ। స్వయమాస్వాద్య మాధుర్యం పరీక్ష్య పరిభక్ష్య చ। పశ్చాన్నివేదయామాస రాఘవాభ్యాం దృఢవ్రతా। ఫలాన్యాస్వాద్య కాకుత్స్థౌ తస్యై ముక్తిం దదౌ పరామ్' అని 'రామున కెదురేగి నమస్కరించి దర్భాసనమున గూర్చుండంజేసి, పాదములు గడిగి ఆ కడుగునీటిని పానము మును శిరసునం జల్లి పానముచేసి యంత వన్యఫలములచే అర్చించెను. మిక్కిలి పక్వములైన ఫలములను తీయని మూలములను తానే తినిచూచి వానిమాధుర్యమును పరీక్షించిచూచి భక్షించి తరువాత రామలక్ష్మణులకు నివేదించెను. రాముండు ఫలములను భుజించి దానికి ఉత్కృష్టమైన మోక్షమును నొసంగె' అని యున్నది. కావున ఫలాదులను మాధుర్యము పరీక్షించి నివేదించి నట్లేర్పడుచున్నది.



778 శబరి రామునకు అతిథిసత్కారము సేయుట.

కొని కనుపట్టుచు మృగములును పక్షులును చెరసి తిరసియున్న యీ వనమున గాంచుము. దీనినే మతంగవన మందురు. మహాద్యుతీ ! పరమాత్మవేత్త లగునాగురువులు * మంత్రవిదుల మంత్రములం బూజితం బగుగంగాదిపుణ్యజలములను నిచటికి రప్పించియున్నారు. ఇదిగో! దేవపూజా స్థానము లగు వేదికలు పడమటితట్టు మిట్టగానున్నవి చూడుము. నేను జక్కఁగాఁ బరిచర్యలు సేయుచుండిన నాగురువులు ముసలితనమువలన నలసి చేతులువడఁక వీనిని బువ్వులఁ బూజలు సేయుచుండిరి. † రామా ! వారల తపఃప్రభావమువలన, వేదులు,వారు సన్నిహితులుగాని యిప్పటికిఁగూడ, ఎనలేని కాంతిం దళుకొత్తుచు, దిక్కుల నెల్ల వెలిఁగించుచున్నవి చూడుము. మా గురువులు ఉపవాసముల నలసి సొలసి, యలసులై, పోవుటకు శక్తిలేక, మనస్సునఁ దలఁచుకొన్నంతమాత్రనే సప్తసముద్రములును వారి యాశ్రమమునకే వచ్చియున్నవి చూడుము. రఘునందనా ! వారీసప్తసముద్రముల స్నానము సేసి వృక్షములం బాఱవైచిన వల్కలములు, వారి యవయవస్పర్శమువలని ప్రభావమున, ఇప్పటికిని ఎండకున్నవి చూడుము. వారు దేవార్చనములు గావించుటకై కలువలను తక్కినపువ్వులనుం గూర్చి కట్టిన యీపూవుదండలును, భక్త్యతిశయముతో నర్పింపఁబడినవిగావున, ఇప్పటికిని వాడకున్నవి. ‡ నీవు, ఈవనమునంతయుఁ జూచితివి; వినవలసిన దెల్లను వింటివి. ఇఁక నీయనుజ్ఞగొని యీ కళేబరమును విడువఁగోరెదను. ఈయాశ్రమ మెవ్వరిదో నే నెవ్వరి పరిచారికనో, ఆత్మవేత్తలైన యామునుల పాదమూలముల నొందఁగోరుచున్నాను'' అనెను. రాముఁడును లక్ష్మణుఁడును, అశబరి మిక్కిలి ధర్మయుక్తముగా ఆచార్యవైభవమును బ్రదర్శించినవాక్యమును విని అది యేమాయయును లేక యథార్థముగా నుండుట యాశ్చర్యమని యెంచి మిక్కిలియును సంతోషమునొందిరి. అంత రాముఁడు ఆచార్యపరిచర్య దృఢవ్రతముగాఁ గలయా శబరింజూచి 'నీవు నన్ను భక్తితోఁ బూజించితివి. ఇఁక నీకోరినలోకమునకు యథేచ్ఛముగాఁ బొమ్ము' అనెను. రాముఁ డిట్లు చెప్పఁగా, జటలు దాల్చి వల్కలములను గృష్ణాజినమును ధరించి యున్నయాముసలిది, అశబరి యట్లు రాముని యనుజ్ఞనొందినదై, యా మహాశ్రమముననే జీర్ణమై యున్నతనశరీరమును విడువఁగోరి, దానిని అగ్నిహోత్రమున వేల్చి, జ్వలించుచున్నయగ్నింబోని దివ్యదేహముం

* ఇందులకు 'ఆహూతాంస్త్రికితీర్థం మంత్రవన్మంత్రపూజితమ్' అని మూలము. 'దీనికి మంత్రవంతు లగు మునులు మంత్రములచే పాలితమగు తీర్థమును (యజ్ఞమును) గావించిరి. అనఁగా మంత్రవిదులను మున్నిడుకొని మంత్రయుక్తముగ యాగములను గావించిరి' అని మహేశ్వరతీర్థులు.

† దీనివలన ఆచార్యుల కభిమానప్రదేశము వారిసన్నిధానము లేకుండినపుడును ఉద్దేశ్యమగునని తెలుపఁబడినది.

‡ ఇంతవఱకును 'గురుప్రసాదాశ్రయుద్ధానాస్' అన్నట్లు ఆచార్యవైభవప్రకటనము కర్తవ్యమనుట సూచితము.

దాల్చి దివ్యలోకము నొందెను. ఆ శబరి, దివ్యాభరణములను దివ్యమాల్యగంధము లను, దివ్యాంబరములను దాల్చి మిక్కిలియు ధళధళలాడు మెఱుపుఁదీఁగవలె నచ్చటి ప్రదేశమును వెలిఁగించుచు చూచువారి కెంతయుఁ బ్రియముగాఁ జూపట్టుచుండెను. సుకృతాత్ములైనయామహర్షులు మతంగమునిశిష్యులు విహరించుచున్న పుణ్యస్థానమునకు, శబరి యాత్మస్వరూపవిషయమగు *సమాధి యోగబలంబున నం బోయినదయ్యె. ఇది డెబ్బదినాలుగవసర్గము.

రామలక్ష్మణులు పంపాసరస్సునకుఁ బోవుట.

ఆశబరి, నిజతేజమున రాజిలుచు, దివ్యలోకము నొందినంతనే, రాముఁడు తమ్ముం డగులక్ష్మణునితోఁ గూడ నాలోచించెను. ధర్మాత్ముఁ డా రాముఁడు మహాత్ములగునమ్మునుల ప్రభావములను తలఁచి తలఁచి తనకు హితకారియు నేకచిత్తుండు నగులక్ష్మణునిం జూచి 'సౌమ్యా! అద్భుతములైనపుష్పఫలాదులు అఖిలతీర్థసమాగమము మొదలైనవానిచే మిక్కిలి గొప్పతనముగలుగు చున్నయీ పరమాత్మవిదులయాశ్రమమును జూచితిమి. ఇందు మృగములును పులులును పరస్పరహింసలుమాని యొకటితో నొకటి మచ్చికపడియున్నవి. పలువిధము లయినపులుఁగులును నిండు వెలయుచున్నవి. లక్ష్మణా! ఈ సముద్రము లేడింటితీర్థములందును శాస్త్రోక్తప్రకారమున స్నానము చేసితిమి పితృతర్పణముగూడఁ గావించితిమి, లక్ష్మణా! అయ్యె యశుభములన్నియు నశించినవి. ఇఁక శుభము చాపించినది. అందుచేత, నా హృదయము యథార్థముగ సంతోషము నొందినది. పురుషతిలకా! † శుభమునప్పుడేని యది ముందే మనస్సునందుఁ దోఁచును. అట్లు మిత్రలాభాది శుభములు మనస్సునఁ దోఁచుచున్నది. కావున శీఘ్రమున రమ్ము. కన్నుల కింపుగాఁ జూపట్టుచున్న యీపంపాసరస్సునకుఁ బోవుదము. దానికిసమీపమున ఋశ్యమూకపర్వతము ప్రకాశించుచున్నది. ఆపర్వతమునందే ధర్మాత్ముఁ డగుసూర్యకుమారుఁడు సుగ్రీవుఁడు, వాలిభయమున, వానరవీరులు నలువురు తోడుగా, నిత్యము వాసము సేయుచుండును. సౌమ్యా! వానరతిలకుఁ డగుసుగ్రీవునిఁ జూడ వేగిరపడుచున్నాను. నాసీతను వెదకుటయంతయు నా కతనివలననే కదా కావలసియున్నది' అనెను. ధీరుఁ డా రాముఁ డిట్లు చెప్పుచుండఁగా లక్ష్మణుఁ డతనితో 'శీఘ్రముగా నిసువురమును బంపాసరస్సు

* ఈ సర్గిస్పష్టముగాను, శబరి మతంగశిష్యులవలె సమాధి యొక్క [illegible] గురువు [illegible] రాముఁడు గన్పించుకుండే, అంటి రా[illegible] చేయు, [illegible] చేయు, [illegible] గురుకృప పొందినలోకమును పొందినదని తెలియుచున్నది. స్త్రీలకుఁగూడ విదురాదులకువలె యోగ [illegible] కారమున్నది అయితే వారి అంగ[illegible] లైనయజ్ఞాదికర్మములకు మాత్రమే [illegible] గురుశుశ్రూష యున్న దని తెలియుచున్నది

† శుభమగునప్పుడు మనస్సు సంతోషించును [illegible]

నకుఁ బోవుదము. నామనస్సుగూడ పోవలయునని తొందరపడుచున్నది' యనెను.
పగవారి నడంచునాభూవిభుఁడు రాముఁడు, అంతలక్ష్మణునితోఁగూడ, ఆయాశ్రమము
నుండి వెడలి పంపాసరస్సునకుఁ బోయెను. అంత రాముఁడు ఆ పుణ్యసరస్సును,
దూరమునఁ గనుపట్టెను. మునులు మొదలైన గొప్పవా రందు వసించుచుండిరి.
అందు, నానావిధములైన చెట్లుచేమలు నెరసిబెరసి త్రావఁదగునట్లు మిక్కిలిచల్లని
జలము పాఱుచుండును. మఱియు నది యెఱ్ఱదామరలచేతను ఎఱ్ఱగలువలచేతను
ఎఱ్ఱనై, తెల్లకలువతంపరలచే తెల్లనై, నల్లకలువలగుంపులచే నల్లనై, యిట్లు
చిత్రకంబళమువలె నానావర్ణములుగలిగి వెలుఁగుచుండును. రాముఁడట్లు పంపాసర
స్సును దూరమునఁ దలఁచి, దానిసమీపమున మతంగసరస్సు అని ప్రసిద్ధిగాంచిన
యొక మడుఁగునందు స్నానముగావించెను. ఎఱ్ఱదామరలును, కలువలును, తెల్లదా
మరలును, ఎఱ్ఱగలువలును గలిగి, పూచినమామిడితోఁపులతోఁగూడినదై, నెమి
ళ్లకేకలచే బోరుకొనుచున్న పంపాసరస్సు, బొట్టుగుచెట్లు, దానిమ్మచెట్లు, చండ్ర
చెట్లు, ఏఱుమద్దిచెట్లు, పూచిన గన్నేరుచెట్లు, కమియఁబూచిన సురపొన్నచెట్లు,
జాజి పొదరులు, మల్లెతీఁగె గుబురులు, మఱ్ఱిచెట్లు, తినాసపుఁజెట్లు, అశోకపుఁజెట్లు,
ఏడాకులయరంట్లు, మొగలిచెట్లు, పువ్వుగురివెందచెట్లు, మఱియుఁ దక్కినచెట్లచేత
నలంకృతమై నానావిధ భూషణాలంకృతయైన నారీమణివలె చూపట్టుచుండెను.
రామలక్ష్మణు లిట్లు పంపాసరస్సును దవ్వుల చుట్టుఁబట్లనంతయుఁ జూచుచు, అంత
దానిని సంబంధించిన యొకవనమును గాంచిరి. అందు పువ్వులువెల్లిగొని నివ్వటిలు
చుండెను. అంతటను పెద్దపెద్ద వృక్షములు తద్దయుఁ జూపట్టుచుండెను. అందు చీకుఁ
గొక్కెరలును, నెమళ్లును, బెగ్గురులును, చిలుకలు మఱియు నితరములైన పక్షులును
కొలకొలగూయుచుండెను. ఇట్లువార లామహావనమును జూచుచు నేవ్యాకులపడక
మిక్కిలి యచ్చెరికతో దానింగూర్చిపోయిరి. అంత రాముఁడు చల్లనిజలముల కెంకియై
తీవి గులుకుచున్న పంపాసరస్సును సమీపించి, యందుతిలకవృక్షములు, అశోకవృక్షము
లు, పొగడలు, విరిగిచెట్లును మురువుగులుకుచుండఁ గాంచెను. రాముఁడు నానావిధము
లైనవృక్షములును, వివిధములైనసరస్సులను జూచుచు మదనాగ్నిం బరితపించు
చు, పంపాసరస్సును జేరెను. అది, పుష్పితములైనవనములతోఁగూడి, మద్దిచెట్లతోను
సంపెంగచెట్లతోను నొప్పుచుండెను. అందు, తుమ్మెదకదుపులు ఎమ్మెలు గులుకుచుఁ దిరు
గాడుచుండెను. అది మిక్కిలి సిరిగులుకుచు సాటిలేనికాంతిం దళుకొత్తుచుఁ, బటికము
వలె స్వచ్ఛమై తేటపలుకు నీటితోఁగూడి, మెత్తనియిసుక నెరసియుండెను ఇట్లు
తామరలను ఎఱ్ఱగలువలను చెలువు గులుకుచున్న యాపంపాసరస్సును రాముఁడు
చూచి యప్పుడు లక్ష్మణునితో 'ఈసరస్సుతీరమునందే గైరికధాతువులచే నలంకృత
మును పవిత్రమునై వృక్షములు పుష్పించియుండు ఋశ్యమూక పర్వత మున్నదని ము
న్ను కబంధుఁడు చెప్పినాఁడు. మహాత్ముఁడైనయా ఋక్షరజుఁ డనువానరవరుని కుమా

రుఁడును మహావీర్యుఁడు నగుసుగ్రీవుఁడు, ఆ ఋశ్యమూకపర్వతమునం దున్నవాఁడు. పురుషతిలకా! నీవు వానరప్రభుం డగుసుగ్రీవునొద్దకుఁ బొమ్ము' అని చెప్పి నరల సత్యపరాక్రముఁ డగునాసౌమిత్రితో 'రాజ్యముపోఁగొట్టుకొంటిని. దానిచే దుఃఖముల పాలంబడితిని. ఆ దుఃఖముల నన్నిటిని సీతయందు మనస్సు తగిలియుండుటచే మరపుకొనియుంటిని. ఇఁక నట్టిసీతనువిడిచి, లక్ష్మణా! యెట్లు ప్రాణములు పెట్టుకొనియుండఁగలను?'అనెను. రాముఁడు, మన్మథపీడం జెంది దుఃఖమున నవయవము లెల్ల వివవిర వ్రాలఁ జిక్కువడి స్రుక్కుచు, తానాడుమాటలఁ బాటించి వినుచున్న లక్ష్మణునిం జూచి యిట్లు చెప్పి,యంత మనోహరం బైనపంపాసరోవరంబునకు జలకమాడంబోయెను. అంత నారాముఁడు,బహుదూరమునుండి వచ్చి, దీర్ఘమైనమార్గముగలదియు తీరువరులకుఁ బ్రతికూలము నగుమరుకాంతార మైనకబంధవనమును,అనేకవిఘ్నముల నుత్తరించుచుఁ గ్రమమునఁ గడచి, చూచుట కింపైన యడవులును, పలువిధములైన పెక్కు పక్షిసమూహములును గలిగి వెలుఁగుచున్న పంపాసరస్సుం గాంచినవాఁడయ్యె.
ఇది డెబ్బదియేనవసర్గము.

ఆ ర ణ్య కా ం డ ము

స మా ప్త ము.

శ్రీరామార్పణమస్తు.

